035m44,N33
G3.22

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

035m 44,N33 7366
G3
Rao, Kolapalli Surya
Andhra sahitya
parishad patrika

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

035m 44, N33
G3.22

7366

SHRI JAGADGURU VISHWARADHYA JNANAMANDIR
(LIBRARY)
JANGAMAWADIMATH, VARANASI

❁ ❁ ❁ ❁ ❁

Please return this volume on or before the date last stamped
Overdue volume will be charged 1/- per day.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy)

సంపుటము. ౨౨ { శ్రీముఖనామసంవత్సరము. చైత్రవైశాఖమాసములు. } సంచిక ౧.



కాకినాడ:

క్రొత్తపల్లి సూర్యారావుచే బరిషత్కార్యాలయమునఁ

బ్రకటింపఁబడినది.

చందా, పోష్టువ్యయములతో సంవత్సరమునకు రు 3-0-0.

విడిసంచిక రు 0-4-0.

1933.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విషయసూచిక.

1. ఆహ్వానసంఘాధ్యక్షుని ఉపన్యాసము ... ౧- ౪
శ్రీరాజా కాండ్రేగుల శ్రీనివాస జగన్నాథరావుబహద్దరుగారు.

2. వార్షికసభాధ్యక్షోపన్యాసము ౫- ౧౭
వడ్డాది సుబ్బారాయుడుగారు.

3. ఆంధ్రభారతీవాంఛ ౧౯- ౩౦
శ్రీపతి త్ర్యంబకరావుగారు.

4. ఆర్తరక్షామణి ౩౧- ౩౪
వడ్డాది సుబ్బారాయుడుగారు.

5. నిఘంటుచరిత్రము ౩౫- ౩౯
శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు.

6. పరిషద్వార్షిక సభావృత్తాంతము ౩౩- ౩౬
గ్రంథస్వీకారము ౩౭- ౪౦

7. మనోహరశతకము ౪౭-౧౦౪

8. కార్యనివేదనము ౧- ౧౬

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

కాకినాడ.

శ్రీముఖనామసంవత్సరము.

సంపుటము ౨౨.

1933-34.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

035m 44,N33
G3.22

JAGADGURU VISHWARADHYA
VA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 7366

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీముఖనామసంవత్సర విషయసూచిక.

—(22వ సంపుటము.)—

1. ఆహ్వానసంఘాధ్యక్షుని యుపన్యాసము-శ్రీరాజా కాంఱేగుల శ్రీనివాస జగన్నాథరావు బహద్దరుగారు 1-4.
2. వార్షికసభాధ్యక్షోపన్యాసము-వడ్డాది సుబ్బారాయఁడుగారు 5-18.
3. ఆంధ్రభారతీవాంఛ-శ్రీపతి త్ర్యంబకరావుగారు 19-20.
4. ఆర్తరక్షామణి-వడ్డాది సుబ్బారాయఁడుగారు 21-24; 53-56; 197-201.
5. నిఘంటుచరిత్రము- శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు 25-32; 57-64; 105-112; 243-261.
6. పరిషద్వార్షికసభావృత్తాంతము 33-36.
7. గ్రంథస్వీకారము 37-40; 79-80; 116-120; 141-144; 181-184; 239-242.
8. శతకసముచ్చయము 97-104; 105-112; 113-120; 121-132.
9 కవిత్వమునఁ గొత్తమార్పులు-జనమంచి శేషాద్రిశర్మగారు 41-46.
10. తెలుఁగుబాస-సాహిత్య విద్యాప్రవీణ బులుసు వేంకటరమణయ్యగారు 47-52.
11. అహింసా-కీ॥ శే॥ కల్లూరి వేంకటరామశాస్త్రిగారు 52-
12. సారస్వతము-ముక్తిసాధనము- జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు ఎం. ఏ, బి. యెల్. 65-72.
13. ఆంధ్రవాఙ్మయమున నవలఁబింపఁదగిన నూతనగద్యరీతులు-సాగి వేంకట నరసింహముగారు ఎం. ఏ. 73-78.
14. సింహాసనద్వాత్రింశిక-కొఱవి గోపరాజు 89-96; 97-104; 105-120; 121-128.
15. సీతారామచరిత్రము-మంత్రిప్రెగడ సూర్యప్రకాశకవి 1-8; 9-16.
16. ప్రార్థన-వి. రామసుబ్బారాయఁడుగారు బి. ఏ. 81-
17. సాహిత్యము-ముక్తిసాధనము- జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు ఎం. ఏ, బి. యెల్. 82-90.

CC-0, Jangamwadi Math Collection. Digitized by eGangotri

18. ఆంధ్ర భాష- వర్తమానార్థకచువర్ణము- కోరాడ రామకృష్ణయ్యగారు ఎం. ఏ. 91-104.

19. ఆంగ్లమునుండి యాంధ్ర మింకను గ్రహింపవలసిన విషయములు-జటావల్ల భుల పురుషోత్తముగారు బి. ఏ. 113-115.

20. ఆంధ్రి-తద్విశిష్టత-మహాకవి కాశీభట్ట కృష్ణరాయశాస్త్రిగారు 121-134; 203-216.

21. రెండు కాకతీయశాసనములు-జయంతి రామయ్యపంతులుగారు బి. ఏ. బి యెల్. 135-140.

22 భోజదేవుని శృంగారప్రకాశము-శ్రీమాన్ ఈయూణ్ణి వేంకటవీరరాఘవాచార్యులుగారు బి. ఏ. 145-152.

23. శతకసముచ్చయము-పీఠిక 1-2.

24 న్ను, మ్ము, లాగమములా? లేక యాదేశములా? ఉ॥ ప్ర॥ అయల సోమయాజుల నరసింహశర్మగారు 153-156.

25. అల్లసాని పెద్దనార్యుని మనుచరిత్రము-చేకుమళ్ల అచ్యుతరావుగారు ఎం. ఏ. యెల్. టి. 157-168; 217-230.

26. వేణీసంహారే భీమ ఏవ నాయకః-యం. సూర్యనారాయణమూర్తిగారు 169-170.

27. ఆంధ్ర భాషాస్వరూపవిచారము-పుల్య ఉమామహేశ్వరశాస్త్రిగారు 171-180.

28. అహోబలకరశాసనము-కుందూరి ఈశ్వరదత్తుగారు బి. ఏ. 185-196.

29. పరమగురుప్రశంస- 202.

30. ఆంధ్రకవుల భావచిత్రములు-జి. జాషువాకవిగారు 231-238.

31. న్ను, మ్ము -లాగమములే-వరుస చినసీతారామస్వామిశాస్త్రిగారు 262-264.

32. రాయబారము- 265-266.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

కాకినాడ.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౨.	శ్రీముఖనామసంవత్సరము చైత్రవైశాఖమాసములు.	సంచిక ౧.

రాజమహేంద్రవరమున జరిగిన ఆంధ్రసాహిత్యపరిషత్సభాహ్వాన సంఘాధ్యక్షుని యుపన్యాసము.

ఆహ్వానసంఘాధ్యక్షులు.

శ్రీ రాజా కాండ్రేగుల శ్రీనివాసజగన్నాథరావు బహాదరుగారు.

---

1. శ్రీముఖవత్సర పరిషత్సభాసమావేశ మీపురవరంబున జరుగు మహాభాగ్యము లభించుటచే నేతత్ప్రాంతముల మెల్లరముఁ గడుం గడు ధన్యులము. ఈపురభాగ్య మెట్టిదియో కాని, రాజరాజనరేంద్రాది మహారాజ పరిపాలితంబై; నన్నయాది సత్కవీంద్రుల కునికిపట్టై, ఖండఖండాంతరములనెల్ల సుప్రసిద్ధంబై వన్నెకెక్కి మహావైభవమున నలరారు మహాసౌభాగ్యమును జిరకాలమునుండియుఁ గాంచుచునేయున్నది. నేటికిని ప్రాచీనాంధ్రరాజుల నామావళిచే నలరారెడి యదృష్టము ననుభవించుచున్నయది. ఓపురరాజమా! హృద్యానవద్య గద్య పద్య రచనా శేముషీమంతులును, నిగమాగమ పురాణేతిహాసవిదులును, పట్టభద్రాది బిరుదాంకితులు నైన హూణవిద్వత్కర్మిష్ఠుల నిచ్చటి కీతఱి నాహ్వానించి వారిసందర్శనంబున నేత్రంబుల కపూర్వపర్వం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బొనరించి హరి వాగమృతధారల మాకుఁ గర్ణరసాయనంబుఁ గావింపనెంచి తివా? మమ్ముల నెల్ల నానందరసాబ్ధి నోలలాడింప నుద్యమించితివా! ఇదియం తయు నీ పురవాసుల ప్రాక్తనజన్మఫలంబుగాక మఱి యేమున్నది?

2. గాతమీవాహిన్యమృతశీతాఖిలాఘు లై, రాజరాజనరేంద్రపా లనావిధాన సంతుష్టాంతరంగు లై, ప్రాగల్భ్యనన్నయకవీంద్ర కవితాకుమారికా వచనామృతపానమత్తచిత్తు లై, యిహలోకంబుననే స్వర్గలోకసుఖంబుల ననుభ వించు మహాసౌభాగ్య మీపౌరులు మున్నొకతఱి నందియుండిరి. నాఁటి యు చ్చస్థితిఁ దలఁచుకొనిన నేఁటికిని మేన గగుర్పాటు జనించు. మహాప్రభవం బున విలసిల్లిన యీపురీయుతల్లిపైఁగల నిర్వ్యాజప్రేమ మెయి మీ రంద ఱీ శ్రీ ముఖవత్సరంబున నీపరిషత్సమావేశ మీయెడ జరిపింప నెంచినందులకు మత్తృ తజ్ఞతాపూర్వక వందనశతంబుల నర్పించుచున్నాఁడను. ఓ విద్వద్రాజ శిఖామ ణులారా! వాని నెల్ల సాదరాహ్లాద చిత్తముల నందికొన మిమ్మెంతయుఁ బ్రార్థిం చుచున్నాఁడను.

3. ఇట్టి మండువేసవిని యడుగుఁ దీసి యడుగిడఁ గాళ్లు బొబ్బలెక్కు తీర్థాటనవఁబునకుఁ గొంకక ప్రయాణవ్యయప్రయాసభారంబుల కోర్చి యే తెం చు మిమ్మును, మీముఖకమలములను గాంచుకొలఁదిని మీదృఢ నిశ్చయము, మీపరిషత్కార్యదీక్షా పరతంత్రతయుఁ దేట తెల్లంబుగఁ దెలియుచునే యున్నవి. బాపురే! భవన్ముఖేందు బింబనిర్గతస్వచ్ఛవిద్యాతేజం బీసభాస్థలి నెట్లు ప్రకా శింపఁ జేయుచున్నదో! ఇట్టి మహాపురుషు లొక్కచోఁ గూడినఁ జేయరాని కర్జంబు లెండైన నుండునే? తలంచిన మాత్రంబున సంకల్పంబులు ఫలసిద్ధిం బొందకుండునే?

4. మహాశయులార! నన్నయ కవీంద్రుని కన్నియయై, రాజరాజనరేం ద్రాది మహారాజుల మన్ననలకు గుఱియై, పెఱబాసవెలందులకుఁ గన్నుగుఱ్ఱై నానానుకావ్యాలంకారశోభితయై విలసిల్లిన యాంధ్రవాణి యీనడుమ నదో మయాలంకారముల ధరింపవలసివచ్చునాయని భీతిజనించె. అకటా! దుర్దిన ములింతకు మించికలవే? "మహి మున్వాగనుశాసనుండు సృజియింపం గుండ లీంద్రుండు తన్మహనీయస్థితి మూలమైనిలువ, శ్రీనాథుండు ప్రోషన్, మహామ హులై సోముఁడు, భాస్కరుండు వెలయింపన్" సొంపు దీపించునని కవీంద్రు లచేఁ బొగడ్తలఁగనిన యీబహాళాంధ్రోక్తి మయూఖపంచకము కాలవశమున

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నో, దైవ వశముననో పారావారోత్తుంగభంగనిమగ్న మై రూపుమాయు దినములు కూడ వచ్చునేమోయని భీతి జనించినది.

5. మహాశయులారా! సోమకాసుర హస్తంగతములై కుయ్యిడు వేదముల నుద్ధరించిన పరమకరుణామయమూర్తి—శ్రీ క్షేత్రు, కాపాలికాది పాషండకల్పిత విపరీతార్థంబు లడంప నాదిశంకరుఁ బుత్తెంచిన ప్రేమైకస్వరూపుఁడు—సర్వహృదంతరాళముల విలసిల్లు విశ్వమయుండు—ఆనఁడును నాయాంధ్రవాణి యనుభవింపఁబోయిన దుర్దశాసూచనలం బాప సమకట్టి మీయట్టి భాషాభిమానుల సృజించి యెల్లర నిట సమకూర్చి తొల్లింటి యాన్నత్య మాపెకుఁ బ్రసాదించెఁగదాయని నాడెఁద మానందరసాబ్ధి నోలలాడుచున్నయది. "పరిత్రాణాయసాధూనాం। వినాశాయచ దుష్కృతామ్॥"అను గీతావచనము భగవానుఁ డేల మఱచును?

6. అట్టితఱి యీయాంధ్రపరిషత్తుదయించుటచే మిముబోఁటి భాషాభిమానులు, దృఢకార్యదీక్షాపరతంత్రులు నగు మహానుభావుల ప్రజ్ఞావిశేషంబులచే నాగండను గడచినది. త్రిలిఙ్గ భాషామతల్లిని యిట్టి యిక్కట్టులఁ బడనీయక, దీనాననుఁ గానీయక, బిట్టు గుందనీయక యామె వదనమున మగుడ నవనవోన్మేషదరహాసచంద్రికల వెల్లివిరియింప స్థిరబుద్ధి నబ్ధకంకణులై కార్యరంగమునకు ముందంజ వేయు మిముబోఁటి సత్పురుషులను, సూరిశిఖామణులను మాతృభాషాసేవాపరతంత్రుల నెట్లభినందింపవలయునో, యెట్టు లాహ్వానింప వలయునో, యెట్టి యాతిథ్యంబుల నాదరింపవలయునో, యించుకయు నెఱుఁగకున్నాఁడ. మీకు స్వాగతమొసంగనిలిచియుఁ బలుకుల కందక పరువు లెత్తు తలంపుల యలజడి వారించుకొనఁ జాలక యింతదనుకఁ దత్పీనక్తిం జనని నానేరము క్షమింపుఁడు.

7. సభాసదులార! మఱియొక చిన్న మనవి.

నేఁటి యాంధ్రలోకమున నాంధ్రవాణి కొక యపూర్వతేజము చేకూరినది. స్త్రీ సమాజమందును బెక్కురు కవయిత్రీమతల్లు లుద్భవించి, త్రిలింగ వాగ్దేవీపాదారవిందముల వివిధకావ్య కుసుమముల నలంకరించుచుండిరి. వీరి కింకను దగు నూత నొసంగి, యిట్టి సాహిత్య పరిషత్సభలకు వారలంగూడ నాహ్వానింపుచు, భావ్యాంధ్రభారతీసేవ యిబ్బడిగ జరుగుటకై యాంధ్రకాంతామణులఁ బ్రోత్సహింప నీసభవారు మున్ముందు నింతకంటె నెక్కుడుగఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బూనుదురని నాకోరిక. మఱియుఁ గేవలము భావప్రధానముగఁ గవనమల్లుచు ననేక యువకు లిపుడు తెలుఁగు తల్లికిఁ గ్రొంగ్రొత్తపోకడలు చూపుచున్నారు. భాషయేదైనను భావమే ప్రధానము కనుక వీరి యభిప్రాయములకు భిన్నము గాకుండునటులును, వీరు నిరుత్సాహవంతులయి తమ కార్యమునుండి విరమిం పకుండుటకు నై, యీసభవారిని సకలాంధ్రప్రపంచమును, భావకవులకుఁ గూడ నిందు తగు స్థానమొసంగి ప్రోత్సహింపఁగోరుచున్నాను. ఇట్లుభయ పక్షము లొకటిగాఁ గూడినచో నాంధ్రవాణికి నితోధికముగ సేవ యొనరించి నవారము గాఁగలము! "తృణైర్గుణత్వమాపన్నై ర్బధ్యంతే మత్తదంతినః"అను ప్రాజ్ఞలోకపునుడి యెంతయు మనకిప్పు డనుసరణీయము.

8 సభ్యులార! ప్రాచీనకవీంద్ర కల్పితంబులగు నుద్గ్రంథంబులు కాలగ ర్భమునఁ బడి జీర్ణింప నక్కటికమునఁ బెక్కుఁజిక్కులకు లోనయ్యు వానిని సం పాదించి వెలువరించుచుఁ, దన్మూలకంబుగ నాంధ్రభారతి నలంకరించుచుండిన మీప్రజ్ఞావిశేషములు శ్లాఘాపాత్రములు! ఇట్లు భాషకును, దేశమునకును, ప్రాచీనకవీంద్రులకు నమూల్యం బగు నలంకారముల నందఁజేయు భవాదృశమ హనీయుల కాపరమేశ్వరుఁ డాయురారోగ్యభాగ్యముల నొసంగఁ బ్రార్థింపుచు విరమించుచున్నాను.

విద్వద్రాజ శిఖామణులార! స్వాగతము!!
ఆంధ్రసాహిత్యపరిషత్సభ్యులార! స్వాగతము!!
ఆంధ్ర వాణ్యుద్ధరణదీక్షాకంకణబద్ధహస్తులార! స్వాగతము!!

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

21, 22 వ ఆంధ్రసాహిత్యపరిషద్వార్షికసభ.

రాజమహేంద్రవరము.

అధ్యక్షులగు వడ్డాది సుబ్బరాయఁడుగారి ప్రారంభోపన్యాసము.

శా. ఆరంభంబుల కెల్ల జీవము మహాత్మా! నీవ కావే? భవ
త్కారుణ్యామృతవృష్టి నొందు ఫలముల్ గార్యంబు; లేనీపయిన్
భారంబంతయు వైచి పౌరుషము యావచ్ఛక్తిఁ గావింతుఁ బ్రా
పై రక్షింపవె సత్ప్రయత్నములు; దేవా! భక్తచింతామణీ!

మహాశయులారా!

ఆంధ్రసాహిత్యపరిషత్తుయొక్క యీవార్షికోత్సవమున నధ్యక్షస్థానాధిపత్యము వహించి కార్యక్రమ మంతయు నడుపు మని నన్ను మీరు నియోగించినందుకు మీ కందఱకు నేను మిక్కిలి కృతజ్ఞుఁడను. అఱువదివత్సరముల కంటె నధికకాలమునుండి నే నాంధ్రవాఙ్మయప్రపంచమున నించుకసేవ చేయుచుండుటచేతను, మీలోఁ బెక్కురకంటె వయోవృద్ధుఁడ నగుటచేతను, నన్ను మన్నించునుద్దేశముతో మీ రీగొప్పపదవి నాకు దయచేసియుందురు. కాని, గంభీరముగాఁ బ్రసంగముఁ జేయుటకు నాటంకముగాఁ గంఠమునకును, వ్రాయుటకుఁ బ్రతిబంధకముగా హస్తమునకును వణకు ప్రాప్తించినది. పరిచితులను బోల్పలేనంత నేత్రావరోధముఁగూడ సంభవించినది. నడకకు వీలు లేకుండఁ బాదములు తేలిపోవుచున్నవి. ఇట్టి దుస్థితికి నా యేఁడునింవత్సరములకు మునుపే నేను లోనయినాఁడను. వినుఁడు:—

"మ. గళమాధుర్యము హస్తకౌశలముతోఁ గంపంబునం జాఁకెఁ; బే
రలలం దూఁగెడు నావతేవ నొడ లూఁగాడం గడంగెన్ నడన్;
బొలయన్ గొంతెడఁగాఁ, గనుల్ పరిచితుం బోల్పంగ లేకుండెఁ; వీ
నుల కింకన్ జరగాలి సోక దటు; రెండుండెబ్బదయ్యెన్ సమల్."

భక్తచింతామణియు, నావదుద్ధారకుఁడు, నార్తరక్షామణియు నగు పరమేశ్వరుని నిర్హేతుకజాయమానకటాక్షముచేత నేను దినములు పుచ్చుచున్నాఁడనే గాని యుపన్యాసము వ్రాయుటకుఁ, జదువుటకు, నిద్వచ్ఛిఖామణులచే నలంకరింపఁబడిన యిట్టిమహాసభ నడుపుటకు సామర్థ్యము గలవాఁడను గాను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అందుచేత నాప్రసంగము లోటుపాటులతోఁగూడి మీ కాశాభంగము గలి గింపవచ్చును. కాన మీరు నాయందుఁ గరుణించి నాకుఁ దోడుపడి సభ జయప్రదముగా జరుపవలయు నని వేఁడుకొనుచున్నాను.

ఈసభ మును సొకసారి యీపట్టణమున 1913 సంవత్సరమున జరిగెను. ఆసభకు గీర్తిశేషులైన శ్రీరాజా పానుగంటి రామరాయనింగారు అధ్యక్షత వహించి దానిని మిక్కిలి జయప్రదముగా జరిపిరి. ఈసమావేశము రాజమహేంద్రవరమున జరుగుటకిది రెండవపర్యాయము. రాజమహేంద్రవరము పేరు విన్నచో మతాస్తికియు నాంధ్రసారస్వతానురక్తియుఁ గల ప్రతిమనుష్యునిహృదయము సంతోషమున నుప్పొంగక మానదు. ఏలయనఁ బితృవాక్యపాలనదీక్షితుఁడయిన రఘువరేణ్యుఁడు రామచంద్రుఁ డీమహానదీతీరమునఁ బర్ణశాల నిర్మించుకొని తనయార్యాసీతాదేవిని నిర్విఘ్నముగాఁ గొనసాగించెనో, కళత్రవియోగమైనకాలమునఁ జల్లని యీయేటినీరములలో స్నానముఁ జేసి తన విరహసంతాపము గొంతవఱకుపశమింపఁ జేసికొనెనో, పరమపతివ్రతాతిలకమైన సీతామహాదేవి స్నానపానములచేత నేనదీజలము పవిత్ర మయ్యెనో, యట్టి పావనగోదావరీనది యీపట్టణమునకుఁ బశ్చిమభాగంబునఁ బ్రవహించియేగదా లక్షలకొలఁది త్రైర్థికులఁ బవిత్రులఁ జేయుచున్నది. ప్రథమాంధ్రమహాకవియనియు, వాగనుశాసనుఁ డనియు సుప్రసిద్ధబిరుదములు వహించిన నన్నయభట్టారకుని కవితారసము, తద్గ్రాతమీప్రవాహసదృశమై, యనర్గళమై, సర్వరసజ్ఞాస్వాద్యమై, మనోరంజకమై వెలసినది యీనగరమందేగదా? అనేకసువర్ణాలంకారములతో, మృదుసుందరపదవిన్యాసములతో, బహుళార్థకల్పనాచమత్కృతులతో, నిరుపమానరమణీయభావములతో, మధురతరధ్వనులతో, ముదిమి నెఱుఁగక నేటికిని సరాంగసౌష్ఠవము గలిగి విరాజిల్లుచున్న శ్రీనాథమహాకవికవితాకన్యక యీనగరవీథులయందేగదా మనోహరగానము గావించినది? చాళుక్యసామ్రాజ్యలక్ష్మికిఁ బట్టగొమ్మయై, రెడ్డిరాజుల మహావైభవమునకు నిలయమై వేఁగీనాడుమునకు నాయకమణియై యీపట్టణమేగదా చిరకీర్తి గడించినది? చాళుక్యవంశాలంకారుఁడు, నాంధ్రమహాభారతకృతిపతి, నన్నయభట్టనారాయణభట్టప్రముఖుల కాశ్రయుఁడు, శూరశిఖామణి, రాజశేఖరుఁడు నయినరాజరాజున కీనగరమేగదా రాజధాని యైనది? చీఁకటియుఁ, గళింగయు, సింహాచలముఁ, జిల్కనుద్రము మున్నగు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దూరస్థానములవఱకుఁ దమరాజ్యమును వ్యాపింపఁజేసి, జయస్తంభములు నిలిపి, శ్రీనాథాదిమహాకవుల కాశ్రయులై, 'జగన్నొబ్బగండ' బిరుదుగల పెండ పూఁడి యన్నయమంత్రి మొదలగు నమాత్యప్రముఖుల కేలిక లై, స్మరణీయు లయిన వీరభద్రేశవేమభూపాలురకు నీపురమే గదా యునికిప ట్టయినది? శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచనైషధాది కావ్యములను, రాజశేఖరచరిత్రము మున్నగుగద్యకావ్యములను, నాంధ్రసరస్వతి కపూర్వాలంకారమైన యాంధ్ర కవులచరిత్రము మున్నగుశతాధికగ్రంథములను రచియించి మేటికీర్తి గాంచిన నామిత్రులు కందుకూరి వీరేశలింగకవిగారికిని, భాషాత్రయవేత్త యై యుత్తర రామచరిత్రము, మృచ్ఛకటికము మొదలయిన మహానాటకముల నాంధ్రీక రించి ప్రఖ్యాతిగాంచి యానాఁటి రాజమహేంద్రవరకవిత్రయములో నొకరైన వావిలాల వాసుదేవశాస్త్రిగారికిని నివాసస్థానమైన దీవట్టణమేగదా? ఇంతటి యీనగరప్రాశస్త్యము నామనమున దృఢముగ నాటుకొనుటచేతనే కాకినాడ పురమును మొట్టమొదట సందర్శించినప్పుడును, బదపడి రాజరాజనరేంద్ర పట్టాభిషేకస్మారకమహోత్సవము బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహకవిగారి షష్టిపూర్తిమహము నిట జరిగినసందర్భములను నే నీపట్టణమహిమను గూర్చి యీక్రిందిపద్యములుమూఁడును రచించి మదీయచాటుప్రబంధమునఁజేర్చుట గలిగినది. వీనియం దతిశయోక్తి లేశమును లేదు. మూఁడవపద్యము పునర్ము ద్రణమునఁ గానఁబడును.

గీ. ఈడునకుఁ జిన్నవై కాకినాడనగరి, యెమ్మెలనుమీఱు రాజమహేంద్రపురిని
పడుచుభోగముచానకుఁబసలు మెండు, ముసలిమువ్వైదువకునింతపసుపుబొందు.

మ. కురువంశాంకుర మేమహార్తమున శంకుస్థాపనం జేసినో
పురమం గట్టను రాజమహేంద్రుఁడు, మఱేమూర్తంబునం గావ్యమున్
విరచింపం గవినన్నభట్టు పసుపుంబిళ్లారిఁ బూజించెనో,
సిరియున్ వాణి, వసింత్ర నేఁడుఁజెలిమిన్ శ్రీరాజమహేంద్రంబునన్. 2

శా. శ్రీమన్నన్నయ రాజమహేంద్రమునవేసెన్ బంచమామ్నాయన
న్నామంపుం గృతిమొల్ల తెల్గునకు నేనాఁ, డాయెవేయేండ్లు; గో
దామాహాత్మ్యమొ, భూమిసారమొ, యటన్ దద్వృత్తమూలాన, నె
వ్వేమిన్ లేకయె, ప్రస్ఫురద్రసము లై యిప్పుడ్ ఫలించుం గృతుల్.

అత్తకోడండ్రయిన లక్ష్మీనరస్వతులు పరస్పరకలహంబులు లేక యీపు రమునఁ గలసిమెలసి యున్నటులఁగాన నాంధ్రదేశమున మఱియొకచోట

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నెక్కడ లేరనుట నిర్వివాదాంశము. పూర్వోక్తము లయినకారణములచేతఁ బరిషద్వార్షికసభ మరల నీవత్సర మిచ్చటికి వచ్చుట, యాంధ్రభాషామోహామణి పుట్టినింటిసొబగు తాను మఱియొకమాఱు చూడఁగోరి యని నేనుభావించెదను.

సర్వవిధముల మనము సంతోషింపవలసిన యీమహోత్సవ సమయమున నతివిషాదకరమయినయొకవిషయము మీ స్మరణమునకుఁ దేవలసివచ్చి నందులకై నేను మిక్కిలి చింతించుచున్నాను. అభినవకృష్ణరాయఁ డనియు, నఘునాతనాంధ్రభోజరా జనియు ననర్ఘబిరుదములు దాల్చిన శ్రీపిఠాపుర మహారాజుగారికి శ్రీరాజావేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారికి ధర్మపత్నీవియోగరూపమున గొప్పకష్టము సంభవించిన దని మీరందఱు వినియుందురు. ఈకష్ట మారాజకుటుంబమునకే గాక యాంధ్రదేశమున కంతకు—నొక్కయాంధ్రదేశమున కననేల—దక్షిణహిందూస్థానమున కంతకు సంభవించిన కష్టమని నిశ్చయముగాఁ జెప్పవచ్చును. 'ఇచ్చెనాయేనుఁగుపాఁడి' యని విజయవిలాసములోఁ జెప్పినట్లు శ్రీసూర్యారాయమహారాజుగారు చేతి కెముకయే లేదన్నట్లు లెక్కోధర్మసంస్థలకు లక్షలకొలఁది విరాళము లిచ్చి పోషించిరి. 1915 సంవత్సరమున బళ్లారిలో జరిగిన పరిషత్సభకు నేను రచియించి యంపినపద్యములలోని యీక్రిందిసీసమువలన వారియౌదార్యాదులు వ్యక్తపడఁగలవు,

సీ. గ్రామ్యసంపర్కదౌర్భాగ్య మాంధ్రమునకు, బడులఁజేకుఱనిష్టపడనిసుమతి
రాజ్ఞహేంద్రమున విభ్రాజితసౌధంబు, గట్టించి, బడి కిచ్చినట్టిదాత
కాకినాడను బీఠికాపురంబునఁ దనకాలేజి హైస్కూళ్లు గలవలంతి
యనదబిడ్డలకు విద్యాబుద్ధు లబ్బఁగా, శరణాలయం బిడ్డ సదయహృదయుఁ,
డాంధ్రసాహిత్యపరిషదధ్యక్షుఁ, డాంధ్రకోశరచనాదికప్రేరకుండు, రావు
వేంకటకుమారమహిపసూర్యాంకుఁడెట్లు, కృష్ణరాయప్రశంసనస్ఫురింపకుండు?

(వసురాయచాటుప్రబంధము.)

ఈ యాంధ్రసాహిత్యపరిషత్తు ప్రారంభించిన నిఘంటువునకు లక్షరూప్యములు విరాళ మిచ్చిన మహాదాత యు, ననేక కవుల ను విద్వాంసుల ను వేతనములిచ్చి నిల్పి గ్రంథముల రచింపఁజేసి, వాఙ్మయసేవాపరుఁడైన పండిత పక్షపాతియు, నాంధ్రసాహిత్యపరిషత్తునకుఁ బోషకుఁడునైన ఘనుఁ డీమహా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రాజేంద్రా! ఇట్టి ప్రభువునకు నిటువంటి గొప్పకష్టము సంభవించుట మిక్కిలి శోచనీయమని వేఱుగాఁ జెప్పనేల? దుఃఖమహాసముద్రమున మునిఁగియున్న యామహారాజుగారికిని, వారికుమారులకును, గుటుంబమునకును, నీసాహిత్య పరిషత్సభ్యులమనను, మీయందఱిసభ్యులమనను దుఃఖోపశమనాభ్యర్థనమై సానుభూతి వెల్లడించుచున్నాఁడను. ఈదుఃఖసాగరమును దరించుటకుఁ బరమదయాళుఁడగుపరమేశ్వరుఁడు తగిన మనోధైర్యమును శ్రీవారికిని, వారిపుత్రీపుత్రవర్గమునకును బ్రసాదించుఁగాక! పరమసాధ్వీశిరోరత్నమైన యాదేవియాత్మకు నశ్వేశ్వరుఁడు శాంతి ననుగ్రహించుఁగాక!

ఆంధ్రసాహిత్యపరిషత్తులో సభ్యులుగానుండి దీనిమీఁద నత్యంతాభిమానము గలిగి, నిరుటివార్షికసభ బరంపురములో జరుపనిశ్చయించి, యచ్చటి కీపరిషత్తు నాహ్వానించిన బ్రా॥ శ్రీ నేమాని నరసింహశాస్త్రులనా రాకస్మికముగాఁ బాఠశాలలోఁ బాఠముఁ జెప్పుచు స్వర్గస్థులైరని మీకు విన్నవింప వలసి వచ్చినందులకుఁ జాల విచారించుచుఁ బరిషత్సభ్యులమున వారికుటుంబమునకు మనసానుభూతి దెలియఁజేయుచున్నాను.

పరిషద్విషయమున నే నీసందర్భమున నొకమనవి చేయఁదలఁచుచున్నాఁడను. వంగమహారాష్ట్రాదిదేశములలో స్వస్వదేశభాషాభివృద్ధి నిమిత్తము పరిషత్తులు బైలుదేఱి, తత్తద్భాష్యములను బెంపొందించుచున్న కాలమున, 2,20,00(,00 లు జనులుగల యాంధ్రదేశమున, సారస్వతసేవార్థము నెలకొల్పఁబడిన ప్రతిష్ఠాపన మొక్కటియయిన లేకపోవుటకు ఖేదమునొంది చెన్నపురిలోఁ బ్రెసిడెన్సీ మేజస్ట్రేటుగానుండి, యెన్నో పనితొందరలు గలిగియు నందులోనే తీఱికఁజేసికొని "యాంధ్రసాహిత్యపరిషత్తు" స్థాపించి, యనేక మహారాజులను దానికిఁ బోషకులుగా నేర్పఱిచి, స్వార్థపరత్వ మెంతమాత్రము లేక తమకాలమును ధనమపలుకుబడిని బరిషత్తునిమిత్తమే యుపయోగించుచుఁ బరిషద్వృద్ధియే ప్రధానకార్యముగా నవలంబించి, వృద్ధులయ్యు శ్వాసకాసములవల్ల బాధపడుచుండియు వానిని సరకుగొనక సంవత్సరమున కొక్కొక్కతావున నాంధ్రదేశమునందలి యన్నిమండలములలోను సభలు జరుపుచు, నాయాసభల కరిగి జయప్రదముగా వానిని సాగించుచు దేశసేవయు వాఙ్మయసేవయుఁ దన్మూలమున నాంధ్రమహాజనసేవయు నిరంతరాయముగఁ జేయుచున్న దేశాభిమానికి శ్రీజయంతి రామయ్యపంతులుగారికి మనయాంధ్రసాహిత్యపరి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

షత్తు మనఃపూర్వకముగాఁ గృతజ్ఞత గనఁబఱుపవలసియున్నది. ఉపకారవేతన ము వందలకొలఁది రూప్యములు నెలనెలకు నందుకొనుచు, నేవిధమైన లోక సేవయు లేక గుటుంబపోషణమాత్రముఁ జేసికొనుచు హాయిగాఁ గాలక్షేప ముసేయుచుండు వారివలెఁగాక, శ్రీరామయ్యపంతులుగారు వైరీతిగా మాతృ దేశసేవఁజేయుచున్నందుకు మన మందఱము వారి కభివందనశతంబులు సమ ర్పింపవలయును.

ఇఁకమీఁద నన్నయత్రిక్కనాది ప్రాచీనమహాకవులకును, నాధునిక విద్వ త్కవులకును నమస్కరించి, యీయాంధ్రపరిషత్తుఁగలన మనకు, మనదేశమునకుఁ గలుగులాభముల నించుకయుగ్గడించుచున్నాఁడ.

(1) పరిశుద్ధమై సలక్షణమై విచక్షణగ్రాహ్యమై యలరారుభాష గ్రంథ ములయం దుండవలె ననునదే యీపరిషత్తుయొక్క యుత్తమసంకల్పమగుటఁ గడుంగడుఁ శ్లాఘనీయము. కాలానుసారముగా జనసామాన్యమున కుపయో గించుగ్రంథము లన్నియుఁ బైనియమములం బాటించి సాధ్యమైనంతసులభశైలి ని రచియించుట యీనాఁటిరచయితలంద ఱాదర్శముగా నిలుపుకొనుట మంచి ది. లాక్షణికమైనభాషాప్రయోగములకై పరిషత్తు ప్రయత్నముచేయుచుండుట ప్రశంసనీయము. ఈప్రయత్నము సముచిత మని తలంచియేగదా పాఠశాలల లో లక్షణవిరుద్ధమైనభాషనుపయోగింపఁగూడ దని యధికారులు శాసించిరి!

(2) తంజాపురము; చెన్నపురము మొదలగుననగరములలోను దెనుఁగు దేశమునందలి బహుగ్రామములలోను గలపురాతనకవిరచితగ్రంథములు చెద పురుగులపాలఁబడి నశింపకుండఁ, జివికి చినిగి నిష్ప్రయోజనములు గాకుండ, వానిం దెప్పించి నిజభాండాగారమున నిలిపి యాంధ్రసారస్వతమున పరిషత్తు చేయుచున్న మహోపకార మింతింత యని చెప్పనలవి గాదు. కొన్ని వేలగ్రంథ ములు పరిషద్గ్రంథాలయమున సేకరింపఁబడియున్నవని విని మిక్కిలి సంతసించు చున్నాను. ఈపరిషత్తు లేకపోయినయెడల నెన్నోయమూల్యగ్రంథములు క్రిమిదష్టములై నామరూపములు లేక నాశనమొందియుండునుగదా. అట్టికష్ట మును దొలగించుటచే నాంధ్రవాఙ్మయమున కీపరిషత్తు మహోపకారక మని తలంపవలయును.

(3) ఈపరిషత్తు పత్రిక నొకదానిని ప్రకటించుచుండుటగూడ మహో త్కృష్టకార్యము. కేవలభాషావిషయములు, సారస్వతవిషయములుఁ బ్రత్యేక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ముగా లాక్షణికభాషలోఁ బ్రకటింపఁబడ్డ పత్రిక యాంధ్రదేశమున నిప్పుడు లేదు ఆగొప్ప వెలితి యీపత్రికవలనఁ దీఱినదనుట నిస్సంశయము. ఇందుఁ బ్రకటింపఁబడువిమర్శనములు, వాఙ్మయసంబంధమైనవ్యాసములు నమూల్యము లని వేఱుగఁ జెప్పనక్కఱ్ఱలేదు. ఈపత్రిక పత్రికాసము ప్రకటింపఁబడక రెండేసి నెలలకొకసారి ప్రకటింపఁబడుట శోచనీయము. దీనికి ధనాభావమే కారణ మని తోఁచుచున్నది. వాఙ్మయాభిమానముగల యుదారధనికులు తగినప్రోత్సాహ మొసఁగి మాతృభాషాసేవఁజేయుఁ గంకణముగట్టుకొన్న యీపత్రికాలలామ మును బ్రతికూనము స్ఫురద్రూపముతో వెడలి యాంధ్రులకెల్ల హృదయా నందము గలిగించునట్లు చేయుదురుగాక !

(4) ఆంధ్రభాషయుదలి తత్సమ తద్భవ దేశ్యశబ్దముల కన్నింటికిని సరియైనయర్థములఁ దెలుపుసంపూర్ణనిఘంటువు మనభాషలో నింతవఱకు లేదు. ప్రప్రథమమున బ్రౌణ్యనిఘంటు దీనివెలితిఁ గొంత దీర్చినది. వైదేశికు లయ్యు బ్రౌనుదొరగారు మనభాషయు దత్యంతాభిమానము గలవారై తాళ పత్రలిఖితములయిన యనేక మహాగ్రంథములకు వ్యాఖ్యానములు వ్రాయించి వానిని ముద్రింపించుటయేగాక యాంధ్రాంగ్లేయనిఘంటువు, నాంగ్లేయాంధ్రని ఘంటువు నను రెండుగ్రంథములు బహుపండితసాహాయ్యమున రచియించి మనకుఁ జేసినమేలును మన మెన్నఁటికిని మఱువఁజాలము. అటుతరువాత మహా పండితులయిన పరవస్తు చిన్నయసూరిగా రాంధ్రభాషాభిలాషుల కత్యంతోప యుక్తమైన బాలవ్యాకరణమును, నీతిచంద్రికను రచియించి యాంధ్రశబ్ద ములకు నుచ్చారణనిఘంటువు నొకదానిని గూడ నిర్మింపఁబూనియది పూర్తిగాక మునుపే యాంధ్రులభాగ్యహీనతచేఁ బరమపదించిరి. పిమ్మట బ్రహ్మశ్రీ బహు జనపల్లి సీతారామాచార్యులవారు సూరిగారిపూనికను గొనసాగింపఁ దలఁచి సారస్వతనముద్రమును దరిచి చిరకాలపరిశ్రమముఁజేసి తమపరిశ్రమమునకు ఫలితముగ శబ్దరత్నాకర మను నొకనిఘంటువును రచియించి యాంధ్రలోక ముయొక్కకృతజ్ఞతకుఁ బాత్రులై కీర్తిశేషులైరి. భాషాభిమానులగు మనదొరత నమువా రాగ్రంథమును బ్రకటించి మనకు మహోపకారముఁ జేసిరి. బ్రౌణ్య నిఘంటువునందును, శబ్దరత్నాకరమునందును లేనిపదము లనేకము లింకను గానవచ్చుచున్నవి. పూర్వోక్తనిఘంటుకర్తలకు లభింపని యనేకప్రాచీనగ్రంథ ములు నేఁటికాలమునఁ బరిషత్తునకు లభించుచుండుటచే సంపూర్ణనిఘంటు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విప్పుము లిఖించుట కవకాశము గలుగుచున్నది. తదవకాశమున బుర్రస్కరించుకొని శ్రీజయంతి రామయ్యపంతులుగారు సంపూర్ణనిఘంటు నిర్మాణము పరిషత్తుయొక్క ప్రథమకర్తవ్యముగా బరిగణించి, దానికి వలయు ప్రయత్నములఁ జేయఁగా శ్రీశ్రీశ్రీ పిఠాపురమహారాజుగారు నిఘంటురచనమునకు, ముద్రణమునకు లక్షరూప్యముల విరాళము వాగ్దానముఁ జేసిరి. ఈరూపమి యిరువది సంవత్సరములనుండి నిఘంటురచనము జరుగుచునేయున్నది. కాని, యాంధ్ర మహాజనులకనులపండుగానింతవఱకొకసంపుటమైనఁ బ్రకటింపఁబడకపోవుట శోచనీయము. అయిన నింతమాత్రముచేత మనము నిరుత్సాహపడఁగూడదు. మహాకార్యములు కొనసాగుటకుఁ జిరకాలము పట్టుననన్నచూట మనముజ్జక్తికిఁ దెచ్చుకొనవలెను. ఆంధ్రమున వాడుకొనఁదగిన నర్వతత్సమపదములును, నైకృతములకుఁ బ్రకృతిరూపములును. శక్యమైనంతవఱకు దేశ్యపదములకుత్పత్త్యర్థములు, నావశ్యకస్థలములకు ద్వితీయాదివిభక్తులయుఁ దెచ్చినానైన నుభయవచనములకు సాధుప్రయోగములును, దదుత్తమనిఘంటువునఁ గాననయ్యెడునని నేను దలంచుచున్నాను. నిఘంటుకార్యస్థానము పిఠాపురమునకు మార్పఁబడినదిమొదలుకొని నిర్విఘ్నమై యంతరాయము లేనికృషి జరుగుచున్నది. మహాపండితులు పలుపురు వారియావచ్ఛక్తి వినియోగించి సత్వరముగ దానిని ముగింపఁ బ్రయత్నించుచున్నారు. రామయ్యపంతులుగారును దమచిరమనోరథము కార్యరూపముగా బరిణమించి యాంధ్రలోకమున కానందముగలిగించు సమయ మెప్పుడు వచ్చునాయని యుత్సుకులైయున్నారు. ప్రథమసంపుటము విజయవాడలో ముద్రిత మగుచున్న దని విని యెంతయు సంతసించుచున్నాఁడను. పరిషత్తు చేయుచున్న కార్యము లన్నిటిలో నిఘంటునిర్మాణము మహోన్నతమైనది. ఆంధ్రసరస్వతి కీనిఘంటువు నవరత్నఖచితమైన కిరీట మని చెప్పవచ్చును. ఇట్టిరత్నఖచితసువర్ణమకుటము నాంధ్రసరస్వతికి సమర్పించుచున్న శ్రీపిఠాపురమహారాజుగారు మనచుందఱకృతజ్ఞతకుఁ బాత్రు లని మఱి యొకసారి యిచ్చటఁ బ్రశంసించుట యప్రస్తుతము గాదని మనవిచేయుచున్నాను.

(౯) పరిషత్తువలనఁ గలుగుచున్నలాభములలోఁ గట్టకడపటిదియుఁ, గడపటిదయ్యు ముఖ్యమైనదియు నగునది మఱియొకటి గలదు. అదియే దన? ఆంధ్రదేశముయొక్క నానాభాగములనుండి సారస్వతసేవాపరతంత్రులగుమహనీయులనేకులు ప్రతిసంవత్సరమొక్కచోఁ జేరి పరస్పరదర్శనసంభాషణసౌఖ్య

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మనుభవించుచు మహోపన్యాసములుచేసి, వ్యాసములువ్రాసి చదిని విని యానందముతో రెండు దినములు గడపుటయె. ఇట్టి సమ్మేళనములవలనఁ గలుగులాభము లెక్కించికాని, తూఁచికాని, కొలిచికాని యింతనిచెప్పుటకు శక్యముగాదు. ఆంధ్రవాఙ్మయవిషయమున, నద్దాన దేశమునఁ గలిగినసంచలనమును, జనులకుఁ గలిగినవాఙ్మయసేవాసక్తియుఁ దలంచినపక్షమునఁ దత్ప్రయోజన మనిత మని మన మూహించుకొనవచ్చును. నేటికాలమున సలక్షణాంధ్రగ్రంథపఠనమునందుఁ బురుషులకు, స్త్రీలకు, బాలురకు, వృద్ధులకు మునుపటికన్న నెన్నియుంగుగో యుత్సాహము హెచ్చినది. ఇది యంతయు మన పరిషత్తుచేసిన మహోపకారమె. పూర్వోదాహృతములైనప్రయోజనములే గాక యీపరిషత్తువలన నింకనానేకప్రయోజనములు గలవు. వానినెల్ల నేనిచ్చట నుగ్గడింపఁబూనను అనుభవైకవేద్యములగుటచే వానిని మీరే తెలిసికొనవచ్చును.

ఇంక మనపరిషత్తు చేయఁదలసినకార్యములంగూర్చి యించుక ముచ్చటింప ననుజ్ఞవేఁడెద ఎటువంటిమహాపురుషులు సభ్యులుగానుండి, మెటువంటిపరిషత్తుల నడుపుచున్నను లక్షలకొలంది మూలధనముండినం గాని యీపరిషత్తులు నెఱవేర్పఁదలసిన కృత్యము లన్నియు సంపూర్ణముగా నిర్వహింపఁబడవు. 'ధనమూల మిదం జగ' త్తనుమాట యన్నివిషయములలోను సత్యమే మహారాజు లనేకులు ధనసాహాయ్యముంజేసి దీనిని సంరక్షించుచున్నను, నీపరిషత్తు ధనాభావముచేత బక్కచిక్కి యంగసౌష్ఠవములేక యున్నదని యెల్లవారు నిర్వివాదముగా నొప్పుకొనక తప్పదు పరిషత్పత్రిక ప్రతిమాసముఁ బ్రకటింపఁబడక సంవత్సరమున కాఱుసారులె ప్రకటింపఁబడుటయే యందులకుఁ బ్రథమనిదర్శనము. మనసారస్వత మిరుకను వేయిపుంగులు వృద్ధికావలయును. సంస్కృతవాఙ్మయమునందున్న గ్రంథములలో భారతభాగవత రామాయణములును, గొన్నిపురాణములుమాత్రమే యాంధ్రీకరింపఁబడినవిగాని, యావాఙ్మయమునందున్న యనేకగ్రంథములు నేటికిని మనభాషలోనికి రాకయున్నవి. పాశ్చాత్యపండితు లనేకులు సంస్కృతవాఙ్మయపరిచయముఁజేసికొని యాసారస్వత మంతయు మథించి వేదాదిసమస్తగ్రంథములను దమభాషలలోనికి మార్చుకొనిరి. కేదకాలనిర్ణయములనుగూర్చి కాని, యార్యుల ప్రథమనివాస స్థానమునుగూర్చి కాని, హింధువుల ప్రాచీననాగరకతఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గూర్చి కాని, వేదశాస్త్రముల ప్రాశస్త్యమునుగూర్చి కాని మనము తెలిసికొనవలయు నన్నపక్షమునఁ దద్వైదేశికపండితుల గ్రంథములె ప్రాయికముగా నిప్పుడు మనకు ముఖ్యాధారములుగదా! ఈవిషయమున మనభాషయొక్క దారిద్ర్యమును గాంచిన నెవనిమనస్సు విషాదపూరితముగాదు? మనము గమ్యస్థానమున కెంతోదూరముననుంటి మని యెవ్వరు నిట్టూర్పు విడువరు? ఇంతవఱకు వేదముల నెవ్వరు నాంధ్రీకరింపలేదు. ఆంధ్రభాషలో సంస్కృత వ్యాకరణము నెవ్వఁడు బూర్ణముగ వ్రాయలేదు. షడ్దర్శనములు, గృహ్యాది సూత్రములు, మన్వాది స్మృతులు, బ్రహ్మజ్ఞానసముద్రము లని చెప్పఁదగినయు పనిషత్తులు, నివియనియనేల? సంస్కృతమునందలివాఙ్మయమంతయు నాంధ్రమున నవతరించుట యత్యావశ్యక మని తలంచుచున్నాను. ఈనాయభిప్రాయము దరిద్రునిరథముగాకపోవుటకాక! రమారమి యేఁబదిసంవత్సరముల క్రిందట శ్రీమన్నవ బుచ్చయ్యపంతులుగారు ఋగ్వేదప్రథమమండలమునకు, ద్వాదశోపనిషత్తులకును, గొన్ని స్మృతులకు నాంధ్రటీకాతాత్పర్యములు వ్రాయించి ప్రకటించి యీవిషయమున మెచ్చఁదగినకృషిచేసియుండిరి. కాని, యాగ్రంథములు పునర్ముద్రణము లేక నామావశిష్టములైయున్నవి. శ్రీమచ్ఛంకరభగవత్పాదవిరచితమయిన బ్రహ్మసూత్రభాష్యమును, "శ్రీమదాంధ్రశారీరక" మనునామముతో 1889 దవ సంవత్సరమున సగమును, 1899 దవ సంవత్సరమున సగమునుగా, నాలు గధ్యాయములును గీర్తిశేషులు, రావుబహద్దరు, బ్రహ్మశ్రీ వల్లూరి జగన్నాథరావుగారు (డిప్టీకలక్టరు) పద్యగద్యరూపమునఁ జక్కగఁ దెలిఁగించి రెండు సంపుటములుగా ముద్రింపించి యాంధ్రుల కృతజ్ఞతకుఁ బాత్రులయిరి. తద్భాష్యమునే 1918, 1919, 1921 సంవత్సరములలో శ్రీపిఠాపురమహారాజుగారు, కీర్తిశేషులైన శ్రీపురాణపండ మల్లయ్యశాస్త్రులవారిచేతఁ దేటతెల్లముగవచనమునఁ దెనిఁగింపఁజేసి నాల్గుసంపుటములుగఁ బ్రకటించి వాసి గాంచిరి. తక్కినభాష్యములు గూడ మనభాషలోనికి మార్పఁబడునత్తరి మెప్పుకు వచ్చునోగదా! మఱియు నితరభాషలన్నింటినుండిగూడ శాస్త్రగ్రంథములు, మతగ్రంథములు మనభాషలోనికి రావలసినవె. డాక్టర్ చిలుకూరి నారాయణరావుగారు మహమ్మదీయుల వేదగ్రంథమైన కురాను దెనిఁగించుట ప్రశంసనీయమైనకార్యము. మహోదారులగు శ్రీమునగాల రాజాగారగు శ్రీనాయని వేంకటరంగారావుగారియొక్కయుఁ,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కీర్తిశేషులగు శ్రీకొమ్మర్రాజు లక్ష్మణరావుగారియొక్కయుఁ బ్రోత్సాహప్రయత్నములవలన నాంగ్లేయభాషనుండి ప్రకృతిశాస్త్రగ్రంథములనెన్నిటినో తెనిఁగించి విజ్ఞానచంద్రికామండలి చేసిన సేవ యెంతయు శ్లాఘనీయము. లక్ష్మణరావుగారు కీర్తిశేషులగుటచే నిప్పు డప్పని నిలిచిపోయినది. ఇది మిక్కిలి శోచనీయము. దేశచరిత్రములుగూడ మనసారస్వతమున మిక్కిలి తక్కువగానున్నవి. ఈసందర్భమున బ్ర॥ శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు చేసినసేవకడుఁగడు మెచ్చఁదగినది. వారు వెనుక వ్రాసినచరిత్రముల సంస్కరించి మరలసంపుటములుగా ముద్రింపవలయు నని గతసంవత్సరమునఁ జెన్నపట్టణమున నొకసభ సమకూర్పఁ బడినది. ఆసభయొక్కప్రయత్న మచిరకాలములోనే సఫలమగుఁగాక ! మనభాషలోఁ బ్రకటింపఁబడునట్టి పత్రికలుగూడ మితసంఖ్యగలవైయున్నవి. పత్రికాసంపాదనవిషయమున దేశస్థులలో శ్రీకాశినాథుని నాగేశ్వరరావుగా రగ్రస్థానము వహించిరి. వారు బహువ్యయప్రయాసములకు లోనై ప్రకటించుచున్న యాంధ్రదినపత్రిక దేశమందలి సర్వభాగములకు నరిగి మతసాంఘిక రాజ్యాంగసారస్వతాది సర్వవిషయములలోను జనులకు నూతనాదర్శములఁ బ్రదర్శించి, లోకమందలి సమస్తవృత్తాంతములుఁ గరతలామలకము గావించుచున్నది శ్రీనాగేశ్వరరావుగారు దినపత్రికతోఁ దనినొందక వాఙ్మయవిషయములు, విమర్శనములుఁ బ్రకటించుటకై భారతి యనుమాసపత్రిక స్థాపించియున్నారు. అది దినదినాభివృద్ధినొంది పూర్ణచంద్ర చంద్రికవలెఁ గళాపరిపూర్ణయై నెలకొకసారి దర్శన మిచ్చి కువలయానందముం జేయుచున్నదని యుగ్గడించుట పొగడ్త గాదు. వారపత్రికలలోఁ గృష్ణాపత్రిక యు, సమదర్శినియు, దేశసేవయుఁ, ద్రిలింగయు జనాదరణముఁ బడయుచున్నవి. స్త్రీలయుపయోగమునిమిత్తము చెన్నపురమునఁ బ్రకటింపఁబడుచున్న గృహలక్ష్మి తన కృత్యమును సామర్థ్యముతో నిర్వహించుట చాలసంతోషదాయకము. పరిషత్పత్రికవఁటి వింక ననేకములు బైలుదేఱి నూతన వాఙ్మయసృష్టిఁ జేయవలయును. మనభాషలో విమర్శనములు కొంతకాలమునుండి బయలుదేఱుచున్నవి. ఇందులోఁ బెక్కు విమర్శనములు వ్యక్తిదూషణములతో నిండియుండుచే గాని, విషయవిమర్శనముఁ జేయుటయఁదు గట్టిపూనిక గనఁబఱుపవు. అట్టి విమర్శనములు చాలించి విమర్శకులు సత్యాన్వేషణపరులై పరస్పరదూషణములు మాని, తమవిమర్శనము లాదర్శప్రాయములై యుండునట్లు కీర్తిశేషులైన కొమ్మర్రాజు లక్ష్మణరావుపంతులుగారివలె వ్రాయుదురుగాక !

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నవలలు, నాటకములు, బ్రహసనములు మొదలగునవి మితిమీఱి ప్రతిసంవత్సరముఁ బ్రకటింపఁబడుచున్నవి. స్వకపోలకల్పితములైన తత్తద్గ్రంథములలో నేవో కొన్నితప్పఁ బెక్కులు వాఙ్మయమునందుఁ జిరకాలము నిలుచునవికావు. ఈవిధ మగుసారస్వతమునకిది శైశవావస్థయగుటచేతఁ గాఁబోలుఁ దద్రచన మంతతృప్తికరముగా లేదు. ఆధునికులు సర్వజనహృదయంగనుములైనగ్రంథముల రచియించి యాంధ్రసరస్వతీపూజ సేయుమురుగాక ! ఈసంద ర్భమున రెండు ముఖ్యవిషయములు మీకు విన్నవింపవలసియున్నవి. అందు మొదటిది పాఠశాలలలోఁ గళాశాలలలో నేఁటికాలమున నాంధ్రవాఙ్మయమున కియ్యఁబడుస్థానము : 1910 సం॥రము మొదలుకొని యనఁగా విశ్వవిద్యాలయముయొక్క యాదర్శము మాఱినదిమొదలుకొని మొన్న మొన్నఁటివఱకుఁ గళాశాలలలో మాతృభాషకు స్థానము లేనేలేదని చెప్పవచ్చును. దైవానుగ్రహమున నాంధ్రవిశ్వవిద్యాలయము వచ్చినతరువాత నాంధ్రవాఙ్మయము 'నేను నొకవాఙ్మయమునే' యని మఱలఁ దలయెత్తుచున్నది. ఇంతమాత్రముతో మనము తనివిఁజెంది యుండఁగూడదు. మధ్యమపాఠశాలలలోను, నున్నతపాఠశాలలలోను, గళాశాలలలోను మాతృభాషాగ్రంథములఁ జదువువిద్యార్థులు పరీక్షలం దెట్టెటో కృతార్థులగుటయె ప్రయోజనముగాఁ బాఠ్యగ్రంథములు చదివి, పనితీఱినవెంటనే చదివినది మఱచి వైదేశికులవలె నాంగ్లేయముతోడనే కాలక్షేపము సేయుచుందురు. ఇట్టి యాచారము ప్రాయికముగా నాంధ్రవిద్యార్థులయందే గానవచ్చుచున్నది. ఇది మిక్కిలి విచారకరమైనస్థితి. ఈస్థితి మార్చుచేయుట కొకటిరెండుమార్గము లున్నవి. పరీక్షలలో నాంగ్లేయభాష నైచ్ఛికభాగముగఁ జేసి చరిత్రలు, భూగోళము, ప్రకృతిశాస్త్రము, గణితము మున్నగుభాగము లన్నియు మాతృభాషలోనే నేర్చికొన్నపక్షమున విద్యార్థులకు స్వదేశాభిమానము మాతృభాషాభిమానము దప్పక గలుగును. ఈపద్ధతి కళాశాలలలోఁ బ్రవేశపెట్టుటకుఁ గొంతయాలస్యమైనను మధ్యమోన్నతపాఠశాలలలో వెంటనే ప్రవేశపెట్టఁబడినపక్షమున నచిరకాలములోనెంతో లాభము సమకూఁడును. ఈవిషయమున మనవారందఱు గాఢమయినకృషి చేసినయెడల దొరతనమువారును, విశ్వవిద్యాలయాధికారులును దీనిని గమనింపకపోరు. రెండవవిషయమిది:—ఉన్నతపాఠశాలలలోను, మనకళాశాలలలోను నాంధ్రగీర్వాణాదిభాషాధ్యాపకులైన పండితులయవస్థ మిక్కిలి శోచ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నీయముగా నున్నది. శాస్త్రబ్రహ్మచారులు (బి. ఏ.) ను, సర్వకళాప్రవీణులు (ఎమ్. ఏ.) ను నగు నాంగ్లేయపండితులకు వందలకొలఁది జీతము లుండఁగాఁ బూర్వోక్తపండితులకుఁ గళాశాలలలో రు 75 లు మొదలు రు 95 ల వఱకు మాత్రమే జీత మున్నది. ఉన్నతపాఠశాలలలో రు 60 ల కంటె నెక్కువ జీతములు లేవు. కళాశాలలలో నుభయభాషాప్రవీణ శిరోమణిప్రముఖకఠిన తమపరీక్షలయందుఁ గృతార్థు లై ప్రసిద్ధికెక్కిన మహావిద్వాంసులకుఁ గూడ డెబ్బదియైదు మొదలుకొని తొంబదియైదురూప్యములవఱకే జీతము. రెండంకెలనేగాని జీతములో మూఁడంకెలను జూచుభాగ్యము వారి కబ్బుచుండుట లేదు. ఆంధ్రగీర్వాణాదులుమాత్రము భాషలు గావా? అహోరాత్రము కృషిచేసి చదువకుండ నావిద్య లూరక వచ్చినవా? ఈభాషల నేర్పునట్టి యుపాధ్యాయుల వేతనములవిషయమై తగినట్లు నవరింపవలయు నని విజ్ఞాపన ములు దొరతనమువారికి వెళ్ళినవి. కాని, యవియన్నియు నిరర్థకములైనవి. కళాశాలలలోని యధ్యాపకులకు రు 150 లు మొదలుకొని రు 250 లు వఱకు, నున్నతపాఠశాలలలో నధమపక్షము నఱువదిమొద లైనబడివఱకును జీతము లుండవలెను. విద్యార్థులకు మాతృభాషాసక్తి వర్ధిల్లుటకుఁ బూర్వోక్తాంశములు మేటిసాధనములు. సాహిత్యపరిషత్తువిషయములోఁగూడఁ దగినకృషిచేసి దేశ మున నాందోళనము గావింపవలయును.

విద్వచ్ఛిఖామణులారా! యీవిధముగా నాకుఁ దోఁచినపోలికను వాఙ్మయాభివృద్ధికై స్థాలీపులాకన్యాయముగాఁ గొన్నిసూచనలు చేసితిని. ఇంక నెన్నోవిషయము లుండవచ్చును. బుద్ధిమంతులుఁ, గార్యదక్షులు, లోకజ్ఞులు, భాషాభిమానులు, దేశాభిమానులు నయినమీరందఱుఁ గలసి సమాలోచనఁ జేసి 'దేశభాషలందుఁ దెనుఁగు లెస్స' యని యాంధ్రనాయకదేవునిచే బిరు దమునందిం—

మ. జయలక్ష్మీక్షితిభారతుల్, ప్రియత నశ్రాంతస్వయంగ్రాహ త
న్మయసౌఖ్యామృతసాగరోర్మిచయసమ్యక్ఖేలనవ్యాపృతా
శయుఁ గావించినకృష్ణరాయనిబిడాజఃపుంతివైదుష్య ధు
ర్యయశస్సాంద్రుఁడు, పాలితద్రవిడ కర్ణాటాంధ్రుఁ డింద్రుండిలన్.

సీ. ప్రబలించెనాంధ్రసామ్రాజ్య, మప్రతిమప్రతాపంబురిపుపురోద్దామకముగ;
నెగడించె నవకావ్యనిర్మాణ, మాస్థాన, మష్టదిగ్గజముల కాశ్రయముగఁ;

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గేలనందెఁ బ్రశస్తకృతులు, కర్తలు హైమ డోలికాందోళికాలాలితులుగ;
ఘటియించెఁబటుమహాకావ్య మమ్మతకల్ప నములోకశాస్త్రవిజ్ఞానదముగ;
నేలెఁ బుడమికన్న నెక్కుడుగా భాష, "నాంధ్రభోజుఁ డీతఁ" డన నెవండు
గంగతోడ ముజ్జగములఁ గ్రే ళ్ళుకుఁద, శ్రీకృష్ణదేవరాయకీర్తిలహరి.

అని పొగడ్తగాంచిన శ్రీకృష్ణరాయమహాప్రభువుప్రాపున నపూర్వరూపవిభ్రమ విశేషశోభితయయిన యాంధ్రసరస్వతి, పూర్వకాలపు భూషణములకుఁ దోడుగా ననేకనూతనాలంకారములు ధరించి, యాంధ్రదేశమునఁ బ్రతిపట్టణమందుఁ బ్రతిపల్లియందుఁ బ్రతిగృహమందు జగన్మోహనాకృతితోఁ గనులపండువుగా, వీనులవిందుగా, మనోరంజకముగా నృత్యముఁ జేయునట్లును, లోకములోని సారస్వతములలో నాంధ్రసారస్వత మగ్రస్థానముగాని, కనీసము సమానస్థానము గానియలంకరించునట్లును జేయ భాషాభిమాను లగు మీరు ప్రయత్నింతురుగాక యనియు, మీ ప్రయత్నములఁ బరమేశ్వరుఁడు ఫలింపఁజేయుఁగాత మనియుఁ బ్రార్థించుచు, నేతద్గ్రాతమీతీరపురాతనపుణ్యపట్టణమున శ్రీరామనవమీమహోత్సవపరంపరానంతరమున జరుగు నీయాంధ్రసాహిత్యపరిషద్వార్షికసభను గావించు నాప్రారంభోపన్యాస మీక్రిందిపద్యముతోవిరమించుచున్నాను.

మ. తలిదండ్రుల్ గలబిడ్డలుంబలెను భక్తవ్రాతముల్ భార మా
దల లేశంబును లేక లోకమున సీతామాత నీ విర్వురఁ
గల రన్నమ్మిక నోలలాడుచు మహానందాబ్ధి, జీవించుచుం
డ్రలజళ్ళన్న నెఱుంగ కెల్లపుడు; రామా ! యార్తరక్షామణీ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్రభారతీవాంఛ.

—శ్రీపతి త్ర్యంబకరావుగారు- బెజవాడ.—

—। నవరత్నములు ।—

ఉ. కృత్రిమభూషణమ్ములు ధరింపఁగ మానసముండు నొల్లనే
మాత్రము మామకీనసుకుమారులుఁ గాఁగలవారుఁగాన నా
పాత్రతనెంచి; నైజసహజమనోజ్ఞవిలాసభూషణో
ద్ధాత్రినిగాఁ బొనర్చి ననుఁ గైకొనుఁ డీరు మదాశిషమ్ములన్. ౧

ఉ. తిక్కన, వల్లకొవ్వి రుల తేనియవాకమునుంగఁజేసి స
మ్యక్కనకాంబరంబులు, సముత్థనిసర్గసువర్ణభూష లిం
పెక్కఁగఁ గాన్క వెట్టె నపుడేకద నామహనీయరేఖ న
ల్దిక్కులఁ బ్రాఁకిపోయె నవలీలఁగ నీపురికోటదాఁటుచున్. ౨

సీ అడిగితిన సముద్రాంతరాళచిరత్న రత్నమ్ము లొనఁగుపుత్రకులుఁగలరు
సూచింతునా వియచ్ఛోభస్వినీపద్మ మకరందమిము కుమారకులుఁగలరు
వాఁఛింతునా నిరవద్యభార్యంగద వ్రాతమ్ము గూర్చుకుట్టలునుగలరు
ఆసింతునా సుపర్వారామసౌఖ్యనంపదలీయఁజాలు నాత్మజులుఁగలరు
సెలవునిచ్చితినేని నిస్తులమనోజ్ఞ, భారతీకీరముందెచ్చు వారుఁగలరు
తలఁచితినయేని నాదునందనులఘాక, మైపులకరించు కొక్కొకమాటునాకు.

ఉ. నాయనలార ! కష్టపడినం దమపుత్రకుఁగోత్తరొక్కొ తా
మేయెడనేని దల్లులటు కీ మినుఁగూటిచి సొక్కుచుంటి న
త్యాయతమామకీనపదతామరసమ్ములఁ బూజనల్పఁగా
జేయుచునున్న వారు శ్రమఁ జిత్తములందగు దీక్షఁబూనుచున్. ౪

శా. కానీ, చెప్పెదనొక్కమాట యలుగంగాఁబోకుఁ డోయన్నలా
రా ! నాకాముది మేగుదెంచెను జిరత్నామేయసౌవర్ణభూ
షానీకమ్ములభార మొఁచెను మెయిన్నవ్వాట నాడెందమిం
పూనెన్ నైజమనోహరప్రకృతికన్యోదారసీమల్ కనన్. ౫

సీ. చెలువీను లేఁతపచ్చికలందు హిమకణప్రసవమ్ము లేరఁ దలంపుఁడయ్య
కొదమతుమ్మెదగాలి కొదుగనినెత్తమ్మి రేకులవేది నిర్మింపుఁడయ్య

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంజకొజాయహాస్యమొనర్చుమావికొంజిపుఠాకుఁబుట్టముల్ నేయుఁడయ్య
యరవిచ్చినట్టి క్రొవ్వఁబొండ్లకడకేగి యచ్చంపుఁబువ్వదేనె లడుగరయ్య
. పిలువుఁడీయిఁకఁగోయి ఁపేకటాఁడ్ర,నవ్యకుశూనవాసరాంతరములందుఁ
గవికుమారులుపెరినమ్ముగడలుకొనఁగ,నీజరత్యాతఁబూజింపనెంతుఁగాని.

చ. ముదుసలినాటఁ గోరికలు పుట్టుటకున్ సమయమ్మిదాటచే
నెదఁగల వాంఛ నీగతి వచించితి మీరు కళావిశారదా
స్పదులగువారు కావున భవత్సహజావరపోష్యఁ జేసి మీ
ముదుసలితల్లిఁ గాచుకొనఁ బోలదొకో చిరజీవిఁజేయుచున్. ౭

చ అలతిగ నన్నుఁ జూడఁదగవా! సరిబాసనెలంతుకల్ మన
మ్ములఁ బొగులం బ్రబంధయుగ పుంగవులెల్లరిఁ గృష్ణరాడ్ధరా
తలపతి పెంపొనర్పఁ గవితాసతి! నాకనుసన్నచాయలన్
మెలఁగఁగ నేనుబొందిన యనిర్వచనీయవిభూతి నెంచుఁడీ. ౮

మ. మును పెచ్చోట నఖండగౌరవయశమ్ముల్ కల్గి రాణించి యుం
టినొ యాపీఠములయందె నేఁడు తనయానీకమ్ము నర్థించుచుం
టిని గ్రొంగ్రొత్తమెఱుంగుసొమ్ములకు నేనే యాంధ్రభాషాంగనా
మణినా? కాన? వచింపుకాలము భవన్మాహాత్మ్యముల్ చిత్రములే. ౯

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆర్తరక్షామణి.

—ఓ వడ్డాది సుబ్బారాయుడుగారు !—

మ. శ్రుతులుల్ శాస్త్రములుం బురాణములు, చారుల్ మంచిశై మర్యసం
తతికిం జూపు హితోక్తులన్; నడిచి తన్మార్గంబులంనుచ్, మను
వ్యత ధన్యం బొనరించుకొంట కుపదేశం బీయఁ గష్టాలకుం
బ్రతు కీవంతయు ధార వోసితివి; రామా ! యార్తరక్షామణీ. ౨౬

మ. వడుగుంగుట్టఁడవై వసిష్ఠజనకుల్ వంపంగ, సైదోడు వెం
బడిరాఁ, గౌశికుసల్పుజన్నమును గావం బోయి, మారీచునిన్
జడధిన్ వ్రాల్చి సుబాహుఁ గూల్చితివి, తన్మానిప్రసాదంబునం
బడయం గాంచి మహాస్త్రశస్త్రములు ; రామా ! యార్తరక్షామణీ. ౨౭

మ. పదఘాళిన్ శిల భామ యయ్యెఁ; బ్రబలుల్ పైశాచతత్వశక్యంబు గా
నిది వి ల్లెక్కిడుచోఁ దునింగె ; నృపులన్ వెన్నాడి ముయ్యేడు మా
ర్ల దలల్ గొట్టినదిట్ట, నీయెదురఁ గే ల్లోడ్చెఁ; జరిత్రంబు నీ
యది, చిత్రం బతిమానుషంబు గద ; రామా ! యార్తరక్షామణీ. ౨౮

మ. వనితం జంపిన, నన్ని శూరతకు లోపం బంచు, దుష్కీల శూ
ర్పణఖం బుచ్చితి చెక్కి ముక్కు సెరు ; లుగ్రం దాటకన్, బ్రహ్మహూ
తిని గానన్, గురు నానతిం గెడపి, ఖ్యాతిం గాంచి "తా బాల్యమ
త్యనఘశ్లాఘ్యగుణాకరుండ" వని ; రామా ! యార్తరక్షామణీ. ౨౯

మ. తలదంష్ట్రాగర మంత పిండినఫణీంద్రంబుం బలెం, బుచ్ఛమం
దలిమున్ లూడ్చినయుగ్రగబ్బవలె, హస్తంబందు బ్రుండగొం
డ్లలి గన్పట్టెడురాముఁ డొప్పె, విలుతోడం జేతఁ దత్తేజ మీ
వలనాఁ డధ్వమునందు నాఁచికొన ; రామా ! యార్తరక్షామణీ. ౩౦

మ. భవుఁ డేమేఁ దలపెట్టెనే నిజధనుర్భంగప్రసంగంబు, భా
ర్గవరాముండు మహాభిమానమున మార్గంబుం దెరుర్కోనినన్,
"శివశిష్యుండ" నటంచు, నందునకు నీచేఁ గాంచె నాతండు త
ద్గర్వమానంబును, గర్వభంగమును ; రామా ! యార్తరక్షామణీ. ౩౧

మ. పునుకల్ వేఁచి భూమినుండి దినికిం బోఁ బన్ను వెన్నిచ్చెనం
దునుకల్ చేసెను, వీఁక నెక్కిడిననీతా పొండు, దివ్వస్తులై

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తినుచుఁ మర్త్యులఁ ద్రుళ్లుప్రల్లదుల మ్రుందించెఁ మఱొండుం, దముఁ
మనుపఁ భార్గవుఁ, డబ్ధి, వేఁడ నిను; రామా! యార్తరక్షామణీ. ౩౨

శా. నైకం దూఱుట నీచుచిత్తమునకుం గష్టంబుగాఁ దోఁచినఁ,
లోకుల్ మానరు; తల్లి కెక్కుడుగఁ దన్నుం గాంచుచోఁ, దొత్తువా
కాకర్ణించి, నిజేశు గోడ్పడితివి, నీ కారణ్యవాసంబుఁ దా
నాకాంక్షించి వరంబుగాఁ బడసె; రామా! యార్తరక్షామణీ. ౩౩

మ. భవదీయానుజలక్ష్మణుండు, మును నీపాన్నైన నెన్నాఁటఁ
నవతారం బనిపించె బుద్ధుని, యతం డాతండ్రివైఁ, నైకవై,
హవిచే నగ్నియుఁ బోలె మండి వనవాసాజ్ఞాస్థితిఁ, వీఁకమై;
నవినాభావము నీకు నాతనికి; రామా! యార్తరక్షామణీ. ౩౪

మ. మణిసింహాసన మెక్కుపాదములకుం బాటిల్లె నైలాధిరో
హణ; మూనెఁ మతిపాల్ జడల్ మకుటభూషాస్థానకం; బుత్తర
క్షణముం దాన దెఱుంగ రెవ్వరు; భవత్సంసిద్ధపట్టోత్సవం
బణఁగారెఁ క్షణదాంత మానరికి; రామా! యార్తరక్షామణీ. ౩౫

మ. నది దాఁటించె గుహుండు ముఁ; శబరి పండ్లం బెట్టెఁ దర్వాత; న
ప్పిదపఁ భానుజుతోడ నేస్తమును గల్పించెఁ హనూమంతుఁ; డె
య్యది యిమ్మాఁటికి సాటి రాదు త్వదరణ్యావాసవృత్తంబులం;
దది, య, ద్దయ్యది, భక్తిపూతములు; రామా! యార్తరక్షామణీ. ౩౬

మ. తలవాకింటి నెఱుంగనట్టినతి, కాంతారంబులఁ మెట్టఁగా
వలసెఁ; బేర్విని బెగ్గడిల్లుచెలి, నిల్వం బాటిలెం దచ్ఛరా
రులమధ్యంబున; హా! విధిం గడపనేరుం జాల; రంతఃపురిన్
మలయం బుట్టినసీత కెట్టిగతి; రామా! యార్తరక్షామణీ. ౩౭

శా. ప్రాసాదోద్భము వర్ణశాల, పరివారం బుగ్రసత్వోత్సములో,
భూసంబుం జొరువాకుఁ బట్టఁబడుపుల్, కందాది రాజాన్న, మా
వాసంబుఁ వని, వల్కలంబులు జరీవస్త్రంబులుఁ నీకుఁ గా,
హా! సీతాయుతిఁ బుచ్చితేం జ్లేటులు? రామా! యార్తరక్షామణీ. ౩౮

శా. చేతం జాపము, మేన వల్కలములుఁ, శీర్షంబునందుం జడల్,
సీతాలక్ష్మణు లుండ ముందువెనుకఁ, జెల్లింపఁ బిత్రాజ్ఞ, దు
ర్దైతేయోగ్రమృగేంద్రకంటకభయస్థానాటవిఁ, వీతశం
కాతంకస్థితి సంచరించితివి; రామా! యార్తరక్షామణీ. ౩౯

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మ. నెలతాలం దనరారుకుట్టిమములన్ మెట్టంగఁ బన్నడ్డనీ
లలనారత్నము, నీవుఁ, దమ్ముఁడును, ముండ్లంగండ్లనేలీల వ
ర్తిలఁగాఁ జాలితి ? నేఁదలంచెదను "గూర్మిబంధుర్త నేలతో
య్యాలి మీకిమ్మొనరించెఁగాన" నని; రామా ! యార్తరక్షామణీ. ౪౦

మ. అటవీసంచరణంబు, సత్యమును, వంశాచారమేమీకు; బా
నటగాఁ జంద్రమతీసతీమణి, హరిశ్చంద్రుండు లేఁగంమతో
నెటు కష్టంపడె ? యుష్మదగ్రగురుఁ డీవృత్తాంతమాద్యంతమున్
బటువోఁ దెల్పను, బూసగ్రుచ్చినటు; రామా ! యార్తరక్షామణీ. ౪౧

మ. అకటా ! యర్వదివేల యీడున మహాయాగఁబు గావించి, పు
త్రకులం బంక్తిరథుండుగాంచి, తుదకుం బ్రాణాలు నీమీఁదఁబె
ట్టుక "హా! రామ! యటంచు మైదొరఁగె"నండుర్; మేలెకా; మోక్షదా
యక మాతారకమంత్రమబ్బెఁ దుది; రామా ! యార్తరక్షామణీ. ౪౨

మ. కనినక నల్వురు సూనులక దశరథక్ష్మాభర్త, కట్టా ! భవ
జ్జనకుం డొందె నపుత్రనన్నిధి మృతిక శాపంబుచేఁ; బావపుం
బని యేరైననెఱుంగమిం జలిపినం, బ్రాపింత్రు వా రాఫలం
బనఁ, దార్ష్ణగఁ దోఁచుఁదన్మృగయ; రామా ! యార్తరక్షామణీ. ౪౩

మ. పదుమూఁడేఁడులు పువ్వపల్లవరణత్పైకాదికందర్పసం
పదకేకాస్పదమైనకాన, వినసద్భార్యాయుతిక బ్రహ్మచ
ర్యదళం గాలము పుచ్చుమానవుఁ డెవం డన్యుండు ప్రాయంబునక ?
మదినిన్నేఁతు సధోక్షజుండనియె; రామా ! యార్తరక్షామణీ. ౪౪

మ. ఎలుఁగుంగొడ్డులొ, కొండముచ్చులొ, మతింకేకోఁతులో, రావణుం
గెలువక సాయము లంకఁగల్గె; నడవిక నీవొంటిమై మానవా
దులఁ బద్మాలుగువేగురక రణమునక ద్రుంపక సమర్థుండవై;
తలవే యప్పని మర్త్యమాత్రునకు; రామా ! యార్తరక్షామణీ. ౪౫

మ. అడవిక బగ్గునమండుచుండ ననివార్యత్వత్ప్రతాపానలం
బెడగా నూడనిఁబాడ, కాశరగణం బేతెంచిపైదూఁకెడుక;
మిడతల్ దండకఁ దత్స్వరూపమున జన్మింపంగఁ బోలుక; భయం
కడ కొండ్రే నటుమూఁగి మ్రగ్గెడునె ? రామా ! యార్తరక్షామణీ. ౪౬

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శా. ద్యోవీథిన్ వడిరావణుండు గొనిపో, నుఃఖార్తయై సీత, తత్
గావం గూయిడ, దాయఁదాఁకి, తెగితెక్కల్, కూలి, వే చావనై
త్రోవందోఁచుజటాయు నంత్యవిధి, పుత్రుండుం బలెంజల్పి; తా
హా! విశ్వైకకృతజ్ఞతానిధిని; రామా! యార్తరక్షామణీ. ౪౭

శా. ప్రారంభంబున సర్వకార్యముల భావ్యర్థంబుచూపట్టెడన్
జూరూపింపఁగ; రావణాసురుఁడు గొంచుం బోయి యానాఁడశో
కారామంబున భూమిజాత నిడినాఁ; డారామశోకంబు చ
ల్లార్ప్ వేయన సన్నిమిత్తమది; రామా! యార్తరక్షామణీ. ౪౮

మ. నరమాత్రోచితవర్తనంబులును గానక్ రాకపోవెంచ నీ
చరితంబందును; మాయలేడివెనుకం జాపంబుతోఁ బోవె? బం
గరుజింకుండనె? కొండగుండు లగలంగా నేడ్చితీవాలికై;
యరయన్ నీవొకమాయమానిసివి; రామా! యార్తరక్షామణీ. ౪౯

శా. భావంబుం బరికింతుగాని, మతివైపై వేవి నీవారయం
బో; వాబోయత, గాననెంగిలిఫలంబుల్ వెట్టఁగా నాఁడు, మే
లావిందుంబలె నారగించితివి, యాప్యాయంబుగా; నిన్ను సం
భావింపం దగుకాన్న భక్తిసుమ; రామా! యార్తరక్షామణీ. ౫౦

శా. కేయూరాదివిభూషణంబులను సుగ్రీవుండు దోతేర, నీ
తాయోపామణివౌనొ కావొయని నీతెమ్ముం బరీక్షింపు మం;
టాయాలోచన దోఁచులోపలను నీ దౌచూపు బాష్పాకులం
బాయెం; బోలిచె నూపురాలతఁడు; రామా! యార్తరక్షామణీ. ౫౧

మ. ప్రియజాయావిరహంబు, కాంతమృతిఁ బ్రాప్తింపంగ నెల్లేనియున్
సయిఁపక్ వచ్చునుగాని, శత్రుకృతమైనం దుస్సహం; బందునన్
జయశీలుండగు నిన్నుబోఁటి, కదినిచ్చల్ అంపపుంగోఁతె; యె
న్నయినం దాన జనించుఁవేదనలు; రామా! యార్తరక్షామణీ. ౫౨

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిఘంటుచరిత్రము.

శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు, విజయనగరము.

సంస్కృతభాషలో మిక్కిలి ప్రాచీన మైనదియు నిప్పటికిని వాడుకలో నున్నదియు నగునిఘంటువు వైదికనిఘంటువు. దానికి యాస్కుఁడనునొకమహర్షి యొకవ్యాఖ్యానమును రచించెను. వేదములయందుఁ బ్రయోగింపఁబడిన సకలసుబంతపదములు తిజన్తపదములు దానియందుఁ బూర్ణముగా సంగ్రహింపఁబడినవి. ప్రాయికముగా నీనిరుక్తమువంటి మఱికొన్ని గ్రంథములు పూర్వకాలమున దుండవచ్చును. కాని యవి యన్నియు నిటీవల నంతరించినవి. ఈనిరుక్తమందుఁ గర్తృకర్మక్రియలు లేకుండ వేదశబ్దము లన్నియు గుంపులుగుంపులుగా నొకచోటఁ జేర్పఁబడినవి. ఇది యయిదధ్యాయములుగా విభజింపఁబడి యున్నది. వానిలో మొదటిమూఁడధ్యాయములలోను నామవాచకములకుఁ దిజన్తములకుఁ బర్యాయపదగుచ్ఛము లేర్పడియున్నవి. ప్రకరణసందర్భమునుబట్టి యర్థనిర్ధారణముఁ జేయఁదగిన నిష్పన్నశబ్దములపట్టికలు కలవు. పంచమాధ్యాయమందు నానాఔషధదేవతలనామము లున్నవి. ఈగ్రంథమును రచించినవాఁ డెవ్వఁడో యెవనికిఁ దెలియదు. యాస్కుఁడీనిరుక్తమను వ్యాఖ్యానమును వ్రాయుకాలమునకే యీవైదికనిఘంటువు వ్యవహారములో నున్నది. వేదాధ్యయనము నారంభించినవారు దీనిని వాచోవిధేయముగాఁ జేసికొనుటకు పల్లించుచుండిరి. అందువలన దీని కామ్నాయ మని పేరు కలిగినది. "సమామ్నాయ స్సమామ్నాతః సవ్యాఖ్యాతవ్యః। తమిమం సమామ్నాయం నిఘంటవ ఇత్యాచక్షతే (నిరు 1. 1. 1) సాఙ్గోపాఙ్గస్య ధర్తాణః ఋషయో బభూవుస్తే ఽసాఙ్గోపాఙ్గస్య ధర్మస్య ఉపదేశేన మంత్రా నసంప్రాహురుపదేశాయ। గ్లాయంతోఽవరే బిల్మగ్రహణాయ ఇమం గ్రంథం సమామ్నాయిషు వేదంచ వేదాంగానిచ (నిరు. 1-6-5) బిల్మం భిల్మం భాషణమితి నైరుక్తాః (పాణినిచే నిరస్తులైన యనేకవైయాకరణులను యాస్కుఁడు తనగ్రంథమందుఁ జెప్పినను పాణిని పేరెత్తకపోవుటచే యాస్కుఁడు పాణినికంటెఁ బ్రాచీనుఁడని తలంపఁబడుచున్నాఁడు. పాణిని యాస్కశిబ్దసిద్ధిప్రకరణమునివిషయమై తన అష్టాధ్యాయిలో "యస్కాదిభ్యోగోత్రే" 11-4-65) అని ప్రశంసయించుటచేఁ బాణిని యాస్కుఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పేరు నెఱింగియున్నట్లు కానుపించుచున్నది. వైదికనిఘంటువునకు యాస్కుని నిరుక్త మొకగచ్ఛ వ్యాఖ్యానము. వేదవాఙ్మయమందుఁ బ్రయోగింపఁబడిన శబ్దముల యర్థములనుఁ దెలియఁజేయుట దీని ప్రయోజనము. ఇది వ్యాఖ్యానమే కాని ఇందులో శబ్దవ్యుత్పత్తులను గుఱించియు దేవతలను గుఱించియుఁ జర్చలు మొదలుగా నున్నవి. ఎట్లన; తత్రోవృత్రః। మేఘ ఇతి నైరుక్తాః। త్వాష్ట్రోఽసుర ఇత్యైతిహాసికాః (నిరు 2-6-2) ఋగ్వేదమందు వృత్రశబ్దమునకు మేఘమర్థము "వృణోతే రాచ్ఛాదనార్థాత్ - ఆచ్ఛాదయతి హ్యసౌకృత్స్నం నభః-"ఇదిగాక లౌకికసంస్కృతమందు వాడుకచేయఁబడు పర్వతపర్యాయములయిన "అద్రి గ్రావా గోత్ర అశ్మా పర్వత గిరి ఉపల మొదలగు శబ్దము లన్నియు ఋగ్వేదమందు మేఘపరములు. వృత్రునిచే జెఱలో నుంపఁబడిన గోవులను నింద్రుఁడు వానిని జంపి విడిపించె నని ఋగ్వేదములో ననేకఋక్కులలోఁ జెప్పఁబడి యున్నది. ఎట్లనఁగా—"ఇంద్రో వృత్ర మవృణోచ్ఛర్ధనీతిః ప్రమాయినా మభినాద్వర్పణోతిః। అహన్వ్యంసముశధగ్వనేష్వావిధేనా అకృతోద్రామ్యాణాం (3-34-3) వృత్రాయ వజ్ర మీశానః కియేధాః (1-4-29-27) అహన్వృత్రం వృత్రతరం వ్యంస మింద్రోవజ్రేణ మహతావధేన। స్కంధాంసీవ కులిశేనావివృక్ణా హిశ్నేయత ఉపపృక్పృథివ్యాః" ఇట్టిఋగ్వేద గాథలు భాగవతాదిపురాణములయం దింకొకరీతికథలుగాఁ గాలక్రమమున మాఱినవి.

ఈనిరుక్తము ద్వాదశాధ్యాయములుగా విభజింపఁబడి యున్నది. ప్రథమాధ్యాయమున మూఁడుమొదలుకొని యేడుపాదములవఱకుఁ గలవు. దీనికి రెండుపరిశిష్టాధ్యాయము లున్నవి. వానిలో మొదటిదానికి దుర్గాచార్యుఁడొకవ్యాఖ్యానమును వ్రాసెను. అవి రెంటను నిరుక్తమునకుఁ గూడ నున్నవి. అవి యంతప్రమాణములు కావని కొందఱాచార్యు లభిప్రాయపడుచున్నారు. పూర్వోక్త మైనద్వాదశాధ్యాయములు మూఁడుకాండములుగా విభజింపఁబడినవి. 1. నైఘంటుకకాండము-నిఘంటువొక్క మొదటి మూఁడధ్యాయములతో సరిగానున్నది. 4, 5, 6 అధ్యాయములు నైగమకాండము. ఇది నిఘంటువొక్క నాల్గవయధ్యాయమునకు సరిగా నుండును. 7, 8, 9, 10, 11, 12 అధ్యాయములతో నైగమకాండము సరిగా నున్నది. ప్రథమాధ్యాయమందు, పదములు, నామములు, ఆఖ్యాతములు, ఉపసర్గలు నని వర్గీకరణము చేయఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బడినది. ప్రతిశబ్దము వ్యుత్పన్నమా యవ్యుత్పన్నమా? ప్రతిశబ్దమునకు వ్యుత్పత్తిఁ జెప్పుట శక్యమగునా కాదా? అది యవసరమా యనవసరమా యను విచారణము, నుపసర్గ నిపాతలను గుఱించి వివర్శకు వేదమంత్రముల కర్థమున్నదా లేదా యను విచారణముఁ జేయఁబడినది.

ఇచ్చట వేదమును గుఱించి కొంచెము ప్రశంసించుట యస్థానము కాదని నాయభిప్రాయము.

వేద మనఁగా నెద్ది? దానికి విషయసంబంధప్రయోజనంబు లెవ్వి? అధికారి యెవ్వఁడు? అను ప్రశ్నముల కుత్తరము లిట్లు చెప్పఁబడుచున్నది. లోకములో మనుజులు తమకు మేలుఁ గలిగించుకొనుటకుఁ గీడుఁ దొలఁగించుకొనుటకు నుపయోగించు నలౌకికోపాయము నేగ్రంథము బోధించునో దానికి వేద మని పేరు ఇచట నలౌకిక మనునిశేషణమునలన నిది ప్రత్యక్షాను మానములకంటె వేఱైన దని తెలియఁబడుచున్నది. అనుదిన మనుభూయమానము లగుస్రక్చందనవనితాదు లిష్టప్రాప్తిహేతువు లనియు నౌషధసేవాదిక మనిష్టనివారణహేతు వనియు నెల్లవారికిఁ దెలిసినవిషయమే. తానొకవిషయము ననుభవింపఁగాఁ దనకుఁ గలుగునానందము మఱియొకపురుషుఁ డావిషయమునే యనుభవింపఁగా వానికిఁ గూడ నట్టియానందము కలిగియుండవచ్చునని తా నూహించుకొనుట యనుమానముచే సిద్ధించుచున్నది. ఇహ్లోనచో రాఁబోవుజన్మమందుఁ గలుగుసుఖదుఃఖాదులు కూడ ననుమానముచేఁ దెలియఁబడు నని పలికెద వేమో; అట్లుకాదు. అనిశేషములు మనకీజన్మచందుఁ దెలియవు. జ్యోతిష్టోమాదికర్మ లిష్టప్రాప్తిహేతువు లనియుఁ, గళంజభక్షణత్యాగ మనిష్టపరిహారహేతు వనియుఁ దెలుపఁబడు నీయర్థము నెంతగొప్ప తార్కికుఁడైనను వేదవ్యతిరిక్తానుమానసహస్రములచే నైనఁ దెలిసికొనుటకు సమర్థుఁడు కాఁడు. కావున నట్టియలౌకికోపాయమును బోధించునదియే వేద మని వేదమునకు లక్షణముఁ జెప్పినచో సముజసముగా నుండును.

"ప్రత్యక్షే ణానుమిత్యా వా యస్తూపాయోనబుధ్యతే
ఏతం విదంతి వేదేన తస్మాద్వేదస్య వేదతా"

(ప్రత్యక్షప్రమాణముచేఁ గాని యనుమానప్రమాణముచేఁ గాని యేయుపాయము తెలియఁబడదో యాయుపాయమును దీనిచే మనుజు లెఱుఁగుచున్నారు గావున దీనికి వేద మని పేరు) అట్టియుపాయమే వేదమునకు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విషయము. దానిని దెలియఁజేయుటయే దీనికిఁ బ్రయోజనము. ఆయుపాయ
మునుఁ దెలిసికొనఁగోరువాఁ డధికారి. అయ్యధికారితో నుపకార్యోపకారక
భావము సంబంధము. (అధికారి యుపకరింపఁబడువాఁడు. ఉపాయ ముపకరిం
చునది.) నా కెల్లపుడు మే లగును గాక, కీడు తొలఁగును గాక! అనియే
ప్రతిమనుష్యునికి లోకములోఁ గోరిక పొడముచుండుట వలన ద్విజు లే గాక
ద్విజేతరు లగుస్త్రీశూద్రాదులుదఱుఁ గూడ వేదమం దధికారము కలవారు
కావలసివచ్చును. కాని స్త్రీశూద్రులకుఁ బూర్వోక్త మగులౌకికోపాయము
నుఁ దెలిసికొనుట కభిలాష యున్నను హేత్వంతరముచే వారికి వేదమం దధి
కారము నిషేధింపఁబడినది. ఉపనయన మైనవానికే వేదాధికారము కల దని
చెప్పెడుశాస్త్ర ముపనయనార్హత లేనిస్త్రీశూద్రులకు వేదాధ్యయన మని
ష్టావహ మని బోధించుచున్నది అట్లైనయెడ నిష్టప్రాపకము ననిష్టనిరాసకము
నగు నయ్యలౌకికోపాయము స్త్రీశూద్ర లెఱుఁగుట యెట్లు? దానిమూల
ముగా వారు తరించుట యెట్లు సంభవించు ననియడిగినచోఁ బురాణాదులనుఁ
జదువుకొని వారు తరించెదరు. కావునఁనే "స్త్రీ శూద్ర ద్విజబంధూనాం
త్రయీ నశ్రుతిగోచరా ఇతి భారత మాఖ్యానం మునినా కృపయా కృతం"
(స్త్రీలు, శూద్రులు, బ్రాహ్మణాధములు, వేదమును వినఁగూడదు. కావున
వారియంను దయగలవాఁడై శ్రీవేదవ్యాసమహర్షి భారతాఖ్యానమును
రచించెను.) కాఁబట్టి యుపనయనాధికారము గల త్రైవర్ణికులకే (బ్రాహ్మణక్షత్రి
యవైశ్యులకే) వేదమం దధికారము, అలౌకికోపాయమును బోధించునది గా
వున వేదముయొక్క ప్రామాణ్యము స్వతసిద్ధము. పౌరుషేయవాక్యము బోధక
మైనను బురుషునియం దుండు భ్రమ విప్రలంభాదిదోషములవలనఁ బ్రవర్తిం
చునని యూహింపంబడియుండుటచే నాదోషములను నివారించుట కది మూల
ప్రమాణసాపేక్షమై యుండును. వేద మట్లు కాదు, అది నిత్యము గావునఁ
గర్తృదోషశంక దానియం దుదయింపదు. పూర్వమీమాంసాసూత్రకర్త య
గుజైమిని యీయాయంశము నిట్లు చెప్పెను. "ఔత్పత్తికస్తు శబ్దస్యార్థేన సంబంధ
స్తస్యజ్ఞాన ముపదేశః। అవ్యతిరేకశ్చార్థేఽనుపలబ్ధే తత్ప్రమాణం బాదరా
యణస్యానపేక్షత్వాత్ (1 అ- 1 పా. 5 సూ) కాని ఋచస్సామాని జజ్ఞి
రే ఛన్దాగ్ంసి జజ్ఞిరే తస్మాత్ యజుస్తస్మా దజాయత" పు-సూ. అనియును,
అస్య మహతో భూతస్య నిశ్వసితం యదృగ్వేదో యజుర్వేద స్సామవేదః"

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అనియు స్మృతులే యీవేద మీశ్వరునివలన నుత్పన్నమైన దని చెప్పుచుండుట వలన నిదియుఁ గాళిదాసాదికృతకావ్యములవలెనే పౌరుషేయమే. అందుచే తనే బాదరాయణుఁడు "శాస్త్రయోనిత్వాత్" అనుసూత్రముచే వేద మీశ్వరకర్తృక మని నుడివెను." అని పలికెవలేమో దీనికి సమాధానమును జెప్పెద మిపుడు. "వాచా విరూపనిత్యయా" "అనాదినిధనా నిత్యా వాగుత్సృష్టా స్వయంభువా" ఇత్యాది స్మృతిస్మృతులే వేదము నిత్య మని చెప్పుచున్నవి. వేదవ్యాసుఁడు దేవతాధికరణమునందు "అత ఏవ చ నిత్యత్వమ్" (1. అ. 3-29 సూ) అనుసూత్రముచే వేదనిత్యత్వమును సమర్థించియున్నాఁడు. "యజ్ఞేన వాచఃపదవీయ మాయన్ తా మన్వవిందన్ ఋషిషు ప్రవిష్టాం" అను మంత్రవర్ణమిందుకుఁ బ్రమాణము. "యుగాన్తే న్తర్హితా న్వేదా న్సేతిహా సా న్మహర్షయఃl లేభిరే తపసా పూర్వ మనుజ్ఞాతా స్స్వయంభువా" అని భారతవచనము. అట్లైనచో బాదరాయణుఁడు శాస్త్రయోనిత్వాధికరణమం దు వేదము పరమేశ్వరకర్తృక మనియు దేవతాధికరణమునందు నిత్య మనియు నపౌరుషేయ మనియుఁ జెప్పుట పరస్పరవిరుద్ధముగాఁ గానవచ్చుచున్నదే యనఁగాఁ జెప్పుచున్నాఁడు. ఇచట నిత్యత్వము వ్యావహారిక మని యెఱుఁగవలయును. సృష్టికిఁ దరువాతఁ బ్రళయమునకు ముందు వర్తించు కాలము నకు వ్యవహారకాల మని పేరు అట్టికాలమునఁ దీవేదము పుట్టినట్లు నశించినట్లు కానరాదు. కాళిదాసాదికవివిరచితకావ్యములకువలె నీవేదమున కొకగ్రంథ కర్త యున్నట్లు తెలియఁబడదు గావునఁ గాలాకాశాదులవలెఁ బరబ్రహ్మమువలెఁ బ్రవాహరూపమున నిత్యములో యట్లై యీవేదముకూడ నిత్యము. ఆది సృష్టియందు దీవేదముకూడఁ గాలాకా శాదులవలెఁ బరబ్రహ్మమునుండి పుట్టిన దని వేదప్రామాణ్యమువలననే తెలియవ చ్చుచున్నది. కాఁబట్టి విషయభేదమువలనఁ బరస్పరవిరోధము లేదు- పరబ్ర హ్మనిర్దోషమైనదగుటవలన వేదమునకు వక్తృదోషము లేదు. కావునదాని ప్రామాణ్యము స్వతస్సిద్ధము.

వేదమునొక్క యపౌరుషేయత్వసమర్థనము.

జైమినిమీమాంసాశాస్త్రప్రథమపాదమునందు వేదాపౌరుషేయత్వము నిట్లు సమర్థించుచున్నాఁడు.

"వేదాం శ్చైకే సన్నికర్షం పురుషాఖ్యాఃl (1-1-27) చోదనయే లక్ష ణముగాఁ గలయుక్తము ధర్మమునని చెప్పఁబడినది. ఏలయన శబ్దమునకుఁ గలసం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బంధము పురుషకృతము కాదు." అని కలికితివేని దీనిపై నాక్షేపముఁ జెప్పెద వినుము. చోదనలు పౌరుషేయములు, కొలఁదికాలముక్రిందట నీవేదములు రచింపఁబడినవి. వేదము లనఁగాఁ జోదనాసమూహముఁ కదా? వేదములు పౌరుషేయము లైనపుడు చోదనలు కూడఁ బౌరుషేయములు కావలయును." అని కొందఱు తలంచుచున్నారు. ఏలయన; కాఠక మనియు, కాలాపక మనియు, పైప్పలాద మనియుఁ బురుషనామధేయములచేఁ గొన్నివేదశాఖలు వ్యవహరింపఁబడుచున్నవి. ఈవేదశాఖల కాపురుషులతో సంబంధము లేనిచో నట్టివ్యవహారము సంభవింపదు. పిప్పలాదుఁడు ముద్గలుఁడు మొదలగువా రావేదభాగములను దమశిష్యులకుఁ బలుమా ఱుపదేశించుటచే నట్టిపేరులు వానికిఁ గలిగిన వని చెప్పుట యుపపన్న మని యందువా? అది సరికాదు- విశేషణ మసాధారణ మైయుండవలయును. కర్త యొక్కఁడే, వానియొద్ద ననేకులు నేర్చుకొనియుందురు. కావున నెవ్వరికిఁ దెలియకపోయినను జోదనల కెవ్వఁడో యొకకర్త యుండఁబోలును. అందుచేఁ జోదన లక్షణముగాఁగల యర్థము ధర్మ మని చెప్పుట ప్రమాణము కాదు.

అనిత్యదర్శనాచ్చ (1-1-28)

'బబరుః ప్రావాహణి రకామయత, కురుసునిందుః ఔద్దాలకి రకామయత', ఇత్యాదివాక్యములలో జననమరణములు గల ఉద్దాలకపుత్రుఁడు మొదలగు వారు పేర్కొనఁబడియుండుటచే వీరికంటెఁ బూర్వ మీవేదము లేనట్లు స్పష్ట మగుచున్నది. అందుచే నిది యనిత్యము.

సిద్ధాంతము.

ఆఖ్యా ప్రవచనాత్ (1-1-30)

కఠుఁ డనువానిచే నీగ్రంథభాగము రచింపఁబడెను, కావున, దీనికి కాఠక మని పేరు కలిగిన దని పూర్వపక్షములోఁ జెప్పఁబడెను. అది సరిగాదు. ఈశాఖను కఠాదు లనన్యసాధారణ మగుప్రవచనమునుఁ జేయుచుండుటచే దీని కాపేరు కలిగినది. వైశంపాయనుఁడు సర్వశాఖల నధ్యయనముఁ జేసెననియు, కఠుఁ డొక్కయీశాఖనే యధ్యయనముఁ జేసెననియు స్మృతులలో జెప్పఁ బడియున్నవి. ఆకఠుఁ డనేకశాఖల నభ్యసించినవారిసన్నిధిలో నీయొక్క శాఖనే చిరకాలము నేర్చుకొని ప్రవచనము చేసియుండుటచే దీనికిట్టివిశేషణ ముకలుగుట యుపపన్నమే.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పరంతు శ్రుతిసామాన్యమాత్రమ్ (1-1-31)

ప్రవాహణి యనుదానికి సమాధానము చెప్పఁబడుచున్నది. ప్రవాహణుఁ డనునొకపురుషుఁ డున్నయెడల వానియపత్యము ప్రావాహణి యని సిద్ధించును. ఆపేరుగల పురుషుఁడే లేఁడు. "ప్ర" అనుదానికిఁ బ్రకర్ష మనియర్థము. "వహ్" ధాతువునకు "పొందించుట" అనియర్థము. హెచ్చుగా మోయువాఁడని దీనిసముదాయార్థము. ఇకారము "మారుతి, రావణి" ఇత్యాద్యపత్యార్థమందు సిద్ధించిన ట్లిచటఁ గ్రియకుఁ గర్తృత్వమందు సిద్ధించినది. కావున నెవఁడు విస్తారముగా మోయువాఁడో వాఁడు ప్రావాహణి యనంబడును. బబర యనునది యనుకరణశబ్దము. అందువలన నెద్ది నిత్య మగు నర్థమో దానినే యీబబరప్రావాహణిశబ్దములు తెలుపుచున్నవి.

కృతేవా వినియోగస్య తత్కర్మణ స్సంబంధాత్ (1-1-32)

ఈవేదము వెట్టివానిమాటవంటిది కాదని మన మెట్లు తలంపఁగలము, ఏమనఁగా—"వనస్పతయ స్సత్రమాసత" (వృక్షములు సత్రయాగము నొనర్చెను) "సర్పాస్సత్రమాసత" (సర్పములు సత్రయాగమును జేసెను.) "జరద్ధవో గాయతి మత్తకాని" (ముసలియెద్దు పాటలు పాడుచున్నది) ఇది యంతయు ననుపపన్నముగా నున్నట్లు తోఁచుచున్నది. అను పూర్వపక్షము రాఁగా సమాధానము. ఇది యనుపపన్న మైనయెడల "అగ్నిహోత్రం జుహుయాత్స్వర్గకామః" అనువాక్యములు కూడ ననుపపన్నములు కావలసివచ్చును. "వనస్పతయ స్సత్ర మాసత" ఇత్యాదివాక్యము లనుపపన్నములు కావు. ఇవి సత్రయాగమును స్తుతించువాక్యములు. అచేతనము లగువృక్షములే సత్రయాగ మొనరించినపుడు విద్వాంసు లగు బ్రాహ్మణులు దీని ననుష్ఠింపవలయు ననిచెప్పెడిదేమి? ఇట్లు వేదభాష్యకర్త యగు విద్యారణ్యుఁడు ఋగ్వేదభాష్యోద్ఘాతమం దీవేదమునుగుఱించి నానావిధపూర్వపక్షములనుజేసి వానికి విపులముగా సమాధానములను జెప్పెను. వాని నన్నింటి నిచట వ్రాసినచో గ్రంథవిస్తర మగు నని విరమించితిని.

నిఘంటుశబ్దవ్యుత్పత్తి.

"తే నిగన్తవఏవ నఁతో నిగమనా న్నిఘణ్టవ ఉచ్యంత ఇ త్యౌపమన్యవః"

ఉదాహృతా స్సమామ్నాతా నిర్వచనప్రసంగతో నిరుచ్యంతే। య

ఏతే సమామ్నాతా గవాదయ స్సఏతే ఘంటాకర్ణ నిగమయితృత్వా న్నిగన్తవ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

స్సన్తో నిగమనా ద్ధేతో ర్నిరుక్తవ ఉచ్యన్త ఇ త్యేవమవయ్యవః । ఇ త్యేవ మర్థ నిగమయితృత్వా న్నిగన్తవ ఏతే సమ్పన్నాః సంతో ఽతిపరోక్షవృత్తినా శబ్దేన గకారస్థానే ఘకారం కృత్వా తకారస్థానే చ టకారం కృత్వా వర్ణవ్యాపత్త్యాదిలక్షణమ్ అథాప్యాది విపర్యయ ఇత్యేవ మాది తదేతత్పరోక్షాతిపరోక్షవృత్తిషు యథాసంభవం ద్రష్టవ్యమ్ । త్రివిధాహి శబ్దవ్యవస్థా । ప్రత్యక్షవృత్తయః పరోక్షవృత్తయః అతిపరోక్షవృత్తయశ్చ । తత్రోక్తక్రియాః ప్రత్యక్షవృత్తయః । అంతర్లీనక్రియాః పరోక్షవృత్తయః । అతిపరోక్షవృత్తిషు శబ్దేషు నిర్వచనాభ్యుపాయః తస్మా త్పరోక్షవృత్తితా మాపాద్య ప్రత్యక్షవృత్తినా శబ్దేన నిర్వక్తవ్యాః । తద్యథా నిఘంటవ ఇ త్యతిపరోక్షవృత్తిః । నిగంతవ ఇతి పరోక్షవృత్తిః । నిగమయితార ఇతి ప్రత్యక్షవృత్తిః । యస్మా న్నిగమయితార ఏతే నిగంతవ ఇతి నిఘంటవ ఇ త్యుచ్యంతే। ఉక్తంచ। వర్ణాగమో వర్ణవిపర్యయశ్చ ద్వావాపరా వర్ణవికారనాశౌ । ధాతోస్తదర్థాతిశయేన యోగ స్తదుచ్యతే పంచవిధం నిరుక్తమ్ ।" వక్ష్యతి చా యమపి వర్ణవిపర్యయ వర్ణ వ్యాపత్తిలక్షణమ్ తవ ఏతే నిగంతవః సంతో నిఘంటవ ఉచ్యన్తే ఇత్యేవ మతిపరోక్షవృత్తయో నిర్వక్తవ్యాః । ప్రాయేణ చోణాదిషు పరోక్షవృత్తయ శ్శబ్దా శ్చింత్యంతే । తత్ర తేషాం లక్షణ ముపేక్షితవ్యమ్ । యేషామపి లక్షణం నాస్తి । తేషా మపి తత్ర కల్ప్యమ్ । అపరిసమాప్తా హ్యుణాదయ ఇతి లక్షణవిదః ప్రతిజానతే । సర్వథా పి లక్షణాసంభవే వృషోదరాదిపాఠసిద్ధిరేవ ద్రష్టవ్యా । తత్రహి యథాధ్యయనమేవ శబ్దా స్సాధీయసో భవంతి । అభివ్యాహారానభిధానా యేతి హి లక్షణవిదో మన్యంతే । ఇత్యేవమన్యవ ఆచార్యో మన్యతే ఇతి వాక్యశేషః । ఉపరతమన్యురుపమన్యుః । తస్యాపత్య మౌపమన్యవః । కీర్తిప్రథనార్థ మౌపమన్యవగ్రహణం ।

అపి వాహననాదేవ స్యు స్సమాహితా భవంతి। అపి చైవం యథోక్తం। అపిచైవ మన్యథా నిఘంటవ స్స్యుః । కథమితి । ఆహననాదేవ । ననిగమనాదిత్యభిప్రాయః । విద్యమాన వపి నిగమన మవివక్షిత మేతస్మి న్పక్షే । అనేకక్రియాయోగేపి హింసతికాంశ్చిదేవక్రియా మంగీకృత్య నామధేయప్రతిలంభో భవతి । కిమేతే పున్వావాలయమితి । ఉచ్యతే । సమానా భవంతి । సమ స్థానే నీత్యేవ నియుక్తః । దర్శయిష్యతి చా యముపసర్గవ్యత్యయం నిరిత్యేవ సమిత్యేతస్య ఇతి । అజ్ అవిద్యమాన ఏ వాధ్యాహృతో మర్యాదార్థప్రకాశ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్ర సాహిత్యపరిషత్ప్రథమవార్షికసభావృత్తాంతము.

ప్రజోత్పత్తి, ఆంగీరస సంవత్సరముల వార్షికసభ 1933 సంవత్సరము ఏప్రిల్ నెల ది 15-16 తేదులలో రాజమహేంద్రవరమున, ఇన్నీసుపేట-బాబ్జీసినీమాహాలులో జరిగినది. ఆసభకు విద్యాధికులుఁ, బండితులు, భాషాభిమానులు, న్యాయవాదులు, నుపాధ్యాయులు, నున్నతోద్యోగులు, నధికారులు మొదలగుపౌరులు స్త్రీపురుషులనేకులు విచ్చేసిరి. ఇతరగ్రామముల నుండియుఁ బలువురు భాషాభిమానులుఁ బండితులును దయచేసిరి. వారిలోఁ గొందఱ నామములీక్రిందఁ జూపఁబడుచున్నవి.

రాజమహేంద్రవరపౌరులు.

మ॥రా॥శ్రీ ఆంధ్రభీష్మ న్యాయపతి సుబ్బారావుపంతులుగారు, బి. ఏ., బి. ఎల్.
,, న్యాయపతి బలరామదాసుపంతులుగారు, బి.ఏ., బి.ఎల్. డిస్ట్రిక్టుజడ్జి.
,, వేపా పూర్ణయ్యపంతులుగారు, బి. ఏ., బి. ఎల్. సబుజడ్జి.
,, పి వి. గోవిందరావునాయఁడుగారు, బి. ఏ, బి. ఎల్. ఛైర్‌మన్.
,, కనుపర్తి శ్రీరాములుగారు.
,, డాక్టరు. పాలకోడేటి గురుమూర్తిగారు.
,, చింతా దీక్షితులుగారు, బి. ఏ., ఎల్. టి.
,, ఎట్టగుంట్ల సుబ్బారావుగారు, బి. ఏ.
,, వెన్నేటి రామచంద్రరావుగారు, బి. ఏ., బి. యల్.
,, వడ్డాది అప్పారావుగారు, బి. ఏ; బి. ఎల్.
,, తాళ్లూరి విజయరామయ్యగారు, బి. ఏ. బి. ఎల్.
,, నిడమర్తి జలదుర్గాప్రసాదరావుగారు.
,, తాడూరి లక్ష్మీనరసింహారావుపంతులుగారు.
,, చంద్రాభట్ల రామమూర్తిగారు.
,, నాళం కృష్ణారావుగారు.
,, బూరెల నారాయణమూర్తిగారు, బి. ఏ., బి. ఎల్.
,, ఉభయభాషాప్రవీణ- రావూరు వేంకటసుబ్బమ్మగారు.
,, ,, కందర్పలక్ష్మీకాంతమ్మగారు.
,, ,, పత్తూరి కామాక్షమ్మగారు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

,, సౌభాగ్యమ్మగారు.

,, తెలికిచెర్ల రంగనాయకమ్మగారు, బి. ఏ, ఎల్. టి.

ఇతరగ్రామములవారు.

,, పుల్లాది సూర్యనారాయణశాస్త్రులుగారు, విశాఖపట్టనము.

,, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు, రాయవరము.

,, అల్లమరాజు రంగశాయికవిగారు, పిఠాపురము.

,, పెద్దింటి తిరువేంగళాచార్యులుగారు, గుంటూరు.

,, డాక్టర్. యస్. కృష్ణస్వామిఅయ్యంగార్, ఎం. ఏ., చెన్నపురి.

,, కేశవరపు కామరాజుగారు, పెద్దాపురము.

,, చక్రావధానుల మాణిక్యశర్మగారు, ముత్యాలపల్లి.

,, సుసర్ల శేషాద్రిశాస్త్రిగారు, చామర్లకోట.

,, కల్లూరి రామచంద్రమూర్తిగారు, బి. ఏ. కొవ్వూరు.

,, కొల్లూరి సుబ్బారావుగారు, పిఠాపురము.

,, సూరవరపు పురుషోత్తమశాస్త్రిగారు, కాకినాడ.

,, బొడ్డు బాపిరాజుగారు, ఏలూరు.

,, రుద్రరాజు నరసింహరాజుగారు, పోడూరు.

,, వావిలాల గోపాలకృష్ణయ్యగారు, చీరాల.

,, నడింపల్లి జగన్నాథరావుగారు, నరసారావుపేట.

,, కుందూరి ఈశ్వరదత్తుగారు, బి. ఏ, కాకినాడ.

,, కాశీభట్ల సుబ్బయ్యశాస్త్రిగారు, కాకినాడ.

,, పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు, పిఠాపురము.

,, సూరుకుచ్చి కృష్ణమూర్తిగారు, ఏలూరు.

,, పేర్వేల నరసింహముగారు, పిఠాపురము.

,, ఉమర్ ఆలీషాకవిగారు, పిఠాపురము.

,, మొక్కపాటి నరసింహశాస్త్రిగారు.

,, పిలకా గణపతిగారు.

,, తల్లావఝుల శివశంకరశాస్త్రిగారు.

ది 15 వ తేది శనివారము ఉదయమున బ్ర॥ చిలకమర్తి లక్ష్మీనరసింహము గారి యుపనిషద్వాక్యములతో సభ ప్రారంభింపఁబడినది. బ్ర॥ మద్దాలి వేంకటా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చలమువంతులు బి. ఏ., బి. యల్. గారి కుమారుడు సంస్కృతధ్యాన శ్లోకములుచదివినపిమ్మట ఆహ్వానసంఘాధ్యక్షులు కార్యగౌరవమున గ్రాంథాంతరమున కేగియుండుటచే వారున్నాసినజాబుకు స్వాగతోపన్యాసమును బ్ర॥ రాళ్లబండి సుబ్బారావుఎం.ఏ. గారుచదివిరి. జయంతి రామయ్యపంతులు బి.ఏ,బి ఎల్. గారు, బుట్టా శేషగిరిరావుపంతులుఎం.ఏ.గారు శతావధాని చల్లపిల్ల వేంకట శాస్త్రిగారును, కొంత సభాధ్యక్షులగు సూక్తిసుధానిధి వడ్డాది సుబ్బరాయుడు గారి గుణగణము ప్రశంసించిన యనంతరము వా రగ్రాసనము నధిరోహించి కొంతముచ్చటించి వ్యస్తులగుటచే దమ యధ్యక్షోపన్యాసమును, ఆహ్వాన సంఘకార్యదర్శులలో నొకరగు బ్ర॥ మద్దాలి వేంకటాదలసుపంతులు బి ఏ. బి. ఎల్. గారిచే జదివించిరి. అనంతరము శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు (విజయనగరము) నిఘంటుచరిత్రము బ్ర॥ కోరాడ రామకృష్ణయ్య ఎం.ఏ. గారు (చెన్నపురి) ఆంధ్రభాష, వర్తమానాక్షరచువర్ణకము- జటావల్లభ పురుషోత్తముగారు బి. ఏ. (కొవ్వూరు,) ఆంగ్లమునుండి యాంధ్ర మింకను గ్రహింపవలసిన విషయము బ్ర॥ కాశీభట్ల కృష్ణరాయశాస్త్రిగారు (సాలూరు) ఆంధ్రి, తద్విశిష్టత- బ్ర॥ నేరెళ్ల నారాయణమూర్తిగారు (పాలకొండ) ఆంధ్రసాహిత్యము- బ్ర॥ పేకుమళ్ల అచ్యుతరామ ఎం. ఏ గారు. (రాజమహేంద్రవరము) అల్లసాని పెద్దన్న- మనుచరిత్రము అనువ్యాసములం జదివిరి. అంతటితో నుదయము సభ ముగిసినది.

మధ్యాహ్నము-బ్ర॥ సాగి వేంకటనరసింహము ఎం. ఏ. గారు (రాజమహేంద్రవరము) ఆంధ్రవాఙ్మయమున నవలంబింపదగిన నూతనగద్యరీతులు- శ్రీమాన్ యీయగారి వీరరాఘవాచార్యులు బి. ఏ. గారు (విజయనగరము) చిత్రకవి-భోజనిశృంగారప్రకాశము బ్ర॥ బోడపాటి శివరామశర్మగారు (రాజమహేంద్రవరము) బొబ్బిలియుద్ధనాటకములు- మ॥ జి జానకవిగారు (వినుకొండ) నేను ఆంధ్రుడను అనుపద్యములం బఠించిరి. బ్ర॥ పుల్య ఉమామహేశ్వరశాస్త్రిగారు పంపిన, ఆంధ్రభాషాస్వరూపవిచారము, బ్ర॥ జొన్నలగడ్డ సత్యనారాయణగారు ఎం.ఏ.బి.ఎల్. (చెన్నపురి) పంపిన- నారసత్వము, ముక్తిసాధనము-అనువ్యాసములు చదివినట్లామోదింపబడినది.

ది 16 తేది, ఆదివారము ఉదయమున- నాళము వారి నత్రములో పరిషత్కార్యనిర్వాహకసభ జరిగినది. తదనంతరము సినీమాహాలులో శతావ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ధాని శ్రీపతి త్ర్యంబకరావుగారు (బెజవాడ) ఆంగ్లభారతీవాంఛ యనుపద్యములం జదివిరి. బ్ర॥ శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారు (రామచంద్రపురము) నన్నయభట్టు, భారతము- కే. కృపానందముగారు (కాకినాడ) ప్రాథమికవిద్య. జి జాషువాకవిగారు ఆంధ్రకవులు, భావచిత్రములు- విద్వాన్ కట్టిసాంబమూర్తిశాస్త్రిగారు (ఇచ్ఛాపురము) ఆధునికాంధ్రవాఙ్మయము, మ॥ బండారు తమ్మయ్యగారు (కాకినాడ) శ్రీనాథకవిప్రయోగములు- అను వ్యాసములు చదివిన పిమ్మట నుదయపుపభ ముగించిరి.

మధ్యాహ్నము—ఉభయభాషాప్రవీణ బత్తుల కామాక్షమ్మగారిచే నిర్వహింపఁబడుచున్న వైశ్యసేవాసదనమునందలి వైశ్యబాలిక లిరువురు సంగీతముపాడి కొన్ని సంస్కృతశ్లోకములు చదివి సభ్యుల నానందపఱిచిరి. ఉభయభాషాప్రవీణ చల్లగణపతిశాస్త్రిగారు, అధునాతనకవిత్వము- బ్ర॥ కొత్రక్కొయ్యల కామశాస్త్రిగారు, శిష్టు కృష్ణమూర్తిశాస్త్రిగారి చరిత్రము-ననువ్యాసములం జదివిరి. బొబ్బిలియుద్ధనాటకములయందలి విజయరామరాజుపాత్రపోషణవిషయమై కవిసార్వభౌమశ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు, శతావధానులు చెల్లపిల్ల వేంకటశాస్త్రిగారు కవిరాజ వత్సనాభ వేంకటనీలాద్రిరాజుగారును గొంతముచ్చటించిరి. తెలికిచెర్ల వేంకటరత్నము ఎం. ఏ. గారు మాతృభాష. పరభాష- యను వ్యాసముం జదివిరి. జ్యోత్స్నాపత్రికా సంపాదకులగు ముద్దు కృష్ణగారు భావకవుల యభిప్రాయములం గొన్నిటిం దెలిపిరి. బ్ర॥ వేలూరిపాటి రామభద్రచయనులుగారు లక్ష్మీపతిసోమయాజి భారతవ్యాఖ్యానముద్రణముంగూర్చి కొంత దెల్పిరి. శ్రీమాన్ వింజమూరి రామానుజాచార్యులుగారు (చామర్లకోట) కొంతవిద్యాప్రశంసకావించిరి.

ఆహ్వానసంఘమువారును బరిషత్తువారును నన్యోన్యప్రశంసలుగావించిన యంతట సభజరుగుటకై పలుతెఱఁగుల సాయపడినవారి నుగ్గడించుచు వందనంబులర్పించి సంపూర్తిచేసిరి.

కార్యక్రమములోని కొందఱు రాలేదు. కొందఱు పంపినవ్యాసములు సకాలమునకుఁ జేరలేదు. ఆయావ్యాసములలో ముఖ్యమునయినవి పరిషత్పత్రికలోఁ బ్రకటింపఁబడును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్రంథస్వీకారము.

---

(1) శ్రీరామచక్రవర్తి, అను కోసలసామ్రాజ్యము:—కాకినాడ వాస్తవ్యులు బ్ర॥ బులుసు వేంకటసుబ్బారావు బి. ఏ., బి. ఎల్. గారు రచించిన శ్రీరామచక్రవర్తిని గుఱించిన యాఱంకముల నాటకము. భవభూతిమహాకవి యుత్తరరామచరితనాటకమునకే సుబ్బారావుగారు కొంతకథాసంవిధానములో మార్పులుచేసి మనోహరముగా వచనములో రచియించి యున్నారు. కీ. శే. వేదము వేంకటరాయ శాస్త్రిగారి యాంధ్రీకృతోత్తర రామాయణమును జక్కఁగజదివి దానింబట్టి యిద్దానిని సిద్ధముచేసితి మని విజ్ఞప్తిలోఁ గవిగారు తెల్పియున్నారు. ఈనాటకమునుగూర్చి విశేషించి మనము నిర్గతీయశ్రమపడనక్కఱలేదు ఉపోద్ఘాతమును వ్రాసిన మదరాసు విశ్వవిద్యాలయాంధ్రపండిత పరిషదధ్యక్షులైన శ్రీయుత వేదుపరపు రామదాసుపంతులుగారు-నాటకములోఁ గవిగారుచేసిన మార్పులను, తెచ్చిన మెఱుఁగులను నాలుగు ముక్కలలో తెల్పియున్నారు. దాని నీక్రిందనిచ్చుచున్నాము.

"సీతావిషయక మగు నపవాదమునకు హేతువు భవభూతికృత గ్రంథంబున సుదృఢంబుగాను. అద్దానికిఁ బ్రస్తుతగ్రంథమున నహేతుకంబగు స్థితిచక్కఁగ గల్పింపఁబడినది. విష్ణుశర్మ కొమారుఁడగు బాలునిమృతికిని శంబూకుని శిక్షకును, సీత యపవాదంబుఁగకును నేకీకరణంబగు నొక్కకల్పన మిందుఁ బొందుపఱుపఁబడి యుచితవస్తురచక మ్మికిలి నై పుణ్యంబున నెఱవేర్పఁబడి యున్నదని చెప్పవచ్చును. భవభూతిగ్రంథమున రాముఁడశ్వమేధమును సంకల్పించుట కనివార్యంబగు నావశ్యకత గన్పించదు. ఇందలి శ్రీరామచక్రవర్తి ప్రజారక్షణార్థ మశ్వమేధము చేయక తప్పదాయెను. అద్దాననిందుఁ దక్కినకథయంతయు స్వాభావికమై విషయమునుండి విషయము చక్కఁగవెలువడుచున్నది. కుశలవుల యుద్ధమును నిరూపించుపట్లుఁ గవి యనేకవిధముల భవభూతికల్పనకు మెఱుఁగువెట్టి యున్నాఁడు. శంబూకునివధకయి కవికల్పించిన హేతువు సార్వజనీనాంగీకారమును బడయఁగలదు. ఇ॥తయేల కథాశరీరమునందలి ప్రత్యవయవమును జక్కగా నొకదానితో నొకటి సంబంధించి నమ్మైన పుష్టి నొనంగి రామణీయకము నొల్కుచున్నది" అని.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఈనాటకములో శూర్పణఖ, లవణాసురుఁడు గల్పించుకొనివచ్చి యిది వృత్తమునఁ గొంత క్రొత్తవిషయమును బ్రదర్శించిరి-చదివినం గాని మాటలవలనఁ బాఠకులకు గ్రంథవిస్తరమే కాని తృప్తికలుగదు. దీనివెల 0-12-0.

ఈక్రింది మూఁడుగ్రంథములును నిజామనగరము మహారాజావారి కళాశాలలోఁ బ్రధానసంస్కృతోపాధ్యాయులు శ్రీమాన్ మేడేపల్లి వేంకట రమణాచార్యులుగారు దయతో నంపినవి.

(1). ఆంధీకృతహర్షచరిత్రము- బాణభట్టవిరచితములయిన గద్యకావ్యములలో మొదటి దైన హర్షచరిత్రమునకుఁ దెనుఁగు- బాణభట్టు దీనిని రచించి పిమ్మట కాదంబరిని బ్రారంభించి ప్రథమభాగమును ముగించి మరణించినఁ దర్వాత తనికుమారుఁడు తరభాగమును రచించెను. హర్షచరిత్రము కాదంబరివంటి మృదుమధురపాకమునఁ బడలేదు. దీని నాంధీకరించుట శ్రమసాధ్యమే యైనను శతావధానులు తిరుపతి వేంకటేశ్వరకవులు సరస్వతీపత్రికలో దీనిని మూఁడుచ్ఛ్వాసములు మాత్రమే తెనిఁగించి ప్రకటించిరి. మన యాచార్యులువారు పూర్తిగాఁ దెనిఁగించి ప్రకటించి లోకమునకు మహోపకార మొనర్చిరి. రత్నావళి, ప్రియదర్శన, నాగానందములను నాటకముల రచించిన హర్షవర్ధనుఁడను నుత్తరహిందూస్థానమునేలిన ప్రభువును దీనికథానాయకుఁడు. ఇది వాస్తవచరిత్రము. ఇందలి శ్లేషలుమున్నగునవి తెనుఁగునకుఁ దెచ్చుట సాధారణపండితులవలనఁగాదు బాణునిగాంచి రాజు "మహానయ భుజఙ్గః"అని నిరాదరముచూపిన-కవి, "కామేభుజఙ్గతా" అనఁబల్లున్నది. కామే భుజఙ్గతా యను దానిని దెనుఁగులోనికిఁదెచ్చుటకష్టమే. "వీది నాభుజంగత" అన్నఁజాలము. కాని యాతకంటెఁ జేయునది కనఁబడదు. ఇట్టివానిలో ముఖ్యార్థమునే తీసికొనవలయును గాని తక్కిన విఱుపులు వదలివేయకతప్పదు. శ్రీ వేంకటరమణాచార్యులుగారు కావునవే పట్టుదలతో నెనిమిదియుచ్ఛ్వాసములును దెనిఁగించి ప్రకటించిరి.

ఈగ్రంథము బ్ర॥ వేదూరి నరసింహాముపంతులు ఎం.ఏ. గారికిఁ గృతియాఁబడినది. కళాశాలలోఁ బాఠ్యగ్రంథముగా నియమింపఁ బడఁదగినగ్రంథమిది. 158 డెమ్మీపుటలు వెల రు ౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(2) శ్రీకృష్ణచరిత్రము.—ఇదియొక చక్కని పచనకావ్యము. శ్రీకృష్ణుని యవతారనిమిత్తకథనము మొదలు, శ్రీకృష్ణుఁడు కుచేలునిశ్వైశ్వర్య మొసంగువఱకుఁగల భాగవతకథలననుసరించి చక్కఁగా వ్రాయఁబడినది ఆంధ్రభాగవతముం జూచియే యీకథలు వ్రాయఁబడినట్లు "దేవా! విదర్భదేశాధీశ్వరుండైన భీష్మకుండనురాజు గలఁడు. ఆరాజుకూఁతురు రుక్మిణియను కన్యకామణి అయ్యిందువదన నీపదదాస్యం బవలంబింపఁగోరి వివాహమంగళ ప్రశస్తంబైన యొక్క సందేశంబు నీకు విన్నవింపుమని పుత్తెంచె నవధరింపుము. ఏ నీకళ్యాణగుణంబులు కర్ణంబులసోఁక దేహతాపంబులు శాంతించునో, ఏనీదివ్యమంగళ విగ్రహం బీక్షింపఁగన్నులకఖలార్థలాభంబు గలుగు"నని యిట్లచ్చటచ్చట గనఁబడుచున్నవి. 158 డెమ్మిపుటల గ్రంథము. వెల రు ౧.

(3) అలంకారశాస్త్రచరిత్రము:—ప్రథమభాగము. ఇందలంకారశాస్త్రమునుగూర్చి సంపూర్ణచరిత్రము గలదు. అలంకారము లెంతకాలమునుండివాడుకలో నున్నవో తెల్పియున్నారు. అలంకారశాస్త్రములను రచించినకవులు—మేధావి,ధర్మకీర్తి,భట్టు,భామహుఁడు,(ఈతనిదికావ్యాలంకారము, దానింగూర్చి యాతనికాలముంగూర్చినచర్చలు) ఉద్భటుఁడు, భట్టోద్భటుఁడు, వామనుఁడు, (ఇతనికావ్యాలంకారసూత్రములు) రుద్రటుఁడు (కావ్యాలంకారము) రాజశేఖరుఁడు,(కావ్యమీమాంస) అర్వాచీనాలంకారికులు. అలంకారశాస్త్రోత్పత్తి-లోకమున దానివ్యాప్తిమున్నగు విషయము తత్తత్సందర్భములననుసరించి విపులముగా వ్రాయఁబడినవి. విద్యావిషయమైనగాథ యేదియును విడువకుండఁ దమతమగ్రంథములలోఁ గవులెక్కించియున్నారు. చూడుఁడు.—

లేఖనసామగ్రి-ఒకపెట్టె, సుద్దముక్కలు, ఫలకము, తాళీపత్రములు, భూర్జపత్రములు, కలములు, సిరాబుడ్లు, తాళపత్రములు, ఇనుపమేకులు (అనఁగాగంటములు) కవితనయొద్దనుంచుకొనవలెనని రాజశేఖరుఁడుచెప్పెను. చూ. 192 పుట.

ప్రాచీనభారతీయులసంభాషణరీతి, పఠనరీతి:—కాశికిఁ దూర్పుననున్న మాగధులు నింకమటికొందఱు సంస్కృతభాషనుచక్కగమాటలాడువారు కాని ప్రాకృతభాషనెఱుంగరు. గౌడదేశస్థుఁడు ప్రాకృతభాషను బాగుగామాటలాడనేరఁడు... గౌడబ్రాహ్మణుని యుచ్చారణ స్పష్టముగానుండదు...రసమెట్టియెయుండినను కర్ణాటదేశస్థులు మాటలలోనేను టంకారనినాదముగాఁ జదు

CC-0. Mumukshu Bhawan Varanasi Collection. Digitized by eGangotri

వుదురు. ద్రావిడులు గద్యమునుగాని పద్యమునుగాని రాగముతోఁ జదువుదురు. సంస్కృతభాషాద్వేషముగల లాటదేశస్థులు లలితమైన జిహ్వాలతోఁ బ్రాకృతమును జక్కగామాటలాడుదురు... కాశ్మీరదేశస్థులు సరస్వతీ కటాక్షముచే మంచికవులైనను వారియుచ్చారణ మెంతమాత్రమును స్పష్టముగానుండదు. ఉత్తరపథమందున్న కవులు మంచిసంస్కారము గలవారైనను ముక్కుతోమాటలాడుదురు. పాంచాలదేశకవుల కావ్యపాఠము సంపూర్ణవర్ణరచనతోఁ గూడి యతివిభక్తమై శ్రావ్యమైయుండును." ఇట్లని కావ్యమీమాంసప్రథమాధ్యాయమున నున్నదట-

ఇట్టి విషయములెన్నో యీయలంకార శాస్త్రచరిత్రమునఁ గలవు. భాషాభిమానులు ఆచార్యులుగారి ద్వితీయభాగమునుగూడఁ త్వరలోఁ బ్రకటించుననట్లు ప్రథమభాగముం జదివి ప్రోత్సహింతురుగాక. 200 పుటలు. వెల రు ౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీరస్తు.

ఆంధ్రసాహిత్య పరిషత్తు—కాకినాడ.

(Telugu Academy.)

ప్రజోత్పత్తి, ఆంగీరస సంవత్సరముల కార్యనివేదనము.

(1931—33.)

ప్రమోదూత నామ సంవత్సర వార్షికసభ విశాఖపట్టణములో జరిగినప్పుడు, ప్రజోత్పత్తి వార్షికసభ గంజాము జిల్లాలో జరుపవలయు నని తన్మండలవాసుల పక్షమున బ్ర॥ నేమాని నరసింహశాస్త్రిగారును, శ్రీ త్రిపురాన వేంకటసూర్యప్రసాదరావు దొరగారును పరిషత్తు నాహ్వానించియుండిరి. తదనుసారము బరంపురములోఁ గాని ముఖలింగములోఁ గాని సభజరుపుటకై యత్నముచేయుచు శ్రీనరసింహశాస్త్రిగా రకాలమృతి నొందుటచే నచట సభ జరుపుట కచటివారికుత్సాహము లేకపోయినది. అక్కారణమున నిరువదియొకటవసభతో నాంగీరస వార్షికసభగూడఁ జేర్పవలసివచ్చినది. శ్రీశాస్త్రిగారి యుత్సాహమునకుఁ గొనియాడుచు వారి యకాలమరణమునకు వగచుచున్నారము.

—। నిఘంటునిర్మాణము ।—

ఆంధ్రసాహిత్య పరిషదుద్దేశములలో మొదటి దగు శ్రీసూర్యరాయాంధ్రనిఘంటువు పని పిఠాపురములో జరుగుచున్నది. ప్రథమసంపుటముగా నజాదిపదములు, ఇంచుమించుగ 800 పుట లగు నని యెంచి సర్వసిద్ధముగా నున్నందున నాభాగమును ముద్రించుటకు, ఆంగీరస సంవత్సరములో బెజవాడ వాణీముద్రాక్షరశాలయందుఁ బ్రారంభింపఁబడినది. నిఘంటు నిర్మాణమునకై ప్రజోత్పత్తి, ఆంగీరస సంవత్సరములలో నైన వ్యయమును జరిగిన పనిని దెల్పు 1 వ యనుబంధముఁ జూడఁదగును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

—। పత్రికాప్రశంస ।—

ఈ రెండు సంవత్సరములలోఁ బరిషత్పత్రిక సకాలమున వెలువడినది. పలువురు పండితులు, విద్యాధికులు, విద్యార్థులు ననేక వ్యాసములు పరిషత్పత్రికకుఁ బంపియున్నారు. ఏమో కొన్ని తప్పఁ దక్కినవ్యాసము లన్నియుఁ బ్రకటింపఁ బడినవి. బాలసరస్వతి వ్యాఖ్యానముతోడి యాంధ్రశబ్ద చింతామణిని బ్రకటించియున్నారము. దాని కనంతపురమండల ప్రతి యొకటి యు గోదావరిమండల ప్రతి యొకటియు నాధారములైనవి. కొఱవి గోపరాజ కవికృత సింహాసనద్వాత్రింశిక ప్రత్యంతరము పూర్తిగా లేక, యాఱువ యాశ్వాసమునుండి రెండవభాగ మని రెండు ప్రతుల యాధారమునఁ బరిషత్పత్రికయందుఁ బ్రారంభించినారము. రెండుమూఁడు సంచికలలో నీభాగము పూర్తియగును. ఇటీవల మఱియొక ప్రతి మూఁడవది దొరకినది, కావున, మొదటిభాగమును వెంటనే ప్రారంభింతుము.

—। గ్రంథప్రకటనము ।—

రావుబహద్దరు శ్రీవైఁడా వేంకటాచలపతిగారు తమషష్టిపూర్తి మహోత్సవ సందర్భమున వారిపేర నొకగ్రంథమాల నెలకొల్పి పుస్తకప్రకటనము గావించుటకై పరిషత్తునకు వేయిరూపాయల నొసంగియున్నారు. ఆధనము నుండి రామరాజు రంగప్పరాజకవిప్రణీత సాంబోపాఖ్యానమును బ్రకటించియున్నారము. దానికిఁ దంజావూరు సరస్వతీ మహాలులో నొక్క ప్రతియే కలదు. బ్రహ్మానవల్లి రామకృష్ణకవి ఎం. ఏ. గారు మాకు దయతోనొసంగిన యాగ్రంథపుత్రికతో బహుశ్రమపడి ప్రకటించినారము. కాని ప్రకటించిన గ్రంథమును జూడకుండఁగనే శ్రీవేంకటాచలపతిగారు కీర్తిశేషులయిరని చింతించుచున్నాము.

పరిషత్పుస్తక భాండాగారమున నున్న యముద్రిత గ్రంథములలో నుండి పూర్వకవి రచితశతకములనేర్చి యొక్కసంపుటము గతవత్సరములలోఁ బ్రకటించియున్నారము. అందు, కందపద్యభర్తృహరి మొదలగు పండ్రెండు శతకములు గలవు. రెండవభాగము గూడఁ బండ్రెండు శతకముల సముచ్చయమే త్వరలో వెలువడనున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పరిషత్ప్రకటిత గ్రంథములలోఁ బాఠకుల యాదరమున జైమినిభారత వచనము నాలుగుసారులు, నారసింహపురాణము రెండుసారులు, శివరాత్రి మాహాత్మ్యము రెండుసారులు, కవిజనాశ్రయము రెండుసారులును బునర్ముద్రణభాగ్యము నందినవి. విశ్వనాథరాయని స్థానాపతి రచియించిన రాయవాచకమును బునర్ముద్రణము చేయుచున్నారము.

గణపవరపు వేంకటకవి రచియించిన లక్షణశిరోమణిగోని యాంధ్రకౌముదియను నొకవ్యాకరణభాగ సీసపూలిక సుబ్బారు వేయి చరణములు గలది శ్రీముఖసంవత్సర పరిషత్ప త్రికలలోఁ బ్రకటించెదము. దాని నిపుణపండితులు పరిష్కరించుచున్నారు.

పరిషత్ప్రకటిత గ్రంథములను 2 వ యనుబంధములోఁ జూడనగును.

—ı పుస్తకభాండాగారము ı—

పరిషత్పుస్తక భాండాగారమున కాంగీరస సంవత్సరాంతమునకు 3222 అచ్చు గ్రంథములును 4575 వ్రాతప్రతులును గలవు. వ్రాతప్రతు లన్నియుఁ దాళపత్రగ్రంథములే. అచ్చుపుస్తకముల ననేకులు గ్రంథప్రకాశకు లుచితముగ నొసఁగిరి. కొన్నింటిని గొంటిమి. కొన్ని శిథిలతాళపత్రగ్రంథములకుఁ బ్రతులు కాగితముఁబెట్టి వ్రాయించుచున్నాము. అపూర్వము లగువానిని ప్రకటించుచున్నారము. ఉచిత పఠనమందిరమొకటి నెలకొల్పఁబడినది. అందుఁ బరిషత్ప త్రికకు వినిమయముగా వచ్చు పత్రికలను ముద్రితగ్రంథములను బలువురు పాఠకులు నిత్యమును వచ్చి చదువుకొనుచుందురు.

ఈ సంవత్సరములలో నుచితముగా వచ్చిన తాళపత్రగ్రంథములలో, తిరుమాయిల్ల రామకవి రచియించిన యచ్చతెనుఁగు కిరాతార్జునీయము గలదు, అది పిఠాపురము మహారాజావారు దయచేసిన గ్రంథములలోనిది. దీనికి కవ్వడి కత, చెంచుకజిరాణము నని వేరులున్నవి. కవి బొబ్బిలిసంస్థాన ప్రభువులలో రాయడప్ప రంగరాయలను వారివంశ్యుల నందుఁ బ్రశంసించెను. కవి పాలతేరు నివాసియఁట, బొబ్బిలి గోపాలస్వామి కంకితము. ప్రత్యంతరమునకై వెదకుచున్నారము. బరోడాసంస్థానాధిపతులు పంపుచున్న సంస్కృతగ్రంథములలో, తంజావూరుప్రభు వగుశహాజీకృత శబ్దరత్నసమన్వయకోశమును నిముంటువును,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కేశవుని కల్పద్రుకోశము, అమరచంద్రసూరి పద్మానంద మహాకావ్యము మున్న గునవి శ్రేష్ఠమైనవి గలవు.

పరిషత్తునకు వినిమయముగా వచ్చు పత్రికలను, చందాలిచ్చి తెప్పించు పత్రికలను కవి యనుబంధములోఁ జూపియున్నాము.

—: పరిషత్సభ్యులు :—

ప్రజోత్పత్తిసంవత్సరమునఁ బరిషద్యావజ్జీవ సభ్యులు 20 మంది. సాధారణ సభ్యులు 44 గురు, గౌరవార్థసభ్యులు 30 గురు, చందాదారులు 132. ఆంగీరస సంవత్సరమున యావజ్జీవసభ్యులు 19గురు, సాధారణసభ్యులు 24గురు, గౌరవార్థసభ్యులు 30 మఁది, చందాదారులు 108 గురు. సభ్యులయొక్కయు, చందాదారులయొక్కయు సంఖ్య నానాఁటికిఁ దగ్గుచున్నది. సభ్యులుగను చందాదారులుగను జేరి పరిషత్తును బ్రోత్సాహమొసర్చుటకు భాషాభిమానులను బ్రార్థించుచున్నారము.

—: ఆయవ్యయములు :—

ఆయవ్యయముల పట్టిక యిందుఁ జేర్పఁబడినది. విరాళములు లేకుండుటచేఁ బరిషత్తుయొక్క కార్యక్రమము నడచుట కష్టముగా నున్నది. భాషాభిమాను లుదారస్వభావమును గనఁబఱచి పరిషత్తు నుద్ధరింతురుగాక.

ఆంగీరస సంవత్సరాంతమున బరిషదుద్యోగుల జీతములు మఁదర్సాలయమున కీయవలసిన మొత్తములు సుమారు రు 600 ల వఱకు బాకీయున్నది.

ఆంగీరసనామసంవత్సరములో శ్రీ శ్రీ పిఠాపురము మహారాణీగారును శ్రీ శ్రీ త్రినిరాణీగారును స్వర్గస్థు లగుట పరిషత్సభ్యుల కెంతయు విషాదావహముగా నున్నది. పరిషత్సాధారణ సభ్యులును దిగంత విశ్రాంతయశులు నగు బయ్యా నరసింహేశ్వర శర్మగారి మృతియును మిగుల వగపును గలిగించుచున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

1 వ అనుబంధము.

శ్రీసూర్యరాయాంధ్రనిఘంటు నిర్మాణము.

ప్రజోత్పత్తి, ఆంగీరససంవత్సరముల కార్యనివేదిక.

తత్సమపదములు 'ప'వర్గము వఱకు అయిన వనియు "పొగడు" మొదలు "బయలు" వఱకును "మ" మొదలు "మచ్చరించు" వఱకును గల తత్సమేతరపదములు పండితులచే విమర్శింపఁబడిన వనియుఁ బూర్వనివేదికలోఁ బ్రకటింపఁబడినది.

అచ్చునకిచ్చుటకు ముందుపదముల కడపటి విమర్శనము "ఉపస్పర్శము" వఱకును జరగినది. అకారాది పదములు ముద్రితము లగుచున్నవి.

వ్యయము:—

(1) ప్రజోత్పత్తి సంవత్సరమున		3851-12-11
జీతములు	3757- 8- 1	
చిల్లరవ్యయము	45-15- 6	
ఇంటి అద్దె	48- 5-4	
	3851-12-11	
(2) ఆంగీరససంవత్సరమున		4057- 4-3
జీతములు	4034-12-0	
చిల్లరవ్యయము	22- 8-3	
	4057- 4-3	
		7909- 1-2

జ. రామయ్య.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్రసాహిత్యపరిషత్తు-కాకినాడ, ప్రజోత్పత్తినామసంవత్సరము.

అప్పు.	రు. అ. పై.	రు. అ. పై.
పరిషత్తుధనము	86.189 14 9	
ఈసంవత్సరాంతమున ఆదాయవ్యయములకు శేడా	1818 11 10	
		84871 2 11
కంజీవూను లైబ్రరీచందా		33 0 0
చేబదుళ్లు		400 0 0
నిధుంటుధండు		15000 0 0
ఆంగీరసకు అడ్వాన్సుచందాలు		3 3 0
పైండా మాన్యస్క్రిప్టుపింటుధండు		1000 0 0
		1018.7 5 11

పైని దెలుపఁబడిన బ్యాలన్సుషీటును ఆంధ్రసాహిత్యపరిషత్తువారి ప్రజోత్పత్తినామసంవత్సరపులెక్కలతో తనిఖీచేసి సరియయినట్లు తెలుపుచున్నాను.

కాకినాడ,
ది 31-1-1933.

యనమండ్ర గణపతిరావు, ఎఫ్. సి. ఆర్. ఏ.,
(గ్లాసుగో) కార్పొరేట్ అక్కౌంటెంటు,
మరియు, గవర్నమెంటు డిప్లమేట్
ఇన్ కామర్సు. (మద్రాసు.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(5-4-1932) బ్యాలన్సుషీటు.

ఆస్తి.	రు.	అ.	పై.	రు.	అ.	పై
పరిష్కారంలో: ఇంపీరియల్ బ్యాంకి ఆఫ్ యిండియా వారి జాగర్తలో నుంచబడినది						
3½% 1900-01 గవర్న్మెంటుపత్రము	10000	0	0			
గతసంవత్సరము లెక్కచాఖలాతరుగు	4450	0	0			
	10000	0	0	5550	0	0
5% 1929-47 గవర్న్మెంటు వార్‌బాండ్	2000	0	0			
గతసంవత్సరము లెక్కచాఖలాతరుగు				8000	0	0
నగదునిలువ				162	9	2
సభ్యులవలన రావలసిన చందాలు				8140	6	0
కుర్చీలు సామానులు ఆస్తులు	687	8	0			
గతసంవత్సరము మినహా 415 8 0						
యీసంవత్సరము మినహా 31 2 0	446	5	0			
	4598	1	0	240	14	0
ప్రచురింపబడిన పుస్తకముల నిలువ	5438	4	0			
పత్రికల నిలువ	146	9	7			
కాగితముల నిలువ				10177	14	7
పుస్తకభాండాగారమున ముద్రితపత్రులు: గతసంవత్సరాంతమున నిలువ	8699	7	6			
ఈ సంవత్సరములో కొనినవి	43	15	6			
ఉచితముగా వచ్చినవి	239	9	6			
	8983	0	6			
గతసంవత్సరాంతమున మినహా 1225 5 0						
యీ సంవత్సరమున మినహా 100 0 0	1325	5	0			
				2657	11	6
నిఘంటువ్యయము				14850	6	8
పుస్తకభాండాగారమున వ్రాతపత్రులు				51500	0	0
పైండా మ్యాన్యస్క్రిప్టు పింటుషండు బాపతు అడ్వాన్సులు (రాబట్టుకోతగినవి)				27	8	0
				101307	5	11

కిళాంబి రాఘవాచార్యులు,

వింజమూరి వెంకన్న,

కార్యదర్శులు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్రసాహిత్యపరిషత్తు-కాకినాడ, ప్రజోత్పత్తినామసంవత్సరము 20 వ మార్చి

సంవత్సరాది నిలువ				రు.	187	1 1
బ్యాంకినుండి వచ్చిన వడ్డీ					893	5 10
చందాలు:—సాధారణసభ్యులవలన	216	0	0			
పత్రికచందాలు	241	4	0			
యావజ్జీవసభ్యులవలన	35	0	0			
					492	4 0
విరాళములు					316	0 0
చిల్లరజమలు					15	4 0
విడిసంచికల విక్రయము					36	12 6
పుస్తకవిక్రయము :—					539	7 6
విశ్వనారాయణచరిత్రము	6	4	9			
కవిజనాశ్రయము	32	5	0			
చంపూరామాయణము	64	12	3			
నీతిసిసపద్యశతకము	0	11	3			
జ్యోతిశ్శాస్త్రసారము	0	6	0			
జ్ఞానప్రసూనాంబికాశతకము	0	7	6			
సర్వేశ్వరశతకము	0	7	9			
యుద్ధరుల్లుని బెజవాడ శిలాశాసనము	3	0	9			
కావ్యాలంకారచూడామణి	4	10	0			
చంద్రభానుచరిత్రము	11	5	6			
అకారాద్యనుదిత్తగ్రంథసూచిక	0	6	0			
పాశ్చాత్యభాషోత్పత్తి	2	3	3			
శివతత్వసారము	15	2	3			
Defence of Literary Telugu	1	3	9			
శివరాత్రిమాహాత్మ్యము	24	0	0			
ఆర్యభాషావిభాగము	2	0	6			
Dravidian Lexicography.	0	10	6			
వాగ్విలాసములు	1	3	6			
నారసింహపురాణము	242	0	6			
మన్నారుదాసవిలాసనాటకము	2	12	9			
జైమినిభారతము	17	2	0			
కాశీదీక్షాపరిణయము 1, 2 భాగములు	62	2	6			
రెడ్డినాటి రెండుశాసనములు	0	14	6			
ఆంధ్రధాతుమాల	7	14	0			
శాసనపద్యమంజరి	12	5	3			
శతకసముచ్చయము	5	11	6			
పరిషత్పుస్తకభాండాగారము	1	14	0			
సూత్రాంధ్రవ్యాకరణము	8	13	0			
రసాభరణము	6	4	0			
వి. పి. పోస్టేజి					27	6 0
				రు	2457	8 11

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

1931 లగాయతు 5 వ ఏప్రిల్ 1932 వరకు ఆయవ్యయముల లెక్క.

బ్యాంకి చిల్లరవ్యయము				2	10	0
వి. పి. పోస్టేజి				28	5	8
పండితుల ప్రియాణవ్యయములు	9	8	0			
ఉద్యోగుల ప్రియాణవ్యయములు	39	5	0			
				48	13	0
పత్రికావిమయము :—						
పత్రికకు కాగితము	161	6	0			
,, ముద్రణము బైండింగు	356	15	0			
,, పోస్టేజి	97	2	0			
				615	7	0
ఇతరముద్రణము బైండింగు				80	15	0
పుస్తకవిమయము :—						
కొనినపుస్తకములు	48	15	6			
పత్రులు వ్రాయించుటకు	80	0	0			
చిల్లరవ్యయము	8	8	8			
				77	2	9
ఉద్యోగుల జీతములు				1209	11	0
చిల్లరపోస్టేజి				40	15	8
రిజిష్టరుపోస్టేజి				10	15	9
కార్యస్థానమున చిల్లరవ్యయము				15	10	9
కలములు కాగితములు				12	2	6
ఆడిటరుఫీజు				25	0	0
పత్రికలకు చందాలు				46	13	0
గ్రంథప్రకటనము				80	6	6
సంవత్సరాంతమున నిలువ				162	9	2
				రు 2457	8	11

యనమండ్ర గణపతిరావు,
(ఆడిటరు.)

కాకినాడ,
ది 31-1-1933.

కీశాంబిరాఘవాచార్యులు,
వింజమూరివెంకన్న,
కార్యదర్శులు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్రసాహిత్యపరిషత్తు-కాకినాడ, ప్రజోత్పత్తినామసంవత్సరమునకు రేవిన్యూ

వ్యయము.	రు.	అ.	పై.	రు.	అ.	పై.
ఉద్యోగులజీతములు				1209	11	0
ఇతరముద్రణము బైండింగు				80	15	0
గ్రంథపరికటనము				80	6	6
చిల్లరపోస్టేజి				40	15	3
ఉద్యోగుల ప్రయాణవ్యయములు				39	5	0
పండితుల ప్రయాణవ్యయములు				9	8	0
కార్యస్థానమున చిల్లరవ్యయము				15	10	9
వి. పి. పోస్టేజి				28	5	3
కలములు-కాగితములు				12	2	6
పుస్తకభాండాగారమున చిల్లరవ్యయము				3	3	3
బ్యాంకి చిల్లరవ్యయము				2	10	0
పుస్తకపరీక్షలు వ్రాయించుటకు				30	0	0
పత్రికముద్రణము				356	15	0
,, కాగితము				161	6	0
,, పోస్టేజి				97	2	0
పత్రికలకు చందాలు				46	13	0
రిజిస్టరు పోస్టేజి				10	15	9
మినహాయింపులు				181	2	0
ఆడిటరు ఫీజు				25	0	0
పత్రికలు నిలువ	5112	4	0			
పుస్తకముల నిలువ	5868	2	0			
కాగితముల నిలువ	181	12	0			
సభ్యులవలన రాని బాకీలు తీసివేయబడినవి.				10,612	2	0
				1,308	3	6
				14,302	7	9

కాకినాడ,
31-1-1933.

యనమండ్ర గణపతిరావు. ఎఫ్. సి. ఆర్. ఏ.
కార్యాధ్యక్షుడు. అక్కౌంటెంటు (క్లాస్‌గో).

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యకౌంటు (20 వ మార్చి 1931 లగాయతు 5 వ ఏప్రిల్ 1932 వరకు.)

ఆయము.	రు.	అ.	పై.	రు.	అ.	పై
చందాలు:—సాధారణసభ్యులు	198	0	0			
పత్రికచందాలు	270	0	0			
యావజ్జీవసభ్యులు	235	0	0			
				703	0	0
విడిసంచికల విక్రియము				86	12	6
పుస్తకవిక్రియము.				539	7	6
వి. పి. పోస్టేజిబనూలు				27	6	0
బ్యాంకివడ్డీ				893	5	10
విరాళములు				316	0	0
పత్రికలనిలువ	5438	4	0			
పుస్తకములనిలువ	4593	1	0			
కాగితములనిలువ	146	9	7			
				10,177	14	7
చిల్లరజమలు	15	4	0			
పత్రికాదూతతాలూకు యావజ్జీవ సభ్యులచందాలు:—	35	0	0			
				50	4	0
ఉచితముగా వచ్చిన పుస్తకములు				289	9	6
యీసంవత్సరాంతమున హెచ్చువ్యయము				1818	11	10
				14,802	7	9

కిళాంబి రాఘవాచార్యులు,
ఇంజమూరి వెంకన్న,
కార్యదర్శులు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంవత్సరాదిని నిలువ				162	9	2
బ్యాంకినుండి వచ్చిన వడ్డీ				892	13	5
లోనుమార్చినందున గవర్న్మెంటువారిచ్చినది				750	0	0
యావజ్జీవసభ్యులచందా				85	0	0
సాధారణసభ్యులచందా				164	8	0
పత్రికచందాలు				195	4	0
చిల్లరజమలు				10	10	9
విడిసంచికల విక్రియము				84	13	3
పుస్తక విక్రియము :—						
విఘ్నేశ్వరాయణచరిత్రము	2	10	9			
కవిజనాశ్రయము	31	5	6			
చంపూరామాయణము	7	14	0			
నీతిసిసపద్యశతకము	0	8	0			
జ్యోతిశ్శాస్త్రసారము	1	0	0			
కావ్యాలంకారచూడామణి	3	3	0			
చంద్రిభానుచరిత్రము	3	12	0			
పాకృతభాషోత్పత్తి	3	6	0			
శివతత్వసారము	2	2	6			
Defence of Literary Telugu	0	8	0			
Dravidian Lexicography.	0	15	0			
శివరాత్రిమాహాత్మ్యము	13	12	6			
ఆర్యభాషావిభాగము	1	6	0			
వాగ్విస్వరంగములు	0	15	0			
నారసింహపురాణము	0	15	0			
మన్నారుదాసవిలాసనాటకము	2	8	0			
రెడ్డినాటి రెండుశాసనములు	0	5	0			
జైమినిభారతము	20	5	6			
కాళిందీకన్యాపరిణయము I, 2 భాగములు	13	3	6			
ఆంధ్రధాతుమాల	6	9	0			
శాసనపద్యమంజరి	6	9	6			
శతకసముచ్చయము	2	6	0			
పరిమత్పుస్తకభాండాగారము	1	4	0			
సూత్రాంధ్రవ్యాకరణము	2	10	6			
రసాభరణము	18	11	6			
షోడశకుమారచరిత్రము	3	9	6			
ఆంధ్రశబ్దచింతామణి	4	11	0			
చాటుధారాచమత్కారసారః	3	3	0			
సాంబోపాఖ్యాము	4	14	0			
				165	3	3
వి. పి. పోస్టేజి				13	12	6
రిజిష్టర్డ పోస్టేజీ				1	4	9
ఆయంపొ తము.				2425	15	1

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తొలగము 26 వ మార్చివఱకు ఆయవ్యయముల లెక్క.

అర్బనుబ్యాంకిలో ఫిక్సెడ్ డిపాజిట్టులో వేసినది				750	0	0
బ్యాంకి చిల్లరవ్యయము				1	12	0
వి. పి. పోస్టేజి				18	9	8
ఉద్యోగుల పరియాణవ్యయములు				41	12	9
పత్రికామయము:—						
కాగితములు	180	14	0			
ముద్రణము	256	5	0			
పోస్టేజీ	75	9	0			
చిల్లరవ్యయము	8	15	0			
				466	11	0
ఇతరముద్రణము, బైండింగు				41	10	0
గ్రంథపరికటనము				125	5	11
కొనిన పుస్తకములు				44	1	0
పుస్తకభాండాగారము చిల్లరవ్యయము				5	5	8
ఉద్యోగులజీతములు				767	6	0
చిల్లరపోస్టేజీ				21	2	3
కార్యస్థానము చిల్లరవ్యయము				18	12	9
రిజిష్టరు పోస్టేజీ				17	6	3
కలములు కాగితములు				7	11	9
ఆడిటరుఫీజు				25	0	0
పత్రికలకు చందాలు				86	5	0
				2878	15	2
సంవత్సరాంతమున కార్యస్థానమున నిలువ.				46	15	11
వ్యయము మొత్తము.				2425	15	1

యనమండ్రి గారిపతిరావు. ఎఫ్. ని. ఆర్. ఏ (గ్లాస్‌గో)
కార్పొరేట్ అక్కౌంటెంటు.
కిళాంబి రాఘవాచార్యులు,
విజయనగరి కార్యదర్శులు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

3 వ అనుబంధము.

పరిషత్పత్రికకు వినిమయముగావచ్చు పత్రికలు.

1. దినపత్రిక. ఆంధ్రపత్రిక—చెన్నపురము.
2. వారమునకు రెండుసారులు:—సమదర్శిని—చెన్నపురి.
3. వారపత్రికలు—
   కృష్ణాపత్రిక—బందరు.
   త్రిలింగ—చెన్నపురము.
   యుగంధర—ఏలూరు.
   విశ్వకర్ణాటక—బెంగుళూరు.
   (కన్నడము)
4. పక్షపత్రికలు—
   పంచాానన—సోంపేట.
   సుబోధిని—నెల్లూరు.
5. మాసపత్రికలు—
   భారతి—చెన్నపురము.
   శ్రీవైష్ణవపత్రిక—పెంటపాడు.
   రెడ్డిరాణి—రాయవరము.
   హిందూసుందరి—కాకినాడ.
   వజ్రాయుధము—రాజమహేంద్ర వరము.
   ఆరోగ్యప్రకాశిని—ఏలూరు.
   స్వధర్మప్రకాశిని—చెన్నపురము.
   యథార్థభారతి—ఈశ్వీడు.
   భాగ్యనగరపత్రిక—హైద్రబాదు.
   అభినవసరస్వతి—జానపాడు.
   సంస్కృతసాహిత్యపరిషత్పత్రిక—కలకత్తా
   వాసవి—చెన్నపురము.
   భక్తిసంజీవని—ఒంటిమిట్ట.
   వైతరిణి—(ఇంగ్లీషు) కటకము.
   గృహలక్ష్మి—చెన్నపురము.
   శక్తి—రాజమహేంద్రవరము.
   భారతకథానిధి—ప్రొద్దుటూరు.
   ఉద్యాన—(సంస్కృతము)తిరువాడి
6. మూడు నెలలకొకసారి—
   మైసూరు మహారాజావారి సంస్కృత కళాశాలాపత్రిక.
   కర్ణాట సాహిత్యపరిషత్పత్రిక—బెంగుళూరు.
   ఆంధ్రవిశ్వకళాపరిషత్కళాశాల తెనుగుసంఘపత్రిక—విశాఖపట్టణము.

Journal of the Andhra Historical research, Rajahmundry.
Journal of the Cama Oriental Institute—Bombay.
Mythic Society journal—Bangalore.
Journal of the Bhandarkar Oriental Institute—Poona.
Journal of Oriental Research Institute—Madras.
Journal of Indian History—Madras.
Modern Review—Calcutta.
Tirumalai Sri Venkateswara—Madras.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్రసాహిత్యపరిషత్తు—ప్రతిష్ఠాపకులు.

శ్రీరాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు, పిఠాపురము మహారాజా వారు. పరిమద్వ్యావజ్జీవాధ్యక్షులు.

కీ. శే. శ్రీ వేంకటగిరి మహారాజావారు.

ఉద్ధారకులు.

రాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరువారు- ఉయ్యూరు జమీందారువారు.

రాణీ వత్సవాయ వేంకట సుభద్రియ్యమ్మజగపతిబహద్దరుగారు-తుని రాణిగారు.

కీ. శే. శ్రీబొబ్బిలి మహారాజావారు.

ఆంధ్రసాహిత్యపరిషత్కార్యనిర్వాహకవర్గము.

అధ్యక్షులు.

జయంతి రామయ్యపంతులుగారు బి. ఏ., బి. ఎల్.

కార్యదర్శులు.

కిళాంబి రాఘవాచార్యులుగారు ఎం. ఏ., బి. ఎల్.

వింజమూరి వెంకన్నపంతులుగారు ఎం. ఏ.

కార్యనిర్వాహకసభాసభ్యులు.

దివాన్ బహదర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయుడుగారు.

పెద్దాడ రామస్వామిగారు, ఎం. ఏ.

(కోశాధ్యక్షులు.)

శ్రీ త్రిపురాన వేంకటసూర్యప్రసాదరావు దొరగారు.

కాశీభట్ల సుబ్బయ్యశాస్త్రిగారు.

శ్రీమాన్ గొడవర్తి జగన్నాథస్వామిగారు, ఎం. ఏ., యల్. టి.

దర్భా వేంకటశివరామశాస్త్రిగారు, బి. ఏ., బి. ఎల్.

అళ్ళక్కి వేంకటాద్రిమయ్యగారు.

కేశవరపు రామరాజుగారు.

కోలా వేంకటసుబ్బారావు నాయుడుగారు.

ఓలేటి వేంకటరామశాస్త్రిగారు, శతావధాని.

పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారు.

పిళ్ళారిసెట్టి రంగబ్రహ్మారావునాయుడుగారు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాకినాడ-ఆంధ్రసాహిత్యపరిషత్తులో

వెలకుదొరకు గ్రంథములు.

1 విప్రనారాయణచరిత్రము- చదలువాడ మల్లయకవి ...	రు	0	8	0
2 కవిజనాశ్రయము-వేములవాడ భీమకవి ...	...	0	10	0
3 చంపూరామాయణము-ఋగ్వేదికవి వేంకటాచలపతికవి...	...	1	0	0
4 నీతిసీసపద్యశతకము-తాళ్ళపాక పెదతిరుమలార్యుఁడు ...	...	0	2	0
5 జ్యోతిశ్శాస్త్రసారము-శ్రీమాన్ కపిస్థలం కృష్ణమాచార్యులుగారు	...	0	8	0
6 జ్ఞానప్రసూనాంబికాశతకము-శిష్టు సర్వశాస్త్రికవి ...	...	0	2	0
7 సర్వేశ్వరశతకము-యథావాక్కుల అన్నమయ్యగారు ...	...	0	3	0
8 యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము- జ. రామయ్యపంతులుగారు.	...	0	8	0
9 కావ్యాలంకారచూడామణి-విన్నకోట పెద్దయకవి ...	...	0	8	0
10 చంద్రభానుచరిత్రము-తరిగొప్పుల మల్లనకవి ...	...	1	0	0
11 అకారాద్యమ్రిత గ్రంథసూచిక ...	...	0	8	0
12 ప్రాకృతభాషోత్పత్తి-శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు	...	0	12	0
13 శివతత్త్వసారము-మల్లికార్జున పండితారాధ్యులు ...	...	0	12	0
14 Defence of Literary Telugu జయంతి రామయ్యపంతులుగారు	...	0	8	0
15 శివరాత్రిమాహాత్మ్యము-శ్రీనాథమహాకవి ...	...	0	12	0
16 ఆర్యభాషావిభాగము-శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు	...	0	8	0
17 Dravidian Lexicography జయంతి రామయ్యపంతులుగారు	...	0	4	0
18 హ్రస్వరంగములు-క్రొత్తపల్లి సూర్యరావుగారు ...	...	0	8	0
19 నారసింహపురాణము—ఉత్తరభాగము-హరిభట్టు ...	...	1	0	0
20 మన్నారుదాస విలాసనాటకము—రంగాజమ్మ ...	...	0	8	0
21 జైమినిభారతము-వచనము-వేంకటకృష్ణప్పనాయఁకుఁడు	...	0	12	0
22 కాళిందీకళ్యాణపరిణయము (రెండుభాగములు) అహోబలపతి	...	1	4	0
23 రెడ్లనాఁటి రెండుశాసనములు ...	...	0	4	0
24 ఆంధ్రధాతుమాల ...	...	0	12	0
25 శాసనపద్యమంజరి ...	...	0	12	0
26 శతకసముచ్చయము (ప్రథమభాగము) ...	...	0	12	0
27 పరిమత్పుస్తకభాండాగారము (ద్వితీయభాగము) ...	...	0	8	0
28 సూత్రాంధ్రవ్యాకరణములు—చిన్నయ్యసూరి ...	...	0	8	0
29 రసాభరణము—అనంతకవి ...	...	0	8	0
30 చాటుధారాచమత్కారసారః- (సంస్కృతము) ...	...	0	8	0
31 ఉత్తరరామచరిత్రము-జయంతి రామయ్యపంతులుగారు...	...	1	0	0
32 షోడశభుమారచరిత్రము-పెన్నెలకంటి అన్నయ్య ...	...	0	8	0
33 ఆంధ్రశబ్దచింతామణి-బాలసరస్వతివ్యాఖ్యతో ...	...	0	8	0
34 సాంబోపాఖ్యానము-రామరాజు రంగప్పరాజు ...	...	1	0	0

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

కాకినాడ.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౨.	శ్రీముఖనామసంవత్సరము జ్యేష్ఠాషాఢమాసములు	సంచిక ౨.

కవిత్వమునఁ గొత్తపోకడలు.

—ఁ జనమంచి శేషాద్రిశర్మగారు, కడప. ఁ—

ఎవ్వరికీర్తి లోకమున నెల్లెడ జ్యోత్స్నవలెఁ మనోజ్ఞమై
నివ్వటిలంగ నీర్ష్యగొని నిందలపాలుగ దానిఁ జేయఁగా
నెవ్విధి నెన్నియత్నము లవెంద ఱదెట్లు లొనర్పఁబూనినం
గవ్వకుఁ గా కడంగు రసికప్రవరుల్ తమినీఱు నవ్వఁగఁ.

భాషాభిమానులారా! సత్యాన్వేషణతత్పరులారా!

ప్రపంచపరిణామ మతివిచిత్రము. దానిపోకడ లెవ్వారికిఁ దెలియవు. తెలిసినయట్లు కొందఱు నటింతురు గాని కొంతకాలమునకు వారిచిత్తమునకే సిగ్గుదోఁచును. బుద్ధిమంతు లాయభినయమును గాంచి పరిహసింతురు. కాని వారుమాత్రము లోకుల నెల్ల వంచించితిమని తత్కాలజనిత ప్రమోదమున నించుకసుఖింతురు. కాని యాసుఖము పరిణామమున దుఃఖహేతువు గాక మానదు. పరమేశ్వరుఁ డెల్లరఁ గాంచి యానందించుచుఁ గర్మగతుల నరయుచు సర్వసాక్షియై యుండును.

ప్రపంచపరిణామ మనఁగా మానవుల చిత్తవృత్తుల గతివిశేష మని యాఘట్టమున నర్థము చేసి కొనవలయును. మానవచిత్తములు మార్పునొందుటకుఁ గర్మమే కారణము. ప్రపంచమందలి యెల్లయుఁ గర్మాధీనములు. స్వతంత్రులు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కారు. కాని స్వతంత్రులం బోలి నటింతురు. స్వాతంత్ర్య మన నెట్టిదో వా రెఱుగ రనియే సారము. అల్పప్రయత్నమున మహాకార్యములు ఫలించుట, మహాప్రయత్నమున నత్యల్పకార్యములు ఫలింపకయుండుట యనునవియే కర్మము బలవత్తర మని తేటపఱిచెను. కాని యజ్ఞానము కప్పియుండుటంజేసి సామాన్యులద్దానిఁ బరికింపరు. ప్రయత్నలోపమునఁనో యితరులమూలమునఁనో ఆకార్యము ఫలింపదయ్యె నని భావింతురు. ఫలించుచోఁ దనశక్త్యతిశయము ననే యని సంభావింతురు. ఈవిషయమున నభిప్రాయభేదములు లేవనియే నావిశ్వాసము. ఈపై సిద్ధాంతమును బ్రకృతవిషయమున సమన్వయింతము.

ఒకొక్కసమయమున మానవులయూహలు దెసల కెగఁబ్రాకుచుండును. ఆయూహలు సమంచితములా కావా యనుమీమాంస చేయునవకాశమే వారలకు నుండదు. లోకము నుద్ధరింపఁ దమకాయూహలు భగవదనుగ్రహమునఁ గలిగెననియే వారలవిశ్వాస మని మన మూహింపవలయును. ఆకాలము తత్పూర్వపుటాచారములనో ధర్మములనో మఱెద్దానినో నిర్మూలింపఁజేయఁ గడంగె ననుట స్పష్టము. ఒకప్పు డా యూహలు మంచికే కలుగు ననవచ్చును. ఒకప్పుడు చెడుగునకే కలుగు ననవచ్చును. కాని శాస్త్రసమ్మతములై సర్వసమ్మతములై యున్నవా లేవా యని యూహించుకొనుట బుద్ధిమంతుల లక్షణము.

ప్రాచీనుల ప్రతిభావిశేషము సంస్తుత్యము. అద్భుతావహము. తఱచుగా వారెల్లరు భగవదనుగ్రహపాత్రులే యనవలయు. ఏదో యొకమంత్రముమూలమున నొక్కభగవద్రూపము నుపాసించి దానినే నమ్మి తదనుగ్రహమున విశేషజ్ఞాన మలవడఁగా విఖ్యాతిఁ గాంచిరి. అందుఁ గొందఱు వాగ్దేవి నుపాసించి యామెస్వరూప మగుభాషను వృద్ధిచేయ బూని యాకార్యమే సకలపురుషార్థస్వరూప మనుకొని యామరణము తత్కార్యమునే యొనరించి యశఃకాయము భూలోకమున నిలిపి పరమపదము నధిగమించిరి. కొందఱు వేఱొకవిధమున నావాగ్దేవి నారాధించి దివంగతులైరి. మొత్తముమీఁదఁ బూర్వులెల్లరు వాగ్దేవత నారాధించి కృతకృత్యులైనవారే యనవచ్చును.

నిరంకుశముగా నేకార్యము సాగింపఁబూనిన నది ఫలింపదు. ఒక్కపరమేశ్వరుఁడు నిరంకుశాధికారము గలవాఁడె యగును గాని యితరులట్టిదానిం బూనిన నది యెంతో కాలము నిలువఁజాలదు. కొన్ని నియమములకు లోఁబ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డక తప్పదు. ఆనియమము లొకప్పుడు కష్టములఁ గల్గించునని కావచ్చును. ఆకష్టములు పరిణామసుఖావహములే యగును. నియమవిహీనకార్యములు పరిణామదుఃఖజనకములే యగు ననవలయును. తాత్కాలికసుఖ ముత్తమ మని సజ్జను లంగీకరింపరు. దీని కుపమానము సంసారమే కావున బరిణామసుఖావహము లగునియమములే పెద్దలచే నిర్ణయింపఁబడినవి. ఒక్క భాషావిషయము నాలోచింతము.

స్వాభిప్రాయ మితరులకుఁ దెలుపుటకే భాష యేర్పడినది. కొన్నిసంజ్ఞలు కూడ నేర్పడినవి. ఆసంజ్ఞ లించుక మార్పు నొందిన విరుద్ధార్థమును గల్పింపఁజాలు. భాషయు జనరంజనముగా నభిప్రాయము తెలుపునదిగా నుండవలయునే కాని యెట్లో తనభావముల నితరులకుఁ దెలుపునదిగా నుండరాదు. స్త్రీపురుషు లెంద ఱందున్న నేవగించుకొనక యాలించునట్లు భాష యుండందగు. అట్లుండుటకే నియమము లేర్పఱుపఁబడినవి. వ్యాకరణమేకాక గుణదోషవిచారణము కూడ నందు ముఖ్యము లనఁదగు. చంటిబిడ్డయన్న నెవ్వరికిని విరుద్ధాభిప్రాయము స్ఫురింపదు. స్తన్యమను మాటయు నట్టిదే. ఆశబ్దమునర్థమునే సూచించు మఱొక్కపదము నుపయోగించిన దంతభంగమునకుఁ గారణం బగు. ఉచితజ్ఞత ప్రధాన మనియే యిటఁగలసారము. నియమములు దేశాభివృద్ధికి భాషాభివృద్ధికి నడ్డుపడుచున్న వనియు వాని నిర్మూలించినఁగాని మేలు లేదనియుఁ గొంద ఱందురు. ఆమాటలు పాటింపఁదగినవికా వనవలయును. నియమబద్ధము కాని దేదియు వృద్ధికి రాదనుట సిద్ధాంతము. కళాశాలలుకూడ నియమములకు లోఁబఱుచునవియే కాని సర్వతోముఖస్వాతంత్ర్యమును బాలుర కిచ్చునపగ నున్నవియా. అట్లున్న నొక్కఁడుంగూడ విద్యాధికుఁడు కాఁబాలఁడు. ఆనియమబలమే వృద్ధికిం దెచ్చుచున్నయది.

కాళిదాసాదిమహాకవులు కూడ ఛందశ్శాస్త్రమును వ్యాకరణము ననుసరించియే కవిత్వము చెప్పిరి. స్వాభిప్రాయప్రకటనమునకు ఛందశ్శాస్త్ర మడ్డుపడుచున్న దన్న నేమనవలయును. అట్టియూహలు గలవారు వచనమేవ్రాయవచ్చును. ఒక్కొక్కభాషకుఁ గొన్నినియమములు వేఱుగా నుండును. అవియే యాభాషకు వన్నెఁదెచ్చునవి. సామాన్యనియమము లెల్ల భాషలకు సమములుగా నుండును. ఒక్కవిధము లగునియమములే యన్నిభాషలకు నుండవలయు ననుట పొరపాటు. సంస్కృతభాషయందుఁ గవిత్వము సులభ మనియు నాం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ధ్రమున నయ్యది యతిప్రాసనియమములచేఁ గష్ట మనియుఁ గొందఅభావము. వారు భాషాభివృద్ధికిఁ బాటుపడువారే యనవలయును. కాని ప్రతిష్ఠం గోరి యేమో మార్పులఁ గావింతమని వారూహించి రని మనమెంచవచ్చును. సంస్కృతకవిత్వమున యతిప్రాసనియమము లేదు. తెలుఁగున నదికలదు. దానిం దొలఁగించినచోఁ దక్కిన నియమము లీరెండుభాషలకు సమానము లగునా. వ్యాకరణమే త్రోసివేయవలయును. యతిప్రాసములు వలదనువారు గణనియమమును మాత్ర మేలయంగీకరింతురో తెలియకున్నది. యక్షగానము లున్నవి. వాని నల్లుకొనుచు నందే రసమున్న దని భావించు కొనుచు మహానందమున నోలలాడవచ్చుఁగదా.

ఆంధ్రభాషకు నన్నయభట్టారకుఁడు తిక్కనసోమయాజి శంభుదాసుఁడు లోనగువారు జనకులవంటివా రని ప్రతీతి యొక్కఁడుకలదు. దాని నాక్షేపించినవారు గాని నన్నయాదులకుఁ గవిత్వముచెప్ప నేర్పు లేదనువారు గాని యీవఱకున్నయట్లు కానరాదు. వారు త్రిమూర్తు లనియు వారికవిత్వమే యితరుల కెల్ల నుదాహరణ మనియుఁ బెద్ద లనుచుందురు. ఒక్క రిద్దఱు తిక్కనయే నన్నయభట్టుకంటె మిన్న యని యెన్నువారుండిరి. కాని నన్నయ్య కేమియుఁ దెలియదననాహసించువారుకనఁబడకుండిరి. నన్నయ్యభట్టారకునిగతియే యట్లు కాఁగాఁ దక్కినశ్రీనాథాదులగతి యేమగును? వాగనుశాసనుఁడని కవిబ్రహ్మ యని ప్రబంధపరమేశ్వరుఁడని కవిసార్వభౌముఁ డని బిరుదములం దాల్చి నలువురిలోఁ దలయెత్తుకొని తిరుగుచు నేదో కీర్తిఁగాంచిరి. ఆబిరుదము లిపుడు మెల్లగా వారినుండి నడలింపఁబడుచున్నవి. పాపము! ఇపుడు వారుండిన నెంతబాగుగ నుండును? వారుండిన పీరుండరేమో!

మానవస్వభావము తఱచుగా నీర్ష్యఁ బూనునదియేమో యను సందియ ముదయించెను. వారి నాక్షేపించినఁ గాని గొప్పవిఖ్యాతి రా దని యుదానియలవా టేమో! ఏదియైననేమి? నన్నయాదులకు మాత్రము చీవాట్లు తప్పినవికావు. వారి యశఃకాయ మక్షతమని యెల్ల రంగీకరింతురు. కొంతకాలముక్రింద వా రాదికవు లన్నకారణమున నీయఁదగిన తాఁబూలమున కించుక యాక్షేపము వచ్చియుండెను. ఆతాంబూలచర్చ యింకను గూడ నూఁగులాడుచునేయున్నది. అది యట్లుండఁగా దానిని మించిన దెబ్బ వారికిం దగులునట్లున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నన్నయాదులు భాషాద్రోహులు, కవిత్వము చెప్పనర్హులు కా రన్నవా రెంతవారో వచింప విరించియేని శక్తుఁడగునా. కాఁడనియే సారము.

ఏమేమీ జగతిం గఠోరములు శైశేంద్రంబు లౌఁగా తదీ
యామేయస్థయభేది యుంతకుఁ గఠోరాకారుఁ డౌనేకదా
యామేటిక ధృతివాపి చూపులనె యూటాడించువా రెంతవా
రో మీనేక్షణ తానెఱుంగదె తదారూఢ ప్రభావోన్నతుల్.

అన్న రామరాజభూషణుని హృద్యమగు పద్యము స్మృతిగోచర మగు చున్నది. ఇప్పట్టున రామరాజభూషణుని హృద్యమగుపద్య మనుట పొరపా టేమో. ఏమహాత్ముని వాగ్ధోరణి నుదాహరణముగాఁ గైకొని తరువాతిమహా కవులెల్లఁ దమకవిత్వమునకు మెఱుఁగుపెట్టికొనిరో, ఏభాషోద్ధారకుని పాండి త్యము నిర్వతోముఖమై యెసంగుచుండెడునో, అట్టిమహాత్ముని నన్నయార్యుని నీసడించుట యెంతసాహసము ! ఎంతదుష్పాండిత్యము !

యతిప్రాసముల వదలిన మేలనువారిభావ మవి రెండును గవిత్వధోరణి కడ్డుపడుచుండు ననియే యుండవచ్చును. సంగీతమునకుఁ దాళ మెందులకు? శ్రుతి యెందులకు? గాలిపటగాఁ బాడుచుండవచ్చును గదా. తాళశ్రుతు లద్దాని కడ్డుగా నున్న వని యెవ్వరైన ఖానిని ద్రోసివేయ నూహించినారా? వ్యాకరణము చదువుట కష్టమని దానిం ద్రోసివేయఁ దగునని యొకఁడనునుగా? ఇట్లే యెన్నియో విధులకు స్వస్తిచెప్పిన మేలని తోఁపవచ్చును, అంతమాత్ర మున వానినెల్లఁ దొలఁగింపవలయునా ! గణయతిప్రాసము లుండినచో యది కవిత్వ మనిపించుకొనును. అది మానిన యట్లుగాన మనవచ్చును. తెలుఁగు భాష కిదియే మంచిమార్గ మని యెంచి పెద్దలు నిర్ణయించిరి. వాని మాన మేలుకాదు.

వ్యర్థపదము లుండరా దనియు నది కవిత్వమే కా దనియుఁ గొందఱి మతము. ఆపక్షమునవాల్మీకికవిత్వముకూడ నిలువదు. నిరర్థకముగా నిశేషించి యట్టిపదము లుపయోగింపఁ గవులుసమ్మతింపరు. కొన్నిచోవ్రల నట్టివి కూడ నుండవచ్చును. ఈవిషయము నాక్షేపించుట వ్యాసమహర్షిని "చకారకు శ్శిగాఁ" డనుట యెట్టిదో యట్టిది. ప్రాయికముగా మాటలాడునపు డెన్నియో వ్యర్థపదము లొరలుచుండును. "తు హి చ స్మ హ వై రామస్తు హి చ స్మ హి జానకీ" అని యెవ్వరు కవిత్వము చెప్పరు- నన్నయాదు లట్టివ్యర్థపద

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ములఁ బ్రయోగించిన జాడ కానరాదు. సార్థకపదప్రయోగము చేయువా రనియే వారికిఁ బ్రఖ్యాతికలదు.

దళితనవీనకందళకదంబకదంబక కేతకీరజో
మిళిత సుగంధబంధురసమీరణుఁడక సఖుఁ డూఁచుచుండఁగా
నులియుచు మెల్లగుత్తు లనునుయ్యెల లొప్పగ నెక్కియూఁగె ను
ల్లలదళినీకులంబు మృదులధ్వనిగీతము విస్తరించుచుక.

ఇందు "ఒప్పగక" ఏటి కనునా రుందురు కాఁబోలు. దానియందలి యర్థవిశేషము నెఱుంగఁజాల రనియే సమాధానము.

తఱచుగాఁ బ్రాచీనమహాకవు లర్థమును జక్కగాఁ బోషించి రనియే యం ద ఱంగీకరింతురు. అట్టిమహాకవులఁ దూలనాడుట మంచిదిగా దని మనమెల్ల వారిని ప్రార్థింపవలయును. కవిత్వ మిష్టము లేకున్నఁ జక్కనివచనగ్రంథముల వ్రాయవచ్చును. కాని మహాత్ముల దూఱుట పాడిగాదు. భావకవిత్వ మని క్రొత్తవే దో పెట్టఁ దలఁచిరి గాని యది వారికే వెగటుగఁదోఁచిన దన వచ్చును. భావవిహీనకవిత్వము గూడ నుండునా? అపూర్వవిఖ్యాతిం గాంచ నెంచి ప్రాచీనమతములఁ బాడుచేయఁబూనక యవ్వానిని శిథిలములు గాక యుండఁ గాపాడఁ బ్రయత్నింతు రేని వారిపరిశ్రమము మాబోంట్లకు మార్గ దర్శకమై శిరోధార్యమగును. నాలుగు ప్రక్కలనుండి పాషాణప్రయోగములఁ జేసి యాంధ్రభాషాయోషామణిని జంపఁ బ్రయత్నింపరా దని వారిని ప్రార్థిం పవలయును. ఇప్పటివారియాశయ మప్పనికిఁ గాకున్నను దుద కది యక్కార్య మునకే చాలియుండును. అట్టికార్యమునకుఁ బూనక యింక నెన్నియో భం గులఁ బూర్వమార్గముల వృద్ధిచేయఁ బూనుఁడని వారిని నిరంతరము ప్రార్థించు చుండవలయును. వారును శ్రీధరమేశ్వరుననుగ్రహపాత్రులు కాన నట్టికార్య ములనుండి విరమించి ప్రాచీనపథముల నెన్నియో భంగుల వృద్ధిచేయఁ బూను దు రని యాశించుచున్నాఁడను. ఈనావాంఛితము ఫలించుఁగాక.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తెలుఁగుబాస.

— బులుసు వెంకటరమణయ్యగారు, రామతీర్థము —

క. జిలిబిలిపలుకులఁ బలు ము,ద్దులు గులికెడితెలుఁగుబాసతో సరి యగునే!
తెలిసియుఁ దెలియక వీనుల, నలయించెడి విట్టి మొట్టియమరబాసల్.

ఏదేని దేశమునొక్క యభివృద్ధికిఁ గాని గౌరవమునకుఁ గాని విషయాంతరములకంటె భాషాభివృద్ధియే ముఖ్యసాధన మని చెప్పుట నిర్వివాదాంశము. కావున నఁ బ్రస్తుతకాలమున నాంధ్రదేశాభివృద్ధికిని, ఆంధ్రజాతీయతను వ్యక్తిత్వమును, ప్రత్యేకతను నెలకొల్పుటకు సమగ్రముఖములఁ బనిచేయుచున్న మనయాంధ్రసోదరులుకూడ భాషాభివృద్ధికిఁ దోడుపడుట ముఖ్యకర్తవ్యము-కావున నే నిపుడు "తెలుఁగుబాసం" గూర్చి యించుక ముచ్చటించుట యప్రస్తుతము కాఁజాలదు. తెలుఁగుబాస పుట్టినదాది నేటివఱకును దానింగూర్చిన ముచ్చటింపులు జరుగుచునేయున్నవి. ఆంధ్రభాషాభివృద్ధికరము లగుప్రోత్సాహములును జరుగుచునేయున్నవి. కానఁ జర్వితచర్వణముగ నే నావిషయమునుగూర్చియే ముచ్చటించుట యనవసరము కావచ్చును. కాని నాయీముచ్చటింపు వెనుకటివిద్వన్మహాజనులయుపన్యాసములకు దార్ఢ్యాపాదక మైనఁ గాఁగల దని తలంచుటయు నాతప్పుకాఁజాలదు.

పాశ్చాత్యవాఙ్మయవ్యామోహమున మునిఁగియున్న యాంధ్రసోదరుల కర్ణములయందు "దేశభాషోద్ధరణమునకై కంకణముకట్టఁడు దేశాభిమానమును జూపుట కిదియే తరుణము" అనుసీరీతి శంఖధ్వానములు ప్రతిధ్వనించి కార్యరూపమునఁ బరిణమించుట కవకాశము లేకపోయినది. తెలుఁగుబాసయొక్క-వైలక్షణ్యము, భాషాంతరములకంటె నందుఁగల మాధుర్యము, నొకకొంత ముచ్చటించినఁ గొంతవఱకేని యుపయోగము కలుగకపో దనునమ్మక మొకటి నాయీవ్యాసరచనమున ముఖ్యకారణ మగుచున్నది. దేశాభిమానపునంగతి యటుంచినను, భాషయందలి యుత్కృష్టత యైనను దనపుత్రునకుఁ దనయెడగౌరవము కలుగున ట్లొనరించుటలోఁ గారణ మగుటలో నందేనాము లేనుకదా !

ఆంధ్రి ప్రాకృతభాషావిశేష మనియు, సంస్కృతప్రాకృతములు దీనికి మూలము లనియుఁ బ్రాచీనులసిద్ధాంతము. సంస్కృతము ఇండో-యూరపియన్ లేక జర్మానిక్ భాషాకుటుంబమునకుఁ జెందిన యార్యన్ శాఖలోని దనియు, మనతెలుఁగు ద్రావిడభాషాకుటుంబమునకుఁ జెందిన ననీనభాష యనియుఁ,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దమిళకర్ణాటభాషలు దీనికి మూలములనియును నవీనవిమర్శకులసిద్ధాంతము. ఏది యెట్లున్నను మనతెలుఁగొక ప్రత్యేకభాషయై "దేశభాషలందుఁ దెలుఁగు గులెస్స" యనుమేటికీర్తి గడించినదనియు, గణింపనర్హమైన దనియుఁ జెప్పవలసియున్నది.

పాశ్చాత్యభాషలలో నాంగ్లభాష చాల నవీన మైన దైనను సర్వదేశములందును దానే మిన్నయై యందఱికిని బ్రధానభాషగా మాఱిపోయినట్లే ద్రావిడభాషలలో నవీన మనిచెప్పఁబడు మనతెలుఁగు తక్కినద్రావిడభాషలకంటె మిన్నయై, ద్రావిడభాషలలోఁ బ్రధానమై రమారమి రెండుకోట్లనాల్గులక్షల ప్రజల జిహ్వాగ్రములఁ దాండవమాడుచుండి భారతదేశమందలి భాషలలోఁ ద్వితీయస్థానము నలంకరించుచున్న దనుట కాంధ్రులు గర్వింపవలసియున్నది.

కాని యాంధ్రదేశవిస్తీర్ణతను బట్టి చూచినను మనయాంధ్రులసంఖ్యను బట్టి చూచినను మనవారు భాషకుఁ దగినగౌరవము నిచ్చుచున్నట్లు కనఁబడకున్నది. తెలుఁగుతల్లి యిఱతొమ్మిదణములను నున్నంతలకు వాసియు వన్నెయుఁ గల్గి యిట్లొఱికముగ మేటికీర్తిని గడించి యుత్తరదేశీయులచేఁ గూడ గౌరవము నందవలసియున్నది.

ఆంధ్రభాష యొకమాదిరిగ మంచిప్రచారమున నున్నను వాఙ్మయము నకు మాత్రము తగినయభివృద్ధి కలుగుమార్గములు లేవు. అందులకుఁ గలకారణములు పాశ్చాత్యవ్యామోహము, నంతఃకలహములు నని యనవచ్చును. పాశ్చాత్యభాషాభిజ్ఞులగు మనవారు కొందఱు గృహమునందలి వ్యవహారముల కొఱకే యాంధ్రమును వినియోగించి తక్కినవిషయము లన్నియు నాంగ్లమునసే పరిష్కరింతురు. చదువుకొనువార్తాపత్రిక యేసీందూపత్రికయో యేస్వరాజ్యయో, లిబర్టీయో! మాసపత్రిక, యేకూడరన్ రివ్యూయో యైయుండును. ఆంధ్రపత్రికను జనులు పట యగౌరవము. పరిషత్పత్రిక ముట్టినచోఁ బరువు బోవును. భారతిని గొందఱు తెప్పించుచున్నను, నది యాఁడువారిప్రార్థనల పైనే. పుటలఁ దిరుగవైచినను బొమ్మలకొఱకే వాఙ్మయము నెడఁ గలయిట్టి యభిమానము తదభివృద్ధి కెట్లుకారణము కాఁగలదో సహృదయైకవేద్యము.

ఏవాఙ్మయమునను లేని వ్యావహారికగ్రాంథికవిభేదము లాంధ్రమునే యుద్ధరించినవి. వీరిని వారు, వారిని వీరు విమర్శించుకొనుటకే సమయము చాలకున్నపుడు వాఙ్మయము నభివృద్ధిపఱుచుటలో నాలోచించుటకుఁ గూడ సమయము చిక్కుఁబెట్టు?

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వాఙ్మయాభివృద్ధిభంజకము లగు కారణాంతరములు కొన్ని లేకపోలేదు, కాని, యవి సర్వభాషాసామాన్యము లగుట వానిని వివరింపనక్కఱ లేదు. తక్కిన భారతీయు లన్ననో తమభాషావాఙ్మయముల యభివృద్ధిం గూర్చి యేమతి యుండరు. అవకాశము చిక్కినపుడెల్ల వారు దేశభాషలందుఁ బాండిత్యము సంపాదింప విశేషపరిశ్రమ లొనర్చుచుందురు.

మనవారు తల్లిభాషను దగినంతరీతిని గౌరవింప కుండుటలో నింకొక ముఖ్యకారణము భాషాప్రాశస్త్యము నెఱుఁగకపోవుటయే యని చెప్పవలెను. ఎఱిఁగియే యున్నచో మనమధురభాష మాఱుతల్లియై పోయి మాఱుతల్లి యైన యాంగ్లము మాతృసమానమై యుండఁజాలదు.

ఆంధ్రమునకుఁ గలదేశభాషాంతరవైలక్షణ్య మేమో కొంచెము విచారింతము. సంస్కృతమునందు వలెనే యిందును వర్ణము లన్నియుఁ బలుకు బడిలోఁ గలవు. హిందీ, బెంగాలీ, ఒరియా మొదలగుభాషలు సంస్కృత ముతోడి దగ్గఱిసంబంధము కల్గి యార్యన్ శాఖకే చెంది యున్నను, బలుకు బడిలోమాత్రము సంస్కృతముకంటెఁ జాల విలక్షణములై యున్నవి.

హిందీభాష మాటలాడువారు సంస్కృతోచ్చారణమునఁగూడ షకార మునకు బదులు ఖకారమును, యకారమునకు బదులు జకారమును, వకార స్థానమున బకారమును నుచ్చరింతురు. ఉదా- సహస్రశీర్షాపురుషః. జమునా, బిశ్వనాథ్. మొ॥ ఇందుఁ దుదియుదాహరణమున థయనుటకు మాఱుగ నచ్చును విడిచి హల్లును మాత్రమే గ్రహించుటలవాటైపోయినది. పదము తుద ద్విత్వవర్ణముగాని సంయుక్తవర్ణముగాని యున్నను, నది హ్రస్వాంతమై నచోఁ బొల్లుగనే యుచ్చరింతురు. వారు సంస్కృతము నుచ్చరించునపు డీని షయములఁ గనిపెట్టవచ్చును. ఉదా-అతఏవ=అతఏవ్. (2) సర్వత్ర=సర్వత్. మొ॥ ఇయ్యది హిందీసాంప్రదాయమై యుండనోపును. పదంబు తుదిస్వరము (హ్రస్వమైనచో) విడుచుట నియతమగుటచేతనే గాఁబోలు వారు పదాంత ముల యక్షరములందుఁ బొల్లుల చిహ్నముల నుపయోగింప నవసరము లేకున్నది. ఉదా- గడ్‌బడ్ అనుటకు బదులు గడబడ యనియు, నరమ్. అనుటకు నరమ అనియు నీరీతులనే లిఖింతురు. వారు వర్ణముల నన్నింటిని నచ్చురింపఁ దలంచినఁ గొంతప్రయత్నము మాత్ర మవసర మగుచున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వంగీయులు వకారమునకు బకారమును, ఋకారమునకు ఖకారమును, యకారమునకు జకారమును నుచ్చరింతురు. ఉదా-వెంకటేశ్ = బెంకచేశ్. సాక్షిగోపాల్ = సాఖిగోపాల్. సరయూ = సరజూ. మొ॥

హిందీమాటలాడువారు ప్రయత్నపూర్వకముగనైనను వర్ణములనన్నింటి నుచ్చరింపం గలుగుదురు. కాని వంగీయులు మూఁడువంతుల ముప్పాతిక పాళ్లు ప్రయత్నపూర్వకముగనైన నన్నివర్ణముల నుచ్చరింపఁజాల రని తోఁచుచున్నది. ఒరియావారు సర్వవిధముల వంగదేశీయులకు సోదరులే. భాషావిషయమున వీరి కామాత్రపు టుచ్చారణమును లే దనవచ్చును. సామాన్యముగ నోత్వము సర్వవర్ణసాధారణము తక్కినయుచ్చారణము, వంగదేశీయులనే యనుసరించును. ఉదా-బోధ = బోధో. శాసన = శాసనో. మొదలగునవి.

పై విషయములఁబట్టి పై వారు వర్ణముల నన్నింటి నుచ్చరింపఁజాల రని చెప్పినట్లు తోఁచవచ్చును. కాని సర్వసామాన్యమగునాంగ్లభాష నుచ్చరించుటలో భేద మంతగా బోధపడదు. ఆంగ్లమున 'వెరీ' అనుటకుఁ బైవారిలో నెవ్వరును 'బెరీ' అనియనఁజాలరు. కావునఁ బై భాషలన్నియు సామాన్యముగఁ బ్రాకృతభాషాసంబద్ధము లగుటచేఁ దత్సాంప్రదాయములే వీనియందు సంక్రమించిన వనియు, నందుచే భాషలోనే సర్వవర్ణముల నుచ్చరింప నవకాశము నవసరము లేకపోయిన దనియును మనము చెప్పవలసియున్నది.

ప్రాకృతములో యకారము జకారముగను, వకారము బకారముగను, ఋకారము ఖకారముగను నీరీతిగ మాఱుట మన మెఱుంగుదుముకదా!

ఇఁక దక్షిణభారతభాషలలో ముఖ్యమగు తమిళమును గనుఁగొందము. అందచ్చులం దనుస్వారము, విసర్గము, ఱు, ఱూ, ౯, ౠ లును లేవు. హల్లులలో వర్గద్వితీయతృతీయచతుర్థాక్షరములు లేవు. శ ష స హలు లేవు. కాని కొన్నివింతయక్షరములు కలవు. ఇక్కాలమున సంస్కృతశబ్దములు వచ్చుచోట జ-శ-ష-స-హ-ఋ అనుపర్ణములకు మాత్రము క్రొత్తలిపులను గల్పించుకొనవలసివచ్చినది. ఱుకారమును రి గానే తమిళు లుచ్చరింతురు. అట్టిభాషలో వర్ణముల సంపూర్ణోచ్చారణమున కవకాశము కలుగదుకదా!

ఆంధ్రభాషయందుఁ దత్సమపదము లెక్కువగ నుండుటచేతను, దదుచ్చారణము ననుసరించి యాంధ్రమున నన్నివర్ణముల నుచ్చరింప నవకాశముండుటచేతను, నట్లాంధ్రు లుచ్చరించుచుండుటచేతను, దక్షిణభాషలకంటె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నాంధ్రియే స్పష్టోచ్చారణము కల దనుట నిర్వివాదము. తక్కిన భాషలలో లేని దంత్యతాలవ్యభేదమును స్వల్పభాషలలోఁ గల శకట రేఫళకారభేదము నాంధ్రమున నుండుటయు నేతద్భాషయందుఁ గలయుచ్చారణస్పష్టతను విశదము చేయఁజాలి యున్నవి. శ, సకారములభేదము, థ, ధకారములభేదము నాంధ్రోచ్చారణమునఁ దెలిసికొనుట కష్టసుని కొంద ఱాక్షేపింపవచ్చును. ఎట్టిచోట సకార ముచ్చరింపవలెనో, యెట్టిచోట శవర్ణము నుచ్చరింపవలెనో, యెచ్చట ధకార ముచ్చరింపవలెనో, యేకడ థకారము నుచ్చరింపవలెనో తెలిసికొనుట దుర్ఘటము. అయ్యది సంస్కృతవ్యాకరణసాధ్యము. పండితులకుఁ గూడనిట్టిచోట్ల భ్రాంతి కల్గుట కలదు. కాన జనసామాన్య మాభేదమును బాటింప దనుటలో వింత లేదు. ఈవిషయము సంస్కృతసంబద్ధ మగుటచే భారతీయభాష లన్నింటివిషయమున నీయాపత్తి యుండనేయున్నది. కావున మనవారాయావర్ణముల నుచ్చరింపలేక యాభేదములను బాటింప మాని రనుట మాత్ర మనుచితము.

జానుతెనుఁగునఁ గలమార్దవ మగణ్యము. కఠినాక్షరములు లేక స్పష్టోచ్చారణము కలిగియుండుట నది ముద్దులుగులుకుచుండును. జిలిబిలిపలుకు లాంధ్రమునకే చెందినవి. కావుననే కర్ణాటభాగమునే చాలవఱకును బరిపాలించిన కృష్ణరాయఁడు "దేశభాషలందుఁ దెలుఁగు లెస్స" యని పల్లి దానినే యాదరించి కర్ణాటిఁ గొంతవఱ కుపేక్షించెను తంజాపురపరిపాలకులగునాంధ్రులు, మహారాష్ట్రులు కూడ దేశభాషయగు నజవము నుపేక్షించి యాంధ్రినే యాదరించి ముద్దులొల్కు నాంధ్రప్రబంధములను లెక్కలేనియాంధ్రప్రబంధములను స్త్రీలచేతఁ గూడ రచియింపఁజేసి తెలుఁగుతల్లికి విలువలేని యలంకారములఁ గానుక లొసంగిరి. తెలుఁగు మధురభాష గావుననే మాధుర్యమున వన్నెకెక్కిన యిటలీభాషతో సామ్యముంది పాశ్చాత్యులచే నిండియన్ ఇటాలిక్షను మేటిబిరుదు గడియించెను. అట్టి మనమధురభాషను బాశ్చాత్యవాఙ్మయవ్యామోహమునఁ బడి మనమే యుపేక్షించుట తప్పువని. కావున నహృదయులగునాంధ్రపుత్రు లెల్లరును వాఙ్మయాంతరములం దాసక్తియున్నను స్వభాషయందుఁ గొంచె మెక్కువగ నాదరముచూపి వాఙ్మయాభివృద్ధికను వగురీతిని భాషాపోషణకై కడంగుదురుగాక !

SRI JAGADGURU MURUGHARAJENDRA BRUHANMATHA
JNANA SIMHASAN JNANAMANDIR
CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri
LIBRARY
Jangamawadi Math, Varanasi

గీ. తెలుఁగువారమంచుఁ దెలుఁగు మాది యటంచుఁ
దెలుఁగు పలుకు తేనె లొలుకునంచుఁ
బలుకుమనము తెలుఁగు కలికిఁ బోనాడినఁ
దెలుఁగువంత లెట్లు తొలఁగఁగలవ్రు ?

గీ. కోరఁగా లేదు గొంతెకుకోరికలను
మధురభావమై పరఁగెడి మనతెలుంగు
హిందికున్న ప్రచారము నొందెనేని
చాలు; మఱకింక నంతియ చాలుఁజాలు.

అహింసా

కీ. శే. శ్రీమన్మహోపాధ్యాయ కల్లూరి వేంకటరామశాస్త్రిగారు.

శ్లో. ఈశోవాస్యమిదం సర్వం యత్కించిజ్జగత్యాం జగ
త్యాం తేనత్యక్తేన భుంజీథా మాగృధః కస్యస్విద్ధనమ్ ।
ఆత్మానందనిదానధర్మశరణా సంస్థాప్యవృత్తింధియః
కారుణ్యం కరణీయముత్తమజనై స్సర్వేషు జంతుష్వపి॥

శ్లో. అహింసైనద్వారం సుకృతభవనంప్రాపుమనసాం
మహర్షీణాం వాచామపిసమరసో భూతకరుణా ।
గరిష్ఠోఽంతస్సార స్సకలతపసాం స్నాతిపుకృపా
తతోఽయంధర్మాణాంధురి పరమధర్మోవిజయతే॥

శ్లో. బహుబ్రహ్మాండాధిప్రబలధరగోణీప్రణమితాన్
యుగవ్యాయద్దే సప్రకటితశిరోధిస్థ పిశితాన్ ।
శిలాతుల్యస్పర్శైఃకఠినకశయాచూర్ణితతనూన్
వశూన్ దీనాన్ శ్వంతస్సుఖవత, సతేషాంహిశరణమ్॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆర్తరక్షామణి.

— వడ్డాది సుబ్బాయఁడుగారు, రాజమహేంద్రవరము —

*మ. అరి శేషం బగునం డ్రపాయకర; మష్టాతాటకాపుత్ర లి
ర్వురలోఁ జుపి సుబాహుపృ; మిగిలిచెం గ్రూరాత్ము మారీచు నీ
మరుదస్త్రం; బెడఁబాటు వానికతనం బాటిల్లె నీ కింతికిఁ;
హరిణంబై కనుఁబ్రామె వాఁడె గద; రామా! యార్తరక్షామణీ. ౪౭

శా. కాకం బక్షిని బోలె నీదిలుకునం గాంతారవాసంబునం,
బైకం బెల్లును బాసె నీపలుకునఁ భార్యావియోగంబునఁ;
గాఁకం మూలిచి లోకుల మనుచు తొల్లా రెట్లు, లట్లద్ది, నీ,
కా కాలంబున దున్నహంబగుట; రామా! యార్తరక్షామణీ. ౪౮

శా. కాకిం గోకిల మించు మించుగ నొకాకారంబునం దోఁచుఁ; గా
నీ, కంఠస్వర ముప్పఁ గప్పరము, వర్ణింపంగ నవ్వానిఁ; కి
తే కాకాయది గర్భశత్రు; లొకఁ డొంటిం గేర కుండంగ, నీ
వాకన్నెల్లులు రెంటి కూడ్చితివి; రామా! యార్తరక్షామణీ. ౪౯

మ. కడగండ్లం దొలఁగింపు మం, చెపుడు నీకాంతారవాసంబునం,
బడుచుం దైన్యము, వేల్పునేని నయినం బ్రార్థించుటల్ గాన రా;
వుపవం గోమలు నీవు;-నీపయి నొకం డున్నం గదా వేఱుకో;
లడ లన్నట్టిది నీకువేడబడు; రామా! యార్తరక్షామణీ. ౫౦

శా. వాలి వృక్షముమాటునఁ నిలిచి చావం గొట్టుటం గక్ష, యే
మూలిన్యం బరి యేని ప్రేల్తడఁచి యుష్మచ్ఛర్యలంజూపఁ గా
జాలం; డందులధర్మసూక్ష్మ గనఁ శక్తుండు వాల్మీకియే;
యాలిం దమ్ముఁదాని వాఁడు గొనె రామా! యార్తరక్షామణీ. ౫౧

మ. తొలుతఁ నీమపరాక్రమం బరసి, నీతో నల్పసఖ్యంబుచే
నలుకుం బాసి, స్వభార్యతోఁ బడసి రాజ్యం బన్నదారఁ, బయిఁ
జెలిమిఁ నిఁ దలపెట్ట కర్కజుఁ డతిస్త్రీలోలుఁడై యుండ నీ
యలుఁగుం దెల్పి తొలంచి తత్తగులు; రామా! యార్తరక్షామణీ. ౫౨

మ. సరసీజాంతరకర్ణికాకృతిని హస్తంబందు నీముద్దుటుం
గరమొప్పఁ, హనుమానుఁ డర్ణవముఁ జుల్కఁ దాఁటి, గాలించి మా

ఈ *౪౭ పద్యమును మఱి పద్యమునకు బదులు మొదటలయ్యను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పు రహస్యంబుగ లంక, సీతఁ గని, త్వన్ముద్ర సమర్పించి, క్ర
మ్మతి తచ్చీర్షమణిఁ నినుందరిసె; రామా ! యార్తరక్షామణీ ! ౫౯
మ. ధరియించెఁ దనహస్తమందు నిజచిత్తంబందు నీముద్ర; యు
బ్బరమా మారుతి యొక్కగంతున మహాంభోరాశి లంఘించు? టా
హరి సీతం గనుమాత్రతో మరలెనే? యాలంక నీలెంకలా
వరయా జల్పెను భస్మసాత్కృతము; రామా ! యార్తరక్షామణీ. ౬౦
మ. పరదారావహృతిం బ్రతిజ్ఞ చెసు; సంప్రాప్తించు నావత్సరం
పర; సీతఁ విడు మన్న, నన్న, సభఁ గోపంబెత్తి తఁ దన్న నీ
దరిఁ జేర్చొన్నవిభీషణుఁ దనుజు, నీతమ్ముఁ బలెం గన్నపు
ణ్యరఘూత్తంస! దయాపయోనిధివి; రామా ! యార్తరక్షామణీ. ౬౧
మ. ఎడఁబాటుందవకీలి, క్రోధశిఖియుఁ, హృద్వీథి నుండించునిఁ
జడిపింపంగ మహోజి నింద్రజి మహీజఁ నిల్పి, ఖండింపఁగఁ
మెడ, నబ్బంగరు లేడివంటి దనఁదానిం దల్పలేకొందు నీ
యడలుం దెల్పి, విభీషణుఁ డుడివె; రామా ! యార్తరక్షామణీ. ౬౨
మ. కఱకుంగొడ్డట నెన్ని, యెన్నితడవల్ ఖండించె మన్నీల వో
పుటియల్ ముందటిరాముఁ; డన్నితల లీర్ప రావణబ్రహ్మ వే
తఱుగంగాంచితి, హృత్సుధాకలశవృత్తాంతం బెటింగింప కే
మఱెఁ గానక దొలుతఁ విభీషణుఁడు; రామా ! యార్తరక్షామణీ. ౬3
ను. వనవహ్నిప్రతిమానశోకదహన జ్వాలానలీఢంబునం
దనపాయస్థితిఁ దావకీనహృదయంబు దొప్పువై దేహి, లం
కను దానొక్కకుహూర్త మగ్నినిలువంగాఁ జాలుటబ్రంబె ? య
య్యనలుండుఁ సతినాటకేఁడు సుమి; రామా ! యార్తరక్షామణీ. ౬౪
మ. అరియాకుల్ బలెనెంతవారలకునే నాపత్తులుఁ సంపదల్,
దిరుగంగాలము, వచ్చువంతుమెయి; నేదింగాదయా రెఁడిటం
దిర; మిక్కట్టులఁ గాచు ధైర్యము యనఁ దృష్టాంతమూదీవ ; శ్రీ
హరికిఁ సీకెనుటిల్లేఁ గష్టములు; రామా! యార్తరక్షామణీ. ౬౫
మ. భవదంఘ్ర్యభ్యటనంబు గౌతమికి సంపాదించె భాగీరథీ
ప్రవరత్వంబు, బదర్యరణ్యముఖతీర్థశ్రేష్ఠతఁ దండకా
టవికిఁ, హైమనగాదు లొందినప్రతిష్ఠఁ రామనామాద్రికిఁ,
భవనాశంబు భవత్పదాంకనము; రామా ! యార్తరక్షామణీ. ౬౬

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మ. తనకుఁ విశ్రవసుండు దండిరి, పులస్త్యబ్రహ్మతాతైన, దు
ష్టనికాటుండయి రావణుండఖలవిశ్వక్షోభముం జేయుచుం
టను, వానిం దునుమాడి, బ్రహ్మవధ గానఁ, రామలింగేశ్వరుం
డన సేతుస్థలి నిల్పి తీశ్వరుని; రామా! యార్తరక్షామణీ. ౬౭

మ. శివలింగంబుఁ బ్రతిష్ఠ సల్పితివి తత్సేతుస్థలిఁ భక్తి, వి
ష్ణ్వవతారప్రథితుండ; వీశ్వరుఁడు నిన్నాయాంజనేయాకృతిం
బనలుఁ రేయి భజించు భక్తుఁ డగుచుఁ; భావింపఁ బత్త్వంబునం
దవిభేదం బగు మీకు నిర్వురకు; రామా! యార్తరక్షామణీ. ౬౮

శా. వేదోద్ధారక! మంథభూధరధరా! పృథ్వీసముద్ధర్త! ప్ర
హ్లాదోపాసిత! యాచనాపహృతబల్యైశ్వర్య! దుష్టేడ్వన
చ్ఛేదీ! శైవధనుర్విభంగచణ! దుశ్చేష్టత్రిశీర్షాదిమ
ర్త్యాదప్రాణమరుత్కణిప్రదర! రామా! యార్తరక్షామణీ. ౬౯

శా. భల్లూకంబులచేత వానరులచే వారాశిఁగట్టింపఁగాఁ
జెల్లున్ వారధి యేనరాధిపతికిఁ? సీతాపహారిం బగఁ
ముల్లోకంబులు గెల్చి విక్రుద్ధనుజఁ బోకార్చి రాఁ గంటి శుం
భల్లీలం బురి; కంబుజాక్షుఁడవు; రామా! యార్తరక్షామణీ. ౭౦

మ. నడిచూడం బొగ లేఖపైఁ దనరుభాస్వజ్జ్వాలతో, నట్లు ని
ల్పిరొ నాఁ, జిచ్చున నేకవేణి యగుచుఁ వెల్గొంది, సౌశీల్యమే
ల్లరకుందెల్పినసీతఁ గూడి విజయోల్లాసంబునఁ వచ్చి తం
బరయానంబున నీ వయోధ్యకును; రామా! యార్తరక్షామణీ. ౭౧

శా. శ్యామంబై నవనీరదంబు నయనాహ్లాదంబు గావించు న
ట్లామోదంబు ఘటించు నుల్లమునకుఁ ధ్యానింప నీమూర్తి; నీ
నామం, బాకృతిఁ గాంచి నీకుఁ బిత యన్వర్థంబుగాఁ బెట్టెనా
హా! మోహించిరి నిఁ మహామునులె; రామా! యార్తరక్షామణీ. ౭౨

మ. వనభూమిఁ నరిగాఁ జతుర్దశమల్ వర్తించి, వైదేహితో
ననుఁగుందమ్మునితో నయోధ్యకు మహాహ్లాదంబునఁ వచ్చి, నిఁ
హనుమన్ముఖ్యవిభీషణప్రముఖులుఁ, నైకప్రభుల్ చుట్టి, జే
యునఁ బట్టంబును గట్టుకొంటిగద; రామా! యార్తరక్షామణీ. ౭౩

మ. భరతుం బేర్కొని పేరుకోనొరుని సాపత్నానుజుం గాంతుమే?
ధరణీరాజ్యము తల్లి చేత నిడ, నాతం డడ్డి గైకోక, త్వ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వారపాదాద్వయసేవఁ జేసి, తుదకుం బద్మాలుగేండ్లైన, నం
బరమారక ద్వాదధీనముం జలిపె; రామా ! యార్తరక్షామణీ. ౭౪

మ. హనుమక బోలెడుభక్తుఁ డెవ్వఁడు? మణీహారంబుఁ, బట్టాభిషే
కనిమిత్తోత్సవవేళ, సీతవయివం గంఠంబుసక బ్రీతిమైఁ,
దన కిం పైనవి రామవర్ణములు తద్రత్నంబులం గాన రా
వని, యాభూషను గాసిచేసె నఁట; రామా ! యార్తరక్షామణీ. ౭౫

మ ప్రమదోత్కర్షమునం బ్రజల్ బ్రదుకఁ, ధర్మంబుక నడక నాల్గు పా
దములక, వ్యాధులు క్షామడామురము లుత్పాతంబు లేగోడు లే
క మనక లోకులు నూఱు హాయనములుక, త్మ్రోనేలవే రామరా
జ్యమనంగాఁ బదొకండువేల్ సమలు; రామా ! యార్తరక్షామణీ. ౭౭

మ. అవనీశుండు ప్రజాతతిం బలెనె వర్ణాచారధర్మంబులుం
దవుఁ బాలింపను; విడ్వరంబు లొదవుం దద్రీతిఁగాకున్న; శై
శవసంప్రాప్తను విప్రపుత్రకుమృతిక, శంబూకునిం బొందఁ జే
యవె, నీ వారసి దండకాటవిని ? రామా ! యార్తరక్షామణీ. ౭౮

మ. మనుజాధీశులు లోకరంజనము సామాన్యంబుగాఁ జూడ కి
చ్ఛను వర్తింత్రు; ప్రజానుకూలతయె యుష్మన్ముఖ్యకృత్యంబు, ప
త్తనమం దైనజనప్రవాద ముడుక, ద్వజ్జాయఁ జూలాలి న
త్యనఘుం జానకిఁ గాన కంపితివి; రామా ! యార్తరక్షామణీ. ౭౯

మ. పలు పూఁబోండ్లను బెండ్లియాడు టవనీపాలస్వభావంబు; నీ
వలె ముల్లోకములక వినంబడెడు నెవ్వం డేకపత్నీవ్రతుం ?
డిలు వెల్పించుట సీతఁ, దత్ప్రతిమతో నీ వశ్వమేధంబు ని
ష్ఫలతం జేసితి వార్యసమ్మతిని; రామా ! యార్తరక్షామణీ. ౮౫

మ. బ్రతు కంతఃపురమధ్యమందు, నిజకార్యస్థానమం, దెడ్డు యా
పితముం జేసెడుతేని కెట్లగుఁ బ్రజాపీడల్ గ్రహింపక సమ
ర్థత ? సాఖ్యానకు సామెతయ్యెఁగద త్వద్రాజ్యంబు; పేయేల ? నీ
యతికష్టంబున కద్దియే ఫలము; రామా ! యార్తరక్షామణీ. ౮౦

మ. అభియాత్యాశరభీతిఁ గాంచవెపుడావంతైన; లోకాపవా
దభయం బెక్కుడు దోఁచు నీకడ; నయోధ్యం దత్ప్రజాసన్నిధిక
శుభచారిత్రను సీతఁ గోరితి పునశ్శుద్ధిప్రమాణంబు; రా
మ భువిం బొచ్చెఁ దుదిం దదర్థమయి; రామా ! యార్తరక్షామణీ. ౮౧

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(గతసంచికశేషము.)

నాయ హంతేః పాఠార్థే వర్తమాన స్యానేకార్థత్వా ద్ధాతూనాం వర్ణవ్యా పత్త్యా ఆగుశబ్దవత్ హాకారగస్థానేఘుకారః. అథ కోఽర్థ ఏతస్మిన్ పంచాధ్యా యీ సంగ్రహే మర్యాదయా పఠితా హ్యేతే భవంతి తస్మా త్సమూహార్తవ ఏతే సంత ఉపసర్గవ్యత్యయోపసర్గాధ్యాహారవర్ణవ్యాప్తిభి ర్నిఘంటవ ఇత్యుచ్యంతే. ప్రసిద్ధస్య పాఠార్థే హంతేః ప్రయోగః। ఏవం హి వక్తారో భవంతి బ్రాహ్మణే ఇహ మాహాతమ్। సూత్రే ఇద మాహాత మితి అర్థప్రాధాన్యా దనిర్వచనవశేన శబ్దవిపరిణామో యం ప్రదర్శితః

యద్వా సమూహృతా భవంతి పూర్వవదే వోపసర్గవ్యత్యయ ఉపస ర్గాధ్యాహారోఽత్రాపి. ధాతుస్తు హరతి రత్ర యత్ యస్మా దిత్యర్థః. యస్మా ద్వా ఏతే సమాహృతా భవంతి ఛందోభ్యః తస్మా త్సమూహరణక్రియా యోగా త్సమూహర్తవ ఏతే సమూహృతా స్సంతః పూర్వవదే వోపసర్గవ్యత్య యాదిక్రమేణ నిఘంటవ ఇత్యుచ్యంతే। ఏతస్మిన్నపి నిగమనసమూహనక్రియే నిఘంటుషు విద్యమానే అర్థవివక్షి తేకృత్వాసమూహరణక్రియాయోగహేతు కోనామధేయప్రతిలంభ ఉక్తః।ఏవమేష నిఘంటుశబ్దో గమే ర్వైకోపసర్గాత్ హంతి హరతిభ్యాం వా న్యుపసర్గాభ్యాం నిరుక్తః" (నిరుక్తము. ప్ర. అ. 1 ఖం).

—వేదనిఘంటువ్యాఖ్యాతలు.—

యాస్కునివ్యాఖ్యాన మతిసంగ్రహముగా నున్న దని తలంచి 12-13 శతాబ్దములమధ్యను జీవించినవాఁడు దక్షిణదేశమందున్న శ్రీరంగముయొక్క శాఖానగరమందు నివసించువాఁడు నగు యజ్ఞేశ్వరుని కుమారుఁడు దేవరాజ యజ్వ యీవేదనిఘంటువునకు ఋజ్వర్థ యను నొకవ్యాఖ్యను విపులముగా వ్రాసెను. వ్యాఖ్యానారంభమందు తనతండ్రి నిట్లు ప్రశంసించుచున్నాఁడు. "ఆచార్యం శాబ్దికానా మృచి యజుషి చ యదృష్టతుల్యప్రభావం। వందే నైరుక్తవృత్తిక్రమ ముఖనిషద్వల్లరీణా ముపఘ్నం। ఆభక్తారం క్రతూనా మవని సుఖకరప్రక్రియానుక్రియాభై। తాతం యజ్ఞేశ్వరాఖ్యం ప్రతిహతతమసం జ్ఞాన భాస్వన్మయూఖైః." యజ్వా రంగేశపురీపర్యన్తగ్రామవాస్తవ్యః విరచయతి దేవరాజో నైఘంటుకకాండనిర్వచనమ్.

ఈదేవరాజయజ్వ 1018-1060 సంవత్సరములలో నున్నభోజరాజు గ్రం థములనుండి 12 వ శతాబ్దప్రారంభమందున్న శ్రీరస్వామివ్రాసిన అమరవ్యాఖ్యా నమునుండి శ్లోకముల నెత్తి తనగ్రంథమం దుదాహరించెను. ఇతఁడు సాయణ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మాధవుఁడు వ్రాసినవేదవ్యాఖ్యానమును గాని దుర్గాచార్యుఁడు నిరుక్తమునకు వ్రాసినవ్యాఖ్యానమును గాని చూచియున్నట్లు కానరాదు. ఈనిరుక్తములో ననేకగ్రంథకర్తలను బేర్కొనియున్నాఁడు. "స్కందస్వామి కృతాం నిరుక్తటీకాం స్కందస్వామిభవత్స్వామి రాహదేవశ్రీనివాసమాధవదేవ ఉవ్వటభట్ట భాస్కరమిశ్ర భరతస్వామ్యాది విరచితాని వేదభాష్యాణి పాణినీయం వ్యాకరణం ఐశేషత స్తద్వృత్తిం క్షీరస్వామ్యనంతాచార్యకృతాం నిఘంటువ్యాఖ్యాం భోజరాజీయం వ్యాకరణం కమలనయనీయనిఖలపదసంస్కారాం శ్చ సిరీక్ష్య క్రియతే. (నిరు. 3-1-14)

దుర్గాచార్యుఁడు నిరుక్తమున కెపుడు వ్యాఖ్యానము వ్రాసెనో తెలియదు. గ్రంథాంతగద్యమందు "ఇతి శ్రీజంబూమార్గాశ్రమవాసిన ఆచార్య భగవద్దుర్గస్య కృతౌ ఏకాదశోధ్యాయ స్సమాప్తః" అని యున్నది. ప్రాయికముగా నితఁడు దేవరాజునకు శాయణాచార్యునకు మధ్యకాలమం దున్నవాఁడు కావచ్చును. ఈనిరుక్తమునకు స్కందస్వామి యొకవ్యాఖ్యానమును, ఉగ్రుఁడనువాఁ డొకవ్యాఖ్యానమును వ్రాసి రని దేవరాజు చెప్పుచున్నాఁడు.

అమరునికంటె ముందున్న నిఘంటుకర్తలు:-సర్వానందుఁడు అమరము ప్రథమకాండప్రథమవర్గమును వ్యాఖ్యానముచేయుచు నిట్లు వ్రాసెను. "అమరుఁడు వ్యాడివరరుచులు రచించిన కోశములఁ జూచి తన నామలింగానుశాసనమును వ్రాసెను. త్రికాండశేషము ఉత్పలినీనిఘంటువు, పర్యాయపదములనే ప్రతిపాదించుచున్నది. వ్యాడివరరుచికోశములు మఱికొన్నినిఘంటువులు శబ్దములలింగములనుగూడఁ దెలుపుచున్నవి. (అన్యతంత్రాణి వ్యాడివరరుచిప్రభృతీనాం తంత్రాణి సమాహృత్య ఏకీకృత్య అతఏవ సమ్పూర్ణ మిదమ్. యత స్త్రికాండోత్పలిన్యాదీని నామమాత్రతంత్రాణి- వ్యాడివరరుచ్యాదిప్రణీతాని తు లింగమాత్రతంత్రాణి (సర్వానంద పే-2-1-15)" ఇట్లనోశము మొదలగు నిఘంటువులవలె నమరసింహుఁడు కూడ లింగములనుబట్టి యేల రచింపలేదని సర్వానందుఁ డమరసింహుని 1-1-4 శ్లోకమునకు వ్రాసినవ్యాఖ్యానములో నిట్లడుగుచున్నాఁడు. (నను రత్నకోశాదివత్ స్త్రీపుంనపుంసకకాండవిధానేనైవ వచనముచితమ్) క్షీరస్వామి అమరద్వితీయకాండములో 95 వ శ్లోకమునకు వ్యాఖ్యానము వ్రాయుచు "బృహతీ తు నిదిగ్ధికా" అను భాగురిపాఠమును జూచి గ్రంథకర్త భ్రాంతినొందె ననియు, "ఏతచ్చ ద్రప్సం శర మితి" భాగురి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాఠే నరమితి బుద్ధ్వా మూలాకృద్భిర్నైతః। కేచిన్నష్టేస్తు నాశితా ఇత్యయపి మూలాపాఠేన విప్రలబ్ధః" అనియు వ్రాసెను. అమరము 2-4-5 శ్లోకవ్యాఖ్యానములో ఖదిరశబ్దపర్యాయమగు బాలతనయా శబ్దమునకు ధన్వంతరి బాలపుత్రయని యపపాఠమును గల్పించె నని వ్రాసెను సర్వానందక్షీరస్వాముల యభిప్రాయములనుబట్టి చూడఁగా వ్యాఘ్రి వరరుచి మూలాకారుఁడు భోగురి ధన్వంతరి మొదలగు గ్రంథకర్తలు, ఉత్పలిని రత్నకోశము మొదలగు నిఘంటువులు నమరసింహునికంటె ముందని తోఁచుచున్నయది. పురుషోత్తమదేవుఁడు, మహేశ్వరుఁడు, హేమచంద్రుఁడు తమగ్రంథములయందుఁ బేర్కొన్నకాత్యాయనుఁడు వాచస్పతి కూడ నమరసింహునికంటె ముందువారు.

పురుషోత్తమదేవునిహారావళిలో శబ్దార్ణవము వాచస్పతివిరచిత మనియు, ఉత్పలిని వ్యాఘ్రిప్రణీత మనియు సంసారావర్తము విక్రమాదిత్యప్రణీత మనియుఁ జెప్పఁబడినది. "శబ్దార్ణవ ఉత్పలిని సంసారావర్త ఇత్యపి కోశా వాచస్పతివ్యాఘ్రి విక్రమాదిత్యనిర్మితాః" రాయముకుటుఁడమరసింహుని 1-1-22 శ్లోకమునుగుఱించి శబ్దార్ణవములోనుండి యొకశ్లోకము నుదాహరించుచున్నాఁడు. దానిని రాయనాథుఁడు తనత్రికాండవివేకమందు వాచస్పతికోశములోనిదని చెప్పెను. "ఏశ్వంభరః క్షైటగజి.ద్విధు శ్రీవితత్సలాంఛనః (అమర 1-1-22) "శ్రీవాత్శ్రీ ఐత్సదైత్యారి విష్వక్సేనజనార్దనాః" (వాచ-కో) అమరచంద్రుఁడు తనకావ్యకల్పలతాపరిమళమందు "వ్యాఘ్రికృతోత్పలినీమధ్యాత్" అని రెండుసారులుదాహరించియున్నాఁడు. వీనిలో నుత్పలిని నామమూత్రతంత్రము. వ్యాఘ్రి వ్రాసిన కోశము లింగమూత్రతంత్రము. దీనినిఁ బట్టి విమర్శింపఁగా నీరెండును భిన్నకర్తృకము లని కొందఱు తలంచుచున్నారు, కాని, యది నిజము కాదు. అమరవ్యాఖ్యాత యగుసర్వానందుఁ డీరెంటిని రచించినవాఁడు వ్యాఘ్రియే యనియు నీవిషయము వామనహర్షవర్ధనుల నిఘంటుపులవలన స్పష్ట మగుచున్న దనియుఁ జెప్పెను. "చామఃకికిదిని స్మృతః" ఇతి వ్యాఘ్రినా దీర్ఘ ఉక్తః. కికిదీని శ్చామ ఉక్త ఇత్యన్యే. కికిదీ దీవ్యతివాశతే ఇతికికిదివిః.

వ్యాఘ్రి :—వ్యాఘ్రి వ్రాసిన కోశముకూడ నమరసింహునికోశమువలెఁ బర్యాయపదములతోను నానార్థవర్గముతోను గూడియున్నది. "మృగో బిందుఃపృషచ్చైవపృషత శ్చప్రకీర్తితః।ఆకరస్తు ఖనిః ఖానిఃపత్సాదఃక్ష్మి శ్చరణోఽస్త్రీ జిహ్వాస్వాదనినామేయం రవణం కటివుండనే"

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అభిధానచింతామణికి హేమచంద్రుడు వ్రాసిన వ్యాఖ్యానము విపుల ముగా నుండుటయేగాక యితరవృత్తాంతములుకూడ నున్నవి. ఋతువులనుబట్టి సూర్యకిరణజాలము హెచ్చుట తగ్గుట, చంద్రునిరథాశ్వములనామములు, గణ ములు, అప్సరసలజన్మము, బౌద్ధమతపరిభాషలు మొదలగునవి ప్రతిపాదింప బడినవి. వ్యాఖ్యాత తాను బౌద్ధమతస్థుడు కాకపోయినను బౌద్ధమతసిద్ధాంతమును బాగుగా నెఱింగినవానివలె నగుపడుచున్నాడు. ఆతడు వ్యుత్పత్తిప్రదర్శన పూర్వకముగా శబ్దార్థములను దెలుపును. "చండమూలం (చండాలః) మ్యుపా యస్యేత్యర్థ శ్శబ్దవిదామతః। అర్థా న్నిఘంటయత్యస్తా న్నిఘంటుః పరికీర్తితః"

పురుషోత్తమదేవుడు తాను వ్రాసిన త్రికాండశేషములో "కాత్య కాత్యా యనవరరుచులు" అనుపే ర్లొక్కనికే యని చెప్పినాడు. కాని పూర్ణకోశమును వ్రాసిన కాత్యుడు 'లింగవిశేషవిధి" అనులింగానుశాసనమును వ్రాసినవరరుచి కంటెవేరైనవాడు. ఏలయనగా, హర్షవర్ధనుడు, సర్వానందుడు, వామనుడు మొదలగు ప్రాచీననిఘంటుకర్తలు లింగవిశేషవిధి యనుగ్రంథము వరరుచివ్రాసిన దని తమగ్రంథములయందు వ్యక్తీకరించిరి. క్షీరస్వామి హేమచంద్రులు కాత్యు నికోశమునుండి "ప్రచ్ఛాంతమనర్థాద్వారం స్యాత్ పక్ష ద్వారం తదుచ్యతే" అపి స్త్రీభగ్నిణీ స్యాత్" ఇత్యాదిశ్లోకముల నుదాహరించిరి.

కాత్యునికోశమందుఁ గూడఁ బర్యాయపదములు నానార్థపదములును గలవు. ఆతఁ డమరునివలె నూరక పర్యాయపదముల నొకచోటఁ బెట్టఁడు. ప్రతిశబ్దమునొక్క యర్థమును స్వశబ్దములచే వివరించును. ఎట్లనఁగా:—"క్షుద్ర చ్ఛిద్రసమోపేతం చాలనం తితఉఃపుచూన్। ప్రధానా న్యసహాయేషు సం ఖ్యాయాం చైక ఇష్యతే" కాత్యునికోశమువేఱ నామమూల. వామనుని కావ్యాలంకారసూత్రవృత్తిలో (1-3-6) నొకభాగ మైన నామమూలాప్రతీక ముదాహరింపఁబడినది. అమరవ్యాఖ్యాత యగుక్షీరస్వామి శివ కాండశివవర్గు 213 శ్లోకమునకు వ్యాఖ్యానమును వ్రాయుచు "స్త్రీకటీవస్త్రబంధేపి సీవీ(విఃపరిపణేపిచ। శిఖాగారీఫేరవయో ర్ద్వంద్వం కలహయుగ్మయోః। స్త్రీయాఃకటీవస్త్రస్యబన్ధనం। యత్తాత్యఃనీవిరాగ్రంథనం నార్యా జఘనస్థస్య వాసనః। పరిపణో రాజపుత్రాది బంధకః। అపిశబ్దా దాయవ్యయశుద్ధం ధనం। కారాచ.

భాగురి వ్రాసిన కోశము త్రికాండము. దీనిని సర్వానందుఁడు, రాయము కుటుఁడు మొదలగువారు తమగ్రంథములయం దుదాహరించియున్నారు. ఆస్థై

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్టువండితుఁ (Aufrecht) డేయభిప్రాయముతో నట్లుచెప్పెనో మనకుఁదెలియదు గాని భాగురిశ్లోకములను త్రికాండశ్లోకములను తైపారు వేసినయెడల నది కేవల మసంభావ్యముగాఁ గానరాదు. త్రికాండములో లింగములు తెలుపఁబడలే దని సర్వానందుఁడు చెప్పుచున్నాఁడు. భాగురిగ్రంథమునుండి యుదాహరిం పఁబడిన శ్లోకములలోఁ గూడ లింగములు తెలుపఁబడలేదు. క్షీరస్వామి, అమరములో నుదాహరించిన శ్లోకములలోఁగూడ లింగమును దెలుపుగుఱుతు లెవ్వియును లేవు. ఈరెండు ననుష్టుప్శ్లోకములలో న్యాయఁబడెననియుఁ బర్యా యపదములతోఁ గూడిన వనియు నుదాహృతశ్లోకములనుబట్టి మనము తెలిసి కొనవచ్చును. భాగురిః-బ్రహ్మసూః ఋష్యకేతుశ్చ విశ్వక్సేనాత్మజాత్మజః। నాన త్యదస్రా యమజౌ అగ్రజా వశ్వినీసుతౌ" ఈత్రికాండ మమరముకంటె వేరైన దని చెప్ప నవసరము లేదు.

—। రత్నకోశము ।—

సర్వానందుఁడు చెప్పినట్లు రత్నకోశము లింగములనుబట్టి పరిచ్ఛేదము లుగా విభజింపఁబడియున్నది. ఇందు, పర్యాయపదములు కూర్పఁబడినవి. భిన్నలింగముగల యేదైన నొకపదము ప్రత్యేకపదముచేఁ గాని విభక్తిచేఁ గాని గుచ్ఛమునుండి వేఱుచేయఁబడుచున్నది. ఎట్లనఁగా;—హ్రీర్లజ్జాపత్రపా వ్రీడా మందాక్షం షండకే త్రపా। వీర్యం వీర్యాతిశక్తితా॥

—। మూల, దాని గ్రంథకర్త ।—

క్షీరస్వామి హేమచంద్రుఁడు మూలానిఘంటువును దాని గ్రంథకర్తను దమనిఘంటువ్యాఖ్యానములయందుఁ బేర్కొనిరి. తఱుచుగా సర్వానందరాయ మకుటులచేత నొకటిరెండుపాఠులు క్షీరస్వామిహేమచంద్రులచేత నుదాహ రింపఁబడిన అమరమూలానిఘంటువే మూల యని వ్యవహరింపఁబడుచున్నట్లు కానుపించుచున్నయది. ఎట్లనఁగా; "శ్యేనా పత్రిశశాదనా।" ఇత్యమరమూలా. ఆని రాయమకుటుఁడు. "శ్యేనః పత్రిశశాదనా" అని క్షీరస్వామి. రాయమకు టుఁడు అమరము 2-5-15 అమరశ్లోకమునకు వ్యాఖ్యానము వ్రాయుచు "శ్యేనా పత్రిశశాదనా" అని యుదాహరించెను. "తోయోత్థితం తత్పులినం సైకతం సికతామయం। నివద్వరస్తుజంబాలః పంకోఽస్త్రీ శాదకర్దమా" అనుశ్లోకము నకు వ్యాఖ్యానమును చేయుచు, తదేవ ద్వీపమితి మూలా। అని వ్రాసియున్నాఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"వా నా ద్వీపం చ పులినం" ఇత్యమరమూలాయామ్. త్రికాండచింతామణి, అమరమూల యనునీరెండును లింగములనుబట్టి పరిచ్ఛేదములుగా విభజింపఁబడియున్నవి. ఈయమరమూలను రచించినవాఁడమరదత్తుఁడు. ఇతఁడమరసింహునితరువాతఁ బ్రాచీననిఘంటుకర్త. హలాయుధుఁడమరదత్తునిముఖ్యమైనప్రమాణముగా గ్రహించెను. కొన్నిచోట్ల మూలలోని శ్లోకములనే హలాయుధుఁడు తననిఘంటుపునందు వ్రాసికొనెను. మూల తప్పచేతనో మతిమేకారణముచేతనో గాని యితరప్రాచీననిఘంటువులనుండి భేదించుచున్నది. "ద్రప్సం దధ్యఘనం స్యాదితి" మూలా। గ్రప్సం దధ్యఘనంతథా। ఏతచ్చ ద్రప్సం శరమితి భాగురిపాఠే సరమితి బుద్ధ్వా మూలాకృదాభ్రాంతః.

—। వాచస్పతికోశము ।—

ఇది శబ్దార్ణవమై యుండవచ్చును దీనిలో ననేకపర్యాయపదములు నొకశబ్దమునకనేకరూపములుఁ బ్రతిపాదితములగుటచే దీనికి శబ్దార్ణవమనుట సార్థకము. "పలిక్నీ బాలగర్భిణీ। ప్రప్లేహి గర్భిణీతి నర్వో। అపిక్నీ బాలగర్భిణీతి భాగురిః। కృష్ణపాకఫలః కృష్ణఫలపాకో వనాలకః। కృష్ణపాకః పాకకృష్ణఫలకృష్ణో వనాలయః। పాకకృష్ణఫలః పాకఫలకృష్ణకరాష్లకః। ఫలపాకః పాకఫలో భోలః కృష్ణఫలో రసః। ఇతి వాచస్పతిః। ఇట్లనుష్టుప్ఛందస్సులోనే వ్రాయఁబడినది. హేమచంద్రుఁడభిధానచింతామణికి వ్రాసినవ్యాఖ్యానములో "దీనిలోనివిశేషములకు వాచస్పతి మొదలగువారు ప్రమాణమని వ్రాసెను. "మల్లికా శతభీరుశ్చ గవాక్షీ భద్రమల్లికా। శతభీరు ర్హృదయంతీ భూపదీ తృణశూన్యకం। దశపూరం దశపురం పవనం జీవితాహ్వయం। ప్రామాణ్యం వాసుకే ర్వ్యాఘ్రి ర్వ్యుత్పత్తిర్ధనపాలతః। ప్రపంచశ్చ వాచస్పతి ప్రభృతే రిహ లక్ష్యతాం। దీనియందు నానార్థవర్గముకూడఁ గలదు. యథా "ఖోశో దివ్యధనేపిస్యా త్ఖుట్టలాసిపిధానయోః। వనసాధిఫల స్యాంతఃకోశ శ్శబ్దస్యనగ్రహః। ఇతి మూర్ధన్యాంతే శబ్దార్ణవః।

—। ధన్వంతరి ।—

ఇతఁడమరసింహునికిముందువాఁడు, వైద్యనిఘంటుప్రణేత.

—। అమరసింహుఁడు, నామలింగానుశాసనము ।—

అమరసింహుని నామలింగానుశాసనము మూఁడుకాండములుగా విభజింపఁబడినది. ప్రతికాండము వర్గములుగా విభక్తమైనది. ప్రథమకాండములో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

స్వర్గవ్యోమ దిక్కాల ధీశబ్దాదినాట్యపాతాళ భోగినరకవర్గులు తొమ్మిది, రెండవ కాండములో పృథ్వీపుర శైలవనౌషధి సింహాదిమనుష్య బ్రహ్మక్షత్రవైశ్య శూద్రాదివర్గులు పది, మూఁడవదానిలో విశేష్యనిఘ్నసంకీర్ణ నానార్థావ్యయలింగాది సంగ్రహవర్గులును గలవు ఇందలి విషయమునుబట్టి చూడఁగా నామమాత్రలింగమాత్రతంత్రములను ధన్వంతరి మొదలగువారు వ్రాసిన వనౌషధిపదములతోఁ గలిపి యీయమరకోశము వ్రాయఁబడినట్లు కానవచ్చుచున్నది. ఇందులో శబ్దముల లింగములు విభక్తులచేతను స్త్రీ పుమాన్ ఇత్యాది శబ్దములచేతను దెలియఁజేయఁబడుచున్నవి. సాంకర్యమును నివారించుట కేశబ్దమునకు "అథ" శబ్దము ముండునో "తు" అనునది వెనుకనుండునో ఆశబ్దము ముందు వచ్చుశబ్దములనుండి వేఱుచేయఁబడుచున్నది. పర్యాయపదసమూహమందు జంతువులకుఁ గాని వస్తువులకుఁ గాని సంబంధించినపదము లన్నియు వరుసగాఁ జెప్పబడియున్నవి. నానార్థవర్గములోని పదములు వానియంతములనుబట్టి యేర్పఱుపఁబడినవి. అవ్యయము లన్నియు నొకవర్గముగాఁ జెప్పఁబడినవి. కొనవర్గము లింగనిర్ణయమును జెప్పుచున్నది.

—(అమరసింహుఁడు-బౌద్ధుఁడు)—

"గ్రంథారం భేఽభీప్సితసిద్ధిహేతుం జిన మనుష్మృత్వ్య" అని క్షీరస్వామి. "అత్రా నుక్తోపి శాక్యలక్ష్మణోఽర్థో జ్ఞానదయాదిభి స్స్పష్టం ప్రతీయతే" అని సర్వానందుఁడు చెప్పుచున్నాఁడు. ఈయమరసింహుఁడు విక్రమాదిత్యునిసభలో నున్న తొమ్మండుగురిలో నొకఁ డని చెప్పఁబడుచున్నాఁడు. ఆఅనశాబ్దము నకు ముందే యతఁడు జీవించియుండవలెను. ఈనిఘంటువు చైనాభాషలో ననువదింపఁబడెను. జినేంద్రబుద్ధి వ్రాసినకాశికావివరణపంజికలో "తంత్రం ప్రధానే సిద్ధాంతే" అను నమరపచన ముదాహరింపఁబడిన దని డాక్టరు బండారుకారు కనిపెట్టెనని అమరకోశోపోద్ఘాతమునందు (K. G. Oka) కృష్ణజీ గోవింద ఓకా పండితుఁడు వ్రాసెను. ఆజినేంద్రబుద్ధి యెనిమిదవశతాబ్దారంభమం దుండెనని పాఠక్పండితుఁడు (Prof. Pathaka) కనఁబఱిచెను. విక్రమార్కశకము 789 లో వ్రాయఁబడిన అమోఘవృత్తిలోఁ గూడ నమరకోశము ముదాహరింపఁబడెను. కావ్యములకు వ్యాఖ్యానములు వ్రాసిన యిటీవలివారైనవ్యాఖ్యాత లందఱును దానినిఁ బ్రమాణముగా గ్రహించి యందలి శ్లోకములను బలుమా ఱుదాహరించుటవలన దీని యుపయోగము, లోకప్రసిద్ధి,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బాగుగాఁ దెలియఁబడుచున్నది. పాణిని అష్టాధ్యాయిపలె నిదియును దరువాత వచ్చిన గ్రంథకర్తల గ్రంథముల నన్నిటి వెనుకకుఁ ద్రోసివుచ్చినది.

అమరకోశవ్యాఖ్యాతలు—వ్యాఖ్యానములు.

1. పదునొకండవశతాబ్దమునయ్యెక్క కడపటిభాగమం దున్నభట్టక్షీరస్వామి వ్రాసిన అమరకోశోద్ఘాటన మమరవ్యాఖ్యానములలో మిక్కిలి ప్రాచీనమైనది. అది యిప్పటికి వాడుకలో నున్నది. ఇతఁడు తన యమరవ్యాఖ్యానములో భోజరాజును రాజశేఖరునిఁ బేర్కొనియున్నాఁడు. క్షీరస్వామిని వర్ధమానుఁడు తనగణరత్నమహోదధిలో "క్షీరస్వామినాపి" "మార్వోమారిష ఇత్యపి" అని యుదాహరించెను. గౌడోపాధ్యాయ శ్రీభోజులనుగ్గురు ప్రాచీనామరవ్యాఖ్యాతలను వర్ధమానుఁడు చెప్పుచున్నాఁడు. వారిగ్రంథములను మన మెఱుఁగము. ఈక్షీరస్వామి వ్రాసిన వ్యాఖ్యానము మిక్కిలి సులభముగా నున్నది. ఇతఁడు నూఱుగురు గ్రంథకర్తలప్రమాణములఁ జూపించుచుఁ గొన్ని చోట్ల మూలమును ఖండించుచు మఱికొన్ని చోట్ల సమర్థించుచు వ్యాఖ్యానమును వ్రాసెను.

2. తరువాత వ్యాఖ్యాత, ఆర్తిహరుఁడనువానికుమారుఁడైన సర్వానందవంద్యఘటీయుఁ డనువాఁడు. ఇతఁడు 1159 లోఁ బదిప్రాచీనవ్యాఖ్యానములను జూచి నూతనముగా, టీకాసర్వస్వ మనునొకవ్యాఖ్యానమును రచించెను. ఇతనివ్యాఖ్యానము మిక్కిలి వ్యుత్పాదకము. ఇది క్షీరస్వామివ్యాఖ్యానమునకుఁ దక్కువకాదు. రాయముకుటునివ్యాఖ్యానమును గూడఁ గలుపుకొని బంగాళాదేశములోఁ బుట్టిన యమరవ్యాఖ్యానముల కన్నింటికిని యిదిమూలగ్రంథము.

3. వంగదేశపువ్యాఖ్యాతలలోఁ దఱుచుగా నుదాహరింపఁబడు ప్రాచీనవ్యాఖ్యానము బౌద్ధుఁడైన సుభూతి లేక సుభూతిచంద్రుఁ డనువాఁడు రచించిన కామధేనువు ఇది టిబెట్భాషలో నున్నది.

1173 సం॥ లోనున్న శరణదేవుఁడు వ్రాసిన దుర్ఘటవృత్తిలో నీసుభూతిపేరు వక్కాణింపఁబడినది.

4 రాయముకుటమణి లేక తఱుచుగా రాయముకుటుఁ డని, ఉపాధినామముగల బృహస్పతి యనుగ్రంథకర్త 1431 వ సం॥లో రచించిన పదచంద్రిక యనునది మఱియొకవ్యాఖ్యానము. దీనికిఁ బ్రాచీనవ్యాఖ్యానము లాధారములు. ఈగ్రంథకర్తకు నివాసస్థానము వంగదేశములోనున్న రాఢాపురము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సారస్వతము—ముక్తిసాధనము.

—బొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు, ఎం.ఏ, బి యల్., చెన్నపురి—

తొలినుండియు భారతీయునకు జపమాల మైనది ముక్తి! పుట్టువునందే స్వేచ్ఛాజిజ్ఞాస శిశుక్షుధారాక్రందనమై, గభీరభావపూరమై హృదయమునుండి యుబుకును! భవబంధమునుండి విడివడి, చరమాదర్శ మగుపరమాత్మను జేరుటకుమున్ను మానవుని ప్రతిఘటించు నిరయమును, అగ్రసరుఁజేయు నాకమును ముఖ్యఘట్టము లగుచున్నవి. ఆదర్శమునందుటకు వలయుశక్తిసామర్థ్యముల నలవటిచికొనుట కవకాశముగా, స్వయంయత్న, ఆత్మప్రజ్ఞావికాసముల కవశ్యమగు తరుణముగా, జన్మపరంపరలు జీవాత్మ కైహికయానముగా యుండు నని 'కర్మవాదము' వాకొనుచున్నది. కర్మాంతమున మనుజుఁడు కాలిడు బ్రహ్మలోక మెందో వ్రేలాడియుండ లే దనియు, స్వర్గనరకము లను ప్రత్యేకమానసికావస్థల నతిక్రమించినంత నది యిందే యలవడు ననియు, నేఁడు తత్త్వశాస్త్రము ఘోషించుచున్నది. కర్మాంతజన్మాంతములందు మానవుఁడు సరోత్కృష్టమోక్షమునందును.

"ఏషా తేఽభిహితా సాంఖ్యే బుద్ధి ర్యోగే త్విమాం శృణు,
బుద్ధ్యాయుక్తో యయా పార్థ కర్మబంధం ప్రహాస్యసి"-(శ్రీభగవ-అ. 2-39)
"ప్రయత్నా ద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః,
అనేకజన్మసంసిద్ధ స్తతో యాతి పరాంగతిమ్." (శ్రీభగవ-అ. 6; శ్లో 45)

ఈమోక్షము నందుట పరమాత్మ నందుట,—బ్రహ్మలోకముఁ జేరుట. ఎందో ముక్తిని మాటఁగట్టుకొని, జీవునకై యందలిఫలములను జగదీశుఁడు దాఁచియుంచఁడు. మనముక్తి మనచేతిలోనిపని. భగవంతుఁడు మనహృదయ మందే కలఁడు.

"Were not the eye itself a Sun
No Sun for it could ever shine
By nothing Godlike could the heart be won
Were not the heart itself divine"—Goethe.

"He is my soul within my heart smaller than a grain of rice or barley, smaller than a mustard-seed or a Canary-seed, or a husked canary-seed. He is my soul within my heart, greater than the Heavens, greater than these worlds." (Chhand Upanishad, Verse 3).

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"He and I are two souls dwelling in one body" Al Hallaj, the Sufi martyr. "Thou wouldst not be seeking me if thou didst not possess me."—Bible.

కావున జగదీశునిసామ్రాజ్యము (The kingdom of God) మనుజుని యంతరంగమందే కలదు. దీనియందలి బ్రహ్మానందమునకు దారిసూపుస్వర్గద్వారము సద్భావము. ఈసద్భావమే, ఆధ్యాత్మికాంతరంగోద్ధారణము!(Vide: Tolstoy's Teachings and Sir Radhakrishnan's Indian philosophy) సద్భావముగాని, దుర్భావముగాని, ఉన్నతిగాని, పతనముగాని, స్వర్గముగాని, నరకముగాని మానవమానసముచే నిర్మాణమగును.

"The mind is its own place, and in itself
Can make a Heav'n of Hell, a Hell of Heav'n"

సద్భావనిర్మాణమున నాతితేటినమానసము సచ్చిదానందము నందును. ఈసచ్చిదానందము బ్రహ్మానందమునకు భిన్నము కాదు. బ్రహ్మానందము మోక్షము! ముక్తి బ్రహ్మానందము! దీనినందుటకు సూచింపఁబడిన పంథలలో నేవ నేఁడు మిన్నయై యున్నది. నేవలన్నిటిలో సాహిత్యసేవ తలమానికమని సహస్రాబ్దములకు మున్ను భారతీయులు గుర్తించిరి! ముక్తిగర్భితమైన సారస్వతమునకు వలయుప్రశాంతవాతావరణము నొసఁగునది ప్రకృతి. కావుననే ముక్తికాంక్షులగుమునులు గిరికందరములందును, గహనసీమలందును సారస్వతవధూటి నారాధించిరి. పాశ్చాత్యసీమయందలి రచయితలు కూడఁ గ్రైతనెలంతను శాంతియుత శైలములందును, శైవలినీకూలములందును, గాసారతీరములందును గాంచిరి. పశ్చిమఖండసాహిత్యమందలి Parnassus కనులపండు వొనరించు మనబుస్యాశ్రమములకు వేఱుగాదు. పాశ్చాత్యకవుల Olympic heights మనహిమాద్రిశిఖరములకు భిన్నములు కావు. వారువాఁకొను Mount Sion or Zion ను, Aonian Mount (i.e Hilicin in Boetia sacred to the Muses) ను మనతుషారశిఖరములకు వేఱుకావు. పాశ్చాత్యసారస్వతమున గోచరించు Siloa's సరోవరము మనమానససరోవరమునకు వ్యతిరేకము కాదు.

"Or if Sion Hill
Delight thee more, and Siloa's Brook (it was really a pool) that flow'd
Fast by the Oracle of God." Paradise Lost.

"Soar
Above the Aonian Mount" Milton.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"The waters of Siloah, that go softly" Isaiah VII. 6.
"Sisters of the sacred well, that from beneath the seat
of Jove doth spring." Lycidas.

పాశ్చాత్యకవుల Muse తానమాడుకల్హారములు భారతకవుల కవితా కాంత గ్రుంకులిడు నిందిందిరావాసములు.

ప్రస్తుతప్రపంచమునఁ బ్రాచీనభావములు విశేషపరివర్తన మందినవి. ముక్తిసాధనమునకై నట్టడవులందు నడయాడుట యనుచిత మనియు, జనసంకులప్రదేశములంచును, సంఘరంగమంచును సాధింపఁబడుముక్తియే మహత్తరమైన దనియు 'గెటే' నాఁటనుండియుఁ గర్మయోగులును, గవులును విశేషముగ గుర్తించిరి. కావున సారస్వతము వనమునుండి ప్రజాకార్యరంగమునకుఁ దరలెను. వనవిరాజితమై, సంఘసేవ్యంబైన సాహిత్యలక్ష్మి జీవనయాత్ర, జీవాత్మయాత్రకు ముఖ్యమగుముక్తిసాధన మాయెను. దైవసామ్రాజ్య మైనహృదయము పరంజ్యోతిచే వెలుఁగొందుచున్నది. పరమాప్తుఁడగునీపరంజ్యోతిని గుఱితింపఁజేయు దివ్యజ్యోతి సాహిత్యజ్యోతి.

సాహిత్యజ్యోతి మిణుకుమిణుకు మని, వాతూలరహితవనమందు, దుఃఖోద్రేకము గానిమానసమందుఁ, దొలుత వెలుఁగ దొరఁకొనెను. పవిత్ర ప్రశాంతవాతావరణమున సారస్వతము ప్రస్ఫుటించినది. దానిసౌరభము జగజ్జీవనమున వెల్లివిరియుటకు సమయము పట్టినను, అందలి యానందవీచికలు తొలుత వనభూములందుఁ దొలుకాడెను. అక్కరము లెఱుఁగని యనాగరకుఁడు సహస్రాబ్దములకుమున్ను బాలభాస్కరతేజమును గాంచి మహోల్లాసమున గంతులిడువాఁడు. కొమ్మదీవర్షమున నొడలుమఱచి యానందగీతముల నాలాపించువాఁడు. వీనుదోసిళ్ళ వికిరగానమును నింపి, వచ్చికపాన్పులఁజేరి, కడునాతురమున హాయికరళ్లు జుట్టువాఁడు. నభఃకాంతులను గాంచి పరమహంసవలె పరుగులిడువాఁడు. నటరాజులీల సృష్టిమోహననృత్య మొనరించువాఁడు. ఈతనికిఁ గన్నయత్వము నొసఁగి, యీతని నాత్మవిస్మృతుఁ జేసి, స్వర్గరమ్యత్వమునీతనిచేతులందలి పసినిమ్మనుజేసినది యంత్రపుటఱపు గాదు, అచ్చునేరుపును గాదు. వీనినృత్యమందలి విచిత్రవలయము. అక్షరరూపము చాల్పని భావగర్భితమైన వంక్తి. ఈతనికన్నుల మెదుట లేనవ్వు లొలికించినది ప్రకృతిజవ్వని. ఇంద్రియకవాటములను భేదించుకొని, ప్రకృతిమహిళ వీనిహృదయసామ్రాజ్యమునఁ బట్టమహిషియై విలసిల్లెను. తరలు తరలై యుబుకు పరితోష

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మును బట్టఁజాలక, రక్తాభ జల్లు తూరుపుదిక్కున కీతఁడు సాగిలపడువాఁడు. సారభసౌందర్యముల నిధానమైన వనరము వీనియిలవేలుపు. వీనిజీవితమును చేబంతిచేసికొనినది సృష్టిచిత్రము. అనంతమైన సృష్టిచిత్రమును తనచిన్నిగుండియయం దిముడ్చుకొని పూలరంగఁడై పొంగువాఁడీతఁడు. ఈతఁడు లేకున్న సృష్టివైభవమునకు గతిలేదు. సృష్టివైభవము లేనిది, వీనికి దిక్కులేదు. వీఁడు లేనిసృష్టి సున్న. సృష్టిలేనివీఁడు హుళక్కి. ఇరుపురను చిత్రసంబంధసూత్ర మునఁ గలుపుశక్తి సారస్వతము భక్తియనుఁడు—అనురాగమనుఁడు—వివిధమత ము లే మనిన 'భళీ!' యనుఁడు—'భళాభళీ!' యనుఁడు—నామభావవిభేద ములు సారస్వతాంగములు కావని తెలుపు టేరితరము?

మనుష్యజీవనము భావబంధుర మగుసాహిత్యము! భావము లేనిబ్ర దుకు కట్టెమోపు! భావము వాతూలమువంటిది! అదృశ్యమయ్యు సృష్టిబా హ్యాంతరంగికచలనముల కిది హేతుకము! ఇది లేకుండుట యాయువు మూఁ డుట! ప్రకృతిచిత్రములందు వెడలిన భావమారుతమునందే మహత్తర మగు సారస్వతము జనించినది! వేదోపనిషత్తులును, స్మృతి శ్రుత్యాదిశాస్త్రములును బురాణేతిహాస ద్యుద్గ్రంథములును వనలక్ష్మియింటఁ బుట్టిన డింభకులు! భార తము కురుక్షేత్రమునఁ బుట్టిన దనుట కల్ల! రామాయణ మయోధ్యయందు జనించిన దని వాకొనుట బూటకము! పోయి కురుక్షేత్రమును బెల్లగించి చూడుఁడు. అందు భారతము సున్న! అయోధ్యను దలక్రిందులు చేయుఁడు. రామాయణ మందు గగనకుసుమము! భారతాంబ కనిన రాముని, భీమును, సీతను, గుంతిని, మన కల్పనమొనరించినవి వాల్మీకివ్యాసులకలములు వేదయుగ మందును, బురాణయుగమందును, నీకవికంఠీరవములకలములచే వనపక్షినియే మనకు సారస్వతమును బ్రసాదించినది! భావవైభవము వనరమయందు విరా జిల్లుటచే విశేషించి ప్రాచీనకాలమున మనుష్యజీవనమందలి జీవకళ ప్రకృతి రమ్యాంగణమందే ప్రకాశ మగుటచే దిక్కాంతలకు మిఱుమిట్లు గొలిపిన సార స్వతపంక్తులు భాస్వంతమరీచికలట్లు మహితమనోహరమహీధ్రచూడముల నుండి ప్రసరించినవి! మనుష్యప్రకృతియందును, సాహిత్యప్రకృతియందును ప్రకృతి సీమంతిని యెనలేని భావశక్తికములను వెదఁజల్లెనని కేవలము భారతచరిత్రయే గాక, పశ్చిమప్రపంచేతిహాసముకూడ నుగ్గడించుచున్నది! షేక్సిపియరుమహాకవి తనయద్భుతవిజ్ఞానమును ఏవన్ (Avon) నదీవీచికలందును స్ట్రేఫర్డ్ (Strafford)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పల్లెప్రాంతమందలి ప్రకృతిమోహామణి క్రోడతలమందును బడసెను! వర్డ్స్‌వర్త్ మహాకవి కొండసింగారమందు మునింగియుండు వాడు! మిల్టన్, షెల్లీ, గోల్డు స్మిత్, కీట్సు లిటలీనూధుర్యసౌందర్యములందుఁ గ్రుంకులిడిరి! నేపిల్స్‌లోని యానందలహరియుఁ దీఁపులాడని కవి పాశ్చాత్యసీమయందు లేడు! మేఘ సందేశమందలి మహోన్నత ప్రకృతిసౌందర్యమును, గెటేకవిచంద్రుని తాండవ నృత్యమునఁ దేల్చిన కురంగవలాయనచిత్రవర్ణనమును, లంకనుండి పుష్పకమున నయోధ్యకు మరలుతఱి వైదేహికి రాముఁడు చూపిన ప్రమోదబంధురదృశ్య ములను మనపాలుకావించిన కవిసార్వభౌముఁడు కాళిదాసును, సంతతధారగా జ్ఞాన, విజ్ఞానములను వర్షించిన హోమరు, ఎయిషెలీస్, సోఫొకిల్స్, డాంటే, వర్జిల్, షేక్సిపియరు, గెటే, మిల్లరు లాదిపాశ్చాత్యసాహిత్యాచార్యులను, ఉత్తరరామచరిత్ర, కిరాతార్జునీయ, రత్నావళిప్రభృ త్యుత్కృష్టగ్రంథములకు తండ్రులైన భవభూతి, భారవి, హర్షుఁడు మున్నగు కవికుంజరములును, రజతత రంగిణి, మనుచరిత్రాది గ్రంథరాజములందు శీతనగశోభను కలువడించిన కవి తల్లజులును గనులపండు వొనరించు 'శాంతినికేతనమున' నంచలరాయఁడై మన కన్నులయెదుటఁ బృథుకవీంద్రుఁడైన రవీంద్రుఁడును గోదావులినతలమందలి కవి పుంగవులును, వీరును వారును నననేల? కాలవిహాయసమున భాస్వరజ్యోతు లట్లు వెలుఁగు సారస్వతపట్టభద్రులు ప్రకృతిజనయిత్రిమధురదుగ్ధము లానినవా రేకదా! వనమునుండి వెడలి సాహిత్యము సంఘసేవకు నడుమఁగట్టెను. షేక్సి పియరు మహాకవి యుపదేశము లెన్వియుఁ గావింపలేదు. నీతులు కఱపుట వానియలవాటుగాదు. తనచిత్తము వచ్చిన తెఱఁగున నతఁడు తనపాత్రలను సృష్టించుకొనలేదు. వివిధ మానసికశక్తినింపన్నఁ డైన యాకవిచక్రవర్తి యున్న దున్నట్లు వాకొనెను. గెటేకవీంద్రుని మెఫిస్టుఫలీస్ పృథ్వియందు లేడు. మిల్లరు కవిచంద్రుని రాబర్ డూహాప్రపంచమందు మాత్రము గోచరించును! కాని షేక్సిపియరుకవిసామ్రాట్టుయొక్క ఎడ్డుఁడు అయాగోలును, మూఁడవరిచార్డ్ మేక్‌బత్ సతులును, ప్రపంచమందు ప్రత్యక్షవిభీషికలై యున్నారు! షేక్సిపి యరుపాత్రలు కల్పితములు కావు! (Vide: Bradley's masterly criticism, on the four Great Tragedies!) నవజగురుగంభీరరచనలం దాతఁడు సత్యము వాకొనెను! షేక్సిపియరుచేతి కంకణమైన సత్య మాతనికలమందలి దివ్యసార స్వత మాయెను. ప్రపంచనమును, దారాత్మ్యమును, ఆతనినాటకములను గొన్నిం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

టిని రుధిరస్రవతియందు ముంచివైచినవి! నిరుపేదలను విచ్చుకత్తుల కర్పించి నవి! నిరీహుల నగ్నికుండమున మాడ్చివైచినవి! నిర్భాగ్యులను లోఁతుగోతు లందుఁ బూడ్చిపెట్టినవి! హేంలెట్ ఒఫీలియాలను, లియరు కార్డీలియాలను, ఒథెల్లోడెస్డిమోనాలను కండకండలందును, కటికినెత్తురునందును, ముంచిముంచి విడిచిన మేక్సిపియరుకల మొతకన్నీరైన నోడ్చియుండును! తొలుతఁ దనయె డఁదను గాల్చుకొనియే మేక్సిపియరు తనసిపాదాంతనాటకములచేఁ బ్రపంచ హృదయమునుఁ జిచ్చువెట్టెను! పొంగుపొంగు దుఃఖపూరముచే నిండిన తన గుండియను గ్రుమ్మరించియే యతఁడు పృథ్వీహృదయము నార్తిచే నింపివైచెను! ప్రపంచమందలి నెగులు, పొగులు, దిగులుల నీలకంఠునట్లు నోటఁబోసికొనియే జగతియా దాతఁడు హాహాకారములు పుట్టించెను. వడకుఁ బుట్టించు ఘోర క్రియలను బూలవానకుఁ బోల్చుటకు మేక్సిపియరు రక్తపిపాసు వైనపిశాచము కాదు! అగ్నికణము మల్లెచెండు కాఁజాలునా? కన్నులందు చిచ్చుఁగొలుపు పొగలు కమ్మతెమ్మెర లెట్లగును? కర్ణపుటములు భేదించు కఠోరాక్రందనము కర్ణరసాయనగాన మనుటకెంతతెగువ కావలెను? బూటకములను మాటలు గట్టుట యన్యకవులకు మాటలలోనివనియైనను మేక్సిపియరునకుఁ జేతులలోని వనిగామ! భీషణముగ నగ్నిశిఖ లెగయుతతి ముచ్చటకు వీణాయించుటకు సీరో తెగించెను గాని మేక్సిపియరు తెగింపలేదు! మయూఖమును మించిన తనుకాంతియందు కుసుమముకంటె కోమలమైన యొమ్మునందు మంచుకంటెఁ బరిశుభ్రమైన మనసునందుఁ గల్వతేకులకెన యగు వాలుఁగన్నులందుఁ గ్రూర మగు శాతాసి గ్రుప్పుకొనుచుండ జిలిబిలిపలుకులను, జిఱుసగవులును, బుడిబుడి నుడుపులును, జోజోయూఁపులును, లాలిపాటలును, చిట్టిబొట్టిముచ్చటలును జెనఁటికిఁ గాని మేక్సిపియరునకు సరిపడఁ జెల్లునా? ఎందో మనుజులు తలక్రిందులై వ్రేలుచు ఆమవడ పులిహోరలు మెక్కుచున్నా రనియు, రెండున్నరతలలనూ నిసి యొకఁడాకస్మికముగఁ జెట్టుతొట్లులోఁ బుట్టి 'అమాంతముగ' నాకనమునకు నముద్రమును దాపటమొనరించి పుట్టెఁడుటంకమును గందిగుండతో దిగమ్రింగె ననియు, మహాపర్వతములు మామిడిపిందెలై గొంతుకలో నదృశ్యమాయె న నియు చందురు నంటిన పెన్న సూర్యరశ్మిచేఁ గ్రాఁగి క్రాఁగి కుంభవృష్టిగఁ గురియ రాజసూయయాగమందలి పెసరట్లమోపులు తడిసి తట్టెఁడై రుచిదేరె ననియు నేమేమో వింతచెత్తవ్రాసి కుంచములతో డబ్బుఁ గొలపోయుచుఁ బం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కిలించి 'కస్తూరీరంగరంగా!' యనుకవికూటమునకును సత్యనిష్ఠాగరిష్ఠుఁడగు షేక్సిపియరునకును బంక్తిభోజనములుమూటటుండఁ గనుచూపు లైన లేవు! అబద్ధపు తొక్కుడుకొంత మూఢజనులపైఁ బాఱవైచి, తంత్రపుఁగొట్టు బ్రదుకీడ్చుటకు షేక్సిపియరుకర్మ మంత కాలలేదు! మహత్తర మైన దయ్యు, సత్య మశ్రాంతము నవనీతమై యుండ దని యీమహాకవి నిరూపించెను. అన్యులకు దుర్బోధ్యమగు మానవప్రకృతి నాతఁడు మన కన్నులయెదుటఁ బెట్టి పున్నెము గట్టుకొనెను! షేక్సిపియరు షేక్సిపియరెట్లు కాఁజాలెను? ఈ మోహ, యాతని కేలయందురా? కన్నీరు జాలువార్చుచుఁ గఠోరములై భయదములైన సత్యముల నాతఁడు పేర్కొని మానవసంఘమందు, పైశాచికనృత్య మొనరించు బలుగాకులను ముంగలఁబెట్టి కలమున్నమును భుజించి కండలు పెంచి నిర్లక్ష్య నిర్లజ్జా జీవనములు గడపువారి కనుఁబొరల నామహనీయుఁడు చీల్చివైచెను! దౌష్ట్యమం దాటితేఱిన నరాధములు ముక్తులుకాఁజాల రని యీతఁడు నిరూపించెను. (Work of Nemesis) సంసారమునందలి ఘోరారిష్టములకు లోకులు నిరుత్సాహులు కాకుండుటకై మహత్తర మగుతత్త్వము నాతఁడు తనకడపటిరచనాజీవనమున (The fourth period of his dramatic career) జూపెను! సర్వస్వమును గోలుపడి, దుహితను గూడి నిర్మానుష్యద్వీపమునఁ బడియుండి భయంకరఝంఝూనిలయం దల్లాడిన ప్రాస్పెరో, (Vide: The Tempest) తుదకు జగదీశునికరుణఁ బెంపున హృదయశాంతి నంది జీవనరమ్యాభను గుఱితించి నిజముక్తిని బడసెను. ఈముదుసలిజీవనమున నొకయుద్భతసత్యమును జూపి ప్రపంచమునందలి ప్రజలనందఱిని మంత్రముగ్ధులఁ గావించిన తనకలమునకు (Shakespeare's Pen and Prospero's magic wand are one, critics say) విశ్రాంతియొసఁగి షేక్సిపియరు నిజపల్లెకుఁ దరలెను. షేక్సిపియరునాటకములు నేఁటికిన్గొత్తవై గోచరించుటకు హేతుక మవి సత్యసంఘటనాభాయిష్ఠములై ప్రకృతిహృదయమును బ్రతిఫలించునవియై, యుండుటే- (The myriad minded Shakespeare held up the mirror to nature) మానవులెన్నఁడును గని, విని, యెఱుఁగని మహాద్భుతప్రజ్ఞను జూపి కవిసార్వభౌములకు సార్వభౌముఁడై మనుష్యులం దనిమిషుఁడై వఱలిన యీమహాత్ముఁడు చేసిన యనన్యసామాన్య భాషాసేవ, సంఘసేవ లే యీతనికినిమానవులందుఁబల్వురకునుముక్తినొసఁగినవి.

ప్రజాకంటకుఁ డగు ఛార్లెసు కెదురుగ విపుల చమూసమూహమును నిలువంబెట్టినది మిల్టకవికలము! [కాంవెల్ఖడ్గము [కాంవెల్ తో నే శిథిలమై

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నది! మిల్టకలము పంచభూతములను మించిన ప్రజ్ఞకలిఁగి, చిరమైయున్నది! దేశారిష్టము నెఱిఁగి, యిటలీనుండి పరెత్తి సంఘసేవకు ను దేశసేవకు ను నాతఁడు తొడరెను! తనకంటె నొరులకల్యాణము మహత్తర మైన దని యోజించి కనులను సేవాతత్పరత కప్పన మొనరించెను. తనక్రియ భగవత్ప్రేరిత మైనదనియు జగదీశుని కింకరుఁడై తాను జగతి కంపఁబడె ననియు కనులు లేమి కాల్నీతులను బరిచర్యకై ప్రయోగింపకున్నను నొకచో నిలిచి సారస్వతప్రజ్ఞను జూపుచు దాఁజేయుసేవయే భగవంతునకు ముదావహమై యుండు ననియు స్పష్టవాక్కుల నాకవిసింహుఁడు (Vide: "On His Blindness"; "Milton's sonnet to Syrack Skinner" and "On his arriving at the age of twenty-three.)" పల్కెను. పతితుఁడైన మానవుఁడు జగదీశునికరుణవెంపునఁ బునరుద్ధారణ మందు నని (Vide: Paradise Regained) తెలిపి, సారస్వతసేవయందే మునుఁగోన్నతస్థితినంది (Vide: Wordsworth's "London 1802") మిల్టన్ నిజముక్తిని బడసెను. ప్రాన్సుసీమస్థులకు స్వాతంత్ర్యపటుత్వమును బోధించి ఆత్మగౌరవమందిరముదెస వారిని బురికొల్పినవి వాల్టేర్, రూసోల మేటికలములు. రష్యాయం దాధ్యాత్మికభావస్రవంతిని దొలుకాడించినది టాల్స్టాయ్కలము. మనుజుని సర్వతోముఖజీవనమున నద్భుత మగు నాధ్యాత్మికశక్తి తేజరిల్లెనని తెలిపి ఆంగ్లసంఘమునకును, మానవసంఘమునకును, సాహిత్యపక్షమున నెంతేని సేవసలిపి, రస్కిన్ మహాశయుఁడు తరించెను.

భావశక్తి యద్భుత మైనది. అగ్నికంటెఁ దేజవంత మై, యదియగ్గిపలె బుగ్గికాఁజాలదు. భావము లేకున్న భౌతికప్రపంచము గాని, ఆధ్యాత్మికప్రపంచము గాని లేదు. మానసమున నొకమూఁఅుత్పొత్తిన తలఁపు నేఁడుగాకున్న ఱేఁపైనను మహాద్భుత మగుప్రపంచమును బుట్టించును. భావములేనిక్రియ, ఉద్దేశములేనియుద్యమము, మతిమాలినమాట, నగుఁబాటును నుపద్రవమును నాపాదించును. కవి, భావమయము. ఆతనిసూక్ష్మదృష్టినుండి సృష్టియం దెట్టి దృశ్యముఁ గాని, సంఘజీవనమం దెట్టి సంఘటనముఁ గాని తప్పఁజాలదు! ఆతనిగమనమునకుఁ గాలస్థలపరిమితులు లేవు! తుషారబిందువునందును, పుష్పకేసరమందును, ఉడుగర్భమందును, మరీచికాంతియందును, గలజగదీశుని సౌందర్యమును మోచుకొని, తనరచనలందు కవి గ్రుమ్మరించును! కవి చేయఁజాలుసేవ మఱియేమానవమాత్రునకు సాధ్యముకాదు! సృష్టికర్త కాతఁడెందును దీసిపోఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్రనాజ్మయమున నవలంబింపఁదగిన నూతనగద్యరీతులు.

(సాగి వేంకటనగసింహముగారు, ఎం. ఎ, రాజమహేంద్రవరము.)

రసాత్మక మైనవాక్యము గాని మహావాక్యము గాని కావ్య మనఁబడును. అట్టికావ్యము ఛందోబద్ధమైనచో, అనఁగా గణయతిప్రాసలతోఁగూడిన పాదములు గలదగుచోఁ బద్యకవిత్వ మనియు, సామాన్యవాక్యధోరణిని రచింపఁబడినచో గద్యకవిత్వ మనియు ననఁబడును. కావ్యములు పూర్వమునుండి తఱుచుగఁ బద్యాత్మకము లగుటవలన గద్యగ్రంథములు కావ్యములు కావని కొందఱు సంశయింతురు కాని సహృదయులకు బ్రహ్మానందసబ్రహ్మచారియగు రసమును గూర్చుట మాత్రమే కావ్యధర్మము గాన, వైసంశయము నిలువఁ జాలదు. రసోద్బోధకములగుగద్యగ్రంథములు పెక్కులు సంస్కృతభాషయందును దదితరభాషలయందును గానవచ్చుచున్నవి.

దురదృష్టవశమునఁ బూర్వరచితము లగుగద్యగ్రంథము లాంధ్రమున గోచరించుట లేదు. మధురనాయకులపరిపాలనము, అనఁగా, సుమారు 17 వ శతాబ్దము మొదలుకొని వ్రాయఁబడిన గద్యగ్రంథములలోఁ గొన్ని యిప్పుడు కాన్పించుచున్నవి. కలువే వీరరాజకృత వచనభారతము కృష్ణప్పనాయకవిరచిత జైమినిభారతము మొదలగుగ్రంథములు ముద్రణసౌభాగ్యమును గూడఁ బొందినవి. ఇట్టివచనగ్రంథములు నన్నయాదులకాలమునందు లేవని చెప్పుట సాహసము. ఉండియుఁ బద్యగ్రంథములయంత రసవత్తరము లైనవి కావఁబోలుట చేతనో వాఙ్మయవిలేఖకులకు వానియం దసూయ యుండుటచేతనో యవి యంతరించినవి. ఇఁక నప్పటిగద్యము భారతాదులయందును శాసనములయందును గానవచ్చుచున్నది. భారతమునందు రాజులవేళ్లును దీర్థములవేళ్లును వివరించుటకును దదితరసందర్భములయందు నావశ్యకత ననుసరించి యుగద్యములు గలవు. ఇవి సామాన్యముగ రసము లేనివట్టలు. ఇటీయ శాసనములు పామరులుగూడ గ్రహించుట కనువగు భాషలో వ్రాయఁబడియుండుటచేతను వానిలో మనుష్యులనామములు సరిహద్దులనామములు ప్రధానమగుటచేతను వానికిఁ గావ్యస్థితి లే దనవచ్చును. వానిలో నచ్చటచ్చట దాతలనుగూర్చి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కవులు పద్యములలోఁ బ్రశంసలు చేసిరి. మొత్తముమీఁదఁ గావ్యమునిచెప్ప కొనఁదగిన గద్యమేదియుఁ బ్రాచీనకాలమునుండి మనకు లభించియుండలేదు.

ప్రబంధయుగమునందు గద్యప్రయోజనము విస్తరింపఁబడినది. స్వతంత్రగద్యకావ్యములు కవులు వ్రాయకపోవుటయేగాక తమకావ్యములలో వ్రాసిన గద్యములను గూడ జటిలముఁజేసి దురవగాహ మొనర్చిరి. భారతములో గద్యమువలన లభించిన ప్రయోజనముగూడ నిచ్చట నంతరించినది. అదృష్టవశమున మనకు లభించిన లేఖలు మొదలగునవి యప్పటిరాజకీయవిషయములను వీరచరిత్రములను జాటుచున్నవి. ఇటీవలిశతాబ్దములలో వ్రాయఁబడిన గద్యములు గూడ భాషాంతరీకరణములే గాని స్వతంత్రకావ్యములు గావు. పూర్వకాలమునుండియు గద్యరచనయందభిమానము లేకపోవుటచేతఁ గాఁబోలును మనకు లభించుగద్యము లన్నియు రాయవాచకమువలె నక్షరాస్యులు కానివారిచేత గ్రామ్యభాషయందుఁ బ్రతిపాదింపఁబడినవిగా నున్నవి.

ఇటీవల, ఆంగ్లవాఙ్మయము మనకుపకారము చేయుటచేత నైననేమి కాలపరిణామముచేత నైననేమి గద్యవాఙ్మయమునందు నూతనయుగము బయలుదేఱినది. నూతనగద్యవాఙ్మయములోఁ, జిన్నయసూరి వ్రాసిననీతిచంద్రిక మొదటిది. తదితరము లైనవివిధకావ్యముల కది మార్గదర్శక మైనది. రెంటాల వేంకటసుబ్బారావుగారు నవలలు, లేఖలు వ్రాయనారంభించిరి. ఆకాలమునఁ గవిజీవితములు సుమనోమనోజ్ఞము మొదలగు గ్రంథములు బయలుదేఱినవి. శ్రీ కొక్కొండ వేంకటరత్నముపంతులు మొదలగువారు తెలుఁగునఁ బత్రికలను గూడ స్థాపించిరి. శ్రీ వీరేశలింగముపంతులుగారు బహుళముగ గద్యగ్రంథకర్తృ నవలంబించిరి. కవిజీవితములు రాజశేఖరచరిత్రమువంటి కొలఁది గ్రంథములు తప్ప మిగిలిన వన్నియు సంఘసంస్కరణమునకై వినియోగింపఁబడి కావ్యనామమున కనర్హము లయినవి. ఇట్లే మఱికొందఱుకవులును దమ గద్యములను లౌకికనీతిబోధనమునకు వినియోగించుటచే వారి గ్రంథములు గద్యవాఙ్మయమున శాశ్వతముగ నిలువవని తోఁచుచున్నది. ఇఁక భాషాంతరీకృత మైననవలలు కొన్నియు, స్వతంత్రమైన నవలలు కొన్నియు గద్యకావ్యములుగ నిలిచియున్నవి. కాని కాలప్రవాహమున వానిస్థిరత్వము కూడ నిర్ణయించుటకు వీలు లేదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రస్తుతకాలమునఁ బత్రికలమూలమునను, గ్రంథములమూలమునను గద్యవాఙ్మయము వెల్లివిరియుచున్నది. కథలు, వ్యాసములు, గద్యరూపకములు, అనువాదములు, అనుకరణములు, నవలలు మొదలగునని మిక్కుటముగ బయలుదేఱినవి. ఆంధ్రాదిపత్రికలయందు గద్య గ్రంథరచనమున కనువగు శైలియుఁ బరిణామము చెందుచున్నది. ఈశైలితోపాటు గ్రామ్యవాదుల స్వేచ్ఛావిహారము తలచూపినది. ఇందువలన గ్రామ్యగ్రాంథికవాద మంకురించినది. ఎందఱు కవులు గలరో యన్నిరకములభాషలు పుట్టినవి. మహాకవి యిం దెవ్వరైన నున్నచో నాతనిమహోన్నతభావములను గ్రహించుటకు లోక మాతనిభాష నభ్యసించియైనను గ్రహింపవలెను కాని యీపిదపకాలములో నట్టిమహాను భావుఁ డుదయించునా యని సంశయము కలుగుచున్నది.

శైలిననుసరించి విచారించినచో నిప్పటిగద్యకావ్యములు గ్రాంథికములు గ్రామ్యములు నని రెండువిధములుగ నున్నవి.

ఇఁక గద్యగ్రంథము లేయేవిషయములను గూర్చి యెట్లువ్రాయవలెనో విచారింతము. ఈకాలమున వాడుకలోనున్న విషయములను సంస్కరించుటను గూర్చియు నూతనవిషయములను గ్రహించుటనుగూర్చియు ముచ్చటింపవలసి యున్నది. గద్యరచనమునందు ముఖ్యముగ ననుసరింపవలసినది ప్రకృతి. కావ్య జీవమునకు ముఖ్యాధారకు గోల్డుస్మిత్తు మహాకవి చెప్పినట్లు "ప్రకృతి ననుసరింపుము" (Follow nature) అను సిద్ధాంతమే వ్యక్తులనుగాని సంఘములనుగాని సంఘాచారములనుగాని నిందించుటయు స్తుతించుటయు గొప్పలక్షణముగాదు. ఆవ్యక్తులకును ఆసంఘములకును నంతర్గతమైనస్వభావమును నున్నదున్నట్లుగాఁ జిత్రించుట కళోపాసకునిధర్మము. అట్లు చిత్రించినప్పు డావర్ణనలు మానవసత్త్వ ము నుద్రేకింపఁజేసి రసానందమునకుఁ గారణములు కాఁగలవు. గద్యగ్రంథము వ్రాయునప్పుడు, ఆంధ్రకవు లీవిషయమును విస్మరించి తమప్రతిభను వ్యర్థము చేసికొనిరి. నవయుగమున శాశ్వతవాఙ్మయమును గల్పించుటలోఁ బ్రకృత్యను సరణము విపులముగ నుండుట మొట్టమొదట గమనింపఁదగినది. ఈసూత్రము హృదయఫలకమున నాటినప్పుడే నిజమగు వాఙ్మయము వెలువడును.

కావ్యభేదములు:—పద్యమునందు వలెనే గద్యమునందును- కావ్యములు ఖండకావ్యములు నని రెండుతెగ లుండును. నేఁడుమనకు దేశకాలపరిస్థితుల ననుసరించి ఖండకావ్యము లెక్కువగ రచించుచున్నవి. ఆంగ్లవాఙ్మయ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మున, అడిసన్; గోల్డ్‌స్మిత్, లాంబు, ధేకరీ ప్రభృతులు సహృదయరంజక ముగ వ్యాసములను వ్రాసిరి. హృదయకవాటమును దెఱచి మృదుమధురముగ భావములను వెలువఱుచుట యీకవుల ప్రధానోద్దేశము. ఆంధ్రమున వ్యక్తిగ తభావముల నుత్తమపురుషలో మోమోటము లేక చెప్పకావ్యము లరుదుగ నున్నవి. ఇట్టికావ్యరచన మవలంబించుటవలన మనము కృత్రిమత్వమునకు దూరులమగుదుము. కావ్యమునందుఁ గని నిమగ్నుఁడగుటకు వ్యక్తిగతకావ్య ములు (Personal element) సహాయముచేయును. నాటకములను, నవలలను, అనుకరించు కథలను నిర్మించుటయు దాంధ్ర లెక్కువయాసక్తిని జూపుచున్నారు. ఇది యెక్కువ ఫలవంత మగుభూమి కాదని నాయుద్దేశము. ఈఖండకావ్యము లలో వాఙ్మయమును గూర్చిన వివర్శనములు చేయునుగాని వివర్శకుఁడు మొద టికవి వాఙ్మయనిర్మాత కాఁడు. కావ్యానందమును సహృదయులకుఁబంచిపెట్టు టయందు వివర్శకునిసేవ యపారము. ఇట్లయ్యు వివర్శకావ్యము లుత్తమకా వ్యములు కా వనుటకు నందేహము లేదు. కావున స్వతంత్రకావ్యరచనముమ్మిక్కిలి గ నవలంబింపఁదగినది.

ఇఁక గావ్యములలో నెట్టివి న్యాయవలెనో విచారింతము. చరిత్రాత్మక ము లైనవిషయములను గద్యకావ్యములుగ నిర్మించుట యొకవిశేషము. దీనికి ఆంగ్లవాఙ్మయములో కార్లయిల్ మహాశయుఁ డాదర్శప్రాయుఁడు. ఈకావ్యలక్ష ణమును గొంతవఱకుఁ జెప్పెదను. మనుష్యులపేర్లు దేశనామములు తేదుల తో నిండినచరిత్ర మాతముసోహరముగ నుండదు. అయినను మనపూర్వుల చరిత్రలఁ దెలిసికొనఁదలఁచి మనము వాని నెట్లో పఠింతుము. అట్లుగాక చరిత్రకావ్యమును వ్రాసినప్పు డందలిచూనశ్రులు మనకుఁ బ్రత్యక్ష మగునురు. వారిభావములను మనము గ్రహించి వారిసుఖముల కానందించి వారికష్టము లకు వగచి వీలైన సహాయము చేయుఁదలఁచి యిట్లాకాలపువార మైతన్మయ త్వము చెందుదుము. ఇట్టి చరిత్రములు న్యాయనప్పుడు మనయిష్టానిష్టములను వానిలోఁ బ్రవేశపెట్టక నిష్పాక్షికముగఁ బ్రవర్తింపవలెను.

తరువాత నవలలను రచించుటయందు సంపూర్ణ మగుమూర్ఛవసరము. హృదవాశయములకు భిన్నముగఁ బ్రవర్తించి లోకుల మనుస్సులను జీకాకు పఱుచు నపరాధపరిశోధకనవలలు తదితరము లగు కష్టాంతము లైన కథలు వి సర్జింపవలసియున్నది. నవలలలో నాంధ్రత్వమును వ్యక్తీకరించుటనియు, ఆంధ్ర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంఘమును జిత్రించునవియు మిక్కిలి తక్కువగ నున్నవి. కవి యాంధ్రలౌకికజీవన మునందు నిమగ్నుఁడై ఆంధ్రసంఘమును సంపూర్ణముగ సహజవర్ణములతోఁ జిత్రింపవలెను. ఇట్లు చిత్రించువాఁ డొక్కఁడు బయలుదేఱినను, ఆంధ్రావని తరించు ననుట కనుమానము లేదు.

లోకమునందు కవులజీవితము లత్యంతాకర్షకములుగ నుండును. ఒక్కొక కవి నిరుపేదయై అతి వికారముగ నుండి ప్రజలచేఁ బరిహసింపఁబడి యట్టి మలినావరణమునుండి తన తేజోరూపము నెట్లువ్యక్తీకరించునో విచిత్రముగ నుండును. ఒక్కొకకవి పలుకుబడి కలవాఁడై తిన నన్నమును గట్ట బట్టయు ననుభవింప ద్రవ్యమును గలిగి తన జీవితమునందు, ప్రతిభ వహించును. అతని వలన లోకమున నెట్టిమార్పు గలిగినదో, లోకమువలన నతనియం దెట్టిమార్పు గలిగినదో విచారించుట మిక్కిలి యానందముగ నుండును. శ్రీనాథుఁడును పోతనయు నీసందర్భమునకుఁ దగిన యుదాహరణములు కాఁగలరు. వారి దేశకాలపరిస్థితులను గ్రహించి వారిని కథానాయకులను జేసికొని వారి జీవనములంసు నిమగ్నులమై యట్టి కవుల జీవితములను వ్రాయుట మహాభాగ్యము. మనవాఙ్మయమున నిట్టి గ్రంథములు మిక్కిలి కొంచెముగ నున్నవి.

కావ్యమందునీతి:—విశ్వశ్రేయమును బ్రతిపాదించుట కావ్యలక్షణము. కావ్యము వాచ్యముగ నీతిని బోధించుట దోష మగును. నీతి సూచిత మగుట దోషముకాదు. ఎట్లైనను, అనీతిని బోధించుట గర్హ్యము. ప్రేమను బ్రతిపాదించుకావ్యములు సకలవిధములైన ప్రేమలను బ్రతిపాదించినను గావ్యసారము నీతికి మూలమై యుండవలెను. నేటికాలమునఁ గొందఱుకవు లభినవకీచకుల నభినవరావణులను కథానాయకులనుజేసి కులటలను గావ్యనాయికలను జేసి రసాభాసము ప్రధానలక్షణముగఁ గల కావ్యములను నిర్మించుచున్నారు. ఇట్టికావ్యములను బేర్కొనక వానిని గర్హించుపని సహృదయులకు వదలివేయుచున్నాను. నవనాగరకతకు ఫలితముగ సైంధవపరమాశయము లనుగంటుచున్నవి. వానిని పునరుద్ధరించుట యుఁ గవిధర్మము గావున గద్యకవులు దోషపూరిత మగు నగరజీవనమును సైంధవప్రకృతివర్ణనలతోఁ బునరుజ్జీవింపఁ జేయవలసి యున్నది. ఈసందర్భమునఁ గావ్యమానకు నిష్కల్మష హృదయు లగు గ్రామవాసులు పాత్రములును నిర్మలవనసీమలు స్థానములు నగుట మంచిది. ఇంతవఱకు మనకావ్యములు ప్రధానులు లేకులు సంభాషణములు

CC-0. Mumukshu Bhawan Varanasi Collection. Digitized by eGangotri

మొదలగునవి గూడ గద్యమునందు వ్రాయఁదగియున్నవి. ముఖ్యముగ హాస్య కావ్యములనంగతి యాలోచింపవలెను.

హాస్యలక్షణము:—అసమముకాని పరిస్థితులను సముముగాని గుణము లను నొక్కచోఁ బ్రదర్శించినప్పుడు హాస్య ముప్పతిల్లును.

హాస్యము వ్యక్తిదూషణపరమైనచో నది ద్వేషమునకుఁ గారణమగును. సామాన్య ధర్మములను బ్రదర్శించి నప్పుడే హాస్యమునకు శాశ్వతత్వము చేకూరును శ్రీవీరేశలింగముగారు ప్రభృతులహాస్యములు దూషణప్రాయము లైనవి. కన్యాశుల్కములో నున్న కావ్యలక్షణము వానిలో లేదు. పాత్రోచిత భాష నాటకములయందు వాడుట యుచితము. జగ్గకవిరచిత మైన చంద్ర రేఖావిలాపమును దిలకించినచో గ్రాంథికభాషయందుఁ గూడ హాస్యమును జక్కగఁ బ్రదర్శింపవచ్చు ననుట స్పష్ట మగుచున్నది.

పైఁజెప్పినట్లు గద్యమునందు నూతనరీతుల నవలంబింపనిచోఁ, బ్రపంచ వాఙ్మయమునం దాంధ్రభాషకుండఁదగిన మహోన్నతస్థానము లభించుటకష్టము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్రంథస్వీకారము.

(1) మన్వంతరములు—కాకినాడనాట్యకళావిజ్ఞానమండలి చతుర్థకుసు మము. విజ్ఞానచంద్రికాపరిషత్తువారిచే రెండుబంగారుపతకములు నూఱురూ పాయలును బహుమానమును బొందిన శ్రీమతి చెల్లాబాబు హనుమాయమ్మ గారిచే రచియింపఁబడినది. భాగవతము, విష్ణుపురాణము, మార్కండేయపురా ణము, బ్రహ్మాండపురాణము మొదలైనని పరిశీలించి యీయమ్మగారు మనుష్య కాలము, దేవకాలము, యుగప్రమాణము, మనువులు, వారుచేయుపనులు, ప్రళయములు, లోకవిమర్శనము, లోకములోకమునకుఁ గలదూరము, లోక వాసులవివరము, మొదలగునని పటములతోఁ గూడఁ జూపియున్నారు. పదు నాల్గుమన్వంతరములు నందలివిశేషములు సంగ్రహముగాఁ జర్చించినారు. పైపురాణము లన్నియుఁ జదువకుండ సాధారణముగా స్త్రీలు నల్పజ్ఞానము గలపురుషులు మనువులు కాలము తత్తద్విశేషములు తెలిసికొనుటకు నులు వుగా నున్న యీగ్రంథము 71 పుటలు క్రొనుసైజుది, వెల రు 0-12-0 విష యము, శైలి కొంత మచ్చుచూడుఁడు.

"మను వనఁగా నొకపదవి. ఆపదవికి వచ్చువాఁడు మనువు, మనుపద వికి వచ్చువారు మహాతపస్సంపన్నులు క్రమవృద్ధిం జెందినవారు. అట్టివారలే యీపదవికి నర్హులు. మనస్సునకలవారు మానవులు, మానవుల కాదిపురుషుఁడు మనువు. మానవులందఱు వానిసంతతివారే. మానవజాతిని సృజించి చెడ కుండ వృద్ధిచేయువాఁడు మనువే, మానసాభివృద్ధికి శరీరసౌందర్యాభివృద్ధికిఁ దగినచట్టముల ధర్మముల నియమించి ప్రజలఁ బరిపాలించుట మనుక్రమని—"

(2) భారతనీతులు—కొల్లాపురము స్నేహలతాకవితాసంఘములోని సభ్యురాలగు వాజపేయయాజుల మహాలక్ష్మిగారు సంగ్రహించినవి. ఇందు భారతమహిమ, జ్ఞానము, పాడి, ఓర్పు, సుతుఁడు, సత్యము- ఇట్లని కొన్నివిష యములకు నూఱుపద్యము లేఱి ప్రకటింపఁబడినవి. చివరఁ గతినపదములకుఁ డిప్పణి చేర్పఁబడినది—

"సారము లేని సంసరణసంగతిఁ గాలముఁ బుచ్చఁబోక వి
స్తారకథాసుధామధురసారముఁ జిల్కెడు భారతంబులో
నేరితిఁ గొన్ని నీతులను నేర్పడునట్లు జగద్ధితంబుగ
నేరుపుచాలకున్న జననీ నిరసింపకుమమ్మ శాంకరీ".

అని ప్రార్థించి ప్రారంభించిన యీమహాలక్ష్మిగారియత్నము కొనియాడఁ దగినది. ఈదినములలో భారతమున జదువఁగోరువారు పురుషులే యరుదు, అట్టిచో నీయమ్మగారు శ్రద్ధతోఁ జదివి నీతులు వెదకి తీర్చుట పొగడఁదగినది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

స్నేహలతాకవితాసంఘములో నిట్టివా రుండఁబట్టిదానికివన్నె రాఁగలదు. ఈమె కవనమునూడఁ బ్రార్థనపద్యముంబట్టిచూడఁ జక్కనగా నగపడుచున్నది. స్వతంత్రముగాఁ గొన్ని నీతిపద్యము లను రచింపఁ జూడఁగోరుచున్నారము. వెల ౪ అ.

(3) శ్రీకేశవశతకము—బ్ర॥ పెద్దాడ రామలింగశర్మగారు రచియించినది. కాకినాడ జగన్నాథపురనివాసులు పరమశ్రీరామభక్తులు మ॥ శ్రీబళ్ల మంగపతిదాసునాయఁడుగారి ద్రవ్యసహాయమున నిది ముద్రింపఁబడినది. పద్యములు భక్తిరసపూరితములుగను, నిర్దుష్టముగ నున్నవి. పదములు మృదుమధురముగా నున్నవి, శైలికి—

చ. "ఒకమనుజుండు కొంతనఱ కున్నతశైలముపైకిఁ బ్రాకిక్రిం
దికిఁ జనుదారిఁగానమికి దీనత నంచెడిరీతి నక్కటా
చకచక నిన్నుఁబొందఁదగుసాధనమౌ నరజన్మమెత్తి ముం
దుకుఁ జనలేక యుంటినిఁకఁ ద్రోవను జూపఁగదయ్య కేశవా"
"నరకమునందుఁ ద్రోసిసను నాకమునందు వసింపఁజేసినన్
సురుచిరభోగమిచ్చినను శుష్కదరిద్రునిగా నొనర్చినన్
వెఱపునుబొంద దేనికిని విశ్వమయాత్మక నీదుపాదత
త్పరత నశించెనేని గడు ధైర్యమునొందెద సుమ్ముకేశవా"

"తావకపీఠము దివ్యచత్రమై" 46 పద్యము "కైకొనిభూతప్రపంచమం తట" 56 పద్యము, ఇట్టి స్వల్పాభిప్రాయభేదములతోడి పదములు ప్రయోగింపఁబడినవి. దీని వెల రు 0—0—6.

(4) మహాభారతచరితము- బ్ర॥ పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే రచియింపఁబడినది. ఇది రెండవకూర్పు. మొదటికూర్పు పొత్తము 237 పుటలు. ఈరెండవకూర్పు 346 పుటలు. గ్రంథము విస్తరింపఁబడినది. దుశ్శాసనాది దుష్టచతుష్టయము, పరిక్షిత్తు, తక్షకుఁడు, జనమేజయుఁడు, శతానీకుఁడు, యాజ్ఞవల్క్యుఁడు, అశ్వమేధజుఁడు ననువీరలచరిత్రము నూత్నముగఁ జేర్పఁబడినది. ఇందుఁ బదునాల్గుపుటలయుపోద్ఘాతము 18 పుటల యింగ్లీషు మహాభారతచరిత్రమును గలదు. మొదటికూర్పులోకంటె నిందు విశేషాంశములు చేర్పఁబడినవి. చారిత్రకదృష్టిం జూచువారి కిందనేక భారతకాలవిశేషములు తెలియఁగలవు. భారతకాల భరతఖండము పటముగలదు. దీనిపై కట్టమంచి రామలింగారెడ్డిగారు, ఎం. ఏ. 2 హిందూపత్రిక. 3 సర్. రాధాకృష్ణగారు, 4 పండిత సీతానాథతత్త్వభూషణులు మున్నగువారు మంచియభిప్రాయముల నిచ్చియున్నారు. దీనివెల రు 1-12-0 పిఠాపురములోని కౌండిన్యనిలయమున నీగ్రంథము దొరకును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

కాకినాడ.
రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౨. | శ్రీముఖనామసంవత్సరము శ్రావణభాద్రపదమాసములు. | సంచిక 3.

ప్రార్థన.

వి. రాయసుబ్బారాయుఁడుగారు, బి. ఏ., కొల్లాపురము.

మ. పురుషార్థం బిడునీపదాబ్జయుగళీపూజాదికర్మక్రియా
పరతం గాంచనిమూఢచిత్తుఁడఁ బశుప్రాయుండఁ గ్రూరుండ, సు
స్థిరవైకుంఠవిలాసభోగములకుం జేసాఁచఁగా నెట్లుచే
కుఱునయ్యా! క్షణమైన నిఁగొలువకే గోపాలచూడామణీ. 1

మ. క్రతుయ్రల్ దానజపాగ్నిహోత్రవిలసత్తర్పంబులుం జేయలే
ధృతిమూఢుండ వివేకశూన్యుఁడ భవద్ధ్యానంబునైన నమం
చితబుద్ధిన్ నిలువంగలేనినిసుఁగుం జేకొంచు నోదేవ! సు
స్థితినొప్పారెడు నీపదాబ్జయుగళీసేవల్ ప్రసాదింపుమా. 2

మ. తను నెవ్వారు పదారవిందయుగళీధ్యానంబు విజ్ఞానమో
గనిరూఢత్వముచేఁ బరార్థపరులై కర్మంబుల స్వీడి బం
ధనిరోధం బొసరింపఁగాఁ దలఁచుచుఁ ధ్యానింతు రవ్వారికి
స్వనజాతుండు పరార్థసాధ్యగతులం గల్పించి రక్షింపఁడే? 3

మ. సరసీజాక్షపదారవిందయుగళీసంసక్తచిత్తంబుతోఁ
బరమానందము గాంచి యెల్లపుడు సద్భక్తిం బిసాళించి, వా
సరముల్ ద్రోయఁదలంచువార లెపుడు సంసారదుఃఖంబులోఁ
బొరలం బోవక సాధ్యమొంది తుదకుఁ మోక్షంబుఁ జేపట్టరే? 4

మ. తొలిజన్మంబున నీపదాబ్జయుగళిఁ దుష్టాంతరంగుండ నై
కొలువన్నానతినో మదాంధతను నేఘోరాఘముల్ సేతునో
యిల జన్మంబును గాంచినాఁడ నిఁక నిన్నే నమ్మి మోదేవ! యం
జలి గావించి భజింతుఁ బ్రోవుమి పునర్జన్మంబు లేకుండఁగ. 5

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సాహిత్యము—ముక్తిసాధనము.

జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు, ఎం. ఏ. బి. ఎల్. చెన్నపురి.

సాహిత్యము, తత్త్వశాస్త్రము కవలలు. తత్త్వభావగర్భితముగానిసాహిత్యము చొప్పమోపుచొప్పన నుండును.—సాహిత్యగంధము లేనితత్త్వశాస్త్రము తాళ్ళగుట్లయై, యడలుపుట్టించును. రెంటికిని గలసంబంధము ప్రాచీన కాలమునుండియు నవిచ్ఛిన్నమై యున్నది. నిన్నను గాక మొన్న (Vide. Report about the recent Andhra University Commission) మేధాసంపన్నుఁడగురాధాకృష్ణుఁడును, ప్రిన్సిపలు ధామసును నీభావమున "కా నా" ననిరి. వర్డ్స్‌వర్తుకవీంద్రుని ప్రతిపుంక్తియుఁ దత్త్వభావమునఁ దొలుకాడుచుండును. (Wordsworth's Pantheism) ఎట్టి నిరుత్సాహుల కైన నాశాలోకముఁ జూపు బ్రౌనింగుకవిత్వ మెందఱునిర్జీవులను సజీవులఁ జేయలేదు? (Browning's Optimism) అతులసౌందర్యలహరిని (Keat's Hellenism)దొలుకాడించు కీట్సుకల మెందఱచింతలఁ గడిగివేయలేదు? బైరక్కవిచూపిన స్వాతంత్ర్యకాంక్షను బ్రశంసింపలేని మానవు లెందుఁగలరు? ఈకవులందఱు నున్నతాదర్శములుచూపి పున్నెముఁ గట్టుకొనలేదా?

గీతాంజలి ప్రాసినరవీంద్రుఁడు తనగో డేమో వెడలఁగ్రక్కికొని, బ్రదుకఁదలఁపలేదు. గీతాంజలి భావములు పాశ్చాత్యులకుఁగూడ మిఱుమిట్లు గొలిపినవి! —సుఖవర్షమట్లు పృథ్వీని నింపివై చినవి. మణిమయూఖములట్లు వసుమతి నలంకరించినయవి—భారతమాతదెసఁ బశ్చిమఖండముల నన్నింటి నొక్కమాఱు సాఁగిలపడఁజేసినది గీతాంజలి! స్వార్థచింతయందు మునిఁగి మనుష్యత్వమునుండి దిగజాఱి, గభీరకలుషమునఁ గూలఁబడువారి కింత తత్త్వబోధచేసినది గీతాంజలి! భారతహృదయమందలి యద్భుతభావపూరము చే నొక్కపరి పశ్చిమగోళమును బవిత్రవంత మొనరించినయది గీతాంజలి!! జగదీశుని మహిమముఁ గీర్తించి, నూతనయుగభావములను దళదిళల వెదచల్లి, విజ్ఞానము నుగ్గుగఁ బోసి, పల్వురకు ముక్తిమంత్రమును నుపదేశించినయది గీతాంజలి!!

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇక మన వసుగాయని భక్తచింతామణి! వసుకవి యాంధ్రుడు! ఎట్టికల్పద్రుమ మైనను, ఆంధ్రునకుఁ బెరటిచెట్టగుచో, మఱుమనకైన దాని నాతఁడు ముట్టఁడు! ఆంధ్రుఁ డేలొకో తనప్రాచీనమహత్త్వమును, దనప్రస్తుత ప్రజ్ఞను, దనభావికర్తవ్యమును దనయాంధ్రత్వమును మఱచి, తనచూష్టితీవల నన్నిదిక్కులకు బిగించివైచెను! వసుకవి యేవంగసీమయందో పుట్టియుండుచో వంగవాతావరణమందలి యభ్యుదాశయములను దిగమ్రింగి ఉత్సాహవంతులగుస్వీయసీమస్థుల ప్రోత్సాహమునం గలము ముంచి, రవియట్లే తానుఁగూడ యనురాగంపుటందలమెక్కి దిగంతవిశ్రాంతవసుప్రభలను వెదచిమ్మువాఁడు! భావగాంభీర్యముఁదును, ద్రష్టృబోధనముఁదును, భక్తచింతామణిపద్యములు కొన్ని ప్రపంచసాహిత్యమందలి యేకవితకును దీసిపో వని యుచ్చైస్వనమున నుచ్చరించిన, "కాదు కా" దనువారును,'నెట్లైట్ల'ని యనికొల్పువారును,'నిది వట్టినవాల'ని బావురు మనువారును నుండుచో, వసుభావమందలి లోతు నందు వారిని ముంచివేయుటకు వెనుదీయను! స్వార్థ మగుతనముక్తికే, వసుకవి దేవులాడలేదు! తలఁపుజపమాలను, దనగుండియయందుఁ ద్రిప్పుకొనక, మాలను స్వార్థముతోఁ బట్టుక్రునఁ ద్రెంపి, యందలిపూవులను దశదిశల నీ కవిశేఖరుఁడు వెదచల్లెను! గుఱుతించినవానికే పూవయందలి యగాధమైన యుపనిషత్తును, నభ్యుదాత్త మగుపురుషార్థమును, ననిర్వచనీయమైన పరమార్థ మును ద్యోతక మగును. రవివసుకవులు తమరచనలమూలమున నిహలోక మందే ముక్తినందిరి.

సాహిత్యము ముక్తిసాధన మని నిరూపించుట కెన్నేని దృష్టాంతములను బేర్కొనఁగలను. అల్ప మగునీసమయమందు విపుల మగుచర్చ నలుపుట వాంఛనీయము కాదు.—సూచనమాత్రమున సంతసింప నెంచితిని. విప్లవమందు, ప్రపంచము తలక్రిందు లగుతఱిఁ దా నుద్భవింతు నని గీతాచార్యుఁడు వాగొనెను గదా! ఆత్మజ్యోతితో వెలుఁగు శరీరరూపమం దొక్కొకపుడును, భావప్రభతోఁ దేజరిల్లు శబ్దరూపమం దిఁకొకపుడును వివిధదేశములందు, వివిధనమయములందు, జగదీశుఁడు గోచరించుచుఁట ప్రసిద్ధినయము! భగవత్ప్రేరిత మగుకవితయందు, భగవంతుని యవతారము గోచరించి మలీమసమై యున్న మానవమానసమును దివ్యమరీచికాపూరమున స్నానమొనరించి పృథ్వికి ముక్తి చేకూర్చును! శైలపార్శ్వమున నాకస్మికముగ నిదురనుండి లేచిన కెయిడ్

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మ్ (Caedmon.) నోటనుండి వెడలిన కవితాస్రవంతి యెవ్వరిది ? కెయిడ్మ్ నిరక్షరకుక్షియైన పల్లీయుఁడు కాదా ? సైనవుల్ఫ్ నేర్చిన దేమి ? ప్రజలమనసులఁ దియ్యనికైతచే నానందవార్ధిని ముంచిన బర్న్స్ (Burns) నేర్చిన దేమి ? తండ్రితల బ్రుణములఁదు మునుఁగునందాకఁ దనపల్లెయందలి గ్రామదస్కాలులో మేక్సిపియసు నేర్చినయక్షరము లెన్ని ? నేటిరవీంద్ర, బెక్నార్డ్షాలును, హావెల్స్, గాల్స్వర్దీలును, ఎన్నిడిగ్రీలు సంపాదించిరి ? వీరివల్లులును వీరిగీతములును వీరికావ్య. వీరి నాధారముగాఁ గొనిన కొండొక శక్తి తమమత్తకోద్దేశసిద్ధికై జలదగంభీరవాక్కుల వీరిముఖములనుండి వాకొనుచున్నది. పలుకువాఁడు తా నైనను, పలికించెడిది వైశ్వత మని పోతనామాత్యుఁడు వచింపలేదా ? మిల్టన్కవిచంద్రుఁడు సంబోధించిన Heavenly Muse ఎవరు ?

"Of man's First Disobedience, and the Fruit
Of that Forbidden Tree, whose mortal taste
Brought Death into the world, and all our woe,
With loss of Eden, till one greater Man
Restore us, and regain the blissful Seat,
Sing *Heav'nly Muse.*" —Paradise Lost.

"తద్రయశక్తిక మణుబల్ల వెల్వడ ననంతా" అని వసుకవి యెవరి నుద్దేశించి పలికెను ? "త్వచంఘ్రినం స్మరణభాస్వద్రోచి" అని యీతఁడనుటేల ? హోమరు వర్జిలు కవిచంద్రులు మహత్తరము లగుతమపురాణములందలి తొలి పలుకుల నేశక్తి నుద్దేశించి పల్కిరి ? కవులకుఁ గవియైన ("The Poets' Poet") స్పెన్సర్ సంబోధించిన Muse ఎవరు ? షెల్లీకవీంద్రుఁడుల్లేఖించిన యుద్వేగ మెట్టిది ? (Vide. Shelley's "Defence of Poetry") నాస్తికుఁడని విశ్వవిద్యాలయమునుండి తఱుమఁబడిన యాకవిచంద్రునినోటినుండి యాధ్యాత్మిక వాక్కుల నుచ్చరింపఁజేసిన దేశక్తి ? చెమట లోడ్చి, యుష్ణరుస్సు రని, నిట్టూర్పులు పుచ్చి వ్రాయునది కవిత యనిపించుకొన దని తెలుపుటయందు హేతువు లేదా ? అప్పకవీయసులక్షణసారములను దిగమ్రింగినంతన కైత యబ్బునా ? ఆదమఱపున నున్నపుడు, ఆకస్మికముగ మానసమునఁ దళ్కొత్తు భావద్యుతి ప్రసరించుటతర్కశాస్త్రమునుండి కాని, భౌతికశాస్త్రమునుండి కాని గణగుణకారమునుండి కాని, కాక యనంతమై, యమ్మృతమై, యాధ్యాత్మికమైన శక్తినుండి కాదా ? ఇట్టిశక్తి కవిమానసమందును, గవికలమందును ప్రభాకలితమై యుం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డుటం దెట్టియుద్దేశము లేదు? ఇది తుచ్ఛ మై, స్వార్థ మైన యుద్దేశమా? మహత్తర మై, మహిమోపేత మై, పరార్థ మై, ముక్తిప్రద మైనయుత్కృష్టోద్దేశము కాదా? ఈయుద్దేశము నీతన్మయోద్వేగమును మిల్టనుకవి యెన్నిమాఱులు గుర్తింప లేదు?

"And hears the Muses in a ring,
Ay, round about Jove's Altar Sing"

—Il Penseroso.

(These lines indicate the Sanctity of Poetic inspiration).

గ్రీకు, లాటిన్ కవులు వాడిన "Vates," "Scriptural investiture" ఎట్టివి?

"I thence
Invoke thy aid to my adventurous Song,
That with no middle fight intends to soar
... ...
... ...
And chiefly Thou O Spirit,"

—Milton.

In the "Christian Doctrine" Milton explains what he means by the Spirit that it is "that impulse or voice of God by which the prophets were inspired."

Milton was always filled with the sanctity of the Poet's avocation!

"Devout prayer to that eternal spirit, who can enrich with all utterance and Knowledge" (The Reason of Church Government, Book ii.)

కవిత్వముందలి యాధ్యాత్మికశక్తిని, బవిత్రోద్దేశమును, ముక్తిపంథను బాశ్చాత్యులే గుర్తించియుండఁ, దత్త్వజ్ఞానమున నీఁడియీఁడి తమయపూర్వ రచనాశైవలినులను బృథ్వియం దెల్లకడలంమఁబవహింపఁజేసిన భారతకవులు గుర్తించియుండలేదా? కవియాక్రందనమునను, నానందగానమందును గూడ మహితభావము తొలుకాడుచునే యుండును! In Memoriam యెన్నిసా కవియొక్క సొంతగోలయా? వసుకవి "సుతస్మృతినతీస్మృతు"లు కుటుంబఘోష యగుచోఁ, గాల్వలైపాటీనకన్నీరు ముద్రాయంత్రమును దడిపి తడిపి, పామరులను, బాషాణములను, భాష్పాణముపగిడి హృదయములను గరఁగించివైచె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నేల ? కటికితాతికిఁ గుసుమకోమలత్వము నొసఁగునది కవిత్వము కాదా ? బ్రహ్మర్షిని ముముక్షుఁవుఁ జేయునది కవనము కాదా? మహర్షిని మునిపుంగవుఁ జేయునది కైత కాదా? క్రూరకిరాతుని వాల్మీకిమునినిం గావించినయది కవిత కాదా? రాముపదమందలి కవితాభావస్పర్శచేఁ గదా పాషాణ మొకటి పావ నగుణశోభిత మైనయహల్య కాఁగలిగెను! సామాన్యకీటకమును ద్విరేఫరాజ మొనరించి, మధురఝుంకృతులఁ బుట్టించునది ప్రణవహృదయమునఁ దొలు కాడు కవితాసుధ కాదా? కారుమొగులును గాంతికవుంగిలిని బంధించి భుసీ దర్పమునఁ జిఱునవ్వులు చల్లునది కైత కాదా? కోయిలగొంతున గణయ తులు నింపి, గీతకళలను జగతిపైఁగురిపించునది కవిత కాదా? పతికరస్పర్శచేఁ బులకితమైన కమలకాంతకంధరమున శిశిరతారహారము నిడి, హాసనశేఖలకు రవిద్యుతులు కలిపి, తన్నువరించిన సుందరహృదయునకుఁ దలఁబ్రాలు వోసి, వాని తలఁపుఁదలఁబ్రాలు తాఁ గొని యలరునది కైత నెలంత కాదా? కడు మొఱకువాని గాళిదాసుఁ గావించినది కవిత కాదా? ఐహికపునర్జీవనమును, హృదయకోమలత్వమును, భావోన్నతియు, ననురాగప్రభావము, నాధ్యాత్మికశక్తియు, మానసికోద్ధారణమును ముక్తిగాక మఱేమి?

కవి తల్లివంటివాఁడు! కటువు లగునత్యములను విజ్ఞానడింభకులకుఁ గఱ పుటకుఁ గవి మెత్నేని పెరవులు రోయును! గోరుముద్దలకుఁ దోడు జననిజాబి ల్లిపాటలను గలుపును! వెన్నముద్దలకు వెన్నెలముద్దలను జేర్చును!! నెయ్యి బువ్వకుఁ దనయెయ్యుఁ గలుపును. దొడ్డవస్తువులకు దోబూచిఁజేయుచును. వీడుచుకుల్లని జోలపాటలం దుఱ్ఱూఁతలూపును...జనయిత్రి హృదయముఁ గల కవి సూక్తిసుధానిధి! కవిశేఖరుని యెడఁద కసుగాయలకడుపుకంటెఁ గోమల మై పవిత్ర మై యుండును! కవిశేఖరుఁడు హృద్య మైనపద్యము! అందంపు టలంకారములందును, మధురోక్తులందును, వింతదోబూచులందును, చిత్రకథ లందును, లాలనపాలనలందును, జాబిలిపాటలందును గలిపి గంభీరసత్యముల నాతఁడు ప్రజలచేఁ దినిపించును! భాషాజాతీయములందేమి, స్వాతంత్ర్యరచన యందేమి యాతితేటసతిక్షన మెట్టిసారస్వతరహస్యములను మనకుఁ దెలుప లేదు? తేనెసోనలు గురిపించిన వెంకటకవి యెట్టియానందలహరిని మనహృద యములపై వర్షింపలేదు? ఇతుఖండము గాని బెండు గా దని వసుకవి మెప్పొ నఁగిన సూరనార్యుని కవిత్వమం దెట్టిమహత్త్వము లేదు? పదపుఁగూటిని బడ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దన్ని, యాత్మగౌరవరక్షణార్థము, స్వతంత్ర్యరక్షణార్థము, మనుష్యత్వరక్షణార్థముఁ గటికిదరిద్రుఁడై, కాసిశాటులే, గుడ్డపేలికలే తనవి గాని చీనిచీనాంబరములును బట్టుపుట్టములు గావని, యనన్యసాధ్యప్రజ్ఞను జూపి, తనధైర్యమును, దనస్థైర్యమును, దనసత్యనిష్ఠను, దనపరాక్రమమును, దనపరార్థచింతను, దనభక్తిని, దనకరుణను, దనయనురాగమును, దనయపూర్వరచనాపదగ్ధతయం దత్యద్భుతముగ గురిపించి, పోతన చేసినబోధన పోతన చూపిన దృష్టాంతము పోతన కావించిన సేవ, పోతన చూపినముక్తి పృథ్వీతలమున నేకవి చూపెను? పోతనయందలి యద్భుతశక్తిని గీర్తింపని యాంధ్రుఁ డెవఁడు? నన్నయకు రాజరాజ కామధేనువు! తిక్కనకు మనుమసిద్ధి మందారము!! శ్రీనాథునకు హేమరాసులు చేతిలోనిదాసులు!!! ఇఁకఁ బోతన కెవ్వఁకల వని వసుకవి యబ్బురపడలేదా? విమలధిషణాధురంధరుఁ డగురాధాకృష్ణుఁడు పోతనను దలఁచి, పోతనభక్తిని మెచ్చి పోతనపద్యములు చదువుట నేనెఱుఁగుదును. తెలుఁగున భాగవతము వ్రాసి తరింపు మని భగవంతుఁడు ప్రత్యక్ష మై తనతోఁ దెలిపెనని పోతన వాకొనెను! భాగవతము పఠించి, పరమభాగవతు లై, ముక్తిఁ గనినవా రెందఱు లేరు? గీతకంటె భారతభాగవతములును, భారతభాగవతముల కంటె గీతయుఁ దనకెక్కుడై, తనజీవనమున కేడుగడలాయె నని మూలవ్యాపండితుఁడు, ముంగల వాకొనుట నేను మఱవలేదు! గీతయందలి కర్మబోధను, గర్తవ్యతత్త్వమును హృదయంగమ మొనరించుకొని, విజయజీవులగుటకు నేఁడు పాశ్చాత్యఖండములం దెఁద తాతురపడుటలేదు? మనసాహిత్యమరందమును జుఱ్ఱిజుఱ్ఱి, మేక్సిములరాది పాశ్చాత్యపండితులు జీవన్ముక్తులు కాలేదా? నమలినమలి, దిగమ్రింగవలయుపోత్తములు కొన్ని కల వని యుఁ బఠనము మనుజుని పరిపూర్ణుఁ జేయు ననియు బేకనుమహాశయుఁడు వాక్రుచ్చెను! మనసాహిత్యము దెనఁకుఁ జూచితి మేని యిట్లు జుఱ్ఱవలయుపంక్తులును, బద్యములును నెన్నేని గలవు! ఇంచుమించుగఁ బ్రపంచ మంతయు నజ్ఞానధ్వాంతమునమునిఁగియుండఁ దన విజ్ఞానద్యుతులచే దిక్తామినులకు మిఱుమిట్లు గొలిపి, తనయామ్నాయధ్వానములచే బ్రహ్మాండమును బ్రతిధ్వనింపఁ జేసిన భారతసారస్వతము నాఁడు బ్రహ్మమహాశయుని, నేఁడు మేక్‌డొనాల్డ్‌ను (Vide. Edmund Burke's Speech on the Impeachment of Warren Hastings and Ramsay Macdonald's Speech at the First Round Table Conference,)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నాఁడును నేఁడును బల్వురు పాశ్చాత్యులచే పరమప్రమోదసంభరితస్వాంతులఁ జేసి యెందఱెందఱికి ముక్తిపథమునుఁజూపలేదు? శంకర, రామానుజ, మాధ్వాచార్య, మధ్వాచార్యులు తమయద్భుతరచనలచే నెందఱి కాధ్యాత్మికశక్తి నొసంగలేదు? ఆంధ్రులం దవతారమూర్తి యైన త్యాగరాయ లెందఱికి ముక్తి మార్గము చూపలేదు? పామరులు పాడుకొను పాటలు పట్టిగాలిపాటలు కానని చెప్పనేల?

సారస్వతము శైవలినివంటిది. ఒక్కతీరున నొక్కయెడనే నిలిచినచో, నది ప్రజాళి కెట్టి యుపకృతి నొసఁగఁజాలదు. కాలవాహినితో సారస్వతఝరి పాఱిననాఁడే యది పరిపూర్ణత్వ పయోధిని జేరఁజాలును! కాళులు ముందులకు జరుగుతఱిఁ దల వెనుకకు మిఱుచుకొను చేటిపాడి? అన్నియుద్యమములందు ముందంజ వేయు నాంధ్రులు సాహిత్యోద్యమమున నింకను వెనుకాడియే యుండుట మిపాడికరము. వడివడిగ జరుగు కాలచరణములచిహ్నము లింకను మనసారస్వతమున నంకితము కాలేదు. సంఘజీవము, నేఁడు సారస్వత ఝరీమతల్లికి జీవవేగమును, భావపూరమును నొసఁగు నాశిక యాయెను! జీవనమును సాహిత్యమును నవిచ్ఛిన్న మైనవి. సంఘమందు గోచరించు సంస్కరణములనువింతలును, సారస్వతదర్పణమునఁ బ్రతిఫలించిననాఁడేయందుఁ గ్రొత్త తళ్కులు నృత్యమొనరించును. గమనిక లేనిధని. మాధ్యకంకిలమయమై, జగుప్సాగర్భితమై యుండును! ప్రపంచమందుఁ బ్రతీతి వడసిన సాహిత్యములు విశాలభావవీచికావిలసితములై గాంగనిర్ఝరసదృగ్ధారాళవేగముననొప్పుచున్నవి. ఆంగ్లసాహిత్యమును బరికింపుఁడు.—అన్ని దేశములు, నన్ని కాలములు, నిరువదా అక్షరరములందు ఛాయాప్రతిమలట్లు గోచరించుచున్నవి! ఇతరభావలందలి చిత్రములను, బదములను, భావములను తనవి చేసికొనుట కాంగ్లసారస్వతము సంశయింపలేదు! ఒండుచోటులనుండి నుమ్ము దెచ్చి పేక్సిపియరు దానిని రంగారు బంగారుపూడి చేసెను! గంభీరభావవిలసిత మై, సర్వాంగసుందరమై సృష్టికర్త యట్లు నే డాంగ్లము సర్వాంతర్యామియై, సర్వశక్తిమంతమై యున్నది! తన్నారులు చూడరా దనియు, నంటఁగూడ దనియుఁబలికి, మకిలిమడియందు వెలి వెట్టికొనియుండుచో నే డాంగ్లసారస్వతము, పేక్సిపియరును గనినసారస్వతము, కవిరవులం గనిన సారస్వతము, ప్రపంచసాహిత్యములం దగ్రగణ్యమై జగజ్జేగీయమానమై యెట్లు భాసిల్లఁగలదు? వేరు గాని, రూపుగాని, యూరుగాని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లేక, మైమెక్సింగుపాటలలో నిముకుకొని యున్నవంగసాహిత్యము సుమా రేఁబదివత్సరములలో భారతభాషలందు మిన్న యనిపించుకొని ఖండాంతర విశ్వవిద్యాలయములందు బఠనీయ మగుటకును, ఏసు గాని బుద్ధుఁడు గాని పుట్టకమున్న ఇలియడ్ గాని బ్యూవుల్ఫ్ గాని గోచరింపకమున్న, నేఁడు ప్రజ్ఞానిధుల మని ఘట్టీఁగువారితాతముత్తాత లడవులం దాకలములు మెక్కు చుండ, నమ్మృతప్రభావిలసితమై రాజసభలం దేమి, ఋష్యాశ్రమములం దేమి మధురమంజులనిస్వనముల నాలాపితమై, గంభీరభాషణములఁ బ్రతిధ్వనితమై, చరిత్రాంశములును, నితిహాసవిషయములును నటుండ నవగ్రహముల జోజో పాటలను, బృథ్వీకాంతజాతకచక్రమును భారతభూమిముం దంతటను శిలా శాసనములందుఁ జూపి శతాబ్దములకును, సహస్రాబ్దములకును మిఱుమిట్లు గొలిపి, యిటీవలఁ బాశ్చాత్యులచేఁ బ్రాచ్యులాటి నని ప్రసిద్ధినందిన ఆంధ్ర మాంధ్రావని కవ్వల నొక్కయంగుల మైనను జరుగకుంకుటకుఁ గారణ మేమి? నాకుఁ దల్లిమాటగాని వంగభాషయందుఁ గలిసిపోయిన యాంగ్లపదములను నన్యభాషాశబ్దముల నెన్నేని చూపఁగలను, కాని, జననిస్తన్యముతో ననుఁ బొచ్చి యుగ్గుఁబాలయందును, గలహాన్నమందును గలిసి, నారక్త మై, నాప లలమై, నాప్రాణ మై, చెలికారమందును, మమకారమందును, జెండాట లందును జెడుగుడులందును నుబ్బొంగి, యన్యరాష్ట్రీములయందు సహితము ప్రథమపూజ్య మైననాయాంధ్రసారస్వతమునఁ జూపుటకుఁ దడవులాడుచుంటి ని. ననుఁ గన్నతల్లి నాకు ముత్తవ్వ వలెఁ దోఁచి నన్ను సిగ్గిలఁ జేయుచున్నది! సంఘజీవన మట్లు, సారస్వత మెన్నఁడును గ్రొత్తసోయగమున నలరారు టొవ్వ గాని ముప్ప గాదు! గ్రీకుసంఘమును, గ్రీకుభాషయును నవనవో న్మేష మ్ములై తనరుటకుఁ గారణ మేమి? (Vide. "Plato's Republic") త్రుప్పు పట్టిన పద్ధతులందు తమబొందెలను బొండసీళ్ళతోఁ గొట్టి, మీఁగడతో ముంతమడ్డిని గూడ దిగమ్రింగి, పూలమోపులతోఁ గూడ తూలగుట్టను పైఁబడవైచికొని యడుగువెట్టఁజాలక మూల్గుచు పగర్చుచునుండు కవులును, జరామరణములను "దూ! దూ!!"యను సాహిత్యములును నెంతకాలము జీవించును? జాతిమతభేదములును, నంటరానితనమును, స్వీయకాంక్ష పరద్వే షములును సాహిత్యపుఁగుత్తుకకు విచ్చుకత్తులు! యుక్తాయుక్తములను విమ ర్శించి, యన్యభాషలందలి చిత్రములను భ్రాతృభావమునఁ గొని, తనవి గావిం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చుకొని, తనస్వాతంత్ర్యమును దాను వృద్ధిఁజేసికొనుటకుఁ బ్రతిసారస్వతమున కును హక్కుకలదు! తనతనయులచేతులందుఁ దనసేవకులకరములందుఁ దాను ముక్తిపడియని సారస్వత మొరుల కెట్లు ముక్తిదాయిని కాఁజాలును ?

దేశపరిస్థితులందలి మార్పులును, గాలపరిస్థితులందలి పరివర్తనములును ప్రతియుగమందును ప్రతిఖండమందును గోచరించుచునే యుండును. ప్రకృతిసౌందర్యమును, కళానైపుణ్యమును, భావసౌష్ఠవమును, గానమాధుర్యమును, మహోన్నతాదర్శములును నొక్కరిసొమ్ములు కావు! కాళిదాసషేక్స్పియరులు కవితామాతకడుపునఁ బుట్టినకవలలు; రవీంద్రరోలండు లన్నదమ్ములు. వీరి కేజాతియు లేదు— వీరన్నిజాతులకుఁ జెందినవారు! మనసంస్కృతమును దమసంస్కృత మొనరించుకొనిన జర్మను లెందఱు లేరు? మనపాళీప్రాకృతము లను, దమప్రాకృతపాళీలఁ గావించుకొనిన బర్మీయులును సింహళవాసులును టిబెటనులును జపానీయులును చైనీయులు నెందఱు లేరు? ఆంగ్లమును దమ సొమ్ముఁ జేసికొనిన (వీరియాంధ్రాభిమానము సుడిగుండమునఁ బడినదే యందురా?) ఆంధ్రు లెందఱు లేరు? బ్రౌనుదొరకుఁ దెలుఁగుగోలయే లనియు, రవీంద్రరాధాకృష్ణుల కింగ్లీషుఘోషయే యనియు వాకొని దురభిమానము మూతిముడుచుచో బ్రౌను తెల్గులమన్ననల నందుటకును, రవీంద్రరాధాకృష్ణులును భారతజనయిత్రియు నేఁడు పశ్చిమఖండముల జోహారులనందుటకును నవకాశ మెట్లుండును? సర్వజనసౌహార్దమును, సకలరాష్ట్రభ్రాతృత్వమును, సర్వమానవసంశ్లేషభావమును సారస్వతమువలననే చెకుఱును! ఈసంశ్లేషభావ, మీసౌహృద్య, మీభ్రాతృత్వము చెడిననాఁడే నేటి విప్లవమును, నేటి దురంతమును, నేటిదారాత్యమును, నేటిదుఃఖమును రవికాంతులు తోఁచి నంతఁ బలాయన మగుకాఱుచీఁకటులట్లు పటాపంచలై, ప్రపంచమును శాంతి యుత, సౌఖ్యయుత, సత్యయుతానందయుతధామముఁ గావించివెచును! సచ్చి దానందము (సత్ + చిత్ + ఆనందము) విరాజిల్లిననాఁడే మానవుఁడును, మానవలోకమును ముక్తినందుదు రని తొలుతనే వాకొనియుంటిని. ఆదర్శము లం దాదర్శ మైన యీయాదర్శమును, ఉన్నతాశయములందు మహోన్నత మైన యీయాశయమును నేఁడుగాకున్న ఱేపైనఁ గరస్థలామలకముఁ గావిం చునది "సారస్వత మని" నాయాశ!

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్రభాష-వర్తమానార్థక చువర్ణము.

—: కోరాడ రామకృష్ణయ్యగారు, ఎం. ఏ, చెన్నపురము. :—

ఆంధ్రభాషలో వచ్చుచున్నాఁడు, చేయుచున్నాను మొదలగు క్రియా రూపముల నిష్పత్తిక్రమమును గూర్చి విచారింపఁ దొడంగినపుడు, వానిలోఁ గనఁబడుచున్న 'చు' అనుచానిని వర్తమానార్థక ప్రత్యయ మని చెప్పుట సామాన్యముగా నాంధ్ర వ్యాకరణపద్ధతి యై యున్న దని చెప్పవచ్చును, గాని, బాలవ్యాకరణమున వర్తమానకాలరూపప్రక్రియను సాధించునందర్భమున వర్తమానమున లట్లగు ననియు నీలట్లు పరమగునపు డుదంతంబునకు ఉ అను నది యనుబంధం బగు నని యు, నీయనుబంధము పరం బగునపుడు మరల ధాతువునకు 'చు' వర్ణకంబు-లేదా ప్రత్యయంబు వచ్చు ననియు విధించెనే గాని, ధాతువుపైఁ జేర్చఁబడిన యీచువర్ణమియొక్క గాని ఉన్నానుబంధము యొక్క గాని ప్రయోజనము- లేదా శక్తి యేమి యనువిషయమును గూర్చి యేమి యుఁ జెప్పఁబడి యుండలేదు. అనఁగా, వర్తమానార్థద్యోతకత్వము, ఉన్నానుబంధములో నున్నదా, చువర్ణములో నున్నదా- అనువిషయ మేమాత్రము సూచింపఁబడలేదు. కాని సంస్కృతవ్యాకరణపద్ధతి నంతను, అనఁగా, ధాత్వధికారమును, లట్లు, లిట్లు, లూట్ మొదలగు లకారపరిభాష నంతను గూడ నాంధ్రులు భాషావ్యాకరణములోనికి దింపివేసిన వైయాకరణు లొకవిధముగా దీనికి సమాధానము చెప్పెదరు. చువర్ణకము గాని ఉన్నానుబంధము గాని వర్తమానార్థకము కానే కా దని వారు సమర్థింప యత్నింతురు. కావుననే వర్తమానార్థమున, చువర్ణము గాని ఉన్న యనునది గాని వచ్చునని చెప్పక "వర్తమానార్థమున లట్లగు" నని సూత్రించి, దానికి వర్తమానక్రియావృత్తేర్ధాతోః లట్ స్యాత్" అనువృత్తి కనుకూలముగా "వర్తమానక్రియావృత్తి యగుధాతువునకు లడ్వర్ణకం బగు' నని వ్యాఖ్యానం బొనరించినారు. ధాతువు వర్తమానక్రియావృత్తి యగుట యనఁగా నేమి, యను ప్రశ్నము కలుగ దానికి సంస్కృతవైయాకరణుల సిద్ధాంతమునే సమాధానముగాఁ జెప్పుదురు. ఆసిద్ధాంతం బిది-జాతివ్యక్తిలింగసంఖ్యాకారకంబు లనునవి ప్రాతిపదికమునకే యర్థంబులు, ప్రథమాదివిభక్తు లాయర్థమును స్ఫుటీకరించును. అగ్నికి సహజంబులైన దహనప్రకాశశక్తులను బ్రకటింపఁజేయుటలో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శుష్కేంధనంబు సాధనం బైనట్లే యీవిభక్తిప్రత్యయములు కేవల సాధనమాత్ర ములే గాని స్వతంత్రశక్తి కలవి కావు; ఈరీతిగనే, క్రియాత్వ క్రియాసంఖ్యా కాలకారకాక్షేపకం బగుపంచకంబు ధాతువునకే యర్థంబులు గాని లకారము లకు స్వతంత్రశక్తి లేదు. ఆధాత్వర్థపంచకమును స్ఫుటీకరించుటలో లడాది ప్రత్యయాబులు కేవలసాధనసూచకములు, కావున వర్తమానకాలికవదాఖ్యంబు నందలి క్రియను దెలియఁజేయుధాతువునకు లట్‌ప్రత్యయం బగుచున్నది గాని లట్‌ప్రత్యయమునకు వర్తమానకాలము వాచ్యముకాదు.—ఈఁజొంకతిరుగుడు వాద మంతయు విభక్తిప్రత్యయముల మూలస్వరూపమును మూలార్థము నన్వే షించి తెలిసికొనుట కేసూత్రము కొఱకుఁబడని సంస్కృతభాష కన్వయించిన నన్వయింపవచ్చును గాని, సంస్కృతముపలె సంపూర్ణప్రత్యయావస్థను బొం దక చాలవఱకు సంశ్లిష్టపదరూపత్వము నింకను నిలుపుకొని యున్న దక్షిణ హిందూదేశభాషలవిషయమునఁ జెప్పు చేమియు సహుంజనముగఁ గనఁబడదు. ఆభాషలోని, తిప్, తస్సులకుఁ గాని వికరణప్రత్యయములకుఁ గాని యర్థ మేమియుఁ దెలియకపోవుటచే, లట్ లిట్ లనుసంకేతముల నేర్పఱుచుకొని, ఈసంకేతమునకు వాస్తవముగా నర్థ మేమియు లేనేలేదు గనుక, వర్తమా నాది కాలములు, సంఖ్యాదులు ధాతువులోనే యున్నవి. తిప్, తస్సులు కేవల ద్యోతకము లని యాభాషాశాస్త్రకారులు చెప్పుకొనవలసివచ్చినది. లేనిచో తిప్, తస్, శివ్, ష్ణా వీని కర్థమేమి యనుప్రశ్న వెంటనే కలుగును గదా, దాని వారించుట కాపన్నాగము వారు పన్నిరి. "అంధేనైవ నీయమానా యథాం ధాঃ" అన్నట్లు సంస్కృతభాషాశాస్త్రకారులు పోయినత్రోవనే కన్నులుమూసి కొని వీరును బోవుటచే లట్లు లిట్లు అను ననవసరసంకేతములను గల్పించుట యే గాక "వచ్చుచున్నాను" అనుదానిలో వర్తమానద్యోతక మగు భాగ మేదో కనిపెట్టలేని స్థితిలోఁ బడవలసినవా రైనారు. కావుననె 'వసతి ధాత్వర్థకమైన 'ఉండు' ధాతువునుండి యేర్పడిన 'ఉన్న' అను క్రియావిశేష ణము స్వయముగా నర్థము లేని లట్లు కంతకంటె నర్థవిహీన మగు ననుబంధ మాత్రముగా వారిచే గ్రహింపఁబడవలసివచ్చినది. చువర్ణకము నర్థము తెలి యని ప్రత్యయముగా గ్రహించిన గ్రహించిరిగాక, 'ఉన్న' అనుదానిని గూడ నర్థము తెలియని యనుబంధ మనుట యుక్తముగా లేదు. వసత్యర్థక మగు 'ఉండు' ధాతువునుండి యేర్పడిన 'ఉన్న' అనుదానికి వర్తమానమే యర్థము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కదా. కావున "చేయుచున్నాను" అనుదానిలోని 'ఉన్న' అనునది వర్తమానకాలమును సూచించుచున్న దని చెప్పవలసియుండును. ఇట్లు 'ఉన్న' అనునదేవర్తమానచిహ్న మని చెప్పవలసియున్నచో 'చు'వర్ణకముయొక్క ప్రయోజనం బేమి యను ప్రశ్న కలుగకమానదు. సామాన్యముగా చువర్ణము వర్తమానార్థకచిహ్న మని చెప్పఁబడుచున్నది. వైయాకరణులు కూడ, ముఖ్యముగా బాలవ్యాకరణమున సంధిపరిచ్ఛేదమునో, ప్రథమేతరవిభక్తి శకారాదిచువర్ణాదిసూత్రమునుబట్టి 'చు'వర్ణమును శకారకముగా గ్రహించియుండినట్లు నిశ్చయం బగుచునే యున్నది. కావున వైయాకరణులు 'చు'వర్ణమునే నవర్తమానచిహ్న ముగా గ్రహించినారు కాని 'ఉన్న' అనుదానిని కాదు. ఈకారణముచే నవర్తమానార్థకచిహ్న మేది? 'చు' అనునదా' 'ఉన్న' అనునదా యనుసందేహము కలుగకమానదు.

కేవలముపాణినీయశిక్షా ననుసరించి యీభాషను వ్యాకరించి సూత్రములుగనో కారికలుగనో లక్షణము చెప్పిన యీవైయాకరణులను విడిచి పూర్వకాలమున నాంధ్రభాషాలక్షణ మాంధ్రమునసే చెప్పిన కేతనవైవ్యాదు లీవిషయ మేమి చెప్పిరో యని పరిశీలించినను నీసందేహము తీరకయే మఱింత చిక్కులోఁ బడునట్లున్నది. ఏలయనఁగా వారి వ్యాకరణములలో నీచువర్ణముయొక్క గాని ఉన్నానుబంధముయొక్క గాని ప్రసక్తియే లేదు. చేయుచున్నాఁడు, అనువర్తమానార్థకరూపమునే వారు గ్రహించినట్లు లేదు. కావున నాహూపముయొక్క నిష్పత్తి క్రమమును జెప్పనావశ్యకతయు వారికిఁ గలుగ లేదు. దీనినిబట్టి యీ'చున్న'తోఁ గూడిన వర్తమానార్థకరూపము వారికాలమునఁ బ్రచారములోనికి రా లే దనియో, వచ్చినను శిష్టవ్యవహారములోనిదిగాఁ బరిగణింపఁబడకపోవుటచే దానిని సాధింప వారు గ్రహింపలే దనియో తలంపవలసియున్నది. ఇఁక, కేతన నవర్తమానార్థకచిహ్నము "ఎన్" అని చెప్పియున్నాఁడు. దానిపై "డును దరు లొరులకు నెదిరికిఁ, దనరంగాడు, దవు, దరులు, తనకుదను, దము, జనునేకబహువచనములు, మనునన్నిభ క్రియల వర్తమానార్థములఁ". అని చెప్పినాఁడు. దీనినిబట్టి 'ఎన్' అనునది వర్తమానార్థకచిహ్నముపై 'డును' 'దరు' మొదలగు సర్వనామచిహ్నములఁ జేర్చినచో వర్తమానకాలక్రియ లేర్పడుచున్న వని తెలియుచున్నది. నేను, మేము, మొదలగు సర్వనామశబ్దముల యవశిష్టభాగములును, 'ము' 'వు' 'ము' అను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నవియే కావలసియుండఁగా, కేతన వీనికిఁ బూర్వమున నొకదకారమును జేర్చు టనుబట్టి యీకాలవాచక క్రియారూపములలో మూలధాతు వేది? కాల చిహ్న మేది, సర్వనామప్రత్యయ మేది, యనువిషయమును నరిగా నీతఁడు విమర్శించిన ట్లగపడదు. కాని కాలచిహ్నములను మాత్ర మీతఁడు విడఁదీసి యిట్లు తెలిపియున్నాఁడు.

ఇన్నగు * భూతార్థమునెడ, నెన్నగు వర్తించునర్థ మెఱుఁగఁబలుకుచో
నున్నగు భవిష్యదర్థము, నున్నంగాఁ బలుకుచోట నూతనదండీ.

ఇట్లు, 'ఇ'కారము భూతకాలమునకును, ఎకారము వర్తమానమునకును, ఉకా రము భవిష్యత్తునకుఁ జిహ్నము లని కేతన తలంచెను ఇఁక, పెద్దన కాలచిహ్న మేది ప్రత్యయ మేది యనువిషయమునే యెత్తుకొనక-

తెలుఁగు క్రియాపదములకును, దలకొను ధాతుప్రభవ జనపదవ్యవహా
రోక్తులకానవానిఁ బేర్కొన,వలదుప్రయోగములఁదెలియవలయుఁదెలుపుదుఁ.

అని యీక్రియాపదముల నిప్పట్టిక్రమమును దెలుప సాధ్యముకాదు ప్రయోగమునుబట్టి రూపములను దెలిసికొనవలసినదే యని చెప్పుచు, "వర్త మానార్థమునఁ, బ్రథమపురుషంబునకు నేకవచనబహువచనంబులందు నెడి నెదరులును, మధ్యమపురుషంబున కెదవెదరులును, నుత్తమపురుషంబున కెదనెదములును గ్రమంబున నాదేశంబు లయ్యె" నని-అడిగెడి, నడిగెద రనఁ గా యని, రూపముల నుదాహరించినాఁడు. భవిష్యదర్థంబున 'ఉఁ' అగు నని కేతనయు, ఉరుదురు మొద లగునవి యగు నని పెద్దనయుఁ జెప్పి, "చేయుఁ, జేయుదు రనఁగాఁ, జేయుదు చేయుదురు మీరు చిత్తం బలరం, జేయుదుఁ జేయుదు మనఁగా, నాయతముగ నిది భవిష్యదర్థముఁ జెప్పున్" అని యుదా హరణములు నిచ్చినాఁడు. ఈ అరిగెదను, ఆరుగుదును, అనురూపములు వర్త మానభవిష్యదర్థకములుగా వీరిచే గ్రహింపఁబడినను, సామాన్యవ్యవహార మున నివి యొక్కకాలమును నిర్దుష్టంగాఁ బూపునవి గాకుండుటచేఁ దరువాతి వైయాకరణులచే నిని తద్ధర్మార్థకము లనఁబడుట తటస్థించినయది. ఈభాషలో, తొలివ్యాకరణములు రచింపఁబడునాఁటి కివి ప్రత్యేకకాలములను సూచించు వి గానే తలంపఁబడుచుండినను, ఈకాలభేదము భూతకాలికరూపముల విష యమునన్నే స్పష్టముగాఁ గనఁబడుచుండెను, గాని, తక్కినవాని విషయమున

* ఎన్నఁగ-పా.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నంతగా లేదు. అనఁగా- భూతకాలమును సూచించుటకుఁ బ్రత్యేకరూపము లేర్పడియుండ, వర్తమానభవిష్యత్కాలముల కట్టి యేర్పాటు నిష్కర్షగా నున్న ట్లగపడ దనుట. అడిగెను- అడిగితిని, అనునవి భూతకాలికరూపములే కాని అడిగెదను- అడుగుదును అనునవి వర్తమాన భవిష్యత్తులకు రెంటికిని వర్తించు నవై యున్నవి. ఒకప్పు డివి భూతమును గూడ సూచించియుండును, కావుననే యివి తద్ధర్మార్థకము లనుట పొసఁగుచున్నది. చేయుదును అనున దొకప్పుడు కాలభేదము లేక ప్రయోగింపఁబడుటంజేసి, త్రికాలవాచి యని కాని తద్ధర్మార్థకరూపం బని కాని యెట్లు చెప్పఁదగుచున్నదో, యట్లె "చేసితిని" అనురూపమునుగూర్చి మనము చెప్పలేము గదా- కావున నొకకాలమునఁ "జేయుదును" అను తద్ధర్మార్థకరూపమే త్రికాలములందును వ్యవహరింపఁబడియుండ మఱి కొంతకాలమునకు భూతక్రియను భాషలో సువ్యక్తము చేయవలసిన యగత్యము కలిగినపుడు 'చేసితిని' అనురూపము నీభాషను వ్యవహరించిన వారు కల్పించియుందు రని తలంపవచ్చును గదా! అప్పుడు, ప్రత్యేకముగా భూతమునకు 'చేసితిని' అనురూపమును, కాలనియమము లేకుండ, అనఁగా, తద్ధర్మార్థకముగ "చేయుదును" అనునదియు వ్యవహారమున నుండి యుండును. భూతమునకుఁ బ్రత్యేకరూపము భాషలో నేర్పడినపిదప, తద్ధర్మార్థకరూపము నకు భూతకాలమునందు వ్యవహారము తగ్గి, యిదివర్తమానభవిష్యత్తులయందే ప్రయోగింపఁబడుట తటస్థించు ననుట సంభావ్యమె గదా! ఆకారణముచేతనే 'చేయుదును'అనునది వర్తమానభవిష్యత్తులను రెంటిని సూచించుచునే యున్నది. బాలవ్యాకరణకర్తయు,"తద్ధర్మాదులందు లాట్లగు"నను సూత్రము చెప్పి, తచ్ఛీల, సంభావనా, సంప్రశ్న, సాతత్య, వర్తమాన, భావ్యాశీరాదులు ఆది పద గ్రాహ్యము' లని వ్యాఖ్యానముచేసినాఁడు. తద్ధర్మార్థకము లనఁబడు నీరూపము లు వర్తమాన భావ్యాశీరాదులందేగాకవచ్యర్థంబుల కొకానొకచో భూతంబున లాట్లు గానంబడియెడును. అని దీనికి భూతమునను వ్యవహారముకల దని వ్యక్తముచేసినాఁడు. "ఆత్మమోక్షావలంబి యైన, ధర్మముత్తమమండ్రు తత్త్వజ్ఞులధిప" (భార-శాంతి.4 ఆ); పౌరుషఁబు చూపె ఫలమండ్రు కొందఱు, అను నీమొదల గు నుదాహరణంబుల నిచ్చి 'అండ్రు'ఇత్యాది లాట్ప్రత్యయాంతంబులకు 'అనిరి' అని భూతకాల మర్థము, అని గుప్తార్థప్రకాశికాకారుఁడు దీనియర్థము నింకను ప్రకాశింపఁ జేసెను. ఇట్లు దుగాగమరూపములు కాలత్రయమందును వ్యవహా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రింపఁబడుచున్నట్ల వ్యక్తమగుచుండ, ఎదగాగమరూపములు తద్ధర్మార్థకములే యని చెప్పఁబడినను, భూతమునందు మాత్రము ప్రాచీనకాలమునఁ బ్రయోగింప బడిన ట్లగపడదు. వెనుకటికాలమున దీనికి వర్తమానఁబుననే ప్రయోగ ప్రాచుర్యము కల దని చెప్పనగును. భావికాలమునను చేయునును, చేసుదును, చేస్తును, మొదలగు "ఉదు"రూపములకున్న ప్రచారము, ఎదరూపమున కున్న ట్లగపడదు. కావుననే తరువాతి వైయాకరణులు 'ఎద' రూపమును గూడ, తద్ధర్మార్థకములలోఁ జేర్చినను, కేతనవెద్దనలు, దీనిని నర్తమానార్థక మనియే చెప్పియుండిరి.

కాఁగా ఉనురూప మొకటి మూఁడు కాలములందు వ్యవహరింపఁబడున దుండఁగా 'ఎదు'రూప మెట్లు భాషలో బయలుదేఱినది, అనునది తరువాతిప్రశ్న. 'ఇతు' రూపము భూతకాలరూపముగ నేర్పడిన తరువాత 'ఉదు' రూపము తక్కిన రెండు కాలములను సూచించుచుండె నని కదా తలంచితిమి. కావున 'ఉదు' రూపము చేసితు, చేసితిని, అను భూతకాలికరూపముకంటె నీభాషలోఁ బ్రాచీనం బగురూప మని నామనవి. ఏల యనఁగా:- నిది త్రికాల వాచి. ఇంతియ కాక తమిళమునందలి " శెయ్యుంపు " అను ప్రాచీనరూపము తో నభిన్నము. కన్నడమునందలి కాలభేదమును సూచింపని "గుం" ప్రత్యయమును ఈ"గుందు" అనుదాని యవశిష్టరూపమే. భవిష్యద్వర్తమానముల కొక్కరూపమునే వ్యవహరించుటలోఁగలచిక్కును దొలఁగించుకొనుటకుఁగా వర్తమానమున 'నెద'రూప మొకటి ప్రాచీనులు కల్పించి వ్యవహరించి రనుటలో వింత యేమి యు లేదు. కన్నడభాషలోఁ గూడ నిట్లె 'చేయుదును' అనుదానితో సమాన మగు 'మాడుత్తేనె' అనురూప మొకటి తద్ధర్మార్థక మనియే చెప్పఁదగిన దుండఁగా, నదియే సామాన్యవ్యవహారమున వర్తమానమునఁ గూడ వాడుకొనఁబడుచుండఁగా, నొకప్పుడు దీనికి భావ్యర్థము కూడఁ గలుగు నను తలంపుతోఁ గావలయు, ప్రాచీనకన్నడులు "మాడిదపం" అనునొకప్రత్యేకవర్తమానకాలరూపమును గల్పించుకొనినారు. ఈరూపము ప్రాచీన మైన గ్రాంథిక రూపముగా నిప్పుడు కనఁబడుచున్నను, దరువాతి హొసగన్నడమున, మధ్యకాలపు శైవవాఙ్మయమున విశేషముగాఁ బ్రయోగింపఁబడియుండిన "మాడుత్తేనె" అనురూపము కూడ పైదానితో వ్యవహారమున సమకాలికమె యని కాని యంతకంటెఁ బ్రాచీనమే యని కాని చెప్పక తీరదు. కన్నడమునందలి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

'మాడిదపం' రూపమువంటిదె మన వర్తమానకాలిక 'చేసెదను' అను 'ఎద' తోఁగూడిన రూప మని నాతలంపు భాషలో 'ఎద' రూపమునకుఁ బ్రచార మెక్కు డగుటంబట్టి కాఁబోలును, 'మాడుత్తేనె' అను రూపము కన్నడమునందువలెనే, చేయుదును, చేసుతును, చేసుతాను, చేస్తును, చేస్తాను, అనునవి తెలుఁగునకు వర్తమానరూపములై వ్యవహరింపఁబడుచువచ్చినవి. ఇక్కడ మఱియొకవిశేషము గమనింపవలసియున్నది ప్రాచీనకన్నడమున వర్తమానార్థకరూపము 'మాడిదపం' అనునదే యైయున్నను, దీనినుండి యేర్పడిన క్రియాజన్యవిశేషణ మగపడుటలేదు. ఆప్రాచీనభాషలోఁగూడ వర్తమానకాలిక క్రియాజన్యవిశేషణము 'మాడుత్తు' అనునదే. అనఁగా హొసగన్నడములో వర్తమానార్థకమైన, లేదా, ఆకాలమున వ్యావహారికరూపముగా గ్రహింపఁబడిన 'మాడుత్తేనే' అనుదానికి సంబంధించినదే. ఈకారణముచేతనే 'మాడిదపం' అనునది సుధ్యవచ్చిన కృతకరూప మనియు, 'మాడుత్తు' అనుదానినుండి యేర్పడినదే ప్రాచీనకాలమునుండి వ్యవహారమందుండిన దనియుఁ దలంపనగును. అట్లే కానిచో 'మాడుత్తేనే' అనుదానికి సంబంధించిన 'మాడుత్తు' అనుక్రియావిశేషణమువలెనే 'మాడిదపం' అనురూపమునుండి యేర్పడిన, లేదా, దానికి సంబంధించిన యొకవిశేషణరూప ముండవలసినదే గదా. అది లేదు- సరి గదా- అర్వాచీనం బగు హొసగన్నడరూపముగాఁ దలంపంబడుచున్న 'మాడుత్తేనే' అనుదానికి సంబంధించిన "మాడుత్తు" అనునదే ప్రాచీనభాషలోఁ గూడ వర్తమానార్థకవిశేషణమై యున్నది. అనఁగా 'మాడిదపం' అనునది వైయాకరణులు గ్రహించినవర్తమానార్థకరూపము. 'మాడుత్తేనే' అనునది దానితో సమకాలమందే వ్యవహారమందుండెడిది గాని గ్రాంథికభాషాప్రయోగగౌరవము దానికి రాలేదు. కాని 'మాడుత్తు' అను దీని న్యూనరూపము మాత్ర మాకాలమునసే గ్రాంథికగౌరవమును బడసి వర్తమానక్రియాన్యూనరూపముగా నంగీకరింపఁబడినది యని తలంపఁదగియున్నది.

ఇది నే నెందుకుఁ జూపితి ననఁగా- ఈస్థితియే తెలుఁగున కన్వయించినచోఁ జక్కఁగా సరిపోవుచున్న దని తెలుపుటకే. మాడిదపం అనుదానినుండి యేర్పడిన శత్రర్థకరూపము కన్నడమున నగపడనట్లే, 'చేసెదను' అనుదానికి సంబంధించిన శత్రర్థకరూపము తెలుఁగునను గనఁబడదు. ప్రాచీనభాషలో, అనఁగా వాలగన్నడములో 'మాడుత్తేనే' అనునది క్రియారూపముగా వై

 CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యాకరణులచే గ్రహింపఁబడనట్లే, 'చేస్తున్నాను'- చేయుచున్నాను- అనునది వర్తమానక్రియారూపముగాఁ బ్రాచీనాంధ్రవ్యాకరణమును దెలుఁగులో వ్రాసిన కేతనపెద్దనలచే గ్రహింపఁబడలేదు. కాని యాకాలమునఁ బ్రయోగింపఁబడిన శత్రర్థకరూపముమాత్రము 'చేయుచున్నాను' అనుదానికి సంబంధించిన 'చేయుచు' అను 'చు'వర్ణాంతరూపమే. 'చేసెఁ' అను మఱియొక విశేషణరూపము-ఇప్పుడు తద్ధర్మార్థక మనఁబడునది యుండిన నుండుఁగాక- ఇది "చేసెదను"అను 'ఎద'రూపముతో సాజాత్యసంబంధము కలదని చెప్పుటకు వీలుకలఁగఁబడదు. 'చు' వర్ణాంతరూపములు భారతకవులచేతను విశేషముగానే వాడంబడినవి. "అఱచుచుం బఱతెంచి"-అన్వేషించుచుం జని" (ఆది-౪-ఆ-౪౩-౪౬) "నిమంచితదక్షిణలిచ్చి తన్నుచుం జేయుచునుండె" 'తక్షకుఁ డీకుండలము లపేక్షించుచునుండు వాఁడభేద్యబలుఁడు' "తంతు సంతానంబు ననువయించుచున్నవారి" ఈమొదలగు ననేకసందర్భములలో 'చు' వర్ణాంతరూపము వర్తమాననూన్యానముగనో, లేదా 'ఉన్న'అనుదానితోఁ జేర్పఁబడి వర్తమానవిశేషణముగనో ప్రయోగింపఁబడుచుండిన ట్లగపడుచుండెనేగాని "చేయుచున్నాఁడు, చేయుచున్నది" అనురీతిగా సంపూర్ణక్రియారూపము వాడుకలోఁ బడిన ట్లగపడదు. "ఇది మనకేర్పడుచున్నది" అనుదానివంటి క్రియారూపములు నన్నయభాగమునఁ గాక తిక్కనాదులలో సయితము నల్పసంఖ్యాకములే యైయున్నవి. ఇచ్చట నైనను వారిదృష్టిలో, ఏర్పడుచు + ఉన్నది-అని 'ఉన్నది' అను శబ్దమే క్రియగా గ్రహింపఁబడియుండవచ్చును- అనఁగా- 'చు'వర్ణాంతము వర్తమాననూన్యరూపముగనే కాని సంపూర్ణక్రియారూపముగ వారిచే నింకను గ్రహింపఁబడిన ట్లగపడదు.

కేతన పెద్దనలును నిట్టి చువర్ణాంతశబ్దములను వాడియున్నారు. "నెఱయఁగ నూఁదుచుఁ దేలుచు,నొఱపై యిరుదెఱఁగుఁ జెల్లుచుండుం గృతులన్" అని కేతన యూఁదుచు, తేలుచు ననియే కాక, "చెల్లుచుండున్" అని 'ఉండు' శబ్దముతోఁగూడఁ జేర్చి ప్రయోగించినాఁడు ఇఁకఁ బెద్దన "అగుచునున్నకర్తయగు వర్తమానఁబు" అని వర్తమానకాలలక్షణమును దెలుపుటకుఁగా. చువర్ణాంతశబ్దమును 'ఉన్నానుబంధముతో' 'ఉండు' ధాతువుయొక్క సంబంధార్థకక్రియావిశేషణముతోఁ జేర్చి ప్రయోగించినాఁడు. "ఇట్లు చెల్లుచుండున్" అనుదానివంటిరూపములను ప్రయోగించిన వీరు వర్తమానక్రియారూపముల నిష్పత్తిక్రమమును దెలుపునపుడు 'డును, దరులు, ఎడి, నెదరులు' మొదలగు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వానిచే మాత్రమే నిమ్న త్రిచేసి చూపుచు, "చెల్లుచున్నది, అగుచున్నాను" అనునట్టి చువర్ణాంతశబ్దములనుండి సంపూర్ణవర్తమానక్రియారూపముల నిమ్న త్రిని గూర్చియే యెత్తుకొనక పోవుట చూడఁగా, వారికాలమునకుఁ గూడ నీ రూపములకు, ప్రత్యేకక్రియాపదత్వము వ్యవహారమున సిద్ధింప లేదని నిశ్చయింపకతీరదు. 'చేయుచున్నది' అనురూపమును, చేయుచు + ఉన్నది అనుప్రత్యేకపదములను దృష్టిలో లేదా జ్ఞానముతోడనే వారు ప్రయోగించిరి కాని యదియొక సంపూర్ణక్రియ యనుభావముతో వారు వ్యవహరించియుండ లేదు. కావున నె చువర్ణాంతశబ్దములనుండి వర్తమానక్రియ లప్పటి కేర్పడనే లే దని చెప్పవలసియున్నది. ఇట్లు చువర్ణాంతశబ్దములనుండి వర్తమానక్రియారూప ములు భాషలో నేర్పడకపూర్వము, అంతకుమునుపే ఇత్వంతరూపము భూత కాలసూచకమై ప్రత్యేకముగా నేర్పడియున్నది, గావున, చేయుదు- చేసెద, అను ఉను-ఎదులతోఁ గూడిన రూపములు భవిష్యద్వర్తమానకాలములను రెంటిని సూచించునవై యుండును. కాని సామాన్యవ్యవహారమున ఎదరూ పము వర్తమానకాలమునను ఉనురూపము భవిష్యత్తునను విశేషప్రయోగము గలవై యుండుటను బట్టి కేతనపెద్దన లాట్లె తమువ్యాకరణములఁ జెప్పిన ట్లగ పడుచున్నది. ఎదరూపము భవిష్యత్తును, (పని యేమి పంచినఁ బదపడి చే సెద ననక" తిక్కన.) ఉనురూపము వర్తమానమునను (సద్ధర్మపూర్గంబులపుదయ్య-నభావర్వ-నన్నయ)గూడ వ్యవహరింపఁబడినను నవిప్రధానముగా వర్తమానభవిష్యత్తులనే క్రమముగా సూచించున వనుటకు సందేహము లేదుగదా, ఈచిక్కును దొలఁగించుకొనుటకే కన్నడులు "మాడిదపం" అను మఱియొక రూపమునుగల్పించికొన్నారు ఈరూపము'మాడితు' అను భూతకాలికరూప మునుండి కల్పింపఁబడినది. సామాన్యముగా నీభాషలలో నర్థభేదము సూచింప వలసినపు డొకధాతువుపై మఱియొక సహాయధాతువును జేర్చి ధాతుపల్లవము లుగనో-శబ్దపల్లవములుగనో చేసి చెప్పుట స్వాభావికంబే యగుటచే-ఈధాతు రూపాంతరమగు 'ఇతు' అనుదానిఁ జేర్చుటచే నేర్పడిన మాడు + ఇతు"మాడితు అను భూతకాలికరూపమునకు 'అదు-అవు' అనునస్త్యర్థకసహాయధాతువును జేర్చి 'మాడిదవు' అను వర్తమానకాలికరూపమును గల్పించినారు. అవులోని వకారము పకారముగా మాఱుటచే 'మాడిదవు-మాడిదపు-అయి- మాడిదపు + అం=మాడిదపం- మొదలగురూపము లేర్పడినవి, మాడిదపం అనఁగా మాడితు=చేసిన(ది) అవుచున్నది లేదా-చేసినవాఁడు అగుచున్నాఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అనునర్థము వచ్చినది. కేళ్దపం, గెల్దపం మొదలగు హలంతధాతువులపై 'ఇతు' అనుదానిలోని 'ఇ' కార మగపడక లోపించుచున్నది. వీనినుండి యేర్పడిన భూతకాలికరూపములకె కేళ్దం, గెల్దం' అని ఇకారవిరహితము లై యున్నవి. ఈభాషలో నికారరహితరూపము లే విశేషముగా నుండుటనుబట్టి యిందలి భూతకాలికచిహ్నముయొక్క మూలస్వరూపము ను దెలిసికొనలేని వైయాకరణులు 'ద' కారమునే భూతకాలికచిహ్నముగా గ్రహించినట్లె, "కేళ్దపం" మొదలగు రూపములను బట్టి 'దప' అనునదే వర్తమానకాలచిహ్నమని కూడ దలంచి యట్లెన్యాకరణములలో దానిని దెలిపియున్నారు. ఇట్లే భాషలో నీరూప మేర్పడిన చాలకాలమున కీభాషను వ్యాకరించిన వైయాకరణుల యనుచితనిర్ణయము మూలముగా, "దప" అనునది కన్నడనవీన కాలచిహ్నమై యేర్పడుట తటస్థించినది. తమిళమున 'గిరు' అనునదియు, తెలుగునందలి "చు" వర్ణంబుఁ గూడ నిట్లేర్పడినవే యనుటకు సందేహము లేదు.

కావున బ్రస్తుతము "అగుచు" అను వర్తమానక్రియావిశేషణరూపము లోని "చు" అనునది మాత్రమెట్లువచ్చినది యనువిషయమును బరిశీలింతము. తెలుఁగునందలి చేయుచు-చేసుతు-చేస్తూ అనునది కన్నడమునందలి "మాడు త్తు" అనుదానితో సభిన్నమైనదే యనుటకు సందేహ మక్కఱలేదు చేయుతు-అనుదానిరూపాంతరమే చేసుతు, చేస్తూ" అనునది మఱికొందఱి యుచ్చారణములో తుది 'తు' వర్ణము 'చు' వర్ణముగా మాఱుటచే, చేయుతు- అనుదానికి 'చేయుచు' అనురూపాంతర మేర్పడినది. చేసుతు-చేస్తూ, అనునవియు, చేయుచు అనునదియు సమకాలికరూపములే యై యుండును. కాని 'చేయుచు' అనునది యుత్తమవర్ణములవారియొక్క లేదా శిష్టులయొక్క వ్యవహారములోని దగుటచే గాఁబోలు శిష్టరూపమై సాధుత్వమును బడసి పండితులకవితలోను, శిష్టనాట్యములోనను, ప్రయోగింపఁబడి వ్యాకరణములలోని కెక్కినది. 'చేస్తూ' అనునదప్పటికుండి యిప్పటివఱకు సామాన్యజనులవ్యవహారమునలే నిలిచియుండుట తటస్థించినది.

ఇట్లు "చేసెదను" అనునది వర్తమానక్రియారూపముగఁ బరిగణింపఁబడిన కాలమునలే "చేయుతు-చేయుము"అనుతద్ధర్మార్థకరూపమునుండి "చేసుతు, చేస్తూ-చేయుచు"-అను వర్తమానార్థకక్రియాజన్యవిశేషణరూపములు భాషలో బయలుదేఱి వ్యవహారింపఁబడుచువచ్చినవి. ఇంతకుఁ గన్నడభాషలో వర్తమా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నార్థకక్రియావిశేషణ మగు "నూఁకుత్తు" అను దానివలెనె తెలుఁగు నందలి "చేయుచు"-చేస్తు-అనురూపములు కూడ నంతకు పూర్వము చిరకాలము నుండి భాషలో కాలభేదము లేక తద్ధర్మార్థకముగ వ్యవహరింపఁబడుచున్న "చేయుదు" అను "ఉచు" శబ్దాంతరూపముకుండి యేర్పడిన దని తెల్పుటయే నాముఖ్యవిషయము. ఆంధ్రలోకవ్యవహారమున చేయుతు- "చేయుదు" అను ప్రాచీనరూపములు 'చేసుతూ' చేస్తూ, చేయుచు అనునూఁఆరూపములను బొం దినపుడే వీనికిఁ బ్రత్యేకముగా వర్తమానార్థమున నూతనశక్తి సంక్రమించుటయు ఉద్వంతరూపమునకుఁ గలవర్తమానభావ్యుభయార్థబోధకసందిగ్ధావస్థ నదలి భావ్యర్థమున వ్యవహారము ప్రబలముగుటయుఁ దటస్థించినది. కావుననే 'చే యుచు' అనునది ప్రత్యేకముగా వర్తమానార్థకక్రియావిశేషణముగా భాష లో నేర్పడినది. ఇఁక దీనినుండి క్రియారూప మేర్పడవలసియున్నది. 'చేసి' అను భూతకాలికన్యూనరూపమువలెనే 'చేయుచు' అనునది కేవల వర్తమాన న్యూనరూపమె గాని సంబంధార్థకవిశేషణరూపము కాదు. 'చేసి' అనుభూత న్యూనమునకు 'చేసిన" అనుసంబంధార్థకవిశేషణము భాషలో నేర్పడియు న్నది. ఇది "చేసితు" అనుదానికి సంబంధార్థక 'అ' కారము చేర్చుటచే నేర్ప డిన"చేసిత"అనుదానికి రూపాంతరముగా నేర్పడినశబ్దము. ఇది తమిళమునందలి 'శెయ్ద' పాడిన అను వానితో నభిన్నంబె నదే. 'చేసిన' అనుదానినుండి వాఁడు, అది, ఆను, మొదలగు సర్వనామములను జేర్చుటచే, చేసినవాఁడు- చేసినాఁడు, చేసినాను, చేసినాపు మొదలగు cf త. శైదాన్. శైదేన్ etc., క్రియారూపము లేర్పడినవి. ఇవి చేసెను, చేసితిని, చేసితిని, అని 'ఇతు' అనుదానితోఁ గూడినరూపములకంటె నర్వాచీనములు. భూతమునందలి చే సిన, (శెయ్ద,) అను సంబంధార్థకక్రియావిశేషణముతోఁ బోల్చఁదగిన వర్త మానసంబంధార్థకరూపము (relative participle) తెలుఁగులోఁ గనఁబడుట లేదు. చేయుచు అనుదానినుండి చేయుచ అనియో, లేదా-చేయుతు- అను దానినినుండి-చేయుత, చేయున"అనియో యేర్పడియుండవలెను. అట్టిది తెలుఁ గులో నేర్పడలేదో లేదా అంతరించినదో చెప్పలేము. చేసితు-నుండి 'చేసిన-శెయ్ద" అనురూపము లేర్పడియుండఁగా, చేయుతు- అనుదానినుండి చేయు త-చేయున, అనురూపములు భాషలో నేర్పడకుండునా యని పరిశీలింపఁగాఁ దెనుఁగున లేకపోయినను, సజాతీయభాషయగు మళయాళములో నట్టిరూప ము లున్న ట్లగపడినది. ఆభాషలో వర్తమానార్థకరూపము "శెయ్యున్నెన్"

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అనియు, సంబంధార్థకక్రియావిశేషణరూపము "శెయ్యున్న" అనియుఁ గల వని తెలియవచ్చినది. ఈ 'శెయ్యున్న' అనునది తెలుఁగునందలి 'చేయుదు' తమిళమునందలి 'శెయ్యుందు' అనుప్రాచీనరూపమునుండి యేర్పడిన సంబంధార్థక విశేషణరూపమై యుండు ననుటకు సందేహము లేదు

శెయ్యుందు, శెయ్యున్ను: శెయ్యున్ను + అ = శెయ్యున్న, శెయ్యున్న + ఏన్ = శెయ్యున్నేన్, సర్వనామప్రత్యయములు లేకయే "శెయ్యున్ను" అనునది లింగవచనభేదము లేక అన్నిలింగములలోను వచనములలోను నా భాషలోఁ బ్రయోగింపఁ బడుచున్నది. నాఁ శెయ్యున్ను, నామ్ శెయ్యున్ను. అవఁ శెయ్యున్ను, అవర్ శెయ్యున్ను, నీ శెయ్యున్న - మొ' శెయ్యున్న - శెయ్యున్న మనిఁ = చేయుచున్నమనిషి. ఇక్కడ మళయాళములో 'శెయ్యున్న' అనియున్నదానికి బదులుగాఁ దెలుఁగులో "చేయుచున్న' 'చేసుతున్న' 'చేస్తున్న' అనురూపములను వాడుచున్నాము. అనఁగా చేయుతు- అనుదానినుండి సంబంధార్థకవిశేషణము చేయుత-చేయుత్త- అని చేయక, చేయున్ను- అనుదానికి మరల వసత్యర్థక మగు 'ఉందు' ధాతువునుండి నిష్పత్తిచేయఁబడిన ఉందు-ఉంద-ఉన్న అను సంబంధార్థకక్రియావిశేషణమును సహాయముగాఁ జేర్చి, చేయు ధాతువునుండి సంబంధార్థకక్రియావిశేషణమును నిష్పత్తిచేసి కొన్నాము. ఇట్లు- చెయ్- ధాతువు, దానిపైనతిప్రాచీనకాలమునసే దానిక్రియానాచకత్వమును వ్యక్తీకరించుటకుఁగా- ఉతు- ఉందు- అనుసహాయధాతువు చేర్పఁబడి, చెయ్యుందు- చేయుదు, అనురూపము లేర్పడినవి. ఇవియూ కాలమునఁ గాలభేదమును సూచించునవై యుండలేదు. మూఁడుకాలములందును ప్రయోగింపఁబడుచుండెడివి. కావుననే తద్ధర్మార్థకము లనఁబరఁగినవి. కాలక్రమమున వీనికి సర్వనామప్రత్యయములు చేర్పఁబడుటచే బహువచన భేదముమాత్ర మేర్పడినది శెయ్యుందు అనునీఉంచ్వంతరూపమే ప్రాచీనతమిళమున, కాలాదిభేదము లేకయే ప్రయోగింపఁబడి కొంతకాలమునకు "వేరచ్చు" అనఁబడు క్రియాపిశేషణముగా మాఱినది, ఈ 'శెయ్యుందు' అనుదాని రూపాంతరమే యగు శెయ్యున్ను అనునది మళయాళమున, తద్ధర్మార్థకముగ వ్యవహరింపఁబడుచువచ్చినది. 'శెయ్యుందు' లోని 'దు' వర్ణము జాఱిపోవుటచే నేర్పడిన "శెయ్యుం" అనురూపము తమిళమునందును, దీనికి రూపాంతరమే యనఁదగిన "చేయును" అనురూపము తెలుఁగునను దద్ధర్మార్థకములుగనె వ్యవహరింపఁబడుచువచ్చినను, గాలక్రమమున భవిష్యద్వ్యవహార్తకాలో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ములందు ప్రథమపురుషలో లింగవివక్ష లేకయే ప్రయోగింపఁబడుట తటస్థించినది. తమిళమున నీరూపమును 'పల్లోర్ పడర్ కై'యనియందురు. వాఁడు, అది, ఆమె, ఆవి, చేయును, అని తెలుఁగునఁ జెప్పినట్లే అవర్ శెయ్యుం, అవళ్ శెయ్యుం, అదు శెయ్యుం, అవ్ర శెయ్యుం, అని తమిళమునను జెప్పవచ్చును. ఉత్తమమధ్యమపురుషలలో 'శెయ్యుందు' అనుదాని రూపాంతర మగు 'చేయుదు' అను 'దు' వర్ణాంతరూపమే వాడుకొనఁబడుచునుండి కొంతకాలమునఁ బురుషభేదమును సూచించుటకుఁగా-ను, వు ప్రత్యయములు చేర్పఁబడియుండును. అనఁగా నీవు చేయుదు, నేనుచేయుదు, అని కొంతకాలము వ్యవహారము జరిగినపిదప చేయుదువు, చేయుదును, చేయుదురు మొదలగురూపము లేర్పడియుండు ననుట తమిళములో 'శెయ్యుందు' అనునదే ప్రాచీనకాలమున నన్నిపురుషలలోను వాడుకొనఁబడినను, చేయును-అనుదానికి రూపాంతర మగు 'శెయ్యుం' అను దువర్ణవిరహితరూపము ప్రథమపురుషను మాత్రమే సూచించున దైనవెనుక ఉత్తమ, మధ్యమపురుషలను సూచించుటకుఁగా శెయ్‌వేఁ, శెయ్‌వేమ్, శెయ్‌వాయ్, శెయ్‌వీర్ అనురూపములు బయలుదేఱినవి. తెలుఁగులోవలె- చేయుదును, చేయుదువు అను దువర్ణరహితరూపము లేకారణముచేతనో యాభాషలో నంతరించినది. ఇట్లు తమిళమున- శెయ్యుందు, మళ-శెయ్యున్ను, తె-చేయుదును, కన్న-మాడుత్తు, అనురూపము లభిన్నములుగనె కనఁబడుచుండుటచే వీనికిఁ మూలంబగు ప్రాచీనభాషలోనుండియే వీనిలో సంక్రమించిన వనియు, నివియతిప్రాచీనము లనియు నిశ్చయింపఁదగియున్నది. మళయాళభాషలోని 'శెయ్యున్ను' రూపము కాలపురుషలింగాదిభేదము లేకయే యప్పటినుండి యిప్పటివఱకు వ్యవహరింపఁబడుచుండఁ దక్షిణభాషలలోఁ గాలక్రమమున నాప్రాచీనరూపమునుండి లింగాదిభేదములతోఁ గూడినరూపము లేర్పడిన వనియు భూతకాలమునకుఁ బ్రత్యేకరూప మేర్పడినతరువాత, నాప్రాచీనభాషనుండి చీలిపోయి భిన్నభాషలుగా స్థిరపడిన యీతమిళాంధ్రకన్నడములలో వర్తమానరూపములు ప్రత్యేకముగాఁ గల్పింపఁబడిన వనియుఁ దలంపఁదగి యున్నది. పైరూపములలోని 'ఉందు'-ఉదు-వలెనే ధాతువుల క్రియాపదత్వమును వ్యక్తపఱుచుటకు సహాయధాతువుగాఁ జేర్పఁబడి 'అగు' అనుదానితోఁగూడినఁ శెయ్‌గు అనుదానిపై వసత్యర్థక 'ఇరు' ధాతువును చేర్చు సర్వనామప్రత్యయములను గూర్చుటచే, తమిళ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మున నైగు+ఇరు+ఏ=నైగిరే అనువర్తమానకాలరూప మేర్పడినది. కన్నడములో మాడుత్తు, అనుదానినుండి మాడుత్తెనే అనువ్యావహారికరూప మొకటి, మాడిదు అనుభూతకాలికరూపమునకు- అనుధాతువును జేర్చుటచే మాడిదవం అను గ్రాంథికరూపము మఱియొకటి, వర్తమానకాలికరూపములుగా నేర్పడినవి. తెలుఁగునను కన్నడమందువలెనె (భూతకాలికరూపమునుండి) చేసెదను అనున దొకటియు, చేయుదు- అనుదానికిని దానిరూపాంతర మగు- చేయుచు అనుదానికిని వసత్యర్థక 'ఉడు' ధాతుప్రత్యేక్ష క్రియావిశేషణమగు 'ఉన్న' శబ్దమును జేర్చి దానిపై సర్వనామములను జేర్చుటచే చేయుదు+ఉన్న+ఆను=చేయుదున్నాను- చేసుదున్నాను- చేస్తున్నాను- అనియు, చేయుచు+ఉన్న+ఆను=చేయుచున్నాను అనియు రూపము లేర్పడి యందు చేయుచున్నాను అనునది గ్రాంథికభాషలోను చేస్తున్నాను అనునది వ్యవహారభాషలోను స్థిరపడినవి.

దీనినిబట్టి కన్నడములో "మాడుత్తుం" అనువర్తమానక్రియావిశేషణరూపముతో నభిన్నంబై చేయుదు చేస్తూ అనుదాని రూపాంతరమైన చేయుచు అనునదే తెలుఁగున వర్తమానక్రియాన్యూనముగా వ్యవహరింపఁబడుటంజేసి 'చు' వర్ణమే వర్తమానార్థక చిహ్నమని తేలుచున్నది. దీనినుండి సంబంధార్థకవిశేషణము చేయవలసివచ్చినపుడు 'ఉన్న' శబ్దసహాయము మరల గ్రహింపఁబడినది. 'నైగు' అనుదానికి ఇరెక్, ఇరాయ్, ఇరార్, ఇరదు అనుసహాయధాతుక్రియారూపములు తమిళమున వర్తమానార్థమునఁ జేర్పఁబడినట్లే, తెలుఁగునను ఉన్నాను, ఉన్నారు, ఉన్నావు, మొదలగు ఉండు అను సహాయధాతువు యొక్క క్రియారూపములు చేర్పఁబడినవి. ఇట్లాంధ్రభాషలోని వర్తమానార్థక ప్రత్యయము 'చు' వర్ణంబే యనియు- తక్కినభాషలలోఁగూడ మాఱురూపమునఁ గనంబడుచునేయున్న దనియు, ఉన్నానుబంధము- వర్తమానసంపూర్ణక్రియారూపమును గల్పించుసందర్భమునఁ, జేరినసహాయధాతురూపమనియు, నిక్రియారూపకల్పనావిషయమునఁ దెలుఁగుతమిళభాష లొకరీతి సంప్రదాయమునే అనఁగా వసత్యర్థకసహాయధాతురూపమును జేర్చుకొనుట యనుసంప్రదాయమునే యవలంబించిన వనియు, సువ్యక్తం బగుటయేగాక, యీరూపముల నిష్పత్తిక్రమ మీభాషలసాజాత్యమునుగూడ వెల్లడించుచున్న వనియుఁ దేటతెల్లం బగుచున్నది.

——

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇతనితండ్రిపేరు గోవిందుఁడు. విశ్రాముఁడు, రాముఁడు, మొదలగువా రీతని పుత్రులు. ఈరాయమకుటుఁడు తనయమరవ్యాఖ్యానములో 270 మందిగ్రంథకర్తల వచనములఁ బ్రమాణముగా గ్రహించె నని ఆఫ్రెక్టు (Aufrecht) వండితుఁడు చెప్పుచున్నాఁడు.

5. భట్టోజీదీక్షితుని కుమారుఁడైన భానోజీదీక్షితుఁడు వ్రాసిన వ్యాఖ్యానము వ్యాఖ్యాసుధ. దానికి రామాశ్రమి యని నామాంతరము కలదు. దీనిని వాఘులవంశస్థుఁడైన కీర్తిసింహునిప్రార్థనచే 17 వశతాబ్దములో భానోజీదీక్షితుఁడు వ్రాసెను. గ్రంథకర్త యితరనిఘంటువులనుండి శ్లోకములను ప్రమాణముగా నుదాహరించుటవలన మూలమును సమర్థించుచుఁ బెంచుచు విపులముగా వ్రాసెను.

6. నారాయణశర్మ 1619 సం॥రములో నమరకోశవంజిక లేక పదార్థకౌముది యనువ్యాఖ్యానమును వ్రాసెను.

7. రామనాథవిద్యావాచస్పతి 1633 లో త్రికాండవివేక మను నొక వ్యాఖ్యానమును రచించెను. దీనియుపోద్ఘాతములోఁ బెక్కు ప్రమాణశ్లోకములుదాహరింపఁబడినవి.

8. గౌరాంగమల్లికుఁ డనువానిపుత్రుఁడు భరతమల్లికుఁడు లేక భరతసేనుఁడనువాఁడు వ్రాసిన యమరవ్యాఖ్యానము మిక్కిలి ప్రశస్తమైనది. విశదముగాను విపులముగా నున్నది. వోపదేవుని వ్యాకరణము ననుసరించి దీనిలో శబ్దముల వ్యుత్పత్తులు వ్రాయఁబడినవి. ఈగ్రంథకర్త 18 వశతాబ్దము మధ్యను జీవించెను. 1639 లో నున్నవోపదేవుని కవికల్పద్రుమమునకు వ్యాఖ్యానము వ్రాసిన దుర్గాదాసుఁ డతనిని, తనగ్రంథమందు, పలుచోట్ల నుదాహరించెను. ఎట్లనఁగా;—"శ్రీనివాసగతోయ రాధారే క్తిः ఇ త్యమరటీకాయాం భరతः (కవికల్పద్రుమः) ఘఙంతోపి క్వచి న్నపుంసక మితి ధాతుప్రదీపే, ఇ త్యమర టీకాయాం భరతः"

9. శివరామచక్రవర్తికిఁ బార్వతికిఁ గుమారుఁ డైనమధుశేషవిద్యాలంకారుఁడు 1666 సం॥ లో నమరకోశమునకు సారసుందరి యనునొక వ్యాఖ్యానమును వ్రాసెను. "శాకే సోమ రసేషు భూమి గణితే శ్రీసార్వభౌమాత్మజో దుర్గాదాస ఇమాం చకార విశదాం టీకాం స్వబోధా దపి॥ గజాష్టతిథియుక్తాకే విద్యాలంకార ధీమతా। లింగాదిసంగ్రహేటీకాం నిర్మమే సారసుందరీం॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శివరామచక్రవర్తీ జనకః పార్వతీ ప్రసూః యస్య స మధుకేళోఽసౌ చకార సారసుందరీమ్" ఇతఁడు సుపద్మవ్యాకరణానుసారముగా శబ్దముల వ్యుత్పత్తులను వ్రాసెను. ఈమధుకేళుఁ డమరకోశనరణి నవలంబించి "శబ్దరత్నావళి"యను మఱియొకనిఘంటువును వ్రాసెను.

ఇప్పుడు నేను జెప్పిన వ్యాఖ్యానములు కాక నామలింగానుశాసనము నకు మఱి నలువది వ్యాఖ్యానము లున్నవి. వాని నన్నిటి నిచట గ్రంథవిస్తర భీతిచే న్రాయలేదు. కోల్బ్రూకు తానమరమునకు వ్రాసిన యుపోద్ఘాతములో నచ్యుతోపాధ్యాయుని వ్యాఖ్యాప్రదీపమును నీలకంఠుఁడు రామతర్కవాగీశుఁడు వ్రాసిన మఱిరెండు వ్యాఖ్యానములను జెప్పెను. వీరిలో రామతర్కవాగీశుఁడు కలాపవ్యాకరణము ననుసరించి శబ్దవ్యుత్పత్తులను వ్రాసెను. రఘునాథచక్రవర్తివ్రాసిన త్రికాండచింతామణి మహేశ్వరుఁడు వ్రాసిన యమరపదైకము నమరకోశమునకు నవీనవ్యాఖ్యానములు.

—ఁ అగ్నిపురాణమందలి నిఘంటుప్రఁ ఁ—

అగ్నిపురాణమం దొకనిఘంటు వున్నది. దానిలోఁ గొన్నిశ్లోకములను విడిచినయెడల నమరమే మరల నందు వ్రాయఁబడినట్లు కానవచ్చుచున్నది. అమరశ్లోకము లన్నియును గ్రంథకర్త చేసిన మఱికొన్నితప్పులు నందుఁ గాన వచ్చుచున్నవి. ఎట్లనఁగా; పశ్చాన్నితంబః స్త్రీకట్యాఃక్లీబేతుజఘనం పురః (అ-పు-పే 731-అ 18) అమరము-2-6-74 సన్మార్జనీ శోధనీ స్యా త్సంకరోఽవకర స్తథా (పే 726-అ 11. అమరము 2-2-78.) ఖదిరపర్యాయ మైన బాలతనయశబ్దము తప్పని క్షీరస్వామి అమరవ్యాఖ్యానములోఁ జెప్పెను. అమర మందువలెనే దీనిలోను ముందు బుద్ధునిపేళ్లు తరువాత బ్రహ్మాదిదేవతలపేరులు చెప్పఁబడినవి. అమరమందుకంటె దీనిలో నూతనవిశేషము లెవ్వి యు లేవు. దీనిలో నధ్యాయములవరుస చేయుగా నున్నది 1 స్వర్గపాతాళాదివర్గములు. 2 అవ్యయవర్గము 3 నానార్థవర్గము. 4 భూమివనౌషధ్యాదివర్గములు. 5, 6, 7 నృబ్రహ్మక్షత్రియవిట్శూద్రాది వర్గములు. 8 సామాన్యనామలింగములు.

—ఁ పురుషోత్తమదేవుఁడు-అతనిగ్రంథములు ఁ—

ఈపురుషోత్తమదేవుఁడు పాణిన్యష్టాధ్యాయికి భాషావృత్తి యను నొక వ్యాఖ్యానమును, త్రికాండశేషము, హారావళి, వర్ణదేశన, అనుమూఁడునిఘంటువులను వ్రాసెను. ఏకాక్షరకోశము ద్వ్యక్షరకోశము కూడ నతఁడే వ్రాసె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నని వ్యవహరింపఁబఁడుచున్నది. ఆతనికాల మింతవఱకు నిశ్చయింపఁబడలేదు. కాని 1659 లో జీవించిన సర్వానందుఁ డతనినాలుగుగ్రంథములనుండి శ్లోక ముల నుదాహరించుటచే సర్వానందుని కితఁడు ముందువాఁ డని మన మూహించుకొనవలయును. గోయిచంద్రుఁడు సంక్షిప్తసార మను గ్రంథమునకు వ్రాసినవ్యాఖ్యానములో నితనిభాషావృత్తినుండి కొన్నివాక్యముల నుదాహరించి యుండుటచే నితఁడు నాశతాబ్దమువాఁడే యని మనము తెలిసికొనవల యును. మంఖుఁడు గాని హేమచంద్రుఁడు గాని తమగ్రంథములలో నెచ్చటను నితనిని గాని యితనిగ్రంథములను గాని పేర్కొనలేదు భాషావృత్తిప్రథమశ్లోకమునకు వ్యాఖ్యానము వ్రాయుచు నీగ్రంథము నితఁడు లక్ష్మణసేనునిప్రార్థనపై వ్రాసితి నని చెప్పెను. (వైదికప్రయోగానన్యోరాజ్ఞో లక్ష్మణసేనస్య ఆజ్ఞయాప్రకృతే కర్మణి ప్రసంజన్ వృత్తే ర్లఘుతాయాం హేతు మాహ (భాషావృత్తి) 1169 లో లక్ష్మణసేనుఁడు సింహాసన మధిష్ఠించెను, గావున, నీపురుషోత్తమదేవుఁడు వ్రాసిన భాషావృత్తి తక్షిణమూఁడుగ్రంథములు లక్ష్మణసేనుఁడు సింహాసనమునకు రాకముందే రచింపఁబడియుండవచ్చును. కావున 1159 సం॥ లో సర్వానందుఁడు పురుషోత్తమదేవుని గ్రంథముల నుదాహరించి యుండుట సమంజసమే జనమేజయుఁడు ధృతిసింహుఁడు పురుషోత్తమదేవునికి సమకాలికులు. శబ్దార్ణవము, ఉత్పలిని, సంసారావర్తము నను నీమూఁడునిఘంటువులకుఁ బ్రాయికముగా వాచస్పతివ్యాడిగ్రహాదిత్యులు ప్రణేతలై యుండురు పురుషోత్తమదేవుఁడు తనగ్రంథములయందు వీరినిఁ బ్రమాణముగా నుదాహరించెను. అమరునివలె నితఁడును బౌద్ధుఁడే.

త్రికాండశేషము- ఇది యమరముయొక్కవెలితినిఁ బూర్తిచేయుటకు రచింపఁబడినది యని దీనిపేరుచేతనే తెలియవచ్చుచున్నది. అమరుఁడు విడిచిపెట్టిన శబ్దములను మాత్రమే యిందులో సంగ్రహించితి నని గ్రంథకర్త గ్రంథాదియందుఁ జెప్పియున్నాఁడు. అమరునిక్రమమునే యనుసరించి మతికొన్నివర్ణ్యపదములఁ జేర్చెను. అందు కుదాహరణముగా ననురుఁడు చెప్పిన బుద్ధుని పదునేడునామములకు మతిముప్పదియేడు నామములను జేర్చెను. అనురుఁడు చెప్పిన గౌతమబుద్ధుని యేడుపేర్లకు మతి మూఁడింటిని గలిపెను. ఇవి గాక రాహులదేవదత్తశ్రావకప్రత్యేకబుద్ధాదినామములను జేర్చెను. ఇవి యమరకోశములో లేవు. అమరునివలె ననుష్టుప్ శ్లోకములను గాక హలాయుధుఁడభిధానరత్నమాలలోవలె ననేకవిధము లైనవృత్తములను వాడుకచేసెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్రంథకర్త హారావళిలో నరు డైనశబ్దములను సంగ్రహించితి నని ప్రతిజ్ఞ చేయుచున్నాడు. "హారావళీ నిర్మి తేయం మయా ద్వాదశవత్సరైః" దీనిని గూర్చుటకుఁ బండ్రెండుసంవత్సరములు కవి కష్టపడె నఁట, దానిలోని శ్లోకసంఖ్య 270 మాత్రమే ఆశ్లోకములు రెండుభాగములుగా విభజింపఁబడి యున్నవి. వానిలో మొదటిది పర్యాయపదములు. వానిలోఁ బ్రతిపర్యాయ పదసంఘమును (1) పూర్ణశ్లోకముగాను (2) అర్ధశ్లోకముగాను (3) చతుర్థపా దముగాను విభక్తము లై యున్నవి. నానార్థములు కూడ మూఁడుభాగములు గా విభజింపఁబడియున్నవి. వానిలో నొకశబ్దముయొక్క యర్థము (1) అర్ధశ్లోక ముచేఁ గాని (2) చతుర్థభాగముచేఁ గాని (3) ఏకపదముచేఁగాని నివరింపఁ బడుచున్నది.

వర్ణదేశన-వచనరూపముగా వ్రాయఁడిన గ్రంథము. శబ్దలక్షణమును ప్రతిపాదించుచున్నది. గ్రంథకర్త దానిప్రయోజనమును గ్రంథాదియం దిట్లు చెప్పుచున్నాఁడు. "అత్ర హి ప్రయోగే బహుదృశ్వనాం శ్రుతిసాధారణ్య మాత్రేణ గృహ్ణతాం ఖురక్షురప్రాదా ఖకారక్షకారయోః సింహసింఘాన శాదా హకారఘకారయో స్తథా గౌడాదిలిపి సాధారణ్యాత్ హిండీర గుడా కేశాదా వకారడకారయోః భ్రాంతయ ఉపజాయంతే। అత స్తద్వివేచ నాయ క్వచి ద్ధాతుపారాయణే ధాతువృత్తిపూజాదిషు ప్రవ్యక్తలిఖనేన ప్రసి ద్ధ్యోపదేశేన ధాతుప్రత్యయోణాది వ్యాఖ్యా లిఖనేన క్వచి దాప్తవచనేన శ్లేషాదిదర్శనేన నర్ణదేశనే య మారభ్యతే॥ భాషానుభవము లేని వారు శబ్దశ్ర వణమాత్రముచే ఖురక్షురప్రశబ్దములలోనున్న ఖకారక్షకారములను, సింహ సింఘనకశబ్దములలోనున్న హకారఘకారములను హిండీర గుడాకేశశబ్దముల లోనున్న హకారడకారములను గౌడభాషావర్ణములయందువలె వర్ణసాదృశ్య మును బట్టి తప్పుగా నుచ్చరింతురు. కావున ధాతుపారాయణమును, ధాతు వ్యాఖ్యానములను వ్యుత్పత్యర్థములను ననుసరించిపైశబ్దములఁ జర్చించుట యీ వర్ణదేశనయొక్క ముఖ్యప్రయోజనము.

—। శాశ్వతుని యనేకార్థసముచ్చయము. ।—

ఇది యొక నానార్థనిఘంటువు. ఇది 800 అనుష్టుప్శ్లోకములలో వ్రాయఁ బడినది. ఇది యాఱుభాగములు. మొదటి మూఁడుభాగములలోఁ బ్రథమ భాగమందు, ప్రతిశబ్దముయొక్క నానార్థములు పూర్ణశ్లోకముచేతను ద్వితీయ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భాగమం దర్ధశ్లోకముచేతను దృతీయభాగమందు శ్లోకచతుర్థపాదముచేతను జెప్పఁబడినది. నాల్గవభాగము గ్రంథపూర్తికొఱకు నిర్దిష్టమైనది. అయిదాఱు భాగములలో నవ్యయములు చెప్పఁబడినవి.

ఈవిభాగము తప్ప నిందులో నొక్కక్రమము లేదు. శబ్దము లన్ని యు యథాయథముగా నున్నవి. శబ్దరూపముచేతనే లింగము తెలియఁజేయఁబడుచున్నది. పురుషోత్తమదేవుని హారావళి మహాక్షపణకుని యనేకార్థధ్వనిమంజరి యీరీతిగానే యున్నవి.

శాశ్వతునికాల మింతవఱకు నిర్ణయింపఁబడలేదు మహాబలుఁడు వరాహుఁడు ననుమహాకవుల సలహాపైని వ్రాసిన తనగ్రంథమును విద్యావిలాసుని యాస్థానమందున్న ఋషులుఁడు మొదలగువారు జాగ్రత్తతోఁ బరిశీలించి రని యితఁడు గ్రంథాంతమందు వ్రాసెను. ఈవరాహుఁడే వరాహమిహిరుఁ డని Borooah (బోరా) పండితుఁడు, Pavolini (పిఓలిన్) పండితుఁడు నమర్థించిరి. ఈవరాహమిహిరుఁ డాఱవశతాబ్దమం దుండెను. అమరకోశములోని కొన్ని యర్ధశ్లోకములు కొన్ని పూర్ణశ్లోకములు శాశ్వతుని గ్రంథమందుఁ గాన వచ్చుటచే శాశ్వతుఁడమరునికిఁ దరువాతివాఁ డని K. G. Oka (ఓకా) పండితుఁడు నమర్థించెను క్షీరస్వామివంటి ప్రాచీనగ్రంథకర్తలనిశ్లోకముల నుదాహరించిరి. కావున నతఁ డాఱవశతాబ్దమునకు దగ్గఱగా జీవించియుండవచ్చును.

—(భట్టహలాయుధుని యభిధానరత్నమాల.)—

ఇది యయిదు కాండములుగా విభజింపఁబడి యున్నది. మొదటిని స్వర్వాభిధానకాండము సామాన్యకాండము. ఈనాలుగును బర్యాయపదములతోఁ గూడినవి. కొనది యయిన యనేకార్థకాండములో నానార్థములు నవ్యయములుఁ జెప్పఁబడినవి. విభక్త్యంతరూపములచే లింగములు తెలుపఁబడుచున్నవి. తక్కినవిషయములలో నమరకోశమువలె నున్నది. ఇందలిశ్లోకసంఖ్య తొమ్మిది వందలు. ఇం దనుష్టుప్‌శ్లోకములే గాక నానావిధవృత్తములు కలవు. అభిధాన చింతామణికి వ్యాఖ్యాన మైన సారోద్ధార మనుగ్రంథమందు వల్లభగణి యను వాఁడు హలాయుధటీకను బేర్కొనెను.

హలాయుధుఁడు అమరదత్తుని, వararuchini, భాగురిని, ఓపాలితుని దనకుఁ బ్రమాణభూతులనుగాఁ బరిగ్రహించెను. "ఇయ మమరదత్త వararuchi భాగురి ఓపాలితాద్యి శాస్త్రేభ్యః। అభిధానరత్నమాలా కవికంఠవిభూషణార్థ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ముద్ధియతే"॥ పండ్రెండవశతాబ్దమునకుఁ బైఁగా హలాయుధునిశ్లోకములు వో పాలితునిశ్లోకములు నితరగ్రంథకర్తలచే నుదాహరింపఁబడినవి మహేశ్వరుఁడు వోపాలితుని, మంఖుఁడు హలాయుధుని బ్రమాణభూతులనుగా నెన్నుకొనిరి. క్షీరస్వామి వోపాలితుని గాని హలాయుధుని గాని చెప్పలేదు. హలాయుధుఁడు పదియవశతాబ్దమం దుండెనియు, మాన్యఖేటపాలకుఁ డైనమూఁడవకృష్ణరాజును గారవించుటకుఁ గవిరహస్యమును (ధాతునిఘంటు) ధారారా జైన ముంజవాక్పతి కంకితముగా పింగళచ్ఛందస్సునకు మృతసంజీవనీవృత్తియను నొకవ్యాఖ్యానమును వ్రాసెనని Ludwig Heller పండితుఁడు R. G. భండార్కరు చెప్పియున్నారు.

—। యాదవప్రకాశకుని వైజయంతి. ।—

ఇదికూడఁ బర్యాయపదములు నానార్థములు నని రెండుభాగములుగా నున్నది. వానిలో మొదటిది స్వర్గాంతరిక్షభూమిపాతాళసామాన్యకాండములు గా విభజింపఁబడియున్నది. రెండవభాగము ద్వ్యక్షరత్ర్యక్షరశేషకాండ లని మూఁడుభాగములుగా విభజింపఁబడినది. ఈకాండము లన్నియుఁ బ్రత్యేకముగా నొక్కొక్కటి యధ్యాయములుగా విభజింపఁబడియున్నది. పర్యాయపదనానార్థపదభాగములు రెండును నమరములోనివానికంటె విస్తీర్ణతరముగా నున్నవి. నానార్థభాగమందు పదములు ళకారాదిగా నుంచఁబడినవి. ద్వ్యక్షరత్ర్యక్షరానేకాక్షరములతోఁ గూడిన నానార్థపదములు మూఁడుకాండములుగా విభజింపఁబడినయని. ప్రతికాండమును పుంలింగాధ్యాయము, స్త్రీలింగాధ్యాయము, నపుంసకలింగాధ్యాయము, అర్థవల్లింగాధ్యాయము, నానాలింగాధ్యాయము నని లింగక్రమమున మరల విభజింపఁబడినది. శేషకాండమునకు మఱినాలుగధ్యాయములు చేర్పఁబడినవి వానిలో వ్యస్తపదముచేఁగాని సమస్తపదముచేఁ గాని మఱియొకవస్తువును బోధించు కొన్నిశబ్దములకుఁ బర్యాయపదములు మొదటి దానిలో నున్నవి. రెండవదానిలో నానార్థములుగల అవ్యయములు, మూఁడవదానిలో నవ్యయములకుఁ బర్యాయపదములు, నాల్గవదానిలో లింగనియమములుఁ గలవు. పరిభాష లమరములోని పరిభాషలే. స్త్ర, క్లీం, నపుం, మొదలగు గుఱుతులను నపుంసకలింగము మొదలగువానికి వాడుకచేసెను. దీనిలో వైదికశబ్దములు మెండుగా నున్నవి.

1017—1137 సంవత్సరములలో జీవించియున్న శ్రీరామానుజమునికి మొదట గురువు, తరువాత శిష్యుఁడు నైనయాదవప్రకాశకు లీ నిఘంటువును

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రచించినవాఁడు. 11 వ శతాబ్దమధ్యమం దీనిఘంటువు రచింపఁబడెను. గ్రంథ కర్త జన్మస్థానము తిరువప్పట్టులి లేక గృధ్రసరస్సు. ఇది కాంచీపురసమీపమున నున్నది. మొదట నితఁడు దృఢతరశంకరసిద్ధాంతాభినివిష్టుఁడు, కొనకు శ్రీరామానుజాచార్యోపదేశసామర్థ్యముచేఁ దచ్ఛిష్యుఁడయ్యెను.

—: మహేశ్వరుని విశ్వప్రకాశ. :—

ఇదియు నొకనానార్థనిఘంటువు. ఇందలి పదము లంత్యాక్షరనియమముతో నమర్పఁబడినవి. ఒకయక్షరముతో నంతమగు శబ్దము లొకటిమొదలు కొని యేడువఱకు మరల గుంపుగుంపుగా విభజింపఁబడినవి. ఎట్లనఁగా:—కైకకం, కద్వికం, కత్రికం, కచతుష్కం, కపంచకం, కషట్కం, కసప్తకం, ఈయంతరవర్గములలో నకారాదిక్రమము లేదు. పదము లన్నియు నియమము లేకుండఁ జెప్పఁబడినవి. గ్రంథాంతమం దవ్యయము లక్షరాంతనియమముతోనే చెప్పఁబడినవి శబ్దముల లింగములు శబ్దోచ్చారణముచేతనే తెలియఁజేయఁబడినవి. అవసరమున్నచోట భిన్నపదములచేఁ జెప్పఁబడినవి. స్త్రీలింగపుంలింగాదిరూపములతోనే శబ్దములు చెప్పఁబడినవి. స్త్రీ పుం మొద లగుశబ్దములు వాడుకచేయఁబడలేదు. ఆద్యంతములయందు గొన్నివృత్తములు తప్పఁ దక్కిన శ్లోకము లన్నియు ననుష్టుపులే. గ్రంథాదియం దీగ్రంథకర్త యొక శ్లోకములో భోగీంద్రుఁడు, కాత్యాయనుఁడు, సాహసాంకుఁడు, వాచస్పతి, వ్యాడి, విశ్వరూపుఁడు, అమరుఁడు, మంగళుఁడు, శుభాంకుఁడు లేక శుభాంగుఁడు, గోపాలితుఁడు, భాగురి మొదలగువారు తనకుఁ బ్రమాణభూతు లని చెప్పియున్నాఁడు.

శ్లో॥ భోగీంద్ర కాత్యాయన సాహసాంక వాచస్పతివ్యాడిపురస్సరాణాం। సవిశ్వరూపామరమంగళానాం శుభాంగవోపాలితభాగురీణాం। కోశావకాశాత్ప్రకటప్రభావసంభావితానర్ఘ్యగుణస్య ఏషః। సంపాదయ న్నేష్యతి వాంఛితార్థాన్గతం నచింతామణితాం కవీనాం॥ ఆమిత్రశైలచరమాచలమేకలాద్రి కైలాసభూమివలయాద్య దిహాస్తి కించిత్। ఏకత్రసంభృత మగోచరశబ్దరత్న మాలోక్యతాం తదఖిలం సుధియఃకవీంద్రాః॥ యద్యస్తివాఙ్మయమహార్ణవమంథనేచ్ఛా ప్రాప్తుం పదం ఫణిపతే ర్యది కౌతుకం వః। విశ్వప్రకాశ మనిశం తమిమం నిషేవ్య సంభావ్యతాం పరమశాబ్దికశేఖరశ్రీఃll

ఈనిఘంటువు 1111 వ సంవత్సరములో రచియింపఁబడెను. ''రామానలవ్యోమరూపైకశకకాలేఽభిలక్ష్మీలే। కోశం విశ్వప్రకాశాఖ్యం నిరమాచ్ఛ్రీమ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హేశ్వరః'' వైద్యశాస్త్రప్రవీణ్యము గలవాఁడ ననిగర్వితుఁడైన యీగ్రంథ కర్త సాహసాంకమహీపాలుని యాస్థానమందు నైష్యుఁడు- చరకసంహితా వ్యాఖ్యాతయు-నగు హరిచంద్రుని వంశస్థుఁడు. వైద్యులకుటుంబములోఁ బుట్టిన వాఁడు. శ్రీబ్రహ్మ యనువాని కుమారుఁడు. శ్రీకృష్ణుఁ డనువాని మనుమఁడు. సాహసాంకచరిత్ర మనుగ్రంథమును వ్రాసిన వాఁడు. ఈవిషయములనే గ్రంథా దియం దిట్లు వ్రాసెను. "శ్రీసాహసాంకనృపతే రనవద్యవైద్య విద్యాతరంగపద మద్వయ మేవ బిభ్రత్। యశ్చంద్రచారుచరితో హరిచంద్రనామా స్వవ్యా ఖ్యయా చరకతంత్ర మలంచకార॥ అసీ దసీమవసుధాధివవందనీయే తస్యా న్వయే సకలవైద్యకళావతంసః। శక్రస్య దస్ర ఇవ గాధిపురాధివస్య శ్రీకృష్ణ ఇత్యమలకీర్తిలతావితానః॥ కృష్ణస్యచాజని సుతః స్మితపుండరీకమండాతపత్రపర భాగయశేషపరాగః। శ్రీబ్రహ్మ ఇత్యవికలాత్మముఖారవింద సోల్లాసలాసితరసార్ద్ర నరస్వతీకః। తస్యాత్మజ స్సురసనైరవకాంతకీర్తి శ్శ్రీమా న్మహేశ్వర ఇతి ప్రథితః కవీంద్రః। నిశ్శేషవాఙ్మయమహార్ణవపారదృశ్వా శబ్దాగమాంబురుహమండరవి ర్బభూవ। యస్సాహసాంకచరితాది మహాప్రబంధ నిర్మాణనైపుణగుణాగతగౌర వశ్రీఃl యోవైద్యకత్రయసరోజసరోజబంధుర్బంధు స్సుతాం సుకవినైరవ కాననేందుఃll

ఈమహేశ్వరప్రకాశము యొక్క కీర్తి దీని ప్రణయనకాలమందే సకలదిక్కులయందు వ్యాపించెను. 1159 లో నున్న బంగాళాదేశపు గ్రంథకర్త యగుసర్వానందుఁడు 1088-1170 లో జీవించిన ఘూర్జరదేశస్థుఁ డైన హేమచంద్రుఁడునీ మహేశ్వరప్రకాశ మును దమ గ్రంథములలో నుదాహరించిరి. ఈమహేశ్వరప్రకాశకుగ్రంథకర్తయే యొక శకపరిశిష్టమును (Supplement) వ్రాసెను. దానిపేరు శబ్దభేదప్రకాశిక. అది శబ్దభేదము, బకారభేదము, ఊష్మభేదము, లింగ భేదము మనినాలుగు నిర్దేశ ములుగా విభజింపఁబడియున్నది. 1598 లో జ్ఞానవిమలగణియనునొక జైనపం డితుఁడు దాని కొకవ్యాఖ్యానమును వ్రాసెను.

—। మంఖుని యనేకార్థకోశము ।—

భాగురి, కాత్యుఁడు, హలాయుధుఁడు, హుగ్గుఁడు, అమరసింహుఁడు, శాశ్వతుఁడు, ధన్వంతరి వ్రాసిననిఘంటువుల నాధారముగాఁ జేసికొని మంఖుఁ డనేకార్థకోశ మను నొకనిఘంటువును వ్రాసెను. అతఁడు గ్రంథాదియం దిట్లు చెప్పుచున్నాఁడు:—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంగ్లమునుండి యాంధ్రమింకను గ్రహింపవలసిన విషయములు.

—జటావల్లభుల పురుషోత్తముగారు, బి. ఏ. కొవ్వూరు.—

రెండుజాతులకు దైవికముగ సన్నిహితసంబంధ మేర్పడినపు డందొక జాతినుండి మఱొకజాతి సాంఘికసారస్వతాద్యనేకవిషయములలో నూతనాంశములను గ్రహించును ఆరెంటిలోను దుర్బలమగుజాతి బలీయమగుజాతినుండి యెన్నడును విషయములను గ్రహించును ఆంగ్లేయులకును మనకును సుమారిన్నూఱుసంవత్సరములనుండి వచ్చుచున్న సాంగత్యమువలన మనకు మొత్తముమీద నిలాభము వచ్చినను నష్టము వచ్చినను సారస్వతవిషయములో మాత్ర మాంధ్రుల మగు మన మాంగ్లేయుల భాషావాఙ్మయములనుండి యనేకలాభములను బొందియున్నామని యంగీకరింపవలసియున్నది ఇంకను ననేకలాభములనుబొందవలసియున్నాము. అందు ముఖ్యము లని నాకుఁ దోఁచినవాని నీక్రిందఁదెల్పుచున్నాను.

(1) సారస్వతదృష్టితో వార్తాపత్రికలను నడిపుట యనునది మనమాంగ్లేయులనుండి గ్రహింపవలసియున్నది. ఆంగ్లములోని గద్యరచన చమత్కృతులన్నియుఁ బత్రికలలోనే పుట్టి పెఱిగిన వని చెప్పవచ్చును. అడిసను స్టీలు అనువారితోఁ బ్రారంభించి యీరీతివాఙ్మయము నేటివఱకును బెరుఁగుచున్నది. పెద్దపెద్దతరగతులకుఁ బాఠ్యగ్రంథములలోఁ జేర్పఁదగు వ్రాతలు వారివార్తాపత్రికలలోఁ బ్రచురింపఁబడుచుండును. ఈవిధమగు సారస్వతము మన మాంగ్లమునుండి గ్రహింపవలసియున్నది.

(2) వాక్యరచన విశేషములను బరిశీలించు నింగ్లీషులోని రెటరిక్ (Rhetoric) అనుకళను మనము వృద్ధినొందించుకొనవలసియున్నది.

(3) సైన్సుకు సంబంధించిన పారిభాషికపదములను యూరోపీయనుభాషలతోనుండి యెట్లు గ్రహింతుమా యని విచారించుచుఁ గార్యహీనుల మై చేతులుగట్టుకొని కూర్చుండుటను మాని యాంగ్లేయు లేరీతిగ లాటినుపదములను నిరాటంకముగఁ దీసికొనినారో యట్లే సంస్కృతభాషలో సార్థము లగు పారిభాషికపదములను మనముసృష్టించుకొనవలసియున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(4) సైన్సుల నన్నింటిని దేశభాషలలోనికిఁ బరివర్తనము చేయవలసి యున్నది.

(5) గ్రంథాలయోద్యమములను స్థాపించియు నిర్బంధోచితప్రారంభ విద్యావిధానము లేర్పఱిచియుఁ బాఠకులసంఖ్యను హెచ్చింపవలెను.

(6) Shelley's Defence of Poetry మున్నగు సారస్వత విమర్శ గ్రంథములను దలఁపించునవైనను మనలో లేకున్నవి. ఎవరినో యొకవ్యక్తిని దూషించుటయో భూషించుటయో మాత్రమే విమర్శ యని మనలోఁ జాల మంది భావించుచున్న ట్లగపడుచున్నది. కాని పైనిఁజెప్పంబడిన గ్రంథకర్తలవలె సారస్వతసమస్యలను నేర్పుతోఁ జక్కనిశైలిలోఁ జర్చించు విమర్శకులు మనలో నింతవఱకును లేరనియే చెప్పవలెను.

(7) ఆంధ్రవాఙ్మయచరిత్రకు సంబంధించిన గ్రంథములు బయలువెడల వలసియున్నవి.

(8) నీతికిని వేదాంతమునకును దేశచరిత్రలకును సంబంధించిన గ్రంథములను సారస్వతములోఁ గూడ నున్నతస్థానము నలంకరింప నర్హ మగురీతిని రచించుట యనుదానిని మన మాంగ్లవాఙ్మయమునుండి నేర్చుకొనవలసియున్నది. గిబ్బను రచించిన రోమకసామ్రాజ్యక్షీణపతనచరిత్ర (Decline and Fall of the Roman Empire) ను మెకాలే రచియించిన యాంగ్లదేశచరిత్ర (History of England) ను బోలిన గ్రంథములు మనభాషలో రచింపఁ బడవలసియున్నవి.

(9) వచనగ్రంథములలోను బద్యగ్రంథములలోను నుత్తమమైన భాగములను వేఱుచేసి చిన్నచిన్న గ్రంథములుగఁ బ్రచురించుట యాంగ్లములో నాచారముగ నున్నది. ఆంధ్ర మీవిషయమున నాంగ్లము ననుకరింపవలసియున్నది.

(10) బి. ఏ. తరగతిలోఁ బాఠ్యగ్రంథముగ నుండఁదగిన వచనకావ్యమింతవఱకు నాంధ్రములో లేకుండుట శోచనీయము. ఈకొఱతఁ దీర్చుకొనుటకు మన కాంగ్లము మార్గదర్శి కావలెను. మనలోఁ గేవలము శూన్యముగ నున్న ఎస్సే (Essay) అను వాఙ్మయవిభాగమును గూడ నాంగ్లేయులనుండి యనుకరింపవలసియున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(11) సభ్యములగు ఘార్సులును, జ్ఞానమును గల్గించు నవలలును నిపుడు మనలో మృగ్యములుగ నున్నవనియే చెప్పవలెను ఆంగ్ల మీవిషయములలో మనకు మార్గము చూప నర్హమైనది.

(12) ఉపన్యాసము నొక కళగా నభ్యసించుట మనలో లేదు. ఎంత పండితులైనను మనవారు మాటలాడునపుడు వ్యాకరణము గాని సామాన్య వాక్యరచనపద్ధతి గాని పాటించుట లేదు. ఆంగ్లేయులలో నట్లుగాక చక్కని శైలిలో నిర్దుష్టభాషలో నుపన్యసించుట పరిపాటియైనది ఆంగ్లేయులే కాక మనవారుఁ గూడ నట్లుచేయుచున్నారు. ఈకళను మన మాంగ్లమునుండి గ్రహింపవలసియున్నది.

(13) వ్యతిరేకదృష్టాంతముచే నాంగ్లమునుండి మనము గ్రహింపవలసిన యొకవిషయమును మనవిచేసెదను. అది గ్రామ్యగ్రాంథికభాషలకు సంబంధించినది. భాషకు స్థిరత్వమున్నది ఏలైనంతవఱకు నుండునట్లు మనము యత్నింపవలె నని చానివలనఁ దేలును. నేటికి సుమా రాఱువందలసంవత్సరముల క్రిత మాంగ్లములో చాసర్ అను నొకకవి యుండెను. ఆతనికవిత్వమనేకవిధములచేత నాంగ్లవాఙ్మయమునకు మకుటమని చెప్పవలెను కాని నేటియాంగ్లేయుల కాకవిరచించిన గ్రంథములను జదివి యానందించుభాగ్యము లేదు. ఏమన-ఈయాఱువందలసంవత్సరములలో నింగ్లీషుభాష యంతగ మాఱిపోయినది. మనమన్ననో సుమారు వేయిసంవత్సరములనాఁటి నన్నయభట్టు రచించిన భారతభాగము నాస్వాదింపఁగలుగుచున్నాము అందులకుఁ గారణము మనము భాషలో మార్పునుగలుగనీయకుండుటయే ఆంగ్లాంధ్రభాషావాఙ్మయములలోని యీవ్యత్యాసమునుబట్టి భాషలో మార్పు గలుగనీయ రాదను నొక పాఠమును మనము గ్రహింపవలసియున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్రంథస్వీకారము.

నెచ్చెలి:—కవి, బ్రహ్మశ్రీ శ్రీపతిశాస్త్రిగారు- వీ రాంధ్రలోకమున నపారపాండిత్యవిఖ్యాతిఁ గాంచిన కీ శే. శ్రీభద్రాద్రిరామశాస్త్రులవారికు మారుఁడు.

"మృదుమధురపదలలితమును, సనాతనాధునాతన భావమిలితమును, విశుద్ధధారాకలితమును నయి యలరారుచున్న 'నెచ్చెలి' సహృదయబృందమునకు నెచ్చెలియే.....కవి యొనరించిన యీమహాన్వేషణమున సర్వమతములును సమత్వము నందె ననుట మహాగభీరభావభరిత మని విమర్శకవరేణ్యులంగీకరింపఁగలరు నెమకుటలో మూర్తిత్రయంబు కరఁగి ముద్దయయ్యెను. మహాప్రకృతి మహేశ్వరునితో వియ్యమందెను. దశదిశాహ్యాప్త మగు వైవిధ్య మంతయు నేకత్వశోభను బొంపొందెను. అయ్యదియే ముమ్మొనలసిలువకు మూలదండను. అట్టిదియే శ్రీపతి యైక్యానుసంధానము. ఇంత మహోత్కృష్టభావసంపద నింతపిన్నవయస్సునఁ గాంచఁగలిగిన యీకవి కడుంగడు ధన్యుఁడు."

కథ:--నిద్రలో నెవ్వరో మేలుకొలిపినట్లయి యన్నిదిక్కులవెదకఁబోవును, గలవచ్చును. ఆకలలోఁ గని వివిధవిషయములు చూచును. చూచినవానినెల్ల మనకు హృదయంగమముగా నుండున ట్లలంకరించి చెప్పుచు వెదకివెదకి తుదకు నెచ్చెలింగాంచి నిర్వృతిం బొందును

"నెమ్మదినెలకొన్న నినుఁగాంచలేక, ఆలయము లని దివ్యస్థలము లని
మఠము లని భజనమందిరము లని, మునుఁగుట లని నోము లని పూజ లని
యింక నేమేమొ యనేకవిధముల, ఒడినున్నబిడ్డకై యూరెల్ల వెదకు
తల్లిపోలికఁ దల్లడిల్లిపోయితిని, ఎట్లుకోరిననట్టులేయుండు నిన్ను
నెవరెట్టినామంబు లిడిపిల్చికొన్నఁ,బ్రణవాంతరం బయి ప్రణయార్థమగుచు
నెచ్చెలియను పేర నేఁబిల్చికొందు"

ఈవాక్యములకే నెచ్చెలియనుగ్రంథము ప్రమాణ మగుచున్న దని మేము తలంచుచున్నారము. మంజరీమార్గము నిర్దుష్టముగ నిరర్గళధారతో విరాజిల్లుచున్నది. ఇందుఁ గవికిఁ గలపాండిత్యము వెల్లడి యగుచున్నది. అభిప్రాయము స్పష్టపడుచున్నది. శ్రీపతిశాస్త్రిగారు బహుకాలము ద్రవిడదేశములో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నుద్యోగవశమున నుండియును మాతృభాషను గమనంగృషిసల్పి యిట్టికావ్యము నాంధ్రలోకమున కొసంగుట మాతృభాషాభిమానము.

దీనివెల రు 1-0-0. చెన్నపురి వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండు నన్నువారియొద్దఁగాని, కాకినాడలోఁ గవిగారియొద్దఁగాని దొరకును.

సంస్కృతవాఙ్మయచరిత్ర — ప్రథమసంపుటము. వైదికవాఙ్మయము.

ఆంధ్రవిశ్వకళాపరిషద్గ్రంథమాలలోని పదియవగ్రంథము.

ఆంధ్రవిశ్వకళాపరిషత్తు రిజిస్ట్రారుగారు దయతోఁ బంపినది.

బ్రహ్మశ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారనేక వేదశాస్త్రగ్రంథములు పరిశీలించి వేదకాలనిర్ణయములను వేదధర్మములను దత్తత్కాలీన పురుషాచారభేదంబులను విస్పష్టముగాఁ దెలియఁజేయు సంస్కృతవాఙ్మయచరిత్రము ప్రథమసంపుటమును బూర్తిగాఁ జూచినాఁడను. వారిప్రతిభావిశేషమును నైపుణి యు నుఁ జాలఁ బ్రశంసనీయము లై యున్నవి. చిరకాలమునుండి వేదము లపౌరుషేయము లని కొందఱు నీశ్వరకృతము లని కొందఱును జెప్పుమననైయాయిక వేదాంతశాస్త్రసిద్ధాంతకర్తల యభిప్రాయములను, ఆధునికనవనాగరకుల కాలనిర్ణయసూచక మైనశిలాశాసనగ్రంథాదినిరూపణలతో సమన్వయముచేసి వేదశాస్త్రములు సకలమతగ్రంథములకంటె బహుప్రాచీనము లని స్థిరపఱిచి హిందూమతమునకు మహోపకారమును గావించినారు. వేదమందు ఋషులుగా మంత్రద్రష్టలుగా వ్యవహరింపఁబడు ఋషు లందఱును బూర్వమందున్న మంత్రములను స్మరించి విశదీకరించినవారే కాని నూతనస్రష్టలు కారనువిషయమును శ్రీశాస్త్రులువారు విశదీకరించుటచే వేదము లనాదు లని చెప్పుశాంకరసిద్ధాంతమును స్థిరపఱిచినా రని నేను విశ్వసించుచున్నాఁడను.

శ్రీశాస్త్రులవారు, ఉత్తరధ్రువము హిమప్రళయానంతరయుగారంభ మనుశీర్షికాప్రారంభమందు "క్రీస్తుపూర్వము ౧౦,౦౦౦ లేక ౮,౦౦౦ సంవత్సరములు వేదసూక్తములందలి యనేకవిషయములు హిమప్రళయపూర్వకాలమందలి వనివైదికఋషు లెఱుంగుదురు. బహుపురాతనము లైన యావిషయములే సూక్తరూపమును దాల్చినవి" అని వ్రాసియున్నారు. ౧౦ వేల ౮ వేల సంవత్సరములకుఁ బూర్వమం దీమహర్షులు తెలిసికొనినవిషయములు, అంతకంటెఁ బ్రాచీనులయిన ఋషిపరంపరయొక్క సూక్తములవలనఁ దెలిసికొనియుంచురు. అందుచే

తనే వేదములకు శ్రుతు లనుపేరు సార్థకమైనది. శబ్దార్థము లనాదు లని మన శాంకరమతసిద్ధాంతము. కనుక యీవిషయమునే శాస్త్రులవారు, విషయ ములు సూక్తములును బహుపురాతనము లని సూచించినా రని నేను దెలిసి కొనుచున్నాఁడను. సమస్తవిషయములయందు నిరుపమాన మైన పాండిత్య మును లోకోపకారార్థమై వినియోగించిన శాస్త్రులవారి నవీనప్రతిభావిశేష మున కభినందనములు చేయుచున్నాను. సంస్కృతమందుఁ గాలనిర్ణాయకచరి త్రములను విమర్శగా వ్రాయని లోపమును పరిహరించి క్రొత్తదారిని జూపించిన శ్రీశాస్త్రులువారును, నట్టిపారియుద్గ్రంథమును బ్రకటించి యాంధ్రదేశమునకు మహోపకార మొనరించిన యాంధ్రవిశ్వకళాపరిషత్తువారును నాంధ్రలోక మునకుఁ జిరస్మరణీయులు. దీనివెల రు. 3. వం॥ వేం॥

కళ్యాణ.

— కళ్యాణ. —

శ్రీశివాంకము—హిందీ- గోరక్‌పూర్‌నుండి శ్రీయుత హనుమాన్ ప్రసాదపోద్దార్ మహాశయులయు శ్రీయుత చిమ్మన్‌లాల్ గోస్వామీ ఎం. వీ. శాస్త్రిమహాశయులయు సంపాదకత్వమున నెనిమిది సంవత్సరములనుండి వెలు వడుచున్న "కల్యాణ" హిందీపత్రికయొక్క, ఆగష్టు, సెప్టెంబరు-శ్రావణభాద్ర పదముల (8 సం. 1-2 సంచికలు) సంచిక యేకముగా శ్రీశివాంకమను పేరఁ బ్రకటింపఁబడినది. స్థాలీపులాకన్యాయమునఁ జదివి సారాంశమును గ్రహించి తిమి ఈయంక మపూర్వ మైనది.

తొలుదొలుత బ్రహ్మసూత్రములు, శ్రీశంకరాచార్యుల శివానందలహరి, అప్పయ్యదీక్షితుల స్తోత్రములు చేర్పఁబడినవి. ఇందుఁ వేదములు, ఉపనిష త్తులు, సూత్రములు, తంత్రములు, ఆగమములు, పురాణములు, కావ్యములు, నాటకములు, స్తోత్రములు, స్థలపురాణములు, క్షేత్రమాహాత్మ్యములు, సాధుగీ తములు, భక్తోపాఖ్యానములు, లోనుగా సంస్కృతాది దేశభాషలపర్యంతముఁ గల సద్గ్రంథములనుండి ప్రమాణములఁ గ్రోడీకరించుచు బహువిధామూల్య వ్యాసములతో శివతత్త్వము చక్కఁగా వివరింపఁబడినది. ఆయాయి కథాభాగ ములు బోధపడునట్లు నడుమనడుమఁ జిత్తాకర్షకము లగు నేకవర్ణ ద్వివర్ణ బహువర్ణచిత్రము లనేకములు పొందుపఱుపఁబడినవి. శివవిషయశంకలకన్నిం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

టికీ నిందు సమాధానములు దొరకును. కార్యాంతరనిమగ్నులగు భాషాభిమానభక్తుల కిది హస్తపుస్తకముగా నుండును. ఈశివాంకమున శివకేశవుల కభేదముం దెల్పుట వీరిముఖ్యోద్దేశముగా నున్నట్లు మొదట ముఖపత్రము పై హరిహరరూపశిల్పప్రతిమను బొందుపఱచిరి. అనిషయమై యభేదవిషయములు పెక్కులు వ్రాసియున్నారు ఉత్తరదక్షిణదేశములలోనున్న శివభక్తుల ఛాయాపటము లిందుఁ గలవు. శ్రీకాళి, శ్రీరామేశ్వరము, శ్రీశైలము, తండావూరు, మధుర, కపర్దితీర్థము, భువనేశ్వరము, వైద్యనాథము, మొదలగు శివస్థలముల లోని గోపురముల యాలయముల చాయాచిత్రపటము లిందు విశేషముగఁ జేర్చి యున్నారు. బహువర్ణచిత్రము లన్నియు నతి మనోహరములుగా నున్నవి. పార్వతితపస్సు, సతీశరీరమును శివుఁ డెత్తికొనిపోవుట, హాలాహలభక్షణము, వ్యాఘ్రపాదలింగపూజ, కాశీలో శివుఁడు తారకమంత్రోపదేశము చేయుట, ధ్యానమగ్నశివుఁడు మొదలగు ననేకములు మెచ్చఁదగినవి.

ఈశివాంకమునందలి వ్యాసకర్తలెల్లరును సంస్కృతాంగ్లేయాది వివిధ భాషాకోవిదులును, ఆస్తికులు నగుటచేఁ బాఠకులకు దృఢమతాభినివేశముక లుగును. హిందీభాష బహుమృదులముగా నిర్దుష్టముగా నున్నది. ఇట్టివే, రామాంకము, గీతాంకము మొదలగు మొన్ని వీరు ప్రకటించినట్లు మేము విని యున్నారము.

కల్యాణ సంవత్సరమునకుఁ జందా రు. 4-8-0. శ్రీశివాంకము వెల రు. 3.

KALYANA—SRI SIVANKA (Hindi.)

We have great pleasure in announcing to our readers that the Joint Editors of the Hindi Journal 'Kalyana' published from Gorakhpur have issued Parts 1 & 2 Vol. 8 under the title of Sivanka This is a continuation of the Editor's laudable attempts in the past, —the Ramanka, Gitanka etc. The issue under review consists of a series of articles by eminent scholars and is profusely illustrated. Drawing abundantly on the materials in the Vedas, Tantras, Agamas, Puranas, Kavyas, and other books, the articles discuss Sivatattva in diverse aspects and aim at pointing out the oneness of Siva & Kesava. Names do not matter and the ultimate reality remains one & the same whether the sectarian call Him Siva or Vishnu. The illustrations not only touch upon the themes discussed in the work but also consist

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

of the various temples dedicated to Siva in Benares, Rameswaram, Srisaila, Tanjore, Madura and other places. The frontispiece illustrates the image of Harihara in accordance with the intention of the Editors. We have every reason to hope that a perusal of the work leads one to the path of religion specially in these days when tenets of all leading religions are put to the test of strict scrutiny and subjected to unbelief and doubt.

Kalyana-Annual Subscription for the Journal is Rs. 4-3.
Sivanka alone Rs. 3-0-0.

ఓరుగల్లు సామ్రాజ్యము—చారిత్రికనవల- ఆయుర్వేదభూషణ పండిత వీటూరి వాసుదేవశాస్త్రిగారిచే రచియింపఁబడినది. క్రొనులో 334 పుటలు, నలువదిప్రకరణములుం గలది. ఇందలివిషయము- ప్రతాపరుద్రుని పరిపాలనా కాలమునాఁటిది పద్మనాయక కెలమపంకజు లగు మధుమతీ మాధవు లిందు ముఖ్యపాత్రములుగా ప్రవేశపెట్టఁబడిరి. నాఁడు ప్రతాపరుద్రునకు లింగధారులును ఆరాధ్యులును మతగురుప్రలుగా నుండిరి. ఈశైవులు జైనమతముపై ద్వేషమును వహించి వివిధమా యోపాయము లచే జైనుల దేశభ్రష్టుల గావించిరి. దేశభ్రష్టు లగు జైనులు, పరదేశములకు బోయి యోరుగల్లు గుట్టంతయును వారి కెరంగించి ప్రోత్సహించి యోరుగల్లుసామ్రాజ్యముపై దండయాత్రల వెడలింపజేసిరి. మతమే ప్రధానవిషయము గాగల చారిత్రకనవల కిదే ప్రథమము.....మధుమతి మాధవుని ప్రేమించినది. మాధవుడు మధుమతిని ప్రేమించినాఁడు. ఉభయులకును వియోగమేర్పడినది. మధుమతి నెన్ని యో కష్టము లెదుర్కొన్నవి. ఆత్మబలవిశ్వాసములతో నామె స్వధర్మరక్షణ మొనరించుకొని స్త్రీలోకమున కాదర్శస్థాయి యైనది.....కామపాలుఁడు తనయందముపై నాధారపడి మధుమతిని లోబఱుచుకొన యత్నించి విఫలుఁడైనాడు. ప్రేమసాధనమునకు.....గుణములును విద్యయును ప్రధాన సాధనములుగాని సౌందర్యముకాదని మధుమతి చరిత్రమువలన చక్కగా బోధపఱుపబడినది." అని యిట్లుగా నీనవలలోని సారాంశమును పీఠికలో మా॥ చేకూరి వెంకట అచ్యుతరావు ఎం. ఏ. ఎల్. టి. గారు తెల్పినవిషయములం బట్టియే పాఠకులు దీనిలోని విషయము గ్రహింతురు. దీని వెల రు 1. గ్రంథకర్తగారి యొద్ద రాజమహేంద్రవరములో దొరకును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

కాకినాడ.
రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౨. | శ్రీముఖనామసంవత్సరము ఆశ్వయుజకార్తికసంచికలు. | సంచిక ౪.

ఆంధ్రితద్విశిష్టత.

—: మహాకవి కాశీభట్ట కృష్ణరాయశాస్త్రిగారు, సలూను :—

ఆంధ్రితద్విశిష్టతాప్రతిపాదనాకార్య మాంధ్రునకు జన్మస్వాభ్యమును సహజధర్మమును నైనను నాంధ్రేతరుఁ డన్న యాంధ్రితద్విశిష్టత శ్రావ్యతర మనియు నత్యంతవిశ్వాసపాత్ర మగు ననియు ననుట ప్రమాప్రాబోధికులకుఁ బరమహర్షకారణ మైనను దత్ప్రమాతీతాత్మానుభవైకరంజితాంతరంగాంధ్రజన మండలమున కఖండానందసముత్పాదక మగువిషయ మాంధ్రముఖప్రణుతాం ధ్రితద్విశిష్టతానువాదకకార్య మగునను పటుమతిఁ బలుకు నన్ను మన్నింపరే నిలింపవాణీనితాంతకాంతత్రిలింగవాణీమనోనాథులారా ?

ఆంధ్రు లనియు నంధ్రు లనియుఁ బిలువఁబడు నీయాంధ్రులవాణియే యాంధ్రి యగును. ఇది యత్యంతప్రాచీన మగుభాష యని యెతఁగెయశ్రుతి ముఖమున నెఱుంగుదుము. అత్యంతశ్రావ్య మని "తెలుఁగులెస్స" యనుకృష్ణ రాయోక్తియు "Telugu is the Italian of the east" "ఆంధ్రి ప్రాచ్యేటలీ భాష యనగఁ జెల్లు" అను పాశ్చాత్యపండితుని (C. P. Brown) వాక్యము వలనను సుదృఢముగ ననఁగలము. మధురాతిమధుర మాంధ్ర మని యాంధ్రా నుభూతియయ్యు నాంధ్రవాఙ్మయము నన్నయపూర్వ మగునది లభింపదే యని మాత్రము వాఙ్మయప్రాచీనత్వస్థాపనాభిలాషులకుఁ గొంత తద్విషయమున విషాద ముంతకాదు. అయినను నన్నయపూర్వమున నేరూపమునను వాఙ్మ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

య ముండెనని వాజ్మయవిశారదులు క్రమశిక్షణ లంద ఆంగీకరింతురు. వాజ్మయా లాభమును నెపముగఁ గొని తమిళ మూకాశమున కాదినే నృష్టింపఁబడె ననియుఁ దజ్జన్య మాంధ్రం బనియు ననుట యనుచితము. ద్రావిడశబ్ద మార్య వాజ్మయమునఁ బ్రాచీనప్రయోగము లభింపదు. ప్రపంచమున నెందును వాజ్మ యము లేని యాయతిదుర్మా కాలమునఁ బాపనవేదవాజ్మయ ముదయించెను. అం చాదివేద మను 'ఋగ్వేద'మున "ఆంధ్ర" స్మృతి గలదు. అంధ్ర మతిప్రాచీ నము నతిమధురము ననువాదము సుస్థిరము.

ఆర్యసంప్రదాయ మాంధ్రులకుఁ బిత్రైతిహ్యక్రమాగతము. ద్రావి డసంప్రదాయ మాగంతుకము మాధ్యమికమును నగును. ఆంధ్రులు పంచ ద్రావిడులలోనివా రని యనుటయుఁ గాలానుగుణ్యముగఁ దాత్కాలికముగ ననుటయే యగును. పూర్వవాజ్మయమున లభింపదు. ఇంతకును నన్నయ్య భట్టారకుఁడే తనభారతమున నొకచో ద్రావిడులను శ్వేతరులనుగఁ బేర్కొని గర్హించుటవలన నన్నయ్యనాఁటికి నాంధ్రులు తాము ద్రావిడుల మని యనుకొ నలే దని స్పష్టముగఁ జెప్పవచ్చును.

మ. ద్రవిడాభీరతురుష్కబర్బరపులిందవ్యాప్తిదుష్టంబునై యవనీభాగము పాడగున్ ..... (ఇత్యాది)

దక్షిణాపథమువా రగుదురా యన్న నగుదు రనియే ప్రత్యుత్తర మిచ్చితీఅవలయును. అగుచో దాక్షిణాత్యు లనియు వారు ద్రావిడవాచ్యు లనియు నట్లగుట నాంధ్రులు ద్రావిడు లనియుఁ దర్కించుట నిష్ప్రయోజనము. సంప్రదాయముగ నజ్ఞవమువారు ద్రావిడు లని పిలువఁబడుచుండుటచేతనే యాంధ్రదేశమున స్థిరపడియుఁ గొందఱు ద్రావిడుల మని యనుకొనుచున్నారు. అట్లే వ్యవహరింపఁబడుచున్నారు. ఇఁక నాంధ్రు లట్టివా రన్యదేశములయం దాంధ్ర లనియుఁ దెలుంగు లనియు వ్యవహరింపఁబడుచున్నవా రగుటనాంధ్రు లుఁ ద్రావిడులు గారు.

ఆంధ్రు లనార్యులా:—దస్యుగణపతితు లగుటనాంధ్రులు దస్యులు ననా ర్యులు నని యనుటయు నబాధితము గాదు. శప్తార్యులు విశ్వామిత్రపుత్రులు దస్యుజాతివా రనుట యనస్వితవాక్యము. మఱియు నైతరేయబ్రాహ్మణ మైతి హాసికబుద్ధితో సర్థవాదమర్యాదతో నన్నది కాని సిద్ధాంతవాక్యముగఁ బలు కదు. నాశ్రుతి యాంధ్ర ప్రాచీనత్వమాత్రోపయోగి యగుని గ్రహించుటయె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సముచితవాదసరణి యందును. మను స్మృతి మున్నగువానిలోఁ గల వాక్యములు సమన్వయముచేసికొన్నఁ బూర్వోత్తరవిరోధము లుండవు. ఆమను స్మృతిశ్లోక మును దదనుబాదకశ్లోకములును బ్రక్షిప్తములుఁ బ్రమత్తములు నని యన్యోన్య వ్యాఖ్యాతలే యభిప్రాయపడిరి. మఱియుఁ గొన్నింట నాశ్లోకములే లేవు. అట్లగుటచే నాంధ్రులు దస్యులు గారు. పురాణములలో నాంధ్రచాణూరాదులు రక్షస్సులు గలరు. వారు తాత్త్వాలికాసురవాచ్యు లని నానమూధానము. శ్రీకృష్ణునితల్లి యార్యజాతయై మేనమామ కంసుఁ డసుర కాలేదా ఇట్టివే పౌరాణికములు. వేదములలో నొకచోటఁ గృష్ణుఁడు దస్యుఁ డని యున్నది. కాని శ్రుతి స్మృతిపురాణేతిహాసాదుల ననిన్నింట నాంధ్రప్రశంస గలదు. ఖాండాంతరము వర్ణించిరి. అట్లగుట సంప్రదాయసిద్ధముగ నాంధ్రశ్వ మవిచ్ఛిన్న ముగ నాఁటఁ గోలెఁ దామరతంపరై పెంపుగాంచుచున్న దన్నఁ గా దనువా రుండరు. అయి నను "But the Andhra Kings and the Andhra tribes have disappeared without any trace from the second century" శ్రీనివాసయ్యంగా రనువారు "Indian Antiquary" అనుపత్రికలో వ్రాసిరి. ఈవ్రాత సాహసము. ఏదో శాసనమునఁ గానరా దనునెపమున విమర్శకులు వేగపడుట తగవే? అల్లే యగుచో దేశగానము (National Anthem) న రవీంద్రకవీంద్రులు మన "ఆంధ్ర" శబ్దమును జేర్చలేదు, కాన, మన మున్నను లేనివారమే యగుదుమా! వాదమర్యాద యాశీతిమున్న నేది యేమిగాదు. అది యట్లుండ నిండు. వాజ్ఞ్యవహారమున నాంధ్రులు ప్రాచీనులు నార్యులనియే సుదృఢముగ నిర్ణయమగును.

ఇఁక మఱొక్కయె త్తువెత్తుగఁ బన్నదురు. శబరపులిందాది సాహచర్యమున నాంధ్రశబ్దమును స్థానపరీక్షఁబట్టి శబరాదితుల్యదస్యువాచక మని యందురు. కాని యందలిశాబ్దనియతి నరయరు. అల్పాచ్ఛబ్దమున దాక్షిణాత్యజనకథనానుక్రమమున నాంధ్ర మని వాడి రనుట మఱితురు. ఆచార వ్యవహారము లనార్యములు గావని యెట్టివాఁడు నెఱుంగును. ఆంధ్రుల యాచారములు యథార్యము లైనట్లే యితరభాగములవారి యాచారము లును గావని చెప్ప సాహస మని యనుకొన రని యనుకొందును. విశ్వగుణాదర్శనములలో ననేకులు గర్హింపఁబడలేదా? ప్రాచ్యశాస్త్రపద్ధతి నెంత విశ్లేషించినను నాంధ్రు లార్యేతరు లనువాద మణుమాత్రమును నిల్వదు. కావునఁ బాశ్చాత్యులపద్ధతి నవలంబింతురు. ఫలమేమో?

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాపాలికనిర్ణయశాస్త్రము:—వీరిసిద్ధాంతములు విభిన్నము లై సర్వ సామాన్యాంగీకృతములు గానివై యున్న ల్లాశాస్త్రమును గూలంకషముగ నరయుచో నెఱుకపడును శాస్త్రజ్ఞాభిప్రాయదార్ఢ్యము మన్నింట నట్టిదే కానిండు. అయినను విమర్శింతము. "The Aryan type.....is marked by a relatively long (Dolichociphelic) head a straight finely cut nose (Leptorrhine) a long symmetrically narrow face, well developed regular features and a high facial angle"— Haddon-Study of Man—

ఇట్లు తదేకాధారముగ సిద్ధాంతాభాసములను న్యాయుచుండుట పరిపాటి యయ్యెను. అట్లగుచో "భస్మాంత మిదగ్ంశరీర" మ్మను ధర్మముగల యార్యుల కపాలాద్యంగోపాంగములు పరీక్షకు లభింపవు కావున నీశాస్త్రము గగనహర్మ్య మని సమాధాన మియ్యరాదా ?

అన్నిదేశములలో జాతినిర్ణాయకసూత్రము లేవి పాటించిరో వానిని మనదేశమున వినియోగించుచో ఫలిత మేమగునో చూతము గాక. అంతకు నీసిద్ధాంతములను సందిగ్ధసందిగ్ధములుగ గ్రహియించుటయే తగవు. "The general conclusion seems to be that in Europe the influence of race is to a great extent observed by other factors... ..

Indian Empire—Ethnology and caste.

ఇతరవిషయసమన్వయము గావలయు నని పాశ్చాత్యులే నమ్మతించిరి. ఇక మనయార్యు లీకపాలాద్యుపాంగపరీక్ష జాతినిర్ణాయక మనక భావిభూతి నిరూపక మనియు నది సాముద్రికశాస్త్ర మనియుఁ జెప్పిరి.

శ్లో॥ ఉన్నతనాసః సుభగః గజనాస స్యా తుఃఖీ.....

మస్తక మిభకుంభనిభం భూమిభుజామ్.....ఇత్యాది సాముద్రికశాస్త్రోక్తులరయఁ గపాలజ్ఞులకని యదే యేమో యనుకొనఁగూడదా ? ఆంగ్లులును నీయార్యసూర్గమును ద్రోక్తిరి. 'A round head invariably denotes a slow thinker' అని యనిరి. కావునఁ గాపాలికులుఁ దదంతఃపాతులు నన్న వానిఁ బట్టి యార్యులు దస్యుల నియో ద్రావిడు లనియో నిశ్చయింప నలవి గాదు. మఱియు ద్రావిడ మేది యని చెప్పుట కష్టతర మనియుఁ గొంద ఱందురు. A more intricate Problem, however, is the settlement of the so called Dravidian question."—B. S. Guha-Ph. D., గా రనిరి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంఘము:—ఆర్యసంఘము నార్యతమే యాంధ్రులది యగుటను నయ్యో బుషులగోత్రములవా రగుటను నాంధ్రు లార్యులే. వేదములు శాఖలు నన్నియును యథార్యము లగుట నాంధ్రు లార్యులే యగుదురు.

భాషాశాస్త్రము:—అన్నియును విశ్వసనీయము లగుట నిక్షేపములాగు భాషాశాస్త్రమునుబట్టి యాంధ్రులు ద్రావిడు లని నిర్ణయించి యాంగ్లజనుల నందఱ నించుమించు తనవలెనే జిక్కించుకొన్న 'కాల్డువెల్లు' పండితునకు ద్రావిడు లందఱుఁ గృతజ్ఞులు కావలయును. ఈపండితుని పరిశ్రమమునకుఁ దోడు శ్రీశేషగిరిశాస్త్రిగారి కృషియు నవ్వల నందఱికష్టమును నేకమై ద్రావిడవంశ మని యొకబలవద్బాహ్యాణార్థము సిద్ధ మయ్యెను. భాషావిషయ పరిశోధనములు జరుగకున్న ను "కాల్డువెల్లు" గారి యనుగులజాడల నంద ఱేఁగుచున్నారు. నందేహించినవారిని శుద్ధచ్ఛాందసు లనుచున్నారు.

పాశ్చాత్యులు "ఫైలోలజీ" యనునదియే స్వాభ్యులశిక్షాశాస్త్ర మని యెఱుంగవలయును. ద్రావిడభాషావర్గ మని యాంధ్రము ననుటకుఁ జూపిన హేతువు లెల్లను ఖండించుచుఁ దెలుపఁదలఁచిన నొకమహాగ్రంథ మగును, గావున, సంగ్రహించి తెలిపెదను. పదములు, పదార్థములు, సంఘటన, వ్యాకరణపద్ధతి, విభక్తి, తదర్థానుబంధక్రమము మున్నగునవి సదృశము లయి సన్నిహితము లయి యుండుటచే నీయాంధ్రము ద్రావిడవర్గమునకుఁ జెందిన దని యనవలసివచ్చును. ద్రావిడవర్గ మని పేరు పెట్టుటకంటె నాయభిప్రాయ మున నాంధ్రవర్గ మని పేరు పెట్టుట యుచితతర మని యందును. వింధ్యకు దక్షిణమున నున్నవర్గ మంతయు నాంధ్రవర్గ మనియే పిలువవలయును. అట్లే వైదికశ్రుతి గలదు. పురాణములయందును నాంధ్రదేశము నిషేధింపఁబడ లేదు. ఇంతయేల ? ఆర్యభాషాతదుచ్చారణసామ్యాదృశ్యము వైదికమున లౌకికమునను యథాశిక్షితముగ నాంధ్రమునఁ దక్క మఱి యేయితరదాక్షిణాత్యభాషలయందును లేదు. "అ" వర్ణమును 'ఒ' వర్ణముగఁ గొంద ఱుచ్చరింతురు. కొంద ఱేమో యాఁత నుచ్చరింతురు. 'ఋ' 'ఌ' వర్ణంబుల గతి యెట్లయ్యెనో విజ్ఞు లెఱుంగుదురు. క, చ, ట, త, ప, వర్గంబులను గొ, చొ, టొ, తొ, పొ, వర్గంబులుగను మఱికొందఱు క జ చ ఞ లు గను గొంద ఱాంధ్రులు విసరులతోడను బలుకఁ దెలుఁగునుడికారముల పొందికకు మెచ్చు కొనితీరవలయునుగదా! అఱవలకు సరళము లే లేవు. వర్ణోచ్చారణమున నాం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ధ్రులమార్గము యథార్యమునరా? అక్షరాకృతులును నార్యసమ్మతము లగు ననుట కుదాహరణముగ రెండుమూడక్షరములఁ జూపుదును. అకారము శేషశాయి విష్ణువు. ఆకృతియు నర్థము నట్లే యగును. "ఇ" బ్రహ్మాకృతి. ఆకార మాత్మజాతాకృతి నొందినది. దానికది యర్థ మగుటయే ప్రమాణము. ఉకార మీశ్వరాకృతి. దక్షిణామూర్తియు శిరమున గంగయు నున్నయాకృతి. 'క' కామునియాకృతి. ఆతనియాకృతి ప్రతీకలక్ష్య మగుట నెక్కిడి న ధనువునాకృతి 'క' వర్ణమును గ్రహింపుఁడు. ఇట్లే సర్వవర్ణములకు నార్యసంప్రదాయార్థములు గలవు. నాయాక్షరికోపన్యాస మను గ్రంథ మరయుఁడు. అందు వివరములుగ నీయాశయము వ్రాయఁబడెను. మంత్రశాస్త్రములో నున్నట్లే యక్షరక్రమము గలదు.

పదములు:—హాలంతముగ నుచ్చరించుట యస్వాభావికము. ఆంధ్రమున కాకపటపద్ధతి లేదు. పద మనుటకు మాట యని యాంధ్రమునఁ గలదు. పద మనునప్పుడు బ్రహ్మాండమైనంత శాస్త్రచర్చ గలదు. సుబంతమా తిజంతమా తదుభయమా శక్తమా యని యనేకప్రకారముల వివదింపవలసి వచ్చును, కాని, "మాట" యనునప్పు డేచిక్కును లేక పదమునకుఁ గలయఖలచ్ఛాయలును మాటయందుఁ గలవు. మాట యనఁగా వాక్య మనియు నర్థ మగును. పదమునకును నట్టియర్థమే వ్యాకరణపారీణులు చెప్పఁదొడంగిరి అట్టిమాటలు హాలంతము లగుట యస్వాభావిక మని హల్లులు సాచ్ఛములుగ నుచ్చరింపవలసిన సంప్రదాయమే నొక్కిచెప్పును. మఱియు నుచ్చరించువాఁడును గడుఁగష్ట మనియే యొప్పుకొనును. ఇంతకును నాంధ్రమున మాధుర్యము గల దనుట కీయజంతత్వమే ప్రధానాంగము. పూర్వము భాషాసంప్రదాయ మజంతవంతమై యఖిల ప్రపంచమున నుండెనేమో యని యేకాక్షరకోశపరిశీలనమున స్ఫురింపకమానదు. పొల్లు హల్లుగ నున్న యేకాక్షరపద మొక్కటేని లేమి కేమికారణము కల్పింతుకో? కావుననే వైదికమునను లౌకికమునను గల హాలంతపదముల నుచ్చరించునప్పు డుచ్చారణమాత్రప్రయుక్తాలంబస్వరములను వాడుట కలదని యొప్పుకొని తీఅవలయును గదా!

ఇట్టిపదముల యుచ్చరితరూపము సంప్రదాయవేద్య మనియే వేదజ్ఞసమయము. కాని వేదమునందే యాస్వరప్రాధాన్య మనియు లౌకికమున కక్కఱలే దనియు ననుచున్నాఁడు. అట్లన్నను జాత్యపరిభాషాధ్యాయములలో లౌకికమునను స్వర

CC-0. Mumukshu Bhawan Varanasi Collection. Digitized by eGangotri

ప్రాధాన్యమున్నదని యెఱుంగుదురు. ఆలంకారికులును శబ్దార్థనిర్ణయవృత్తులలో స్వరమునుగూడ గ్రహించిరి. కాని "కాకు" స్వర మనిరి. అయినను వ్యాకరణమునఁ గలనమానధాత్వాదిస్వరములు శోకమున నెట్లు చచ్చునను; కావునలోకమునను స్వరము గలదని సమ్మతింపవలయును. ఆస్వరమాంధ్రమునఁ బ్రచురముగఁగలదు. అంతయును సంకరమై పోవుచున్నది. అది కాలధర్మము, ఆస్వరభ్రంశమే యపభ్రంశాదిభాషలకుమూలము. ఆంధ్రీశౌరసేన్యాదిభాషల కీస్వరవైస్వర్యమే మూలకారణము. ఇన్ని హేతువులఁబట్టి యాంధ్ర మార్యమనవలయును. ఆంధ్రమున "అగ్గి" అను పద మెట్లు వ్యుత్పన్న మయ్యెనో విచారింపుఁడు. "అగ్నే రంత్యహలో లోపః। శేషస్య ద్విత్వమ్॥ అని విధించి యిది ప్రమాణమని చూపుట తగదు. ఏల లోపించి దానికి ద్విత్వప్రాప్తి కలిగెనో విచారింపఁదగును. ఆంధ్రోచ్చారణా సంప్రదాయము వ్యంజనమాత్రమును ద్విత్వము గావించుట యగునుగదా ? 'అగ్న్ ఇ' అను 'అగ్' అనుదాత్తమై 'ని' (న్ + ఇ) అనునది యుదాత్త మై యుచ్చరింపఁబడుటచే 'అగ్' 'అగ్గి' అని యు, 'ని' ఉదాత్తస్వరోచ్చరిత మగుట 'ని' పూర్వవర్ణవిలక్షణ స్వరవత్త్వమాత్రవ్యవధాపిత మగుట 'ని'లోని హలంశము పోయి నిలిచినపదమే 'అగ్గి' యయ్యెను. మఱికొంద ఱాయుదాత్తమును దీర్ఘస్వరభ్రాంతిచే 'అగ్గీ' యని యనిరి. వేఱొక కొందఱు 'ని' యనునంత్యమును స్మరించి పూర్వవర్ణమును గలిపి 'నిగ్' నిగ్గు, నివ్వు, నిప్పు, గ నుచ్చరించిరి. గ, వ, ల వినిమయమువలన "నివ్వు" వ, వ, ల మార్పువలన (దీప—దివ్వె, వాపి—బావి) నిప్పుగాఁ బలికిరి. నిప్పే భ్రంశమై "నెరుప్ప"గ మాఱెను. ఇట్లు స్వరవిశేషములఁ బాటించి దాఁటించినవా రగుట నొక్కభాషయే పెక్కురూపములఁ బొందెను. బ్రిటనింగ్లీషు, అమెరికాయింగ్లీషు నన్నట్లు నిశ్చయముగ నాయాభాష లాయాదేశముల నుండుట మాఱిన యొక్కభాషయే యగును. ఆంధ్ర మనఁగ సన్నిహితదక్షిణమున స్థిరపడిన యార్యుల యార్యభాష యని యనవలయును. అట్లే తదితరములు గొన్ని గలవు. కావున నాంధ్ర మార్యభాష యగుచున్నది. మఱియు నీవిషయము నూతన మగుట నగ్ని నగ్గి సేసిన సుమిగిలిన పదముల కీ వ్యుత్పత్తిక్రమము పట్టునా యని శంకించి వాదమున కిప్పుడే స్వస్తి చెప్పవలదు. అక్రమము పట్టిన కడ నట్లును గానినాఁడు వేఱొక సనాతనాచారమును ననుబంధమై యుండునని సమాధాన మిత్తును. ఇట్లర్థనిర్ణయమును నన్ని శాస్త్రములయందును గలదు.

CC-0. Mumukshu Bhawan Varanasi Collection. Digitized by eGangotri

కావునఁ గినిసి తనియకుండు. విని వివేకింపుండు. క్రమముగ నీస్వరవిశేషమే సాధారణముగఁ బదావయవశైథిల్యమునకుఁ గారణ మని యెఱుకపఱుచు లెండు. ప్రకృత ప్రసక్తప్రకరణానుబోధముగఁ గొంచెము తెల్పితిని. భాషాపరిణామమునకు హేతు విది యొకిం డని యనుటకుఁ దార్ఢ్యముగఁ జూపితిని. శ్లేషిశ్లోకర్తలును సూచించిరి. గీతియు, శీఘ్రియు, శిరఃకంపియు, లిఖితపాఠకుఁడును మున్నగువారుపాఠకాధము లని పిలువఁబడిరి. గ్రామ్యమే గ్రాంథికమైనట్లు, జీర్ణుఁడే దేర్ఘుఁడైనట్లు, నీటిబొట్లే నీరధి యైనట్లు, పాఠకాధములే పాఠకమహాశయులైరి. నాఁటి వైదికభ్రంశమే లౌకికమై నాఁటియార్యభాషాభ్రంశమే యాంధ్రమై యాంధ్రభ్రంశమే యఱవ మయ్యెను. ఆంధ్రమే యఱవమను సభిప్రాయమునన్న పరిశోధకపండితులును గొంద ఱున్నారు స్వరవిశేష సమర్పకభాషాశాస్త్రవేత్తలాంగ్లులును గొందఱు గలరు. క్రీ. శ. 1877 లో నొకపండితుఁడిట్లే యుదాత్తాదిస్వరకారణకపదపదానయవ వ్యవస్థాపూర్వక తత్త్వశాస్త్రమునుపపాదించెను. కార్లుపెర్న రను డెన్మార్కుపండితుఁడు. అవధానములలో జటామాలాఘనేత్యాద్యవధానములలో నుదాత్తాదిహేతుక ద్విత్వవిధానములు స్వరధర్మము లని యయ్యైశిక్షలలోఁ దత్తల్లక్షణములలోఁ గలవు. ఉదాహరణముగ నీక్రిందివచన మరయుఁడు.

వ. సంయుతోర్ధ్వే హ్రస్వపూర్వోనుస్వారః ద్విత్వ మాప్నుయాత్॥ "ఘనద" కిగ్గంస్విదాసీత్, అని యుదాహరణము. ఇట్లే మనయాంధ్రమునను గూడ "హ్రస్వా త్పూర్ణోఽపి భవేత్" అని కలదు.

ఇట్టినంప్రదాయము లనేకస్థలములయందుఁ గలవు. వానినెల్లఁ జూప నీయలఁతివ్యాసము చాలదు. దిఙ్మాత్రముగఁ జూపుటయే పరిశోధకవ్యాసకార్య మగుటఁ గొన్ని చూపితిని. పదమును దత్స్వరూపమును బరామర్శింప నార్యభాషావర్గమునకే యాంధ్రము చేరును. అయినను దేశ్యము లనునవియు నన్యదేశ్యము లనునవియుఁ బదము లన్నింట నుండును. వైయాకరణులు వైదికమునను లౌకికమునను దేశ్యములయట్టివానినే నిపాతాదులుగ వ్యవహరించిరి. ప్రాకృతములలో దేశినామము లని యున్నట్లు హేమచంద్రాదులు చూపిరి. అట్లే యార్యభాషావర్గమునకుఁ జెందిన యాంధ్రిలోఁ గూడ నట్టివిభాగము గలదు. తత్సమము, తద్భవము, దేశ్యము, (అన్యదేశ్యమును) గ్రామ్యమును నని విభాగిఁతుము. గ్రామ్యమనునది వ్యవహ్రియమాణాఖలభాషలలో నట్లే భావ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రకాశకశాస్త్రములలో నుండవలసి వచ్చును. అది పదధర్మము. "శవతి" పదము గమనవ్యాపారమున నొకచో వ్యవహార మున్నను. గ్రామ్య మై లౌకిక భాషనుండి తొలఁగి పోయెను. 'చనిపోయెను' అనువ్యవహారము వెళ్ళిపోయెను, అనువ్యవహారమునకు సమమే యైనను గమనకర్మమున వెళ్ళిపోయెననునది యే ప్రయోగింపవలయును. సాని స్వామిని యైనను నేఁడు కులట యయ్యెను. ఇట్లెన్నియో గలవు; విజ్ఞుల కెఱుకయే. ఇఁకఁ దత్సమతద్భవము లఁ బట్టి యాంధ్ర యార్యవర్గ మనియే చెప్పవలయును. దేశ్యపదజాలమును దత్సాదృశ్యమును విమర్శింపఁ గర్ణాటాదులకు సన్నిహిత మని నిర్వచింతురు. కా దనలేము. కాని యేకదేశసామ్యమునుబట్టి సర్వదేశము తదనుబంధ మని యనుట న్యాయమా? కా దనియే భాషాశాస్త్రజ్ఞు లందురు. అట్లని తదధిక సంబంధము భావావిష్కరణవిధానసాదృశ్య మనియు వ్యాకరణసంబంధ మని యు నిర్వచించిరి. అనేకశబ్దశాస్త్రజ్ఞు లీవ్యాకరణసంబంధము భాషావర్గీకరణ మునకు బలవత్తమ మని సమ్మతించిరి. అట్లగుట నాంధ్రమునఁ గలవ్యాకరణ సంబంధము ద్రావిడ మగుటను నాంధ్రము ద్రావిడ మని చెప్పుదురు. అనామ కరణము మార్చుట లెన్నయని నాయభిప్రాయము. ఆంధ్రభాషవర్గ మని యను చోఁ గతిపయపదసాదృశ్యఫలము సార్థక మగును. అయినను దత్తద్దేశ్యనామ ముల మూలరూపములఁ గొంత తడవి చూతము.

తమిళము.	తెలుఁగు.	సంస్కృతము.
తలై	తల	శిర, ధర, మూర్ధ
కణ్	కన్ను	అక్షిణీ, (అక్షి)
మూక్కు	ముక్కు	ముఖ.
కై, శేయ్	కై, చేయి	కృ- కర, చాయత్-
మిడఱు	మెడ	మేదస్సు
నెయ్తోర్	నెత్తురు	న్యగ్రమ్
అమ్మాళ్	అమ్మ	అంబా
అయ్యర్	అయ్య	ఆర్యః
అణ్ణన్	అన్న	అగ్రణీః, అగ్రః
తంబి	తమ్ముఁడు	తక్ష
మామన్	మామ	మహామహా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఊర్	ఊరు	పూర్
ఇల్	ఇల్లు	ఇలా
నిలం	నేల	నిర్వృతిః
పూ	పూ	పుష్పమ్
మరుందు	మందు(మ్రానుది)	వాత్ష్మకమ్
మగళ్	మగువ	మంగళా
తెరివై	తెఱువ	స్త్రీః
చుట్రం	చుట్టము	శ్రితః, శ్రితమ్
ఇరండు	రెండు	ఋతుః
మూన్ఱు	మూఁడు	మూర్తిః
నాన్గు, నాల్	నాలుగు	నానా
ఐన్దు	అయిదు	హస్తమ్
ఆఱు	ఆఱు	షట్, (ఆట్,)
ఏళు	ఏడు	సప్త, హేళిః.

ఇ ట్లనేకము లగుపదములు ద్రవిడమునను నాంధ్రమునను సమాన వర్ణకము లగునవి కలవు. కావున నాంధ్రము ద్రవిడమునుండి వ్యుత్పన్నమైన దని యందురు. కాదు సోదరీభాష యని యందురు.

మాతయా? సోదరియా?— మాత యన్నవాద మపాస్త మయినది, కావునఁ, బ్రత్యేకముగ నిప్పు డావాదము ఖాద్యఖాదన మని విడిచి సోదరి యన్న దాని వాదమును గ్రహింతము. అజ్ఞాత మగు నొకమూలభాషనుండి ద్రావిడభాష లనఁబడునవి వచ్చి యుండవచ్చు నని యు నామూలవాణియే ద్రావిడమాత యని యు నించుమించు చాంగ్లులు తెచ్చిపెట్టిన యార్యభాషా మాతవఁటి దానిని బ్రతిష్ఠించి పుష్పాంజలు లిడువాదము సేయుదురు. కాని యాంధ్ర భాష యట్టిది కాదు. వైదికభాష యెట్టిదో యాంధ్రభాష యట్టిది. అ ట్లగుటచేఁ గర్ణాటాదిభాషలకుఁ దల్లి యాంధ్ర మగుచున్నది. క్రమమును జన్యజనకభావోపపత్తికముగనే యున్నది. కనుక యాంధ్ర మనఁగ నార్య మును నజ్ఞాతమును గలిసి యైన దని యుఁ దమిళ మనఁగ నాంధ్రము ను జ్ఞాత మును గలిసి యైన దనియు నర్థ మగును. వ్యక్తియు దేశమును గలిసి యొక భాష యగును. మఱియు భాషాప్రాచీనత్వమును నిర్ణయించుట కత్యంతాపేక్షిత

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిరాతంకనిశ్చయోపాయము తదుచ్చారణక్రమ మగుటను నుచ్చారణమున హల్మాత్రాంతత్వము ప్రారంభభాషితములకుఁ బ్రాచీనభాషకు నుండుట యస్వాభావికము ననుభవదూరము నగుటచే నాంధ్ర మజంతపదక్రమనిర్ణయము గల దగుటఁ బ్రాచీనతమ మని నిశ్చయించి చెప్పవచ్చును. అట్టి యాంధ్రమే ద్రావిడాదికి నాదిమాత.

క్రియాపదముల స్వరూప మరయ నీద్రావిడసంప్రదాయము పునరుద్ధరింపఁబడు నని యుందురు. అదియును సుదృఢోపాయము గాదు.

తమిళము.	తెలుఁగు.	గీర్వాణము.
పో	పో	ప్రవతే- ప్లవతే
ఎయ్దు	ఎయ్దు	ఇయాత్
అడంగు	అడంగు	అధోగ
అడర్	అడరు	అటతి
తిన్	తిను	సినమ్
ఎదిర్	ఎదురు	వృత్ర
తొడర్	తొడరు	తోదః-సంసారారంభః
పెరుగు	పెరుగు	వర్ధతే.

ఇట్టి వనేకము లగుక్రియాపదములు వైదికము లయి యున్నవి. తమిళము ను దెలుఁగు ను నేపదముల సమానముగ నున్నదో యాపదములనే గ్రహించి గీర్వాణరూపములఁ జూపితిని, మఱియు ననేకము లగుప్రాచీనరూపములే యచ్చ తెనుఁగులును వాడుకలో నున్నపదములును నగుచున్నవి. "బీము, బీముఁ, శప్, చెప్పు, చాపు, చ్యావ, శావ, పేశఃపసిడి, వాణఃమాట, మాయు, వాయి, నాళి, నుడి, నుతి, స్వన, అను, వల్గు, అర్గు, రి, రేచు, రక్షస్సు, వృజ్-విడుచు, రుత్, రోయు, రోత, యాఱు, దుర్వి, నస్సి, నసి, అఱి, హ్వా, (కొటిల్ల్యే) బియ్యము- బ్రహ్మ, ఇ ల్లెన్నియో యుండుటయే కాక యాంధ్రంబున సముచ్చయముగ నుపయోగించు "ఉన్" పదము వేదములోని "ఉ" పదము, "కమమిద్వితిచత్వారఃనిరుక్త) కమ్-కన్, మొదలగునవి కలవు. అధికము త్రిలింగరంగమునఁ జూడఁదగును. క్రియానిష్పత్తివిషయమున ద్రావిడమూర్ధన్యులు మనుచున్నారు. అదియును వైదికమయి యున్నది. సంస్కృతములోని నిష్పన్నప్రత్యయమగు "క్త" మనుదానికి "ఉ" చేరి, తు L డు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అగుచున్నది: భూ-ఊన్, త్ + ఉ, ఉంము, ఊ-అ, ఓ-అ (అవు-అగు) భవ్-ఇట్లు రూపనిష్పత్తి యగుచున్నది. ఈనిష్పత్తియే, విభక్తినిర్వస్థలమునఁ బట్టును. రాముఁడు, అనుదానిఁ దీసికొని చూతము.

రామ-త్ + ఉ, రామ్ అయి ఉండువాఁడు రాముఁడు-రాముండు, రాముఁడు, అనురూపము లేర్పడినవి. "వాఁడు, వాఁ, తద్వాన్, అనురూపమే. వాఁడు" ఆంధ్రమున మతుబర్థమై యున్నది. ధనవాన్, ధనముఁవాఁడు, ఇత్యాదులు. ఒకప్పు డీవిషయమునే హిందూపత్రికలో శ్రీ, స్వామినాథ అయ్యరుగారు ప్రసంగించిరి. "All the pronouns in Dravidian languages have their source in Indo-Germanic languages". "న్ట్రు" రూపమే "ండు" గ మాఱె నని శ్రీ జయంతి రామయ్యపంతులుగారి వాదము. శాసనలేఖకుల వైషమ్య మని నానుసూధానము. మఱియు సైదికభాషలోఁ బ్రథమాప్రత్యయ "ముస్" అనునదియు 'రామ్-అస్-భుని-' అనునదియే యగుచున్నది.

పదము లన్నియు నొక్కరీతి నుదయింపమి ననేకవిధములఁ దచ్చరిత్రముల నరయవలయును. ధాతురూపపదభాష మొదటి దగుటను ధాతువు ద్రావిడసాధారణ మగుటను గ్రియాసిద్ధిలో ద్రావిడవాదసిద్ధి యున్న దని యందురు. "వచ్చు, తెచ్చు, పుచ్చు, మొదలగువానిని గ్రహించి "మెఱమెచ్చు" ను బుచ్చుకొని వాదించిరి. కాని యవియు సైదికసంప్రదాయమున నున్నవి. "వ్రజ్" వచ్చు, అని యయ్యెను. అందలి శేషమే రూపాంతరములఁ బ్రయుక్త మయ్యెను. వ్రజరూపమున "కా" కారము చేర్చి, రాక యేర్పడును. ధాతుప్రలరూపములఁ దీసికొనక నామరూపములఁ దీసికొని నిర్వహింపవలసి యుండుటయే పరిశోధకమర్యాదయ ను దత్స్వభావము ను నగును. Grammatical roots were derived from words. (Truths of Language). కావున, వచ్చు, 'రాక' కు సంబంధించినది. తెచ్చుట, అనియే నిలుచును. కాని కృత్తు రాదయ్యెను. కృదభావమునఁ దుమర్థమును గైకొనవలయును. తే, తేరన్, అగును. "పుచ్చు" నామార్థము ధాత్వర్థభిన్నము కాన శబ్దాంతరమే పుచ్చ వచ్చితి ననున ట్లుండదు. కాని ప్రయోగము లున్నవి. కావున "పుచ్చవలయు" ననురూపములోఁ గూడ "పుచ్చు"గలుగుట నదియే ధాతువుగ గ్రహింపవలయును. ఇట్టివి రెండు క్రియలరూప మని గ్రహింపవలయును. పో్వ + ఇంచు=పుచ్చు అయ్యెను. మెచ్చు-మెప్పు, నకు సంబంధించినయట్టి, కావున వీనిమూలరూప

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ములఁ గ్రహింప ని ట్లగును. వచ్చు-ర, తెచ్చు-తేర్, మెచ్చు- మేప్, ర-వ్రజ్ రజ్, రాక, (రాగఃఁ- అయినట్లు) తేర్- తేప్ప, (దేవనే) మేప్- మేప్ప-గతౌ) ఈమొదలగునాఖ్యాతములు గలవు. ఇఁక "కు, గు, చు, జు, ప్రభృతిప్రత్యయము లెట్లు వచ్చిన వను శంక మనకు లేదు. కాని ప్రత్యయములు పూర్వపదములే యనుట సర్వశాస్త్రజ్ఞజనాంగీకృత మగుట నవ్యాఖ్యాతుప్రల యంత్యవర్ణములఁ బరీక్షించుట కంటెఁ గాలార్థప్రత్యయకవర్ణకములఁ బరిశోధింపవలయును. వచ్చు + చున్నాఁడు, మొదలగురూపములు చూతము. వచ్చు-చ్, ఉన్న + వాఁడు, "చ్" కారము వర్తమాన మగుచున్నది, వైదికమునఁ గూడ "త్, తి" లు తదర్థము లగుచున్నవి.

'వచ్చెను- వస్తిని- వచ్చిరి. వచ్చేరు- వచ్చేడు- మొద లగునవి చూడ "వచ్చెను, వచ్చేడు" లోనున్న "ను, డు" లును, వచ్చింది, వచ్చేయి, లో, ది, యి, నామసంగ్రహము లగునని బోధ మగును. నీవేఁ, వాఁడేఁ, ఇత్యాదులయందలి యవధారణార్థద్యోతక మగు, "ఏను" వంటిదే భూతమునఁ బ్రయుక్త మయ్యెను. అట్టియవధారణము వైదికమున, "ఇత్" ప్రత్యయమగును- వచ్ + ఇత్ = వచ్ + చ్ + ఇత్ - వచ్చిత్ వచ్చి- నిలిచెను, తరువాత నూతఁగఁ "ఎన్" వచ్చి వచ్చెన్, అని యయ్యెను. ఇట్టియూఁతలు చేర్పఁబడునప్పుడు లింగభేద ముండదు. కొన్నింటికి వచనభేదము ను నుండదు. ఇట్లే క్రియాపదము లరయనరయ నత్యంతప్రాచీనవైదికవాఙ్మయమునకు నాంధ్రమునకును బరిణామసంబంధ మున్నట్లు తోఁచుటచేఁ బ్రాకృతములును వేదభాషాసంప్రదాయములు ను నెఱిఁగిన యాంధ్రీకూలస్వరూపము తెల్ల మగునని యాందును. వైదికమునం గాలవ్యత్యాసము విభక్తివ్యత్యాసము లెల్లున్నవో యాంధ్రమునను నట్లేయున్నవి. విశేషణవిశేష్యరూపసంబంధము స్థలవిశేషమును బట్టి యగుననుట యన్నిభాషలకును వర్తించును. పదశక్తివాదములో దిగవలసి వచ్చును.

ఇఁక వ్యాకరణరచనాసంప్రదాయము ను విశేషముగ వైదికమర్యాదనే యున్నది. ద్రావిడభాషలలోఁ గ్రియాపదము లక్ష్యలక్షకములే వాక్యములుండు నని యు నార్యభాషలలోఁ గ్రియ యుండి తీరవలయు నని యు నని యావిశేషలక్షణ మార్యద్రావిడబంధమోక్షణ మనుచున్నారు. కాని కొన్ని క్రియాపదము లుండనక్ష్యలక్షకములే వాక్యము లుండవచ్చునని వైయాకరణనము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యము. ఆంగ్లులును నట్లే తర్కించి "Logical verb is not a grammatical verb" అని యనిరి.

ఛందోవిషయమునను ద్విపద వేదమునఁ గలదు, తెనుఁగునను గలదు ఇట్లనేకవిషయములయం దార్యసంప్రదాయ మైన యాంధ్రి యత్యంతము నాద్య మగుటను వర్ణీకరణమున నాంధ్రపద్య మని యనుటయే శాస్త్రమర్యాద యగుటను నాంధ్రీగద్విశిష్టత యిట్టిదని చెప్పి యుత్థానదముగ నాంధ్ర మాంధ్రుఁ డభ్యసింపకున్న నధోగతి నొందు ననియుఁ దెలిపి మధురమధురమహితాంధ్రీకరకంకణనిక్వాణనియమూను కారవీణానాదవినోదగానప్రమోద భరహృదయంబున నిదె పద్యుఁడకుఁ గైమోడిచి వేఁడికోలుగ నానుఁ డడరుతమని దీవెన లిడ నెడనెడఁ దడఁబడని యెడఁదనసిపసందుల నందు, నణంకువమై మేకొనరే నామా టనరే వినరే యనుచు నిదేజోహారు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రెండు కాకతీయశాసనములు.

ఈవ్యాసమున కనుబంధముగా ముద్రింపఁబడు రెండుశాసనములలో మొదటిది పశ్చిమగోదావరి మండలములోని తణుకు తాలూకా, జుత్తిగ్రామమందు శ్రీ సోమేశ్వరాలయములో నొకరాతిస్తంభము మీఁదఁ జెక్కఁబడియున్నది. ఈసోమేశ్వరవిగ్రహము వాసుకిరవులచేఁ బ్రతిష్ఠింపఁబడుటచే దేవునకు వాసుకిరవిసోమేశ్వరుఁ డనునామము కొన్నిశాసనములం దగపడుచున్నది. రెండవశాసనము నైజాముదేశమందు, ఒరంగలుమండలము, భువనగిరి తాలూకాలో, కొలనుపాకగ్రామమందు శ్రీ సోమేశ్వరాలయములో నొకరాతిస్తంభముమీఁదఁ జెక్కఁబడియున్నది.

శాసనప్రతిబింబములను బట్టి పాఠము నిర్ణయించుట యైనది.

మొదటిశాసనములో-కాకతీయగణపతిదేవునకు రుద్రమమహాదేవి యనుకూఁతు రుండినట్లును, ఆమెను, చాలుక్యవంశస్థుఁడగువీరభద్రేశ్వరుఁడు వివాహమయి "ధాత్రీభారధురంధరుఁ" డయినట్లును, ఆతనిమంత్రి విష్ణు వనుపేరు గలవాఁడు తల్లాంబ యను తనతల్లికి సుకృత మగునట్లు ౧౧౮౧ వ శకాబ్దమునందు శ్రీ సోమేశ్వరస్వామి కఖండవర్తిదీప మొకటి సమర్పించినట్లు నున్నది. వీరభద్రేశ్వరుఁడు "ధాత్రీభారధురంధరుఁ" డనుటవలన మామగారయిన గణపతిదేవునిచేఁ గొంతదేశమునకు బరిపాలకుఁడుగా నియమింపఁబడిన ట్లూహింప వలసియున్నది.

రెండవశాసనములో, కాకతీయరాజవంశవర్ణనము పిదప గణపతిదేవునకు రుద్రమదేవి యనుకూఁతురు పుట్టినట్లును, ఆమెను, చాలుక్యవంశజుఁడగువీరభద్రుఁడు పెండ్లియాడినట్లును, లక్ష్మాంబామహాదేవులకొడుకగు ఇందుశేఖరుని "తెంక" యయినిపోతినాయకుఁడు కొల్లిపాకలో కాలువ యొకటి త్రవ్వించినట్లు నున్నది. శాసనమధ్యభాగములోఁ గొంత గ్రంథపాత ముండుటచేత, ఇందుశేఖరవీరభద్రులకుఁ గలసంబంధము తెలియరాకున్నది.

రెండుశాసనములందును గూడ రుద్రమదేవి గణపతిదేవునకిఁ గూఁతురయినట్లును, చాలుక్యవంశజుఁ డయిన వీరభద్రుఁ డామెకు భర్త యయినట్లు నున్నది. రుద్రమదేవి గణపతిదేవునిభార్య యయినట్లు మార్కోపోలో (Marco Polo) యను ఇటలీదేశస్థుఁడు స్వాతంత్ర్యమున నొక్కివాసియుండుటచేఁ బలువు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రాజ్ఞాతనే నమ్మి యుండిరి. ఇటీవల దొరకిన ప్రమాణములవలన రుద్రమదేవి గణపతిదేవుని కూఁతురే గాని భార్య కాదని తేలినది. ఈవిషయము పరిషత్పత్రికయం దిదివఱలోఁ బెక్కుసారులు నిరూపింపఁబడి యున్నది- ఇప్పుడు చారిత్రకాంశవిమర్శకు లీమతమునే సిద్ధాంతముగా గ్రహించియున్నారు. కాదనువా రెక్కడనయిన నొకరిద్ద ఱున్నచో వారిసందేహమును బ్రస్తుతశాసనములు నివర్తింపఁజేయఁ జాలియున్నవి. ఇని రుద్రమదేవి గణపతిదేవుని పుత్రిక యని చెప్పుటయే గాక యామెభర్తపేరు కూడఁ జెప్పుటచేత భిన్నాభిప్రాయమున కవకాశము లేదు.

జయంతి రామయ్య.

(క)

పశ్చిమ గోదావరిమండలములోని తణుకుతాలూకా, జుత్తిగ గ్రామములో శ్రీసోమేశ్వరాలయములో నొక స్తంభమునిండి శాసనము. శాసనాధికారులు 1920 వ సంవత్సరములో సంపాదించిన శాసనములలో 343వది.

1 శ్రీమ (త్రా)కతివల్లభగణపతి
2 క్షోణీశచూడామణే జా(తా) (రా)
3 జ్యరమేవ రుద్రమమహా దేవీ (సు)
4 రూపాన్వితా తాం సౌభాగ్యబలా దు
5 ద్వాహ్య విధివత్(త్) చాలుక్యవంశాగ్రణీ(ఃఁ)
6 ధాత్రీ భారధురంధరో విజయతే శ్రీ
7 వీరభద్రేశ్వరః । త(న్న)ంత్రీ నిజమంత్ర
8 పాటవధియా పాదా నిజస్వామినో
9 రాజద్రాజకిరీటకోటిఘటితై రత్నోత్త
10 రై భూ(ష)యం ఉతా(హీన రిపూ న్విజిత్య
11 సమరే శత్రుప్రభాభంజనో విష్ణు విష్ణు
12 రివ ప్రభుత్వజనితః శ్రీకీర్తి(తి)తేజోనిధి(ఃఁ)
13 తల్లాంబాయా స్వమాతు(రద్య)నుక్రిత...
14 .....సా సుపుత్రం శ్రీశాకాబ్దే శశాం
15 క(ద్విపశి)వగణితే రమ్యసామ్యాయనాదా
16 దీపం ప్రాదా దఖణ్డం త్రిభువనపతయే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

17 డుత్తుక్రగామధామ్నే శ్రీమత్సోమీశ్వ
18 రాయ అరుణకిరణలసత్వా(ద్వా)సుకిస్థా
19 పితాయ.

(దీనితరువాతఁ గొన్నిపంక్తులు గలవు కాని, యని, ఖిల మై పోవుటచేఁ జదువఁదగి యుండలేదు.)

(చ)

ఒరంగల్ మండలము, భువనగిరి తాలూకా, కొలనుపాక గ్రామములో శ్రీసోమేశ్వరాలయములో నొకరాతి స్తంభముమీఁది శాసనము.

—ఏ పశ్చిమదిశ ఏ—

1 శ్రీశివమస్తు॥ అవ్యా ద్వరా
2 హ స్త్వం యస్య దంష్ట్రాగ్రే జ
3 యతి క్షమా। బోధాపేక్షాలి
4 బృందాగ్రశ్యామశుభ్రాబ్జ
5 కోరకం॥ అవ్యాజోద్దామ
6 భూయాసం భవతు భవతా(ం)
7 భూతయే దంత్తివక్త్రః పావ్వ
8 త్యాః ప్రేమపాత్రం ప్రణతజ
9 నమనస్తోషపోషప్రదాయీ। స
10 ర్వేపా మణ్ణవానాం జలమల
11 ఘుగలద్దానపాథఃప్రవాహై
12 రుద్వేలం సావలేపః కలయ
13 తి విహ్వ(లో) యస్య హస్తో విహ
14 స్తః। చాంద్రీకలా దిశతు (వ) స్న
15 కలాం విభూతిం సాంద్రామ
16 తాఘపరివాహిభి రంశుజాలైః
17 ఉజ్జీవయం త్యవిరతం భువన
18 ంసమస్తం భానోః కరైః ప్రతి
19 దినం పరివర్ద్ధమానా। అమ్మా యో
20 దారధామ్ని స్మరసిరుసాదృశ్య స్త

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

21 స్ధుషో నాభిపద్మే ధాతు స్త్రాతుః ప్ర
22 జానా మజనిష్టభుజ(జాత్) భూభు
23 జో దుర్జ్జయాఖ్యాః। వంశే తేషా
24 మభూవ న్నతులితవిభవాః
25 కాకతియ్యానరేంద్రాః కువ్వాణాః
26 క్షోణిరక్షాం నిజభుజపరి
27 ఘృజ్జాగరూకానుభావాః॥ తద్గో
28 త్రే జని జన్మధామ మహస శ్శ్మా
29 య్యస్య శ్రీ। తిభూః కారు
30 ణ్యస్య గృహం సువేష్మ యశసో
31 గంభీరతాయాః పదం। ఔదా
32 య్యస్య నికేతనం గుణమణిశ్రే
33 ణ్యాః ఖని ర్మందిరం లక్ష్మ్యా స్సచ్చ
34 రితస్య కేలిసదనం న ప్పోలి
35 రాజాహ్వయః॥ తస్మాజ్జాతో

—। దక్షిణదిశ ।—

36 ... ...
37 ణిపతి రతులదోర్దండవి
38 భవో యవీయాం స్తస్యాసీ
39 త్పరిమథితకైరిద్విపమ(దః)
40 మహాదేవం దేవం య
41 మనుదితభాలాక్షిమ
42 హాసం భుజంగవ్యాసంగో
43 ద్ధితతను మమన్యంత (యం)
44 మనుజాః॥ తత్పుత్రో
45 గణపతిదేవనామధేయ
46 స్సాజ్జ్ఞే జలనిధిమేఖలాం
47 భువం యః। దోస్తంభే
48 మణివలయాచకార శైలై

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

49 ర్ద్దిగ్మాగ్నైః ఫణిపతినా కథం
50 చి దూఢాం॥ జాతా తస్య పయో
51 నిధే రివ రమా శ్రీరుద్రదేవే
52 సుతా భాస్వద్భి నృపమౌలి
53 రత్ననివహై స్నీరాజితాంఘ్రి
54 ద్వయా॥ త్యాగేన త్రిదివద్రు
55 మా న్దశదిశః కీర్త్యా ధనా
56 నాం హ(పఙ్)తిం లక్ష్మ్యా కించ
57 భుజాబలేన విజయం
58 న్యక్కుర్వ్వతీ వర్త్తతే॥ భాగ్యై
59 ర్వికశ్వస్య తస్యాః పతి రభవ
60 దఘో వీరభద్రాభిధాన స్సూ
61 ందయ్యో ణోదు మహ్నాం
62 పతి మపి మహసా
63 మందభాసా వితన్వ(న్) య
64 ద్వైపథ్యం విదగ్ధా యమురు
65 వితరణం యాచకా
66 భూ య దాజ్ఞాం రాజానో య
67 త్పాదాపం విమతనృపత
68 యో జానపే జ్ఞాతభావా॥ జ్యే
69 ష్ఠ శ్చాళుక్యవంశాణ్ణ

—। పూర్వదిశ ।—

* * * * * * *

1 శై రరినృపతితమ(న్ను)ంచ (యై)
2 (రా)శుయాతం॥ లక్ష్మాంబా
3 యాం సుతో జాత శ్శ్రీమహా
4 దేవరాజతః॥ నామ్నేందుశే
5 ఖరో రాజా కుమార శ్శివయో
6 రివ॥ ఇందుశేఖరనరేంద్ర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

7 నందనే నందతి స్వయ మ
8 శేషనందనే। జగ్ముషాం వి త
9 రణా రణా ముహుస్వ
10 స్థతైవ విదుషాం ద్విషా మ
11 పి॥ లెంక స్తస్యాకలంకః ప్రతినృ
12 పతిసరోజాతరాజన్మగా. కో ని
13 శ్మాక శ్మస్త్రి తేజ స్ఫురతి రణశి
14 ర స్యుద్ధతా రాతిఘో ే। య
15 స్యా స్య త్కృత్తమత్తద్విపవిపు
16 లకిరో వ్రాతనిర్యాతముక్తా
17 బీ ై జ్జా తా స్సకీర్తి ప్రతివిత
18 (త)యః ప్రోల్లసంతి త్రిలోక్యాం॥
19 భువిమాచనాయకాఖ్యో
20 విదితో జనకో జనన్యపిచ
21 సాహాత్। గుణవిజితమహా
22 లక్ష్మీ శ్శీలవతీ భవతి మాదచీ
23 యస్య॥ వీరేందుశేఖరప దా
24 రవిందసేవకేన శ్రీభోతినాయ
25 క ఇతి ప్రథితేన తే:। యావంశ
26 వర్ధన నమూవ్యాయప్రస్తా
27 సా కుల్యాకృతా త్ర రుచి(రా) కాలి
28 పాకపుర్యాం॥ అన్యః కాకతి
29 నంతక్షితిభృతాం భృత్యా శ్చి
30 రా యేశ్వరా (రా?) ధకా స్సూనృతవా
31 దిన స్త్రిభువనఖ్యాతైకవీరా

(ఉత్తరదిక్కున నున్న దీని తరువాయి స్పష్టముగా లేదు, మటికొందఱు నాయకులు సోమేశ్వరునకు భూదానము చేసినట్లు సూచనలు గలవు.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్రంథస్వీకారము.

(1) తప్రాసకందరామాయణము-బాల,అయో,ధ్యారణ్యకాండములు:— మ॥ కొచ్చెర్లకోట వేంకటరామయ్యగారిచే రచియింపఁబడినది. బ్రహ్మశ్రీ కవిశేఖర వడ్డాది సుబ్బారాయఁడుగారిచే నరిచూడఁబడినది కవిగారు "సీతా రామాంజనేయ శ్రితజనగేయా" యను మకుటముతో సుమారు 600 కందము లలో బాలకాండమును, 950 కందములలో నయోధ్యాకాండమును తప్రాస యుతముగా రచియించినా రనిన నెల్లరును మిక్కుటాఁద శ్రేలు పెట్టుకొనవల సినదే. ఇక్కాలమున నిట్టినియమములతోఁ బద్యములు చెప్పువారు లేరు. నియ మమునకు లోఁబడి రచియించిన యీగ్రంథములోని పద్యములు కొన్ని ధారా శుద్ధముగా నుండవు. ఉడుకుఁబాటు సహజమే. ఇందుఁ గొన్నికొన్ని నిషయ ములు, వాల్మీకిరామాయణములోనివి గావు. మోక్షగుండరామాయణ మను హరికథనుండి చాలవఱకు గ్రహింపఁబడినవని కవిగారు తెల్పినారు.

సీతయుఁ దనబాల్యంబున, భూతేశునిచాప మిడ్వఁ బుడకఁగఁ గ్రీడా
దాతయు విస్మయమందెను, సీతారామాంజనేయ శ్రితజనగేయా.
దాతను జేరియ శత్రు, వ్రాతముగని చంపనేల ప్రహరింతు నరిన్
చూతువుగా కిపు డనవే, సీతారామాంజనేయ శ్రితజనగేయా.
ఆతపుణీయుని భర్తయు, నాతావున నుండెనేని నపుడే నిన్ను
న్వేత్రుంపఁడె యనె ఖగమును, సీతారామాంజనేయ శ్రితజనగేయా.

గాయత్రీమహామంత్ర ప్రథమాక్షరమగుత కారము ప్రాసగాఁగొనఁబడినది యిందొకవిశేషము.

ఈగ్రంథము రాజమహేంద్రవరములోని సీతమపేటనివాసులగు కవి గారియొద్ద దొరకును బాలకాండ మొకసంపుటము. అయోధ్యారణ్యకాం డము లొక సంపుటము కాని ఒకటి క్రొను, ఒకటి డెబ్బి. రెండును ఒక్క రీతినే యుండవలసినవి. వెల తెల్పఁబడియుండలేదు.

ఈక్రింది గ్రంథములు మూఁడు శ్రీకాళీక్షేత్రమందలి శైవభారతభవ నమునకుఁ గార్యదర్శులుగానున్న శ్రీయుత చిదిరెమఠము వీరభద్రశర్మగారిచే మాకుఁ బంపఁబడినవి. గ్రంథములు దేవనాగరలిపిలో ముద్రితములు. వీరశైవ మతమునకు సంబంధించినవి.

CC-0. Mumukshu Bhawan Varanasi Collection. Digitized by eGangotri

(1) దుర్వాదదూరీకరణము—ఇది ధార్వారుజిల్లాయుదలి నాగనూరు బృహన్మఠాధ్యక్షులును, ప్రస్తుతము మైసూరునందు వెలువడు "పంచాచార్య ప్రభ"యను కర్ణాటపత్రికకుఁ గార్యనిర్వాహకులు నగు పండిత శ్రీకాశీనాథ శాస్త్రికావ్యతీర్థులవారిచే వారు కాశీలో విద్యాభ్యాస మొనర్చుచున్నప్పుడు 1916—1917 సంవత్సరములో రచింపఁబడినది- వీరశైవమతమునకుఁ బ్రధానాంగమగు లింగధారణము వేదాగమశాస్త్రపురాణాదిసమ్మతమని నిరూపించుటయే గ్రంథముయొక్క ముఖ్యప్రయోజనము. ఉత్తరహిందూస్థానము నడుమ రాంపట్టణమందలి పరమహంసాశ్రమమునందుఁ బండిత శ్రీకాలికేశ్వరదత్త శర్మగారు తాము రచియించిన "శైవబ్రాహ్మణోత్పత్తి" యను గ్రంథముయొక్క ప్రస్తావనలో లింగధారిశైవులు "అవైదికు" లని లిఖించినారఁట. ఆపుర్వాదమును దూరీకరించుటకయి శ్రీకాశీనాథశాస్త్రిగారికిని శ్రీకాలికేశ్వరదత్తశర్మగారికిని జరగిన వ్యవహారములే యీ గ్రంథరూపమును దాల్చినవి. శ్రీకాశీనాథశాస్త్రిగారు పంపిన మొదటిలేఖకు శ్రీకాలికేశ్వరదత్తశర్మగారు కొంత సమాధానము నొసంగిరి. కాని దానిని సవిమర్శముగ ఖండించుచు శ్రీకాశీనాథశాస్త్రిగారు పంపిన ప్రతిలేఖలయి శర్మగారు పలుమాఱులు రిజస్టర్డు ఉత్తరములద్వారమున హెచ్చరింపఁబడియు మౌనము వహించినారు. అందుచే విద్వాంసులీనాదవిషయమును విచారించి యథార్థతత్త్వమును గ్రహింతురుగాకయని తలంపుతో నీలేఖలనెల్లఁ బుస్తకరూపమునఁ బ్రకటించితి మని శ్రీకాశీనాథశాస్త్రిగారు తమవిజ్ఞప్తిలోఁ దెలియఁబఱిచిరి- గ్రంథము శ్రీకాశీనాథశాస్త్రిగారి యద్వితీయమతపరిశ్రమమునకుఁ బాండిత్యమునకు నాదర్శకముగనున్నది. "పవిత్రం తేవితతం బ్రాహ్మణస్పతే ప్రభుర్గాత్రాణి పర్యేషివిశ్వతః అతప్తతనూర్నతదామోఽశ్నుతే శ్రుతాస ఇద్వహన్త స్తత్సమాశత" ఇత్యాది శ్రుతివాక్యములఁబట్టియు, "నిధనపతయేనమః నిధనపతాంతికాయనమః..... ఏతతోసమస్యసూర్యస్య సర్వలింగంస్థాపయతెపాణిమంత్రం పవిత్రం"మున్నగు మహానారాయణోపనిషద్వాక్యములఁ బట్టియును, తదుపబృంహణరూపములగు ననేకపురాణాగమాది ప్రమాణములఁబట్టియు లింగధారణము వైదికమే యని, సనాతన మని, పూర్వమునీశ్వరసమాశ్రిత మనియు శ్రీశాస్త్రిగారు లెస్సగాఁ బ్రతిపాదించిరి. వీరశైవమత ప్రాచీనత నెఱుంగంగోరువారి కీగ్రంథము చాల నుపయోగకరము. ఈలేఖలాంధ్రభాషలోఁ బరివర్తింపఁబడినచో నాంధ్రవీరశైవులకుఁ జాల నుపయోగించును. వెల రు 0-4-0 మాత్రమే.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(౬) లింగధారణచంద్రిక—ఇదియుఁ జైదానివలెనే లింగధారణము వేదసమ్మత మనియు సనాతన మనియు నిరూపించు నత్యుత్తమమయిన ప్రాచీన గ్రంథము. ఇది శ్రీనందికేశ్వర విరచితము. ఈనందికేశ్వరశివాచార్యుఁ డెప్పటివాఁడో తెలియదు. ఈగ్రంథము మొదట 1884 సంవత్సరములోఁ దెలుఁగులిపిలోఁ జెన్నపట్టణమందలి శైవసిద్ధాంత ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడి శ్రీమల్లంపల్లి మల్లికార్జునలింగము, అత్తలూరు కోటిలింగము అనువారలచేఁ బ్రకటింపఁబడినది. గ్రంథమునకు వ్యాఖ్యానము లేకుండుటచే నిందచ్చటచ్చటఁ బ్రతిపాదితమయిన మీమాంసాధికరణముల కాఠిన్యముచే గ్రంథవిషయము పండితులకుఁ గూడ సులభగ్రాహ్యము కాకున్నది. ఈలోప మును నివారించుటకయి శ్రీకాశీక్షేత్రస్థ విశ్వారాధ్యసింహాసనాధ్యక్షులు, శ్రీమన్మహామహోపాధ్యాయ పండిత శ్రీశివకుమారశర్మమిశ్రులచే శరన్నామక వ్యాఖ్యను రచియింపించి తద్వ్యాఖ్యానసమేతముగ నీప్రస్తుతగ్రంథమును ప్రకటించిరి. కర్ణాటభాషలోఁ బూర్వము ముద్రింపఁబడిన మూలగ్రంథమొక దానిని వీరాధారముగాఁ గొనినట్లు గ్రంథభూమికవలనఁ దెలియనగును. తెలుఁగుప్రతికిని దీనికిని గొన్ని పాఠభేదము లచ్చటచ్చటఁ గాననగును. గ్రంథకర్త నందికేశ్వరావతారషట్కుల పరబ్రహ్మానందపూజ్యపాదులని తెలుఁగు ప్రతిలోని యంత్యగద్యములలోఁ గానవచ్చుచున్నది. బసవేశ్వరపౌత్రుఁడును, మహేశాచార్యసూనుఁడు నగు నందికేశ్వరుఁడు గ్రంథకర్త యనియు నాతఁడు శ్రీమద్వీరశైవవిశిష్టాద్వైత విద్యాచార్య, పాషండాంబుజ మహాగజ, పాంచరాత్ర ప్రాలేయ చండకిరణ, ఆద్వైతకుంభికుంభదళన రౌద్రపంచానన బిరుదాంచితుఁడనియుఁ బ్రస్తుతగ్రంథమువలనఁ దెలియనగును. తెలుఁగుప్రతిలోని గ్రంథావతారిక యాగ్రంథమునఁ గానరాదు. దానిలో గ్రంథకర్త తనయుద్యమకారణము నిట్లు వివరించినాఁడు. "వేదశాస్త్రాణ్యనాలోచ్య కేచిత్పండితమానినః। ధారణం శివలింగస్య నాంగీచక్రురమర్షణాః। స్వయంవరే వరందేహి కరోమి భవదాజ్ఞయా తేషాన్నిరాససిద్ధ్యర్థం లింగధారణచంద్రికాం॥

ఇది లింగధారణసిద్ధాంతి మనియు, ఖననసిద్ధాంత మనియు రెండుభాగములుగా రచియింపఁబడినది. అసంఖ్యాకము లగు శ్రుతిస్మృతిపురాణాగమాది ప్రమాణములచే నీసిద్ధాంతములు రెండును బాగుగాఁ బ్రతిపాదింపఁబడినవి. శరద్వ్యాఖ్యయుసార్థకనామమయ్యె దురవగాహనిగూఢనయములను సువిశదమొనర్చి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చుఁ బాఠకులకు మిగులనుపయుక్తముగ నున్నయది. వీరశైవమతజిజ్ఞాసువులకీ గ్రంథమత్యావశ్యకము. గ్రంథము వెల రు 3—0—0.

(3) వీరశైవేందుశేఖరము—దీనిఁగూర్చి ముందు ప్రకటింపఁబడును.

1. అంధ్రభూమి—సర్వవిషయములను జ్చించు సచిత్రాంధ్రమాసపత్రిక. సంపాదకులును ప్రకాశకులును గూడ బ్ర॥ ఆండ్ర శేషగిరిరావు బి.ఏ. గారు. వీరు పత్రికాప్రకటనానుభవము చాలకలవారు గావున నాంధ్రభూమిని గడుమెలఁకువతో నడపి యాంధ్రుల యాదరప్రోత్సాహములకుఁ బాత్రముగా నొనరించి ప్రఖ్యాతింగాంతురుగాక.

ఇప్పత్రిక నెలనెలకు 50 పుటలచొప్పున 25 వ తేదీని ప్రచురింపఁ బడుచుండును. వేపేరీ చెన్నపురి. చందా సం॥నకు రు 3. విడిసంచిక 0-4-0.

2. వినోదిని—ఇది యొక సచిత్రమాసపత్రిక. ఇందుఁ ప్రచురింపఁ బడువ్యాసము లన్నియు నవ్వుపుట్టించుచు హాస్యరసపూరితములై పాఠకులకు వినోదము గొల్పుచుండును. సం॥రమునకు చందా రు 1. విడిపత్రిక 0-2-0. నెం 234 రు గోవిందప్పనాయకర్ వీథి, చెన్నపురి. వినోదినీకార్యాలయము నను వైశ్వపుస్తకశాలలయందును ప్రతిముఖ్యపట్టణమందును సాధారణముగా దొరకును. ప్రకాశకులపేరు పాఠకులకుఁ దెలియుమార్గము పత్రికలోఁ గన బడదు.

3. గృహలక్ష్మి—దసరాసంచిక—చెన్నపురిలో డాక్టరు కే. యఱ. కేసరి గారిచేఁ ప్రకటింపఁబడుచున్న గృహలక్ష్మియను మాసపత్రిక, ఆఱుసంవత్సరములనుండి దినదినాభివృద్ధి నొందుచున్నది. దానికిఁ ప్రతివత్సరమును దసరాసంచికయను నొకచక్కని సంచిక సర్వాంగసుందరముగా వెలువడుచున్నది. ఈసంవత్సరమునఁ గూడ దసరాకు (ఆఱవసంచిక) పైలుదేఱినది. పత్రిక యేమి పత్రికలోనివిషయములేమి స్త్రీలకేకాదు పురుషులకుఁగూడఁ జిత్తాకర్షకములై యున్నవి. వ్యాసములు పలువురు తరుణీమణులచే వ్రాయఁబడుచున్నవి. ఇయ్యది సర్వవిధముల భారతీప్రకృతిగా నలరారుచున్నది. దీవినలవా సంఘములో ననేకులు సుప్రసిద్ధవిదుషీమణులును విద్వాంసులు నుండుటచేఁ బత్రిక వివిధరుచులవారికిఁ దగినట్లు వివిధవ్యాసములతో విరాజిల్లుచున్నది. స్త్రీలయారోగ్య సౌభాగ్యములను బెంపొందింప సచిత్రముగఁ ప్రకటించు డాక్టరుగారి యుద్యమము కొనియాడఁదగినది. సర్వేశ్వరుఁ డీపత్రికకును పత్రికానంపాదకులకును దీర్ఘాయువునొసంగుఁగాక!

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

*భోజదేవుని 'శృంగారప్రకాశము'.

—యాయవరపు వేఙ్కటవీరరాఘవాచార్యులుగారు, బి. ఏ., కాకినాడ.—

(1). విషయవివేకము:—విద్వత్కవీంద్రుడును, కవికోకిలకల్పభూజుడును జగద్ధితకీర్తియు నగు భోజదేవుడు [క్రీ. శ. 11 వశతాబ్ది] సంస్కృతమున వివిధ శాస్త్రవిచారకము లగు నుత్కృష్టగ్రంథము లనేకములు నిర్మించి గీర్వాణశార దారాధనము నొనరించియున్నాడు. అలంకారశాస్త్రగ్రంథ మగు నీతని 'సర స్వతీకంఠాభరణము' సుప్రసిద్ధమే. మఱియు నీతఁడు 'శృంగారప్రకాశ' మను బృహదలంకారగ్రంథమును గూడ రచించియున్నాఁడు. నేఁటిదనుక విద్వల్లోక విదితము లగు నలఙ్కారగ్రంథములలోని కెల్ల నిది బృహత్తమ మనుట నిర్వివాద విషయము. ఈగ్రంథము 36 ప్రకాశములుగా విభజింపఁబడి యున్నది. ప్రతిప్ర కాశముయొక్క పరిమాణము సుమారు వేయి యనుష్టుప్పు శ్లోకముల గ్రంథమం తయుండును. ఇందలి మొదటియెనిమిది ప్రకాశములలోను వ్యాకరణశాస్త్రము నకు సంబంధించిన శబ్దము, అర్థము, వృత్తి మొదలగు విషయములు వివరింప బడినవి. నవమప్రకాశమున గుణదోషములు, దశమప్రకాశమున నుభయాలం కారములును, నేకాదశప్రకాశమున మహాకావ్యవిచారమును, ద్వాదశప్రకా శమున నాటకవిచారము నొనరింపఁబడి యున్నవి. మిగిలిన 24 ప్రకాశముల లోను రసవిచారము చేయఁబడెను. అందును 'శృంగారము'నకగ్రస్థాన మీఁ బడెను. 'రస' మనఁగా 'శృంగారరసము'నకే చెల్లు నను భోజుని సిద్ధాంతము ననుసరించి యీగ్రంథమునకు 'శృంగారప్రకాశ' మని యన్వర్థాభిధాన మొసఁ గఁబడెను. ఇందలి మూఁడుప్రకాశములు [22, 23, 24] గల గ్రంథభాగము [103 పుటలు] నాగరలిపిలో శ్రీ యదుగిరి యతిరాజస్వామిచేఁ బ్రకటింప బడియున్నట్లు విదితమే. శ్రీస్వామి 'శృంగారప్రకాశము'ను గూలంకషముగ వ్యాసంగ మొనర్చి యమూల్యము ను విపులము నగు పీఠికను రచియించి పైఁ బేర్కొనిన ప్రథమసంపుటముతోఁ జేర్చి ప్రచురించిరి. ప్రతిప్రకాశమునందలి విషయమును సూచించుచుఁ బ్రతిప్రకాశముయొక్క యాద్యంత భాగములఁ గూడఁ బీఠికలో వీరుల్లేఖించియున్నారు. శ్రీమత్పండిత ఆసూరి రంగస్వామి సరస్వతిగారు [బి. యే.] ఆంగ్లమున రచియించిన యుత్తమోపోద్ఘాతముగూడఁ

*ఈ వ్యాసము మూఁడుసంవత్సరములకుఁ బూర్వమున రచించితిని. ఏప్రిల్ 1938 లో రాజమహేంద్రవరమునఁ గవిశేఖర శ్రీవడ్డాది సుబ్బారాయఁడుగారి యధ్యక్షతాధిపత్యమునఁ జరిగిన ఆంధ్రసాహిత్యపరిషద్వార్షికసభలలోఁ బఠియింపఁబడెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వైసంపుటమునకుఁ జేర్పఁబడియున్నది. 31, 32, 33 ప్రకాశములుగల ద్వితీయ సంపుటము శ్రీస్వామివారిచే ముద్రింపఁబడుచున్నది. 26 వ ప్రకాశము సమగ్రముగా నుత్సన్న మయ్యెను. 25, 27, 29 ప్రకాశములలో విశేషముగా గ్రంథపాతము చూపట్టుచున్నది. నాటకవిచారక మగు ద్వాదశ ప్రకాశమును శ్రీమానవల్లి రామకృష్ణకవిచంద్రులు పరిష్కరించియున్నా రనియుఁ, ద్వరలో ముద్రింప నుండి రనియుఁ గాశీప్రసాదజయస్వాల్ పండితుఁడు* వ్రాసిన వ్యాసము బట్టి తెలియుచున్నది. ఈవ్యాసము ప్రకటింపఁబడి నేఁటికి మూఁడువత్సరములైనది కాని నేఁటికిని శ్రీరామకృష్ణకవిగా రాసంపుటము ను బ్రచురించి యుండలేదు. వా రెప్పుడు దానిని బ్రచురింతురా యని స్వాతివానలకు ముత్తె పుఁజిప్పలవలె నువ్విళ్లూరుచున్నారము. ఈప్రకాశమున విద్వల్లోక మింతదనుకఁ గని విని యెఱుఁగనివియు, విలుప్తములును, నామమాత్రజ్ఞాతములు నగు ననేకనాటకములనుండి యుదాహరణము లొసంగఁబడి యున్నట్లులు తెలియుచున్నది. ఈవ్యాసమున స్థలాంతరమున సూచింపఁబోవు 'స్వప్నవాసవదత్త'వృత్తాంతముగూడ నీప్రకాశములోనిదే. ఇఁక 'శృంగారప్రకాశము'నందలివిషయముల సూచించెద. (2). ప్రకాశసంఖ్య.

1 వ ప్రకాశము: ప్రకృతిప్రత్యయో పపదనిపాతాదికవర్ణనప్రకాశము. (ప్రకృత్యాదిప్రకాశము)
2 ప్రాతిపదికాదిప్రకాశము.
3 ప్రకృత్యాదిశబ్దప్ర. (శబ్దప్రపంచము)
4 క్రియాద్యర్థచతుష్టయప్ర.
5 ఉపాధ్యాద్యర్థచతుష్టయప్ర. (ఉపాధ్యాదికభేదము)
6 విభక్త్యర్థాదిచతుష్టయప్ర. (అర్థవివేకము)
7 కేవలశబ్దసంబంధశక్తిప్ర.
8 సాపేక్షశబ్ద, శబ్దశక్తిప్ర. (శబ్దశక్తివికాసము)
9 దోషహానగుణోపాదానప్ర. (గుణదోషములు)
10 ఉభయాలఙ్కారప్ర.
11 రసనిష్పాదనప్ర.
12 ప్రబన్ధాఙ్గచతుష్టష్టిచతుష్టయప్ర.
13 రతి(?)ప్రకాశము.
14 హాస్యాదిభావప్ర.
15 రత్యాలంబనవిభావప్ర.
16 రత్యుద్దీపనప్ర. (రత్యుద్దీపనవిభావవర్ణనము.)
17 అనుభావప్ర.
18 ధర్మశృంగారప్ర.
19 అర్థశృంగారప్ర.
20 కామశృంగారప్ర.

* "*King Bhoja's Art Criticism of Lyrical Poetry*"—K. P. Jayaswal. [Modern Review for June 1928. Pp. 722-25]

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

21 మోక్షశృంగారప్ర.
22 అనురాగప్ర.
23 సంభోగవిప్రలంభశృంగారప్ర.
24 విప్రలంభశృంగారప్ర.
25 ప్రథమానురాగసాధర్మ్యము
(ఇటఁ బాలగ్రంథము లోపించినది)
26 అంతయు నుత్సన్నమైనది
27 అభియోగవిధిప్ర.
(ఇక్కడనుబాలగ్రంథముపోయినది)
28 దూతవిశేష,దూతకర్మోపవర్ణనప్ర.
29 దూతప్రేషణ, సందేశదానప్ర.
(ఇటను గ్రంథపాతము గలదు)
30 మానప్ర.
31 ప్రవాసోపవర్ణనప్ర.
32 కరుణరసనిర్ణయప్ర.
33 సంభోగశబ్దార్థప్ర.
34 ప్రథమానురాగప్ర.
35 మానాంతరాదిప్ర.
36 సంభోగావస్థాప్రకాశమను షట్
త్రింశప్రకాశము.

(3). ఈగ్రంథమునఁ బేర్కొనఁబడిన గ్రంథకర్తలు, గ్రంథములు.

1 ధర్మకీర్తి.
2 పంచశిఖుఁడు.
3 వాగురి.
4 వికటనితంబ.
5 విశాఖదేవుఁడు.
6 శాకల్యుఁడు.

ఇఁక నీగ్రంథమున నుట్టంకితము లగుగ్రంథములఁ బేర్కొనియెదను. ఇందేమైదాఁ గ్రంథములో తప్ప మిగిలిన వన్నియు నసూర్యంపశ్యములే యనఁ దగును.

1 అనఙ్గవతి.
2 అబ్ధిమథనము.
3 అభిసారికావంచితకము.
4 ఇందులేఖ
5 ఇందుమతి.
6 ఉదయనోదయము.
7 ఉషాహరణము.
8 ఉదాత్తరాఘవము.
9 కుందమాల [ముద్రితము]
10 కువలయాశ్వచరితము.
11 కృత్యారావణము[ఇది భావప్రకాశమునఁ గూడ నుద్ధృతము. అభినవభారతీ,వక్రోక్తిజీవిత,సాహిత్యదర్పణములలోఁ గూడ నుట్టంకితము. దీనింగూర్చిన వ్యాసమును మద్రపుర ప్రాచ్యపరిశోధకపత్రికలోఁ జూడనగును II సం. 3, 4, సంచికలు. జూలై, అక్టోబరు 1928]
12 కృష్ణచరితము.
13 చారుమతి.

[ఈవిమర్శనాత్మకవ్యాసమును బరిశీలించుటకు నా కుపజీవ్యగ్రంథములు: (1)శ్రీయతిరాజస్వామి సంస్కృతపీఠిక. (2) మహామహోపాధ్యాయ, సాహిత్యాచార్య రామావతారశర్మ (M. A.) మహోదయులు "సుధ" యనుహిందీమాసపత్రికయొక్క 'సాహిత్యాంకము'లో 'శృంగారరసము' అను శీర్షికతో వ్రాసినవ్యాసరాజము. ఆగష్టు 1928.]

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

14 చిత్రలేఖ.
15 ఛలితరాఘవము. [ఛలితరామ మని సరస్వతీకంఠాభరణములోఁ గలదు.]
16 తాపసవత్సరాజము. [శ్రీ యతిరాజస్వామిచేఁ బ్రకటితము. సరస్వతీకంఠాభరణోట్టంకితము.]
17 త్రైలోక్యసుందరి.
18 దమయంతి
19 దేవీచంద్రగుప్తము.
20 పార్థవిజయము. [పైనుదాహరించిన 'జర్నల్ ఆఫ్ ఓరియంటల్ రిసెర్చి' II సం. 3, 4 సంచికలలో దీనిం గూర్చినవ్యాసము గనునది.]
21 ఫుల్లసకము.
22 బృన్దావనము.
23 బృహత్కథ.
24 భీమకుల్య.
25 మత్స్యగంధితము.
26 మలయవతి.
27 మదాలసాఖ్యాయిక.
28 మాధవిక.
29 మారీచవధ.
30 మాలతిక.
31 ముకుటతాడితకము. [దీనిం గూర్చిన నావ్యాసమును మార్చి 1930 భారతిలోఁ గాంచునది.]
32 రతీవిలాసము.
33 రామచరితము.
34 రామాభ్యుదయము [దీనింగూర్చిన వ్యాసము పైనుదాహరించిన 'మద్రపురప్రాచ్యసాహిత్యపరిశోధకపత్రిక' III సం. 3 సంచిక. 1929 లోఁగనునది.]
35 రాఘవానందము.
36 రామాయణము.
37 రావణవధ.
38 లక్ష్మీస్వయంవరము.
39 లీలావతి.
40 విక్రాన్తశూద్రకము. [సరస్వతీకంఠాభరణమునఁ గూడ నుద్ధృతము]
41 వినయవతీశూద్రకము.
42 శకుంతిక.
43 శఖాశఖోపయయము.
44 శూద్రకకథ.
45 స్వప్నవాసవదత్తము.
46 స్వయంప్రభ.
47 సుభద్రాహరణము.
48 హయగ్రీవవధ. [దీనింగూర్చిన నా వ్యాసముమున్ముందు ప్రకటించెదను]
49 హరవిలాసము. [దీనింగూర్చిననా వ్యాసమును ఉగాదిసంచికలోఁ జూచునది. 1930 31 సం.]
50 హరివంశము.
51 హరివిజయము.
52 హరిశ్చంద్రచరితము.

(4) గ్రంథకర్తృత్వవిచారము:- ప్రకృతము ప్రచురింప బడుచున్న 'శృంగారప్రకాశము' భోజునిదే యనుసిద్ధాంతమును నిర్వివాదముగఁ బ్రతిపాదింపఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దగును. సంస్కృతపీఠికలో నొసఁగఁబడిన యాయా ప్రకాశముల యాద్యంత భాగములలో నీవిషయమై యనేకములగు నుపపత్తులు లభించుచున్నవి. భోజుని 'శృంగారప్రకాశము'లోని వని ధర్మసూరి 'సాహిత్యరత్నాకరము'న [334 పు. తెలుఁగుప్రతి] నుట్టంకించుకొనిన 'శృంగారవీర కరుణాద్భుతహాస్యరౌద్ర', 'వీరాద్భుతాదిషురసేషు' అను రెండు శ్లోకములును 'శృంగారప్రకాశము'నఁ [I ప్రకాశము] గృతాద్యశ్లోకములలోని 6, 7 శ్లోకములే యని యెఱుంగునది. తనకృతికి సాహిత్య ప్రపంచమున నమరత్వము సిద్ధించునుగాక యని భోజుఁడు రచించిన—

"శ్లో. యావన్నాద్ధిన్న హిమాంశుకందలధృతిర్వ్యాహాసీ భూర్జటే
ర్యావద్వక్షసి కౌస్తుభస్తబకితే లక్ష్మీర్భుగద్వేషిణః
యావచ్చిత్తభువ స్త్రిలోకవిజయప్రౌఢం ధరుః కౌసుమం
భూయాత్తావదియం కృతిః కృతధియాం కర్ణావతంసోత్పలమ్."

అనుశ్లోకము భోజుని 'సరస్వతీకంఠాభరణము' [నిర్ణయసాగరప్రచురణము. 648 పు]నఁ గూడ నుపసంహారశ్లోకముగాఁ గాననయ్యెడిని. రసపక్ష వాదమును భోజుఁడు సూత్రప్రాయముగా 'సరస్వతీకంఠాభరణము'నందలియీ క్రిందిశ్లోకమున నుడివియున్నాఁడు:

"శ్లో. రసోఽభిమానోఽహంకారః శృఙ్గార ఇతి గీయతే
యోఽర్థస్తస్యాన్వయాత్తాత్స్థ్యం కమనీయత్వమశ్నుతే."

[—V పరి. రసనివేచనము. 1 శ్లో. 474 పు.]

ఈయర్థమునే 'శృంగారప్రకాశము'నందలి యీక్రిందిశ్లోకములో భోజదేవుఁడు నుడివియున్నాఁడు:—

శ్లో. అప్రతికూలికతయా మనసో ముదాదే
ర్య స్సంబోఽనుభవహేతురిహాభిమానః
శ్లేషాదయో రసః సరసనీయతయాత్మశక్తే
రత్యాదిభూమని పునర్వితథా రసోక్తిః" —శృం. ప్ర. I ప్ర. 8 శ్లో.

ఈరెండుగ్రంథములలోనిగద్యములును సమానముగానే యున్నయవి. "సరస్వతీకంఠాభరణము"లో నీతఁడు సరసము విరసము నగువాక్యముల నిట్లు చమత్కారముగాఁ దెల్పియున్నాఁడు:

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో. వక్ష్యతి స్ఫీతి వాక్యే హి నరసః ప్రతిభాసతే
విలోకయతి కాన్తేతి వ్యక్తమేవ ప్రతీయతే"—న. కం. V పరి. 4శ్లో.

సాహిత్యపాథోనిధిని మథించినవాఁడగుటంజేసి 'సరస్వతీకంఠాభరణము'. నందు వలెనే "శృంగారప్రకాశము"నఁ గూడ భోజుఁడు తనలక్షణముల కనేక కావ్యరత్నములనుండి లక్ష్యముల నుల్లేఖించియున్నాఁడు. అపారకావ్యరత్నాకరమునుండి యాతఁడు "సరస్వతీకంఠాభరణము"న 1500 శ్లోకరత్నములను 'శృంగారప్రకాశము'న నించుమించు 16000 శ్లోకరత్నములను సంగ్రథనము చేసెను 'కవీన్ద్రవచనసముచ్చయము,' వల్లభదేవుని 'సుభాషితావళి' శార్ఙ్గధరుని 'శార్ఙ్గధరపద్ధతి'-శ్రీధరదాసుని 'సదుక్తికర్ణామృతము' మొదలగు ప్రాచీన సుభాషితసుధానిధులవలెనే భోజుని యలంకారకృతి ద్వయము సారస్వతపరిశోధకులకుఁ, గవితాపిపాసువులకుఁ గూడ నత్యంతచేతోమోదమునొనగూర్చుచుండును. భోజుఁడు లక్ష్యముం జూపకుండ నొక్కవిషయమునైన వక్కాణింపఁడు.

(ర) భోజునిశయ్యా:—'శృంగారప్రకాశము'న భోజునిచే రచింపఁబడిన శ్లోకములు స్వల్పసంఖ్యాకములు మాత్రమే కలవు. ప్రమాణశ్లోకములు, లక్ష్యశ్లోకములు నగు నాకరములు దక్క మిగిలినగ్రంథ మంతయు గద్యమయమే. భోజుని గ్రంథములయందును, నాఁటి కావ్యవాఙ్మయమునను సామాన్యముగాఁ గానవచ్చు భావభాషానమావేశకౌశలము, సొకుమార్యమును "శృంగారప్రకాశము"నందలి భోజుని శ్లోకములందుఁ గానవచ్చుచున్నది గద్యభాగముల శయ్యా పద్యభాగముల శయ్యా కణుసూత్రమును దీసిపోదు శబ్దార్థములు రెండును చమత్కారార్యవిలసితములు. ఉదా:—

"శ్లో. ఆమ్నాసిషు ర్దశరసా న్నుధియో వయంతు
శృఙ్గార మేవ రసనా ద్రస మామనామః"—శృం. ప్ర. I ప్ర 6శ్లో.

"ఏరాదయో మిశ్యారసప్రభేదాః శృఙ్గార ఏకైక శ్చత తుప్పనఃశబ్దార్థయో స్సాహిత్యమామనన్తి".—శృం. ప్ర. I ప్ర. [పీఠిక VII—VIII పు]

రసము చిప్పిలునట్టి లఘుకావ్యములు [Lyrics] సంస్కృతకవీన్ద్రుల కంటెఁ బూర్వమే హాలసాతవాహనుఁడు [గాథాసప్తశతి] మొదలగు ప్రాకృత కవులు విశేషముగా రచించియుండిరి. భోజుని కాలమునకు [క్రీ. శ. 11వ శతాబ్ది] సంస్కృతప్రాకృతముల రెంటియందును, ఈరసగీతవాఙ్మయము [Lyrical

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

Literature] విశేషముగా నభివృద్ధినొందినయది. అట్టియెడల భోజుఁడు కావ్య నిర్మాతలను, గావ్యపరిశోధకులును రసికులు నగునాలఙ్కారికుల నొకపరిష్కృతగా నమూవేశ మొనరించి, సంస్కృతప్రాకృతకవితారత్నావణమునుండి యించుక స్థూలములు నమూల్యములు నగుశ్లోకరత్నముల సుభాషితసర్వస్వ మనఁ దగు సంధానగ్రంథముగాఁ గ్రోడీకరించించి యుండును. కవి గానివాఁడు ధారానగ రమున నుండరా దని భోజునియనుశాసనమఁట. కవితాదేవత తాండవ మొన రించునట్టి భోజుని ప్రసన్నవదనాంభోజమునొక్కసారియయిన నవలోకించుభాగ్య మబ్బెనేని నిరక్షరకుక్షికిని సద్యఃకవితాప్రాప్తి కల్గుచుండెడిదఁట * అట్టి మహా నీయుఁ డగుభోజుఁడు దక్క, సారస్వతవిషయమున నిట్టిఘనకార్యమునకు నడుముకట్ట నర్హతరు లిఁక నెవ్వ రుందురు? భోజుని ప్రతికృతియుఁ దన్నిర్మిత మగు [250 చదరపుమైళ్ళకంటె నెక్కువవిరివిగల] విశాలసరోవరరాజమువలెనే సజీవమై సారగర్భమై సౌందర్యసంపన్నమై యలరారుచుండును. తనకుఁ బిమ్మటఁ గావ్యకుసుమావళి నాస్వాదింప నుత్కంఠగొను రసికాళికి మహోపకారకముగ భోజుఁడు ప్రాక్తనప్రాకృతసంస్కృతకవితోద్యానము నన్వేషించి, సజీవమును, సారవంతమును, నమరత్వప్రసాదకము నగుకవితామృతమును 'శృంగారప్రకా శ'మను నీకృతిభాజనమున సంగ్రహించియున్నాఁడు. ఈకృతినిర్మాణావసరమున భోజున కిట్టియభిప్రాయమే యుండియుండు నని యీగ్రంథమును బరిశీలించుబో ద్ధలకుఁ దెలియకపోదు.

(6) భోజునిప్రాకృతకవితాదరణము :—భోజుఁడును, దదనుయాయు లును సంస్కృతకవితాసుధాస్వాదనముతోడనే తృప్తినంది యుండలేదు. అతి రుచ్యకవితాసుధామయ మగుప్రాకృతసారస్వతసుధాకోశముం గూడ వీరన్వే షించి యందలియమృతముం గూడ 'శృం. ప్ర.' అను నీకృతిపాత్రమున సంగ్ర హించియుండిరి.

భోజుఁడు ప్రామాణికుఁ డగునాలంకారికుఁడే కాక శబ్దశాస్త్రనిష్ణాతుఁ డని 'శృం. ప్ర.' లోని మొదటి యెనిమిది ప్రకాశములవలననును, దన్నిర్మితమగు 'సరస్వతీకంఠాభరణ'మను (స్వతంత్రవ్యాకరణగ్రంథము)వలనను విశద మగు చున్నయది. ఈతఁడు ప్రాకృతసారస్వతసాగరమునఁగూడ నోలలాడిన ప్రథిత ప్రజ్ఞుఁడు. 'శృంగారప్రకాశము'న సంస్కృతశ్లోకములకంటెఁ బ్రాకృతగాథలే

* సాలభంజికలిచ్చిన వరమువలననఁట.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రచురముగా నట్టంకింపఁబడియున్నయని. భోజునకు సంస్కృతశ్లోకములకంటెఁ బ్రాకృతగాథలే యెక్కుడు ప్రహర్షహేతువులగునట్లు తోఁచెడిని. ఇందువలన నాఁడు ప్రాకృతకావ్యములు సార్వజనీనములై విలసిల్లుచుండెడి వని తెలియుచున్నది. సంస్కృతకృతికల్పనముకంటెఁ బ్రాకృతకావ్యనిరచనమే నాఁడు విశేషాదరణీయముగా నుండియుండును. కాని యీ ప్రాకృతకవితాకల్పకములు కూలంకషకాలప్రవాహముచే నిర్మూలింపఁబడియుండును. హాలసాతవాహనుని 'సప్తశతి' రాజశేఖరుని 'కర్పూరమంజరీ'నట్టకము, వాక్పతియొక్క 'గౌడవధ' మొదలగునుత్కృష్టకావ్యములు ప్రాకృతమున స్వల్పసంఖ్యాకములు మాత్రమే మనకు సుపరిచితములై యున్నయవి. బాలకవియుఁ, గవిరాజు నగురాజశేఖరునకు నాతనిభార్య యగు 'అవన్తిసుందరీ'విదుషీమణికిని బ్రాకృతకవన మనవిశేషాదరము గలదు. తననాటకోత్పత్తికే యితఁడు 'కర్పూరమంజరి'ని నిర్మించియున్నాఁడు. అవన్తిసుందరి యలంకారశాస్త్రమునసే కాక ప్రాకృత గాథారచనమునను నందెవేసినచేయి. ఈమె రచించినప్రాకృతగాథలు హేమచంద్రుని 'దేశీనామమాల'లో నుల్లేఖింపఁబడియున్నవి. ఈవిషయములంజూడ నాఁడు ప్రాకృతకవితకుఁ గలయాదరము విశదమగును. ప్రాకృతవైశిష్ట్యమును రాజశేఖరుఁ డిట్లు లక్షీకరించియున్నాఁడు.

(i) ఛాయ:—"అర్థనివేశా స్తవ ఏవశబ్దా స్తవ ఏవ పరిణమన్తోఽపి
ఉక్తివిశేషః కావ్యం భాషాయా భవతి సా భవతు."

(ii) "పరుషాः సంస్కృతగమ్యాः ప్రాకృతగుమ్ఫోఽపి భవతి సుకుమారः పురుషమహిలానాం యావ దివాన్తరం తేషు తావత్"

కర్పూరమంజరి. I.—7, 8 శ్లో.

వాక్పతిరాజుకూడ 'గౌడవహో'లోఁ బ్రాకృతప్రాశస్త్యము నిట్టులు వ్రాసియున్నాఁడు.

(iii) "ఛాయ:— నవ మర్థదర్శనం సంనివేశశిరాబన్ధార్థయః
అనిరళమేతద్ ఆభువనబన్ధ మిహకేవలం ప్రాకృతే"—గౌడవధ-9-శ్లో.

(iv) "సకలా ఏతత్ ప్రాకృతం వాచోవిశన్తీవ
ఇతశ్చ ప్రాకృతా ద్వినిర్గచ్ఛన్తి వాచः ఆగచ్ఛన్తి సముద్రమేవ
నిర్యాన్తి సాగరాదేవ జలాని"—అదే 99 శ్లో.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

కాకినాడ.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౩౨. | శ్రీముఖనామసంవత్సరము మార్గశిరపుష్యమానములు. | సంచిక ౫.

న్న, మ్ము, లాగమములా? లేక యాదేశములా?

(డి. ప్ర. అయలసోమయాజుల నరసింహశర్మగారు, కలవరాయి.)

"నా" అనుప్రాతిపదికకు ద్వితీయావిభక్తి బహువచనంబగు "అస్" అనుప్రత్యయంబు పరమగా "న్న, మ్ము, హ్రస్వశ్చాదే రమిళశిచ" అనుచింతామణిసూత్రము ననుసరించి యేకవచన బహువచనములందు వరుసగ "న్న, మ్ము" అనునవి రాఁగా-

"తిఙ్ధ్వశేషషష్ఠీసుస్కర్మప్రవచనీయజఙభకీఃl కించిత్ప్రశంసనాద్భుతసన్తాపయదాతిదాకిమేవాంశ్చ, క్త్వాకిలతూష్ణీమాద్యానభిదధతి కలాద్రుతోనయేషాం న్యాత్" అను సూత్రనియమమువలన ద్రుతము చేరఁగా "న్ను, మ్మా, హ్రస్వస్వశ్చాదే రమిళసిచ" అను సూత్రముచేతనే "నా" అనుచో హ్రస్వమును "ఏతదోర్బహుత్వే మః" అను సూత్రముచే బహువచనమున మాదేశమును రాఁగా నన్నును మమ్మును అనురూపములు సిద్ధించుచున్న వని చింతామణిప్రణాళికయుఁ దద్వ్యాఖ్యలును దెలుపుచున్నవి.

కొందఱు "న్నుమ్మా హ్రస్వశ్చాదే రమిళసిచ"అనుసూత్రమునకు "అమి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శసిచవశే న్నుమ్మూ ఏతౌ స్తః" అని వ్యాఖ్యానము చేసికొని న్ను మ్ము లాదేశములు కావనియు నాగమము లనియు వ్రాసియున్నారు.

అటంగా నాప్రాతిపదికకు ద్వితీయావిభక్తియందు "సుఔజస్" అనుమొదలగు సంస్కృతమర్యాద ననుసరించి అమ్, శస్, లు రాంగా వానికిం బూర్వమున న్నుమ్ము లాగమముగాను హ్రస్వమును రాంగా న+న్న+అమ్, న+మ్ము+శస్ అనురూపములు సిద్ధించు ననియు కాంగా "నపదాన్యవ్యయసుపిజ్క్వాతుమునా మనకృత్తేస్తి వాక్యంతు" అనుసూత్రనియమముచే అమ్ శస్ అనునవి లోపించు ననియుం దరువాత, ఏకవచనమున 'కూర్చిలనున యోర్భవే ద్ద్వితీయాతు' అనుసూత్రముచే ద్వితీయావిభక్తి ప్రత్యయ మగును రాంగా త్రిఙ్ధ్యేత్యాదిసూత్రముచే ద్రుతాంతత్వము సిద్ధించును— కాంగా, ఏకవచనమున నన్ను నను అనురూపము సిద్ధించును. బహువచనమున "లుజసోలశసోలాన్తాత్" అనుసూత్రముచే ల సిద్ధించు చుండంగా "భూయ ఉభయార్థవాచీ యః కశ్చి ద్భవతి నిత్యబహువచనః తస్య జసో ము శసోలః" అను సూత్రముచే శస్సునకు, తిరిగి "ల" అను ప్రత్యయము విధించుట వ్యర్థమయి యాశబ్దమునకు 'ల' అనుప్రత్యయము రా దని తెలుపు చున్నది. అక్కతమున శస్‌నకేమియు నాదేశము రామించేసి "నపదా న్యవ్యయ" అను సూత్ర నియమము ననుసరించి శస్సునకుం దెనుంగునం బ్రవేశము లేమిచే లోపించు ననియుం దరువాత "త్రిఙ్ధ్యే"త్యాదిసూత్రముచే ద్రుతాంతము కాంగా మమ్మును అనురూపము సిద్ధించు ననియు వీరియాశయము. భారత మున నన్నయభాగమున మమ్మును అనురూపములకే ప్రయోగము గాని మమ్ములను అనురూపములకుం బ్రయోగము లేమి వాస్తవము. ఉభయపక్ష ములువా రంగీకరించినవిషయముకాన జ్ఞాపన సిద్ధాన్తవిషయము, కాని, ఇందు న్ను, మ్ము, లాగమములు, అని బ్రహ్మశ్రీ వఝుల చినసీతారామస్వామిశాస్త్రి గారు చిన్తామణివిషయపరిశోధనమున వ్రాసియున్నారు. ఆదేశము లని ప్రాచీనులయాశయము. ఇం దెయ్యది రమ్యమును వైయాకరణసమ్మతమును, చిన్తామణియభిప్రాయమో తెలుపుటయే యీ నావ్యాసాభిప్రాయము.

ఈ రెండుపక్షములలోను నాగమము లనువారు- అమ్, శస్, అని విభక్తి భేద ముండుటయే యాదేశములు కావనుటకు ముఖ్యాధారము. "త్తస్తి న్నితి నిర్దిష్టే పూర్వస్య" అనుసూత్రము వీరివాదమును దృఢపఱుచుచున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాని సంస్కృతవ్యాకరణమున నిట్టివిభక్తిభేదము నన్వయము కానంబడు చున్నది. చూడుఁడు:—

"సదిరప్రతేః। ౮-3-౬౬" ప్రతిభిన్నా దుపసర్గా త్సదేః సన్యషస్యాత్. ఇచ్చో సప్తమికి షష్ఠ్యర్థము సుప్రసిద్ధము. కాన, తదనుసారి యగుతెనుఁగువ్యాకరణ మిట్టివిభక్తిభేదాన్వయము నంగీకరించు ననవలయును.

చిన్తామణిప్రణాలిక కియ్యది విరుద్ధ మనుటయుఁ గుదురదు. ఏలన, చిన్తామణి సూత్రములుఁగూడఁగొన్ని విభక్తిభేదము లేక యన్వయింపవు. చూడుఁడు—

"స్వన్తాన్నామ్నః కుఙ్నో ర్బహులవచనే॥

ఇచ్చో-పంచమికి షష్ఠ్యర్థము చెప్పక యన్వయము కుదురదు.

కాన విభక్తిభేదాన్వయము చిన్తామణిప్రణాలికావిరుద్ధము గాని వైయాకరణవిరుద్ధము గాని కాఁజాలదు.

ఇఁక వైయాకరణులు ముఖ్యముగ వివక్షించు లాఘవ మాగమపక్షమున నున్న. ఏలన నాదేశపక్షముకంటెఁ గ్లిష్టకల్పనయు నెక్కుడు ప్రక్రియయు నాగమపక్షమున నుంట విశేదము.

ఈకఁ దెనుఁగు వైయాకరణుల యాశయ మెట్టిదో విచారింతము. చిన్తామణికి వ్యాఖ్యాన మగు నహోబలపండితీయము గూడ నాదేశ మనియే నుడువుచున్నది. అక్కృతమునఁ "అనాదిషు విభక్తిషూతోవా" అనుసూత్రము నకు నన్నుఙ + అడిగె. అనునది లక్షణముగ నిచ్చియున్నాఁడు. కాఁగా న్ను అనునది ద్వితీయావిభక్తిప్రత్యయ మనుట స్పష్టము. బాలసరస్వతిగూడ వైలక్ష్యములనిచ్చి సంధితదభావపక్షముల 'నన్నడిగె, నన్ననడిగె' అని లక్ష్యముల నిచ్చియున్నాఁడు. అప్పకవికూడ నియ్యవియే లక్ష్యములుగ నీరీతి నిచ్చియున్నాఁడు. బాలవ్యాకరణకర్త యగుచిన్నయసూరియు "ప్రథమేతరవిభక్తిశత్రర్థ చువర్ణకంబం దున్న యుకారమునకు సంధి వైకల్పికంబు" అను సూత్రమునకు లక్ష్యముగా న్ను అనునది ప్రత్యయముగాఁ దలఁచి సంధితదభావములకు 'నన్నడిగె, నన్ననడిగె' ననునవి లక్ష్యములుగా నిచ్చియున్నాఁడు. కాన నితఁడును న్ను, అనునది యాదేశ మనియే భావించియున్నాఁడు.

ప్రౌఢవ్యాకృతియందుఁగూడ ద్రుతస్వరూపనిరూపణమున "నన్ను ను" అనుచో ను అనుద్రుతమాగమమాత్రమైన వ్యక్తిని నిరూపించియున్నాఁడు. కాఁగా

CC-0. Mumukshu Bhawan Varanasi Collection. Digitized by eGangotri

ద్రుతాగమము ప్రత్యయమునకుఁ గాని ప్రకృతికి లేదు గదా! కాన "న్ను" అనునది ప్రత్యయ మనవలయును. కాఁ గా నాదేశము కా దన్న "న్ను" అను దానికిఁ బ్రత్యయత్వము లేదు. చూపఁడు-ఆగమాత్మక మైన నకారమునకు నన్నును, నాచేతను, చదువుచున్నాను, చదువుడును.

కాఁగా "న్ను" ప్రత్యయము (ఆదేశము) అనఁకతప్పదు. ఇంతియకాక, నన్నునునడిగె, మొదలగు నాగమపక్ష సంధ్యభావపూపములకుఁ బ్రయోగము లేమియుఁ బ్రయోజనమునే నిరూపించుచున్నవి.

ఆదేశపక్షము విభక్తిభేదముచే, చిన్తామణియు నన్యవ్యాకరణములు నన్వయము నంగీకరించుటఁజేసి యు, చిన్తామణిప్రణాళి కానుకూల ముగుటఁజేసియుఁ దెనుఁగువైయాకరణసమ్మత ముగుటఁజేసియు గ్రాహ్యమైన దనియుఁ బ్రయోగ విరుద్ధ ముగుటఁజేసియుఁ గ్లిష్టకల్పనయగుటఁజేసియు, లాఘవము లేమిఁజేసియుఁ దెనుఁగువైయాకరణులకు విరుద్ధ మగుటఁజేసియు నాగమపక్ష మయుక్తమని యు నాయాశయము.

గుణగణగ్రాహు లగుపాఠకులు తప్పులున్న సైఁచి నా కేరీతినైనఁదెలి యఁబఱుపవేఁడికోలు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అల్లసాని పెద్దనార్యుని మనుచరిత్రము.

పేకుమళ్ల అచ్యుతరావుగారు, ఎం. ఏ, ఎల్.టి., రాజమహేంద్రవరము.

అల్లసాని పెద్దనార్యునిగుఱించి యు నాతనిసుప్రసిద్ధగ్రంథ మగుమనుచరిత్రను గుఱించి యుఁ జాలమంది విద్యాధికులును బండితులును విమర్శించియే యున్నారు. గ్రంథవిమర్శనము నాధునికపద్ధతులలోఁ బ్రారంభించినది లగాయితు పెద్దనమనుచరిత్రయు దానికిఁ బోటీగా రామరాజభూషణునివసుచరిత్ర యు గ్రంథవిమర్శకులదృష్టిని నాకర్షించియే యున్నవి. శ్రీ వెన్నేటి రామచంద్ర రావు B. A., B. L., గారు "మనుచరిత్రరచనావిమర్శన మ"ను నొక మేలైన విమర్శనమును 1899 సం॥రములోఁ బ్రకటించియున్నారు. విమర్శకాగ్రేసరులగు బ్రహ్మశ్రీ కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రులుగారు 'మనుచరిత్రప్రకాశిక' యనునొకచక్కనివిమర్శనము నుపోద్ఘాతముగ 1902 సం॥లో రచించి దానినే తిరిగియాంధ్రపరిషత్పత్రికలో ఆ 1923 సం॥లో "అల్లసానిపెద్దనార్యకవిత్వతత్త్వ మను"నొకవ్యాసరూపమునఁ గ్రోడీకరించి సంపూర్ణముగను సంక్షేపముగను మనుచరిత్రమునుగుఱించి వారియభిప్రాయములను జెప్పిరి.

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు మనుచరిత్రకుఁ జక్కని పీఠిక వ్రాసి యున్నారు ఇంక వరుసల చినసీతారామస్వామిశాస్త్రిగారు, వేదము వేంకట రాయశాస్త్రిగారు, కేతవరపు వేంకటశాస్త్రిగారు, మల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారు మున్నగువారు తమగ్రంథములలో మనుచరిత్రను గుఱించి యానుపంగికముగ రచించిరి. ఇట్లీ కవివరునికావ్యవిషయ మాంధ్రలోకమునఁ జిర పరిచితమై యున్నది.

పైనఁ బేర్కొనిన విద్వాంసుల విమర్శనములను గొంతవఱకుఁ జదివితిని. శ్రీ॥ వె॥ రామచంద్రరావుగారు మనుచరిత్రను జక్కగా విమర్శించుచు వసు చరిత్రమునందలి కించిల్లోపముల నతిమాత్రముగ నుగ్గడించినకతన శ్రీబ్రహ్మయ్య శాస్త్రిగారు పైవిమర్శనకుఁ బ్రతివిమర్శనముగ మనుచరిత్రములోని దోషలేశముల విస్తరించి వ్రాసిరి. వీరిద్ద ఱొకవిధముగ విమర్శనద్వంద్వయుద్ధముఁ జేసిరని చెప్పవచ్చును. కాని రామచంద్రరావుగా రెచ్చటను గోపావేశమున మృదుత్వము తప్పి పరుషోక్తుల దూషింపలేదు. బ్రహ్మయ్యశాస్త్రిగా రన్నచో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విమర్శకున కుండవలసిన శాంతచిత్తతయు, నిష్పక్షపాతబుద్ధియు విడనాడి కేవలము పురోభాగి దృష్టిని రంధ్రాన్వేషణమే ముఖ్య కర్తవ్యముగ నెంచిరో యనుసంశయము పొడమునట్లు నిజమైన స్వల్పలోపములఁ బెంచియు, ననేక ములగు నపోహములు, నసార్థములు, నపవాదములుఁ గల్పించియుఁ దమవిమర్శనాచాతుర్యమున నొక్కవిపరీతవిమర్శనము గావించియుండిరి. వీరివ్యాసమును సావధానముగఁ జూడఁగ నాకు వెనుకఁ జదివిన యొకచిన్నవిచిత్రకథ జ్ఞప్తికి వచ్చినది.

'అరిస్టైడీసు' అనుగ్రీకుమహాపురుషుఁడు నిత్యన్యాయైకశీలుఁ డగుటచే న్యాయమూర్తి యని పిలువఁబడుచుండెడివాఁడట. (Aristides the just) కొండొకకాలమున కీన్యాయమూర్తిని దేశమునుండి వెడలఁగొట్టుట కాతనిశత్రువులు ప్రయత్నించి, యతనిపై నొకయభియోగముఁ దెచ్చి ప్రజానుమోదముఁ బడయుటకై యెన్నికలు గావించిరి. అపుడొకచరుప్రధానిపౌరుఁడు తన 'యెన్నికచీటి' (vote) మీఁదఁ బేరువ్రాయలేక తనదగ్గఱఁ గూర్చుండియున్న పురుషునిఁ జూచి "అయ్యా! దీనిపై నారిస్టైడీసుపేరును వ్రాయుఁడ"ని కోరెను. అంత నాపురుషుఁడు "ఏమయ్యా! అరిస్టైడీసును బహిష్కరించుచున్నావు. అతఁడునీకేమి యెగ్గొనరించె?" అన నాపౌరుఁడు "అయ్యా! అతఁడు నాకేమియు నపకారముఁ జేసి యుండలేదు కాని సమసజనులు నాతని 'న్యాయమూర్తి' యని పిలుచుచుండుటచే నాకొకవిధమైన విసుపును, నసూయయుఁ గలిగినవి. అందుచే నాతని బహిష్కరింపఁదలఁచితి" ననియెను. ఆపురుషుఁడే 'అరిస్టైడీసు' అని యాపౌరునకుఁ దెలియును అప్పుడు అరిస్టైడీసు చీటినిఁ దీసికొని తన పేరు దానిపై వ్రాసి పౌరున కిచ్చివేసెను.

బ్రహ్మయ్యశాస్త్రిగారివిమర్శన మీమాదిరిగా నుండనోపును! 'ఆంధ్రప్రపంచమంతయు ననేకవిధములఁ బెద్దనార్యుని మహత్తరకావ్యము నుగ్గడింప, వీరికి విసుపు గలిగి యొకవిలక్షణమైన విమర్శనవ్యాసమును వ్రాయనెంచిరాయచుసందేహము గలుగుచున్నది. లేనియెడల విమర్శకాగ్రేసరబిరుదాంకితులు, సునిశితమేధావంతులు, నాంధ్రగీర్వాణభాషాకోవిదులు, సూక్ష్మగ్రహణపారీణులు నగుశ్రీ బ్రహ్మయ్యశాస్త్రిగా రిట్టిజగుప్సాకర మగుకార్యముఁ జేయుట కెట్లు గడంగిరో తెలియకున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇప్పటివఱకు నితరులు వ్రాసిన విమర్శనలఁ బరామర్శించి వారివాదము లను సిద్ధాంతములను బ్రత్యేకముగఁ బ్రతిసుటించి వారివిమర్శనములకుఁ బ్రతి విమర్శనములను రచియించి ద్వంద్వయుద్ధము సేయు నభ్యాసముఁ గలవాఁడను గాను. ముందైన నట్టినేర్పు కలిగించుకొనుట కుద్దేశము గూడ లేదు. అట్లైనచో బ్రహ్మయ్యశాస్త్రిగారివిమర్శనముఁ బ్రత్యేకముగాఁ బరిశీలించి తప్పొప్పులను విమర్శించుట కవసరమే మనిన నేను బైనసూచించినట్లు శ్రీశాస్త్రిగారు వారి యపారశేముషీవైభవమును బెద్దనార్యునియందు లోపములను గనిపెట్టుటకును గల్పించుటకును వినియోగించి, గోరంతలు కొండంతలు చేసియు నసార్థములఁ గల్పించి యు, నపవాదబాహుళ్యమున రోత గలుగునటులు ప్రేరేపించి యు ననేకవిధముల నిష్పాక్షికబుద్ధిని విడనాడి యన్యాయ మగువిమర్శనముఁ గావించిరి. కావున నేతత్ప్రతివిమర్శనకార్యమున కేను బూనుకొనవలసి వచ్చినది. సుహృదయులు మన్నింతురుగాక!

శ్రీశాస్త్రిగారి విమర్శనము నాల్గుశీర్షికలక్రింద విభజింపవచ్చును.

i. కథానంవిధానము, ii. రసము, నీతి. iii. పాత్రపోషణము. iv. శైలి.

i. కథాసంవిధానము:—మనుచరిత్రమునందలి కథాసంవిధానము గు ఱించి శ్రీశాస్త్రిగారు వ్రాసినవిషయములు. "స్వారోచిషమనుసంభవము రస సమంచితకథల నొప్పునది గానఁ దనరచన కనుకూల మట.' సహజముగ రస సమంచితత్వము గలకథలోఁ యెంచికొని వానిని దనరచనలోఁ బెట్టి రసము పుట్టించు సామర్థ్యము తనలో నంతగ లేదు" ఈవిధముగాఁ బెద్దనార్యునికథా సంవిధానముఁగూర్చి శ్రీశాస్త్రిగారు వ్రాసిరి. మనుచరిత్రకథ నెంచికొనుటలోఁ బెద్దనార్యుని కెంతమాత్రము నధికారము లేదని యు, నాపనిని శ్రీకృష్ణదేవ రాయలవారే చేసి పెద్దన్ననుఁ బ్రబంధము రచియింపుఁడని యాజ్ఞాపించిరనియు మనుచరిత్రము జాగ్రత్తగాఁ జదివినవారికి స్పష్టమగును. అది యట్లుండ నీవాద మెంత నీరసముగా, నెంత విపరీతముగా నున్నదో యోజింపుఁడ. మహాకవులు రసవంతమైన కథల వెదకికొని కావ్యములు రచియించుటకుఁ గారణము వారు రసహీనము లగుకథలను రసవంతములుగఁ జేయ లేకపోవుటయేయని శ్రీశాస్త్రిగారి మతము. కాళిదాసు, భవభూతి, షేక్సుపియరు, మిల్టను మున్నగుమహాకవులు శ్రీశాస్త్రిగారిమాటలు వినినచోఁ దలలు వంచుకొని సిగ్గుపడవలసినదే! వీలయిన నీమహాకవులందఱు రసవత్తరమైన కథలనే వెదకి వానిని నాటకము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లుగాఁ గాని ప్రబంధములుగాఁ గాని వ్రాసినవారే. వీరిపనివంటిపనిని శ్రీశా స్త్రులుగారు నిరసించుట చాల నాశ్చర్యముగ నున్నది. ప్రపంచములో ధని కులును దరిద్రులును జక్కనిపిల్లలను వెదకి వివాహములు చేసికొందురు. శ్రీశా స్త్రిగారు చెప్పినకారణ మే మనఁగా వారు కుూపులగు పిల్లలకు నగలు నాణె ములు పెట్టి దృష్టి కింపుగాఁ జేయలేరు గాన సహజసౌందర్యముగల పిల్లలనే వెదకి పెండ్లియాడుచున్నా రని. ఈవాదము గుఱించి యింతకంటె నెక్కువగ వ్రాయనక్కఱ లేదు. కేవలము జ్ఞానశూన్యుఁడు గాని యేమనుజుఁ డైనను శ్రీ శాస్త్రిగారివాదము నంగీకరింపఁ డని నొక్కివక్కాణింపవచ్చును.

ఇఁక బెద్దనార్యుఁడు చేతగానివాఁడై రససమంచితకథలతో నొప్పారు స్వారోచిషమనుసంభవ మనుకథను గ్రహించి ప్రబంధము రచింపఁబూనెను. కాని "మూలమునందున్న కథనైన ను సందర్భశుద్ధిగఁ జెప్పలేకపోయినాఁడు." ఇది శాస్త్రిగారి యభిప్రాయము. దీనికి వారిచ్చిన హేతువులు.

కుతపకాలము - మధ్యాహ్నము. ప్రవరునియింటఁ గుతపకాలమున- అనఁగా, పదునొకొండు-పండ్రెండుగంటలమధ్యను- ఒకయోగసిద్ధుఁడు వచ్చి యాతిథ్యము నొందె నని కాన్పించుచున్నది. భోజనానంతరమునఁ గొంతసేపు ప్రసంగములు జరిపి, సిద్ధునిచేఁ బాదలేపముఁ బొంది ప్రవరుఁడు హిమగిరికిఁ బోయి, యచ్చటఁ జోద్యములు చూచి మధ్యాహ్న మైనట్లు కనిపెట్టినాఁ డని గ్రంథమందున్నది. కుతపకాలమునకు మధ్యాహ్నమునకు నడుమ నిన్నిపనులు జరుగునా? కావునఁ బెద్దన్న కాలనిర్ణయములోఁ బొరపడె నని కొందఱును, లే దని కొందఱును, వాదోపవాదములు జరుపుచున్నారు. శ్రీశాస్త్రిగా రెదిరి వాదముల నన్నింటిని ఖండించి పెద్దన్న యసందర్భము చేసె నని స్థిరపఱిచిరి. ఈవాదప్రతివాదముల బుద్ధిచాతుర్యముతో నాకుఁ బని లేదు. ఈకుతపకాల విషయము పెద్దన్నగ్రంథి మం దొకికిలింకముగాఁ జెప్పనంతటి గొప్ప విషయ మా! ఇది యీమహాప్రబంధమునం దొకి తృణలేఖిముకన్ననల్పతరమైన యంశ ము గాదా? దీనిని గుఱించి మనుచరిత్రవిమర్శకు లందఱు మహాబుద్ధిశాలు లెంతెంత ప్రయాసములఁ బొందిరో చూడంబూడఁ జోద్యముగ నున్నది. ఇది యొకి ప్రమాదము. అంతగాఁ బ్రజ్ఞాలోపముఁ దెల్పునది గా ద"ని చెప్పి శ్రీ శాస్త్రిగారే యాదార్యముఁ గనుపఱిచిరి.

॥ కలి యనుగంధర్వునికథ:—ఈకథను మనుచరిత్రమునఁ బెద్దన్న

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సరిగా నతుకలేదని శ్రీశాస్త్రిగారి యభిప్రాయము. "ఏగంధర్వుడు తద్విలాసముల మున్నిక్కించి తా నెంతయుఁ రాగాంధుం డయి" అని యీగంధర్వుని గూర్చిహాత్తుగ నెత్తికొనినాఁడఁట. కాని యతనిపేరు, నాతనిపూర్వవృత్తాంతము, వరూథినికిని నతనికిని నదివఱలో జరిగిన మోహాతిరస్కార మిత్యాదివిషయములు కథాప్రమువుగఁ జెప్పఁబడలేదఁట! ఇది యొకయసందర్భ మఁట!

వరూథినీ ప్రవర సంవాదము సంపూర్ణముగ వర్ణించి, ప్రవరుఁడు వరూథినియొక్క కాముకప్రయత్నముల నన్నింటి నుల్లంఘించి యామెను వీడిపోయె నని చెప్పి తనుపరి కథను సాగించుటలో ముఖ్యముగ మఱియొకఁడు ప్రవరవేషము దాల్చి వచ్చి వరూథినిదృష్టి నాకర్షించెననియు, నామె యాతఁడు ప్రవరుఁడే యని భ్రమపడి యాతనితో భోగించె ననియుఁ దత్కారణమున స్వరోచిపుట్టె ననియుఁ జెప్పుటయె ముఖ్యవిషయ మగును. కాని యామాయాప్రవరుని పూర్వవృత్తాంత మంత యుఁ జెప్పుట యంత ముఖ్యము గాదు. పూర్వోత్తరసందర్భములనుఁ గథాప్రణాళికకొఱకుఁ గొంచెము సూచించినఁజాలును, మాయాప్రవరుఁడు కేవలము క్రొత్తపురుషుఁడు కాఁడని యుఁ బూర్వము వరూథినిని వరించిన యొకగంధర్వుఁ డనియుఁ గవి యొకవద్యములోఁ జెప్పవలసిన దంతయుఁ గ్లుప్తముగఁ జెప్పినాఁడు. అంతఃకథను బెంచి ముఖ్యకథకంతరాయము గలుగఁజేయకుండుట కథానంవిధానమున నొక గుణవిశేష మైయుండనోపు!

'కలి'యనుగంధర్వుని పేరెత్తకపోవుట యేల యని శ్రీశాస్త్రిగారు ప్రశ్నించిరి. దాని కొకకారణము నాకు స్ఫురించుచున్నది. సహృదయు లరయుదురుగాక! 'కలి' యను పే రంతమనోహర మైనది కాదు, ఈనామము సమస్తదుర్గుణసమూహసూచకము. ఈపేరిటివాఁడు స్వరోచికిఁదండ్రి యయ్యె ననిచెప్పిన సగౌరవముగ నుండ నోపు ననితలఁచి కవి పే రిడ మానెనేమో! మఱియొకచిన్ననూచన, ప్రారంభములో నీస్వారోచిషమనుసంభవకథను బ్రబంధముగ రచియింపవలయు ననిశ్రీకృష్ణదేవరాయలు కోరినప్పు డాచక్రవర్తి చెప్పిన ట్లేమాటలు వ్రాయఁబడినవి.

"మనువులలోఁ స్వారోచిషమనుసంభవము... వినినింపుకలిధ్వంసకము."

కలిధ్వంసక మగుకథలో 'కలి' యనుపురుషుఁడు స్వరోచికిఁదండ్రి యగుట యెట్లు పొసఁగును? ఇది స్వవచనవ్యాఘాతముగ నెంచఁబడవచ్చును. ఈ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సూక్ష్మాంశమును గుఱించి సహృదయు లాలోచింతురుగాక !

iii. ఈగంధర్వుఁడు ప్రథమమునఁ బలికినపలుకు లసందర్భముగ నున్న వని శ్రీశాస్త్రిగా రాక్షేపించిరి.

"ఒక్కొకవేళఁ బద్మముఖు లొల్లమిఁజేయుదు రొక్కవేళఁ బె, న్నక్కువ గారవింతురు క్షణక్షణముల్ జవరాండ్ర చిత్తముల్ ..... సుఖింపఁగాఁదగున్"

ఈమాటలు పూర్వపరాజితుఁడగు గంధర్వుఁడు చెప్పవలసిన మాటలు గాని తనరూపమునుమార్చుకొని మఱియొకరూపము దాల్చినవాఁడు చెప్పవలసినమాటలు గావని వారి యాక్షేపణము. ఈయాక్షేపణము సమంజసముగానేయున్నది. ఈమాటలు సందర్భమునకుఁ దగియున్నట్లు కాన్పింపవు.

ఇంక మఱికొన్ని స్వల్పాంశములను గూడ నసందర్భములుగసూచించిరి. అచ్చరల "అస్వేదత" యొకచోట, "స్వేదత" మఱొకచోట-ప్రవరుఁడు, అప్రతిగ్రహీత యని యొకచోట, కాసువీసములు దొరకకపోవుటచేఁ గలిగినచారిద్ర్యప్రశంస యొకచోట-ఇత్యాది స్వల్పాంశములను మాత్రము సూచించి కథాసంవిధానమును బెద్దన్న సందర్భశుద్ధిగ వ్రాయలే దనియుఁ గథను బాడుచేసె ననియు నిర్విశిష్ట నిరసోక్తులఁ దెగనాడిరి. పై నుదహరించిన యంశములన్నియుఁ గొంచె మెచ్చుతగ్గుగాఁ దృణలేశములు నెరసులు. ఇవి కథకు నే విధమైన బాధఁ గాని యనౌచిత్యదోషము గాని యంతరాయము గాని కలుఁగ జేసినవి కావు. ఈ స్వల్పస్ఖాలిత్యములవల్లఁ గథయందు సందర్భశుద్ధి యేమి తగ్గినది ! ఇటువంటి నలుసులు ప్రతిమహాగ్రంథమందును గొంచె మైన నుండక తప్పవు. "బళిబళి మంచిమాటయె ప్రబంధమునా జలరాశి దానిలోపల నెరసుల్ గణింతురే యపారము లౌమణు లెల్లనుండఁగన్" అని కవసార్వభౌమ శ్రీనాథుడు చెప్పినటు లీ నలుసులను బట్టి యొక యుద్గ్రంథమునఁతయుఁ దెగనాడుట వివేకశూన్యత్వమును గాని పరిమాణపరిజ్ఞానమును గాని సూచింపవు.

iv. రసము-నీతి. మనుచరిత్రము నందలి రసవిమర్శనమందును నీతివిచారణమందును శ్రీశాస్త్రిగారు చాలవఱకుఁ బొరపడినారు. వారుచేసిన తప్పిదములు బడిపిల్లలు చేయఁదగినవి కాని యనుభవశాలులును విమర్శవిశారదులు నగు శ్రీశాస్త్రిగారు చేయఁదగినపిగావు.

వీరు చేసినపొరపాట్లు సామాన్యదృష్టిని రెండు విధములుగా విభజింప వచ్చును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

1. దేశకాలపాత్రముల నాలోచింపకుండుట 2. కథాపాత్రములు వారి వారి యవస్థలతోఁ జెప్పిన మాటలను గేవలము కవిహృదయ మనియే దురభిప్రాయపడుట.

ఈ రెండు విధములగు పొరపాట్లు మూలకముగ వా రీకావ్యము నీతి బాహ్య మనియుఁ దుచ్ఛశృంగార రసభరిత మనియు స్థిరపఱతిరి. వీరి యభిప్రాయములను బ్రతిఘటించుట కాంధ్రగీర్వాణవాణీవిషయమై కొంత ప్రస్తావన గాఁ జెప్పవలసియున్నది.

ప్రపంచములో నేవాఙ్మయమును జూచినను శృంగారరసమే ప్రధాన రసముగ నున్నది. ఆశృంగారరస మనేకవిధములఁ బ్రదర్శిత మగుచున్నది. దేశభేదమును బట్టి శృంగారరసవర్ణనాభేదము చూపట్టుచున్నది. పాశ్చాత్య దేశములలో శృంగారరసవర్ణనము ప్రాచ్యదేశములందలి శృంగారరసవర్ణనము ను బోలదు. మన హిందూదేశములోఁ బ్రాచీనకాలము నుండియు శృంగారరస వర్ణనమునకు నాయికానాయకుల బాహ్యావయవవర్ణనము ముఖ్యవిశేషముగా నిర్ణయమైనది పురుషులలో నవయవసౌందర్యము స్త్రీలలోఁ గచకుచాది వర్ణనములు శృంగారరసమున కుద్దీపనములై యుపాంగములైనవి. ఈయాచారము సంప్రదాయసిద్ధమైనది. మహాకవు లందఱు నొక నీతిప్రబోధకు లైనను గచకుచాదివర్ణన నొకసూత్రము దుర్నీతిప్రేరక మని యెంచియుండలేదు. ఈ సంప్రదాయము తొలుదొల్త సంస్కృతవాఙ్మయమునందుఁ బుట్టినది. సంస్కృత ము మాతృక కాన దేశ్యవాఙ్మయపుత్రికలందుఁ గూడ నీవాడుకయే ప్రవరించినది కావునఁ గచకుచాదివర్ణన మీకాలము వఱకుఁ గవులలో ననివార్యమైన కావ్యరీతిగఁ బరిగణింపఁబడినది. ఇప్పుడిప్పు డాంగ్లేయసంసర్గమునఁ గొంతవఱ కీసంప్రదాయము మాఱుచున్నది, గాని, మనదేశమందలి ప్రాచీనవాఙ్మయముఁ బరిశీలించుచున్నపు డీనాటి రసప్రమాణముల నుపయోగపఱుచుట యన్యాయము.

మఱియు వాఙ్మయాభిరుచిప్రమాణములు ప్రతిదేశమందును గాలభేదమునుబట్టియు భేదించుచుండును. వాఙ్మయాభిరుచి కాలానుసరణమై యనేక కారణములచే మాఱుచుండును. ఈభేదములఁ గూడ వాఙ్మయవిమర్శకులు గుర్తించుచుండవలెను. మన యాంధ్రదేశములోఁ బండ్రెండవశతాబ్దమునకును బదునాఱవశతాబ్దమునకు సారస్వతమున విభిన్నత విస్పష్టముగాఁ గాన్పించుచు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

న్నది. పదునాఱవశతాబ్దినుండి యీయిరువదవశతాబ్దికినంతకంటె నెక్కువైన భేదము కాన్పించుచున్నది.

ఈ మనుచరిత్రము పదునాఱవ శతాబ్దినాఁటి గ్రంథము. ఆకాలమున రాజులు శృంగారరస ప్రియులగుటచేఁ దదాశ్రితులగు కవీశ్వరులును శృంగార రసలాలసులు కావలసివచ్చినది. శృంగారరసము లేనిస్థలములయందు సైతమేదో యొక విధముగా శృంగారరసము చొప్పింపవలసియుండెను. శృంగారరసము వర్ణింపలేనికవి కవిగాఁడను నభిప్రాయమతివ్యాప్తమైనట్లు కాన్పించుచున్నది. పెద్దనవలెనే యతని సమకాలీనులగు ముక్కు తిమ్మన్న భూర్జటి వారి వెనుక నమీపకాలములో వెలసిన రామరాజభూషణుఁడు పింగళి సూరన్న యిత్యాదిమహాకవు లందఱు శృంగారరసభూయిష్ఠంబులగు గ్రంథములను రచించిరి. కావున, పెద్దన్న శృంగారరసము చిత్రించుటలోఁ దనకాలమునఁ బ్రకటితమగు రుచిప్రమాణముల మించెనో లేక వ్యక్తివ్యత్యయముల నతిక్రమింపకమానవజాతికి నిత్యసుధగ మగు రీతినిఁ బెంపొందించెనో నిర్ణయింపవలసియున్నది.

ఇంకఁ బాత్రముల గుఱించి కొంతయోజించెదము ప్రతిదేశమునందును గథాపాత్రము లనేకరకములుగా నుండును. గుణదోషములు కేవలము వ్యక్తిగతములే గాక జాతిలక్షణములుగాను జూపట్టును. ఈ పాత్రగుణనిర్ణయసంప్రదాయ మన్నిదేశములయందును నన్నివాఙ్మయములయందుఁ గాన్పించుచున్నది. ఆయావివరణము లన్నిటినిఁ జెప్పుట ప్రస్తుత మనవసరము.

మనదేశవాఙ్మయములో గీర్వాణవాఙ్మయ సంప్రదాయముంబట్టి మనుష్యజాతి నాయికానాయకులే గాక దివ్యజాతిస్త్రీపురుషులు నూడఁ దఱచుగాఁ గథాపాత్రములుగాఁ బ్రవేశపెట్టఁబడుచుందురు. దివ్యజాతుల చరిత్రములు పౌరాణికప్రసిద్ధములు, దేవతలు గంధర్వులు కిన్నరులు కింపురుషులు రాక్షసులు నిత్యాదులను మన మెవ్వరము మన జీవితములోఁ జూడకపోయిననుఁ బౌరాణికసంప్రదాయప్రసిద్ధులు గాన వారివారికి నిర్ణీతములైన గుణదోషములను మనము ప్రామాణికముగా నొప్పుకొనవలసియున్నది. ప్రస్తుతము మన మనుచరిత్రములో నప్సరసలు గంధర్వులు నాయికానాయకులుగ నున్నారు. వారివర్తనములు మానవజాతివర్తనములలోఁ జేరఁదగినవి గావు. ప్రత్యేకముగా మానవజాతికిఁ జెందినవాఁడొక్కప్రవరుఁడుమాత్రమేకాఁబట్టి యప్సరోగంధర్వులవిహారవ్యవహారములు మనుష్యులమగు మన కాదర్శములుకావు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గంధర్వులు నప్సరసలును దమజీవితప్రవృత్తులలో ముఖ్యముగఁ గాము కక్రీడాపరాయణులు. భూలోకమున భోగమువా రెట్టినారో దేవలోకములో వీర లట్టివారు. బ్రహ్మయొక్క జఘనమునుండి పుట్టినవారై యెల్లప్పుడును నృత్త గీతాదికళాభ్యాసకులును గామక్రీడాప్రియులునై నిలింపసభలలో మేళతాళ ముల మెలఁగుచుందురు. వారిజీవితవ్యాసంగములనుగుఱించి పెద్దన్న యేయిట్లు చెప్పినాఁడు.

"చిన్ని వెన్నెలకందు వెన్నదన్ని ...పూతవసిండిపంటివలపుల్ పచరించు కులంబు" కాఁబట్టి దేవలోకసామాన్యయగునంగన నాయిక యగుటచే నామె పలుకులుఁ జేతలు మానవజాతికి సంబంధించినవి కావు. అల్లేమాయాప్రవరుఁ డగుగంధర్వప్రవరుఁడును. వీ రిద్దఱపాత్రములును మన యనుభవప్రపంచము లోఁ జేరవు.

కాని దివ్యపురుషుల విహారవర్తనములను మనము చదివి మనోగతము చేసికొనుచున్నాము. కాన వారియందలిగుణదోషములు మనడెందముల భావో ద్రేకము పుట్టింపకపోవునా యని యాక్షేపణ చేయవచ్చును. కాన దేవతలనై నను మనుష్యజీవితవృత్తులలో నున్నలక్షణములతోఁ జిత్రించుట చాల మేలే యగును. ఇది నిజమే కాని యట్లు చేయుటచే వారియందు దేవతాగుణములను దప్పించి మానవగుణముల నారోపించినవార మగుదుము. కావున నట్టిపాత్ర పోషణము పౌరాణికసంప్రదాయమునకుఁ గేవలము విరుద్ధ మై విలక్షణ మైన దగును. ఇట్లు దేశకాలపాత్రములగుఱించి ముందుగాఁబరిశీలించి నిర్ణయించుకొ నినఁ గాని పెద్దనార్యుని కవితాశిల్పము గాని మఱి యేప్రాచీనకవియొక్కయుఁ బౌరాణికప్రబంధముల కవనశిల్పము గాని మనము యథార్థముగా నిరూపింప లేము. ఆకాలపుపరిస్థితులు, నానాఁటికవితాసంప్రదాయములు, నప్పటిప్రజ లయొక్కయు రాజులయొక్కయు మనోవృత్తులు మున్నగునవి సాకల్యముగ గుర్తించినఁ గాని పెద్దనార్యునికవితాకన్యయొక్క యాకృతిక్రియాలక్షణము లయందలి యుత్కృష్టతానికృష్టతలను నింద్యానింద్యస్థితిగతులను నిర్ణయింపన వకాశ ముండదు.

ఈయుపన్యాసమంతయు శ్రీశాస్త్రిగారికి నవసరము లేదని నాకుఁ దె లియును గాని చదువరులలోఁ గొంతమంది కైనను ముఖ్యముగా గ్రంథవిమ ర్శనకు నూతనముగా నడుముకట్టుకొనుచుండినవారికిఁ గొన్నిమాటలు చెప్పఁ దగినవా రై యుండవచ్చు

CC-0. Mangalam Varalakshmi Collection. Digitized by eGangotri

నని ప్రత్యేకముగ వ్రాసితిని. పైనసూచించిన విషయము లన్నియు శ్రీశాస్త్రి గా రెఱింగియున్నను బెద్దనార్యుని దోషములకై వెదకులాడెడు దృష్టితీవ్రతచే సమరస మైన విమర్శనిచారము చేయక దోషములను దోషాభాసితములను నన్నిం టిని కలగాయపులుసుగాఁ గలిపి పెద్దనార్యునితలపై రుద్దిరి.

ఇంక రెండవవిషయము:—

పాత్రోచితవాక్యములను గవియభిప్రాయములుగఁ బొరంబడుట నూతన ముగా గ్రంథవిమర్శనమునకు నుద్యోగించెడు యువకుఁ డిట్టిపొరపాటు చేసినను గొంతవఱకు క్షమింపవచ్చును గాని యాంధ్రవిమర్శన ప్రపంచములో స్థిరకీర్తు లయు విమర్శకాగ్రేసరబిరుదము వహించినశ్రీశాస్త్రిగా రిట్టికించిజ్ఞతాజన్యమైన పొరపాటు గావించుట నాకుఁ జాల నాశ్చర్యకరముగా నున్నది. 'ప్రమాదో ధీమతా మపి' యను న్యాయముచే నిట్లు జరిగిన నిప్పుడైనను వారియభిప్రాయ ముల సుపసంహరించుకొని పెద్దనార్యుని యాత్మకు సంతుష్టి గావింతురుగాక.

ఇంతవఱకుఁ గావ్యవిమర్శనక్రమమును నిరూపించితిని. ఈతరువాత శాస్త్రిగారు చూపించిన దోషములగుఱించి కల్పముగ వ్రాసెదను. ఈగ్రం థమునందలి శృంగారరసవర్ణనమున గుఱించి శ్రీశాస్త్రిగారు చాలవఱకువిమర్శిం చిరి. వారివిమర్శనమును సాంతముగాఁజూచినయెడల వారియభిప్రాయ మిదమిత్థ మని చెప్పుట కవకాశము గలుగుట లేదు. ఒకచోట 'కచకుచాదివర్ణనము చేసినంతమా త్రమున దుష్టగ్రంథ మగునా? యంచు రేని యట్లగు ననినేను బలికి యుండలేదు. నవనాగరకాగ్రగణ్యులు పలికి యాంధ్రసరస్వతముపై దాడి వెడలిరి." 'పెద్దన్నగ్రంథమందు నెచ్చటఁజూచినను మోహోద్రేకముపుట్టించు కుచాదివర్ణనమే కాన్పించుచున్న దనియు' "స్త్రీల కుచముల వర్ణించుటయే గాక వనాములకుఁ గూడఁ గుచములు పెట్టి వర్ణించినాఁ డనియు" నిత్యాది పరస్పరవిరుద్ధవాక్యములను బెక్కులు పలికియున్నారు.

మఱియుఁ గచకుచ సంభోగవర్ణనముల నొక్క పెద్దనార్యుఁడే చేయ లేదు. సంస్కృతమహాకావ్యములలో నీవర్ణనము లమితములుగఁ గలవు. వాల్మీకి కాళిదాసు మున్నగు మహాకవులు గావించి యుండిరి. ఇంగ్లీషులో షేక్సుపియరు మున్నగుమహాకవులు నట్లే కావించియుండిరి. అందులకై యిత నినిఁ బ్రత్యేకముగా నిందింపఁ బనిలేదు.—అని వేఱొకచోటఁ జెప్పిరి. ఈప్ర కారము "కుడిచేతితోఁ గూడుపెట్టి యెడమచేతితో నెగురఁగొట్టినట్లు" స్వీవ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చనవ్యాఘాతములతో నిండినయభిప్రాయములను బహుచమత్కారముగా వాదన సరళియందు నెఱపి పెద్దనార్యుని కావ్యమున శృంగారరసము తుచ్ఛ మనియు నీతిబాహ్య మనియుఁ దుట్టతుదకు సిద్ధాంతముఁ చేసిరి.

వీరివాదనయందు నుపపత్తులను నిర్దుష్టముగా నిర్దేశించుటయు లేదు, నిర్దిష్టము లయిన యుపపత్తులనుబట్టి స్థిరపఱుపఁదగిన సిద్ధాంతములను న్యాయముగా నెలకొల్పుటయు లేదు. కాని యెంతవఱకుఁ జూచినను మిథ్యావాదన యుక్తినైపుణ్యము పచరించుచు బుద్ధిని వ్యామోహపఱుచునట్లు న్యాయాన్యాయములను సమ్మిశ్రమను చేయుచుఁ, జెప్పినవానినే పలుమాఱు చెప్పుచు నొకచో నిర్దోషము లని విడిచిపెట్టినవానిని మఱియొకచోట దోషములుగా నిరూపించుచు న్యాకయన్యాయవిమర్శనము గావించిరి.

కచకుచాదివర్ణనవిషయములో వీరు పెద్దనార్యుని నిందింపను లేదు, అభినందింపను లేదని పైన వారివాక్యముల సహాయమునఁనే చూపితినిగదా! ఇంక మఱియొకవిషయమును జూడుఁడు! "జారత్వము సర్వవిధముల నుచితమే యని సాధించుటకై పెద్దనార్యుఁడు ప్రయత్నించినాఁడు. ఇది పెద్దనార్యుని పెద్దతప్పు." అని చెప్పి శాస్త్రిగారు రీక్రిందిపద్యము నుదాహరణముగఁ జూపిరి.

"సీ. వెలివెట్టిరే బాడబులు పరాశరుఁబట్టి, దాశకన్యాకేళితప్పఁజేసి

.....బందాలుగారె."

ఇంతకంటె నన్యాయ మగువాద ముండునా? ఇచ్చట శాస్త్రిగారు చేసిన తప్పు ప్రమాదవశమునఁ గావించిరో లేక కుటిలబుద్ధినిఁ గావించిరో మనము నిశ్చయింపలేముగాని శాస్త్రిగారు తమతప్పును తెలిసికొనినతరువాత నైనను బశ్చాత్తప్తు లయ్యెదరుగాక!

ఈపద్యమందలి యభిప్రాయములు పెద్దనార్యునివా? లేక వేశ్యానాయిక యగువరూథినివా? కథాపాత్రముల ముఖోద్గతము లగునభిప్రాయము లన్నియుఁ గవియభిప్రాయములే యని శాస్త్రిగారొకవిపరీతవాదమును గల్పించి చెప్పినచో నిఁక బ్రతికవీశ్వరుఁడును దుర్మార్గుఁడు, తుంటరి, స్త్రీలంపటుఁడు, త్రాగుఁబోతు, జూదరి, యింకఁ బ్రపంచములో నున్నదుర్గుణము లన్నిటికి నాలవాలమై యుండవలసివచ్చును. శూద్రకుఁడు, శకారునివలెఁ ద్రాగుఁబోతును, జారశిఖామణియు నై శర్విలకునివలెఁ జోరాగ్రేసరుఁడై యుండవలెను. షేక్స్పియరు ఫాల్‌స్టాఫ్‌వలె రండలకు మిండఁడై మాక బెత్తునలివలెఁ దాను గన్న

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చిన్నకూనను గూడఁ దల పగులఁగొట్టెడు క్రూరాంతకుఁ డై యుండవలెను. ఇట్టివిపరీతవాదముఁ గావించువా రిదివఱలో నెవ్వరును లేరని ఘంటాపథముగాఁ జెప్పఁగలను. వేశ్యానాయిక తనవలపులలో నేకపత్నీవ్రతుఁ డగు నాయమూ యికబ్రాహ్మణుని వేసికొనుటకుఁ జెప్పినమృషావాదమును బెద్దన్నగారియభిప్రా య మనియే చెప్పి శ్రీశాస్త్రిగారు పెద్దన్నయందుఁ బెద్దతప్పు నారోపించిరి. ఇది పెద్దనార్యుని పెద్దతప్పకాదు గాని శ్రీశాస్త్రిగారి విమర్శనాపాటవమున్నందుఁ బెద్దకళంకము.

ఇట్లు చెప్పుటచేఁ బెద్దనార్యునిశృంగారరసవర్ణన మంతయుఁ బ్రశంస నీయ మనియు నీత్యుద్బోధక మనియు నాయభిప్రాయము కాదు. ఆకవీశ్వరుని గుణదోషములను దేశకాలపాత్రములను బట్టి న్యాయపరిశీలనముఁ గావించి నప్రమాణముగ నిరూపించి దాక్షిణ్యబుద్ధినిఁ దీర్మానముఁ గావింపవలసిన దని యే నావేఁడుకోలు—

మఱియొకవిషయము:—వరూథిని విరహావస్థయందుండఁగా సూర్యాస్త మయవర్ణనమునఁ బెద్దనార్యుఁ డాయవస్థ నిట్లు వ్రేలాడించెను.

"చ. తరుణి ననన్యకాంత నతిదారుణపుష్పశిలీముఖవ్యథా
భరవివశాంగి..... ...దీధితిన్."

ఈపద్యమునందలి భావము జారత్వబోధక మని శ్రీశాస్త్రిగా రాక్షేపించిరి. ఇది న్యాయ మైనయాక్షేపణయే. పెద్దనార్యుఁ డిచట నిక్కముగఁ బెద్దతప్పుఁ జేసినాఁడు. ఇది కవియభిప్రాయమునే సూచించుచున్నది, గాని, పాత్రోచితవాక్యముకాదు. పెద్దనార్యుని శృంగారరసమిచటఁ బొంగిపొరలినది. శ్రీశాస్త్రిగారిచీవాట్లకుఁ బెద్దన్న యిచ్చటఁ దప్పక యర్హుఁడే. ఇట్లు దోష ముల దోషములుగాను గుణముల గుణములుగాను నిర్ణయించుటయే విమర్శ కునివిధి గాని గుణములను దోషములుగాను దోషములను గుణములుగాను దాఱుమాఱుచేయుట యతనివనిగాదు.

ఈవిషయ మింతటితో దిగవిడిచి బెట్టిదమగనింకొకఘట్టమునకుఁబోవు దము, అదియేదన మనోరమవృత్తాంతము. ఈమెనుగఁటించి శ్రీశాస్త్రిగా రిట్లు నుడివిరి.

"మఱియు మనకవిగారికి సురతమే భోగముగాఁ గాన్పించినది గాని తక్కినవేమియు భోగములుగాఁ గన్పింపలేదు. ఇది మనోరమగాథలోఁదేలినది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వేణీసంహారే భీమ ఏవ నాయకః.

యం. సూర్యనారాయణమూర్తిగారు—బొల్లపాడు.

కావ్యములు దృశ్యకావ్యములు శ్రవ్యకావ్యములు అని రెండు తెఱంగుల నలరారుచున్నవి. అందు దృశ్యకావ్యములు పదివిధంబులుగ నున్నవి. నాటకము, ప్రకరణము, భాణము, డిమము, మొదలగునవి. వానిలో వేణీసంహారమును నాటకముగఁ జెప్పవచ్చును. ఈ వేణీసంహారమును భట్టనారాయణుఁడు రచించెను.

ప్రతినాటకమునందు నాయకుఁ డుండును. ఈనాటకమునందు నాయకుఁ డెవరైనది నిర్ణయించుటకు వివాదగ్రస్తమై యున్నది. కొందఱు భీముఁడనియుఁ, గొందఱు ధర్మరాజనియుఁ జెప్పుదురు. ఈవిషయమై కొంచెముయోజించుట యవసరము. అందు మొదట వేణీసంహార మనఁగా నేమిటో యోజించుట యవసరము.

వేణ్యాః ద్రౌపదీదేవ్యాః వేణ్యాః, సంహారః సంయమనః, అని పండితులు విగ్రహముఁ జెప్పుచున్నారు. ద్రౌపదియొక్క కేశములను బంధించుట యని యర్థము. "నయతి అనయా ఫలమితి నాయకః"అనిపండితులుగ్గడించుచున్నారు. ఈనాటకమునందు వేణీసంహారమే ఫలము. ఈ వేణీసంహారమొనర్చినది భీముఁడు. ఫల మొనర్చినవాఁడే నాయకుఁడు గాని తదితరుఁడు నాయకుఁడగుటకువీలు లేదు. వేణీసంహార మొనర్చినది భీముఁడు. అతఁడే నాయకుఁడగును గాని ధర్మరాజు నాయకుఁ డెట్లగును? ధర్మరాజు నాయకుఁ డగుటకు వీలు లేదు.

ఇఁక ధర్మరాజే నాయకుఁ డనువారు, భీముఁడు నాయకుఁ డన్నచో నాటకలక్షణము కుదురదు. నాటకములో ధీరోదాత్తుఁడే నాయకుఁడుగా నుండవలెను. వీరరసముగాని శృంగారరసముగాని ప్రధానముగ నుండవలెను. ధర్మరాజు ధీరోదాత్తుఁడు. కనుక యాతనియం దుండురసము వీరము. భీముఁడు ధీరోద్ధతుఁడు. అతనియం దుండురసము రౌద్రము. కనుక భీముఁడు నాయకుఁడుగ నున్నచో నాటకలక్షణమునకు విరుద్ధము; ధర్మరాజు నాయకుఁడన్నచో నాయకలక్షణమునకు విరుద్ధముగ నుండదు—"ప్రత్యక్షనేతృచరితో బిందు వ్యక్తిపురఃసరః" అనులక్షణమునకు బారొకటధముగా సమాధానముంజెప్పిరి. ధర్మరాజు సచివాయత్తసిద్ధి గలనాయకుఁడు. సచివాయత్తసిద్ధి గలవాని కన్ని యంకములందుఁ బ్రవేశ మున్నను లేకపోయినను నాయకత్వమునకు భంగము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రా దనియు ధర్మరాజు సచివాయత్తసిద్ధి గలనాయకుఁ డని చెప్పినచో నాటక లక్షణ మంతయు నరిపోయినది, గనుక ధర్మరాజే నాయకుఁ డనినచో నెవ్విధ మైన యాటంకము లేదని కొంద ఱుగ్గడించుచున్నారు.

వారు చెప్పినట్లు నరిపోయినచో ధర్మరాజు నాయకుఁడని యొప్పుకొన వచ్చును. భీముఁడు ధర్మరాజున కనుకూలముగ నున్నచో ధర్మరాజు సచివా యత్తసిద్ధి గలవాఁడగును. భీముఁడు మొదటినుండియు ధర్మరాజునకు వ్యతిరేక ముగనే యుండెను. "అ ద్యైకం దివసం మమా పి న గురు ర్నా హం విధేయ స్తవ"యని మొదటినుండియు భీముఁడు చెప్పుచునే యుండెను. కనుక ధర్మ రాజు సచివాయత్తసిద్ధి గలవాఁ డని చెప్పుటకు వీలుపడదు. రత్నావళిలో వత్స రాజు సచివాయత్తసిద్ధి గలనాయకుఁడు. ధర్మరాజునకు భీముఁడు వ్యతిరేక ముగా నున్నట్లు వత్సరాజునకు యౌగంధరాయణుఁడెచ్చటను బ్రవర్తింపలేదు. యౌగంధరాయణుఁడు గూడ వత్సరాజునకు వ్యతిరేకముగఁ బ్రవర్తించిన వత్స రాజు సచివాయత్తసిద్ధిగలనాయకుఁ డనుటకు వీలుండునది కాదు.

లక్షణగ్రంథములు లక్ష్యగ్రంథముల ననుసరించియే వ్రాయఁబడినవి. లక్షణగ్రంథకవి యప్పటి కున్నలక్ష్యగ్రంథములలో బహుళముగా ధీరోదా త్తుఁడు నాయకుఁడుగను వీరరసము గాని శృంగారరసము గాని ప్రాధాన్యముగ నుండుటచే నిట్లే యుండవలయు నని వ్రాసినాఁడు. కాని నాటకములో ధీరో ద్ధతుఁడు నాయకుఁడుగా నుండఁగూడ దని చెప్పలేదు. అథవా- చెప్పినచు- ఆలక్షణగ్రంథములతరువాతి లక్ష్యగ్రంథముల కానియమము చెల్లును. కాని తత్పూర్వగ్రంథముల కానియము మెట్లు చెల్లును. ఈ వేణీసంహారము లక్షణ గ్రంథమైన దశరూపకముకంటె బూర్వగ్రంథము. కాన దశరూపకమునందలి లక్షణము వేణీసంహారమునఁ జెల్లుటకు వీలులేదు. అదియును గాక "నిరం కుశాః కవయః" అనునార్యోక్తినిబట్టి కవులు వా రిచ్చవచ్చిన ట్లెట్లు వ్రాసినను వారినేమియు ననుటకు వీలులేదు. రౌద్రరసము ప్రధానము, ధీరోద్ధతుఁడు నా యకుఁడు, గనుక యిది నాటకము కా దనుటకు వీలులేదు. కవియే మొదటఁ బ్రస్తావనలో "తదిదం కవే ర్మృగరాజలక్ష్మణోః వేణీసంహారం నామ నాటకం ప్రయోక్తు ముద్యతా వయ మితి" కవియే నాటక మని చెప్పినాఁడు, గనుక నాటకము కా దనుటకు వీలులేదు. ఎన్నివిధముల నాలోచించినను నిందులో భీముఁడే నాయకుఁ డని కొంద ఱుపపాదించుచున్నారు. నాయభిప్రాయము గూడ నంతియే-దోషము లున్నఁ బాఠకులు మన్నింతురుగాక.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్రభాషాస్వరూపవిచారము.

పుల్య ఉమామహేశ్వరశాస్త్రిగారు—ముంగండ.

శ్లో. నత్వా గురూ భారతించ నానాభాషాస్వరూపిణీమ్
ఆంధ్రీభాషాస్వరూపంతు సంక్షేపా విచార్యతే.
కల్యేన పుల్యకుల్యేన మునిఖండనివాసినా
ఉమామహేశ్వరే చాంధ్రీసాహిత్యపరిమన్యుదే

శ్రీభాషారూపతపస్సులచే భారత మనుపార్థకనామము నొంది యన్ని దేశములకన్న మిన్నయై వన్నెకెక్కి శ్రీయుద్వేదశాస్త్రపురాణాగమాదిరూపిణియు, సకలభాషాయోపామణీభూతృభూతయు నగుసంస్కృతభాషామతల్లికకు విహారభూమియై సకలవైదికస్మార్తఫలభూమియై తనరారు భారతభూభామామణికి భానురూపాళిభూషణంబై యలరారుచున్న మనయాంధ్రదేశరత్నంబునఁ జిరకాలమునుండి యాంధ్రభాషాభివృద్ధికై నిరంతరముగఁ బాటుపడుచున్న యాంధ్రసాహిత్యపరిషద్యమహాశయులును వత్పరిషదధ్యక్షమహోదయులు నగు మీకుఁ దొలుత వన్దనసహస్రంబుల నర్పింపకుండ నాలేఖని ముందున కెళ్లు నడచును. లోకమునఁ బ్రతిప్రాణికిని జననానన్తరమున స్వశరీరాభిమానమునకుఁ బిమ్మట స్వబన్ధ్వభిమానముతోపాటు స్వజాతిస్వమతస్వధనస్వస్థానస్వదేశస్వభాషాభిమానము లుదయించి యుండుట యెల్లు సహజమో యల్లే వివేకోదయానన్తరమున వానిం గాపాడుకొనుటకును వాని నభివృద్ధికిం దెచ్చుటకును యత్నించుటయును సహజమే-కాని వానిరక్షణాభివర్ధనములలో యత్నించువ్యక్తుల బుద్ధిభేదముల ననుసరించి మార్గములు మాత్రము భిన్నభిన్నములుగా నుండును- ఐనను గమ్యస్థాన మొకటియే యగుటచే విమర్శకులాభిన్నభిన్నమార్గముల నన్నిటిని విమర్శించి గుణగ్రహణలాలసులగుటచే హంసలవలె విషతుల్యము లగుదోషములఁ బరిహరించి పయస్తుల్యము లగుగుణములను సేకరించి వాని నేకీభవింపఁజేసి నిష్కపటక మగుసాక్ష్యమునేర్పఱిచి యందు లోకులఁ జరింపఁజేయుదురు- దోషైకదృష్టులకు మాత్ర మవివేకగుహానిలీనత్వ మేర్పడి తుద కాగుహయేశరణ్య మగునుగాని వివేకసూర్యప్రభాభాసిత మగుఘంటాపథము ద్వష్టిగోచరముకూడఁ గానేరదు. ప్రస్తుతము మనయాంధ్రదేశమునఁ గొంతకాలమునుండి నైసర్గిక మగు స్వభాషాభి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మూనముచే నాంధ్రభాష నభివృద్ధి నొందించుటకుఁ జాలసంస్థలేర్పడి గాఢముగ
యత్నింపుచుండుట యాంధ్రులకెల్లరకును విశదమే. కాని వీని కన్నిటికిని ఫలిత
మింతవఱ కేమి చేకూరినది యని విమర్శించినచో గొన్నియముద్రితాంధ్రగ్రన్థ
ములను ముద్రించి ప్రకాశింపఁజేయుటయు బృహదాంధ్రనిఘంటువు నొకదా
నిని నిర్మింపఁజేయుచుంటయు నవీనకవులచే నవీనగ్రంథములఁ గొన్నిటిని రచి
యింపఁజేసి ప్రకాశింపఁజేయుటయు మున్నగు కొన్నికొన్ని గొప్పసంస్థలచేఁ
జేకూర్పఁబడుచున్నవి యని చెప్పకతప్పదు. ఇయ్యది యభివర్ధనముగునా కాదా
యని ముందు విమర్శింతము ఇని యిట్లు పనిచేయుచుండ మఱికొన్నిసంస్థలు
ప్రాచీనపద్ధతుల నిరసించుచుఁ బాశ్చాత్యపద్ధతుల ననుసరించిన విమర్శనము
లతో మతరాజకీయధర్మములందువలె భాషయందుఁగూడ సంస్కార మవసర మని
భావించి నవలలు నాటకములు మున్నగునానిని ప్రాచీననియమముల నన్నిటి
నుల్లంఘింపఁజేసి దేనిని నర్వాత్మనా ప్రాచీనలాక్షణికులు నిరసించి నిషేధించిరో
యట్టిగ్రామ్యముననే రచియింపఁజేయుచుఁ దుపకు, యెంకిపాటలు, తందానపద
ములు మున్నగువానిచేఁ బత్రికలను గ్రంథములను బూరింపఁజేసి దేశమున
వెదచల్లుచున్నారు. ఇట్టిస్థితిలో నిపు డాంధ్రభాషాయోషారత్నమునకు రక్ష
ణముకూడ నవసరమై యున్నదని విజ్ఞులగు మీకు విశదీకరింపనవసరము లేదు.
భాషకు రక్షణ మన నేమి వర్ధన మన నేమి యని తొలుత విచారింపకతప్పదు.
అనాదికాలమునుండియు శిష్టలోకముచే నాకారీతిగనే వ్యవహరింపఁబడుచున్న
శబ్దజాలము నపభ్రంశములతో సంకీర్ణముకాకుండ భాషణనిబంధనములలో దేశీ
యులచేనట్లేవ్యవహరింపఁజేయుట రక్షణమనియుఁ బ్రాచీనశిష్టప్రబన్ధములంబోలి
నలక్షణమై సహృదయహృదయాహ్లాదకరము లగు నూత్నకల్పనలతో విరా
జిల్లుచు సత్పదశోభితమై స్వతంత్రముగ లక్షణానందజనక మగువిలాసపరం
పరతో నొప్పారుభావగర్భితవిశుద్ధనూతనగ్రంథనముదాయము నుభయభాషా
విద్వత్కవులచే నిర్మింపఁజేసి దేశమునఁ బ్రచారమునకుఁ దెచ్చుటయే వర్ధన మని
యు నాయభిప్రాయము అముద్రితాంధ్రగ్రంథముద్రణాదికమును నిఘంటుని
ర్మాపణాదికమును వర్ధనాంగము లని నాయాశయము- ఏభాషయొక్కయైన
నిట్టిరక్షణవర్ధనములకుఁ గడఁగునట్టి యేసంస్థయైన నాభాషాస్వరూపముం దెలి
సికొని యేయేయంగముల కేయేకారణములవలన శైథిల్యము ప్రాప్తించినదో
గమనించి యా శైథిల్యహరణసాధనముల నరసి యా సాధనములతో నాశైథిల్య

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మును హరింపఁజేసి యాయంగముల బాగుచేసినపిమ్మట వర్ధనోపాయములచే వృద్ధినొందించుట, కర్తవ్యము కాన, వెనుక నిరూపించిన కారణములచే మన యాంధ్రభాష కట్టిరక్షణవర్ధనము లావశ్యకము లగుటచే దానిస్వరూపమును సంగ్రహముగముందునిరూపించుచున్నాఁడను. భాషయన "భావ్యతఖితిభాషా" ఉచ్చరింపఁబడునదియేదియో యదియని చెప్పవలెను. ఉచ్చారణమన, తాల్వోష్ఠాదివర్ణోత్పత్తిస్థానములయందలి వాయ్వాఘాతరూపము. అట్టి వాయ్వాఘాతవశంబున నాయాస్థానములయం దాయావర్ణము లుద్భవించును. అట్టివర్ణములును వాని సముదాయములు ను శబ్దము లనంబడును. అట్లుత్పన్నములగువర్ణముల యానుపూర్వీభేదములచేత శబ్దములు భిన్నభిన్నము లై యనంతములై నవి. భిన్నభిన్నానుపూర్వీకము లగువర్ణముల యుత్పత్తికిఁ గారణ మాత్మబుద్ధితోఁ గలసి మనస్సును ప్రేరణ చేయుటయే యని.

"ఆత్మా బుద్ధ్యా సమేత్యార్థాన్ మనోయుంక్తే వివక్షయా మనఃకాయాగ్నిమాహన్తి సప్రేరయతి మారుతమ్, మారుత స్తూరసి చరన్మన్ద్రం జనయతి స్వరమ్, సోదీర్ణో మూర్ధన్యభిహతోవక్త్ర మాపద్య మారుతః వర్ణాన్ జనయతే"

ఇత్యాదిగ్రంథముచే శ్రీ పాణిన్యాచార్యులవారు చెప్పుచున్నారు అట్లు భిన్నభిన్నానుపూర్వీకవర్ణములు కలశబ్దములసముదాయమునే భాషయని వ్యవహరింపుచున్నారు. ఉచ్చారణము వర్ణములకును, అర్థమును బోధించు వర్ణసముదాయమునకును వర్ణములకు నున్నను వానిని శబ్దము లనియే వ్యవహరించుచున్నారు, కాని, భాష లని వ్యవహరించుట లేదు భాషకుశబ్దాధికరణత్వమే వ్యవహారసిద్ధము. భాష శబ్దములకన్న భిన్నము కాక పోయినను సాగరతరంగన్యాయము ననుసరించి భిన్నముగా వ్యవహరింపఁబడుచున్నది. శబ్దములు సకలవ్యవహారసాధనములుగా నేర్పడినవి. లౌకికాలౌకికభేదమున వ్యవహారము ద్వివిధము. ఏదేశమున నేజాతీయులచే నేశబ్దజాలము స్వీయవ్యవహారసాధనముగాఁ బరిగ్రహింపఁబడినదో యాదేశభేదము నాజాతిభేదము ననుసరించి యాయాభాషలు భిన్నభిన్నము లైనవి. సాధారణముగ దేశీయ జాతీయభాష లన్నియు లౌకికవ్యవహారమాత్రసాధనములు కాని యలౌకిక వ్యవహారసాధనములు కావని యార్యసిద్ధాంతము. లౌకికాలౌకికవ్యవహార సాధనమును సకలలోకవ్యాపినియు నగుభాష యొకసంస్కృతభాషయే యని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రాచీనసిద్ధాంతము. కనుకనే యిది యొకదేశభాషగాఁ గాని యొకజాతీయ భాషగాఁ గాని వ్యవహరింపఁబడుటలేదు కనుకనే సకలభాషలు సీభాషనుండియే పుట్టిన వని భాషాతత్త్వవేత్తలు సిద్ధాంతీకరించిరి. దానింబట్టియే యీ భాషకు మూలభాష యనువ్యవహార మన్వర్థమగుచున్నది. కావునసే యలౌకికములగుశ్రౌతస్మార్తపౌరాణికాదియావత్కర్మకలాపమున నిప్పటివఱకీభాషయే యార్యులచే భారతదేశమునఁ దంతట సఖిలదేశీయులచేతను వ్యవహరింపఁబడుచున్నది. శేషధర్మాదిగ్రంథములలో వ్యాసాదులచే దేశభాషాకావ్యనిర్మాణపతనశ్రవణాదులు కూడ నిషేధింపఁబడినను వానివిషయమున బాలసరస్వతీయాదులలోఁ గొన్నిసమాధానము లీయఁబడియున్నవి. కాని యీవిషయమున మతభేదముల కాస్పదమున్నను నన్నయభట్టారకాది మహాజనపరిగ్రహమున నంగీకరించినను శ్రౌతస్మార్తాద్యపూర్వజనకకర్మకాండమున నార్యులకు దేశభాషాపరిగ్రహము నాస్తికు లంగీకరింపరు. ఏదియెట్లున్నను బ్రస్తుత యగు మనయాంధ్రభాష దేశభాషలలోఁజేరినదియై వికృతిరూపిణికాని ప్రకృతిరూపిణి కాదని "ఆద్యప్రకృతిః ప్రకృతి శ్చాద్యే వేహ తయోర్భవేద్వికృతిః" అనువచనముచే శ్రీనన్నయభట్టారకులే నిరూపించియున్నారు. సంస్కృతప్రాకృతభాషలనుండియీభాష యేర్పడినదని చెప్పిరి. ఇయ్యది "తజ్జానమాచదేశ్యాగ్రామ్యాచే యంచతుర్విధాభవతి" అనువచనముచే సంస్కృతప్రాకృతజన్యము, సంస్కృతప్రాకృతసమము, దేశ్యము, గ్రామ్యము ననునాలుగుభేదములతో నొప్పారుచున్నది, యని వారే నిర్వచించిరి. కనుక మనయాంధ్రభాష తజ్జాద్యనయవచతుష్టయముతో నేర్పడిన దని తేలినది. ఇందు గ్రామ్యావయవము వ్యక్తీకరణానర్హమగుటచే శేషించినయవయవము లే వ్యక్తీకరణార్హములగుచున్నయని. "సమ్మేచ్ఛితవై, నాభాషితవై, మ్లేచ్ఛోహవా ఏష యదపశబ్దః" అను మహాభాష్యస్థవచనానుసారము పశబ్దోచ్చారణము పాపావహ మని సిద్ధించుచున్నది. గ్రామ్యాహి యత్వపభ్రంశః" అనువచనానుసార మపభ్రంశమే గ్రామ్య మని సిద్ధించుచున్నది. కనుక నది యప్రయోజ్య మని తేలినది. ఇఁక దక్షుంగల యవయవములలో సంస్కృతసమముల కెక్కువ వాడుక కల దని యు వాని నెక్కువ వాడనిచో నెట్టిలక్షణానందము గోరి వికృతము ననుసరించుచుంటిమో యది చేకూర దనియు సంద హెఱిఁగినదే. శేషించినశబ్దములనై ననువానిస్వరూపము దెలిసికొని ప్రయోగించినఁ గాని సాధుశబ్దప్రయోగజన్యాపూర్వవిశేషము ద

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యింక దనియు నట్లు శబ్దస్వరూపమును బాగుగాఁ దెలిసికొని ప్రకృతిప్రత్యయ విభాగజ్ఞానముతో శాస్త్రప్రక్రియాస్మరణపూర్వకముగఁ బ్రయోగించిన ప్రయోక్తకు స్వర్గరూపాపూర్వము దయించు ననియు, శ్రు॥ ఏక శ్శబ్దః సమ్యక్ జ్ఞాత స్సుష్ఠుప్రయుక్త శ్చాస్మిన్లోకే కామధు గ్భవతి" అనుమహా భాష్యాదిస్థ శ్రుతివలన లభించుచున్నది. దేశభాషలలోఁ గూడ నీశ్రుతి ననుసరించియే "జ్ఞాత్వా శబ్దాః ప్రయుక్తా ఆర్షనయుఃఁ" ఇత్యాదివచనములచే శ్రీనన్నయభట్టారకాదులు తెలిసికొని ప్రయోగింపఁబడినశబ్దము వైదికశబ్దతుల్యమగును. అనఁగా వైదికశబ్ద మెట్లు పుణ్యజనకమగునో యట్లే యిదియు నగు ననిరి. కనుకనే వ్యాకరణాన్వాఖ్యానము కూడ సార్థక మగుచున్నది శాస్త్రకారులు సాధుత్వాసాధుత్వములను నిర్ణయించుటలో శిష్టలోకవ్యవహారమునే యాధారముగాఁ గైకొనినట్లు "సిద్ధి ర్లోకా ద్వ్యవస్థాయా" ఇత్యాదిగముచే వెల్లడించిరి. ఈవిషయమును శ్రీపాణిన్యాచార్యులువారుకూడ "వృషోదరాదీని యథోపదిష్టమ్" ఇత్యాదిసూత్రములచే సూచించిరి. కావున భాషాస్వరూపపరిజ్ఞాన మత్యవసర మనియు నందులకు వ్యాకరణజ్ఞాన మత్యంతావశ్యక మనియు దీనివలన లభించినది. అది లేనపుడు నియమము చెడి యిప్పటివలె గ్రామ్యకావ్యనిర్మాణమే చేకూరి భాషాస్వరూపవినాశనమే తటస్థించు నని "అనియమా ద్గ్రామ్యం హి" అను సూత్రముచేఁ జెప్పిరి. కనుక నాంధ్రభాషాస్వరూపమును దెలిసికొనుటలో తజ్జానము దేశ్యవిభాగజ్ఞానముతో నాయాశబ్దములస్వరూపజ్ఞాన మవసరము. ఇందుఁ దజ్జ దేశ్యముల నాంధ్రవ్యాకరణకోశప్రబన్ధాదులవలనఁ దెలిసికొనినను దత్సమములఁ దెలిసికొనుట కాసంస్కృతప్రాకృతభాషాజ్ఞాన మత్యవసరము. ఇయ్యదియే యాంధ్రవ్యాకరణజ్ఞానముతో నాంధ్రవిభక్తులఁ బ్రాతిపదికలకుఁ జేర్చి స్వతంత్రముగఁ బ్రయోగింప ననువగుశబ్దములు. తజ్జదేశ్యములు ప్రాచీనప్రయోగపరతంత్రములు. ఆందునను సంస్కృతసమములకే ప్రయోగప్రాచుర్యము నానందజనకత్వమును గలుగుచున్నవి యని యెనుకఁ జెప్పియుంటిని. కేవలతజ్జములతోఁగాని కేవలదేశ్యములతోఁగాని తజ్జదేశ్యములతోనే గాని కూర్చఁబడిన వాక్య మెట్టియానందము నుదయింపఁజేయునో తత్సమములతోఁ గూడిన దెట్టియానందము నుదయింపఁజేయునో పిఱ్ఱలకుఁ దేటతెల్లమే. చూడుఁడు- "మందారమకరంద మాధుర్యమునఁ దేలుఁ మధుపంబు భోవునే మదనములకు" ఇత్యాదివాక్యములలోఁ దత్సమము లెన్ని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కలవో యితరము లెన్నికలవో గమనింపుఁడు. తత్సమములతోఁ గూడియున్న వాక్యము మణిస్థగితహేమభూషణతుల్య మై తనరారు ననినాయాశయము. సంస్కృతప్రాకృతములలోఁ గూడ సంస్కృతమునం దెట్టి రామణీయకము కలదో ప్రాకృతమునం దెట్టి రామణీయకము కలదో విజ్ఞులకు వేద్యమే. ఇంతయేల ప్రాచీనప్రబంధకారులను గాని నవీనులలోఁ గొందఱను గాని మన మత్యధికముగ గౌరవించుటలోఁ గేవలాంధ్రభాషాపరిశ్రమమే కారణ మగుచున్నదో లేక సంస్కృతభాషా పరిశ్రమాధిక్యముతోఁ గూడిన యాంధ్ర భాషాపరిశ్రమమే కారణ మగుచున్నదో గమనింపుఁడు. భాషయందలి స్వతం త్రశక్తివిశేషముకదా గౌరవహేతు వగును అట్టిస్వతంత్రశక్తి ప్రకృతిభాషా పరిశ్రమములేనిదే దానిప్రకృతిభాషయం దెట్లు కలుగును. సంబంధాతిశయము కలసంస్కృతభాషయందలి ప్రతిపదికస్వరూపపరిజ్ఞానము లేని వ్యక్తికిఁ దత్సమ ప్రయోగమున స్వాతంత్ర్య మెట్లుచేకూరును. అట్లే తద్భవజ్ఞాన మెట్లు సిద్ధించు ను. ఈవిషయమును బ్రాచీను లగు నధర్వణాచార్యులు నన్నయభట్టారకులు మున్నగు విద్వద్వతంసుల సంస్కృతభాషామయాంధ్రవ్యాకరణాది గ్రంథరచ నలవలననే మనము సులభముగా గ్రహింపఁగలుగుదుము. అట్లే వారివ్యాక రణములలో నంజ్ఞలఁ గొన్నిటిని మార్చినను మొత్తముమీఁద సంస్కృతవ్యా కరణమునే వా రనుకరించుట యుఁ బలుచోట్ల దానినే యనుసరించుట యుఁ గానవచ్చుచున్నయవి. సంస్కృతవ్యాకరణజ్ఞానహీనుఁ డెట్లు వారివ్యాకరణముల ను విశుద్ధముగ గ్రహింపఁగలుగునో యోజింపుఁడు. కావున దీనివలనఁ గూడ నాంధ్రభాషకు సంస్కృతభాషాసంబంధ మత్యధికముగాఁ గల దని ధ్రువపడు చున్నది. విస్తరింపనేల. సంస్కృతభాషాజ్ఞానము లేని యాంధ్రవిద్వన్మాని విలు ప్తశేషకాంధ్రశబ్దవాచ్యుఁ డనవచ్చును. కనుక మనకుఁ బ్రకృతివికృతు లగు సంస్కృతాంధ్రోభయభాషలలోను బరిశ్రమ మత్యవసర మని ఫలించినది. ఇపుడు రెండుభాషలలోఁ బరిశ్రమచేయుట యధికాయాసమును జనింపఁజేయు దా. అట్టి యాయాసము కలుగు ననియేకదా యాధునికులు తేలికగా నుండు ననునాశ యముతో నాంధ్రభాషనే స్వీకరించి సంస్కృతభాషను వీడిరి, యని కొందఱు ప్రశ్నింతు రని మే మెఱుంగుదుము. ఈయలనతయే మనయాంధ్రభాష నిట్టి దశకుఁ గొనివచ్చినదనునది యే సమాధానము. కారణ మట్టివారి కాంధ్రభాషా స్వరూపపరిజ్ఞానమే లే దనవచ్చును. మనయాంధ్రభాషాయోషామణికి సంస్కృ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తనమ ముత్తమాంగము. ప్రాకృతనమము కంఠము. దేశ్య ముదరము. సంస్కృ తప్రాకృతభవములు రెండును రెండుపాదములుగా నున్నయని. ఏనాఁడు సం స్కృతమును వీడిరో యానాఁడే యాపెయు త్తమాంగమును వీడియుండెను. తక్షుంగల యవయవములను మనగ్రామ్యకవులు వీడఁజేసిరి. కనుక నుభయభా షాపరిశ్రమమున కలసు లగువారు సంస్కృతభాషాపరిశ్రమముం జేయుటయే లాఘవము, కాని, సంస్కృతభాషను వీడి యాంధ్రభాషను స్వీకరించుటలో నాపెయు త్తమాంగశిథిలీకరణమునకే కారకు లగుదురు. ఏభాషయందైన నేర్చ బమున కైన శక్తిని దెలిసికొనుటలోఁ బ్రధానసాధనము వ్యాకరణ మనియుఁ దరు వాతఁ గోశాదు లనిరి "శక్తిగ్రహం వ్యాకరణోపమానకోశాప్తవాక్యాద్వ్యవ హారతశ్చ। వాక్యస్య శేషాద్వివృతే ర్వదన్తి సాన్నిధ్యత స్సిద్ధపదస్య వృద్ధాఃా" అనువచనముచేఁ బెద్దలు చెప్పుచున్నారు. ఇట్టిస్థితిలో నాసంస్కృతభాషాజ్ఞా నమున కాశబ్దస్వరూపజ్ఞానము నందుల కావ్యాకరణజ్ఞానము నవసరము లగు ను. కనుక నుభయభాషావ్యాకరణజ్ఞానముచే నుభయభాషాశబ్దస్వరూపములం దెలిసికొనినఁ గాని వెనుకఁ జెప్పిన రక్షణవర్ధనము లెన్నఁటికిని గలుగనేరవు. ఆంధ్రభాషాభిమాని యగు ప్రతివ్యక్తియు బాగుగ నిమర్శించుకొనినచో సకల లోకైకపూజ్య యై విశ్వవ్యాపినియై సకలభాషలకును జనని యై సర్వాంగ సుందరి యై సకలలౌకికాలౌకికవ్యవహారసాధిక యై కల్పవల్లివలె సకలాభీష్టార్థ ముల నొసంగుచు విలసిల్లు స్వప్రకృతిభాష యగుసంస్కృతభాషను వీడి యందలి రామణీయకమున కానందించి తృప్తిఁ జెందక దానికిని మఱియొకదానికిని వికృ తిగా నున్న స్వదేశభాష నాదరించుటలో ముఖ్యకారణము తనకు శైశవము మొదలు లౌకికవ్యవహారమున కనుక్షణము నతివిస్తృతకాలమునఁ దనకు నిరం తరముగ నుపకరించుచుండుటచే నత్యధికోపకార్యోపకారకభావసంబంధవిశేష మున దానియందు జనించిన మమతావిశేషమూలకప్రేమవిశేషమే యని లేట తెల్లముకదా.

సంస్కృతభాష యిప్పటివఱకుఁ బ్రతినిత్యమును శ్రౌతస్మార్తపౌరాణి కాదికర్మాచరణకాలమున ఆస్తికుఁడగువాని నాశ్రయించియే యున్నది. తనకుఁ గలయాస్తికత్వము ననుసరించి యాకాలమునందు న్యూనాధికభావము లేర్పడు చున్నవి. నాస్తికుఁ డగువానికి లేశమైనను లేకపోవచ్చును. సంస్కృతభాషా పండితులకు నిశేషకాల ముండవచ్చును. ఇదిగాక సంస్కృతభాషాదరణము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాలవళంబునఁ గ్రమక్రమముగఁ దగ్గుటయు వికృతభాషాదరణము హెచ్చుటయు నన్నయాదులకాలమునకుఁ బూర్వమే కలిగినదనియు నండులకుఁ గారణము రసలోలుపత్వమే యనియు నన్నయభట్టారకుని "స్వస్థానవేషభాషాభిమతాఃఁ" ఇత్యాది వాక్యముచే లభించుచున్నయది. కావున, "స్వదేశభాషయందాదరము కలుగుటకు దానియం దొక విలక్షణానందాతిశయజనకశక్తి కలదని చెప్పవలసియున్నదికదా. అట్టివిలక్షణానందాతిశయము ననుభవింపఁగోరిన వ్యక్తి యట్టిపరిశ్రమమున కోర్వనిచో నది యెట్లు చేకూరునో గమనింపుఁడు. కనుక విలక్షణరసాస్వాదలోలుపు లగువారు ప్రాచీనులవలె నారిసంప్రదాయముల ననుసరించి యుభయభాషాపరిశ్రమ చేయకతప్పదు. ఇపుడు విశ్వవిద్యాలయములవా రుభయభాషాప్రవీణుల నత్యధికసంఖ్యాకులఁ దయారుచేయించుచుండ నీయకాండతాండవ మేల యందురేమో, వాస్తవమే. వా రట్లు తయారుచేయుచున్నారు. కాని యాప్రవీణులప్రావీణ్యము ననంతరమునఁ బరిశీలించినచో నెట్టిఫలితము చేకూరుచున్నదో పిల్లలకు విన్నపింపనక్కఱలేదు. విద్యావిధానమునందలి లోపముననో యధ్యయనాధ్యాపనములయందలి లోపముననో పరీక్షోపద్ధతులయందలి లోపముననో సముద్దిష్టఫలితము మాత్రము చేకూరుటలే దని చెప్పసాహసించినందులకు క్షమింపుఁడు. ఈయంశమున నాయాశయములను వ్యాసాంతరమున వెల్లడింతును. ప్రాచ్యసంప్రదాయపరిత్యాగమే ముఖ్యకారణ మని మాత్రము విన్నవించుచున్నాఁడను. ఇట్టిస్థితిలో నధునాతనులలోఁ జాలవఱకు విద్వాన్మానులు సంస్కృతభాషాపరిశ్రమను వీడి యత్యలసులై పాశ్చాత్యవాసనావిశేషంబున నాభాషను మృతభాషనుగాఁ బేర్కొనుచు నాంధ్రభాషయందైనఁ బ్రాచ్యప్రబంధములఁ బ్రాచ్యసంప్రదాయముతోఁ జదువక శక్తిగ్రాహకవ్యాకరణాదులవీడి విలాసమాత్రముగా నేనవలలనో నాటకములనో చూచుచు శబ్దస్వరూపజ్ఞానశూన్యులై తమచేవిలాసముగఁ జూడఁబడినవానిలోని శబ్దముల ననుకరించుచు నర్థవ్యత్యాసముం గానక స్వాభీష్టార్థబోధకము లనుభ్రాన్తితో నర్థాంతరములయందు స్వైరముగఁ బ్రాచ్యనియమముల నన్నిటి నుల్లంఘించి ప్రయోగించుచు నాంధ్రభాషాతత్త్వవేత్తల మని విఱ్ఱవీఁగుచుండుట కడుంగడు శోచనీయము. పూర్వము "నాటకాన్తం కవిత్వమ్" అని యుండ నిపుడు "నాటకాది కవిత్వమ్" అని గ్రహించుచున్నారు. ఇఁక నేవత్రికండిలకించిన నేగ్రంథమునవలోకించిన నాధునికభాషాతత్త్వవిమర్శకమ్మన్యుల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విమర్శపరంపర కంత మగపడుట లేదు. ఇయ్యని సాధారణముగాఁ బాశ్చాత్య విమర్శనానుకారులై ప్రాచీనన్యక్కారమునకు మాత్రమే తోడుపడుచు భాషా స్వరూపవినాశనమునకే సంపూర్ణముగఁ బని చేయుచున్నయని. ఇందులకుఁ దోడుగా వీరికన్నఘను లగునత్యలసవిలాసివిద్వద్వతంసు లన్నిటను బాశ్చాత్య తాదాత్మ్యమునే యభిలషించుచు స్వల్పమునంజైన గ్రాంథికభాషావాసన లేక స్వదోషాచ్ఛాదనమునకై భాషాసంస్కారమున కుపక్రమించి తుదకు యెంకి పాటలు తందానపదములు మున్నగువానిచే భావకవిత్వ మనుపేరితోను గ్రామ్యకవిత్వ మనుపేరితోను గ్రంథములను బత్రికలలో వ్యాసములను బూరించి దేశీయులఁగూడ గ్రామ్యరతులఁ గావించుచున్నారు వీగ్రామ్యము నఖిల భాషావాగనుశాసకులును నిషేధించి వాగనుశాసనముం జేసిరో యట్టిగ్రామ్యమునే తాముపరిగ్రహించి దేశీయు లందఱచేఁ బరిగ్రహింపఁజేయఁ జూచుచున్నారో యట్టియత్యలసు లగునుచ్ఛృంఖలుల కనంతనమోవాకముల నర్పించుటయే యీకాలము ననుసరించి మాదృశులకుఁ గర్తవ్యము కాని వే ఱొండు లేదు. అట్టివా రట్టిపాటలతోడను బదములతోడనే యానందింతురుగాక. మా యీవ్యాసము వారికై యుద్దేశింపఁబడ లేదు. కాని పాశ్చాత్యవాసనావిశేషము స్వజాతియుతధర్మముల నెట్టిదశకుఁ గొనివచ్చినదో యట్లే స్వభాషను గూడఁ దీసికొనివచ్చుచున్నందులకు శోకింపని కోవిదుఁ డుండఁడు గావున నీదాసీన్యమునకు మాత్ర మిపుడు సమయము కాదని కోవిదులకు విన్నవించుచుంటిని. ఇపుడు దేశమున నాంధ్రకవిపుంగవులకుఁ గొఱఁత లేదు. వారి యభినవబలము గ్రంథనిర్మాణమున కంతకన్నఁ గొఱఁత లేదు. కాని యొక గ్రంథమైనఁ బ్రాచీన కవిగ్రంథములం బోలియున్నదిమాత్రము సాధారణముగ మృగ్య మగుచున్నది. ఇందులకు ముఖ్యకారణములు ప్రాచీనసంప్రదాయపూర్వకముగఁ బ్రకృతిభాషా పరిశ్రమము పూర్ణానుస్వార మగుటయు స్వదేశభాషాపరిశ్రమ మంతకన్న వికృతి నొందుటయు ననియే నాయాశేయము. దీనిచే దేశమున నిపుడు ప్రాచ్యానుకారు లగునుభయభాషాపండితు లసలే లేరని నాయాశేయమునుగా గ్రహింపకుఁడు. అట్టివృద్ధులు కొలఁదిగా నుండిరి కనుకనే దీప మున్నపుడే గృహమును నరుదుకొనవలె నన్న ట్లిపుడు కర్తవ్యప్రవృత్తిబోధనములు సఫలము లగును. చేయి గాలినపిమ్మట వాకులం బట్టిన నేమిలాభము. కావున మనయాంధ్రభాషను రక్షణవర్ధనములతోఁ బూర్వస్థితికిం దేఁదలఁచి పాటువడుచున్న పారి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వద్యమహాశయులు ప్రాచీనసంప్రదాయానుసార ముభయభాషావ్యాకరణముల తో నుభయభాషాకోశలక్షణగ్రంథాదులతో నుభయభాషాప్రాచీనప్రబన్ధముల నధ్యాపింపఁ జేసి కవితాపరికరములను సమగ్రముగ నార్జింపఁజేసి శ్రీభగవద్భక్తిస్వధర్మనిరతులు కలవారినిఁగా నూతనవిద్యార్థులం దయారుచేయించి లబ్ధవాణీప్రసాదు లగునట్టి యట్టియుభయభాషాకోవిదులద్వారముగ నూతనగ్రంథనిర్మాపణాదులఁ జేయించినఁగాని మనయాన్ధ్రభాష యభివృద్ధినొందనేరదనియు రక్షింపఁబడ దనియు నానిశ్చితాభిప్రాయము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్రంథస్వీకారము.

(1.) వేదకాలపు స్త్రీలు:—కొవ్వూరు ఆంధ్రగీర్వాణ విద్యాపీఠాధ్యక్షులు బ్ర॥ జటావల్లభుల పురుషోత్తము బి. ఏ. గారు రచించినది. నామమాత్రముచేతనే గ్రంథమునందలి విషయము స్త్రీలు వేదకాలమునం దెట్లుండిరో దానిం దెలుపుటయే దీనియుద్దేశమని తోఁపకమానము. సందర్భానుసారముగ వేదఋక్కులను దెనుఁగు తాత్పర్యముతో నందందిచ్చియున్నారు. చతుర్థాధ్యాయములోని సారాంశములను జతనితిమూ హేతుపూర్వకముగ నిందుఁ బ్రతిపాదింప బడిన సిద్ధాంతముల సంగ్రహము తెలియుఁగలదు. సారాంశములు 89 క్రిందను విభజించి చూపినారు. వానిం దిలకింప నేమో కొన్ని తప్ప నిప్పటికిని సంప్రదాయముగల కుటుంబములలోనున్న స్త్రీలు పలుపుచున్న సదాచారములే కలవు. స్త్రీలయెడల సజ్జను లిప్పుడును గమనించుచున్న విధ్యుక్తధర్మములు, గౌరవము, నభిమానము తేటతెల్లముగా నగపడుచున్నది.

10, వివాహ మగుచుండఁగనే పిల్ల నత్తవారింటికి బంపెదువారు. 20, సహగమనముకూడ నుండెను. అను సంశయము లిప్పటికాలమునఁ గ్రొత్తగాఁ గాన్పించును. తక్కినవిఁ గ్రొత్తగా నుండవని మేము తలంతుము. 21, సూత్రము "సంతతి లేనివితంతువు మఱఁదివలన సంతానముఁబడయుట యుండెను." అనునది యీ ఆర్ష దేశములో నిప్పుడును గల దందురు. కులస్త్రీలకుఁ బనికివచ్చు ననేకమార్గము లిందు వేదకాలమునాఁటివి చాలఁ జూపఁబడినవి.

అక్కడక్కడి కొన్నివాక్యములు మచ్చుచూడఁదగును. "భర్తకంటె నితరుఁడగు పురుషునితో సంచరించుట మహాపాప మనియు నవివాహిత యగు స్త్రీకి పురుషసంయోగము నిషిద్ధమనియు నివాక్యములవలన తెలియుచున్నది. పాతివ్రత్యమును కాపాడుకొనుట కాత్మహత్య యొక్కొక్కప్పుడు సాధన మని కూడ నిందువలన తెలియుచున్నది. అట్లైన నావిధముగ నాత్మహత్య చేసికొనిన స్త్రీకి పాపము వచ్చునని యిట నేలచెప్పఁబడినదనగా యింద్రియనిగ్రహము లేకుండుటయే యిచటి పాపహేతువుగాని యాత్మహత్యమాత్రము పాపహేతువు కా దని చెప్ప వలసియున్నది. ఇంద్రియనిగ్రహము లేక పరువాంచకులోనైన స్త్రీకంటె నింద్రియనిగ్రహము లేనపు డాత్మహత్య గావించిన స్త్రీ చాల మేలు" పుట 137.

"ఇంటిలో గృహకృత్యమై యున్నప్పుడే యాలుకు బాధ్యత యెండు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇంటి కాడుపడుచుగ నుండినపుడుగాని బాలికగ నుండినపుడుగాని యామెకు బాధ్యత లేదు. గృహాయజమానియొక్క కూతురు గోవ్రులకు పాలు పితుకుట యను కృత్యమును నెరవేర్చుచుండెనని చెప్పుటకు కొంత యాధారమున్నది. ఎట్లన దుహితయను పదము "దుహీ" ధాతువునుండి వచ్చుచున్నది. పితుకుట యని దీనియర్థము. కావున దుహిత (కూతురు) అనగా పాలు పితుకునదియని తేలుచున్నది. ఈగ్రంథమునొక్క ప్రథమాధ్యాయములో దుహిత యనగా దూరమందు సంబంధము చేయదగినదను నర్థము తెలుపఁబడినది. ఆయర్థమును పాలుపితుకునది యనునర్థమును గూడ నీశబ్దమునకు చెప్పుటకు వీలున్నది." పుట 66. దీని వెల రు. 1—10—0 లు. క్రౌన్‌సైజు 190 పుటలు.

అనుబంధముగాఁ జివర, రు. 12000 లకు డిక్లరేషన్ ఆఫ్ ట్రస్టుదస్తావేజు, అను బ్ర॥ వల్లూరి సూర్యనారాయణరావుగారు ఆంధ్రగీర్వాణ విద్యాపీఠమునకు వ్రాసియిచ్చిన దాని ప్రతి గలదు.

(2.) A descriptive catalogue of the Telugu Manuscripts in the Tanjore Maharaja Serfoji's Saraswati Mahal Library. తెనుఁగు వ్రాతపుస్తకముల పట్టిక-తంజావూరుకోటలోనున్న బహుభాషాగ్రంథములలోని యాంధ్రగ్రంథముల పట్టిక. దీనికైయాంధ్రు లనేకు లనేక యత్నములు శుష్ణహస్తములతోఁ జేసిరి. కాని నెఱవేఱలేదు. మాటలతో, నుపన్యాసములతో సాధ్యపడునది కాదని తెల్పుటకై ఆంధ్ర విశ్వకళాపరిషత్తువారు విశేషవ్యయమునకు శ్రమకునోర్చి యిన్నాళ్లకుదీనిని వెలువరించియాంధ్రులకోరికం దీర్చిరి.

తంజావూరు లైబ్రరిలో తెనుఁగుగ్రంథములు విశేషముగ లేవు. 816 మాత్రమే. వెనుకఁ గొందఱు వెళ్లి చూచినపుడు వ్రాతపట్టికలో 700 చిల్లర గ్రంథములు కనఁబడినవి ఒక్కొక్కసంపుటములోఁ బేరు లేకుండ నున్నవియు, నాంధ్రలిపినుండియు నితరభాషలలోఁ జేరినవియు, నాంధ్రగ్రంథము లయ్యు నితరలిపిలో నున్నవియుఁ గొన్ని యిటీవల దొరికినవి. ఇందు దాక్షిణాత్యులు వ్రాసిన యష్టగానములు మొదలు ఒక్కగ్రంథమునకే యనేకప్రతులు గలవు. అట్టివిచేర్చిననే 816 అయినవి. ఈపుస్తకభాండాగారమునుండియే కందుకూరి వీరేశలింగముపంతులుగారు దశకుమారచరిత్రము, ఉత్తరహరివంశము వ్రాయించి తెప్పించి ప్రకటించిరి. శ్రీ పోలవరము జమీందారుగారు హరిలాసము, కేయూరబాహుచరిత్రము, బహులాశ్వచరిత్రము, మున్నగు వానిని ప్రకటించిరి. బ్ర॥ మానవల్లిరామకృష్ణకవిగారు కుమారసంభవము నిందుండియె తెప్పించి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రకటించిరి. కూకు వీరిచ్చిన సాంబోపాఖ్యానము ప్రతియు నిందుండి గ్రహింపఁబడినదే. ప్రతి మాకుఁ బూర్ణముగా లభించినది గాని తంజావూరిలో నిపుడు మాతృక యే కారణముననో యసమగ్రముగా నున్నది. ఇంకను నముద్రితములగు జక్కరాజు వేంకటకవి కామందకనీతిశాస్త్రము, సింగనామాత్యుని భాగవతద్విపద, తిమ్మయ మహాభారతము, ఆదిపర్వము, ఉద్యోగము, భీష్మపర్వము, ద్రోణపర్వము, మఱియు నితరకవులద్విపదకావ్యములు చాలఁగలవు. తిమ్మయ విరాటపర్వ మొక్కటియె యచ్చువడినది. వరదరాజకవి రామాయణ ద్విపద ప్రశస్తమైనది కలదు, ప్రబంధసారశిరోమణి,ప్రబంధరత్నాకరము మున్నగునవి గలవు. తంజావూరు ప్రభువులు ఎకోజీ, శరభోజీ, శివాజీమహారాజులు రచించిన గ్రంథములు చాలఁగలవు.

దీనినిగూడ సంస్కృతగ్రంథపట్టిక సిద్ధముచేయించిన విద్వాసాగర ప్రొఫెసరు పి. పి శాస్త్రిగారే వ్రాయించిరి. ఇందు, అకారాదిగా గ్రంథముల, కవుల, వ్రాయసకాండ్రపట్టిక లీయఁబడినవి. కొన్నికొన్ని గ్రంథము లెంతకాలముక్రిందట వ్రాయఁబడినవో తెల్పఁబడినవి. గ్రంథము, తుల, అర్జు, పత్రముల సంఖ్య, పుటలోనివంక్తులు, గ్రంథపరిమాణము, తెల్పియున్నారు. గ్రంథాలయ మెంతకాలముక్రిందట నెవరిచేఁ బ్రారంభింపఁబడినది, యెట్లు వృద్ధియైనది మొదలగు విషయములతో విపులాంగ్లపీఠికగలదు. నలచరిత్ర ద్విపద, రామాయణ పద్యకావ్యమును, రఘునాథరాయలు రచించినవి యీప్రాంతములలో నున్నవి. అక్కడఁబుట్టి యిక్కడఁ బ్రచారములో నున్న యవి గ్రంథాలయపట్టికలో లేకుండుట వింతగానున్నది. ఈమహోపకారకగ్రంథము వెల రు. 2-లు వాల్తేరులో నాంధ్రవిశ్వకళాపరిషత్తులో దొరకును.

(౩.) కవిత్వతత్త్వవిచారము :—ఇదియును నాంధ్రవిశ్వకళాపరిషత్తు వారిచేఁబ్రకటింపఁబడినదియే. మా॥ కట్టమంచి రామలింగారెడ్డి ఎం. ఏ. గారు రచియించినది.

"ఈకవిత్వతత్త్వవిచార మాంధ్రలోకమునకుఁ జిరపరిచితము గాని క్రొత్తది కాదు. ఆంగ్లవాఙ్మయకోవిదులును సుప్రసిద్ధులునగు శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డిగారి యాంధ్రసాహిత్యసారజ్ఞతకు ఫలముగా, క్రీ. 1899 లో వికసించి ప్రకాశించిన యీకళాపూర్ణోదయ ప్రభావతీప్రద్యుమ్న విమర్శనమందలి విషయ మింతకుమున్నే భాషాభిమానులు చక్కఁగా నెఱిఁగియున్నను శ్రీరెడ్డిగారు పాఠ్యగ్రంథములుగా నున్న తఱి దీని నాంధ్రవిశ్వకళాపరిషత్తునకు సమర్పించి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యుండుటచే..... ....వ్రాయవలసినచ్చినదిగాని నిజముగా నిద్ది సిద్ధకథనమే" అని పీఠికలో బ్రా॥ శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు లిఖియించినదా నినే మేమును లిఖించుచున్నాము. వెనుకటిదాని కిది రెండవకూర్పు. వెలరు 1-

(4) శ్రీలక్ష్మీశారదాసుభాషితము:- రచయిత్రులు, శ్రీమతులు లక్ష్మీ శారదలు. లక్ష్మీశారదానిలయము. నూజవీడు- శ్రీమతి గిడుగు లక్ష్మీకాంతమ్మ గారును శ్రీమతి బొన్నలగడ్డ శారదాంబగారును రచియించినది.

లక్ష్మీశారదలు చెటీయొక్కొక్క పద్యముతోను, లోకములోఁగల నీతులను సుభాషితములక్రిందఁ వివరించిరి. ఇం దన్నియుఁ గ్రొత్తవిగావు, అన్నియుఁ బ్రాతవియుఁ గావు. కొన్ని పూర్వకవులు గ్రంథములలో వాడినయవియే. కొన్నిశ్లోకములకుఁదెనుఁగుపద్యములు చేసిరి. ఇక్కాలపు గరితలలో నిట్టికవిత్వ మునలవఱుచుకొన్నవారు చాలఁ గొఱతగనున్నారు. వీరికవనము సంస్కృ తాంధ్రపదతుల్యత రాణించుచున్నది. మచ్చు-

ఉ. బంధురధీరతాశిఖరివల్లభుఁజూచుట కోర్వలేక, గ
ర్వాంధులు నిందసేసిన, తిరంబగునాతనివన్నెతగ్గునే
గంధగజేంద్రమేగ శునకంబులు వెక్కు మొఱిఁగినంతఁ, ద
ద్గంధగజప్రభావమునఁ గల్గునె లోపమొకింత శారదా. 58

శా. న్యాయంబొప్పఁ జరించుధీవరుల కన్యాయాపకృత్యంబులఁ
జేయంగాసమకట్టునట్టిజనుఁ డాసేతల్ తనేబొంచుఁజూ
ఆయింద్రుఁ బుజుమార్గవర్తిఁ గని యన్యాయంబుగా బాధలఁ
జేయంబూనినదానవుల్ మడియరే శ్రీలక్ష్మి! కాంతామణీ. 127

చ. అవసర మెంచి యెల్లపుడు నల్లనఁ జల్వెడు స్వార్థకృత్యముల్
భువి పరసేవకౌనె? నిజభుక్తికిగాక పరార్థమెట్లగున్;
నవినయభక్తిఁజూపుచుఁ బ్రసాదముకై గుడిపంచఁజేరు భూ
దివిజులనైన భక్తులనఁ దీరునె ధీరవిచారశారదా. 134

ఇప్పద్యములో "నవినయభక్తిఁజూపుచుఁ బ్రసాదముకై గుడిపంచఁజేరు వారు" భక్తులేలకారో తెలియదు. మఱి యెట్టివారు భక్తులో? ఇది వీరిక్రొత్త కల్పన కావచ్చును.

దీని వెల రు. 0-8-0 నూజవీడులో దొరకును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అహాదనకరశాసనము.

కుందూరి ఈశ్వరదత్తుగారు, బి. ఏ., కాకినాడ.

ప్రాచీనాంధ్రశాసనములలో నీశాసన మొక్కటియే పండితులకు దుర్గమగాహమై యున్నది. ఈశాసనమున కర్థమును ప్రాయుటకు మొదటఁ గృషినల్పి నవారు కీర్తిశేషులైన శ్రీ కొ. లక్ష్మణరావుగారు. వారు కృతకృత్యు లగుటకు మునుపె, యకాలమృత్యువు వాతను బడిరి. తరువాతను బసవపురాణ, క్రీడాభిరామాది గ్రంథసంపాదకులగు బ్రా॥ ప్రభాకరశాస్త్రులవారు విశేషశ్రమ కోర్చి శాసనపాఠమును జదివి, ప్రతిపదార్థతాత్పర్యవివరణాదులతో భారతిలో నీశాసనమును ప్రకటించిరి. వారిచ్చినపాఠము సరియైనది కాదని శ్రీసోమశేఖరశర్మగారును, శ్రీ వేంకటరమణయ్యగారును భారతిలోనె విమర్శనములు గావించి, వారి తప్పొప్పుల నాంధ్రపండితలోకమున కెఱిఁగించియుండిరి. ఆంధ్రదేశములోఁ బ్రాచీనశాసనములను జదువువారిలో, శ్రీ జయంతి రామయ్యపంతులుగారును, శ్రీ గిడుగు రామమూర్తి పంతులుగారును, నగ్రగణ్యులు. వారలతరువాత నాకుఁ దెలిసినంతవఱకు శర్మగారొక్కరె యీవిధానమున నేర్పరులు. శర్మగారిచ్చినపాఠమె యెక్కువ సమంజసముగ నున్నదని నామనవి. ప్రభాకరశాస్త్రులవారు శాసనమును ప్రకటించినతర్వాత, నద్వాసిలో వారిచ్చిన పాఠభేదము లటుండనిచ్చి, ప్రతిపదార్థవివరణముతోసహిత మేకీభవింపనికారణము లుండుటచే, నిశాసనమును మఱలఁ ప్రకటించుచున్నాఁడను. కీర్తిశేషులైనలక్ష్మణరావుగారీశాసనమును, ఆంధ్రపరిషత్పత్రికలఁ బ్రకటింప నిచ్చగలవారై, వారియభీష్టము నెఱవేర్చుకొనలేకపోయిరి. ఇప్పుడు నావరిశోధనఫలితమును దత్పత్రికలోఁ బ్రకటించుచున్నాఁడను. శ్రీలక్ష్మణరావుగారె సజీవులైయుండినచో, నీశాసనమునకు సరియైన పాఠమును దీర్చి, ప్రతిపదార్థమును సహేతుకముగాఁ బ్రకటించియుందురు. ఆంధ్రలోక మాభాగ్యమును నోఁచుకొనలేదు.

ఇందు వ్రాసిన ప్రతిపదార్థవివరణములు సరియయిన యాధారములతోనిరూపించియున్నాఁడను. ప్రభాకరశాస్త్రులవారు పడినశ్రమ వ్యర్థమని కాని వారిచ్చినయర్థము తప్పనికాని, నేను జెప్పను. ప్రమాదము పురుషలక్షణము, ప్రాజ్ఞు లున్నారుగదా. ఈశాసన మింకెన్ని బరిశోధింపబడనియున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శాసనము—ఆంధ్రభాగము.

మూలము.

మూఁడవరేకు—మొదటిప్రక్క.

17 స్వస్తి ప్రిథివిఇల్లవపట్టణబున ఊరి

18 వారు కరిగళ్ళవడవరికి ఊరిస్వాములో ఇచ్చినస్తితి రెండునాఁడలపట్టనావురకు

19 అరియుడగుతెతెయుసిద్ధాయంబుదణ్డువసపరాధంబునుసవ్వఁబాదపరి

20 యూరువు ఊపుదాయసెసి ఇచ్చి దినికి వక్రంబుశెసు వచ్చినవారు గళరెని ఊరిస్తితి

21 దప్పినవారు దినికి వక్రంబు వచ్చినగచ్చురు రెండువడల ఎలెమువరులెములచె

22 సినదియు చన్ను విరివయి నాఁవరు గల్గిన ఎశెములచెసినసెయుడు సను.

1. స్వస్త=స్వస్తి, శాసనారంభములో 'స్వస్తిశ్రీ' యనియున్నది. తెలుఁగు భాగము ప్రారంభించినపు డీమంగళవాచకమె శాసనలేఖకుఁడు ప్రయోగించెను.

2. పృథివిఇల్లవపట్టణబున=పృథివీకల్లవపట్టణమున, ప్రాచీనాంధ్రశాసనములలోఁ బ్రథమావిభక్తిప్రత్యయము 'బు' గానె యున్నది. యుద్ధమల్లునిబెజవాడశాసనములో 'నెగిదీర్చెమఱంబు,' "అశ్వమేధంబునఫలంబు" అని ప్రయోగము లున్నవి. తరువాత నీహూమువలె 'మఱము' 'ఫలము' అయినవి. పృథివి=పృథివి, ఋకారమునకు, ఇకారసహితరేఫమె ప్రాచీనశాసనములలోఁ గలదు. ఇది యుచ్చారణలాఘవము ననుసరించి, శాసనలేఖకుఁడు వ్రాసియుండును.

శాసనపద్యమంజరి. శాసనము 2, 10, 41.

3. ఊరివారు కరిగళ్ళవడవరికి=గ్రామమున వెలసిన కరిగళ్ళవడవరు, కరిగళ్ళస్వామి యని దేవునినామము. శాస్త్రులవారీపద మీశ్వరునకె చెల్లునని. అటులే కరిగళ్ల, కఱగంట కావలయును. ప్రాచీనశాసనములలో దేవునిపే రీవిధమునఁ గలదు.

"శ్రీపురుషోత్తమవట్ట[నము]చోడబిణ్ణగరాడ్వాడికి" అని దేవునిపేరుగలదు. South Indian Inscriptions Vol. V. No. 8, 15, 16, 17.

4. ఊరిస్వాములో=గ్రామపాలకులు, ప్రాచీనాంధ్రశాసనములలో బహువచనప్రత్యయము 'ళ్' గానె యున్నది. 'ఊరిస్వాములు' అనుటకు 'ఊరి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

స్వాములో' అనుటయె ప్రాచీనాంధ్రభాషాసంప్రదాయము.

సంవత్సరంబుల్ } South Indian Inscriptions Vol. VI. No. 584.
రాజుల్ }

5 ఇచ్చినస్థితి=ఇచ్చినట్టిస్థితి, అనఁగా వృత్తి. ఈస్థితి యనుపదము యుద్ధమల్లుని బెజవాడ శాసనములో రెండుపర్యాయములు వచ్చినది.

శాసనపద్యమంజరి. శాసనము 2.

6. రెండువాడలపట్టనావురకు=రెండువాడలపట్టణనివాసులకు.

7. అడియు=పన్ను శేక కప్పము. యు సముచ్చయము.

తే. సఖ్యసంబంధములఁ జేసి చక్రధరుఁడు
ద్రుపదుఁడును దక్కఁదక్కిన నృపతులెల్ల
నరియుఁబెట్టనివారులే రఖండజలధి
వలయితక్ష్మాస్థలిం బాండవులకుఁ బ్రీతి. సభా. ద్వి. ఆ. వ. 106.

"అరి యనఁ గప్పు బనఁగాఁ గరమునకుంబేర్లు—ఆంధ్రనామశేషము.

నన్నయభట్టు పైయర్థమునందే యీపదమును బ్రయోగించెను.

8. డగు=ఇదియు నొకకరవిశేషము. తఱగు, తగ్గు.

తఱగు=Brokerage. South Indian Inscriptions Vol. I. Pages 155 & 110.

9. తెఱెయు=ఇందు 'యు' సముచ్చయము. తెఱె కర్ణాటకభాషలో 'పన్ను' అని యర్థము.

తెఱె=Tribute or Tax. (Kittel's Dictionary).

10. సిద్ధాయంబు=సిద్ధాయము. ఇది యొకతీరపన్ను. ప్రాచీనశాసనములందుఁ బేర్కొనఁబడినది.

"The said assembly shall not levy any tax other than 'Siddaya', 'Dandaya' etc."

Epigraphical Report 1918. No. 362 of 1917.

11. దణ్డు=దండము లేక దండాయము. ఇదియు నొక విధమైనపన్ను. 'సిద్ధాయంబు' అనుపదమునఁ గర్థమును జూచునది.

'Dandam'—An Impost.

Madras Epigraphical Report 1912. No. 255 of 1911.

12. దసరాధంబున=దశాపరాధమున. ఇది యొకపన్ను. అపరాధము =

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

Fine or Penalty అని Kittel's Dictionary లోఁ గలదు పన్నులు చెల్లింపనియెడల విధించు 'జుల్మానా' లేక 'పెచ్చుపన్ను' అయియుండును.

13. సర్వ=బాదపరిహారము=సర్వబాధాపరిహారముగ. ఏమి పన్ను చెల్లింపనక్కఅలేకయే యని యర్థము. ప్రాచీనశాసనములలో 'సర్వకరపరిహారముగ' 'సర్వబాధాపరిహారముగ' నను నీరెండుపదములును బిర్యాయపదములుగ నుపయోగింపఁబడినవి.

సర్వకరపరిహారము—South Indian Inscriptions Vol. V. No.90 91. Vol.VI. No. 114, 561, 568, 624.

సర్వపాదపరిహారం—Vol. VI. No. 561.

సర్వబాధాపరిహార(ం)—Vol VI. No. 558. (ఇదికన్నడశాసనము) Vol. VI. No. 624. (ఇది తెలుఁగుశాసనము.)

కర్ణాటశాసనసంపాదకు లైన రైసు (Rice) దొరగారీపదమునకు 'Free of all imposts' అని యర్థమును వ్రాసిరి. చూడుఁడు.

Epigraphia Carnatica.—Vol. VI. K.P. No. 38, 39, 40 and 141. ఆశాసనము లేడు, ఎనిమిది, తొమ్మిదవశతాబ్దములనాఁటివి. మనశాసన మాకాలమునాఁటిదే.

14. ఊరుదాయసెసిఇచ్చి=గ్రామమును బంచి యిచ్చిరి. ఇచ్చట 'ఇచ్చి' సమాపకక్రియఁగా నెంతును. అసమాపకక్రియఁగా శాస్త్రులవారు పరిగణించిరి. దాయపదమునకుఁ బంచుట యని యర్థము.

దాయ=పంచుకొనఁదగిన—Brown's Dictionary.

దాయ=Partition, Gift లేక ఈవి. Kittel's Dictionary.

15. దినికి వక్రంబులెదు=దీనికి వక్రము లేదు. వక్రమనఁగా అడ్డు, ఆటంకము, విచ్ఛేదము, అనియర్థము. ఈపదము ప్రాచీనశాసనములలో బహుళముగఁ బ్రయోగింపఁబడినది.

వక్రమైరేని—South Indian Inscriptions Vol. IV. No. 1314.

16. వచ్చినవారు=వక్రమువచ్చినవారు. ఆటంకపఱిచెడివారు.

17. గళరెని=కలఁగేని, ఉన్నమెడల.

18. ఊరిస్థితి=గ్రామవృత్తిని. పైనొనంగఁబడినస్థితి.

19. దప్పినవారు=పోఁగొట్టుకొన్నవారు.

20. దినికి=దీనికి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

21. వక్రంబువచ్చిన=అడ్డునచ్చిన, ఆటంకపడిన.

22. గచ్చురు=ఈపదము 'గచ్చుకొను' అనుచానియం దుత్పన్న మైనది. ఒక పక్ష మవలంబించి యుండువాడు, లేక, ఎదిరిపక్షమువారు అని యర్థము చెప్పవలెను.

గచ్చుకొను=To adhere, Cleave, Stick.—Brown's Dictionary.

23. రెండువడల=రెండు కూడలయందలి

24. ఎలెమువరు=ఈపదమున కర్థము న్యాయటలో శాస్త్రులవారు పొరపడినారని నా నిశ్చితాభిప్రాయము. దీని కర్థము 'గ్రామాధికారులు' అని వారు చెప్పిరి. ఏలె+మునరు అని పదవిభాగము నొనర్చిరి. ముందు పదమునందలి 'లె' (లెముల) తప్పుగా బడిన దని సెలవిచ్చిరి. ఈశాసనమును జెక్కుటలో రెండుకూడుచోట్ల నక్షరములను జెక్కుట నుఅదినస్థలములు గలవు చానిని ముందు సూచింతును. ఎల యనఁగా సాక్షి యని యర్థము. ఎలముగరు=సాక్షులు అని యర్థము చెప్పుకొన్న నెక్కుడ సమంజసముగ నుండును. శ్రీశైలగారు 'ము' అనునక్షరము 'వు' గాఁ జదివిరి. అది 'ము' కాని, 'వు' గాదు ప్రాచీనశాసనములను జదివినచో, దానవిక్రయాదివిశేషములు పంచప్రధానులసమక్షమునను, కొందఱు సాక్షులసమక్షమునను జరిగిదాన శాసనములు వ్రాయఁబడినట్లు తెలియును. అట్లై యీశాసనమునను గూడ.

ఎల=సాక్షి-Brown's Dictionary.

25. లెముల=[ఎ] లెముల=సాక్ష్యముల.

26 చెపినదియు=ఏమియొనర్చిననుసరియె.

27. చన్న=చెల్లుబడి యగాను. ప్రాచీనాంధ్రశాసనములలో నీయర్థమునను ప్రయోగము గలదు.

ఆంధ్రసాహిత్యపరిషత్తువారు ప్రకటించిన యుద్ధమల్లుని బెజవాడశాసనమును జూడుఁడు.

"దీనిం జేబ్రోలు యేలెడు (వా) రతిరం బేలు (వా) రొండ్రుసోటిగొరగ (లు)ను బెట్టవేరుగనుజ(ను)

ఈ 'చన్న' పదము సన్నయాదులభాషలో లేదని శాస్త్రులవారి యభిప్రాయము. ఈప్రయోగము మఱియర్థమునను సన్నయభట్టు భారతములోనఁగలదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చం. కడుఁజనువాఁడునై పుసమకారియుఁ దఱుఁగునై నమంత్రి వెం
పడరఁగ రాజపుత్త్రుల మహాధనవంతులఁ జేసి వారితో
నొడఁబడి పక్షమేర్పడఁగ నుండఁడు గా ధన మెట్టివారికిం
గడుకొనిచేయకుండు నెజగన్నుతగర్వముదుర్వి మోహాముక. నభా. 1-81

ఇందు 'చనువాఁడునై' అన్నపదమునకు 'జెల్లుబడికలవాఁడై', అనియె యర్థము.

28 విరిపయినాడువరు=పీఠినమక్షమున నెక్కువసంగతులు దెలిసికొనఁ దలఁచిన వారు. నాడు అనుపదమునకు 'వెతుకుట' 'విచారించుట' 'కోరుట' అని కన్నడభాషలోను, అఱవభాషలోను గూడ నర్థమున్నది.

నాడు:-To seek, inquire, desire greatly (Kittel's Dictionary)

29. గల్గిన=కల్గినచో, ఉన్నచో.

30. ఎఱిమల=సాక్ష్యముల.

31 చెసిన= చేసినట్టివారు. (సాక్షుల నామములు దీని తరువాతిభాగమునఁ గలవు.)

32. *సెయుడుసను=చేయుట చెల్లుబడియగును. చన్ను, చను, సను సమానార్థకములె.

ఇప్పటి కొకభాగము ముగిసినది. ఈభాగ మంతక్లిష్టముగ లేకున్నను, గొంత సుగమముగానే యున్నది. దీనితర్వాతిభాగ మింతకన్న కష్టతరముగా నున్నది. అర్థవివరణమును జూడనగును.

రెండవభాగము.

మూఁడవ రేకు-రెండవ ప్రక్క.

23.మహనబియుల్ నరాళొక మహసత్థవుల్ విరాపరమహావబియుల్ గజ్జంబుసె
24. ల్లనడుపుల్ శమ స్రభవన శ్రియకనడిరజు బద్ర పెరయ డొరిపనినవ్రసినర
25. వయ్యెఆమహనబిల్ వయ్యెఆ మహబిల్ పనికొళుచెనెరకవఖ్ఖినవ్రసి
26 వయ్యెఆమహనబియుల్ నకల కొన్నుకళ్ సవ్వలొకశ్రయమహాసత్థవల్

---

* సెయుము. ఈ ప్రయోగము నన్నెచోడుని కుమారసంభవములోనున్నది.

కం. వేదాంతభారతపురా, ణాదులు సేయుఁడొకపేర్మియనుచుం బొగడం
గా దెడ్డ నజుఁడు నోపని, వేదము లేల్పించె ననిన వేదవ్యాసుక. ఆ. ౧. ప. ౧౮.

ఇట్లె 'సెప్పుడు'—

భగదని బుద్ధిసెప్పుడిది దప్పెవరానన నీకుఁజూడఁగాక. ఆ ౭. ప ౧౬౪.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

27. పెద్దళ్ నెరవద్యమహాసత్థవళ్ పసిణ్డిముడ్లు వెటన్దల చరువయ్య విష్ణు వర్ధనమ

28. మానత్థవళ్ పసుఱ్ఱెచ్చుల కొన్తుకళ్ అచ్చుకుట్టువనియు కొన్తుకళ్ గజంబు నెళ్లల

29. నడుపుళ్ ప్రిథివిమహాసత్థవళ్ వెటన్దళ్ పొనికన్తియము కొశనడుపు విష్ణువర్ధన

నాల్గవ రేకు—మొదటిప్రక్క.

30. మహానత్థవల కొన్తుకలు నిరవద్యప్రిథివికనడిరజుళ్ గునవనమహానవియుళ్

31. మున్దకళ్చికొళ్ రమిస్వరా ప్రిథివిమహాసత్థవళ అవయజనుపకొలకొణ్డు కళ్ కొరిన్థికొళ్.

32. కరివలప్రిథివిమహాసత్థవలకొన్తుకళ్ నన్దిమహానవిలనడుపు శ్రీమహా

33. సత్థవళ సకలొక శ్రయ్య ప్రిథివిమహాసత్థవల దివకరయ్యపఱ్ఱ

34. కొళ్ శ్రీజట్టి పెన్దటట్టిగన్తాన్తు.

శ్రీశాస్త్రులవారు పడినశ్రమ యంతయు సీభాగమున కర్థము వ్రాయుటలోఁ గననగును. శాసనము పూర్తి కాలేదని వారియభిప్రాయము. శాసనమును బరిసమాప్తిని గాంచి, శాసనాంతమున లేఖకుఁడు తననామమునులను వ్రాసికొనెనని నామనవి.

అర్థవివరణము.

1. మహానబియుళ్ = మహానభియుజ్ఞుఁ డైన. 'ళ్' బహువచన ప్రత్యయము. గౌరవార్థకమున నేకవచనమునే ప్రయోగము. ఈపదమున కింగ్లీషులో 'Councillor' అని యర్థము గుదురును. మహానాడు అన్నఁగా 'A Council held by Headmen' అని Brown దొరవారి నిఘంటువులోఁ గలదు. మహానబియుళ్, మహబిళ్, మొదలయిన పదములు ముందటివాక్యములో వచ్చును. ఈపదములకర్థ మొక్కటియె యైయుండును. వల్లవపట్టన మహానాటి సభ్యులలో నొకరు లేక వారిలో శ్రేష్ఠుఁడు లేక నాయకుఁడు, గొప్పవాఁడు, అనియర్థము.

2. నరాళోక = నరాలోక, ప్రాచీనశాసనములలో 'ల' కు మాఱుగ 'ళ' యె యుపయోగింపఁబడినది. ఆకాలమునాఁటి యుచ్చారణము ననుసరించి, వ్రాతయు నట్లె యయ్యెనను.

CC-0. Mumukshu Bhawan Varanasi Collection. Digitized by eGangotri

3. మహాసత్థవుళ్ =మహాసత్త్వులు.

4. విరాపరమహానబియుళ్ =వీరపర్వమహానభియుజ్జులు.

5. గజ్జంబుసెల్లనడుపుళ్ =ఇక్కడ శాస్త్రులవారు 'గజ్జంబు' అను పదమునకు 'గంజము' అనుగ్రామ మర్థమనిరి. ఈపదము 'గజంబు' అనియు తర్వాతివాక్యములో వచ్చినది-అచ్చట 'గంజబు' అని వ్రాయంబడలేదు. ఇచ్చట 'గజ్జంబుసెల్లనడుపుళ్' అను పదమునకు 'గజయూథములపై నధికారము గలవారు' అని యర్థమును జేసికొందును. 'Officers in Charge of Elephants.'

6. కమస్త =సమస్త.

7. భువనశ్రియ =భువనాశ్రయ, బిరుదవాచకము.

8. కన్నడిరజు =కన్నడిరాజు, కన్నడరాజు.

9. బగ్రపెరయ =భద్రపేరయ- ఇదియొకనిపేరు. పైపదములన్నియు, నీపు రుషుని బిరుదావళి కాఁగలదు. ఇప్పటికొక్క వాక్యము ముగిసెను.

10. ఊరిపనిన =గ్రామకార్యమును, పనియనఁగా నియోగము, వ్యాపారము, వ్యవసాయము.

11. వ్రసివర=కష్టపడి, శ్రమపడి.

12. వయ్యేతి=ఈపదమున కర్థము 'నిర్వహింతురు' అని-గ్రామకార్యముల ను శ్రమపడి నిర్వహింతురు, లేక సాగింతురు. బయి, ఓయ్యు, వయా, వయ్యు,= To Conduct, To Convey. Kittel's Dictionary.

13. మహానబిళ్ =మహానబియుళ్ అనుపదమును జూచునది.

14. వయ్యేతి=నిర్వహించువారు కొనసాగించువారు.

15. మహబిళ్ =మహానబియుళ్, మహానబిళ్ అనుపదములను జూచునది.

16. పనికొళుచెనెరక=నియోగమును నిర్వర్తింపలేసియెడల-కొళు లేక కొళ్లు అను పదమునకు To accept, to obtain, to meet with success buy or to undertake అని యర్థము.

17. పఞ్చిన=విభాగించిన. ఇచ్చినస్థితి. మఱలఁబంచినచో ఊరుదాయచేసి,అను చోట 'పంచుట' యనియు యర్థమును జెప్పుకొంటిమి, కాన, 'పంచిన' యనుపదమునుగూడ నాయర్థమునందె గ్రహింపవలెను.

18. వ్రసి=కష్టపడి, శ్రమపడి. పదునొకండవ పద్యమును జూడుఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

19. వయ్యెతి=నిర్వర్తింపఁగలవారు- మొదట పంచినస్థితి సరిగా నిర్వర్తింప లేనియెడల దానినే మఱల పంచి, మహానభిజ్ఞులు ఆస్థితిని కష్టపడి నిర్వర్తింపఁగలవారు, కొనసాగింపఁగలవారు.

20. మహానబియుళ్=మహానభిజ్ఞులు.

21. నకల=నమస్త;'నకల' అనుపదమును శాస్త్రులవారు 'మరల' అని చదివిరి. ఈపదము 'నకల'యనిస్పష్టము. 'మరల' పాఠము సరియయినది కాదని శ్రీ వేంకటరమణయ్యగారియాక్షేపణలు నమంజసమైనవి. ప్రభాకరశాస్త్రులవారీయక్షరములఁ జదువులలోఁ బొరపడిరని నామనవి.

22. కొన్డుకళ్=కొన్డు+కళ్, కొన్డుకళ్-ఈపదమునకుఁ బుత్త్రవాచకపరమైన యర్థమును శాస్త్రులవారు చెప్పిరి. "కొణ్డు" అనుపదమునకు యువ, చిన్న, చిఱుత, అనియర్థము. అఱవమున 'కుఱుంబై' కన్నడమున 'కోడ' తెలుఁగున 'కోడె,' 'కొండె,' 'కొంటె' పదములు దీనినుండియే పుట్టినయవి. కొణ్డు+కళ్-కలసి,కొణ్డుకళ్ అయ్యెను. ఇదియే శిథిలద్విత్వముచే 'కొడుకళ్' 'కొడుక' 'కొడుకు' రూపములను బడసినది.' అని ప్రభాకరశాస్త్రిగారు ఉత్పత్తి వికాసములను సూచించిరి. నాయభిప్రాయము 'కొన్డుకళ' అనుపదము నాయకుఁడు, ముఖ్యుఁడు అని యర్థమిచ్చునని- ఈపదము కొన్నిమళయాళశాసనములలో నాయకపరముగా నుపయోగింపఁబడెనని యాశాసనవేదికలవల్లఁ దెలియుచున్నది. ఈకొన్డుపదమే 'కొండు' అయినది,కొండొక-కొండనక అనుపదములకఱవమున నాయకుఁడనియర్థము. మళయాళశాసనములలో 'కుమారక' 'కున్డక' అనుపదములు నాయకులకు విశేషణములుగ నుపయోగింపఁబడినవి. 'కుమారఇయక్క' "కుణ్డకరామక" వీరిరువురు నాయకులని యాపదములు గలశాసనముల వలనఁ దెలియుచున్నది. ఈ "కొన్డు" పదమె "కుణ్డక" Travancur Archaeological Series. Vol.II. Page 147, 164, 154. అనుపదముతో సరిపోవుచున్నది. కావున ఈకొన్డుకళ్ అనుపదమునకు' 'నాయకులు' 'శ్రేష్ఠులు' అనునర్థమును జెప్పుకొనినచో సందర్భముగా నుండును. "కొన్డు=చంపు. దానినుండి 'కొట్టక' అనుపదమగుననియుఁ జెప్పి, ఈపదమునకు 'చంపువాఁడు' వీరభటుఁడు=Warrior or Hero అటులనే అర్థవిస్తరముచేత నాయకుఁడు శ్రేష్ఠుఁడు కావచ్చునని శ్రీ. కె. నరసింగరావుగారు క్రిస్టియన్ కాలేజి కన్నడభాషాపండితులు సెలవిచ్చిరి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

23. సేవ్వలొకాశ్రయ=సర్వలోకాశ్రయ. 24. మహాసత్థవళ్=మహాసత్త్వులు.
25. పెద్దళ్=పెద్దలు. 26. నెరవద్య=నిరవద్య, నెరవాది, నేర్పరి.
27. మహాసత్థవళ్=మహాసత్త్వులు.
28. పసిణ్ణిముడ్లు= పసిఁడి=బంగారము, ముడ్లు అనఁగా అధికారి 'ముడియర్' అనఁగా 'Supervisor' అని యర్థము. కోశాగారాధిపతి యని యీపద మున కర్థము. ఈ'ముడి'పద మీయర్థమునందె కొన్నిమళయాళశాసన ములను జూడనగును.
29. వెటన్దలచరువయ్య=వేటందల చరువయ్య. ఇది యొకని పేరు. ఇప్పటికి మఱియొకనినామము ముగిసెను. పైపదము లన్నియు నితని బిరుదావళిగా గ్రహింపవలెను. 30. విష్ణువర్ద్ధనమహాసత్థవళ్=విష్ణువర్ధనమహాసత్త్వులు.
31. పసుఱ్ఱేపుల=పశుక్షేత్రపుల, 32. కొన్ట్రుకళ్=నాయకులు, అధికారులు.
33. అచ్చుకుట్టావనియు=అచ్చుకుడ్డవనియు, 'వని'పదమునకు తోఁట యని యర్థము. ఈపదము సహితము 'పశుక్షేత్రపుల' పదమువంటిదె యగును. ఇంకను బరిశోధించుచున్నాను
34. కొన్ట్రుకళ్=ఈపదమున కిదివఱకే యర్థము సూచింపఁబడినది.
35. గజంబుసెట్టలనడుపుళ్=శాసనములో 'గజంబు' అనియె స్పష్టముగానున్నది. కావ్రున నీపదమునకు గ్రామపరమైన యర్థమునుగాక, మృగవాచకముగా నర్థమును జెప్పకొనవలసియుండ నని తలఁచుచున్నాను.
36. ప్రిథివి=పృథివీ. 37. మహాసత్థవళ్=ఈపదమిదివఱకుచాలసార్లువచ్చినది.
38. వెటన్దళ్=వెటందల.
39. పొనిక=పొనికయనువాఁడు, వెటందల పొనికయనువాఁడు. ఇప్పటికి మఱియొకవాక్యము ముగిసెను. ముగ్గురపేరు లింతవఱకుదాహృతములైనవి.
40. స్టిఅముకొళనడుపు=ఇదియొక యుద్యోగవిశేషము. వెటన్దళ్ అను పదానంతరము సాక్షినామమును జెక్క మఱిచినాఁడేమొ యని యొకనందే హము గలుగుచున్నది. అట్లయినచో 'పొనికస్టిఅముకొళనడుపు' ఏకపదమై యుండి, 'గజంబుసెట్టల నడుపుళ్' వలె, నొక యుద్యోగవిశేషమై యుండును. ఇంకను బరిశోధించుచున్నాను.
41. విష్ణువర్ద్ధన=విష్ణువర్ధన. 42. మహాసత్థవల=మహాసత్త్వలయొక్క.
43. కొన్ట్రుకళ్=నాయకులు, ముఖ్యులు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

44. నిరవద్య=నెరవద్య, నెరవాది, నేర్పరి.

45. ప్రిథివికనదిరజుల్=పృథివీకన్నడరాజులు.

46. గునవనమహానవియుల్= గునవనమహానభిజ్ఞులు.

47. ముద్దకఞ్చికొల్=ముద్దకంచి యనువాఁడు. ఇచ్చట మఱియొకనినామము ముగిసెను. 'కఞ్చి' యిట్టి సంయుక్తాక్షరములో రెండవయక్షర మేవర్గ మునకుఁ జెందినదో, యావర్గాంతానునాసికమై మొదటివర్ణముగ వ్రాయుట ప్రాచీనశాసనలిపిసంకేతము. ఈశాసనములో 'రెండు' 'దండి' 'పసిండి' 'కఞ్చి' 'వెటన్దల్' అనుపదములు రెండు, దండు, పసిండి, కంచి, వెటంద్రల, అని యొడిపద్దములకుఁ బూర్వరూపములు.

48. రమిన్వరా=రమేశ్వరా, [ర]రమేశ్వరా. ఛాళుక్యబిఱుదావళిలో 'పరమేశ్వర'యనునది యొకటి; శాసనలేఖకుఁడు 'ప'యనునక్షరమునువదలివేసెను.

49. ప్రిథివిమహాసత్థవళ=పృథివీమహాసత్త్వుల.

50. అవయజనువకాల=ఈపదమున కర్థము గుదురుట లేదు. శాస్త్రులవా రీపదమును రెంటిగా విభజించి, వానిని మనుష్యుల పేర్లనిరి. ఇది యొక్కటియే పదము. ముందువచ్చు 'కొణ్డుకళ్' అనుపదమునకు విశేషణ మైయుండును.

51. కొణ్డుకళ్=కొన్డుకళ్, కొణ్డుకళ్ సమానార్థకములైన పదములు. ఈపదమునకు 'కొణ్డుక' 'కొడుక' అని పదనికాసమును జెప్పి, తుదకు పుత్రుఁడని యర్థమును జెప్పుటకన్న, కొన్డు, కొణ్డు, కొండు, కొండా అని వాయకపరమైన యర్థమె యిక్కడ సమంజస మని నామనవి.

52. కొరిన్థికొళ్=కొరిన్థికులనువారు, వీరెవరో తెలియదు. పరిశోధించుచున్నాఁడను. 53. కరిగల=కరిగళ్ల. 54. ప్రిథి=పృథివీ 55. మహాసత్థవల=మహాసత్త్వుల. 56. కొన్డుకళ్=అర్థమిదినఅకె వివరింపఁబడినది.

57. నన్దివమహానవిలనడుపు=నందివమహానవిలనమున, ఇదియు నొక యుద్యోగవిశేషము. 58 శ్రీమహాసత్థవళ=శ్రీమహాసత్త్వులు.

59. సకలోక=సకలలోక, ఇచ్చట 'ల' అను నక్షరమును వదిలివేసినాఁడు.

60. ప్రిథివి=పృథివీ. 61. మహాసత్థవల=మహాసత్త్వులు.

62. దివకరయ్య=దివకరయ్య్య అన్నపైనుగలవాఁడొకఁడు. ఇప్పటి కొక్కవాక్యము ముగిసెను. వీనితో నైదుగురు సాక్షులైనారు. ఈయయిదుగురు కరిగళ్ళవాడనాయకులేమో! కొన్ని ప్రాచీనశాసనములలో గ్రామనాయకులను జెప్పుటయుఁ గలదు.

CC-0. Mumukshu Bhawan Varanasi Collection. Digitized by eGangotri

నకరపువాడనాయకులు South Indian Inscriptions Vol. V. No. 103.

63. వఱ్ఱకొళ్ =అయిసుగురు దివాకరయ్యతో నైదుగురైనారు. లేదా, ఊరు 'దాయచేసి యిచ్చుట' ఊరిస్థితినిబంచియిచ్చి తత్కార్యమును, నిర్వహించుట కొడంబడినవారు.

64. శ్రీజట్టి పెద్దట్ల గంటాన్న= శ్రీజట్టి పెదటడ్ల గండడు, వీడె, శాసన లేఖకుడు. ఈగండడెవడో సార్థకనాముడని తలఁచెదను. పండితలోక గండడై, భాషకే యర్థము గుదురక దొర్లాడునపుడు లేఖనబాధలు గూడ సమకూర్చిన మిండడు. వీనిని గొండాడఁదగును. వీడప్రమత్తుడని ప్రభాకరశాస్త్రులవారిచ్చిన యోగ్యతాపత్రము సరియైన దని నాయభిప్రాయము. వీని యజాగ్రత్తను గనిపెట్టిన శాస్త్రులవారభివందనీయులు.

ఈశాసనమును జదువుటలోను, అర్థవివరణములోపంగుటలోను, శ్రీప్రభాకరశాస్త్రులవారు పడినశ్రమ యింతయని చెప్పనలవికాదు. శ్రీసోమశేఖరశర్మగారును వేంకటరమణయ్యగారు వ్రాసిన విమర్శనములకుఁ బ్రత్యుత్తరమిచ్చుటలో శాసనపరిశోధనమునకన్న నెక్కువశ్రమను గాంచిరి. నాకుఁ దెలిసినయర్థము నిచ్చితిని. శాస్త్రులవారిచ్చిన యర్థమునకును, దీనికిని, వ్యత్యాసముగలదు. ఏది యొప్పో, యేది తప్పో, నిర్ణయించుటకుఁ దగిన పండితులు, విమర్శకు లున్నారుగదా! శాసనకాంధ్రభాష కెంతోముఖ్యమైనది. దీనినిజదివి సరియైనయర్థమును దీయువఱ కాంధ్రపండితులు నిదురపోవకుందురుగాక! నేనును బరిశోధనమును విడువనొల్లను.

---

(1) వయ్యోతి - ఈ పదమునందలి 'ఱ' కారము అడ్డుగీతలేనియక్షరము.

(2) మహామహోపాధ్యాయ, ప్రాక్తన విమర్శవిచక్షణ, కర్ణాటప్రాచ్యవిద్యావైభవ, రావు బహదర్ శ్రీచూన్ నరసింహాచార్యులవారు, 'కొట్టు' 'వెడి' పదముల కీయర్థమును సెలవిచ్చిరి. వారికి నేను సర్వదా కృతజ్ఞుఁడను.

"'కొట్టు' అనుపదము ప్రాచీనకన్నడభాషలోలేదు. కాని 'కొట్టు' అనునది అఱవభాషలో 'కొళ్' అను పదమునం దుత్పన్నమై 'చంపఁగా' అని యర్థమిచ్చును 'కుట్టు' అనఁగా కొండయని యర్థము. 'కుట్టన్' అనుపదమునకుఁ గొండనాయకుఁ డని యర్థమును జేసికొనవచ్చును. అఱవభాషలో 'కొట్టన్' కొంకన్, కొళువన్ అనుపదములు ఈసందర్భములో సరిపోల్పఁదగును."

వెడి = ఈ పదమున కఱవభాషలో 'గొప్ప' యనియర్థము."

వెడ్డనడుపుళ్ = గొప్పయుద్యోగస్థులు అను నర్థము వెల్వడొసవమ్మయ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అహదనకరశాసనము.

మూడవరేకు-మొదటిప్రక్క.



మూడవరేకు-రెండవప్రక్క.



నాల్గవరేకు-మొదటిప్రక్క.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆర్తరక్షామణి.

— వడ్డాది సుబ్బారాయఁడుగారు- రాజమహేంద్రవరము. —

మ. తనజన్మంబునకుం బ్రయోజన మవద్దై తేనునాశంబ కా
పున, నక్కార్యము నిర్వహిల్లుటను దా భూగర్భముం బొచ్చి వ
చ్చినదారిం జనె, దుష్కవాదపుచిమన్ సీతామహాదేవి, నీ
మను వెల్లన్ విరహవ్యథన్ గడచె; రామా? యార్తరక్షామణీ. 82

మ. కరుణం బొందెనొక్కో మహాపురుషునాకారం బటంచున్ మదిన్
స్ఫురియించున్, భవదీయ మైనచరితంబుం గాంచినన్, జానకీ
విరహం బొందక ముందు తండిరి మృతిన్ భీతూజి సౌమిత్రి ము
స్మరపున్యార్చను నెంతవందురితి; రామా! యార్తరక్షామణీ. 83

శా. తారంబుల్ పగడాలు లోనగుమణుల్ దా మగ్గి నై బుగ్గి, ని
త్యారోగ్యం బొనగూర్చు రోగులకు; నీ వారాటముం బొందుచున్
నీరాజ్యప్రజకష్టములో దొలంచి శాంతిన్ సేయుముం గూర్చి, తా
హా! రా జన్నుడి సార్థకంబుగను; రామా! యార్తరక్షామణీ. 84

మ. మనుజుల్ దుష్టులబాధ తోడ్లకడ సామాన్యంబుగా దెప్పికొం
డ్రనయం; బట్టులు మొట్టవెట్టెనని తిర్యగ్జంతు లెందేనియున్ ?
తనకోక్తిన్ విని శిక్ష చేసితివి భిక్షున్; నీమహీపాలనం
బనుకూలంబు సమస్తజీవ్రులకు; రామా! యార్తరక్షామణీ 85

శా. ఏనాఁ డేలెనొ భారతక్షితి చిరం బేకాతపత్రంబుగా
నానందాంబుధి నీద భూత్రజ, లయోధ్యం బొల్చి నీమూర్తి, పే
రీనాఁ డట్టులె హృత్పవిత్ర మఖిలం బేలున్, రనజ్జోరుస
మ్మానాస్థానిని గొల్వుదిద్ది; రఘురామా! యార్తరక్షామణీ. 86

శా. నీయారణ్యనివాసపుంగుణుతులన్ నేఁడుం గనుంగొం డ్రివే
నాఁ యేకం బగుదృక్కు వాయసము నాస్యంబందు, నంభోధి న
త్యాయామం బగునేతు, వివ్వి నతమున్ ద్వద్దివ్యతామానుష
త్వాయోగం బెటఁగిఁప సాక్షులును; రామా! యార్తరక్షామణీ. 87

మ. బహుధా నీహృదిఁ జేసె నేదనలపాల్ ప్రాపిప్పుఁ డారావణుఁ;
డహితున్ హానిని బుత్రమిత్రసహితం బట్లాహవక్షోణిలో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిహతుఁజేసి, తదీయనిక్రమములన్ వింఁ చెంతో శ్లాఘించి; తీ
మహియందుం గుణమే గ్రహించెదవు, రామా! యార్తరక్షామణీ. 88

మ. తలిదండ్రుల్ గలచిడ్డలుంబలెను భక్తవ్రాతమే భారమా
దల లేశంబును లేక లోకమున సీతామాత సీవిర్వరున్
గల రన్నమ్మిక నోలలాడుచు మహానందాబ్ధి, జీవించుఁ జు
మ్మలజ ల్లన్న వెఱుంగ కెల్లపుడు; రామా! యార్తరక్షామణీ. 89

మ. అమరజ్యేష్ఠముఖార్థితా! దశరథజ్యాభర్తసత్పుత్ర! సం
యమియాగారినుబాహుజీవహ! యహల్యాశాపరూపఘ్న! శ
ర్వమహేష్వాసనభంజనా! జనకజాప్రాణేశ్వరా! జామద
గ్న్యమనోగర్వహరశౌర్యధుర్య! శఠురామా! యార్తరక్షామణీ. 90

శా. నీచారిత్రము క్షీరసీరధి; యటన్ సీనద్గుణంబుల్ మణుల్;
సీచుల్ రాక్షసు లందులో మకరముల్, సీవే మహావిష్ణువం;
దాచంద్రాననసీత తత్తనయ; నే నాసక్తిమైఁ దద్రసం
బాచాంతిం బొనరించుమం దనియ; రామా! యార్తరక్షామణీ. 91

మ. మును పల్కించితి నందనందనశతంబున్ "భక్తచింతామణీ" శ్రీ
యని పాడించితి వెన్కఁ; గట్టమునఁ "గృష్ణా! యావదుద్ధారకా"
యని నుడ్వించితి పిమ్మటన్; ముదిమి సర్వాంగావహం బాట, న
న్ననిపిం తీవవదాఖ్యతారకము; రామా ? యార్తరక్షామణీ. 92

మ. ముదిమిన్ వెండియుఁ దోఁచుశైశవగుణంబుల్ దేహి, కన్మాట, ద
ప్పదు; చిన్నప్పుడు నీదుమ్రోలఁ జిఱుతల్ వాయించుకొం చింపుగాఁ
బదముల్ వాడుచు నల్పితిన్ భజనమున్; వార్ధక్యమం దీగతిం
బదముల్ నీవి భజింతు మత్కవిత; రామా! యార్తరక్షామణీ. 93

మ. నరలోకప్రభుకొల్వునల్పి బలిమిఁ మత్పాయపున్నాళ్లఁ, ద
ద్వరలాభంబుతు భాందుచుఁ ముదిమిఁ ద్వత్పాదంబులం గొల్చెదఁ
బరలోకప్రభు వౌట నీకొలువునం బాటిల్లినఁ మెప్పు, నే
మరలం గొల్చుట గల్గ దేప్రభువు; రామా! యార్తరక్షామణీ! 94

మ. చరమావస్థను గాశీ ప్రాణికుడిపార్శ్వం బెత్తుఁ బై కందు ర
క్షరణిఁ దారకనామ! వృద్ధదశ రాఁగా గౌతమీతీరస
త్పురమా రాజమహేంద్రనుంచు హృదయంపుందమ్మి నీవకంకకు
మరలెఁ; సంస్మృతిరంజకుం గుమతము; రామా! యార్తరక్షామణీ. 95

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మ. వయసుల్ హాయిగ భోగభాగ్యవిభవైశ్వర్యాదులం బుచ్చువాఁ
డయినన్, లోకులకష్టనష్టముల నెట్లాతం డెఱుంగంగలాఁ
డు? యువత్వంబుననుండి యిక్కటులు గోడుల్ గన్నరావేల్ప! సం
శయమొందక గుయిపెట్ట నీకడను; రామా! యార్తరక్షామణీ. 96

మ. హృదయజ్ఞుం డగునీదుసన్ముఖమునం దేనేల వాక్రువ్వఁగాఁ?
బదముల్ దిన్నగఁ దెల్పలేనిదెసకుం బాలయ్యె భావంబు; త్వ
త్పదముల్ గొల్చుట చిత్తశాంతికొఱకున్ భద్రాప్తికిం గాదె? శ
ర్మద! తల్లాభము సంఘటింపఁగదె; రామా! యార్తరక్షామణీ 97

మ. ఒకయా లోక్కలుఁ గొక్కపల్కనుప్రశంసోక్తిం గవంజాలునే
లికవేల్పెవ్వఁడు నీవెకాక? భూమకల్పిం, గాకిరాకాసి, వా
లికిఁ దమ్ముం డిట సాకిరుల్; భవము దూలింపన్ నిరూఢమ్ముకినా
యకు భక్తిం గొలుతున్; దృతీయ మిడు; రామా! యార్తరక్షామణీ. 98

శా. పాపాల్ గొన్నిటి బుద్ధిపూర్వకముగాఁ బ్రేరేపణం గొన్ని, లా
క్ష్యపత్తుల్ మరలింపఁ గొన్నిటి నిటుల్ నైక్యప్రకారంబులన్
మాపున్ రే పొనరించి, నేఁడు మయిపై మైలం దొలంగించుకో
నాపంబుంబలెఁ, గంటి నీపదము; రామా! యార్తరక్షామణీ. 99

శా. కైకేయీగుణదూషణోక్తులు, భవత్కార్యప్రశంసోక్తు లీ
వాకర్ణింపను వీను లీమిఁ బరనిందాస్తుతుల్ సహ్యముల్
నీకుం గామి యెఱింగియుం జరిత, నిన్నెత్తున్ ననుందూఱకొం
చాకృత్యంబు క్షమింపు దీనుఁడని; రామా! యార్తరక్షామణీ. 100

మ. ప్రతియాగంబును గాచుటో, భవధనుర్భంగంబు గావించుటో,
పితృవాక్యప్రతిపాలనార్థ మడవిం బెక్కేండ్లు వర్తించుటో
సతికై సంద్రముగట్టి శాత్రవుతలల్ చక్కాడుటో, కూర్మతు
ల్యత భక్తవ్రజఁ బ్రోచు టేభరము? రామా! యార్తరక్షామణీ. 101

మ. గుడులుం గోపురమండపంబులును నీకున్ నేత్రముల్ సాపడుల్
దొడవుల్ లోనుగ నెన్ని యో పరమభక్తుం డొచ్చుఁ గల్పింప నె
క్కుడు వెచ్చించుటఁ బాదుపాహిధనముల్ గోల్గొండలోనం బెలం
బడు నీదాసుని గాసి మానుపవె; రామా! యార్తరక్షామణీ. 102

మ. ధనముల్ రక్షణసాధనంబనియె కాదా, లక్ష్మీ పెండ్లాడి ప్రో
తనసాయస్థితి, శిష్టపాలయకుటుంబా! శక్తుఁడే నిర్వహిం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వను సంసార మకించనుండు దినమే? భక్తాళి నిప్పచ్చరం
బనుఘోరాపద కంటఁబెట్టకును; రామా! యార్తరక్షామణీ. 103

మ. హాలసంబంధము నీకు, నీయనుఁగుటిల్లాలైనవైదేహికిం,
గల దంచుఁ వినవచ్చినందుననను, నేఁ గావించెదఁ డెందపుం
బొలముఁ నాయది నీయధీన; ముచితంపుందోహదం బిచ్చి, ని
ర్మల! వండింపవె ముక్తిపంట; రఘురామా! యార్తరక్షామణీ. 104

శా. వైదేహీయారివి మర్త్యఁ డైతి వని నిఁ ధ్యానించుచుం గూర్చ వ్రేఁ
గై తోఁచెఁ క్షణ మస్మదీయ మగుకాయం బర్ధరాత్రంబు; మ
చ్చేతోబ్జంబునఁ బొచ్చి తీ వనుచు నేఁ జంతించి, నాలోన వే
లాతీతం బగుహర్ష మొందితిని; రామా! యార్తరక్షామణీ. 105

మ. భవదీయామలనామవర్ణములు నేఁ బత్రంబుపై వ్రాసి రెం
డవనీలంబులు యుష్మదద్భుతమనోజ్ఞాకారభావంబుతో
సవిశేషం బగుభక్తిఁ గాంచుతఱి బాష్పం బస్తదానందసం
భవ మయ్యెం బ్రతిబంధకం బకట; రామా! యార్తరక్షామణీ. 106

మ. *స్వరముల్ హల్లులు నోష్ఠ్యముల్ విడి, హరిశ్చంద్రేట్చరిత్రఁ నినఁ
దొరఁగావించి రచించి కొంత, యది యెందో నష్టమైపోఁ, భవ
చ్చరితం గూర్చినకుందమాల యనుదృశ్యంబుం దెలింగించి నే
మరలం బ్రస్ఫుటిఁ దృప్తినొంద కిది; రామా! యార్తరక్షామణీ. 107

శా. నీనామంబు గలంతకాలము నిలం దీపింపుమీ సీకృతిఁ;
భానుండఁ, సితభానుఁడున్, భగణముల్, పంచోరుభూతంబులుఁ,
గానన్ రాని మహాలయంబుతటిఁ, దద్గాఢాంధకారంబునం
దైనఁ నామము నీది పొన్పడదు; రామా! యార్తరక్షామణీ. 108

శా. సీతోపించినరీతిఁ బ్రస్ఫుటిని బున్నెంబబ్బఁ బాపంబులో,
నోతండ్రి! తొలుకబ్బముం జదివి, యార్యుల్ వల్ల నాలించియుఁ

పాఠాంతరము.

మ. * చరితం బాదిమచక్రవర్తిది నిరోష్ఠ్యమ్ముగ మున్నే నినుం
దొరఁగావించి రచించి కొంచె, మది యెందో నష్టమైపోఁ, ద్వదు
త్తరవృత్తోత్తమకుందమాల రసవంతంబుం దెలింగించి, బా
ములఁ భక్తిఁ బ్రతిక్షణం బిదఁ బ్రతిని; రామా! యార్తరక్షామణీ.

CC-0. Sangamwadi Math Collection. Digitized by eGangotri

జేతోహ్లాదులు త్వచ్చరిత్రలు; కృపం జేకో మదీయం గృతిఁ,
ఖ్యాతంబుల్ గలవే, యిదే లనక; రామా! యార్తరక్షామణీ. 109

మ. జననీ! శ్లోసుత! మంగళంబు; భరతా! శత్రుఘ్నుఁడా! లక్ష్మణా!
హనుమా! యంగద! జాంబవంత! రవిపుత్రా! నీలుఁడా! మంగళం;
బనఘస్వాంతవిభీషణా! దనుజరాజా! మంగళం; బార్తుల
మనుపంబుట్టినశీల! మంగళము; రామా! యార్తరక్షామణీ. 110

మ నరవడ్డాదిమహాస్వ్యూబ్ధినిధు సుబ్బారాయవాణీసుధా
ర్ణురసమ్మిశ్రితవత్పవిత్రచరిత స్వాదిష్టసిద్ధాషధం
పురసంబున్ భవహాంబుఁ గ్రోలెడుజనంబుల్ నిత్యజీవంబునం
బరమానందముఁ బొంద నీ వరము; రామా! యార్తరక్షామణీ. 111

మ. శకవర్షంబుల వేదభూతవసుభూసంఖ్యన్ దదాంగీరస,
మకరంపున్నెలఁ గృష్ణపక్షదశమిఁ మందాఖ్యవారంబునం
దొకపద్యంబు రచించి, మానసమునకుఁ యుష్మత్కృపాలబ్ధి నీ
యకలంకార్థకృతిఁ ముగించితిని; రామా! యార్తరక్షామణీ. 112

మ. పరమప్రీతిని మాత సీత, తన గ్రీవం బెట్టుముక్తామణీ
సరముఁ, ముఁ మరుదాత్మజుం డరసి మెచ్చుండయ్యె నం చందు; రీ
సరి, నూఱు బదుమూఁడుపద్యమణుల నంస్యూతముఁ జూచెనా,
హరివర్యుం డతఁ డేమిచేసెడునో? రామా! యార్తరక్షామణీ. 113

గద్యము. ఇది శ్రీపరమేశ్వరప్రసాదసమాసాదితసరసకవితాధురంధర, పండిత ప్రకాండపరిషద్బహూకృత, "కవిశేఖర" "సూక్తిసుధానిధి" బిరుదాంకిత, వడ్డాదిసాధువంశక్షీరనీరాకరరాకాసుధాకర రాచ్చనామాత్యపౌత్ర హారితస గోత్ర, పవిత్రగుణకదంబ లక్ష్మాంబాగర్భశుక్తిముక్తాఫల సూరవరాజ ప్రధాన తనూభవ, విబుధవిధేయ సుబ్బరాయనామధేయప్రణీత మార్తరక్షామణి సంపూర్ణము.

శ్రీరామార్పణమస్తు.

ఆంగీరస సం. మాఘ బ ౧౦ ఆదివారము.

క్రీ. శ. ౧౯33 సం. ఫిబ్రవరి నెల ౧౯ తేది, ఆదివారము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పరమగురుప్రశంస.

—:అనిపెద్ది జగన్నాథశాస్త్రిగారు, కొవ్వూరు.:—

శా. శ్రీకల్లూరికులాబ్ధిశీతకరు నిస్సీమానుభావార్జిత
శ్లోకుం గొల్చెద రాజమహేంద్రనగరాస్తోకాంగ్లవిద్యాలయా
నేకచ్ఛాత్రగురుప్రసిద్ధపదు నిర్ణిద్రాంధ్రగీర్వాణశి
ష్టాకూలంకషపాండితీమహితు వేంకట్రామశాస్త్ర్యాహ్వయున్.

చ. వరగుణమండనుండను జనవంద్యపవిత్రచరిత్రుఁ డంబికా
వరచరణారవిందనిరవద్యనిరంతరభక్తిభావనం
భరితుఁడు శబ్దశాస్త్రబలవంతుఁడు వేంకటరామశాస్త్రి నా
వరమగురుండు తచ్చరణపంకజయుగ్మము నాత్మ గొల్చెదన్.

సీ. తన మహాశబ్దశాస్త్ర జ్ఞానమహిమంబు, తనజ్యోతిషజ్ఞానధారణంబు
తనదు వేదాంత విద్యావటిష్ఠత్వంబు, తనకున్న సత్కవిత్వప్రసక్తి
తవయాంధ్రభాషావిదాంవరధర్మంబు, తనయనేకగ్రంథ దర్శనంబు
తనమహోపాధ్యాయ ఘనతరబిరుదంబు, తనయజయ్యత్వనిర్ధారణంబు
సకలదిశలను ప్రకటింపఁజాలె నౌర, ఘనత మీరు గుప్తార్థప్రకాశికా మ
హోత్తమగ్రంథనిర్మాణ మొనరఁజేసి, ప్రథిత కల్లూరి వేంకటరామశాస్త్రి.

మ. ఒకశాస్త్రంబునఁ బాండితీమహిమఁ బేరొందంగఁ బెక్కబ్దముల్
సకలాయానములోర్చి సద్గురులనిచ్చల్ గొల్చినన్ గాని వ
న్నెకురాఁజాలరు సర్వవిద్యల గడించెం బూర్వపుణ్యంబుమే
రకు శ్రీవేంకటరామశాస్త్రివరుఁ డారా! యెట్టిపుణ్యాత్ముఁడో!

చం. తనయులు సర్వసద్గుణివతంసులు రాజకళావిశారదుల్
తనసతి సత్పతివ్రత సుతాతిలకంబునసూయ యల్లుఁడున్
గొనములప్రోవు శిష్యు లలఘుల్ సఖులుత్తము లిట్టిభాగ్యవ
ర్ధనునకి సంఘటిల్లె నమరత్వము వేంకటరామశాస్త్రికిన్.

గీ ప్రథిత కల్లూరి వేంకటరామశాస్త్రి
ముఖ్యశిష్యులు దక్షిణామూర్తిశాస్త్రి
సత్తములు నేఁబ్రశిష్యుఁడ సకలజనులు
ననున్ననిపెద్ది శ్రీజగన్నాథుఁడండ్రు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

కాకినాడ.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౨. { శ్రీముఖనామసంవత్సరము మాఘఫాల్గునమాసములు. } సంచిక ౬.

ఆంధ్రి, తద్విశిష్టత.

కాశీభట్ల కృష్ణరాయశాస్త్రిగారు, సాలూరు.

—ఆంధ్రవ్యాకరణములు—

ఇఁక నాంధ్రవ్యాకరణరచన మార్యసంప్రదాయబద్ధముగ నుండు నని యెఱింగితిమికదా; వ్యాకరణకర్తల నామములను వారిసూత్రములను వివరించు కొంట తగును.

శ్లో. బార్హస్పత్యాని సర్వాణి కాణ్వం వ్యాకరణం విదన్
కరో మ్యాథర్వణం శాబ్దా సర్వలక్షణలక్షితమ్. త్రిలింగశబ్దానుశాసనమ్

శ్లో. వాక్పతిం పుష్పదంతంచ కాణ్వం సోమ మథర్వణమ్
హేమచంద్రం నమస్కృత్య వక్ష్యేధోక్తజఘక్కికామ్. అధోక్తజఘక్కిక

శ్లో. ఆథర్వణాని కాణ్వాని బార్హస్పత్యాని సంవిదన్
కౌముదీ మాంధ్రశబ్దానామ్ సూత్రాణిచ కరోమ్యహమ్. ఆంధ్రకౌముది

—కొందఱు వ్యాకరణకర్త లాంధ్రవ్యాకరణకర్తలు ప్రాచీనులుండిరని వ్రాయుచుండఁ గొందఱు మే మెఱుంగ మనియు నసుచున్నారు. కల్పితములే యని నిశ్చయించుచున్నారు.

క. మున్ను తెనుఁగనకు లక్షణ, మెన్నఁడు నెవ్వరును జెప్ప రే జెప్పెద వి
ద్వన్నికరము మదిమెచ్చఁగ, నన్నయభట్టాదికవిజనఁబులకరుణన్.

ఆంధ్రభాషాభూషణము—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఎవ్వరును జెప్పలేదని చేమెత్తి కేతన చెప్పుచున్నాఁడు. అయిననుగొన్నిపూర్వసూత్రము లని ఫక్కికలలో నుదాహృతము లయినవి గలవు.

—అథౌపశాబ్దిక్యాదిప్రసంగః—

కాణ్వాః సర్వపదవ్యాపిన్యాః ఔపశాబ్దిక్యావృత్తేః, కిం వా లక్షణమ్, కింతు సంసృష్టిశబ్దార్థస్య కేవలాంధ్రే "తిరుగు" ఇతి తద్ధర్మక్రియాయా శ్శిలా వాచక "కలు" శబ్దే వచేసతి "తిరుగుకలి" ఇతి స్థితే, తత్ర కవర్ణలోపాత్ తిరుగలీతి కేనసూత్రేణ జాతమ్.

—ఏతల్లక్షణం జ్ఞేయమ్ "తత్ర"—

హేమచంద్రః—ట స్యౌపశాబ్దిక్యాం ద్విత్వ మూదేః.

వృత్తిః. ఔపశాబ్దిక్యాం వృత్తిః, శబ్దాద్యక్షరాత్ టస్య ద్విత్వం భవతి, యథా, పట్టపగలు, నట్టనడుము, చిట్టచిగురు, ఇత్యాది—

సూత్రం. ప్రతిషేధార్థిః

వృత్తిః. నిషేధార్థేగివర్ణాదేశః రాముఁడు, గీముఁడు, విభీషణుఁడు, గిభీషణుఁడు, ఇత్యాది.

సూ. తుచ్ఛాచ్ఛేడజఃలు గామంత్రణే.

వృత్తిః తుచ్ఛాచ్ఛే విద్యమానే గాఁతు శబ్దఁడువర్ణకస్య ఆమంత్రణే సంబుద్ధౌ లుక్ స్యాత్.

ఉ. ఓరి శేషిగా, ఓరి కుప్పిగా, ఓరి ఉపాధ్యాయిగా.

ఇత్యధోక్షజవిరచితాయాం ఫక్కికాయాం, ఔపశాబ్దిక్యాదిప్రసంగో నామ షష్ఠః.

ఇత్యాది సూత్రము లెన్నియో యసమగ్రముగ నున్నవి. "తిరుగు" నకుఁ దద్ధర్మకాలత్వవ్యపదేశము చేయుట విమర్శ్యము. తద్ధర్మకాల మనుసంప్రదాయము పూర్వకవు లెఱుంగరు. గ్రంథములు వ్యాకరణవిషయమున లేకున్నను బదసంప్రదాయ మైన నెఱింగియుండరా? ఇది విమర్శ్యము. అసమగ్రముగ నల్పాల్పముగను వ్యాకరణగ్రంథము లుండెనేమో కాని భారతరచనాకాలమునఁ గలవ్యాకరణ మాంధ్రశబ్దచింతామణి యనుకొన్నను నది యప్పకవిదాఁక నణఁగి యవతరించినది. కావునఁ గావ్యములకు వాఙ్మయమునకు నెల్ల నాదియగు నాంధ్రభారతమే యాదివ్యాకరణలక్ష్యగ్రంథముగ గ్రహించుట

సుఖము —

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భారతము:—లాక్షణికులకు సర్వలక్షణంబైనయట్లు వ్యాసునిచే భారతము రచియింపఁబడి యుండెనని యన్న నన్నియధట్టు తనభారతముమాత్ర మాంధ్రలక్షణోపలక్షకముగ రచియించియుండఁడా? లక్ష్యనిధి యనియు లక్షణనిధి యనియుఁ బేర్కొన్న భారతాంగ మాంధ్రమునమాత్రము నిర్వహింపఁబడియుండదా? భారతమునే తీసికొనలేల? ఆంధశబ్దచింతామణిని నాది వ్యాకరణగ్రంథముగఁ దీసికొనరాదా యని యంపురేమో? ఆంధ్రశబ్దచింతామణికర్త నన్నయయే కానింపు, కాని, యది యధ్యస్తము గాక యనాద్యతమయ్యెను. బాలసరస్వతినుండియే దానిరూప మెఱుఁగుదురు. అప్పటినుండి దానిగ్రహించుట మాచిదికదా; అధర్వణుఁడు శేషగ్రంథముగ వ్రాసిన కారికావళియు నల్లేయయ్యెను త్రిలింగశబ్దానుశాసనము నల్లేయయ్యెను. అధర్వణునికాలము తిక్కన్నకుఁ బూర్వమునిపండితులు నిర్ణయించుచున్నారు. అట్టియధర్వణునిచే రచియింపఁబడిన కారికలనాఁటికి నాంధ్రశబ్దచింతామణియుండెననవలయుఁగదా? కేతన మెఱుఁగ నన్న నిఁక గ్రంథములు లేవని యనరాదుకదా?

ఇఁక నాంధశబ్దచింతామణినే యాదివ్యాకరణముగ గ్రహింపుఁడనియు ననలేము. వివాదగ్రస్థమై యున్నది వివాదము కొంచెము సంగ్రహింతము.

సూ. నమ్చోతః పల్యధర్వణాచార్యవత్॥ ఈసూత్రమున నధర్వణుప్రసంగ మున్నది నన్నయకుఁ దరువాత నున్నయధర్వణుఁడిం దుదాహరింపఁబడుటచే నాంధ్రశబ్దచింతామణి నన్నయకృతము గాదని శ్రీపీఠికలింగమంతులుగారి వాదము.

ఈపాఠము సమంజసముగ లేదని యహోబలపతి త్రోచి వ్రాచెను. బాలసరస్వతి యు నప్పకవీపతులు ను నప్పకవిపాఠమును గ్రహియింపఁ శ్రీవరుప్ప చినసీతారామస్వామిశాస్త్రిగారును బైపాఠమునుగ్రహింపకయే వాదించిరి. అప్పకవిపాఠమువంటి పాఠము గలప్రతు లెందేని నున్నవో యెఱుంగను. కాని యాపాఠమున కభావము నిర్ణయించుకారణములు మాత్ర మంత బలవంతములు గావని తలంతును. "అధర్వణకారికలయందుఁ గాని త్రిలింగశబ్దానుశాసనమునందుఁ గాని హల్సూత్రము పరమసునప్పను నుమ్మవచ్చునని చెప్పఁబడి యుండలేదు" అని శాస్త్రిగారు వ్రాసిరి. కారిక లున్నవని యెఱుంగుదురేమో, కాని, యహోబలపతియే కారికాభ్యూహమ్ము నరసినవాఁడగుట నాహా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ల్మతమును బహిష్కరింపఁ డని యెట్లనఁగలము? త్రిలింగశబ్దానుశాసనమునఁ బ్రసక్తియే లేదు కావున నాల్మతము లేదు. ఇంతమాత్రమునఁ గొట్టివేయరాదు. ఆంధ్రవాఙ్మయమున హాల్మతేచ్ఛక ప్రయోగములు లేవని బుజువగునంతకును నప్పకవిపాతము నమ్మఁదగినదియే. మఱియు నీ ప్రస్తుత కారికలలో నెచ్చోఁ గల్లెనో యరయుఁడు. "ప్రయోగశరణం కవేఃʺ అని యుండుటచే నీయుమా గమకార్యవైవిధ్యము చెప్పియుండవచ్చు ననియు "గరువపున్మురుపు" మున్న గుప్రయోగములను సూచించి యుండవచ్చు నని సందేహింపవచ్చును అప్ప కవి పాతము కల్పించి యుండఁడు గదా; బాలసరస్వతి తరువాత విపులముగ వ్యాఖ్యానము చేసిన యతఁ డప్పకవియే యగుటఁ దా ననేకపాతములఁ జూచియుండవచ్చును. "అద్యఃక్రియాసు భూతార్థʺ మిత్యాది సూత్రమును నహోబలపతి కొట్టివైచెను. కాని తరువాతివా రనేకు లాసూత్రము కలిమికి సందేహింపరు. మఱియు నప్పకవీయసూత్రక్రమ మొకవిధముగ ను నితరచిం తామణిసూత్రక్రమ మొకవిధముగ ను నుంట పాఠాంతరముల యవకాశము గల దగుటను గరువపున్మురువు నిలుచుటనుపీ రేఖలింగముపంతులుగారివాదము పునర్విచార్య మగుచున్నది.

సర్వత్రాజ్వత్ కార్యం ... అద్యఃక్రియాసుభూతార్థే, త్యాదిసూత్రముల యన్వయము నాయాంధ్రవ్యాకరణపాఠరహస్యవ్యాసములలో వ్రాసియున్నాను. అరయుఁడు.

అడుగుచున్నాఁడు, అడుగఁగలఁడు, అడుగుదురు, అనునవి వర్తమాన భూతభవిష్యక్రియ లని చింతామణిలో నున్నది. చింతామణ్యభర్వణకారికావ ళుల యుదయమునకుఁ బూర్వమునఁ గల యెల్లలక్షణగ్రంథములలోఁ దద్విరు ద్ధముగ నున్నది. వేయేల? బాలసరస్వతిపూర్వులు తద్ధర్మ మవలంబింపమి యద్భుతము గదా? పదమర్యాదయే నెఱుంగరా? నన్నయభట్టు తనచింతా మణిలోని మర్యాదలో నెన్నియపపాలైన నేరికిఁ దెలుపకయుండెనా? అవునని యన్నచోఁ బేర్లులేని గ్రంథము లెల్ల నెట్లో ముడివెట్టవచ్చును.

శ్రీపంతులుగారివాద మన్నివిధముల నిలుచునది యగును. శ్రీవరుల చిననీతాదామస్వామిశాస్త్రిగారి ప్రత్యుత్తరము తృప్తికరము గాదు. కానభార తమునే యాదివ్యాకరణస్థానమునఁ దీసికొనుట లగ్గు. తిక్కనాదులు నన్నెచేసిరి.

ఆంధ్రభారతము—వ్యాకరణము.

సంస్కర్తల సాహసప్రయత్నబలమున స్వభాష యెల్ల విద్వన్మయముగాఁ జేసి

CC-0. Digitized by eGangotri

కొన్న నన్నయభారతము ప్రమాణముగఁ దీసికొనుట లాభమా? నన్నయ స్వలిఖితగ్రంథముదక్కఁ బెఱయు మొల్లఁ దాత్కాలికసంస్కారసంపర్కము లయి నవియే కదా? ఇఁక మూలగ్రంథము లభించుటెట్లు? శాసనభాషారూపమును గ్రంథభాషారూపమును నుద్దిసేసికొని యుజ్జన గొనుట మేలిమి దన, నందును సంకేయములు గలవు ఈసందేహము లీసమయమున నవశ్యమును బ్రకటింప వలయుట నయ్యది వ్యాకరణరచనామార్గమునకుఁ దోడగునని తలంచుట నిందుదాహరింతును.

శాసనములఁ జెక్కువారు మహాపండితు లని ప్రమాణము లేదు. శాసనాక్షరలేఖనము సాధారణముగ సామాన్యుల పనియే యయి యుండవచ్చును. మఱియు నిందాఁకఁ బ్రకటితములయిన శాసనములలో నెన్నియో తప్పు లున్నట్లఁదఱుచు నెఱుఁగుదురు. వానినెల్ల నిందుఁ జూప నక్కఱ లేదు. శ్రీనాథమహాకవి క్రీ. శ. 1416 వసం. జనవరి తే 14 దీని స్వయముగ రచించి వ్రాసి, సంతకముచేసి..... రాతిమీఁద చెక్కించిన శాసనములోనిభాష "శిలాక్షరములుగా" నేటికిన్ని ఉన్నది. దానిలో "అరిరాయబసువశంకరుండు" అని రాజు బిరుదు వేర్కొన్నాఁడు. అందులో ఉన్న "బసువ"శబ్దము తప్పని "బసవ" అని చదువుఁడు అని పరిష్కర్తలు అనుశాసించినారు" ఇట్లు రాజరాజనరేంద్రసంచికలో రావు సాహేబు శ్రీగిడుగు రామమూర్తిపంతులుగారు వ్రాసిరి. శ్రీనాథుఁ డొన్నిచేసినను సిద్ధాబత్తేయిచేయునో? లేఖకుఁడు ప్రమాదము పడి యుండరాదా? శ్రీనాథుని సంతకమున్నంతమాత్రఁ బదములరూపమున కతఁడు బాధ్యుఁడా? శ్రీనాథునిచేత్రాలు గలతాళపత్రమును జూచికొని యాలేఖఁడు చెక్కియుండరాదా? శ్రీనాథుఁడు "బసవ" అని వ్రాసెనను లేఖకుఁడు "బసువ" అని వ్రాసెనేమో? అల్లువ్రాయు సురాచారము లేఖకసామాన్యముగాదా? "ఇద్దఱు" అని వేలమూఱులు దిద్దినను నొకప్రాంతమువారు "ఇద్దురు" అనియే వ్రాయుదురు. ఒకతెలుఁగుపండితుఁడు "తిద్దు"అని భ్రాంతితో వ్రాయఁగా నయ్యా తిద్దు కాదది "దిద్దు"అని చెప్పినని నవరించుకొనియు సంభాషణమునఁ దిరిగి "తిద్దే" పలుకఁబడుచుండుట నానానుభవమున వింటిని. వినుచున్నాను. అభ్యస్తప్రమాదము లప్రయత్ననిపాతము లగును బసవ యనునది సర్వత్ర శిష్టముగ నుచ్చరిత మగుటను వ్రాతలలోఁ గొన్నిఁట నుండుటను బసవశబ్దమే ప్రయుక్త మని నిర్ణయింపరాదా? ఇంతకు నాయుపన్యసించునదే మనఁగ శాస

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నములభావ తప్పగ నుండవచ్చు ననుటయే. అనుభవసిద్ధమే గదా? శాసనము లేవిషయమునఁ బరమప్రమాణము లు? చరిత్రవిషయమున, నక్షరాకృతివిషయ మున, మున్నగు సామాన్యవిషయనికానచరిత్రకే ప్రమాణములు గాని భాషా విషయమున నంతప్రమాణములు గావు, కాని, సాజాత్యమున్న నుపకారకము లగును లిఖితములఁ గొంచె మశ్రద్ధ యొక దురాచారముగ నాంధ్రదేశ మెల్ల వ్యాపించెను. ఇతరత్ర వ్యాపించి యు నుండెనో. "తథా లిఖిత పాఠకః" అని శిష్టోక్తమును నయ్యెను. పొల్లు నకారముగ నుండవలసినచోట నుత్వనిశిష్ట ముగ వ్రాయుదురు. పొల్లని యూహింతురు కాక హిందీలోనున్నట్లు "రామ" వ్రాసి "రామ్" అని చదువునాచార మున్న దందురా? ఇదియే సంప్రదాయ మనియు నందురా? గన్గు- గనుక, రవ్నా- రవానా- ఇత్యాదులు శబ్దరూప మెఱిఁగిన శాస్త్రజ్ఞులును వ్రాయుచున్నారు. శాసనప్రామాణ్యము భాషావిష యమునం దదేకాధారముగ నిల్వదు. గీర్వాణవైయాకరణులు ప్రయోగములఁ జూపునపుడు శాసనప్రయోగముల నేల చూపరో? అది యట్లుండనిండు.

వ్రాతప్రతులును నట్లే యప్రమాణములుగ నున్నవి. శ్రీవర్ధుల చిన సీతారామస్వామిశాస్త్రిగారిట్లు వ్రాసిరి. "కాఁకరపర్తి, కృష్ణకవి" స్వయముగ వ్రాసిన ప్రతి నాకులభించియున్నది..... "లీలానాప్రిచాతను, కుశలవులు గలు గుటచాతను, కుశలము గలుచు (గు) టచేతనున్ను సరిగావున్నది. గన్గు తగు వొప్పుచున రామచంద్రుడు, శుభశ్రీలిచ్చు మాకెప్పుడూ, నిఖలశోకానం దనియ్యమైన... ఇట్లని చప్పంగానే, కృష్ణయాంహ్వాయుఁడు వ్రాశెను."

"నండితకవి యగుకృష్ణకవి పయిరీతిని వ్రాయుటనుబట్టి యాలోచింప గాఁ బూర్వకాలమున నట్లు వ్రాయుచుండుటయే నిజ మయిన సంప్రదాయ మని విశదమగుచున్నది" ఇత్యాదిగ శ్రీశాస్త్రిగారు మాశ్చంద్రనలోపాఖ్యా నపీఠికలో వ్రాసిరి. దీనిఁబట్టి పండితులలేఖనక్రమమును దుష్టముగ నుండు నని తెలియుచుము కదా! చేత, చాత, చున్న, చప్పంగ, ఆంహ్వాయుఁడు, వ్రాశెను, మున్నగునవియే శబ్దరూపము లని సాధింతురా? వచనముల నట్లున్న దందురా? పద్యవాక్యములలో నానందనియ్యమును గలదు. ఇది సంప్రదాయ మగుఁగాక యవలంబనీయమా? ఇట్టివిషయములఁ బూర్వపండితులు చేసిన ప్రమాదము లవశ్యము గర్హ్యములు. సంస్కరింతురు. పండితక్రమముగ వచ్చి యున్న నేటిభారతమును జూచియే వ్రాయవలసివచ్చెను కావున నేటివారి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంస్కారమెల్ల సూటి యని నాయభిప్రాయము గాదు. అనేకవిధములఁ బరిశీలింపఁదగు. ననుటయే నాయభ్యర్థనము.

(1) తనయాజ్ఞ వెలిఁగించును. వెలిఁగించుట యనఁగాఁ బ్రకాశింపఁజేయుట యనియర్థము ఇట్టియన్వయమున ననంతరకవులు ప్రచురముగ వాడరు.

(2) అనినన్ —అన్నన్, అని రూపము గలదు. దీనిఁబట్టి న్వంతధాతువులకెల్ల నిట్టిరూపము సాధింపవచ్చును.

(3) పురాణములు వింటి ననేకములు అనేకములు పురాణములు వింటి ననుటకు మాఱుగ నున్నది. విశేషణవిశేష్యములకు నాతిదూరవ్యవధానమున్న శిష్టమే కదా? కాని సముచ్చితవస్తుప్రతి క్రియాపదముచే వ్యవధాపితములు గావని యాంధ్రభాషాభూషణము చెప్పుచున్నది.

క. అనిన విని గోమహార్ణ, తనయుం డమ్మునుల కతిముదంబున వినయా
వనతుఁడయి గురులఁ దనహృ, ద్వనజంబున నిలిపి కొలిచి వాగ్గణపతులన్.

భార. ఆది 75

ఇందు వేర్పడి యున్నది. 'గురులను వాగ్గణపతులనుఁ దనహృద్వనజమున నిలిపి కొలిచి, యనుటకు మాఱుగ నున్నది. హృద్వనజంబున 'నిలిపి' యనుననసమాపక్రియ(అవ్యయము)గురుల ననుదానితో నన్వయించి "కొలిచి" యనునది వాగ్గణపతుల ననుదానితో నన్వయించి సమాధానము చేసికొన్నఁ గొండ్రుగాక. సముచ్చితము గా దనవలసివచ్చును గదా!

(4) వీను—అయిఁ దని యర్థము. వీను + పది=వీఁబది యగును. వీను + పర్వము = వీస్పర్వము లగును గాని గసడదవాదేశము, నరళాదేశము, రాదు. అచ్చుప్రతులలోను నాదగ్గఱనున్న వ్రాతప్రతులలోను గూడ నేన్పర్వంబు లనియేయున్నది. ఆదిపర్వమునఁ బ్రథమాశ్వాసమున నలువదియేనవపద్యమును మాత్ర మిరువదిపొత్తములఁ జూచితిని. ఎల్లెడ నేన్పర్వంబు లనియేయున్నది. ఐదుపదు లనియు వాడుక యైయున్నది. శ్రీగిడుగు సీతాపతిరావు పంతులుగారును శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారును జెప్పుచుండు "మావిచారణలో ప్రాచీనగ్రంథములందు గసడదవాదేశము రావలసినచోట్ల నిత్యమైనట్లే కనబడినది. ప్రథమవిభక్తిని సంఖ్యార్థకశబ్దములయిందను తప్పక రావలసినట్లే తోచినది." అను నప్పకవీయనిమర్శనములోనివాక్య మరయుఁడు. శ్రీ ప్రభాకరశాస్త్రిగారివాదము నిదే యని వింటిని. వీరినిర్ణయము సరియైన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దియా? సంఖ్యావాచకములను వికల్పముగ నున్నట్లు గాంతుము. ఒంటికన్ను, ఇరుతిగ, ఐదుపదిచేయు, ఒంటిపాటు, ఇరుప్రక్క, ఇరుప్రొద్దు, ఇరుచక్కి, ముక్కంటి, ముత్తుము, ఇద్దుము, ఏడ్డుము, నీయెుదలగు సైఘంటుకపదములయు వ్యవహారపదములయు రూపములం దైక్యమున్నది. కావున నిందు ద్వైధ్యమే యని యనవలసివచ్చును, మఱియు, నీవిధానము నేరును జెప్పియుండలేదు. నన్నియకాలమున నట్టి నిత్యత్వ మందురా? ఆధారమేమి? నన్నియనుండి యెట్టిన వఱకు నట్లుండి పెద్దనాదులకు మాఱెనా? పదిగోటులు, ఒండసోట, ఇరుదెఱఁగులు, వేవణములు, అంతగాలము, పెద్దగాలము, ఎటవోయె, ఎదువోయె, వేసేతులు, ఇంతసలము, కొంతదడవు, ఇంతవట్టు, మున్నగు నదాహరణముల ప్రామాణ్యము సమ్యఙ్నిర్ధారితము లగునంతకును నిత్యత్వమునకు భంగమే. అనుద్దేశమగను గొన్నిశబ్దములు గసడదవాద్యములుగఁ బండితపామరులలో నుచ్చరితము లగుట సామాన్యము, కావునఁ, గేవలశాసనమాత్రాధారమునను లేఖకమాత్రాధారమునను నిర్ణయింపఁ జేము. సర్వత్ర ప్రయుక్తసామాన్యసంప్రదాయ మున్నచోఁ దెలియుదముగాక.

—అనుద్దిష్టగసడదవలు—

చలుపు—సలుపు, చాఁగు—సాఁగు, చొక్కు—సొక్కు, చూ—నూ, చుమా—సుమా, కిట్టు—గిట్టు, కుంట—గుంట, చోడు—సోడు, ఇత్యాదులు పండితపామరసామాన్యముగను వాడుకలోనున్నవి. చివ్వంగి—సివంగి, చిటి—సిరి, చాఱ—సార, చాములు—సాములు, కఁత—గంత, కడచు—గడచు, కడప—గడప, కదుము—గదుము, కనుక—గనుక, కా—గా, కొంకు—గొంకు, చంక—సంక, చద్ది—సద్ది, ఇత్యాదులు వ్యవహారమునను గలదు. కావున శాసనమాత్రమున నిర్ణయింప ననువుగాదు. ఇంకను నిట్టిద్వైరూప్యముల సంప్రదాయ మబ్రముగఁ గలదు. ఇఁక బరిశోధకులూరకుండవలసినదియా; సమన్వయపఱచి యొకశాసనమును జేయవచ్చునను టకే యింతవట్టు వ్రాసితిని. ఇఁక సీగసడదవాదేశమర్యాదఁ దెలిసికొందము.

—గసడదవాదేశము—

క. పొసఁగంబల్కెడుచోఁ బ్రొ, ల్పెసఁగిన ప్రథమాంతములపయిం గదిసి కడఁక్
బనగు కచట తవలమును, గసడదవ ల్దోఁచి నిల్చుఁ గవిజనమిత్రా—61

ఆంధ్రభాషాభూ—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉ. సుతుఁడు గడు వేగమున, సుతుఁడునని యె, సుతుఁడు డక్కరితోడ, సుతుండు దండ్రికి, సుతుఁడు వుట్టె.

వైయుదాహరణములఁ బట్టియు లక్షణముఁ బట్టియుఁ బ్రథమాభక్తి కంటెఁ బరమయిన కచటతపలకు 'గసడదవ' లగునని తెలియుదుము. అయినను దత్సమపదములకుఁ బరములయిన యాచ్చికములగు కచటతపలకే యీవిధానమేమో యనుతలఁ పుదాహరణములవలనఁ బుట్టుచున్నది. కాని, వాఙ్మయమునఁ దద్విరుద్ధముగ నున్నది. శ్రీవాలింపఁగ, వీరులుసూచి, ఇట్లుధపంబు, ఎట్టుసూచి, ఎందుపోయెదు, ఇందువ్రత్యక్షమై, మున్నగు ప్రాచీన ప్రయోగములున్నవి. ఈప్రయోగము లపశబ్దములని భావించి బ్ర! శ్రీ కవిరాజు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు దిద్దఁబూనిరి. అశ్రుతముగ నన్నింటిని దవముక్కుసూటిగ దిద్దఁదలఁచిన వేని నెట్లు సేయరాదు? పాతపదిశీలనమేనియు లక్షణాంతరమేనియుఁ బ్రమాణముగఁ గైకొనక సంస్కారక్రియలలోఁ బ్రవేశించుట పరమసాహసము. వారియెల్లవిమర్శనము హేయము (త్యాజ్యము) నాఁదగున్నది.

ఇఁక నేటివిమర్శకులవాక్యము లరయుదమన్నఁ బూర్వ మెందును గసడదవాదేశము నిత్యముగ నున్నట్లు తెలియఁబడుచున్న దని యనుటఁ జాతుము. లక్షణాంతరము లేవైనఁ జెప్పనాయని ప్రశ్నించుకొందము.

క. రుచిరముగఁ బలుకు (బిలుచు) చోటను
బ్రచురంబుగఁ బ్రథమపాఁతఁ బడియుండెడునన
*క్కచటతపంబులపట్లను
బచరించుం గసడదవలు పరిపాటిమెయిన్—కావ్యాలంకారచూడామణి.

ఉ. విశ్వవిభుఁడు గడిఁది, వీరుండు సతురుండు, చతురుండు డక్కు, చొక్కులాఁడు దత్త్వవిదుఁడు, తత్త్వవిదుఁడు వరవిదారణశీలుండు.

లక్షణాంతరముం బట్టియుఁ బ్రథమకంటెఁ బరమైన కచటతప లవెట్టివై నను గసడదవ లగు ననునియతవిధిఁ గాంతుము. దీనికిఁ దోడుగ వాఙ్మయము నను సుదృఢ ప్రయోగము లున్నవి. శ్రీవాలింపఁగ, వేవణములు, మున్నగునవి. వేవణము లనుప్రయోగము సాధింప 'వే' శబ్దమునఁ బ్రథమాత్వమును గల్పింపవలయును. ఈచిక్కు నెఱింగియే కాకుసంబోధనావ్యయకర్మధారయముల వచ్చు నని ముద్దరాజు రామన్న చెప్పవలసివచ్చెను. కాని నిత్యము

* వ్రాతపుస్తకమున నున్నట్లు వ్రాసితిని.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గా దని కూచిమంచి తిమ్మకవి నిరూపించెను. చేనఱచి యని నన్నయ ప్రయోగము గలదు. కావ్యాలంకార చూడామణి ప్రయోగము తత్సమమునకుఁ దత్సమము పరముగాఁగ "శ్రీవాలింపఁగ" నన్నట్లు గనడదవాదేశమును జూపియున్నాఁడు. ఇట్టియంతఃపరిశీలనమునఁ జే యహోబలపతి వివిధమతములఁ దన వ్యాఖ్యానమునఁ జూపెను.

—(మతభేదములు)—

(1) ప్రథమావిభక్తికంబెఁ బరమైనకచటతప లవెట్టివైనను గనడదవలగును. (ప్రాచీన మతమని యందఱును సమ్మతించిరి. ప్రాచీనమతము గాదనుటకు (ఆంధ్రశబ్దచింతామణ్యాధర్వణాదులుతప్ప) లక్షణములును లేవు) నేను, తానులును లేవు) (2) వికృతిశబ్దముకంబెఁ బరములయిన సాంస్కృతికకచటతపలకు గనడదవలు గావు. (3) గనడదవాస్యుఃప్రథమామాత్రాదాత్మాస్తదోర్వైవైతే- వ్యా॥ప్రథమామాత్రాదిత్యత్రయథాకథంచిత్ప్రథమాతుల్యానామపిగ్రహణమ్. మాత్రశబ్దఃకార్త్స్న్యార్థకఃఽ...అత్రయథాకథంచిత్, ప్రథమాతుల్యత్వేడుబంతత్వం, ప్రథమాసామానాధికరణ్యంచ, ప్రయోజకమ్ అప్పుడు నని యెఱ, ఇప్పుడు దావచ్చెఱ, ఇత్యాదీనామధికరణార్థత్వేఽపి, సర్వస్య స్త్రీనమస్య సులోపఃఽ, ఇతిసులోపే ప్రథమాసమత్వమస్తం, అవ్యయాదాప్సుపఃఽ (పాణినీయమ్) ఇతిసూత్రం సర్వత్రోత్సర్గతస్సుఃప్రవర్తతే ఇతిసిద్ధాంతం చానుసృత్య సర్వస్య స్త్రీనమస్య చ సులోపఃఽ ఇత్యనుత్రి॥ అహోబలపతి.

(4) మాత్రశబ్దము కేవలార్థము. ఆబ్ధికశబ్దములకంబెఁ (ప్రథను) పదము లగునాబ్ధికపురుషములకే గనడదవ లాదేశము లగును. మొదలుగ, వాసిగ, ఇత్యాదు లుదాహరణములు. బ్ర.శ్రీ.పా. రామశాస్త్రిగారు.

(5) నవికృతిశబ్దా త్పరతఃసంస్కృతికానాం భవంతి గనడదవాఃవ్యా॥ వికృతిశబ్దాత్, సంస్కృతసమవ్యతిరిక్తశబ్దాత్ పరతఃసాంస్కృతికానాం సంస్కృతశబ్దాదిగతానాం, పరుషాణాం, గనడదవా నస్యుఃఽ, దొరకరుణించె, సిరిచంచలము,...ఇత్యాద్యుదాహరణమ్. సంస్కృతసమాత్పర(త)స్సాంస్కృతికానాంతు భవంత్యేవ. రాముఁడు—గరుణించెఱ, ఇత్యాది సంస్కృతసమాత్పరస్య శుద్ధాంధ్రస్య తు తత్ప్రాప్తిఃనిర్వివాదమేవ. సత్యమువచ్చె—ఇత్యాది, అహోబలపతి. (6) పరుషావ స్వరూపేణ ప్రథమాంతోపరిస్థితాఃఽ కాకాసంబోధనే చాపి హ్యవ్యయే కర్మధారయే। అచేతనార్థకే శబ్దే ఇతిశృంగారభూ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

షణఃఁ(దీనివ్యాఖ్యానము (సీతారామకవి కృతము) సరిగలేదు.) అహఁోబలవం డితీయముననిట్లుగలదు. సంస్కృతాసంస్కృతసాధారణ్యేన అర్థవిశేషే వికల్పఃఁ, ఉక్తఃఁ ఉ. కొనియాడనవు నె తావసముఁదార, కొనియాడనవు నె చావసముఁ దార, రామూ కొనియాడెద, రామూ గొనియాడెద, రామ తమూలనీల, రామ దమూలనీల, రామ చిరంతన, రామ సిరంతన, భీకుండనైన కర్కశుని—భీతుం డనైన గర్కశుని, పదభక్తిపటుపు, పదభక్తివటుపు—

(7) కేచిదాద్యస్య పో వ స్యాత్=పకారమునకువకార మగును.

(8) నచస్రాసే=స్రాసమునఁగాదు.

(9) యతౌతువా=యతియందు వికల్పము.

(10) కేచిద్ద్వయో ర్వికల్పత్వమ్=రెంటనికల్పము.

(11) యతౌ సర్వ త్ర కేచన=యతియం దెల్లయెడ నగును. యతియఁదే వచ్చుననియు, నంతటవచ్చుననియు నందురు

(12) వికృతాఃఁ పరుషాశ్చ స్యుఃఁ స్యుఃఁ తే ఆద్యవదాదిగాఃఁ
నూగసడడాఃఁ సేఽపి కరుషాఃఁ ప్రథమూహితాత్.

(13) స్యుర్భిన్నా వేవ తస్తాత్ తే వినాద్వంద్వం హరేర్మతే- అధర్వ—

(14) కొన్నియెడలఁ దెనుఁగులమీఁది సాంస్కృతిక కతపలకు గదవలు గానంబడియెడి—(ప్రానంబుల నని యర్థము.) వీర్గోపించిన—ఉ. హరి వం ర ఆశ్వా. ఇట్లుదపంపు, నిర్వ శి ఆ. వేవణములు విజ్ఞా. ప్రా. కాం.

(15) కొన్నియెడల ద్వంద్వంబునం బదంబుమీఁది చతపలకు సదవలు గానంబడపు ఉ. అందచందములు, అని శి ఆ అప్పాచెల్లెండ్రు- నిర్వ శి ఆ. కండతుండెములు, రామూ, ౧. రాకపోకలు, ౧౦ స్కం. (ప్రౌఢవ్యాకరణము)

(బాలవ్యాకరణ ప్రౌఢ వ్యాకరణముల విషయము చింతామణ్యాధర్వణ ములవిషయమే యైనను సప్రయోగముగ లక్షణములఁ జూపిన క్రొత్తదనము ప్రౌఢ వ్యాకరణమున నుంట గ్రహించితిమి. ఇఁక మిగిలినవ్యాకరణము లన్నియు వెనుకతాళము వైచుననియుఁ గుటుంబభరవహనక్షమము లగుననియు నగుట విడిచితిని. కాని "ఆంధ్ర భాషానుశాసన మను సూర్యనారాయణీయవ్యాకరణ ము తనస్వత్వముతో నున్నది. నూత్నగ్రంథ మగుటను సమకాలీన మైన దగు టను భిన్నాభిప్రాయపరంపరాధిష్ఠిత మగుచున్నను దదభిప్రాయములు విమర్శ నాపాత్రము లనువిషయమున నేమను బ్రతికూలురుకారు. దీనిపై వజ్రాయుధవి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మర్శనము వెగటుగను నద్విపుర్శకమవ్యముగను నున్న దని పండితలోకమె ఱింగియే యున్నది. ఈవిషయమును విడిచి ప్రకృతమునకు వత్తును)

(16) ప్రథమమీఁద ఆచ్ఛికపరుషములకుఁ గనడదవలు బహుళముగా నగును. ఉ రాముఁడుగదలె—రాముఁడుకదలె, ఇత్యాదులు. బహుళమను టచేఁ గళ లయిన కొన్నిక్రియాపదముల మీఁదను అవ్యయముల మీఁదను ఉన్నయాచ్ఛికపరుషములకుఁ గూడ నీకార్యము వైకల్పికముగ నగు ననితెలి యునది. ఉ వత్తురుపోడురు, వత్తురుపోడురు, లేదుదలఁక, లేదుతలఁప, ఆహా పుట్టింపదె, ఆహా పుట్టింపదె; ఇత్యాదులు—

(17) ప్రథమమీఁది తన్నుపరుషములకు గనడదవలు రావు.

(18) ఏవార్థకక్త్వార్థకసంబోధనాంతాదులమీఁది యేపరుషములకును గనడదవలురావు.

ఉ. తానకడంకన్, ఎక్కిడిన్, చొచ్చితగన్, తల్లీకృపచేసి, దాఁచ నేలాకనకాంగి, రమ్మాచూతము, అదిగో కానఁబడియె, నిత్యాది బహుప్రయో గములందు ప్రాసస్థానముల నీయాదేశము కనఁబడదు. (బ్ర. శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు.)

బ్ర. శ్రీ వావిలికొలను సుబ్బారావుపంతులుగారును నీసందర్భమునఁ బరిశ్రమముసేసి యొకపథకమును జూపిరి. ఉక్తప్రాయ మగుట విడిచితిని. ఇన్నిమతభేదము లున్నవి, చేస్తే చేయ్, మానితే మానే యనుసుకరమత మవ లంబింతమా; కాక యొకఁడు ప్రమాణ మని కైకొందమా; పైమతములలోనుపాదేయమేది, అరయుదము.

(1) ప్రాచీనమత మది కాదనలేము. కాని సంఖ్యావాచకములపైఁ గూడ నాదేశనిత్యత్వమును సమ్మతింపలేము వాఙ్మయమునఁ బ్రాసస్థానమున వచ్చిన ప్రయోగములు లభింపకున్నను గొన్నివ్యవహారపదములఁ బట్టియుఁ బ్రాచీనపత్రసమవలోకనముఁ బట్టియు సంఖ్యావాచకవాదము నిల్వ దేమొ; 'చౌపద, మని ఛందశ్శాస్త్రమున నభ్యస్తమగు నీపదమున (భీమకవికాలమునకు) నాదేశము లేదు. ఉంఛు "చౌపద"మగును. ఒండుగడ, ఒంటినడట, ఎంతగుమతులు, మొదలగునవి కర్మధారయసమాసమున కుదాహరణముగఁ దిమ్మకవి చూపియున్నాఁడు. కాని యది యు నిత్యము గాదు. ఇట్టియాదేశము లుండుచో వ్యవహారమునను గానవచ్చెడిని. నిత్యముగ నున్నట్లు గానము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బ్ర శ్రీ సీతాపతిరావుపంతులుగారు చూపిన యుదాహరణములలోను వైవిధ్యములున్నను సమాసపదములఁ జూపియుంటఁ గర్మధారయాదికల్పనాదికమునఁ జేరు నని చెప్పఁదగును అయినను దద్విషయవిపులవిమర్శనము ననంతరము సమాలోచించుట లెస్స.

(2) వీరల్లోపించిన, ఇట్లుదవంబు, మున్నగు ప్రయోగములును, లక్షణాంతరములును, చొక్కులాఁడు దక్షవిదుఁ డనుప్రయోగమును, శాసనభాషాసంప్రదాయమును, సాంస్కృతికముల కాదేశమును జెప్పుచున్నది.

(3) చాలమంది సమ్మతించిరి. కానిపూర్వపరముల నాచ్చికము లుండఁదగునని కొందఱుమతము.

(4) వ్యాఖ్యాననిషయమునఁ గొంతభాగము గ్రంథనిజాభిప్రాయమై యున్నది. (5) పెంపువరీక్షింపమె, వేవణములు, బాధకములే యగుచున్నవి.

(6) ముద్దరాజు రామన్న మున్నగువా రంగీకరించిరి సమాసాంతర్గత కార్యములఁ బేర్కొనుచుఁ గొంతపరిశోధనమును జెల్పుచున్నారు. అహోబలపతి, అథర్వణుఁడు, మున్నగులాక్షణికులు సమ్మతించిరి ఎంతగుమతులు, ఒండుగడ, ఇత్యాదు లుదాహరణములు.

(7) నుండి (11), ఈమతములు కాకదంతపరీక్షలోనివి. యతియంసవచ్చునని యేసంప్రదాయముఁ బట్టిచెప్పిరి; ఇట్లుచెప్పుచో ముక్తకొకశాస్త్రము వుట్టును. ఇసుదంతప్రథమలపై వచ్చినకచతలకు గసదలగును. అనియుఁ జెప్పవచ్చును. (12-14) ఉక్తప్రాయములే యగును. (15) వివాదము లేదు. (16) ఆచ్చికత్వము విశేషము. (17) (2) అధిక్షిప్తప్రాయ మగుచున్నది.

(18) చింతామణిమయూఖములో బండితులు వాదించిరి. ఏనవిద్వత్ అని సరిచేసికొనిరి ఈమతమును గొందఱు నిందించిరి. లక్షణాంతరములును నహోబలపతియుఁ గావ్యాలంకారచూడామణియు (పాఠాంతరపక్షమున) సంబోధనమున నాదేశమును సమ్మతింప నిషేధించువా రేరును లేరు.

మతభేదము లెన్నియైన ననుసరణీయవిషయమున నందఱకును సంశయముగనే యున్నది. కావున సమాధానమునకై యత్నింతము.

—సమాధానము—

పూర్వమునుండియు గసడదవల యాచార మెట్లున్నది; శాసనములె

ట్లున్నవి; వీనిఁ దడవి వినిర్ణయమునకు వత్తముగాక. చింతామణ్యభర్వణకారిక లను దటస్థముగనుంచి విమర్శింతును.

ప్రథమ: భక్తికంటెఁ బరములయిన కచటతపలు గనడదవ లగునను సూత్రమర్యాదయే యాంధ్రభాషాభూషణమునను గావ్యాలంకారచూడామణిని మున్నగువానిను దృష్ట మగుచున్నది. నిత్యమా వికల్పమా యని నిర్ణయముగఁ జెప్పలేదు ఆచ్ఛికములా యితరములా యని సందేహించుటయు లేదు. ఉదాహరణములలోనొకనంప్రదాయముసిద్ధమగుచున్నది "చేసఆచికొంచు"నని నన్నయప్రయోగమును "నిట్లుదపు"బను తిక్కనప్రయోగమును "వీనణము"లను కేతనప్రయోగమును 'నిందుప్రత్యక్షమయి, రాజాశ్రయుణ్ణుద్రిభువన, పాపు బుధమకు, బాడుసోటు,' మున్నగు యుద్ధమల్లకానప్రయోగములును-వీరల్లోపించిన, పెంపువరీక్షింపమె, మున్నగు నప్పకవిపూర్వప్రయోగములును నరయఁగఁ బ్రథమావిభక్తికంటెఁ బరములయిన కచటతప లవెట్టివయినను గనడదవ లగుననునసూత్రమే బలపడుచున్నది. కాని నిత్యమా యనుసందేహము తీఱదు. లక్షణములలో నిత్య మని కాని వికల్ప మని కాని చెప్పలేదు. నేనుఁ దాను ననుశబ్దములను వేఱుసేయలేదు. వీనినిదపడిగియెద నని తిక్కన్నగారి ప్రయోగమును గలదు 'ఏ' యనవలయు నని యనునది నిరాకరము. పాఠాంతరములఁ జూడక దిద్దుట కొంత సాహసమే. ఇట్లుదపఁబు, ఇట్లుదబాబు, అని చింతామణిసయూఖములో బ్రహ్మశ్రీ వేంకటరాయశాస్త్రిగారు దిద్దిరి. ఇప్పుడు కవిరాజుగారు భక్తిదపంబనుచున్నవారు. అక్షరమభాషాసంప్రదాయావలోకన మనర్థకము గాదా; ప్రయోగవైవిధ్య మున్నను నాంధ్రశబ్దచింతామణి యట్లు సూత్రింపలేదు; అందే సమాధానము గలదా?

సూ. గనడదవా స్వ్యుః ప్రథమాయాస్త్రా దాత్తాస్తదో ర్వైవై తే- ఈసూత్రము వచ్చినసందర్భము నిత్యవిధానములోనిది కాదు మఱియు నిత్య మని చెప్పఁదలంచుచో నిత్యశబ్దము ప్రయోగించుట యాచార మయ్యెను. గనడదవాదేశము నిత్య మని చెప్పఁదు. పాఠక్రమమును భిన్నముగ నున్నది. బాలసరస్వత్యహోబలవతిసింహులపాఠ మొకతెఱంగును నప్పకవిపాఠము వేఱొకతెఱంగును నై యున్నది. అయినను దత్సంధిప్రకరణమున నియ్యది వికల్పస్థానమున నున్నది. వికల్ప మనియుఁ జెప్పలేదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అల్లసాని పెద్దనార్యుని మనుచరిత్రము.

పేరుమళ్ల అచ్యుతరామ్మగారు, ఎం ఏ, రాజమహేంద్రవరము.

మనోరమకథను మనుచరిత్రకథానంవిధానమునఁ జక్కఁగా నిముడ్పలే దని యు, మాతృకయం దున్న దానినిఁ గొంతమార్చి నీతిబాహ్యముగఁ బెద్దన చేసినాఁ డనియు శ్రీశాస్త్రిగారియభిప్రాయము.

మాతృకయందు మనోరమ తననెచ్చెలులను గోగవిముక్తలఁగఁ జేయు మని స్వరోచిని వివాహమునకు ముందుగానే తండ్రిసమక్షమున నడిగినది. పెద్దనార్యునిగ్రంథమం దామెపాణిగ్రహణానంతరమునఁ బతితో నేకాంతముగా నున్ననమయమునఁ దననాథుని వేఁడుకొనినట్లున్నది. వివాహమునకుఁ బూర్వ మున నున్నదానిని వివాహానంతరమున గర్భాధానపుగదియొద్దకు మార్చుట కేవల మనౌచిత్య మనియు నీతిబాహ్య మనియు నింకేమేమొ వచింపరానంత దూష్యముగ శ్రీశాస్త్రిగారు భావించినారు. తం. పెదమాళ్ళయ్యగారీమార్పు సరసముగాను, నుచితముగాను నున్న దని యభిప్రాయపడినారు. కావున విమర్శనవిశారదు లగు నిర్వురుమహాపండితు లీవిషయమున భిన్నాభిప్రాయు లైయున్నారు ఔచిత్యానౌచిత్యనిర్ణయములలో ముఖ్యముగా "లోకో భిన్నరుచిః" యను న్యాయము ప్రాయశః అంగీకరింపవలసియున్నది. మనోరమ తనవివాహమునకుఁ బూర్వము తండ్రిసమక్షమున నొకమరుఁగా నడుగుట యుచితమా? లేక వివాహానంతరము సతీసతు లేకశయ్యాగతులయి యున్న ప్పు డేకాంతముగా వేఁడుకొనుట యుచితమా? ఇది దాంపత్యధర్మనిర్ణయసమస్య. వివాహమునకుఁ బూర్వ మామె కన్య. వివాహానంతర మామె నవోఢ యగును కన్యాదశలో నుండఁగాఁ గాఁగలభర్తను మరుఁగాఁ గాని వేఁడుకోలుగాఁ గాని యాచించుట న్యాయమా? నవోఢాదశయం దుండి యగ్నిసాక్షికముగఁ బాణిగ్రహణము చేసికొనిన భర్తను బతిమాలుట న్యాయ మా? చెలికత్తెల దుర్దశ తోలఁగించుట వివాహమున కొకమరుఁగ నిర్ణయించి కన్య వరుని బరిణయము చేసికొనుట యుచితమా? లేక వివాహ మయినతరు వాత నెయ్యమున భర్తను దద్వారమఁ గోరుట యుచితమా? ఏది ముఖ్యముగా భీరుత్వమునుఁ గన్యాసౌశీల్యము నెక్కువగఁ బ్రతిపాదించుచున్నది? ఈప్రణయ సుకుమారవిషయమును శ్రీశాస్త్రిగారు రసికత యెఱుఁగని మానిసివలెఁ గర్కశ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కథణభాషణముల విమర్శించిరి. నూతనదంపతు లిరువురు నేకాంతశయ్యను సమావిష్టులైనపుడు పత్ని భర్తతో ముచ్చటింపఁగూడ దనియు నట్లుముచ్చటించుట వెలయాలివర్తన మనియు శ్రీశాస్త్రిగారి మతము గర్భాధానకాలమున మనోరమ తనచెలికత్తెలవిషయమై లోఁ గుందుచున్న దుఃఖమును వాఁటనికిఁ దెల్పి దుఃఖమును నివారింపనియెడలఁ దనకు సౌఖ్య మెట్లుండు నని స్వరోచికడఁ దలపోసికొనెను. ఇట్లు చెప్పుట అంకులాఁడితనమును సూచించుచున్న దని శ్రీశాస్త్రిగారు నిందించిరి. మనోరమ చెప్పినమాటలలో "నాకెక్కడి సౌఖ్యము" అని యున్నది ఇక్కడ "సౌఖ్యము" అనుమాటకు "సురతసౌఖ్యము" అని యొకవిపరీతార్థమును జేసికొని శ్రీశాస్త్రిగారు భ్రమపడినా రని తోఁచుచున్నది. మనోరమ స్వరుచిని వివాహముచేసికొనుట కేవలము మదనకేళిసౌఖ్యముకొఱకేనా? ఇం కేమయిన సితరసౌఖ్యముల కొఱకా? ప్రపంచములో స్త్రీలును పురుషులును పరస్పరము వివాహమాడుట "మాధ్యేంద్రియసుఖము కొఱకేనా?" (ఇది శ్రీశాస్త్రిగారివాక్యమే!) శ్రీశాస్త్రిగారి వ్రాతలఁబట్టి వారి యభిప్రాయ మదియే యని నిర్ణయింపవలసివచ్చినది. గృహస్థధర్మముల గుఱించి యిట్లశ్లీలముగ నాలోచించుట శ్రీశాస్త్రిగారి కెంతమాత్రముఁ దగిన దికాదు.

ఇంతవఱకు శ్రీశాస్త్రిగా రీగ్రంథమందలి రసమును గుఱించియు నీతిని గుఱించియు వ్రాసిన విమర్శనమును యథార్థముగను సహేతుకముగను ఖండన మండనరూపముగఁ బ్రత్యుత్తర మొసంగితిని. ఇంకసామాన్యజ్ఞానము గలయస్మదాదులకు మనుచరిత్రమునందలి రసవిశేషముల గుఱించియు, నీతిప్రాభవమును గుఱించియు నెట్టియభిప్రాయము లున్నవో యెంచిచూతము. సామాన్యముగ నాంధ్రుఁడు యువకుఁడైనను వృద్ధుఁడైనను మనుచరిత్రమును జదువుట కేల యభిలషించును?

ఆగ్రంథమం దేవిషయ మాతనినునోదృష్టి నాకర్షించును? నేనెఱింగిన యంతమట్టుకు మనుచరిత్రను జదివినవా రందఱు సామాన్యముగ వరూథినీ ప్రవరాఖ్యుల యుపాఖ్యానమును గుఱించియే యెక్కువ యభిమానముఁ గనఁ బఱచుచుండిరి. మొదటిమూఁడాశ్వాసములు ముగిసినతరువాత పైకథనంతను గ్వాచిత్తముగఁ జూచినవా రే మెండు. ఇట్లేకదేశముగాఁ జదువుటకుఁ గారణ మేమి? నిజమో యబద్ధమో గాని సామాన్యజనుల నమ్మకము, ఈకథయందలి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సార మంతయు వరూథినీప్రవరుల యుపాఖ్యానమునందే యున్నదనియుఁ దక్కిన భాగ మంతయు, రసోత్సేకము గలుగఁజేయలేని పల్లీబంధ మనియుఁ బెద్దనార్యుఁడు తనలోకోత్తరకావ్యప్రజ్ఞ నంతయు నీయుపాఖ్యానమునందే చూపించెనని యు వారినమ్మకము. కావునఁ బెద్దనార్యుని కావ్యప్రతిష్ఠ యీయుపాఖ్యానమున నిలిచియున్నది. ఈభాగము రసమునందును నీతియందును జెడినయెడలఁ బెద్దనార్యుఁడు తలయెత్తుటకు వీలెయవకాశముండదు.

ఈయుపాఖ్యానమునందు ముఖ్యముగ శృంగారరసము ప్రకటితము. నీతియుఁ దత్సంబంధికమె. ఈకథను రెండుదృశ్యములుగా వేఱుపఱుపవచ్చును; మొదటిది వరూథినీప్రవరులదృశ్యము; రెండవది వరూథినీమాయాప్రవరుల దృశ్యము. రెండుదృశ్యములునొకసూత్రమునఁ జేయనుస్యూతములై, పైకి భిన్న ప్రకృతుల గోచరింపుచున్నను, నిజముగా మొదటిదృశ్యముయొక్క ఫలితమే రెండవది యని నిశ్చయింపవచ్చును.

మొదటిదృశ్యమునఁ బ్రవరుఁడు శ్రోత్రియబ్రాహ్మణుఁడు, కొండొకకారణవశమున వరూథిని యనునప్సరసకంటఁ బడెను. ఆదివ్యవేశ్యాంగన యాయందమైన బ్రాహ్మణకుమారునిఁ జూచి మోహించి తనతోఁ గ్రీడానక్తుఁడుగానుండుమని పరిపరివిధములఁ బ్రార్థించెను. ఏకపత్నీవ్రతుం డగునాబ్రాహ్మణుఁ డందుల కియ్యకొనక తుదకు నగ్నిదేవుని సాహాయ్యమున నామెనుండి తప్పించుకొని యింటికిఁ జేరెను.

రెండవదృశ్యమున నీకామాంధురా లగువరూథినిని నామెచేఁ బూర్వము నిరాకరింపఁబడిన యొకగంధర్వుఁడు ప్రవరవేషమునఁ జేరి యామెకోరికఁ దీర్చి తానును సంతృప్తుఁడయ్యెను.

కాఁబట్టి యీకథయందు శృంగారరసప్రవాహమును నీతిప్రతీరము నవినాభావసంబంధమున నన్యోన్యము ననుసంధించియే యున్నవి. ఇచ్చట శృంగారరసము నీత్యుద్బోధకమా కేక దుర్నీతిబోధకమా ? అనుప్రశ్నకు నిజప్రవరునికథను మాయాప్రవరునికథను మనము తారతమ్యముగఁ బరీక్షించినఁ దెల్లమగును. నిజప్రవరునికథ నీత్యుద్బోధక మని, యొక్కబ్రహ్మయ్యశాస్త్రిగారు తప్పఁ బ్రపంచ మంతయు నంగీకరించియే యున్నది. మాయాప్రవరునిచరిత్ర మెంతవఱకు నీతిబోధకమో నిర్ణయింపవలసియున్నది. మఱియునుఁ బెద్ద

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నార్యుఁ డిరెండుదృశ్యములలో దేనియందుఁ దనయభిమానము నెక్కువగఁజూపించెనో యదియు గుతితింపఁదగినదే !

వరూథినీనిజప్రవరులకథను సుమారు రెండున్నరయాశ్వాసములకుఁ బెంచి సుమారు నూటయిరువదిగద్యపద్యములకు విస్తరించెను. వరూథినీమాయాప్రవరులచరిత్రను సుమారేఁబదిపద్యములలో సంక్షేపముగ రుగించెను. గ్రంథవిస్తర మొకయభిమానసూచక మైన యెడలఁ బెద్దనార్యుఁడు నిజప్రవరుని వృత్తాంతమందే తనయప్రతిభానవిజృంభణశక్తియు నిరతిశయశీలప్రతిష్ఠాపక రక్తియుఁ జూపింపఁదలఁచె ననియూహింపవచ్చును.

దివ్యవారాంగన యాసుందరగాత్రుఁడగుశ్రోత్రియునిఁ జూచినవెంటనే మదనార్తయై కొంచెము సేపు భావగర్భితముగా భాషించి యాతనివంకఁ బ్రత్యనురక్తిపొడచూపమిఁ దనమనోభావ మంతయు వెడలఁగ్రక్కైను. "నిక్షముదాపనేల....." అయిన నాశిష్టాచారసంపన్నుఁ డనేకవిధముల నామెబుద్ధి మరల్ప బోధించెను గాని యంతకంతకు నామెయందు మదనానల మగ్గలమై కామోద్రేకమున నామె యాతనిం బైకొనననుంకించి బలాత్కారముగఁ గాఁగిలించెను. అప్పు డాభూసురుఁ డోరమో మిడి కరాంగుళాగ్రసూత్రమున నామె భుజముల నంటి యామెను ద్రోసివేసెను. అట్లైననామె యించుకైనను జంకక దీనస్వరమున నేడ్చుచుఁ గారుణ్యముఁ జూపు మని యనేకవిధముల బతిమాలెను. తుద కామెయున్మత్తప్రలాపచేష్టల సహింపనేరక హవ్యవాహుని వేఁడి యాదేవునిసహాయమునఁ బ్రవరుఁ డిల్లుచేరెను. ఈదృశ్య మంతయు బహురసవంతముగ వర్ణింపఁబడినది. ప్రవరుఁడు తొలుతఁ జెప్పినమాటలు నిలుపుకొనెను. "బ్రాహ్మణుఁ డింద్రియవశగతి జిహ్మాచరణైకనిపుణచిత్తజనిశితాజిహ్మగములపాలై చెడు బ్రహ్మానందాదిరాజ్యపదవీచ్యుతుఁ డై" కాపునఁ బ్రవరుఁడు తనబ్రహ్మాధిపత్యము నిర్వ్యాజవైదికకర్మపరాక్రమమున నిలుపుకొనఁగలిగెను.

వరూథినిమాత్రము చెఱకువిలుకానికఱకుటమ్ములఁ దూలి విరహార్తయై యున్మాదినివోలె దుఃఖాబ్ధిలోఁ బొరలుచుండెను. బ్రహ్మానందభరితుఁ డగుప్రవరుఁడు శాంతచిత్తుఁడై స్వగృహమున వసలుచుండెను. ఇంక నాకామకురాలి యవస్థ నెట్లు పాపవలసియున్నది. ఆమె ప్రవరునికొఱ కేడ్చుచుఁ జావవలసినదేనా ? ప్రవరుఁ డామెతోడ సంగతియైనర్చుట యసంభావ్యముగదా ! ముల్లోకములు కల్లోలమున మునిఁగినను నానిర్మలుఁ డగుబ్రాహ్మణుఁ డియ్యకొ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నఁడు. కావున నావిరహిణి యగువరూథినికి గత్యంతరముఁ జూపవలసియున్నది. ఆమెయైంద్రియికభోగయుత కాముకత్వమున కనుగుణసాఫల్యము కలుగఁజేయ వలెను. అట్టిసాఫల్యము మాయాప్రవరునిమూలమునఁ జేకూరినది. ఇంద్రియ భోగపరాయణురాలికి నింద్రియైకసుఖవ్యాపారపరగుండేతగినవాఁడు. ఇదియే కావ్యన్యాయము (Poetic Justice) కాఁబట్టి వరూథినీప్రవరులకథ నీత్యు ద్బోధకము, వరూథినీమాయాప్రవరులకథ యవినీతినిరోధకము. నీతిప్రబోధము నవినీతినిరోధము నీరెంటను గావ్యేందిరయొక్క ధర్మైకచరణమునందలి యాకృతిద్వయమే !

కథాఫలితము నీతిదాయకము కావచ్చును. గాని యందలినంభోగాదివర్ణనలు నీతిదాయకములా? యని ప్రశ్నింపవచ్చును. రత్యుపరతివర్ణనలు యువకులమనములలో సురతేచ్ఛను గలుగఁజేయవచ్చునను నంశము న్యాయమైనదే, గాని, యీదుర్గతి యొక్క పెద్దనార్యునకే పట్టలేదు. ఆకాలపు పెద్ద కవీశ్వరులందఱు కొద్దిగనో గొప్పగనో యీదుష్టవర్ణనలు చేసినవారే? కృష్ణదేవరాయలు రామరాజభూషణుఁడు సూరనార్యుఁడు ధూర్జటి కుమారధూర్జటి మున్నగువారు నంభోగవర్ణనము చేసినవారే. వీరిగ్రంథములను బహిష్కరించినయెడల నాంధ్రవాఙ్మయములోని మేలైనరత్నముల నిరసించి గులకరాళ్లను దాఁచుకొనినట్లగు. ఆనాఁటికవులే కాదు, తత్పూర్వపువారును గూడఁ గొంతమంది నంభోగవర్ణనము చేయుటకు జంకలేదు. పండ్రెండవశతాబ్దపు కవిగ్రామణి యగు నన్నెచోడుఁడు తన "కుమారసంభవము"లో పార్వతీపరమేశ్వర నంభోగము వర్ణించినాఁడు. ఇంతకంటె నెక్కువ నిదర్శనము కావలెనా? కాఁబట్టి గీర్వాణ కావ్యసంప్రదాయములంబట్టి యీదృగ్విధములగువర్ణనలుకవినమయములుగాఁ బరిగణింపఁబడినవి. ఇట్టినందర్భములోఁ బెద్దనార్యు నొక్కనినే దూఱుట న్యాయమా? ఆతనిగ్రంథము త్యజించుట లాభకరమా? ఈనాఁటి కావ్యరుచిని బట్టి మఱొకయుపాయము నాలోచింపవలెను. ఆంగ్లేయవాఙ్మయములో షేక్స్పియరువంటి మహాకవియు నీచశృంగారవర్ణనలకుఁ బాలువడినాఁడు. అతనిసమకాలీనులసంగతి చెప్పనే యవసరములేదు. వారు బాత్తిగాఁ బచ్చిశృంగారమే వర్ణించిరి. కాని యీనాఁటికవులందఱు నాంగ్లవాఙ్మయచరిత్రములో సారస్వత కిరీటధారులు. వారి గ్రంథములయందు తప్ప నితరత్ర యాంగ్లేయకవితారసమున కింపైనరుచి లేదు. ఆకారణమున నిటీవల నాంగ్లేయపండితులు నీచశృం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గారరసవర్ణనాదికభాగములను నిలోపింపఁజేసి మిగిలిన రసభాగములనే సామాన్యజనావళికిఁ బఠనీయగ్రంథములుగా ముద్రింపించుచున్నారు. ఈవిధముగ ముద్రితములైన గ్రంథములకు (Bowdlerised editions) "బౌడ్లరైజసుసంపాదకీయము"లని పేరు. ఆవిధముగ మనయాంధ్రప్రబంధములను గూడఁ బరిశోధించి యువతీయువకతనార్హములుగఁ జేయవలసియున్నది. ఈపనిని బ్రహ్మశ్రీ బ్రహ్మయ్యశాస్త్రిగారు మున్నగువారు పూనుకొనిన నాంధ్రలోకమునకు శాశ్వతముగ మేలొనర్చినవారగుదురు.

iii పాత్రపోషణము.

నీతిరసవిచారణమం దెట్టివిమర్శనదోషములు శ్రీశాస్త్రులువారు చేసిరో పాత్రౌచిత్యవిచారణమందు నట్టిదోషములే వారు కావించిరి. అందులకుఁ గారణము కూడ వెనుక సూచించినదే ! అనఁగాఁ బాత్రోచితవాక్యములను గవియభిప్రాయములుగఁ బరిగణించుట. ఈదోషము విమర్శిగారివ్యాసమునఁ బలుతావులఁ గాన్పించుచున్నది.

ఈకావ్యమందలి ప్రథమనాయకుఁ డగుప్రవరునిఁగూర్చి విమర్శిగారు వ్రాసినవిషయములను గమనింపుఁడు. "వరూథినిసఖులమాటలలోఁ బెట్టి ప్రవరుండు గోల యని కవి యాక్రిందరీతినిఁ దేల్చినాఁడు. "విప్రవరుండు గోలయుఁ బాలుఁడు గాన నప్పటికిఁ బైఁబడఁ గొంచెను" అనివ్రాసెను. "అధముఁడు బేలయుఁ గాఁ బనే ప్రవరుఁ డనన్యకాంతయుఁ దరుణియు నగువరూథినితో భోగింపక వెడలిపోయినాఁడని పెద్దన తేల్చినాఁడు" ఈవాక్యము లన్నియు శ్రీశాస్త్రిగారి విమర్శననుండి యెత్తివ్రాయఁబడినవే. ఈమాటలనుబట్టి శ్రీశాస్త్రిగారికిఁ బ్రవరునియొక్క శీలమునుగుఱించియు, జ్ఞానమునుగుఱించియు, వైరాగ్యమును గుఱించియు, నెట్టివిపరీతాభిప్రాయములు కలిగినవో తెల్లమగుచున్నవి.

వరూథినిచెలికత్తెలు ప్రవరుని గుఱించి యాడినమాటలు ప్రవరునిగుఱించి కవికిఁ గలిగిన యభిప్రాయము లనియే వీరు నమ్మినారు. వరూథిని విరహానల విషణ్ణయై యున్నప్పు డామెచెలికత్తె లామె నోదార్చుటకుఁ జెప్పిన "బాలుఁడు గోల" యను మాటలను బట్టి ప్రవరుఁడు బాలుఁడనియు గోల యనియు శ్రీశాస్త్రిగా రూహించి పెద్దన్న యట్టిబేలను నాయకునిగఁ జేసె నని యాక్షేపించిరి. ఈమాట లాడినస్త్రీలు భోగస్త్రీలు, ఆభోగస్త్రీలు తమచెలి యగు వరూథినిని దిరస్కరించి కొంచెమైనను లక్ష్యముఁజేయక వెడలిపోయిన బ్రాహ్మ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ణోత్తమునిఁ జూచి యాడినమాటలు, నిరసనపూర్వకములును నిందాగర్భితము లును గోపస్ఫూర్తిసూచకములు నయియుండును గదా! అప్పుడు వారు మృదువుగ బాలుఁడు గోల యని చెప్పియుండిరి గాని లేక మృదుత్వముతప్పి పేడి యనియు నపుంసకుఁడనియు దీవ్రభావమునఁ దెగనాడినచో నామాటలను శ్రీశాస్త్రిగారు పట్టుకొని పెద్దన్న నపుంసకుని నాయకుఁడుగాఁ జేసినాఁ డని ఖండితముగఁ జెప్పఁజూచువారేగాని యామాటలెట్టినందర్భములో నెవరిచేతఁ బలుకఁబడినవో వానిలో నెంతవఱకు నిజమున్నదో యని పూర్వాపరములు విచారణచేసి యుండరుగదా!

ప్రవరునిశీల మెట్టిదియో మనుచరిత్రయందు స్పష్టముగా నిరూపింపఁ బడినది. ప్రవరుఁడు పిన్నవయస్సునాఁడగు బ్రాహ్మణోత్తముఁడు, నిత్యనైదికసం పత్తికలవాఁడు, ఏకపత్నీవ్రతుఁడు, లేతవయస్సులోనే నపత్నీకముగా యజ్ఞ యాగములను జేసి సోమయాజి యని యనిపించుకొనినాఁడు. నిత్యము నరు ణోదయకాలమునఁ దాను శిష్యులతో గంగకుఁ బోయి స్నానముచేసి సంధ్యా వందనాదికృత్యములు దీర్చికొని సూర్యనమస్కారములు చేసి సమిత్తులుమోదు లను సేకరించి యగ్నిహోత్రముల ననవరతముఁ జేయుచుండెను. ఆతనిశీలము కులము, శమము, దమము మొదలగునవి చూచి యానందించి యేరాజైన నేమాత్రమిచ్చినను బుచ్చుకొనెఁవాఁడు కాఁడు. తనమాన్యక్షేత్రములమూ లముగ జీవించుచుండెను. తల్లిదండ్రులు నశీర్ణులై పుత్రునివలన నిత్యసేవాన స్నానమును బొందుచుండిరి. ఇంటి కెంతమంది యతిథ్యభ్యాగతులు వచ్చినను ప్రవరునిభార్య నిసుమ్ము విశ్రమములు లేక రేయింబవళ్లు వంటలుచేసి మృష్టా న్నబహుభక్ష్యములతో నన్నపూర్ణవలె వారినిఁ దృప్తిపఱుచుచుండెను. ఇట్టి రీతిగా నైనందినజీవితమార్గమును నడుపుచు బంధుమిత్రరాజపోషకులచే మన్న నలను బొందినప్రవరుఁడు బేలయా గోలయా బాలుఁడా లేక లోకవ్యవహార ములను యోగ్యతాయోగ్యతలనుగుణావగుణములను బుణ్యపాపములను గుర్తె ఱింగినవాఁడాగి ఇట్టిమహాపురుషుఁడు తనయూరిలో జీవయాత్రగడపుచుండఁగా నాయూరిజారకామిను లతనిచక్కఁదనముఁ జూచి మోహించినను నాతనివై రాగ్యమున నిష్ఫలమనోరథలై మధుకరాంగనలకుఁ బూచినసంపెంగపొలు పెట్లుండునో యట్లే మనోవ్యథ పొందుచుండిరంట. కాఁబట్టి ప్రవరునివృత్తాం తమంతయు మనము సాకల్యముగఁ జూచినయెడల నాయుహాపురుషుఁడు లేత

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వయస్సువాఁ డైనను, మిక్కిలి చక్కనివాఁ డైనను, మహోజ్జ్వలుఁ డనియు నవనవ రత వైదికకర్మానుష్ఠానపరుఁ డనియు, నేకపత్నీవ్రతుఁ డనియు, సంపన్నగృహ స్థనియు శారీరకమానసికనైతికసుగుణమణిఖని యనియుఁ దెలియవచ్చుచున్నది. ఇట్టి తేజోవిరాజిని శ్రీశాస్త్రిగారు గోల యని యు బేల యని యు బాలుఁ డనియుఁ గవియే చెప్పిన శ్లోక్లు వ్రాసిరో వారికే తెలియఁదగినది !

ఈప్రవరునిగుఱించియే శ్రీశాస్త్రిగా రాక్షేపించినమఱియొకవిషయము నాలోచింతము. "కవి ప్రవరుని విరాగి యని చెప్పెఁగాని వానివేషవర్ణనమాత్ర ము మరల శృంగారపురుషునిగా నొనరించె. శ్రోత్రియునకుండు లలాటముందలి మృత్తిక, ధవళధవళము లగుజన్నిదములు, నీర్చానిపిండె కొంచెము చెప్పి యాపై నిట్లు శృంగారవేషమును విరివిగా వర్ణించెఁ గనుఁడు. చెక్కుటద్దము లందు మణికుండలములు, అరుణాంశుకోత్తరీయంబు, రాకట్టుజాళువామొల కట్టు, ఆనితంబవిలంబమునకచగ్రంథి యిత్యాదు లున్నట్లు వర్ణించెను. ఈ వేషమంతయు, శాంతచిత్తుఁడును విరాగియు నగుప్రవరుని కనవసర మనియు, శృంగారపురుషునికే తగియున్న దనియు శ్రీశాస్త్రిగా రభిప్రాయపడి ప్రవరుని వేషము వైష్ణవస్వాములవేషముగా నభివర్ణింపఁబడిన దని, వాక్రుచ్చిరి. ఇందలి యథార్థము నించుక గమనింతము. ఆకాలమునాఁటి వైదికబ్రాహ్మణయువకుల వేష మెట్లుండెనో మఱియొకకవి వర్ణించినసందర్భమును జూచిన మన కది తెలియఁగలదు. శ్రీనాథుని 'శివరాత్రిమాహాత్మ్యము'లోఁ గథానాయకుఁ డగు బ్రాహ్మణకుమారు నాకారవర్ణనను జూడుఁడు.

"నరిగొన్న వెలివట్టుజన్నిదమ్ములతోడ రత్నాలతారహారముధరించి"

ఇందలి వేషవర్ణనకుఁ బెద్దన్నయాదలివర్ణనకుఁ గొంచెమైనను భేదము గాన్పింపదు. శ్రీనాథుఁడు వర్ణించిన బ్రాహ్మణకుమారుఁడు స్మార్తమతము లోనివాఁడు కాని వైష్ణవమతములోనివాఁడు కాఁడు. అందుచే నాకాలపు వైదికకులాచారవర్తు లగుబ్రాహ్మణకుమారు లెవ్వరైన నట్టివేషమునే యను కరించి రని చెప్పవచ్చును. ఇంతయేల, మొన్న మొన్నటి వఱకు సంపన్నగృ హస్థులు పొడుగైనజుట్టుంచుకొని మొలకు బంగారపుగోవస్త్రాడు వేసికొని తిరుగుచుండినవారే కదా ! ఇట్టివేషములలో శృంగారప్రియత్వ మున్నది గాన నది విరాగి యగుప్రవరుని కెట్లుసరిపోవు నని విమర్శిగారి యాక్షేపణ. విరా గి యనఁగా శ్రీశాస్త్రిగా రిచ్చినవిపరీతార్థ మే మో చూడఁ దగును. విరాగి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యనఁగా రాగము లేని వాఁ డనియు సర్వసమైక్యభావముఁ గలవాఁ డనియు నర్థము. మనప్రవరుఁ డట్టివిరాగి యగునో కాదో యాలోచింపఁదగును. ఈ తఁడు శ్రీశంకరులవలె నాజన్మబ్రహ్మచారి కాఁడు. శ్రీరామానుజులవలె గృహస్థాశ్రమము విడనాడి కాషాయవస్త్రదండకమండలువులు ధరియించినవాఁడు కాఁడు. గృహస్థాశ్రమముందుఁ దల్లిదండ్రులకు సేవసేయుచుఁ దాను పాణిగ్రహణముచేసికొనిన భార్యయందు నిశ్చలానురాగుఁ డై యేకపత్నీవ్రతమును బూని పుడిమాన్యములు చూచుకొనుచు సుఖముగా జీవయాత్ర గడపుచుండినవిరాగి. ఈయన వైరాగ్యము పరస్త్రీపరధనాపేక్షాదులు లేకుండ నుండుటమాత్రమే. తనభార్యతోఁ దాను సుఖభోగము లనుభవించుట లేదా? అట్లు గానిచోఁ దనభార్య తనకొఱ కెంతబెంగ పెట్టుకొనుచుండునో యని దురపిల్లుట యేలకలిగెను? తల్లిదండ్రులకు లోఁబడి గృహస్థధర్మము నవలంబించి భార్యతో సుఖజీవనము చేయుచు వైదికమార్గ మనవరతము సాగించుచు నిత్యనైమిత్తికకర్మనిష్ఠాతుఁ డై మెలఁగినవాఁడు. ఈతని జీవితచరిత్రము భవభూతి యుత్తరరామచరిత్రములో శ్రీరాములవారు తనబాల్యమును గుఱించి చెప్పికొనిన విషయమును జ్ఞప్తికిఁ దెచ్చుచున్నది. "జీవత్సు తాతపాదేషు నూతనే దారసంగ్రహే మాతృభిశ్చింత్యమానానాం తేషాం నో దివసాగతాః" చిన్నతనములో నేకపత్నీవ్రతుఁ డగు శ్రీరాములవా రెట్లుండిరో యట్లే భూసురోత్తముఁ డగుప్రవరుఁడు గూడ నుండెనని మనకుఁ గాన్పించుచున్నది. ఇటువంటి మహాసుందరమూర్తియు, మహాబుద్ధిశాలియు, మహాగుణశీలియు, నగు నీప్రవరుఁ, డాంధ్రవాఙ్మయగగనమందు ధ్రువనక్షత్రమువలె విరాజిల్లుచుండ నాతనిపాత్ర మెంతసేచమునగాను, నెంతయధమునుగాను, నెంతపరిహాసనీయము గాను శ్రీశాస్త్రిగారు విమర్శించిరో యాంధ్రలోకము చూడఁదగినది. ఇంత టితోఁ బ్రవరునివిషయమును గట్టిపెట్టి స్వారోచిపాత్రము వీరెట్లు విమర్శించిరో చూతము. స్వారోచిపాత్రమును గుఱించి శ్రీశాస్త్రిగారిట్లువ్రాసిరి. "హంస వచనములు విని యాస్వారోచి భార్యాసహితంబుగ వనంబునకుఁ జని ఘోర తపం బొనరించి నిష్కల్మషత్వంబు నొంది యమరలోకంబున కరిగె. ఈకథనే పెద్దన తీసివేసెను. అతనిరుచికిఁ దపస్సు లోనగునవి పడవు. కవి శృంగార జృంభణము కలుగునను భ్రమచే నీతికి భంగముఁ దెచ్చినాఁడు." ఈవిమర్శి గారి కీగ్రంథమం దెక్కడఁజూచినను బచ్చిశృంగారరసము, పసుకామమే కాన్పిం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చుచున్నవి. వీ రిట్లు తలంచుటకు గ్రంథమందు నిశ్చితమైన యాధారము లున్న వా ? లేక వీరు కేవలము భ్రమమూలముగ ని ట్లూహించినారా ? అను విషయము నిర్ణయింపవలెను. పశుకామము, అనఁగా వావివరుసలు లేనిదియు, శాస్త్రదూష్య మైనదియు నగు శృంగారరస మని నిర్వచింపవచ్చును. అనఁగా గురుదారాభిగమనమును, మునిపత్నీవాంఛనమును, పరకాంతాసంభోగమును, వేశ్యాంగనాసంక్రీడనము, బలాద్వశీకృతకన్యాదూషణము, నిత్యాదులు పశుకామ మనియు నికృష్టశృంగార మనియుఁ దలంపవచ్చును అట్టి వేవైనను నీగ్రంథమున నున్న వేమో చూడుఁడు. వసూథినీప్రవరవృత్తాంతములో నుత్కృష్టమగు నేకపత్నీవ్రతమును దాంపత్యపరిశుద్ధతను గని లోకాదర్శకముగఁ గనఁబఱిచినాఁడు గదా ! వసూథినీన్యాయాప్రవరులవిషయములో నది మానవలోకమున కతీతమై దేవాన్వయేతివృత్తముగాన మానవప్రమాణములు ప్రయోగసాధ్యములు కా వని యిది వఱలో మనవిఁజేసియున్నాఁడను. అయినను నీయితివృత్తముకూడ నవనీతినిరోధకముగ నెంచఁదగిన దని వైనఁ జూపితిని. అటుతరువాత శృంగారకథావృత్తము మనోరమస్వరోచులది కదా ? మనోరమ శీలము ననుచితముగా నెట్లు నిందించినారో దాననిసహేతుకముగఁ దెల్పితిని. ఇంక స్వరోచినివిషయమును జూతము. స్వరోచి గ్రంథమం దెచ్చట నైనను దన్ను మనఃపూర్వకముగా వరించి వివాహముచేసికొనిన భార్యలతో నే రమించినాఁడు, గాని, వై ననుదవారించిన యశాస్త్రీయములైన-యశ్లీలములైన- శృంగారసంబంధముల నెంతమాత్రముఁ గలిగించుకొనలేదు. తాను శాస్త్రోక్తముగా వివాహముచేసికొనిన స్త్రీలతో సుఖలీలల భోగించుటయే శాస్త్రమునకు నేమతమునకు విరుద్ధము ? మొట్టమొదటనే ప్రాచ్యదేశశృంగారమునకుఁ బాశ్చాత్యదేశశృంగారమునకు మూలసూత్రములలోనే భేదము కాన్పించుచున్న దని చెప్పితిని. పాశ్చాత్యదేశమందు నాచరణలో నెట్టివిశృంఖలస్వేచ్ఛారతి యున్నను, శాస్త్రీయముగా నేకపత్నీస్వీకరణమే యంగీకృతమైనది. కాఁబట్టి క్రైస్తవదేశవాఙ్మయములలో నొకనాయకునకే యిద్దఱు ముగ్గురు నాయిక లేకకాలమున నుండుట తటస్థింపదు. ప్రాచ్యదేశములలో నట్లుగాదు. హిందూమతములోఁ గాని మహమ్మదీయమతములోఁ గాని యేకకాలమున నొకనాయకున కిద్దఱు ముగ్గురు భార్యలు శాస్త్రోక్తముగా వివాహితలయి భోగయోగ్యము లగుచున్నారు. వారితోఁ బ్రకామముగాఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్రీడించుట యెంతమాత్రమును శాస్త్రదూష్యము కాదు సంస్కృదూష్యము కాదు. ప్రాచ్యశృంగారరసమందలి యీపరిణయవిధానపు మూలసూత్రమును శ్రీ శాస్త్రిగారు ముఖ్యముగా గమనింపవలసియున్నది స్వరోచి యొనరించిన దియు ననుభవించినదియు నిట్టిశృంగారమే. ఆతఁడేకన్యను గాని స్త్రీనిఁ గాని బలాత్కరింప లేదు. వారాంగనాలంపటుఁ డై వ్యభిచరింపలేదు. కారణవశ మునఁ దన్నువరించినకన్యలను మాతాపితల యనుజ్ఞను బొంది వైవాహికకర్మ యుక్తముగఁ బరిణయమాడి వారితో సుఖియించెను. ఇట్టిస్థితిలోఁ బహుకామ మెచ్చట నున్నదో శ్రీ శాస్త్రిగారు నిర్ణయించి చెప్పవలసియున్నది. మార్కండేయపురాణములో స్వరోచిని గుఱించి మార్కండేయు లిట్లు చెప్పిరి "కిం తు ధర్మావిరోధేన కుర్వన్ ధర్మాశ్రితాఃక్రియాఃభుంక్తే స్వరోచి ర్వనితా నతా భిరుదారధీఃఁ"

అనఁగా, "ధర్మమునకు విరోధము లేకుండ, ధర్మము నాశ్రయించిన కార్యములను జేయుచుఁ దనభార్యలతో స్వరోచి విషయసుఖము లనుభవించెను." కాఁబట్టి స్వరోచిశీల మనిందనీయము.

స్వరోచి యావజ్జీవము శృంగారప్రియుఁడే గాని యాతను భోగేచ్ఛవదలి తప స్సానరించుటకుఁ బోయినట్లు మూలములో నున్నను దానిని బెద్దన్న విడిచిపుచ్చె ననియందుచేఁ బెద్దన్నదృష్టియందుఁ బహుకామమే మానవ జీవితాదర్శముగ నున్నదని శ్రీశాస్త్రిగారు తమవిమర్శములో ననేకపర్యాయములు త్రిప్పిత్రిప్పి యీవిషయమును మనచెవులలో గ్రుచ్చిగ్రుచ్చి వాక్రుచ్చిరి. మూలగ్రంథములో స్వరోచి హంసవచనములు వినినతరువాత భార్యలను విడిచి తపం బొనరించుటకు నరణ్యమునకుఁ బోయె ననియున్నమాట నిజమే. మనగ్రంథములో స్వరోచియొక్క యంత్యనిర్గమన మెంతమాత్రము స్పృశింపబడలేదు. పెద్దన్నగారు, ఆవిషయమున స్పృశింపకపోవుటకుఁ దపముచేయుటయే యాయన యయోగ్యమని తలఁచి విడిచిపెట్టిరని శ్రీశాస్త్రిగారి వాదము. తపశ్చరణము, వైష్ణవభక్తియు, నైష్ఠికకర్మానురక్తియు మున్నగు సౌశీల్యధర్మము లెంతమాత్రము రుచింపనియెడలఁ బ్రభవుని వరూథినితోఁ బొత్తుఁగలపకపంపివేయుట యెట్లు పొసఁగినది? తుదకు స్వరోచిమనువృద్ధుఁడు బాల్యమునసే శ్రీభగవన్నారాయణభక్తుఁడై మహావిష్ణువును నాహ్వానింపఁ జేసికొనెనని యెట్లు వర్ణింపఁగలిగిరి? ఇవి యన్నియు శ్రీశాస్త్రిగారివాదమునకుఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గేవలము విరుద్ధము లే. కావున స్వారోచి తపమునకుఁ బోవువిషయమును గ్రంథములో సూచింపకుండుటకు వేఱె కారణ ముండవలయును. అది సహృదయులు జాగ్రత్తగా యోజించుకొనినఁ దెలియఁగలదు మూలగ్రంథ, మనఁగా మార్కండేయపురాణము. పురాణగ్రంథము. ప్రస్తుతనిమర్శితగ్రంథము, అనఁగా, మనుచరిత్రము-ప్రబంధగ్రంథము. పురాణములకుఁ బ్రబంధములకుఁ గావ్యశిల్పములోఁ జాల భేదము లున్నవి. పురాణములలో ననేకేతివృత్తములు పరస్పరమిళితములై వచ్చుచుండును. ఒకకథ సాఁగుచునుండఁగా మధ్యమధ్యను జిన్నచిన్నయుపాఖ్యానము లెన్నియో వచ్చుచున్నను నవి యన్నియు సమగ్రముగా నడపింపఁబడి మూలకథ కెంతమాత్రము నిరోధకములు గా నుండవు. మూలకథ యథావిధిగా సమగ్రము నొందింపఁబడును. కాఁబట్టి పురాణములలో వస్తైక్యముకన్న వస్తువిభిన్నతయే కాన్పించును. ప్రబంధములలో నట్లుగాక వస్తైక్యమే ప్రధానముగా నుండును, గావున, నొక యితివృత్తము కథారూపమున విస్తరింపఁబడుచున్నపుడు మధ్యమధ్యను జిన్నచిన్న యితిహాసములును నంతరకథలును వచ్చుచున్నను నవి మూలకథ కెంతవఱకుపకరించునో యంతమాత్రమే గ్రహింపఁబడును. కథాప్రణాళికకంతరాయములు గలుగఁజేయుభాగము లన్నియు విసర్జింపఁబడును. ఇట్లు సంధాననియమమును బాటించుటచేఁ గథయందు వస్తైక్య మేర్పడుచున్నది. సామాన్యమున నేప్రబంధముఁ జూచినను గథాకథన మీవిధముగనే యుండును గాని యన్యథా యుండదు. ప్రకృతమున మన మనుచరిత్రయందలి విషయముఁ జూడుఁడు. ఈవిషయముందుఁ బెద్దన్నగారు చెప్పఁదలఁచుకొనినది స్వారోచిషమనుసంభవము. అనఁగా స్వారోచికి మనుపుట్టుట. ఈకథను జెప్పఁదలఁచుకొని యీకథకనుకూలమైన ప్రణాళికను నిర్ణయించుకొనెను. ప్రప్రథమమునఁ బ్రవరుఁడు హిమవద్గిరికిఁ బోవుట- అచ్చట వరూథినిని జూచుట- వారిరువురకు జరిగినసంవాదము- తదనంతరము ప్రవరుఁ డింటికేగుట-తదుపరి మాయాప్రవరుఁడు వరూథినితో సంభోగించుట- వరూథిని గర్భవతియగుట- మాయాప్రవరుఁడు కథనుండి తొలఁగిపోవుట- స్వారోచిజననము, వర్ధమానము- స్వారోచి మనోరమను గళావతిని విభావసిని వివాహముచేసికొనుట- వారికిఁ బుత్రులు గలుగుట- ఆపుత్రులకు రాజ్యము నొసంగుట- అట్టిపైని వనదేవత మృగరూపమున స్వారోచినిఁ బొందఁగోరుట- స్వారోచి యామెను బరిగ్రహించుట- తత్కారణమున

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

స్వారోచిషమనువు జన్మించుట- స్వారోచిషమనువు బాల్యముననే భగవద్భక్తి పరాయణుఁడై తపం బొనరించుట- ఇదియే ముఖ్యకథాసూత్రము. ఇందులో నాయాయవసరములకొఱకు వచ్చినకథాపాత్రముల యవసరము తీరినవెంటనే కథారంగమునుండి తొలఁగిపోయిరి. ఇంటి కేగినప్రవరుఁ డే మయ్యెనో తెలియదు. వరూథినియొద్ద సెలవుఁగైకొని వెళ్ళినమాయాప్రవరుని తరువాతివిషయ మేమో తెలియదు- స్వారోచిని గన్నతరువాత వరూథినియొక్కవిషయము నల్లే యదృశ్య మైనది. ఈపాత్రలందఱు వారివారిపనులను నెఱవేర్చి తక్షణమే తొలఁగిపోయిరి. ఆలాగుననే స్వారోచియును, స్వారోచిషమనువు పుట్టినవెంటనే తనపని నెఱవేఱుకుగానఁ దొలఁగిపోవలసివచ్చెను. కాఁబట్టి తనజీవితాంతము నెట్లుపొంచెనో దానిని మనకవి ప్రసాదింపనవసరము లేకపోయెను. మఱియొకసంగతి- వనదేవత మృగీరూపమున వచ్చి స్వారోచిని దన్నాలింగనముఁ జేసికొమ్మని కోరఁగా నతఁ డట్లుచేసిన తరువాత నామె స్త్రీయై యిట్లనియెను. "సమస్తదేవతలు వేఁడికొనఁగా నేనిటకు వచ్చితిని. నీవలన నేనుమనుపున గనవలసియున్నది. అట్లు నాయందుఁ బుత్రునిఁ గనుటవలన నీకుఁ బుణ్యలోక సంప్రాప్తి కలుగును." స్వారోచి పుత్రుఁ డగుమనుపును గనినవెంటనే దేవతల వరముచొప్పున పుణ్యలోకమునకుఁ బోయెను. వేఱె తపస్సెందుకు ?

ఈప్రబంధము స్వారోచిచరిత్రముకాదు. స్వారోచిషమనుచరిత్రముకాదు. స్వారోచిషమనుసంభవమే. కాఁబట్టి యీయితివృత్తమునకు నిబ్బరముగా నడపించెడు కథాభాగములను, కథాపాత్రములనే యెత్తికొని కథాప్రణాళికను సాగించి యీయితివృత్తముతోనే ప్రబంధముఁ బూర్తిఁజేసెను. కనుక స్వారోచి తపంబునకుఁ బోయెనో లేదో తెలిసికొనుట కెడము కలుగుటలేదు. గ్రంథమందు లేదు గానఁ దపంబునకుఁ బంపుటకుఁ గవి కిష్టములేకుండెనని చెప్పుట యన్యాయము, ననమంజసము.

పెద్దన్న స్వారోచిషమనుప్రయొక్క చరిత్ర మెంతమాత్రముఁ జెప్పలేదనియుఁ గాఁబట్టి యిది మనుచరిత్ర మనిపించుకొన దనియు మనశాస్త్రిగారాక్షేపించిరి. వారిట్లాక్షేపించుట కెంతమాత్రము నవకాశము లేదు. ఈప్రబంధమునకు స్వారోచిషమనుసంభవ మని కవి పేరిడినట్లు గ్రంథమందే యున్నది. మనుచరిత్ర మని సంక్షిప్తనామమునఁబరఁగుటసామాన్యవ్యవహారికసాలభ్యముకొఱకే. ఈనామము సంజ్ఞామాత్రమే ! ఇట్లు సంక్షిప్తనామములచే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్రంథములు వాఙ్మయములందు సాధారణముగ వ్యాహృతము లగుట పండితు లకుఁ దెలిసినవిషయమే. అభిజ్ఞానశాకుంతలమును, శాకుంతల మని పిలుచుచు న్నాము ఉపరిచరవసుచరిత్రమును వసుచరిత్ర మనుచున్నాము. వీనికంటె విలక్షణమైన పే ర్లేవైన్ని యున్నవో చూడుఁడు. వేణీసంహార మనఁగా జుట్టుము డివేయుట. ఆపేరువలన నెట్లుద్రౌపదిమానభంగచరిత్ర తెలుపఁ బడుచున్నదో యోజింపుఁడు. మృచ్ఛకటికము_ అనఁగాఁ జిన్నమట్టిబండి. ఈమాటవలన నానాటకమందలి కథావిషయ మెట్లు నిరూపింపఁబడుచున్నదో యరయుఁడు! ఈలాగుననే యనేకగ్రంథములపేళ్లు కేవలము సంకేతన సౌలభ్యము కొఱకై కవులచేనుపఁబడిన సంజ్ఞామాత్రము లనియే చెప్పవచ్చును. వీనికి లోకవ్యవ హారప్రసిద్ధిచే నేకవస్తుసూచకత్వము స్థిరమయినది. ఈగ్రంథములపేళ్ళవలెనే మనుచరిత్ర మనుపేరుఁగూడ లోకవ్యవహారమున రూఢిపొందినది.

ఈలాగున శ్రీ శాస్త్రిగారు తమవిమర్శనమందుఁ జూపించినదోషము లన్నింటికినిఁ దగుసమాధానములను జెప్పవచ్చును. కాని, గ్రంథవిస్తరభీతిచే నింతటితో విరమించితిని. వ్రాసినంతవఱకు సహృదయులు నిష్పక్షపాతముగఁ జూచినయెడల శ్రీ శాస్త్రిగారు కనఁబఱిచిన దోషాంశములలో నొకటిరెండు దక్కఁ దక్కిన వన్నియు భ్రాంతిమూలకములే గాని నిజమయిన దోషములు గావని తెలిసికొనఁగలరు. ఈవిమర్శనవిషయ మంతయు నాకు మిక్కిలి జుగు ప్సాకరమైనను న్యాయ మైనదియు నిష్పక్షపాత మైనదియు నగు నాంధ్రవాఙ్మయ విమర్శన నిరూపణకొఱకు శ్రమపడి వ్రాయవలసివచ్చిన దని మనవిచేయుచు న్నాను. పండితలోకము క్షమించుఁగాక !

మనమహాకవులను నుదారహృదయముతోను బ్రసన్నబుద్ధితోను విమ ర్శింపవలసినదే గాని దోషైకదృష్టినిఁ బరీక్షించుటచే వారి కన్యాయముచే యుటయు మన మనాదరణపొందుటయుఁ దటస్థించును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్రకవుల భావచిత్రములు.

జి. జాషువాకవిగారు, వినుకొండ.

వాఙ్మయసరస్వతి తనమంజీరధ్వను లొలయ ముదిపములు మీఆ సంచరించు నేటిపరిషత్సభకు నే నాహ్వానింపఁబడి, కృతపుణ్యుఁడ నయితిని, నాయల్పజ్ఞానమును బండితకోటి కరుణామయి నాలించి నన్నుఁ గృతార్థునిఁ జేయుఁగాక.

నావ్యాసాంశము "ఆంధ్రకవుల భావచిత్రములు" ఆంధ్రశబ్దము చెవుల సోకినంత వివశుఁడ నయిపోవుచుంటను. ఆంధ్రకవులు నాకు సేవనీయులు. ఇది నాదేశము. నావలుకునది యాంధ్రము. Italian of the East అనుబిరుద బు నరంబునఁ బూని "సంస్కృతంబు తల్లి సకలభాషలకును, భాసలలోఁ దెలుంగుభాస లెస్స"యనిపించుకొన్న భాషాశిరోమణి. మఱి నేనేల పొంగిపోవకుందును?

సీ. బహుదేశములను బేర్వడసి మీనముదీటు భరతఖండంబు నాపాఠశాల
స్తవయుగంబున గానసాహిత్యములుపింపు భాషావధూటి నాపంతులమ్మ
సాందీపమునిసమక్షమున విద్యగణించు వనమాలి నాసహపాఠకుండు
భక్తివైరాగ్యభావములఁ దావలమైన భాగవతంబు నాబాలశిక్ష
ఘంటము ధరించి మోహనాక్షరము లెనయఁ
బ్రతిఫలించెడు నామహోన్నతవిభూతి
వ్రాసికొందును దశదిశాఫలకపంక్తి
గడనక్కెక్కిన యాంధ్రపుత్రుఁడను నేను.

అని నేనాలపించుచు జీవయాత్ర గడపెదను. ఇంకఁ బ్రకృతమునకువత్తము. ప్రప్రథమమున నెట్టిది? కవిత. సృష్టికర్త యగుకవి యెట్టివాఁ డనుదెండములనుగూర్చి విచారింతము.

కవిత:—చరాచరాత్మక మైనప్రకృతిని దనప్రజ్ఞాబలంబున వడియఁగట్టి కవి స్వాధీనముచేసికొను నొకానొక యద్వితీయసమ్మోహనవిద్య. దాని నతఁడు పరిశుద్ధభావావాహినియందు స్నానమాడించి ఛందం బనుచక్రమున బిగించి మనకుఁజూపును. దానికి శ్రోతలును బఠితలును నన్మయు లగుదురు. అది నవరసస్యందియై భువనములను శాసించును. దానిసౌందర్యమునకుఁ బెదవి విఱువని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వాఁడును, జెమ్మగిల్లనివాఁడును ముల్లోకముల లేఁడు. భూమ్యాకాశములను బొమ్మలవలె నాడించుకాలమున కది లొంగదు. కాలము కవితకు దాస్యము చేసితీరును. అది యొకరసప్రపంచము. దానిలోని ప్రత్యణువు నమృతమయ మును శాశ్వతికఁబ. అందలి నదులు, పర్వతములు తిర్యగ్జంతువులు పాడనేర్చి నవి. దానికధినాథుఁడు కవి. ఆతఁ డాకవితాప్రపంచమధ్యమున దివ్యసింహా సనము నధిష్ఠించి పరిపాలించును. వానికి శత్రుభీతి లేదు. అతనిసైశ్వర్య మొక రిచే నపహృతము కాదు. అతఁడు మహాభోగి; తా నది యనుభవించు హృబ్జ లకుఁ బంచిపెట్టును. దాన నతఁడు దాతయు-

ఇట్టిగుణములు గలిగి రసాత్మకమైన యొకవాక్యమే కావ్య మని విశ్వ నాథపండితుఁడు నుడువుచున్నాఁడు. ఈకవిత కంగసౌష్ఠవమును గూర్చఁదలఁచి భామహోద్భటమమ్మటాదు లలంకారశాస్త్రములను నిర్మించిరి. కవితకుఁ బ్రధా నాంగమును జీవము నయినది భావచిత్రము. సారకవి యగుబృహస్పతిచే నుప లాలింపఁబడిన కవిత్వచరిత్ర మన కనూహ్యంబు, కాని, వాల్మీకిముని భావచిత్ర రచనాదక్షుఁ డై, దీనిని సర్వాంగశోభితను గావించినాఁడు.

కవి యెట్టివాఁడు—వానిమనస్తత్త్వమేమి ?

A poet is born but not made. అని మేక్సుఫీయరుమహాకవి. కవి సామాన్యుఁడు మానవప్రకృతికి నతని కెట్టివ్యత్యాసమును లేదు. కాని స్వత స్సిద్ధ మైనయొకశక్తి నీశ్వరుఁ డతనికిఁ బ్రసాదించియుండును.

శ్లో॥ యానేవశబ్దార్థవయమాలపామః । యానేవ చార్థాన్ వయ ముల్లిఖామః
తైరేవ రమ్యాసవిశేషభవ్యైః । సమ్మోహయంతి కవయోజగంతి. అనునది.

కాని యాయాశబ్దార్థములను భవ్యస్థానములయందు న్యస్తముఁ చేయు టకుఁ గవి యనుష్ఠించునది చిత్తనము; మతియు నతనిలో సునిశితమై రమ్యత మపదార్థములలోని సృష్టిస్వభావము నెఱుంగఁజాలిన విజ్ఞానము పొంగులు వా ఱుచుండును. ఆతనియంగకములలో నుషఃకు నెత్తురు పిలిచినఁ బలుకుచుండును. కావుటంబట్టి కవి పరాధీనజీవనమును సహింపఁడు. సార్వజనీనమైన సత్యమును వచించుటకు వెనుదీయఁడు. తనహృదయతంత్రి కదలెనా యతఁడు గానము చేసితీరును. దాన నతనికి మరణమే ప్రాప్తించుఁగాక. వానినాల్క రహస్యగోప నము నెఱుంగదు.

నీరోత్సాహపూరితులై, రాజానుచరులను బించిచెండాడుచున్న ప్రెం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చిదేశీయులలో నొకానొక విప్లవకారుని సంహరించి తనపుఁ గోల్పోయిన యొకసుందరి నారసి యొకఁ డెంచికని, She is greater than Brutus (ఆమె బ్రూటసుకన్న గొప్పది) అని కేకలిడి పద్యముల నల్లి వాని నాలపించి యసువు లను బోఁగొట్టుకొన్న కథ కవి యెట్టివాఁడో స్పష్టపఱుచుచున్నది.

భావచిత్రములు:—భావచిత్రము లనఁగా భావము లనుబొమ్మలు. చిత్ర ములను రచించువానికి రంగులు, కుంచె, కాగితము, పరికరములు. లక్ష్యముల నతఁడు వ్రాయును అది నేత్రానందము నిచ్చి ప్రేక్షకుల యూహగఱపులపను, ఆహ్లాదావములకును గగుర్పాటులకును నగ్గమగుచు. చిత్రకారునకువలెఁ గవి కిని సేకరింపవలసిన పరికరము లెన్నియో కలపు అవియే రీతులు, శయ్యలు, పాకములు, అలంకారములు. అలంకారము లనుటచేత శ్లేషానుప్రాస లాటాను ప్రాస యమకము లని నాయభిప్రాయము కాదు కాళిదాసనాల్మీక్యాదులు స్వీక రించిన యవయవ రూప కోత్ప్రేక్షాదులు. కవి వీనిని బుద్ధిపూర్వకముగాని తన దివ్యలేఖని నుండి బొమ్మలను వ్రాసి లోకమున కర్పించును. కవివ్రాయుచిత్ర ములు చిత్రకారునిబొమ్మలవలెఁగాక హావభావములతోఁ బ్రాణతపడక చిక్కిపోక వికలములుగాక వివర్ణతనందక మనమనో నేత్రముల సత్కరపుట్టిలానభానమా ననులై తాండవించుచుండును.

అగుచో నిది సాధ్యమగునా? నేఁడు మనము కవులనువారలలో నెవఁ డీభావచిత్రములను రచింప దక్షుఁడయ్యె ననుమీమాంసకు నిలుచునది కొలఁ దిమందిమాత్రమే యని ప్రతిసహృదయుఁడు నొప్పికొనితీరును. ఎవనికవితయందు వ్యర్థాలంకారరచనావ్యాప్తి గోచరించునో యతఁడలసుఁడనంబడును. భావ చిత్రరచనారహస్యజ్ఞుల కీయలంకృతు లొకవిధముగా నుపకరించినను వారు ప్రధానాంగముగా నిల్వునది భావము. అది లేనివాని వ్రాతలలోఁ గథాచిత్ర మొక్కటియే గన్పట్టును. లేదా? అలంకారశిల్పము కవితనుగూర్చి పురాతన కవులకుఁ గలయభిప్రాయభేదము లసంఖ్యేయములు.

క. మదమున సత్కవికావ్యము, నదరఁగవిలుకానిపట్టినమ్మును బరహ్మ
ద్విదమై తలయూఁపింపని, యదికావ్యమె? మలరిపట్టినదియుం గరమే?

మ. పదబంధంబుల నగ్గలించి, బుధళీబ్రహ్మజిహ్వా
స్పదమై, దుష్కవిహృత్సరోజవనముల్ భంజింపుచుఁ భూరిస
మ్మదలీలఁ గిలసిల్లి, సత్కృతి జగన్మాన్యప్రభావంబునఁ
మదనాగంబును బోలెఁ గ్రాలవలదా? మా తెందుఁ లేకున్నతిఁ—నన్నెచో.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ. ఘనతరగూర్జరీకుచయుగక్రియ గూఢముగాక ద్రావిడీ
స్తనగతిఁ దేటగాక యరచాటగు నాంధ్రవధూటి చొక్కపుం
జనుఁగవలీల గూఢతయుఁ జాటుఁదనంబును లేకయుండఁ జె
ప్పినయదెపో కవిత్వ మనిపించు నగిం చటుగాకయుండినన్. చాటుప్ర.

ఉ అల్లన విచ్చుచెంగలువలందు రజంబను గవ్వరంబు వై
జల్లఁగఁ జల్లనై వలచుసౌరభముల్ వెదచల్లుభావముల్
వల్లవహస్తచన్నఁగవపయ్యెదజీబుఁ దోఁచుభాతిగాఁ
బిల్లలమట్టి వీరన యభిజ్ఞుఁడు చెప్పఁగ నేర్చుఁ గబ్బముల్ —పినవీరభద్రుఁడు.

సీ. సొనఁగ ముత్తెపుసరుల్ భోహళించినలీలఁ
దమలోన దొరయు శబ్దములఁ గూర్చి——సూరన.
రమణీయార్థప్రతిపాదకఃకావ్యమ్—పండితరాయలు.

కవిత యట్టిదని నిర్ధారించిన యిక్కవులయభిప్రాయము లన్నియు దాదాపుగా భావచిత్రములనే ఘోషించుచున్నవి.

భావము——దీనియర్థ మేమని చర్చించినచో, నేదో యొక భావము పద్యమున కుండవలెను. భావవిరహితముగాఁ గవిత కలదా? యని కొందఱు వాదింతురు. ఆభావము సామాన్యులకు వశ మగునది గాక నవనవోన్మేషశిరీష కుసుమపేశలతయు ను గవ్వరపుఁ బల్కులశైత్యమును జుంటితేనెల మాధుర్యమును, విలుకాని యమ్ముకొననున్న నిశితత్వమును గలిగి చదివినంతనే పాఠకునకు సర్వాంగీణ మైన యొకానొక తన్మయతను గొనివచ్చునదయి, యభినవమైనదయి యుండవలయును. ఇట్టిభావములను ప్రకృతినుండి సేకరించుటయు వానినిఁ దగురీతిని జిత్రించుటయును నుత్తమకవికి లక్షణము. ఆలంకారికులు కావ్యమునకు ధ్వని ప్రధాన మనియు, నలంకారము ప్రధాన మనియు, నోజస్సు ప్రధాన మనియును భిన్నరీతుల నుగ్గడించిరి. రాజశేఖరుని కావ్యమీమాంస సాహిత్యపురుషునకును గావ్యేందిరకును మఱొకవిధముగా శరీరసృష్టిఁ జేయుచున్నది. ఇమ్మహనీయులమతమునకు నావ్యాన మిసుమంత భేదించుచున్నను నానిశ్చితాభిప్రాయమును వెల్లడింపఁబూనిన నాసాహసమును బండితులుమన్నింతురుగాక.

—౧ పురాతనకవులు—భావచిత్రములు ౧—

భావచిత్రములు కుప్పలు తెప్పలుగా గోచరించుచుఁ బాఠకులహృద

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యముల నొక చలనపట ప్రదర్శనశాలయం దుంచి విభ్రమాశ్చర్యములతో ముంపఁజేయఁ జాలిన కావ్యసృష్టికర్తలలో నెన్నఁదగినవారు వాల్మీకి కాళిదాస ప్రభృతులు వాల్మీకి చూపిన మార్గము ననుసరించి, రసగ్రహణపరీణుఁ డగు కాళిదాసలంకారరత్న మనఁదగిన యుపమానమునకే ప్రాముఖ్య మొసంగి కవిలోకపట్టభద్రుఁ డైనాఁడు.

ఉపమానము లనుటచేత నలంకారముల కిక్కడ విశేష ప్రసక్తి లేదు. భావచిత్రములను రచించుచు, వానికి మెఱుంగుపూఁతగా నలంకారములలోనుపమలను విశేషముగా స్వీకరించెనన్నమాట.

శ్లో. ...మందానిలోద్ధూతకమలాకరశోభినా
గురుం నేత్రసహస్రేణ చోదయామాస వాసవః॥

ఇందు దేవేంద్రుఁడు వేయిగన్నులతో సైగచేయుట గమనింపఁదగినది. సమయమునకుఁ దగినట్లు బృహస్పతిని గను సైగ చేసె ననుటలోఁ గలగంభీరతయే భావము. దీనిని యుక్తమైనయుపమానమునఁ జికిలీచేసి, "నీవు చెప్పవయ్యా!" అను పేలవమైన యంశమును రసధరితము గావించినాఁడు. ఇట్టిచిత్రములు సంస్కృతకవులరచనలలో లెక్కకుమిక్కిలిగా నున్నవి.

తిక్కన—ఇంక నాంధ్రకవులవంకకు మరలి భావచిత్రములను వ్రాసిన కవిచక్రవర్తులను బేర్కొనవలసివచ్చినపుడు తొలుత, తిక్కనార్యుఁడు మన మన్ననకుఁ దగియున్నాఁడు. తిక్కన భావముల కిచ్చినంతప్రాధాన్యము నలంకారమునకుఁ గాని, పాకమునకుఁ గాని కథకుఁ గాని యొసంగఁడు. కేవలమలంకారప్రియు లైనకొందఱకు దిక్కనకవిత తిక్కతిక్కగానే కనిపించును, గాని, కవిలోకచక్రవర్తి యితఁడే యని ప్రతిపద్యమును గేకలిడుచుండును.

చ. కడుఁ బసిబిడ్డ వీఁడొకటి గా దవు నా నెఱుగండు ముంద రె
య్యెడ నొకపా టెఱుంగఁ డెదయెంతయుఁ గోమల మెప్పుడైన నే
గడువఁగఁ బిల్తుగాని తనకుం గలయాఁకటిప్రో ద్దెఱుంగఁ డీ
కొడు కిటు లోకకున్ మనసు గుందెడి నిన్నని యూఱడిల్లెడిన్.

ఈపద్యమున నరణ్యముల వసింపఁబోవు పాండవులలోఁ గనిష్ఠుఁ డగు సహదేవుని ద్రౌపదికిఁ జూపి కుంతి పలికినమాతృప్రేమ వెల్లివిరియుచున్నయది. వేయిమాటలేల యిక్కడఁ దిక్కనార్యుఁ డొక నిస్సీమం బైనమాతృప్రేమవాహినిని జిత్రింపఁదలఁచి, కుంతీమానసమున నైక్య మంది వెలువరించిన

 CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కరుణారసదిగ్ధం బై నళిన్బజాలము గాని యిది పద్యము గాదు. ఇది సహదేవుని పసితనము, కుంతి కొడుకులఁ బెంచుకొన్నవిధము, తాను లేనిలోటు దీర్చి, ద్రౌపది పతులను సంరక్షించుకొనుటయందలి యప్రమత్తత, ప్రత్యక్షరమునను గోచరించుచుఁ దిక్కనార్యుసకళాప్రతిభను సహస్రముఖములఁ జాటుచున్నది. రెండవవాఁడు నాచనసోమఁడు—

మ. అరిఁ జూచుఁ హరిఁ జూచుఁ జూచుకములం దందందమందారకే
సరమాలామకరందబిందుసలిలస్యందంబు లందంబులై
దొరుఁగఁ బయ్యెదకొం గొకింత దొలఁగం దోడ్తోశరాసారముఁ
దరహాసామృతసారముఁ గురియుచుఁ దన్వంగి లీలాగతిఁ

ఇం దొకవంక సత్యభామ కినుక రెండవవంక కృష్ణునియం దనురాగమును బ్రదర్శించుటను గవి చిత్రించినాఁడు, శృంగారవీరము లనురెంటి నొకచోట నాట్యమాడించుచున్న యీపద్య మెవ్వని ముగ్ధునిఁజేయ లేదు? ఇది భావచిత్రము. మూఁడవవాఁడు కృష్ణదేవరాయలు—

మనవారు శ్లిష్టకావ్య మని యనాదరించిన యితని యాముక్తమాల్యద భావచిత్రములకు ఖని. అనన్యసామాన్యములయినతనభావములను బరిపూర్ణముగా వ్యక్తముచేయుటకును- ఆభారమును ఎహించుటకును- సరళమైనభాష యొరువలేకపోయినది. అందుచేతనే తా నట్టిభాష నుపయోగించె ననినాయూహ.

మ. అసురేంద్రాశయకుండికాచ్ఛరుధిరవ్యాప్తస్వకచ్ఛాయఁ గాం
చి సముద్యత్ప్రతిసింహమత్సరమిళచ్ఛేష్ట దదుద్దామదీ
ర్ఘసటాధూమముఁ బెళ్ళగించుక్రియ నాంత్రశ్రేణిఁ గిన్కం బెఱం
జు సితక్రూరభవన్ముఖావళులు ప్రోచుఁ మర్త్యవంచాననా.

ఇందలిభావచిత్రము హృదయవిదారకమై హిరణ్యకశిపుని హృదయవిదారణవ్యాపారమున భయంకరాకారుఁ డైన నరసింహుని శాశ్వతకాలము చిత్రించివేసినది. రంగులతోఁ జిత్రకారుఁ డీబొమ్మను వ్రాయలేఁడు. ఒకవేళ వ్రాసినను నీభయానకదృశ్యము స్వాధీనము కాదు. తనప్రతిబింబమును సీటనారసికుండేటిచేఁ బడిసిన పంచతంత్రమునఁ గల సింహపుకథ నాకు జ్ఞాపకమునకు వచ్చుచున్నది. సింహస్వభావము నవగతముచేసికొన్న జంతుశాస్త్రవేత్తలకుఁ గాక మఱొకని కీవర్ణన దురవగాహము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మ. మునుముం దెల్పును దూఱదూఱ మఱి కెంపుం బొండియుందూఱఁ గం
దనగాయం గల నల్పు దోఁప, నఖకోణశ్రేణిచే విక్రమం
బున వాఁడుగ్రతఁ గొన్నయట్టి యిలనన్మూర్తిత్రయీతేజముం
గొనులీలఁ విదళింపవే యసురవక్షోభిత్తి మిథ్యాహరీ!

ఇందు కవియొక్క శరీరశాస్త్రజ్ఞానము బహువీరవిరోధి వక్షఃపాటనవరిశ్రమంబును స్పష్టముగా నుల్లేఖింపఁబడినది. శరీరము గాయపడుచోఁ దొలుతఁ దెల్పు దోఁచుట సహజము. శరీరశాస్త్రజ్ఞులు దీనినే ప్రభాసిని యందురు. తదుపరి రక్త మూరి యెఱుపు దోఁచును కందనగాయ నల్లని దగుట ప్రసిద్ధము. ఈవర్ణత్రయమును మూర్తిత్రయీతేజమునకు సంధించి హిరణ్యకశిపుని సంహారవ్యాపారమును ముగించిన యిమ్మహాసీయు నేమనవచ్చును?

ఎక్కడి దానవేశ్వరునిదేహప్రకృతి? యెక్కడి మూర్తిత్రయీతేజము? ఇట్టివర్ణన వీరాధివీరుఁడను గవియు నగుకృష్ణరాయనికిఁగాక యెవరులకు సాధ్యముగాదు. నాల్గవపద్యము పెద్దన:—

"కులిశధారాహతిపొలుపునఁబయినుండియసుగుమోవఁగజేగురైనతటుల"

అనుపద్య మొక నిసర్గసిద్ధం బయిన కొండకొనను సృష్టించి, తనువులను హాయిహాయి యని జోకొట్టుచున్నది.

"క్రొధ్ధకధురీణతఁ గఱచి యేసినసింగిణికోలయో యనఁ"

"తతనితంబాభోగధవళాంశుకములోని యంగదట్టపుఁగావిరంగువలన"

మొదలగుపద్యములలోని భావములసొంపు ప్రతిమానము. అయిదవ వాఁడు చేమకూర వేంకటకవి:—

మ. తవకుం గాఁగిలి యీవొకప్పుడును నాథా! నీకరస్పర్శనం
బున గిల్గింత లటంచుఁ బద్మిని కరాంభోజంబునఁ ముందఱం
దనటద్వాయుచలద్ధళాంగుళులుఁ గన్పట్టంగ నవ్వెల్లురా
యని రారా! యని పిల్చె నాదగె, ద్విరేఫాద్యంతదీర్ఘధ్వనుల్.

సరోవరమునఁ బద్మిని మందమందనటద్వాయుచలద్ధళాంగుళులతో రారా! యని సూర్యభగవానుని బిలుచుచున్నయది. కాని వ్యంగ్యముగాఁ బద్మినీజాతిస్త్రీలలజ్జావతిత్వమునకు లోపమో యని సందేహింతును. తెలుఁగుకవుల వ్రాతలలోని యనేకవర్ణనలలో నిదినమస్తఁధముల భేదించుచున్నది. విస్తరభీతి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చేత నే నొక్కొక్కకవివ్రాతలనుండి యొకటి రెండు పద్యములను మాత్ర ముదాహరించినాఁడను.

—। ఒకానొక యాధునికకవి ।—

"గీ. పూలబిడ్డల వలపుటియ్యాలలూఁచు
పవనుఁడెఱుఁగఁడు తొడిమెలు వదఁజనుచు"

ఈపద్యమును జూడుఁడు. పూఁబాపల నుయ్యాల లూఁచఁ బూని వాయుమాణవకుఁ డుద్యమించెనఁట, ఇతఁ డెవరు? ఈబిడ్డ లెవరు? అచేతన ములయిన పదార్థముల కన్యోన్యప్రేమను గల్పించుట స్వభావవిరుద్ధముకదా? పోపమతఁ డూఁచును. కాని బిడ్డలు రాలిపోవుచున్నారు వాయుకుమారుఁ డీకే లెఱుంగని యమాయికుఁడు; బిడ్డలల్పజీవులు. ఈవిచిత్ర భావచిత్రరచ నము నారసి సహృదయుఁడు కన్నీళ్లు నించుచున్నాఁడు. ఇందలికథావస్తువులు ప్రకృతినుండి గ్రహింపఁబడినను గర్భితమై యున్న కథ మానవునిది. ఇట్టి రచనాదక్షు లగుకవులనే (Original Poets) ఉపజ్ఞగల కవులందురు.

—। ఉపసంహారము ।—

భావచిత్రములకు ధ్వని గాని, ధ్వని కర్థస్ఫురణము గాని దేని కెయ్యెది సహాయ్య మొనగ్చిన నొనరింపకున్నను మొత్తముమీఁదఁ బద్య మానందరస సిద్ధికి మూలమై యుండకున్న నది కవితా కాఁజాల దని నాయాశయము.

శ్లో. కింకవే స్తస్య కావ్యేన కిం కాండేన ధనుష్మతః
పరస్య హృదయే లగ్నంనఘూర్ణయతి యచ్ఛిరః-అనుటసార్థకముకావలె.

భావచిత్ర బాహుళ్యము కావ్యమున గోచరించినపుడే రసోత్పత్తి యగును. కావున రసమునకు భావము, భావమునకు రసము మోక్షకము లై యుండును దానికిఁ బరిశ్రమించుఁడగును-ఇట్టిశక్తి పూర్వవాసనావశమునఁ గవికి లభ్య మగును. "సుకవితా యస్య రాజ్యేన కిమ్" అనువాక్య మతని కన్వ యించును.

ఉ. ఆరయ నీయజాండవలయంబు నొకానొక నల్లపూసగా
మాటిచి నీవు గ్రుచ్చుమణిమాలికయం దిమిడించునేరు వె
వ్వారికిఁ గల్గురా ! జగతి ! స్వర్భువనంబులలోన నీచమ
స్కారమునం దడంగనిపదార్థము లేమగదా కవీశ్వరా ?

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్రంథస్వీకారము.

1. నీకేజయము:—(ప్రథమభాగము)ఆంధ్రప్రచారిణిగ్రంథమాలలోని 75 వ పుష్పము. గ్రంథకర్త బ్రా॥ కైవ సుబ్బరామయ్యగారు, ప్రొద్దుటూరు 176 పుటలు. 25 ప్రకరణములు. ద్వితీయభాగము రానున్నది దీనివెల రు 1-8-0. పిఠాపురములో బ్రకాశకు లగు నాంధ్రప్రచారిణి గ్రంథనిలయమువారికడ ల భించును.

2. చెన్నకేశవశతకము:—కర్త శ్రీగరిమెళ్ల కృష్ణమూర్తిగారు. కవిగారీవృత్తశతకమును, సంసారకృత్యములందు గృషిసల్పుచునే యన్నగారిసెలవుపై నవకాశము దొరకినపు డెల్లఁ గూర్చుచు నొకవారములోఁ బూర్తిచేసినట్లు కడ పటి 102 వ పద్యములోఁ దెల్పియున్నారు. ఇందు సగుణశతకము, మహిమశ తకము, శృంగారశతకము, ప్రకృతిశతకము, మూనసశతకము, సాంఘికశతకము, నీతిశతకము, నిర్గుణశతకము నని నిభాగములుగలవు. ఈ భాగములకు శతక నామ మేల పెట్టిరో తెలియదు కవిత్వము మృదుమధురముగా నున్నయది. చేతితప్పులు నచ్చుతప్పులును మొండుగఁబడినవి. వారు వ్రాసినట్లు రెండవము ద్రణములోఁ దొందరపడకసవరించుతురని నమ్ముచున్నారము

శ్రీకిరవైన బుచ్చినృపశేఖరుపట్టపుదేవి భర్తతో
లోకముఁబాసి దావచితిలోఁ బడఁ దగ్ధనకార్యచిహ్నమై
వీకఁ దనర్చు నీపురపు పిప్పలశాఖల మూఁటినెంతు నేఁ
బ్రాకటసస్తవిత్వపరిపాటవ మొప్పఁగఁ జెన్నకేశవా!

ఇది మొదటిపద్యము ఇందలి చరిత్రమును దెలిపి పదిమత్పత్రికాపాఠ కులకు ముదముం గూర్తురుగాక!

పాయని దీక్ష నేనొక ప్రభాతమునం బొల మేగివచ్చి వా
తాయనమూరుతోర్మ్యలుముదం బొనరించఁగ నింట భోజరా
జీయముఁజూచు నన్దరికిఁ జేరి వచించె మదగ్రజుండు నా
రాయణమూర్తి కుందమకరందసమోక్తులఁ జెన్నకేశవా.

ఇది రెండవపద్యము. ఇవి కవిగారిశక్తిని జూపుటకుఁ జాలును. ఈశతక మమూల్యము. కవిగారియొద్ద పాశర్లపూఁడిలో దొరకును. పాశర్లపూఁడి,బోడ నకుర్లుపోష్టు, తూర్పుగోదావరిజిల్లాలోనిది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

3. గీతాతరంగిణి:—వడ్డాది తిమ్మరాజకవి ప్రణీతము. విష్ణుసంకీర్తనము రాగతాళ విభజనముతోఁ గలదు. చిన్నచిన్న కీర్తనములు. భక్తిరసపూర్ణములు. కవిగారితమ్ములు, ఖాసింకోట నివాసులు నగు భీమశంకరదాసుగారు ప్రకటించిరి. వీరును గవులే "భక్తరక్షణశతకము" అనునొక వృత్తశతకమును రచించిరి. భావమిపుడక కుదించుటకంటె వైశేద్యము పొంచెఁ గావలయును, నచ్చట నచ్చటఁ గొన్నివృత్తములు పంచపాదులు రచించిరి భక్తిప్రబోధకముగా నున్న యీశతకములోని కొన్నిపద్యములు

ఉ. పూవులతేనెఁ బొక్కి తనువు న్మఱపొంది తదేకలీనమై
బోవుమదాళి చందమునఁ బ్రోజ్జ్వలతేజముఁగాంచి దివ్వెపై
వావిరివ్రాలునట్టి శలభంబుక్రియన్ భవదీయభక్తి లో
నావహిలంగఁ దన్మయత నందు టదెన్నఁడొ భక్తరక్షణా.

చ. మన మొగిఁ జంచలత్వమును మాని సమగ్రపు నిష్ఠతోడ నీ
గనుఁగొనెనేని భద్రము లనంతముగా నగుఁ బ్రాలు మాలినన్
ఘనమగు వెన్నిధాన మది కండ్లకు ఱాయియొ అప్పువై యభా
గ్యునకగపడ్డ చందమగు నొంజిలిఁ బాపవె భక్తరక్షణా. దీనివెల ౧ అణా.

4. శివమహిమ్నస్తోత్రము:—అష్టావధాని శ్రీ వడ్డాది సీతారామాంజనేయులుగారుచించినది. పుష్పదంతాచార్యుల సంస్కృతమున కిది యాంధ్రీకరణము. చిన్నపొత్తము గాని చదివినవారికి లాభము పెద్దగ దొరకును. కవిగారి యాంధ్రీకరణము హృద్యముగానున్నది-మచ్చు.

"భవభవదీయసన్మహిమపార మెఱుంగనివా రొనర్చు నీ
స్తవ మది నింద్యమేనియు విధాతృముఖామరసంస్తుతుల్ వృథా
వ్యవసితము ల్గదా నిజహృదంతరనత్పరిణామజాతసం
స్తవమది యోగ్యమైనను ప్రశస్తము నాస్తుతియత్న మిత్తఱిన్."

"ఏరూపంబు గలాఁడొ కార్య మెదియో యేవోయుపాయంబు లా
ధారంబెట్టిది యొక్కొ యెయ్యది యుపాదానంబొ తాబ్రహ్మమై
యీరేడుం జగముల్ సృజింపఁగ నటం చివ్వాద మజ్ఞాళి దు
ర్వారభ్రాంతి నొనర్చు నిట్టిదయతర్క్యంబందుఁ దుచ్ఛంబగున్.

వెల ౨ అణాలు. గీతాతరంగిణి, భక్తరక్షణశతకము, నిదియు శ్రీ సీతారామాంజనేయులుగారియొద్ద ఖాసింకోటలో దొరకును. మఱియు వీరి శ్రీ సీతా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రామచంద్రప్రభుశతకమును, పదునాలుగేండ్లయూయుఃపరిమితిలోనె వడ్డాది రంగారావుగారు రచించిన రుద్రమదేవిచరిత్ర మగు తెలుఁగుజెండాయను గీత పద్యకావ్యమును ద్వరలో వీరు ప్రకటింపనున్నారఁట.

5 పోతన్న భక్తివైరాగ్యములు:—కొల్లాపురము స్నేహలతాకవితా సంఘములోని శ్రీమతి వాజపేయయాజుల మహాలక్ష్మిగారుకూర్చినది. బమ్మెరపోతరాజుగారి భాగవతములోని భక్తివైరాగ్యములం గూర్చినపద్యములు వచనములు నిందు వేఱుగ నచ్చువేయఁ బడినవి. ఇందు నారాయణకవచమునుగలదు. దీని వెల రు 0-8-0.

6. కృపాంభోనిధి:—బ్ర॥ శ్రీ చిలకరిమ్ల లక్ష్మీనరసింహముగారు రచించినది. 218 వృత్తములు. పరిశుద్ధాస్తిక మతబోధక యగు నీచిన్ని పొత్తమును జిరకాలముక్రిందటనే మొదలిడియు నంతరాయబాహుళ్యముచేఁ గవిగారు శ్రీరాజారామమోహనరాయలవారి నిర్యాణశతాబ్దినాటికిఁ గాని పూర్తిచేయలేదు. సందర్భానుసారముగ నిందుఁ గొన్ని యుపనిషద్వాక్యములుగూడఁ బద్యరూపమున నెక్కించియున్నా మని తెల్పుచున్నారు. ఇది భక్తచింతామణివంటిది. దీనికిని దానికిం గల ప్రాచుర్యము లభించుఁగాక యని కోరుచున్నారము. లక్ష్మీనరసింహముగారిని వారి కవిత్వము నెఱుఁగనివారు లేరు వారింగూర్చి చెప్పనవసరములేదు. పాఠకులీ పుస్తకమువైఁ గవిగారివైఁ జూపు నాదరముకంటె నెక్కువగు నాదరముం జూపుదురుగాక. మచ్చునకుఁ గొన్ని పద్యములు.

ఉ. జనము లెచ్చఁగ నైంద్రజాలికుఁడు బీజంబొండు వేనాటి నే
లను వృక్షంబుగఁ జేసి పూలు ఫలము ల్గల్పించి యయ్యాట యా
వెనుక న్న్యాయము చేయుచందమున నీ విశ్వంబులం జేసి శో
భనుగల్గించి లయం బొనర్చెదవు దేవా యోకృపాంభోనిధీ. 14

మ. ఎలమిఁ బూడిదనాడి తండ్రితొడ పైనెక్కంగ బిడ్డండెదం
దలఁపన్ స్నాతునిఁ జేసి వెన్కఁ దొడమీఁదం జేర్చు తండ్రింబలెఁ
మలినాత్మున్నను నీకృపారసముచే స్నానంబుచేయించి నీ
ర్మలుఁ గావింపుము చేరుకొందు నిను బ్రహ్మంబుం గృపాంభోనిధీ. 116

మ. సకలైశ్వర్యసమేతులా నరులయాజ్ఞల్ కన్ననన్నంజకా
చకఁగావింపఁగ నెట్టి సేవకసహస్రం బుండు బ్రహ్మాండనా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యకుఁడౌ నీనభిమానమన్నయది లేకావంతయు న్వట్టి పే
దకు నేపల్వానరింతు భృత్యునిగతిం దగ్రీ కృపాంభోనిధీ. 170

ఉపనిషద్వాక్యమిళితపద్యములను గుర్తించు సూచన లిందుఁ గనఁబడ వని విచారించుచున్నారము. ఇది రాజమహేంద్రవరములోఁ గవిగారియొద్ద దొరకును. వెల తెల్పఁబడియుండ లేదు

7. శ్రీభక్తరత్నామణిశతకము:—సనాతనార్యమతాభిమానులు, బాల కవి, అష్టావధాని, సోంపల్లి కృష్ణమూర్తిగారు రచియించినది శార్దూలమత్తేభవిక్రీడితపద్యశతకము. ఇది శ్రీ కోదండరామగ్రంథాలయమునకుఁ బ్రథమపుష్పము, మఱియుఁ గవిగారికిఁ బ్రథమప్రయత్నము. ఇక్కవిగారు గజ్జలకొండ రామకృష్ణ సీతారామసోదరకవుల శిష్యులు బ్రా॥ పంచరత్నము సుబ్బరాయకవిగారు వీరికవితకు మార్గదర్శులు. శతావధాని బ్రా॥ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు, ఆంధ్రవాల్మీకి వాఁలికొలను సుబ్బరావుగారు మున్నగు పండితులు సదభిప్రాయముల నిచ్చియున్నారు. కావున వీరికవితంగూర్చి వేఱుగ నెప్పనక్కఱ లేదు. "ధారాశుద్ధిగలిగి యభివృద్ధి సూచకంబుగ నున్నదనుటకు సందియము లేదు." అని పెద్దలతో మేము నాశీర్వదించుచున్నారము. ఈబాలకవిగారు స్థాపించిన కోదండరామగ్రంథాలయము అభివృద్ధిఁ బొందుఁగాక. మచ్చునకు రెండుపద్యములు-

మ. సిరికొంగింటబిగించెనో! ప్రజవధూశ్రేణుల్ నినున్వేఁడిరో
కరిరాజే విడనాడకుండెనొ; ధరాకంజాక్షికిం జిక్కితో!
సుర లేశత్రులగెల్వఁబంచిరొ; నసూ శోధింపఁగా నెంచితో
దరిఁజేరం జనుదేర వేటికి మహాత్మా భక్తరత్నామణీ.

శా. నమ్రీభావముతో నుతించెద ననంతత్యాగభోగాన్వితుం
గమ్రాలావవినందితార్యమునిరాట్సూండున్, రిపుస్థాణుస
ద్వక్రిమ న్మామకపూర్వజన్మకృతపాపధ్వంసు, మోహేందిరా
సామ్రాజ్యంబిడి యాదరింప బలజాతు భక్తరత్నామణీ.

దీనివెల 0-2-0 కొక్కంటిగ్రామములో బాలకవి సోంపల్లి కృష్ణమూర్తి శర్మగారియొద్ద దొరకును. కొక్కల్లు అనంతపురముజిల్లాలోనిది కావచ్చును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"భాగురికాత్యహలాయుధ హుగ్గామరసింహశాశ్వతాదికృతాకోశా
న్నిరీక్ష్య నిపుణం ధన్వంతరినిర్మితం నిఘంటుంచ" విశ్వప్రకాశవలె నిదియు నకా
రాదిక్రమముగా నున్న యంత్యాక్షరములతో నున్నయది. అవ్యయములఁ గొన
నుంచుటయందు ఱకారమును వర్ణక్రమానుయుక్తముఁ బ్రత్యేకాక్షరముగాఁ
జేయుటయందు విశ్వప్రకాశము ననుకరించుచున్నది. కాని జాకారి (Zachari)
పండితుఁ డచ్చువేయించిన ప్రతిలో నధ్యాయములుగా విభజింపఁబడి యుండఁ
బేదు. ఇందలిశ్లోకసంఖ్య 1007. మంఖటీకనుండి యెత్తివ్రాసిన కొన్ని భాగములు
జాకారిపండితుఁ డచ్చువేయించి ప్రకటించిన ప్రతిలో నున్నవి. మంఖునికోశ
మున కొకవ్యాఖ్యానమును మంఖుఁడో లేక యతనిశిష్యుఁడో వ్రాసియుండ
వచ్చు నని తద్గ్రంథసంపాదకుఁడు తలంచుచున్నాఁడు. హేమచంద్రుని "యనే
కార్థసంగ్రహము"నకు వ్రాసిన మహేంద్రసూరివ్యాఖ్యానములో నామంఖటీక
యుదాహరింపఁబడెను.

శ్రీకంఠచరిత్రమును వ్రాసిన మంఖుఁడు నితఁడు నొక్కఁడే యని నమ
ర్థింపఁబడెను. 1128—1149 లో గాశ్మీరదేశము నేలిన జయసింహునికాలమం
దుండెను. ఇతనికోశమునకుఁ గాశ్మీరదేశమందుఁ దప్ప మఱెచ్చటను విశేష
వ్యాప్తి యున్నట్లు కానరాదు. హేమచంద్రుని శిష్యుఁడైన మహేంద్రసూరి
యొక్కఁడే యితని నుదాహరించెను. కాశ్మీరదేశపుఁ బాఁతకలోనున్న నిఘం
టువుల ననేకంటినిఁ జూచుట తటస్థింపకే దని పరితాపము నొందినక్షీరస్వామి
యీమంఖకోశమునుఁ బూర్తిగా నెఱుఁగఁడు.

అజయపాలుఁడు, తారపాలుఁడు, దుర్గుఁడు, ధనంజయుఁడు, ధరణి,
ధర్త్తుఁడు, ముని, రంతిదేవుఁడు, రభసపాలుఁడు, రుద్రుఁడు, విశ్వరూపుఁడు, హో
లితుఁడు, శుభాంగుఁడు మొదలగు నిఘంటుకర్తలు రచించిననామమాల నిగ
మాభిధానము మొదలగునిఘంటువులు 11, 12 శతాబ్దములలో వ్రాయఁబడిన
గ్రంథములలోఁ గానవచ్చుచున్నవి. అజయపాలుఁడు, ధనంజయుఁడు, ధరణి
వ్రాసిననిఘంటువు లముద్రితము లై తాళపత్రకోశములలో నున్నవి. ఆజయపా
లుఁడు రచించిన యనేకార్థసంగ్రహము గణరత్నమహోదధిలో శర్వానందుని
చేతను, కేశవస్వామి మొదలగువారిచేత నుదాహరింపఁబడినది. ఈయజయ
పాలుఁ డొకబౌద్ధుఁడు. ఈకోశమందు 1730 శబ్దము లున్నవి. ఇందులోని
శబ్దము లనేకములు శాశ్వతనిఘంటువున్నుండి త్రీయఁబడినవి; ఇది యధ్యాయ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ములుగా విభజింపఁబడినది. ప్రత్యధ్యాయాంతమందు నవ్యయములు చెప్పఁ బడినవి. దీనిలోఁగూడ ఋకారము ప్రత్యేకవర్ణముగా నిరూపింపఁబడినది.

—(తారపాలుఁడు.)—

శర్వానందుఁడు, మేదినీకారుఁడు, రాయమకుటుఁడు నింక మతికొంద ఱితని నుదాహరించిరి. ఈతని గ్రంథము వ్రాతప్రతిగా నైన నున్నట్లు తెలి యదు. ప్రసిద్ధమైన శబ్దముల యప్రసిద్ధరూపాంతరముల కతఁడు ముఖ్యముగా నుదాహరింపఁబడుచున్నాఁడు. ఎట్లనఁగా; జలౌకాపి జలౌకస్యా జ్జలూకా జల జంతుకః। ఊష్ట్రో ఘుర్ఘశ్రుణి జ్యేష్ఠేపుమా నూష్ట్రా స్త్రియాం ద్వీపి ఇత్య దంతే తారపాలః.

—(దుర్గుఁడు.)—

క్షీరస్వామి హేమచంద్ర లీమర్గని దమగ్రంథములయందు మిగులఁ బ్రశంసించిరి. క్షీరస్వామి అమరవ్యాఖ్యానములో నుదాహరించిన దుర్గనిశ్లోక ములనుబట్టి చూడఁగా నితఁడు వ్రాసినకోశ మమరముఁవలె నున్నట్లు కాన్పిం చుచున్నది. ఇందులోఁ బర్యాయపదములు వేఱు నానార్థములు వేఱు నానా ర్థపదము లంత్యాక్షరనియమముతోఁ జెప్పఁబడినవి. "దుర్గస్తు- సర్వజ్ఞభిష జౌ వైద్య స్త్రాత్తా కాయశ్చ హృచ్ఛయా। ఫలకఖ్యాణయో ర్భవ్యం. (ఇతి క్షీర స్వామీ 212-1-14) కోశోఽస్త్రీ కుట్మలే ఖడ్గపిధానేఽర్థాఘదివ్యయోః। నాశః క్షయే తిరోధానే జీవితేశః ప్రియే యమే"ఇతి. దుర్గుఁడు ధాతుప్రకృతియై శబ్దముల వ్యుత్పత్తులవిషయమై ప్రమాణముగా నెన్నుకొనఁబడుచున్నాఁడు. ఎట్లనఁగా:— క్ష్వేడ్వ అవ్యక్తే శబ్దే ఇతి దుర్గః। ఇతిక్షీర 128-1-25" క్షీర స్వామీ పునః। "క్షణుమేవ పరిత్వాక్షిణు ఇతి దుర్గః। క్షిణోతీ త్యాహ। భేషం రోగం జయతీతి భేషజం—క్షీర—(99-10-27) కావున కాతంత్ర వ్యాకరణ మునకు వ్యాఖ్యానము వ్రాసిన దుర్గసింహుఁడే యీదుర్గుఁడై యుండవచ్చును.

—(ధనంజయుని నామమాల.)—

ద్వాదశకోశసంగ్రహములోఁ బ్రకటింపఁబడిన యీకోశ మిండియా ఆఫీసులో నున్న ప్రతితో సరిగా నున్నది. ఇందులోని శ్లోకసంఖ్య రెండువంద లని గ్రంథకర్తయే చెప్పుచున్నాఁడు. ఇది శబ్దసంకీర్ణరూపణము, శబ్దసంకీర్ణప్ర రూపణము, శబ్దవిస్తీర్ణరూపణపరిచ్ఛేదము నని మూఁడు భాగములుగా విభజిం పఁబడియున్నది. ఈధనంజయుఁడొక దిగంబరజైనుఁడు. కర్ణాటదేశనివాసి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇతఁడు ద్విసంధానకావ్య మను నొక కావ్యమునుగూడ వ్రాసెను. దానిలోని శ్లోకములు గణరత్నమహోదధిలో నాలుగుస్థలములలో నుదాహరింపఁబడెను. పాతక్పండితుని మతానుసారముగా నీధనఁజయునకు శ్రుతకీర్తి త్రైరాద్యుఁ డని మఱియొక పేరు గలదు. ఇతఁ డీద్విసంధానకావ్యమును 1123 తరువాత వ్రాసెను. ధనంజయునికోశము నొక్కశర్వానందుఁడు తప్ప మఱి యెవ్వరు నుదాహరింప లేదు. నామమాల యనునేరుగల కోశములు మఱి మూఁడీసందర్భమునఁ జెప్పవచ్చును వానిలో నొకటి లోఁగడఁ గనఁబర్చినకాత్యుఁ డనువాఁడు వ్రాసినది. రెండవది ధనంజయునిది మూఁడవది యీ ర్యావృత్తశ్లోకములలో వ్రాయఁబడినది. శర్వానందుఁడు దీనిని బలుమా ఱుదాహరించెను. "ఔదుంబరం చ తామ్ర మితి నామమాలాయాం ఆర్యాపాఠాదా"। ఇం కొకనామమాల కమరమాల యని పేరు.

—। ధరణిదాసుని అనేకార్థసారము. ।—

తఱుచుగా నిది ధరణి యనియు ధరణికోశ మనియు వ్యవహరింపఁబడుచున్నది. అజయపాలుని కోశమందువలెనే దీనియందును "ఋ"కారము ప్రత్యేకవర్ణముగా నిర్దేశింపఁబడినది. ఈగ్రంథకర్తను శర్వానందుఁడు తనగ్రంథమందుఁ బలుమా ఱుదాహరించియుండుటచే 13 వ శతాబ్దప్రారంభముకంటె నివతల వాఁడై యుండఁడు.

ధర్మఁడు:—మేదినీకారుఁడు ప్రమాణముగా నెత్తుకొన్న వారిలో నొకఁడైన ధర్మఁడు శర్వానందునిచే నొకమా ఱుదాహరింపఁబడెను మఱి యొక చోట శర్వానందునిచేతను సంక్షిప్తసారమునకు వ్యాఖ్యానము వ్రాసిన గోయిచంద్రునిచేతను బలుమా ఱుదాహరింపఁబడిన ధర్మదాసుఁడు నీధర్మఁడు నొకఁడగునో కాఁడో నిశ్చయింపఁబడలేదు. నిగమాభిధానము లేక నిగమాఖ్యాభిధానమును శర్వానందుఁడును రాయమకుటుఁడును బలుమా ఱుదాహరించిరి. ఇది యమరకోశమువలెనే పర్యాయపదములతో ననేకార్థపదములతోఁ గూడియున్నది. దీనిగ్రంథకర్తపేరు తెలియదు. "తామరం ఘృతమర్ణశ్చ"ఇతి నిగమాఖ్యాభిధానమ్.

ముని:—అమరవ్యాఖ్యానములలో క్షీరస్వామియు నభిధానచింతామణి వ్యాఖ్యానములో హేమచంద్రుఁడును బ్రమాణముగా నెత్తిన ముని యనువాఁడు Aufrecht, Borooah పండితులు కాత్యుఁ డనియు ను, నామలిం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గానుశాసనోపోద్ఘాతములో ఓకాపండితుఁడు వ్యాఖి యనియు నభిప్రాయపడిరి. కాత్యుని గ్రంథమునుండియు వ్యాఖిగ్రంథమునుండియు నుదాహరింపఁబడినశ్లోక ములవలన నీముని కాత్యుఁడన్నయంశము సంశయాస్పదమై యున్నది. మునియని తలంపఁబడిన వ్యాఖి ప్రాచీనగ్రంథకర్త గావున క్షీరస్వామి యతనిశ్లోకముల నుదాహరించె ననుసంగతి నాధారముగాఁ జేసికొని పుట్టినది. మునివ్రాసినశో శము పర్యాయపదములతోఁ గూడినది.

రంతిదేవుఁడు:—రంతిదేవుని రంతికోశమును శారదానందుఁడు తన గ్రంథమందు రెండుసారు లుదాహరించెను. దీని నచ్చటచ్చటఁ దరువాత గ్రంథకర్త లుదాహరించిరి. ఇతఁడమరునికంటెఁ బ్రాచీనుఁడని తలంచుటకు సబబులేదు. ఈనిఘంటువులోఁ గూడ నానార్థములుఁ బర్యాయపదములుం గలవు. నానార్థపదము లంత్యాక్షరనియమములతో నున్నవి. "పిప్పలో బోధి రశ్వత్థ" ఇతి రంతిదేవః.

—(రభసపాలుఁడు లేక రభసుఁడు)—

ఇతనిని శర్వానందుఁడు ను దరువాతిగ్రంథకర్తలు నుదాహరించిరి. అమరము II - 9-1-77 శ్లోకములకు క్షీరస్వామి వ్రాసినవ్యాఖ్యానములో రభసుని శ్లోక మొకటి యుదాహరింపఁబడిన దని Aufrecht పండితుఁడు చెప్పెను, గాని, యాశ్లోకము ఓకాపండితుఁడు ముద్రింపించిన ప్రతిలోఁ గాని తిరువాన్కూరుప్రతిలోఁ గాని కానరాదు. అమరకోశమునకు రభసునికోశము మూల మని కోల్బ్రూక్ పండితుఁడు విల్సన్పండితుఁడుఁ జెప్పిరి, గాని, యటుండి యిటుకావ్రటయేసత్యము. అనఁగా నమరకోశమే రభసకోశమునకు మూల మనుట సత్యము. అమరమునకు శర్వానందుఁడు వ్రాసిన వ్యాఖ్యానములో నుదాహరింపఁబడిన రభసునిశ్లోకములనుబట్టి చూడఁగా నమరశ్లోకములే రభ సునికోశమందుఁ బూర్ణముగాఁ గానవచ్చుటయే గాక యాశ్లోకములకుఁ దానుమఱికొన్ని చేర్చుటచే నితఁడమరునికిఁ దరువాతివాఁడని సమర్థింపఁబడు చున్నది. ఎట్లనఁగా:—"మంత్రవ్యాఖ్యాకృదాచార్య ఆదేష్టా త్వధ్వరే వ్రతీ। యష్టాచ యజమానశ్చ ససోమవతిదీక్షితః" (అమర II-7-6-8) "మంత్రవ్యా ఖ్యాకృదాచార్య ఆదేష్టా త్వధ్వరేవ్రతీ। యష్టా చ యజమానశ్చ యాజకో దేవచారకః। దీక్షిత స్సోమపీతీ" (ఇవి శర్వానందుని యమరవ్యాఖ్యలో నుదా హరింపఁబడిన రభసుని శ్లోకములు) "కవికాతు ఖలీనో ఽస్త్రీ" (అమరం II

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

8-50) "కవికాతు ఖలీనోఽస్త్రీ కవికం కర్షణీ త్యపి" (రభసశ్లోకము-సర్వానందుని యమరవ్యాఖ్యలో) ఇందులోఁ గూడఁ బర్యాయపదములు నానార్థములు వేఱుగా నున్నవి. "ఇతూపక్షిభిదో శ్చాప"ఇతి దంత్యాంత్యేషు రభసః. (రాయమకుటుని అమరవ్యాఖ్యానము) "వేష్టనే పరివేషస్న్యా ద్బానో స్నవిధుమండలే" ఇతి తాలవ్యాంతే రభసః॥

—। రుద్రునినిఘంటు ।—

రుద్రునినిఘంటులోని శ్లోకములను శర్వానందుఁడును మల్లినాథుఁడును మేదినీకారుఁడు నింక మఱికొందఱు తమవ్యాఖ్యానములయం దుదాహరించిరి. ఇందులో నున్నపదము లన్నియు నానార్థపదములే. "పత్రం పలాశం నారక్త శృటీ హరిత కింశుకే ఇతి తాలవ్యాంతే రుద్రః శండస్న్యా ద్విట్చరే బ్జాదికదంబే శండమస్త్రియా" మితితాలవ్యాదా డాంతే రుద్రః"

—। విశ్వరూపుఁడు ।—

ఇతఁడు మహేశ్వరునిచేతను మేదినీకారునిచేతను బ్రమాణభూతుఁడుగాఁ బరిగ్రహింపఁబడినవాఁడు. అతనిగ్రంథమునుండి శ్లోకముల నెవ్వరు నుదాహరింపలేదు. శర్వానందుఁ డొక్కఁ డమరము II-2-19 శ్లోకముయొక్క వ్యాఖ్యానములో నొకవిశ్వరూపు నుదాహరించెను. అర్ధశ్లోకమును వచనముచే వివరించుచు వ్యాఖ్యవ్రాసిన విశ్వరూపుఁడే యితఁడని నిశ్చయముగాఁ జెప్పలేము. "తథాహి- దేశం కాలం తథా స్థానం సన్నివేశం తథైవచ ఇత్యత్ర విశ్వరూపేణ స్థానం పత్తనాదికం। తథైవ దిగ్విభాగపరిచ్ఛిన్నాని కియంత్యపి గృహాణి సమ్యఙ్నివిష్టాని సన్నివేశః ఇత్యుక్తం। ఇతఁడు తనగ్రంథమునైఁ దానే యొకవ్యాఖ్యానమును వ్రాసియుండవచ్చును.

—। వోపాలితుఁడు లేక వోపాలితసింహుఁడు ।—

హలాయుధుఁడు, మహేశ్వరుఁడు, మేదినీకారుఁడు నితనిని బ్రమాణముగా గ్రహించిరి. వ్యాఖ్యానములలో నితనిశ్లోకములు తఱచుగా నుదాహరింపఁబడెను. ఇతఁడు రచించిన కోశము లింగక్రమమున వ్రాయఁబడెను. కొంతమట్టు కీతనినిఘంటు వార్యావృత్తశ్లోకములలో నున్నది. "వలీకః వటల ప్రాంత ఇతి పుంస్యాండే వోపాలితః" ఇతనిని గొందఱు గోపాలితుఁడని వ్యవహరించుచున్నారు. "గరుత్పక్షే నరా చ్ఛదే" ఇతిక్లీబకాండే వోపాలితః. "నాపి కషాయస్తువర ఇతి హ్రస్వాది రపి వోపాలితే నోక్తః। అన్యథా ఆర్యాభంగః॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

—। శుభాంగుఁడు లేక శుభాంకుఁడు ।—

ఇతనిని మహేశ్వరుఁడు మేదినీకారుఁడు ప్రమాణముగా గ్రహించిరి. ఇతనికోశమునుండి యెవ్వరు శ్లోకముల నుదాహరించియుండలేదు శర్వానందుఁ డీతని శ్లోకములను మూఁడు చోట్లుదాహరించెను. ఇతఁడు వ్రాసినకోశమున కుత్పలమాలిని యని పేరు సంక్షిప్తసారమునకు వ్రాయఁబడిన జమరానందివృత్తిలో నుదాహరింపఁబడిన "క్రోడా దారా తథా హారా త్రయ ఏతే యథాక్రమమ్। క్రోడే దాశేషు హారేచ ప్రకీర్తితా మనీషిభిః। ఇత్యుత్పలమాలిసి" అనుశ్లోకము శర్వానందుఁడు, అనుఁరము II-6-6 శ్లోకవ్యాఖ్యానమందు శుభాంగుని దని చెప్పెను

—। హేమచంద్రుఁడు ।—

1088—1175 సంవత్సరములలో జీవించిన జైనసన్న్యాసి "కలికాలసర్వజ్ఞుఁ"డను బిరుదమును వహించినవాఁడు నగుహేమచంద్రుఁడు జయసింహకుమారపాలుని కాలమందు జీవించెను. ఇతఁడభిధానచింతామణి, అనేకార్థసంగ్రహము, నిఘంటుశేషము, దేశినామమాల యను నాలుగుగ్రంథములను వ్రాసెను వీనిలో మొదటిది పర్యాయపదములతోఁ గూడినయది. రెండవదానిలో నానార్థపదములు, మూఁడవదానిలో వృక్షవాచకపదములును గలవు. నాల్గవది ప్రాకృతనిఘంటు.

అభిధానచింతామణి—ఇది ౧ దేవాదిదేవకాండము, ౨ దేవకాండము, 3 మర్త్యకాండము, ౪ భూమికాండము, లేక తిర్యక్కాండము, ౫ నారకకాండము, ౬ సామాన్యకాండము నని యాఱుకాండములుగా విభజింపఁబడినది. మొదటికాండములో జైనదేవతల పేరులు, జైనమతపరిభాషలు, రెండవకాండములో బ్రాహ్మణదేవతాపదములు, బౌద్ధదేవతానామములు, వానితో సంబంధించిన పారిభాషికపదములు, మూఁడవకాండములో మర్త్యనామములు, నాల్గవదానిలోఁ దిర్యగ్జంతునామములు, నయిదవకాండములోఁ బాతాళమందున్నవాని పేర్లు, నాఱవకాండములో భావబోధకపదములు, విశేషణములు, నవ్యయములుఁ బ్రతిపాదింపఁబడినవి. రూఢియౌగికమిశ్రశబ్దములవర్ణనతోను సమానపదముల యవయవములలో నెద్ది ప్రధానమో యెద్ది యప్రధానమో యనుచర్చలతోను గ్రంథమారంభ మగుచున్నది. ఎట్లనఁగా;—"ప్రణిపత్యార్హతసిద్ధసాంగశబ్దానుశాసనం। రూఢియౌగికమిశ్రాణాం నామ్నాం మాలాం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తనోవ్యవహం। వ్యుత్పత్తి రహితా శ్శబ్దా రూఢా ఆఖండలాదయః। యోగోన్వ
య స్సతుగుణక్రియా సంబంధసంభవః। గుణతో సీలకంఠాద్యాః క్రియాతస్సన్
ప్లవసన్నిభాః॥"

లింగముల కీగ్రంథకర్త వ్రాసిన లింగానుశాసనమును జూచుకొనవల
యును. ఇంకు నానావిధవృత్తములతోఁ గూడిన శ్లోకములు 1542 కలవు.

అభిధానచింతామణికి హేమచంద్రుఁడు వ్రాసిన వ్యాఖ్యానములో 80
మంది గ్రంథకర్తల గ్రంథములకంటె హెచ్చుగా నుదాహరించెను వాఁలో
ముప్పదినిఘంటుకర్తలు వానిలో నాలుగు ముఖ్యములు. వాసుకి, వ్యాడి, ధన
పాలుఁడు, వాచస్పతి. తక్కినవారిలో కాత్యుఁడు, అనుపుఁడు, దుర్గాదాసుఁడు,
భాగురి, భోజుఁడు, శాశ్వతుఁడు, హలాయుధుఁడు, మాలాకారుఁడు, యాద
వుఁడు వ్రాసినగ్రంథములనుండి శ్లోకములు నుదాహరించెను. యశోవిజయజైన
గ్రంథమాలలోఁ బ్రచురింపఁబడిన యీ వ్యాఖ్యానముతో సీగ్రంథకర్త వ్రాసిన
శేషసంగ్రహము కూడఁ గానవచ్చుచున్నది 1611 సంవత్సరములో ధారాపురము
ను బాలించిన సూర్యసింహుఁ డనురాజు కాలమందున్న వాచనాచార్యవాది
శ్రీవల్లభుఁ డనువాఁడు వ్రాసినసారోద్ధార మనెడు మఱియొక వ్యాఖ్యానము
కలదు. 1630 లో దేవసంగ్రహగణి యనువాఁడు వ్యుత్పత్తిరత్నాకర మను
మఱియొక వ్యాఖ్యానమును వ్రాసెను 15 వ శతాబ్దిద్వితీయభాగ మందున్న
శుభశీలగణి యనువాఁడు వ్రాసిన పంచవర్గనామసంగ్రహము, 1556-1605
లో అక్బరుచక్రవర్తికాలములో జీవించిన భానుచంద్రగణి యనువాఁడు వ్రాసిన
వివిక్తనామసంగ్రహము, 17 వ శతాబ్దప్రారంభమున సాధుసుందరగణి యను
వాఁడు వ్రాసిన శబ్దరత్నాకరము, జినదేవసూరీశ్వరుఁడు వ్రాసిన అభిధానచిం
తామణి, శిలోంఛము మొదలగునవి అభిధానచింతామణి నాధారముగాఁ జేసి
కొని పుట్టినగ్రంథములు.

1829 శ్లోకములు గల అనేకార్థసంగ్రహ మనుకాండములుగా విభ
జింపఁబడియున్నది. అవ్యయములను బ్రతిపాదించు మఱియొక కాండము దానికిఁ
జేర్పఁబడినది. ప్రతికాండములోను శబ్దము లకారాదిక్రమముగాను, అంత్యా
క్షరక్రమముగాను వ్రాయఁబడినవి. లింగములు చెప్పఁబడలేదు. అనేకార్థైక
వాకరకౌముది యనుపేరుగల యొకవ్యాఖ్యానము హేమచంద్రుని శిష్యుఁడగు
మహేంద్రసూరి యనువానిచే రచియింపఁబడినది. "శ్రీహేమసూరిశిష్యేణ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీమన్మహేంద్రసూరిణా భక్తినిష్టేన టీకేయం తన్నామ్నైవ ప్రతిష్ఠితా।" ఈ వ్యాఖ్యానమందుఁ బ్రమాణముగా శాశ్వప్రకాశము, శాశ్వతుఁడు, రభసుఁడు, అమరుఁడు, మంఖుఁడు, హలాయుధుఁడు, వ్యాడి, ధనపాలుఁడు, భాగురి, వాచస్పతి, యాదవుఁడు, ధన్వంతరినిఘంటుప్రముదాహరింపఁబడెను.

—। కేశవస్వామి నానార్థార్ణవసంక్షేపము. ।—

ఇది నానార్థపదనిఘంటువు. ఇందలిశ్లోకసంఖ్య యయిదువేలు నెనిమిది వందలు. ఇదియాఱుకాండములుగా విభజింపఁబడినది. స్త్రీలింగము, పుంలింగము, నపుంసకలింగము, వాచ్యలింగము, నానాలింగము నని యయిదుఁధములైన లింగములను బట్టి ప్రతికాండ మయిదధ్యాయములుగా విభజింపఁబడియున్నది. ప్రత్యధ్యాయమందుఁ బదము లకారాదిక్రమముగాఁ జెప్పఁబడినవి. ఈలక్షణము లన్నియు వైజయంతీనిఘంటువులోఁ గూడ నున్నవి. ఈకోశమందు ముఖ్యముగా గుర్తింపఁదగినలక్షణ మేమునఁగాఁ బ్రమాణముగా నుదాహరింపఁబడిన గ్రంథకర్తలపేర్లు వారివాక్యములు గ్రంథమందే చెప్పఁబడియున్నవి. సుమారు ముప్పదిమంది గ్రంథకర్తలు ప్రమాణముగా నుదాహరింపఁబడిరి. వీరు వాఙ్మయ మంతటితో సంబంధించియున్నవారు. వా రెవ్వ రనఁగా:- నిఘంటుకర్తలు, వైయాకరణులు, కవులు, వేదపండితులు, ఛందశ్శాస్త్రకర్తలు వేదములు మొదలగునవి. అజయుఁడు, అమరదత్తుఁడు, అమరసింహుఁడు, భాగవృత్తి, భాగురి, భట్టి, భోజరాజు, ధనంజయుఁడు, హలాయుధుఁడు, హర్షనంది, జయాదిత్యుఁడు, కాత్యుఁడు, క్షీరస్వామి, మాధవాచార్యుఁడు, మాఘుఁడు, నిరుక్తము, పింగళుఁడు, రభసుఁడు, సజ్జనుఁడు, శాకటాయనుఁడు, శాశ్వతుఁడు, స్కందస్వామి, సుశ్రుతుఁడు, వాక్పతి, వరరుచి, మొదలగుగ్రంథకర్తలు పూర్వోక్తము లైనశాస్త్రములను రచించినవారు.

గ్రంథాధియందుఁ జెప్పఁబడిన కులోత్తుంగచోళుని కుమారుఁ డైన రాజరాజుచేఁ బోషింపఁబడిన వాఁడు కావున నారాజు కాలమునుబట్టి యీకేశవునికాలము కూడఁ దెలియఁబడుచున్నది ఒకరాజు 12 వ శతాబ్దములోను మఱియొకరాజు 13 వ శతాబ్దములోను బరిపాలించుచున్నట్లు గ్రంథాదియందు వర్ణింపఁబడియున్నది. కేశవుఁడు వీరిలో నొకరిపరిపాలనములో నుండవచ్చును. మల్లినాథుఁడు రఘువంశవ్యాఖ్యానమందు నతనికంటె ముందువాఁడైన అరుణాచలనాథుఁడు కుమారసంభవవ్యాఖ్యానమందు నీకేశవుని శ్లోకముల నుదాహరించిరి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

—। మేదినీకారుని నానార్థశబ్దకోశము. ।—

తఱుచుగా దీనికి మేదినీకోశ మని వ్యవహారము. ఇది సర్వధరుల విశ్వప్రకాశము ననుకరించుచున్నది ఈరెండింటికి ముఖ్యమైన భేద మేమనఁగా నంత్యాక్షరనియమముతో నేర్పరుపఁబడిన శబ్దసంఘములలోని పదము లకారాదిగాఁ జెప్పఁబడినవి. లింగములను దెలుపు స్త్రీ పుమాన్ మొదలగుశబ్దము లుకూడ శ్లోకములలో నున్నవి. ఆఫ్రెక్టుపండితుఁడు, మేదినీకారుఁడు విశ్వప్రకాశము నుదాహరించెను దూషించె నని వ్రాసెను.

గ్రంథాంతశ్లోకమందు మేదినీకారుఁడు తనతండ్రిపేరు ప్రాణకరుఁ డనియు, నాఱువందలశ్లోకములతోఁ గూడిన యొకసీతికాస్తవమును దాను రచించితి ననియుఁ జెప్పెను. "షట్శతగాథాకోశప్రణయనవిఖ్యాతకౌశలే నాయం। మేదినికరేణ కోశః ప్రాణకరసూనునా విరచితః" విశ్వప్రకాశము బహుదోషములు కలది యైనను మేదినీకోశమునకు మూలగ్రంథము. రాయమకుటుఁడు దీనిలోనిశ్లోకముల నుదాహరించెను. ఈరెండాధారములనుబట్టి మేదినీకారుఁడు పదునాల్గవశతాబ్దమందు జీవించియుండవచ్చు నని తలంపఁబడుచున్నాఁడు గాని యంతకంటెముందువాఁడై యుండవచ్చును. గ్రంథాంతమందుఁ జెప్పఁబడిన ప్రమాణభూతులైన గ్రంథకర్తలు శర్వానందునిచేతను దక్షిన ప్రాచీనగ్రంథకర్తలచేతను బరామర్శింపఁబడిరి, గావున, 1159 కంటె ముందు జీవించినవారై యుందురు. 1875 లో పృథోదరాదివృత్తిని వ్రాసిన పద్మనాభదత్తుఁడు తాను రచియించిన భూరిప్రయోగమందు మేదినీకారుని శ్లోకముల నుదాహరించెను. "శాకే శైలనవాదిత్యే చైత్రే మాసి రవేః స్థితౌ ద్విజేన పద్మనాభేన భాషాసూత్ర మిదం కృతం"।మాఘము ద్వితీయసర్గములో 65 శ్లోకమును "యజతాం పాండవ స్స్వర్గ మవ తీవ్రం స్రపత్వినఃl వయం హానామ ద్విషద స్సర్వసస్యథకాం సమీహతే" అను శ్లోకముయొక్క ప్రామాణ్యమును శంకించుటకు సబబులేదు. బాకారపండితుఁడచ్చువేయించిన మంఖటీకలో మేదినీకారుని శ్లోక మొకటి యుదాహరింపఁబడియున్నది. అది సత్యమైనయెడల మేదినీకారుని కాలము 12 వశతాబ్దముకంటె వెనుకకు జరుపవలసియుండును. ఏల యనఁగా నామంఖటీక ప్రాయికముగాఁ బండ్రెండవ శతాబ్దము కొసను వ్రాయఁబడియుండును. గ్రంథాంతశ్లోకములయందుఁ జెప్పఁబడిన మాధవుఁడు పర్యాయరత్నమాలను రచించిన మాధవకారుఁడై యుండవ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చ్చును. బుక్కహరిహరరాజులకు మంత్రియైన సాయణమాధవుఁడు కాఁడు. Sir, Dr. R. G. భండార్ కారు చెప్పినట్లు మేదినీకారునికిఁ దరువాతఁ బుట్టిన నిఘంటువులు లోఁగడఁ జెప్పినవానివలె నంతప్రమాణములు కావు. వాని లోని శ్లోకముల నెవ్వరును దమగ్రంథములయం దుదాహరింపలేదు.

1. శబ్దరత్నప్రదీపము.

ఇం దయిదుకాండములు కలవు. గణధరసార్ధశతకవృత్తిలో సుమతిగణి దీనిశ్లోకములను బలుమా ఱుదాహరించెను. కళ్యాణమల్లుఁడు వ్రాసిన శబ్ద రత్నదీపమే యిది యన్నట్లు కానవచ్చుచున్నది.

2. పంచవర్గపరిహారనామమాల

అనునామాంతరముగల అపవర్గ నామమాలను రచించిన గ్రంథకర్త జినవల్లభుని సేవకుఁడ ననియు జినప్రియునికి శిష్యుఁడ ననియు గ్రంథమందు వ్రాసికొన్నాఁడు. ఇతఁడు 12 వశతాబ్దమువాఁడు.

3. మహీపుని శబ్దరత్నాకరము.

ఇది 1374 లో రచియింపఁబడినది. ఇందులోఁ బర్యాయపదసంఘము కంటె నానార్థపదములు హెచ్చుగా నున్నవి.

4. పద్మనాభదత్తుని భూరిప్రయోగము.

దీనిలో బర్యాయపదములు తక్కువ-నానార్థపదములు హెచ్చు. ఈగ్రం థకర్త 1375 లో వృషోదరాదివృత్తిని వ్రాసెను.

5. రామేశ్వరశర్మ వ్రాసిన శబ్దమాల.

ఇది భూరిప్రయోగమువంటిది. గ్రంథకర్త కాలము తెలియదు.

6. ఇరుగపదండనాథుని నానార్థరత్నమాల.

ఈగ్రంథకర్త పదునాల్గవశతాబ్దములో విజయనగరము నేలిన రెండవ హరిహరుని కాలములో నుండెను.

7. ఇటాధరుని అభిధానతంత్రము.

ఇది నానార్థపదములతోను బర్యాయపదములతోను గూడిన యొక నిఘంటువు. విశేషములతోఁ గూర్పఁబడిన అమరశ్లోకములే యిందులో వ్రాయఁబడినవి. ఈగ్రంథకర్త వంగదేశము(Bengal)లోని శట్టగ్రామము (Chittagong) లో నివసించెను. ఇతఁడు రాయమకుటునికంటెఁ బ్రాచీనుఁ డని Aufrecht పండితుఁడు చెప్పుచున్నాఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

8 దుర్గసింహుని నానార్థధ్వనిమంజరి.

ఇందులో నానార్థప్రతిపాదకము లైనపదములతో గూడిన శ్లోకము లున్నవి. రుద్రుని, గంగాధరుని, ధరణిని, రత్నకోశమును నీగ్రంథకర్త చెప్పు చున్నాడు. 16 వశతాబ్దములో నున్నరఘునందనుడు డితనిశ్లోకముల నుదా హరించెను. కాశ్మీరదేశస్థుడై న మహాక్షపణకుడనువాడు వ్రాసిన యీ పేరు గలమఱియొకగ్రంథములో శ్లోకాధికారము, అర్ధశ్లోకాధికారము, పదా ధికారము నని మూఁడుభాగము లున్నవి. వీనిలో మొదటిభాగములోనిశ్లో కము లన్నియు దుర్గసింహుని నానార్థధ్వనిమంజరిలోనివే. ఈరెండుగ్రంథము లను ప్రాచీనవ్యాఖ్యాత లెవ్వరు నుదాహరింపలేదు.

9. రూపచంద్రుని రూపమంజరీనామమాల.

ఇది 1588 లో వ్రాయఁబడెను ఆకాలమందే, అక్బరుచక్రవర్తి పరిపా లనములోఁ బుండరీకవిట్ఠలుఁడు శీఘ్రబోధనామమాలను రచించెను.

10. శారదీయాఖ్యనామమాల.

హర్షకీర్తి యనువాఁడు 16 వ శతాబ్దములో రచించెను.

11. వామనభట్టబాణుని శబ్దరత్నాకరము.

ఇది మూఁడుకాండముల గ్రంథము. ప్రతికాండము, సధ్యాయములుగా విభజింపఁబడినది నానార్థపదములు నవ్యయములుఁ గొన నున్నవి. అప్ప యదీక్షితుఁడు తాను వ్రాసిన నామసంగ్రహమాలలో నుదాహరింపఁబడిన గ్రంథ మిదియే యని Dr. Stein పండితుఁడు చెప్పుచున్నాఁడు. కాని వామన భట్టబాణుఁడు కొనశతాబ్దమం దున్నవాఁడు.

12. అప్పయదీక్షితుని నామసంగ్రహమాల.

ఇది వ్యాఖ్యానముతోఁగూడిన యొక పర్యాయపదనిఘంటువు. దీని వ్యాఖ్యానమందుఁ ప్రాచీనకోశములనుండి శ్లోకములు విస్తారముగా నుదాహ రింపఁబడినవి.

13. సహజకీర్తినామకోశము.

ఇది యాఱుకాండములుగా విభజింపఁబడినది. లింగములను నిర్ణయిం చు సూత్రము లిందుఁ గలవు. ఈగ్రంథకర్త లోద్రపురమం దున్న పార్శ్వజినుని స్తుతించుచు 1627 సం॥ లో నొక కావ్యమును రచించెను.

14. వేణీదత్తుని పంచతత్త్వప్రకాశిక ఇది 1614 సం॥లో వ్రాయఁబడినది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

15. కేశవుని కల్పద్రుకోశము. ఇది యతివిస్తీర్ణమైన పర్యాయపదకోశము. ఇందలి శ్లోకసంఖ్య నాలుగువేలు. ఇందులోఁ బర్యాయపదము లతివిస్తారముగా నున్నవి. భూపర్యాయము లఱువదినాలుగు. అగ్నికి నూటపదునాలుగు పేళ్లు ఇది భూమిభువస్స్వర్గము లని మూఁడుస్కంధములుగా విభజింపఁబడినది ప్రతిస్కంధములోను ప్రకాండము లని విభాగములు కలవు లింగముల దెలియఁజేయుటకుఁ గొన్ని గుఱుతులు వాడుక చేయఁబడినవి. పర్యాయపదముల సమూహమును శక్యమైనంత సంపూర్ణమైనదిగాఁ జేయుట కేదైన నొక సమానమములోని యొకపదము దానిపర్యాయముచేఁ జెప్పఁబడినపుడు దాని మామూలు రూపముతోఁ జెప్పఁబడదు. దానికి ముందుఁగాని వెనుకఁ గాని యొకపర్యాయపదము చేర్పఁబడును. ఎట్లనఁగా:—"ఏకార్థాద్రథపర్యాయ ఈశార్థో గణవిఘ్నయోః। మూషవాహన పర్యాయో హస్తినోఽర్థాన్మఖార్థకః అబ్ధిపర్యాయవస్త్రార్థా" ఈరీతి కొంచెము చిక్కుగా నున్నను నుపయోగకరమైనది. సమానసములలో నేభాగములు స్థిరమైనవో యెవ్వి యారోపితములో యవి చూపింపఁబడును. గ్రంథారంభమందు-కాత్యుఁడు, వాచస్పతి, వ్యాఘ్రి, భాగురి, అమరుఁడు, అమరమంగళుఁడు, సాహసాంకుఁడు, మహేశుఁడు, జినుఁడు మొదలగువారిగ్రంథముల నవలోకించి దీనిని రచించితి నని గ్రంథకర్త చెప్పుచున్నాఁడు. "కాత్యవాచస్పతివ్యాఘ్రి భాగుర్యమురమంగళాః। సాహసాంకమహేశాద్యా విజయంతే జినాంతిమాః। సమాలోక్య మతా న్యేషాం కల్పద్రురుచిలార్థదః। క్రియతే కేశవేనాయం నామప్రకృతిబోధనః॥"

కలియుగాబ్దములు 4761 అతీతముకాఁగా సంవత్ 1716 నకు సమానమైన క్రీస్తుశకము 1660 లో నీగ్రంథము రచింపఁబడినది. కావున మల్లినాథుఁడు గాని దినకరుఁడు గాని తమవ్యాఖ్యానములయం దీతని నిఘంటుశ్లోకముల నుదాహరించి యుండుట కవకాశము లేదు. ఇదిగాక "ఆమోదవాసిత చలాధరపల్లవేషు నిద్రాకషాయిత పిపాటలలోచనేషు। వ్యామృష్టపత్రలతికేషు విలాసినీనాం శోభాం బబంధ వదనేషు మదావశేషః॥ (కిరాతార్జు-9స-77 శ్లో॥ వ్యాఖ్యానములో మల్లినాథుఁడు "కషాయస్తువరే న స్త్రీ నిర్యాసే రంజకాదికే। సురభావపటా రక్తే సుందరే లవణేపి చ" ఇతి కేశవః అని వ్రాసినాఁడు. కషాయశబ్దము నానార్థము కావున నీశ్లోకము వేఱుగా నుండుటవలన నీకేశవ నిఘంటువులోనిది కాదు. కేశవస్వామి వ్రాసిననానార్థార్ణవసంక్షేపములోనిదై యుండవచ్చును. ఇతఁడు నూఱడ్డనకేశవుఁడై యుండును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

16 మధుసూదనవిద్యాలంకారుని శబ్దరత్నావళి.

ఇతఁడు 1666 సం॥లో నమరకోశమునకు సారసుందరి యను నొకవ్యాఖ్యానమును వ్రాసెను ఇదియు నమరకోశముపలె నున్నది ఇందు నానార్థపర్యాయకలదు.

17. విశ్వనాథుని కోశకల్పతరువు.

ఇతనిత ండ్రివేరు నారాయణుఁడు ఈకోశమందు, పర్యాయపదములు నానార్థములుఁ గూడఁ గలవు మహేశ్వరసమేదినీకారులను మతికొందఱను నిఘంటుకర్తలను గ్రంథాదియందుఁ జెప్పుచున్నాఁడు.

18 సుజనుని నానార్థపదపేటిక శబ్దలింగార్థచంద్రిక.

ఈరెండును నానార్థనిఘంటువులే-వీనిలో మొదటిది—అంత్యాక్షరని యమముతోఁ గూడినది రెండవది—ఏకలింగశబ్దములు, ద్విలింగశబ్దములు, త్రిలింగశబ్దములు నని మూఁడుకాండములుగా విభజింపఁబడినది.

19 విద్యాకాంపీరమిశ్రుని ౧ పర్యాయపదముక్తావళి, ౨ శబ్దశబ్దార్థమంజూష.

వీనిలో మొదటిదిపర్యాయపదములతోఁ గూడిన మూఁడుగుచ్ఛములు గలది రెండవదానిలోఁ బర్యాయపదములు నానార్థములుఁ గూడఁగలవు.

20 మహేశ్వరుని పర్యాయరత్నమాల.

ఇది మూఁడు పరిచ్ఛేదములతోఁ గూడిన పర్యాయపదనిఘంటువు.

21. ధనంజయభట్టాచార్యుని పర్యాయశబ్దరత్నాకరము.

ఇది మూఁడుతరంగములుగా విభజింపఁబడినది. గ్రంథాదియందు శబ్దోందుశేఖరమును బేర్కొనెను.

22. సారస్వతమిశ్రుని విశ్వమేదిని.

ఇతఁడు మహాదేవుని కుమారుఁడు. ఇందు నానార్థపర్యాయావ్యయపదములను బ్రతిపాదించు మూఁడుకాండములు గలవు. ఈగ్రంథకర్త హేమమేదిని యనుమఱియొకగ్రంథమును వ్రాసిన ట్లిందులోఁ జెప్పియున్నాఁడు.

23. విశ్వకవి—విశ్వనిఘంటువు.

ఇది మూఁడువర్గలతోఁ గూడిన యొక నానార్థనిఘంటువు.

24 సంస్కృతపర్యాయపదపట్టిక.

ఇది 1786—1833 సంవత్సరములమధ్యమున Athenian Demetrious Galanos అనునానిచే, కాశీలో నొకబ్రాహ్మణపండితునిచేఁ గూర్పింపఁబడి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నది. దీనిలోఁ బర్యాయపదముల సంఖ్య యిరువదియయిదువేలు.

25. రాజా రాధాకాంతదేవుని శబ్దకల్పద్రుమము.

ఇది 1828—1858 సంవత్సరమధ్యమునఁ బ్రకటింపఁబడినది. అకారాదిగా నేర్పరుపఁ బడిన సంస్కృతనిఘంటువులలో (Dictionary) నిది మొదటిది. ఇందులో వాఙ్మయము యొక్క సర్వశాఖలనుండి గ్రంథభాగము లెత్తివ్రాయఁబడినవి. నిఘంటువులలో జెప్పఁబడని ధాతువులిందులోఁ జెప్పఁబడినవి. కాని వైదికపదములు చేర్పఁబడలేదు.

26. సుఖానందనాథుని శబ్దార్థచింతామణి.

ఇది ఆగ్రాలో నాలుగుసంపుటములుగా 1864-1885 సంవత్సరములలోఁ గూర్పఁబడినది. ఇదియు శబ్దకల్పద్రుమమువంటి నిఘంటువే.

27. తారానాథతర్కవాచస్పతి. 1873—1884 సంవత్సరములలోఁ బ్రాసిన వాచస్పత్యము. దీనిలో వైదికపదములు చేర్పఁబడినవి.

28. Roth, Bothlink పండితులుభయులుఁ గలసి రష్యాదేశములో నున్న సెంటుపీటర్సుబర్గులో వ్రాసిన పెద్దవైదికనిఘంటువు.

ఇట్లు నానార్థపదనిఘంటువులయొక్కయుఁ బర్యాయపదనిఘంటువుల యొక్కయు వృత్తాంతము సంగ్రహముగాఁ దెలుపఁబడినది. ఇవి గాక ప్రత్యేకముగా విశేషవిషయములను తెలుపు మఱి కొన్ని నిఘంటువులు కలవు. వానిలో ముఖ్యమైన వీడిగువను వ్రాయఁబడుచున్నవి.

ఈనిఘంటువు లేకాక్షరపదములయర్థమును దెలుపునవి. వర్ణముల రహస్యార్థములను దెలుపు తంత్రవాఙ్మయమునందలి మాతృకాకోశములను బోలియున్నవి. ఈతరగతిలో ముఖ్యమైనవి యీవిధమువఁ జెప్పఁబడుచున్నవి.

I 1. పురుషోత్తమదేవుని ఏకాక్షరకోశము.

ఇది ద్వాదశకోశసంగ్రహములోనిది. అభిధానసంగ్రహప్రథమసంపుటములో ముద్రితమయ్యెను.

2. ఏకాక్షరాభిధానము లేక ఐంద్రనిఘంటువు. దీనిని వరరుచివ్రాసెనని వాడుక కలదు.

3. విశ్వేశంభుని ఏకాక్షరనూతననామమాల. ఇది 1867 సంవత్సరములో కరాచీలో సంస్కృతకోశసముచ్చయమంను ముద్రింపఁబడినది. వల్లభగణియను జైనపండితుఁ డీతనిని బ్రమాణముగా నుదాహరించెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

4. పదునాల్గవశతాబ్దమునియొక్క ప్రథమభాగమం దున్నసుధాకలశుఁ డేకాక్షరనామమాలను వ్రాసెను.

5. 1350 లో నున్న హరిహరరాజునకు మంత్రియు మాయణునికుమారుఁడు నైన మాధవ్రఁడు, ఏకాక్షరరత్నమాలను వ్రాసెను. ఇది స్వరకాండ, వ్యంజనకాండ, సంయుక్తకాండ యని మూఁడుకాండలుగా విభజింపఁబడినది,

6. పదునాఱవశతాబ్దుం దున్న భరతసేనుఁడు వ్రాసిన ఏకవర్ణార్థ సంగ్రహము.

7. ద్వాదశకోశసంగ్రహములో ముద్రితమైన మాతృకానిఘంటువు.

8. యదునందనభట్టుని వర్ణాభిధానము. మాతృకాకోశములలోని వని చెప్పవచ్చును.

II. అవ్యయకోశములు.

1. ద్వాదశకోశసంగ్రహములోఁ బ్రచురింపఁబడిన భూదేవకృతమైన అవ్యయకోశము.

2. జయభట్టారకుఁడు వ్రాసిన అవ్యయార్ణవము. ఈరెండు నీతరగతి లోనివియే.

III. శబ్దలక్షణనిఘంటువులు.

ఈనిఘంటువు లొక శబ్దమునకుఁ గల వివిధరూపములను బ్రతిపాదించునవి. వీనిలో ముఖ్యమైన వెఱ్ఱి యనఁగా:—

1. మహేశ్వరుని శబ్దభేదప్రకాశము.

2. వర్ణదేశన.

3. పురుషోత్తమదేవుని ద్విరూపకోశము. ఇది, అభిధానసంగ్రహములో ముద్రితమైనది.

4. నైషధీయచరిత్రమును వ్రాసిన శ్రీహర్షుని ద్విరూపకోశము.

5. గదసింహుని ఊహ్యవివేకము. ఇది 1890 లో దర్భంగాలోఁ బ్రచురింపఁబడినది. ఇందలి శ్లోకసంఖ్య 112.

6. భట్టోజీదీక్షితుని శబ్దభేదప్రకాశిక.

7. భరతసేనుని ద్విరూపధ్వనిసంగ్రహము.

8. బిల్వాణకవి త్రిరూపకోశము.

9. సాధుసుందరగణివ్రాసిన శ్రీశబ్దరత్నాకరము. దీనిశ్లోకసంఖ్య పెఱ్ఱి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అభిధానచింతామణి క్రమము ననుసరించి యున్నది ఈగ్రంథకర్త 1634 లో ధాతురత్నాకర మనుమఱియొక గ్రంథమును వ్రాసెను.

10. కృష్ణకవి వైభాషికకోశము ఈగ్రంథకర్త తండ్రివేరు లక్ష్మణరాజు, తల్లి మల్లిక. ఇందలి శ్లోకసంఖ్య. 1111. ఇందులోఁ బదునొకండు సర్గలు గలవు. 1768 లో నీకోశము వ్రాయఁబడినది. దీనికి గ్రంథకర్తయే యొకవ్యాఖ్యానమును వ్రాసెను.

11. త్ర్యంబకమిశ్రుని శేషామృతము.

12. సరిద్వల్లభమిశ్రునిసరస్వతీవిలాసము.

IV. ఉణాదికోశములు.

ఉణాదిప్రత్యయములతోఁ గూడినశబ్దముల నిఘంటువులు. ఈదిగువ వ్రాయఁబడినవి వీనిలోముఖ్యములు.

1 18 వశతాబ్దారంభమం దున్నశివరాముఁడు లక్ష్మీనివాసాభిధానకోశమును వ్రాసెను. ఇది మట్కోశసంగ్రహములోఁ బ్రకటింపఁ బడినది.

2. రామశర్మ ఉణాదికోశము.

3. 15 వ శతాబ్దము ద్వితీయభాగమం దున్నశుభశీలగణి వ్రాసినఉణాదినామమాల.

4. రామగోవిందుని శబ్దాబ్ధితరి.

5. నిచుళయోగీంద్రుఁడు వ్రాసిన తరళ యనువ్యాఖ్యానముతోఁ గూడిన నానార్థశబ్దరత్నకోశము.

V. ఓషధినిఘంటువులు.

వీనిలోఁ బర్యాయపదము లు, ఓషధులు, వృక్షములు, జంతువులు, లోహములు, ఆహారముగాఁ గాని యౌషధముగాఁ గాని యుపయోగింపంబడు వస్తువులు ప్రతిపాదింపఁబడుచున్నవి. కొన్నింటిలో నోషధులగుణములుకూడ వర్ణింపఁబడుచున్నవి. వీనిలోఁ బ్రాచీనతమ మైనది ధన్వంతరినిఘంటువు. ఇది యమరసింహునికంటెఁ గూడఁ బ్రాచీనతరమైనదని క్షీరస్వామియే చెప్పుచున్నాఁడు. వైద్యనిఘంటువుల కన్నిటికి నిది మూలము.

దీనికిఁ దరువాతిది ఋగ్వినిశ్చయ మనుగ్రంథమును రచించిన మాధవకరుఁడు వ్రాసిన పర్యాయరత్నమాల. ఈగ్రంథకర్త 9 వశతాబ్దమందుజీవించెనని కిటర్నిర్ణయించుచున్నాఁడు. దీనిలో శ్లోకసంఖ్య రెండువందలు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దీనిని మూలముగాఁ జేసికొని పర్యాయరత్నావళి యను మఱి యొక గ్రంథము పుట్టినది. దీనికిగ్రంథకర్త యెవ్వఁడో తెలియదు. ఇది యిరువదియొక్కవర్గములు. గా విభజింపఁబడియున్నది ఇదిపర్యాయరత్నమాలకంటె మూఁడింతలు పెద్దది.

హేమచంద్రుడు వ్రాసిన అభిధానచింతామణికి శేష మైనది నిఘంటు శేషము: ఇందులో నోషధిపర్యాయములు చెప్పఁబడుచున్నవి. దీనిలో నున్న 596 శ్లోకములు వృక్షగుల్మలతావాకతృణధాన్యకాండము లని యాఱుకాండములుగా విభజింపఁబడినవి.

అభిధానరత్నమాల లేక మడ్రసనిఘంటువు- దీనిని మల్లినాథుడు కావ్యవ్యాఖ్యానములలోఁ బలుమా ఱుచాహరించెను.

మదనపాలనిఘంటు వని తఱచుగా వ్యవహరింపఁబడు మదననిఘంటువు 1374 సం॥లో మదనపాలునిచే రచింపఁబడెను.

కాశ్మీరదేశస్థుఁ డైనవరహరి వ్రాసిన రాజనిఘంటువు వైద్యనిఘంటువులలో మిక్కిలి పెద్దది.

1677 సం॥లో శివదత్తుఁ డనువాఁడు వ్రాసినశివకోశము నానార్థపదములతోఁ గూడినది. దానికి శివప్రకాశ యనునొక వ్యాఖ్యానముకూడఁ గలదు.

1. చక్రపాణిదత్తుని శబ్దచంద్రిక.

2. వేంకటేశ్వరుని దక్షిణామూర్తినిఘంటువు. ఇది యాఱుల్లాసములది.

3. గుణపాఠముతోఁ గూడినద్రవ్యముక్తావళి. ఇందులో 21 వర్గములు.

4. నీలకంఠమిశ్రుని పర్యాయార్ణవము. ఇది యయిదుతరంగములుగా విభజింపఁబడియున్నది. ఇవి ముఖ్యమైన వైద్యనిఘంటువులు.

VI. జ్యోతిశ్శాస్త్రనిఘంటువులు.

ఇవియే యీతరగతిలో ముఖ్యమైన గ్రంథములు.

1. ద్వాదశకోశసంగ్రహములోఁ బ్రచురింపఁబడిన హరదత్తుని గణితరత్నమాల.

2. వేదాంగరాయనిపారశీకప్రకాశిక - (Persian-arabic Sanskritic) ఇది 1643 లో రచింపఁబడినది.

3. వజ్రభూషణుని పారశీకనోదము ఆకాలమందే వ్రాయఁబడినది.

4. సాంఖ్యకోశము. 5. నవగ్రహకోశము. 6. రాశికోశము. 7. నక్ష

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

త్రకోశము. ఇదికలకత్తాకోశసంగ్రహమందుబంగాళాదేశపుకోశము 1331 లో ప్రచురింపబడినది.

VII. బౌద్ధకోశములు.

బౌద్ధగ్రంథములను బాగుగా తెలిసికొనుటకు సాధనములైన యటి కొన్ని నిఘంటువులు గలవు. వానికి లౌకికనిఘంటు సంబంధముకంటెను వైదిక నిఘంటువులతో హెచ్చుసంబంధము గలదు. అవి శ్లోకరూపముగా నుండలేదు. వీనిలో మిగుల గొప్పది మహావ్యుత్పత్తి యనునది. ఇది 284 అధ్యాయములు గా విభజింపబడియున్నది. ఇందలి శబ్దసంఖ్య తొమ్మిదివేలు. ఇందులో బుద్ధుని నామములు బౌద్ధమతపారిభాషికపదములు లేగాక జాతినామములు, వృక్షపర్యాయములు, వ్యాధినామములు, పర్యాయపదములు, క్రియాపదములు మొదలగునవి యనేకము లున్నవి.

VIII. పాలీప్రాకృతనిఘంటువులు.

పాలీభాషలో మిక్కిలి ప్రాచీనమైన నిఘంటువు 12 వశతాబ్దము కొనను న్న మొగ్గల్లాన అనువాడు వ్రాసిన అభిధానప్పదీపిక. ఇది, యమరకోశము ననుసరించి శ్లోకరూపముగా వ్రాయబడినది. దీనికి నమరమునకును గొన్ని సాధారణలక్షణములు గలవు అందువలన నమరశ్లోకములు పాలీభాషలోనికిం బరివర్తనము చేయబడినట్లు కానవచ్చుచున్నది.

ప్రాచీనప్రాకృతసిఘంటువు-పాఇయలచ్ఛి 972 సంవత్సరములో ధనపాలసోదరి యగుసుందరి యనుదాని యుపయోగముకొఱకు వ్రాసితి నని గ్రంథకర్త యగు ధనపాలుడే చెప్పుచున్నాడు. దీనిశ్లోకసంఖ్య 279 అధ్యాయవిభజనము లేక పోయినను మొదటినుండి కొనవఱకు శ్లోకములకు సంఖ్యకలదు ఇందులోనాలుగుభాగములు స్పష్టముగా గానవచ్చుచున్నవి. ఎట్లనగా:—

(1) 1—19 వఱకు ప్రతిగాథయు నొక్కవిషయమును గుఱించిన శబ్దములనే ప్రతిపాదించుచున్నది.

(2) 20—94 వఱకు నేకార్థమును దెలియఁజేయు శబ్దము లర్ధశ్లోకముల తోఁ జెప్పఁబడినవి.

(3) 95—202 వఱకు శబ్దము లొక్కపాదముచేతనే చెప్పఁబడుచున్నవి.

(4) 203—279 పర్యాయపదములచేఁగాని, అర్ధశ్లోకములచేఁ గాని యొక్కొక్క శబ్దము వివరింపఁబడుచున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హేమచంద్రుఁడు తన దేశినామమాలలో పాఠ్యములచ్చి నుపయోగపడిచికొనెను. తత్సమతద్భవశబ్దములకంటె వేరయిన ప్రాకృతదేశ్యశబ్దములను మాత్రమే ప్రతిపాదించుచున్నయది అయిన నచ్చటచ్చటఁ దత్సమతద్భవశబ్దములు కూడఁ గానవచ్చుచున్నయని. ఇది యెనిమిది యధ్యాయములుగా విభజింపఁబడినది. ప్రత్యధ్యాయమునకు వర్గ మని పేరు ఇందలిశబ్దము లకారాదిక్రమముగాను, అక్షరక్రమముగాను నమర్పఁబడినవి ఇందు నానార్థశబ్దములు కూడఁ గలవు. గ్రంథకర్తయే దీని కొక వ్యాఖ్యానమును వ్రాసెను. 1913—1925 సంవత్సరములలో మాళవదేశమం మున్న రాట్లాంలో విజయరాజేంద్రసూరి కూర్చిన ప్రాకృతసంస్కృతనిఘంటువు వసు అభిధానరాజేంద్రకోశము జైనమతమును జైనవాఙ్మయమును బోధించు నొకపెద్దగ్రంథము. ఇది యేడు పెద్దసంపుటములుగా నున్నది. పదివేలపుటలు గలది.

ఇటీవలఁ గొంతకాలముక్రిందట నితరభాషాపదములను సంస్కృతభాషచేఁ గాని సంస్కృతపదముల నితరభాషాపదములచేఁ గాని వివరించు నిఘంటువులు కొన్ని పుట్టినవి: ఇట్టివానిలో మిక్కిలి ప్రసిద్ధమైనది పారశీకప్రకాశిక. దీని నక్బరుచక్రవర్తి కాలములో కృష్ణదాసుఁ డనువాఁడు వ్రాసెను. పారశీవినోదము మఱియొక పారశీకప్రకాశము లోఁగడఁ జెప్పఁబడినవి. రాజవ్యవహారకోశమనుమహారాష్ట్రపారశీకసంస్కృతనిఘంటువు శివాజీకొఱకు వ్రాయఁబడినది. ఇదియొక విచిత్రమైన గ్రంథము. క్షేమేంద్రుఁడు రచియించిన లోకప్రకాశము నిఘంటువునకు నర్థశాస్త్రమునకు మధ్యగానున్నది. ఇందులోఁగూడఁ గొంతమట్టుకు పారశీకపదము లున్నవి. దానిలో నొకకొంతభాగమే నిఘంటువనఁదగియున్నది.

11 వ శతాబ్దములోనున్న వ్యాసదాసాపరనామధేయుఁ డైనక్షేమేంద్రుఁడు దీనిని వ్రాసె నని వాడుక కలదు. గ్రంథమును బట్టి విచారింపఁగా నది 17 వ శతాబ్దముకంటె ముందు వ్రాయఁబడెనని తోఁచదు వీలయినఁగా:— అందులో ననేకనుహమ్మదీయుల పేళ్లును, ముఖ్యముగా 1658 సం. మొదలుకొని 1658 వఱకు రాజ్యమేలిన షాజహాను చక్రవర్తి పేరును గానవచ్చుచున్నది.

గీ. మేడపల్లిన్నవ్వాయుఁడ మీనమూవ, ధరవదాంబుజభక్తినిస్తంద్రమతిని
ఇలఁగలట్టినిఘంటువు లెల్లఁ జూచి, వాని చరితంబు వ్రాసితిఁ భాతకాళిఁ
నాదరముతోడఁ జదువంగజనునయింతు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పత్రికాపాఠకులకు మనవి.

పరిషత్పత్రిక కీసంచికతో శ్రీముఖసంవత్సరము ముగిసినది. ఇరువది రెండేండ్లు గడచినవి. పాఠకులు, పరిషత్పత్రికచేయు భాషాసేవకుఁ దగురీతిని సాయముచేయుచుండుటం బట్టియే నిరంతరాయముగ వెలువడుచున్నది. ఎప్పటియభిమానముతోఁబండితులును, పాఠకులును వారివారి సాయమును గావించుచుండఁ గోరెదము. ప్రతిచందాదారుఁడును వెనుకటిచందా పూర్ణముగాఁ బంపియు నట్లుపంపియున్నవారు ముందు సంవత్సరపు చందాఁ బంపించియుఁ దమతను మిత్రులఁ బ్రోత్సహించియు విలసిల్లుఁడు రని కోరుచున్నారము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

న్న - మ్ము - లాగమములా

వఝుల చినసీతారామస్వామిశాస్త్రులుగారు, విశాఖపట్టనము.

విచక్షణులారా, ఉ. ప్ర. అయుల సోమయాజుల నరసింహశర్మగారు (కలవరాయి) మార్గశిర పుష్యమాసముల పరిషత్పత్రికలో "న్ను, మ్ము" లాగమములు కావని యీక్రిందిరీతిని వ్రాసియున్నారు.

"ఈరెండుపక్షములలోను నాగమములనువారు అని, శసి, అని విభక్తి భేద ముండుటయే యాదేశములు కావనుటకు ముఖ్యాధారము "తస్మి న్నితి నిర్దిష్టే పూర్వస్య" అనుసూత్రము వీరి వాదమును దృఢపఱుచుచున్నది. కాని సంస్కృతవ్యాకరణమున నిట్టివిభక్తిభేదము నన్వయము కానంబడుచున్నది. చూడుడు:—

"సదిర ప్రతేః ప-౧౧-౬౬ ....."

చింతామణి ప్రణాళిక కిది విరుద్ధ మనుటయుఁ గుదురదు .....

"స్వన్తాన్నామ్నః కుబ్భ్నే ర్భవనచనే"

ఇచ్చో పంచమికి షష్ఠ్యర్థము చెప్పక యన్వయము కుదురదు. కాన విభక్తిభేదాన్వయము చింతామణి ప్రణాళికావిరుద్ధము గాని వైయాకరణవిరుద్ధము గాని కాఁజాలదు

ఆదేశపక్షముకంటెఁ గ్లిష్టకల్పనయు నెక్కుడు ప్రక్రియయు నాగమపక్షమున నుంట విశదము" అని యీరీతిని వ్రాసిరి.

వీరు వ్రాసిన యనేకవిషయములకు నాకఁదోచిన చింతామణి విషయపరిశోధనమునందే సమాధానము లున్నను నొక్కయీవిభక్తివిపరిణామాన్వయవిషయమున సమాధానము లేమిం జేసి యద్దానిసమాధానమును మాత్ర మిచట వ్రాయుచున్నాను అచటివిభక్తికి శేనియర్థము చెప్పికొనుటకన్నఁ బ్రక్రియాగౌరవమును గ్లిష్టకల్పనమును దుష్టములు కానేర వని నాయభిప్రాయము ఈవిభక్తివిపరిణామాన్వయమును బాణిపేయ వ్యాఖ్యాతలు చూపి రనుట నిజమే. కాని షష్ఠాలగ్రంథకర్తృభిప్రేతము లని విశ్వసింపరానియట్టి వ్యాఖ్యాతలమార్గముల నెల్లఁ జింతామణి సమన్వయము విషయమున నుపయోగించుట యుక్తముకాదు గదా!

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇంక వీరు వ్రాసినట్లు చింతామణిసూత్రములలో నెచ్చటనైన నట్టియ న్వయము నంగీకరింపవలసిన యావశ్యకత యున్నచో వీరియభిప్రాయము కొంత బలముగా నుండియుండును కాని వీరు చూపిన "స్వన్తాన్నామ్న" ఇత్యాది సూత్రమునఁ గాని మఱెచ్చటనైనఁ గాని చింతామణిలో నట్టియన్వయము నం గీకరింపవలసిన యావశ్యకత లేదు.

'స్వన్తాన్నామ్న' ఇత్యాదిసూత్రమున కనూరోబలపతి వ్యాఖ్యచేయుట లోఁ బ్రయోదవశమున నిట్టివిభక్తి విపరిణామాన్వయము నంగీకరించియుండెను. అద్దానినే వీరీవిషయముగఁ బ్రయోగముగఁ జూపుచున్నారు

"స్వంతాన్నామ్నఃకుజ్నో ర్బహువచనే"

"స్వంతనామ్నో నోఃకుజాదేశఃస్యాత్. బహువచనే పరే స్వంతాది త్యత్ర సదిరప్రతే రిత్యాదావివ విభక్తే ర్వ్యత్యయః" (అహో. ప్రథమముద్ర ణములో ౩౬ పుట)

ఇచట నిట్టివిభక్తి విపరిణామాన్వయము నంగీకరింప నక్కఅలేదు "స్వం తాన్నామ్నఃపరతఃబహువచనేస్థితేసతి నోఃకుజాదేశస్స్యాత్=స్వంతనామ ముకంబఁ బరముగ బహువచన ముండునపుడు నామముతుది నున్నముచోట 'కుజా'దేశమువచ్చును" అనురీతి నిచట మిక్కిలి సరళ మగునన్వయమె వెల యుచున్నది. ఇదె చింతామణికర్తకు సమ్మత మని యాక్రిందిచింతామణి సూత్ర ప్రణాళికచే సుస్పష్ట మగుచున్నది. "లుగ్వా ద్రుతప్రకృతికా త్పరత స్సరళే స్థితేచ నస్య స్యాత్" (చింతా-సంధిపరిచ్ఛేదము.)

ఈయిరీతిని మిక్కిలి సరళమును జింతామణిస్వరసమును నగు నన్వయము వెలయుచుండఁగాఁ జింతామణిలో నెచ్చటను నంగీకరింపవలసిన ప్రసక్తిలేని యంగీకరింపరాని యసహజమగు నీవిభక్తివిపరిణామాన్వయము నంగీకరించుట యుక్తము కాదు గదా!

ఇంక వీరు వ్రాసినతక్కినవిషయము లంతప్రధానములు కావు. వానిలో నాకంగీకరింపరాని విషయములును గలవు అయినను వానికన్నిటికిని నాచింతా మణివిషయపరిశోధనమునందె సమాధానములు గలవు అట్టివానిని మరలఁ జర్వితచర్వణముగఁ జర్చింపనేల యని యింతతో విరమించుచున్నాను.

ఇట్లై యీవఱకు మతికొందఱు సైతము నాచింతామణివిషయపరి శోధనముచేతనే సమాధేయము లగు విషయములను వ్రాయునపుడు నే నుత్తర ములు నిచ్చియుండలేదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రాయబారము

మొదటిసంపుటము——సంజయరాయబారము.

కృతికర్త బ్ర॥ దేవరాజు వేంకటకృష్ణారావుగారిచేఁ బరిష్కార్యాలయ
మునకు దయతోనొసఁగఁబడినది.

"జగత్కళ్యాణమునకై యవతరించిన శ్రీకృష్ణుని చరిత్ర మెంతయద్భుతమో, శ్రీమహాభారత మంతయద్భుతము. అట్టి శ్రీమహాభారతమున, అట్టి శ్రీకృష్ణుఁడు సంజయుఁడు నిర్వహించిన "రాయబారములు" మహాభారతమునకే కాక ప్రపంచవాఙ్మయమునకే యత్యద్భుతములు. మహాభారతహృదయమును లెస్సగాఁ దెలిసికొని, రాయబారమునందలి తత్త్వమును లోకమునకుఁ దెలియఁజేయుటకై యెందఱో యిదివఱకుఁ బ్రయత్నించిరి గాని వీరుమాత్రము బరిపూర్ణమనోరథులయిరి. ఈరాయబారము కృష్ణారావుగారి చిరకాలపరిశోధనమునకు ఫలము.

ఇందలి ద్యూతవాక్యకథాసందర్భములను భారతము ముందిడుకొని చూచితిమి. ధర్మసూతి కౌరవుల యోగక్షేమాదు లరయువట్టున నతనివాక్కు పుని, యుద్ధనిషేధమును గూర్చి చర్చించిన సంజయుని చమత్కృతివాగ్జాలము, ధర్మజుని మెత్తనిపులి యని ధృతరాష్ట్రసమ్ముఖమునఁ దాను వెల్లడించుటకు బుజువగుకారణములు, విమర్శపూర్వకముగ ధర్మజునియం దున్నవని నిరూపించుటకు, వీరు చూపిన వ్యాఖ్యానచమత్కృతి మున్నగువిషయములంబట్టి లెస్సుగాఁ బరిశీలించిన నియ్యది పాణినికృతసూత్రములకుఁ బలఁజలిభాష్యము వగిదిగా భారతకథాభాగమునకుఁ బరమోపకారభూతమగు భాష్యమయి యొప్పారుచున్న దనుట స్వభావోక్తియే.

విమర్శకులచే వ్రాయఁబడిన రాయబారపుకథాభాగములను జూచుచు వచ్చితిమి ఈభాగమును గూర్చి కొన్నిపుస్తకరూపకముగా బయలువెడలిన వానిని జదివితిమి గాని దీనికిని వానికిని హస్తిమశకాంతరమున్న దని నొక్కిచెప్పవచ్చును. భారతకథాభాగము నట్టియపూర్వరచనతోఁ బ్రారంభించుట కిదియే నూతన మని నిరూపింపవలసియున్నది ఆయాభావములను వ్యక్తీకరించుటలో, కృష్ణారావుగారుచూపిన వాఙ్నైపుణ్యముంజూడ వీరిభారతపునఃపునఃపఠనము నానిష్కర్షించుచు భాషావిషయకమగు గడుసుఁదనమును విశదీకరించుచున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇందుఁ బేర్కొనఁబడిన విషయములు కౌరుపాండవుల దాయాద్యభాగమునకు సంబంధించినవి. ఇట్టియసిధారావ్రతకథను బహిరంగకఱుచుట ప్రాడ్వివాకులకేని కష్టతమము. కృష్ణారావుగారి పట్టి సందిగ్ధవిషయమునకుఁ గడంగి పడినశ్రమను సార్థకముచేసికొనుటఁ బట్టి శ్లాఘ్యులగుటయేకాక చదువరుల బుద్ధి వికసింపఁజేయుటకు మార్గదర్శు లని చెప్పవలసియున్నది.

"భారతేసారముద్యోగ"మ్మని ప్రసిద్ధికెక్కినపర్వములో రాయభారముల విశేషమే సార మనవచ్చును. అనేకగ్రంథపరిశీలనము గాఁంచి శ్రమపడి కృష్ణారావుగారు లోకమున కీభారతసారమును వెల్లడించిరి.

చదువుచున్నపుడు కొందఱకిది నాటకమేమో యను సందేహము కలిగించి యుద్రేకపూరితులం జేయును. కొందఱకు నవలయేమో యనునట్లు తోఁపించుఱు. పదప్రయోగము-ఆంధ్రభారతము నకు సరించియే కావింపఁబడినది. అందలి మాటలు చక్కఁగా సందర్భానుసారముగా నుపయోగింపఁబడినవి. శైలి హృద్యమైనది. విద్యార్థుల కిట్టిరీతిగ్రంథములే చక్కని భాషాజ్ఞానమునుగలిగించి వ్యాసశైలిమున వ్యుత్పత్తిని బరమసహాయ మొనర్చును.

ఇట్టి దీనిని విద్యాశాఖాధికారు లన్నిడిక్కులను గళాశాలలయందుఁ బాఠ్యగ్రంథములుగా నిర్ణయించి రనుట యొక్కవింతకాదు.

ఇది మొదటిసంపుటము. రెండవసంపుటము కృష్ణరాయభారము. ప్రత్యేకము వెల రు 1. రెండుసంపుటములును గలసినది రు 2-4-0. కవిగారి యొద్ద బరంపురము లో దొరకును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్రసాహిత్యపరిషత్తు — ప్రతిష్ఠాపకులు.

శ్రీరాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు, పిఠాపురము మహారాజా వారు. పరిషద్వ్యవజ్జీవాధ్యక్షులు.

కీ. శే. శ్రీ వేంకటగిరి మహారాజావారు.

ఉద్ధారకులు.

శ్రీరాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరువారు- ఉయ్యూరు జమీందారువారు.

కీ. శే. శ్రీబొబ్బిలి మహారాజావారు.

ఆంధ్రసాహిత్యపరిషత్కార్యనిర్వాహకవర్గము.

అధ్యక్షులు.

జయంతి రామయ్యపంతులుగారు బి. ఏ., బి. ఎల్.

కార్యదర్శులు.

కిళాంబి రాఘవాచార్యులుగారు ఎం. ఏ., బి. ఎల్.

వింజమూరి వెంకన్నపంతులుగారు ఎం. ఏ.

కార్యనిర్వాహకసభాసభ్యులు.

దివాన్ బహదర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయుడుగారు. (కోశాధ్యక్షులు.)

పెద్దాడ రామస్వామిగారు, ఎం ఏ. ,,

చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు.

కాశీభట్ల సుబ్బయ్యశాస్త్రిగారు.

శ్రీమాన్ గొడవర్తి జగన్నాథస్వామిగారు, ఎం. ఏ., యల్. టి.

దర్భా వేంకటేశ్వరరాసుగారు, బి. ఏ., బి. ఎల్.

అళ్ళక్కి వేంకటాద్రిమయ్యగారు.

కేశవరపు కామరాజుగారు.

కోకా వేంకటసుబ్బారావు నాయుడుగారు.

ఓలేటి వేంకటరామశాస్త్రిగారు, శతావధాని.

పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారు.

పిళ్ళారిశెట్టి రంగబ్రహ్మారావునాయుడుగారు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాకినాడ—ఆంధ్రసాహిత్యపరిషత్తులో వెలకుదొరకు గ్రంథములు.

1	విప్రనారాయణచరిత్రము—చదలువాడ మల్లయ్యకవి	రు	0	8
2	కవిజనాశ్రయము—వేములవాడ భీమకవి ...	...	0	10
3	చంపూరామాయణము—ఋగ్వేదికవి వేంకటాచలపతికవి	...	1	0
4	నీతిసహస్రశతకము—కాళ్ళకూరి వెలితివమలాచార్యుడు ...	...	0	2
5	జ్యోతిశ్శాస్త్రసారము—శ్రీమాన్ కపిస్థలం కృష్ణమాచార్యులుగారు	...	0	8
6	జ్ఞానప్రసూనాంబికాశతకము—శిష్టుస్వామిశాస్త్రికవి ...	...	0	2
7	సర్వేశ్వరశతకము—యథావాక్కుల అన్నమయ్యగారు ...	...	0	2
8	యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము—జ. రామయ్యపంతులుగారు	...	0	8
9	నవ్యాలంకారచూడామణి—విస్సకోట వెంకయ్యకవి ...	...	0	8
10	చంద్రికాభానుచరిత్రము—తరిగొప్పుల మల్లంకవి	...	1	0
11	ఆంధ్రాభ్యుదయిక గ్రంథసూచిక	...	0	8
12	వ్యాకృతభాషోత్పత్తి—శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు	...	0	12
13	శివతత్త్వసారము—చల్లా కార్జున పండితారాధ్యులు ...	...	0	12
14	Defence of Literary Telugu జయంతి రామయ్యపంతులుగారు	...	0	8
15	నవరాత్రిమహాత్మ్యము—శ్రీనాథుమహాకవి ...	...	0	12
16	ఆర్యభాషావిభాగము—శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు	...	0	8
17	Dravidian Lexicography జయంతి రామయ్యపంతులుగారు	...	0	4
18	హరిస్వరంగములు—కొత్తపల్లి సూర్యారావుగారు ...	...	0	8
19	నారసింహపురాణము—ఉత్తరభాగము—వారిభట్టు ...	...	1	0
20	మన్నారుదాస విలాసనాటకము—రంగాజమ్మ ...	...	0	8
21	జైమినిభారతము—వచనము—వేంకటకృష్ణప్పనాయఁడుఁడు	...	0	12
22	కాళిందీకన్యాపరిణయము (రెండుభాగములు) అహోబలపతి	...	1	4
23	రెడ్లనాటి రెండుశాసనములు	...	0	4
24	ఆంధ్రధాతుమాల—చిన్నయసూరి	...	0	12
25	శాసనపద్యమంజరి	...	0	12
26	శతకసముచ్చయము (పరిశిష్టభాగము)	...	0	12
27	పరిమత్పుస్తకభాండాగారము. (ద్వితీయభాగము)	...	0	8
28	సూత్రాంధ్రవ్యాకరణములు—చిన్నయసూరి	...	0	8
29	రసాధరణము—అనంతకవి.	...	0	8
30	చాటుధారావచనశాకుంతలసారము- (సంస్కృతము)	...	0	8
31	ఉత్తరరామచరిత్రము—జయంతి రామయ్యపంతులుగారు	...	1	0
32	షోడశకుమారచరిత్రము—వెన్నెలకంటి అన్నయ	...	0	8
33	అమరకము—సాంధ్రము—జయంతి రామయ్యపంతులుగారు	...	1	0
34	సాంబోపాఖ్యానము—రామరాజుభంగప్పరాజు ...	...	1	0
35	హంససందేశము—కిల్లూరి వేంకటరామశాస్త్రిగారు ...	...	0	2
36	శతకసముచ్చయము (ద్వితీయభాగము) ...	...	0	12
37	రాయవాచకము ...	...	0	8

Printed by N. Achutaramiah at the Cocanada Printing works, Cocanada.

SRI JAGADGURU KRISHNAYATH
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 2366
CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri